దిక్సూచి

కాకినాడ, రాజమండ్రిలో 366 అప్రెంటీస్ పోస్టులు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ) వివిధ వర్క్ సెంటర్లలో అప్రెంటీస్‌ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 4182 ఖాళీలను ప్రకటించింది. సెక్టార్ల వారీగా ఖాళీలను కేటాయించారు. దక్షిణాది ప్రాంతాలకు ప్రత్యేకించిన సదరన్ సెక్టారులో 674 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కాకినాడ, రాజమండ్రి సెంటర్లకు 366 ఖాళీలను కేటాయించారు. కృష్ణా సహా ఉభయ గోదావరి జిల్లాల అభ్యర్థులు రాజమండ్రి సెంటర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. కాకినాడ సెంటర్‌కు అన్ని జిల్లాలవారు అర్హులే. ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు.

వయసు:

- దరఖాస్తు నాటికి 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే అభ్యర్థులు 1996 ఆగస్టు 17 నుంచి 2002 ఆగస్టు 17 మధ్య జన్మించి ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన దివ్యాంగులకు 15 ఏళ్లు, ఓబీసీ దివ్యాంగులకు 13 ఏళ్లు సడలింపు ఉంటుంది.

ముఖ్య సమాచారం

- శిక్షణా వ్యవధి: లైబ్రరీ అసిస్టెంట్లకు ఆర్నెల్లు; మిగిలిన అన్ని విభాగాలకు ఏడాది.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17
- ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల: ఆగస్టు 24
- వెబ్‌సైట్: www.ongcindia.com

కాకినాడ సెంటర్‌లో ఖాళీలు:

- ఇక్కడ 58 ఖాళీలు ఉన్నాయి. వీటిలో అకౌంటెంట్లు 2, అసిస్టెంట్ హెచ్‌ఆర్ 4, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్లు (కోపా) 5, డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) 3, ఎలక్ట్రీషియన్లు 10, ఎలక్ట్రానిక్స్ మెకానిక్‌లు 4, ఫిట్టర్లు 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు 4, మెకానిక్ డీజిల్ 2, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్‌లు 2, సివిల్ 3, ఎలక్ట్రికల్ 3, ఎలక్ట్రానిక్స్ 3, మెకానికల్ 3.

రాజమండ్రి సెంటర్‌లో ఖాళీలు:

- ఇక్కడ 308 ఖాళీలు ఉన్నాయి. వీటిలో అకౌంటెంట్లు 10, అసిస్టెంట్ హెచ్‌ఆర్ 40, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్లు (కోపా) 5, డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) 5, ఎలక్ట్రీషియన్లు 60, ఎలక్ట్రానిక్స్ మెకానిక్‌లు 8, ఫిట్టర్లు 60, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు 8, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సిస్టం మెయింటెనెన్స్ 5, ల్యాబొరేటరీ అసిస్టెంట్లు (కెమికల్ ప్లాంట్) 13, మెషినిస్ట్ 4, మెకానిక్ (మోటార్ వెహికిల్) 4, మెకానిక్ డీజిల్ 60, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్‌లు 6, వెల్డర్లు 20.

అర్హతల వివరాలు

- అకౌంటెంట్లకు బీకాం; అసిస్టెంట్ హెచ్ ఆర్‌కు బీఏ లేదా బీబీఏ డిగ్రీ ఉండాలి.
- ల్యాబొరేటరీ అసిస్టెంట్లకు బీఎస్సీతో పాటు పీసీఎం లేదా పీసీబీ ఉండాలి.
- సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాలకు సంబంధిత ఇంజనీరింగ్ డిప్లొమా ఉండాలి.
- మిగిలిన అన్ని విభాగాలకు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- పార్ట్ టైం కోర్సులు, కరస్పాండెన్స్ కోర్సులు, దూరవిద్యా విధానంలోని కోర్సులు చేసిన వారు దరఖాస్తుకు అనర్హులు.
- ఇంజనీరింగ్ విభాగాల్లోని అప్రెంటీసులను టెక్నీషియన్ అప్రెంటీసులుగా, మిగిలిన విభాగాలవారిని ట్రేడ్ అప్రెంటీసులుగా పరిగణిస్తారు.

ఉద్యోగాలు

క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్

మహలనోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్ ఒప్పంద ప్రాతిపదికన అనలిస్ట్ లెవెల్ పర్సనల్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **13**
- అర్హత: అగ్రికల్చర్ విభాగంలో బీఎస్సీ / ఎంఎస్సీ; రిమోట్ సెన్సింగ్, జియోఇన్ఫర్మాటిక్స్, ఐటీ, సీఎస్ విభాగాల్లో బీటెక్ / ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: జూలై 31 నాటికి 35 ఏళ్ల మించకూడదు
- వేతనం: నెలకు రూ.50,000
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ఆధారంగా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 15
- వెబ్‌సైట్: https://ncfc.gov.in/

లోక్‌సభ సెక్రటేరియెట్

న్యూఢిల్లీలోని లోక్‌సభ సెక్రటేరియెట్ పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **12**
- అర్హత: పీజీ (హిందీ / ఇంగ్లీషు) ఉత్తీర్ణతతోపాటు అనువాద ప్రక్రియలో అనుభవం ఉండాలి.
- వయసు: 27 ఏళ్ల మించకూడదు.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్‌ప్రిటేషన్ టెస్టు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
- ఈ మెయిల్: recruitmentlss@sansad.nic.in
- వెబ్‌సైట్: http://loksabhadocs.nic.in

ఆఫీసు సిబ్బంది

ఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఆఫీసు సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **45**
- ఉద్యోగాలు: జూనియర్ / టెక్నికల్ సూపరింటెండెంటు 3, అసిస్టెంటు సెక్యూరిటీ ఆఫీసరు 1, కేర్ టేకరు 1, సీనియర్ మెకానిక్ / సీనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంటు 2, లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంటు 4, సీనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంటు 28, జూనియర్ అసిస్టెంటు (అకౌంట్స్) 6
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి పీజీ / బీకాం / బీఈ / బీటెక్ / ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం.
- ఎంపిక: రాత పరీక్ష / ట్రేడ్ టెస్ట్/ కంప్యూటర్ టెస్ట్ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
- వెబ్‌సైట్: www.iitd.ac.in

దిక్సూచి

ఇండియన్ ఆర్మీలో

పర్మనెంట్ ఆఫీసర్లు

132వ టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు నోటిఫికేషన్

ఇండియన్ ఆర్మీ 132వ టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (టీజీసీ - 132)కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన అవివాహిత పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సు 2021 జనవరిలో ప్రారంభమవుతుంది.

» ఖాళీల వివరాలు

మొత్తం 40 ఖాళీలు ఉన్నాయి. వీటిలో సివిల్ 10, ఆర్కిటెక్చర్ 01, మెకానికల్ 03, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 04, కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ 09, ఎలక్ట్రానిక్స్ & టెలీకమ్యూనికేషన్స్ 06, ఏరోనాటికల్ 02, ఏరోస్పేస్ 01, న్యూక్లియర్ టెక్నాలజీ 01, ఆటొమొబైల్ 01, లేజర్ టెక్నాలజీ 01, ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్ 01.

» ఎంపిక

నిర్ణీత కటాఫ్ మార్కుల మేరకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూకి సెలెక్ట్ చేస్తారు. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ రెండు దశల్లో అయిదు రోజులు ఉంటుంది. తరవాత మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ సెంటర్ల వివరాలను ఈ మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో 49 వారాల పాటు శిక్షణ ఉంటుంది. తద్వారా పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్ల నియామకాలు చేపడతారు.

» వయసు

2021 జనవరి 1 నాటికి 20 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 1994 జనవరి 2 నుంచి 2001 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి. జనన ధ్రువీకరణకు పదో తరగతి లేదా తత్సమాన పరీక్ష సర్టిఫికెట్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

» పదోన్నతి

ఎంపికైన అభ్యర్థులను ప్రొబెషన్ సమయానికి షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు. వీరికి లెఫ్టినెంట్ ర్యాంకు ఇస్తారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిని పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు. రెండేళ్లకు కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్లకు లెఫ్టినెంట్ కల్నల్, 26 ఏళ్లకు కల్నల్ ఆ తరవాత బ్రిగ్రేడియర్, మేజర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్‌గా పదోన్నతి పొందే అవకాశం ఉంటుంది.

» అర్హత

సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అర్హులే. వీరు ట్రైనింగ్ ప్రారంభానికి 12 వారాల ముందు డిగ్రీ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాలి.

» వేతనం

లెఫ్టినెంట్‌కు బేసిక్ పే రూ.56,100 నుంచి ఆరంభమవుతుంది. మిలిటరీ సర్వీస్ పే, ఫ్లయింగ్ అలవెన్స్, యూనిఫాం, ట్రాన్స్‌పోర్టు, పిల్లల ఎడ్యుకేషన్ అలవెన్సులు సహా ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఆగస్టు 26
- **వెబ్‌సైట్:** www.joinindianarmy.nic.in

గురుకులాల్లో జూనియర్ లెక్చరర్లు

నల్లగొండ జిల్లాలో జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అవుతున్న తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాలల్లో జూనియర్ లెక్చరర్ పోస్టుల నియామకానికి జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ప్రకటన విడుదల చేసింది. మిర్యాలగూడలోని బాలికలు, దేవరకొండలోని బాలుర పాఠశాలల్లో ఇంగ్లిష్, ఉర్దూ, తెలుగు, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్ట్‌లకు సంబంధించిన పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. 50 శాతం మార్కులతో పీజీ, బీఈడీ ఉత్తీర్ణతతో పాటు జూనియర్ కళాశాలలో మూడేళ్లు పనిచేసినవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగలవారు ఆగస్టు 4లోపు దరఖాస్తులను సమర్పించాలి. గత మార్చిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ అప్లయి చేయనవసరం లేదు.

చిరునామా: హెచ్-కంప్యూటర్ సర్వీసెస్ అండ్ మెన్ పవర్ కన్సల్టెన్సీ, క్లాక్ టవర్, నల్లగొండ.
ఫోన్: 9703227786, 9059304206.

BULLETIN BOARD

MSc in advanced drug delivery

The University of Strathclyde, Glasgow is inviting applications for MSc in Advanced Drug Delivery course. For more information, log on to www.strath.ac.uk or write to science-masters@strath.ac.uk.

Vocational programmes

Bhartiya Skill Development University, Jaipur invites applications for Bachelor of Vocational Programmes in Multiple Disciplines. The last date to apply July 31. For more information, log on to https://ruj-bsdu.in/bsdu-admission-simplified/ or contact 9828882458 or write to admissions@ruj-bsdu.in.

Extended curriculum programme

MeritTrac Services is offering Extended Curriculum Programme. The programme aims at providing colleges and universities access to specialised elective courses, industry experts and career assistance to graduating students. The elective courses offered under the programme include Data Analytics, Data Science, Artificial Intelligence, Cloud Computing, Business Analytics, Sales Effectiveness, and Risk Management amongst others. For more information visit; https://assessment.merit-trac. com/extended-curriculum-program.

ఉద్యోగాలు

విశాఖలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

విశాఖపట్నంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ విడుదలయింది.

- మొత్తం ఖాళీలు: **37**
- ఉద్యోగాలు: ఎంఎన్ఓ / ఎఫ్ఎన్ఓలు 20, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 16, రేడియోగ్రాఫర్ 1 (ఈ పోస్టును స్థానిక ట్రైబల్ వర్గానికి ప్రత్యేకించారు).
- దరఖాస్తు తేదీ: ఆగస్టు 3
- చిరునామా: జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి, పెద వాల్తేరు, విశాఖపట్నం.
- వెబ్‌సైట్: visakhapatnam.ap.gov.in



కడపలో కాంట్రాక్టు పోస్టులు

కడప జిల్లాలోని కోవిడ్ - 19 ఆసుపత్రుల్లో కాంట్రాక్టు ప్రాతిపదిక న మెడికల్ సిబ్బంది నియామకానికి వైద్య శాఖ దరఖాస్తులు కోరుతోంది.

స్పెషలిస్టు డాక్టర్లు, డ్యూటీ మెడికల్ ఆఫీసర్, అనెస్థీషియా టెక్నీషియన్

- అర్హత: స్పెషలిస్టులకు జనరల్ మెడిసిన్, పల్మనాలజి, అనెస్థీషియాలజీ విభాగాల్లో ఎండీ పూర్తిచేసి ఉండాలి. మెడికల్ ఆఫీసర్‌కు ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. అనెస్థీషియా టెక్నీషియన్‌కు ఇంటర్‌తోపాటు సంబంధిత కోర్సు పూర్తిచేసి ఉండాలి. పారా మెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- వేతనం: స్పెషలిస్టులకు రూ.1,50,000; డ్యూటీ మెడికల్ ఆఫీసర్‌కు రూ.70,000; అనెస్థీషియా టెక్నీషియన్‌కు రూ. 17,500
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: నేటి నుంచి ఆగస్టు 4 వరకు
- వేదిక: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కాన్ఫరెన్స్ హాల్, అక్కాయపల్లి, కడప.

డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు (డెంటల్, ఆయుష్)

- అర్హత: బీడీఎస్ లేదా ఎండీఎస్‌తోపాటు బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీఎన్‌వైఎస్ వంటి ఏదైనా ఆయుష్ కోర్సు పూర్తిచేసి ఉండాలి. ఏపీ డెంటల్ లేదా ఆయుష్ కౌన్సిల్ గుర్తింపు ఉండాలి
- వయసు: జూలై 31 నాటికి 60 ఏళ్ల మించకూడదు.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 7
- ఈ మెయిల్: kadapahrnodalofficer@gmail.com
- వెబ్‌సైట్: kadapa.ap.gov.in

గేట్ స్కోరుతో ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు

దిక్సూచి

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సివిల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాల్లో మొత్తం 180 ఖాళీలను ప్రకటించారు. గేట్ 2019 స్కోరు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

సివిల్ ఇంజనీరింగ్

- ఈ విభాగంలో 15 ఖాళీలు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 8, ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి 1, ఓబీసీలకు 2, దివ్యాంగులకు 1, ఎస్సీలకు 1, ఎస్టీలకు 2 ఖాళీలను కేటాయించారు.
- 60 శాతం మార్కులతో సివిల్ ఇంజనీరింగ్‌లో బీఈ చేసినవారు అర్హులు.
- గేట్ పేపర్ కోడ్ సీఈ.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

- ఈ విభాగంలో 15 ఖాళీలు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 10, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు ఒక్కో ఖాళీని కేటాయించారు.
- 60 శాతం మార్కులతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బీఈ / బీటెక్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- గేట్ పేపర్ కోడ్ ఈఈ.

ఎలక్ట్రానిక్స్

- ఈ విభాగంలో మొత్తం 150 ఖాళీలు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 60, ఈడబ్ల్యూఎస్ వర్గానికి 15, ఓబీసీలకు 45, ఎస్సీలకు 19, ఎస్టీలకు 11 ఖాళీలను కేటాయించారు. ఇందులోనే ఒక ఖాళీని దివ్యాంగులకు ప్రత్యేకించారు.
- 60 శాతం మార్కులతో ఎలక్ట్రికల్, టెలీ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు సంబంధించి ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.
- ఈ విభాగంలో ఎంపికైనవారికి ఆర్నెల్లపాటు ట్రైనింగ్ ఉంటుంది.
- గేట్ పేపర్ కోడ్ ఈసీ.

ఎంపిక

- అభ్యర్థులకు అనుభవం ఉండాల్సిన అవసరం లేదు.
- గేట్ 2019 స్కోరు ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేసి ఈమెయిల్ ద్వారా తెలియజేస్తారు. తరవాత డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ నిర్వహించి పోస్టింగు ఖరారు చేస్తారు.

వేతనం

- జూనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.40,000 ప్రారంభ వేతనం చెల్లిస్తారు.
- హెచ్ఆర్ఏ, డీఏ, సీపీఎఫ్, గ్రాట్యుటీ, సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, మెడికల్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తారు.

ముఖ్య సమాచారం:

- ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- వయసు: 27 ఏళ్ల మించకూడదు. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు వర్తిస్తుంది. సంస్థ సర్వీసులో ఉన్నవారికి పదేళ్ల సడలింపు ఇస్తారు.
- దరఖాస్తు ఫీజు: రూ.300 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది).
- చివరి తేదీ: సెప్టెంబరు 2
- వెబ్‌సైట్: www.aai.aero

భారతీయ విమానాశ్రయాల ప్రాధికరణ AIRPORTS AUTHORITY OF INDIA

ఉద్యోగ దిక్సూచి

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో 180 జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లు

ప్రభుత్వరంగ సంస్థ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఎఐ)కి మినీరత్న హోదా ఉంది. ఈ సంస్థ ప్రస్తుతం జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో మొత్తంగా 180 ఖాళీలు ఉన్నాయి. గేట్-2019 స్కోర్ ఆధారంగా వీటిని భర్తీ చేయనుంది.

పోస్టులు - అర్హతలు

☆ సివిల్

15 పోస్టులు ఉన్నాయి. ఎనిమిది జనరల్ అభ్యర్థులకు, ఒకటి ఈడబ్ల్యూఎస్, రెండు ఓబీసీ(నాన్ క్రిమిలేయర్), ఒకటి ఎస్సీ, రెండు ఎస్టీ, ఒకటి పీహెచ్‌డీ అభ్యర్థులకు కేటాయించారు. 60 శాతం మార్కులతో సివిల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులు.

☆ ఎలక్ట్రికల్

ఈ విభాగంలో 15 పోస్టులు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 10, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ(నాన్ క్రిమిలేయర్), ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌డీ కేటగిరీలకు ఒక్కో పోస్టు కేటాయించారు. 60 శాతం మార్కులతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పాస్ అయినవారు అర్హులు.

☆ ఎలక్ట్రానిక్స్

మొత్తం 150 ఖాళీలు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 60, ఈడబ్ల్యూఎస్ 15, ఓబీసీ(నాన్ క్రిమిలేయర్) 45, ఎస్సీలకు 19, ఎస్టీలకు 11, ఇందులోనే పీహెచ్‌డీ అభ్యర్థులకు ఒకటి కేటాయించారు. 60 శాతం మార్కులతో ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్స్/ ఎలక్ట్రానిక్స్ స్పెషలైజేషన్‌గా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉండాలి.

* 27 ఏళ్లలోపు ఉన్నవారు ఈ పోస్టులకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక

గేట్-2019లో సాధించిన మార్కులు ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియకు ఎంపికైన అభ్యర్థుల ఈ-మెయిల్‌కు కాల్ లెటర్ పంపుతారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మందికి సమానమైన మార్కులు వస్తే పుట్టిన తేదీ ఆధారంగా అభ్యర్థిని ఎంపిక చేస్తారు. జూనియర్ ఎగ్జిక్యూటివ్(ఎలక్ట్రానిక్స్) పోస్టుకు ఎంపికైన అభ్యర్థులకు ఆరు నెలల పాటు ట్రైనింగ్ ఉంటుంది.

దరఖాస్తు విధానం

అభ్యర్థి ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తు చేసుకోవాలి. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను తిరస్కరిస్తారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా అభ్యర్థి ఫోన్ నంబర్‌ను, ఈ-మెయిల్ ఐడీని నమోదు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తరచుగా ఈ-మెయిల్‌ను చెక్ చేసుకుంటూ ఉండాలి. దరఖాస్తు ఫీజు రూ.300 కూడా ఆన్‌లైన్ మోడ్‌లోనే చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ/మహిళ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

ముఖ్యాంశాలు

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 3
- **చివరి తేదీ:** సెప్టెంబరు 2 (డాక్యుమెంట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను తరవాత ప్రకటిస్తారు.)
- **వెబ్‌సైట్:** www.aai.aero

జాబ్స్

ఐఐఐటీహెచ్‌లో జేఆర్ఎఫ్

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ) జూనియర్ రీసెర్చ్ ఫెలోల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. రెండు పోస్టులు ఉన్నాయి. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది. బ్యాచిలర్ డిగ్రీ/ఎంఎస్/ఎంటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 6 లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.iiit.ac.in/

క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్‌లో ఖాళీలు

న్యూఢిల్లీలోని మహలనోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్ ఒప్పంద ప్రాతిపదికన అనలిస్ట్ లెవెల్ పర్సనల్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. 13 ఖాళీలు ఉన్నాయి. అగ్రికల్చర్ విభాగంలో బీఎస్సీ/ఎంఎస్సీ, రిమోట్ సెన్సింగ్, జియోఇన్ఫర్మాటిక్స్, ఐటీ, సీఎస్ విభాగాల్లో బీటెక్/ఎంటెక్ ఉత్తీర్ణులు దరఖాస్తుకు అర్హులు. అభ్యర్థి వయసు జూలై 31 నాటికి 35 ఏళ్లు మించకూడదు. అకడమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.50 వేలు వేతనంగా చెల్లిస్తారు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://ncfc.gov.in/

ఐఐటీలో ఆఫీసు సిబ్బంది

ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఆఫీసు సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. ఖాళీల సంఖ్య 45. జూనియర్/టెక్నికల్ సూపరింటెండెంటు 3, అసిస్టెంటు సెక్యూరిటీ ఆఫీసరు 1, కేర్ టేకర్ 1, సీనియర్ మెకానిక్/సీనియర్ లేబొరేటరీ అసిస్టెంటు 2, లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంటు 4, సీనియర్ లేబొరేటరీ అసిస్టెంటు 28, జూనియర్ అసిస్టెంటు(అకౌంట్స్) 6 పోస్టులు ఉన్నాయి. ఉద్యోగాన్ని అనుసరించి పీజీ/బీకాం/బీఈ/బీటెక్/ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. రాత పరీక్ష/ట్రేడ్ టెస్ట్/కంప్యూటర్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 24లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.iitd.ac.in

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ-మెయిల్ sakshieducation@gmail.com
స్వధ్యాయా వర్ధతే విద్య
సోమవారం
3-8-2020

నాటా 2020లో ఆన్‌లైన్ డ్రాయింగ్ టెస్టు
పార్ట్ ఏ సిలబస్‌లో మార్పులు: పార్ట్ బీ యథాతథం
కొవిడ్ నేపథ్యంలో ఇంటి నుంచే పరీక్ష రాసే అవకాశం

ఉన్నత విద్య

ఇంటి నుంచే నాటా!

నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్(నాటా).. బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(బీఆర్క్) కోర్సులో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏటా రెండుసార్లు నాటాను నిర్వహిస్తోంది. తాజాగా కొవిడ్-19 కారణంగా మొదటి సారి నిర్వహించాల్సిన నాటా పరీక్షను వాయిదా వేయడంతోపాటు డ్రాయింగ్ టెస్టును సైతం ఆన్‌లైన్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా డ్రాయింగ్ టెస్ట్ సిలబస్‌లోనూ పలు మార్పులు చేసింది. ఈ నేపథ్యంలో.. నాటా 2020 తాజా మార్పుల గురించి తెలుసుకుందాం..

- **నాటా:** నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్.
- **కోర్సు:** బీఆర్క్(బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్).
- **కోర్సు వ్యవధి:** ఐదేళ్లు
- **అర్హతలు:** మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులతో, మొత్తంగా కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించాలి.
- దేశంలో బీఆర్క్ కోర్సుల్లో చేరేందుకు నాటా తప్పనిసరి.
- **నాటా 2020 మొదటి సారి పరీక్ష తేది:** 29.08.2020. పరీక్ష రెండు సెషన్లలో జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు; అలాగే మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు ఉంటుంది. రెండోసారి నాటా 2020 పరీక్ష తేదీలను ఇంకా వెల్లడించలేదు.

పరీక్ష విధానం

నాటా మొత్తం 200 మార్కులకు ఉంటుంది. ఇందులో 2 భాగాలు, పార్ట్-ఏ, పార్ట్-బీ ఉంటాయి. పార్ట్-ఏ డ్రాయింగ్‌పై, పార్ట్-బీ పీసీఎం, జనరల్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్‌లపై నిర్వహిస్తారు.

కొత్త సిలబస్

- కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్.. పార్ట్-ఏ సిలబస్‌లో మార్పులు చేసింది. కానీ, పార్ట్-బీ సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. పార్ట్-ఏ కొత్త సిలబస్‌లో.. 2డీ, 3డీ కంపోజిషన్‌లో సమతుల్యత, లయ, కూర్పు, దిశ, సోపానక్రమం వంటి దృశ్య సూత్రాలను పేర్కొన్నారు. అలాగే వీటితోపాటు జ్యామితిని అర్థం చేసుకోవడం, ఆకారాన్ని దృశ్యరూపంలోకి మార్చి వర్ణమరించగలగే సామర్థ్యం, విజువల్ మేధస్సును పరీక్షించే రేఖాగణిత పజిల్స్, కలర్ థియరీ, వివిధ కలర్ స్కీములు, విజువల్ సిస్టమ్ ఇంటర్‌ప్రిటేషన్, గ్రాఫికల్ సారూప్యతలు, ఇతర లక్షణాలను పరీక్షించగలగడం, వస్తువులు, చిత్రాలు, దృశ్యాల మధ్య ప్రాదేశిక సంబంధం, అవగాహన, శ్రద్ధ, జ్ఞాపకశక్తి, గుర్తింపులను పేర్కొన్నారు. ఈ విభాగం 125 మార్కులకు ఉంటుంది.
- పార్ట్-బీ 75 మార్కులకు జరుగుతుంది. దీన్ని ఎప్పట్లానే ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ విభాగాన్ని 45 నిమిషాల్లో పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ నుంచి నుంచి 15 ప్రశ్నలు, జనరల్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్ నుంచి 35 ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు 1.5 మార్కులు ఉంటాయి.

పార్ట్-బి

పార్ట్-బి సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇందులో వ్యూర్ మ్యాథ్స్ నుంచి ప్రశ్నలు వస్తాయి. ఆల్జీబ్రా, లాగరిథమ్స్, మాట్రిసెస్, ట్రిగనోమెట్రీ, కోఆర్డినేట్ జామెట్రీ, 3 డైమైన్షనల్ కోఆర్డినేట్ జామెట్రీ, థియరీ ఆఫ్ క్యాలికులస్, అప్లికేషన్ ఆఫ్ క్యాలికులస్, పర్ముటేషన్ అండ్ కాంబినేషన్, స్టాటిస్టిక్స్ అండ్ ప్రాబబిలిటీ అధ్యాయాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. అలాగే మ్యాథమెటికల్ రీజనింగ్, సెట్స్ రిలేషన్స్, ఆర్కిటెక్చర్ అండ్ నిర్మాణాలకు సంబంధించిన ఆబ్జెక్ట్స్, డ్రాయింగ్‌పై ప్రశ్నలు వస్తాయి. వీటితోపాటు జాతీయ, అంతర్జాతీయ ఆర్కిటెక్ట్స్, ప్రఖ్యాత ఆర్కిటెక్చరల్ క్రియేషన్స్‌పై జనరల్ అవేర్‌నెస్ ప్రశ్నలు ఉంటాయి. అనలిటికల్ రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ(విజువల్, న్యూమరికల్,వెర్బల్)పై కూడా ప్రశ్నలు ఎదురవుతాయి.

ఎక్కడ నుంచైనా

కొవిడ్-19ను దృష్టిలో పెట్టుకొని నాటా-2020 పరీక్షకు ఇంటి నుంచి హాజరయ్యే వెసులుబాటు కల్పించారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ, పర్సనల్ కంప్యూటర్, ల్యాప్‌టాప్, వెబ్‌క్యామ్ వంటి టెక్నికల్/హార్డ్‌వేర్ సౌకర్యాలు లేనివారు కౌన్సిల్ కేటాయించిన కేంద్రం నుంచి పరీక్షకు హాజరవ్వొచ్చు. దీనికి సంబంధించి అభ్యర్థులు తమ అకౌంట్లలోకి లాగిన్ అయ్యి పరీక్ష కేంద్ర (ఇల్లు/టెస్టు సెంటర్) ఛాయిస్‌ను పేర్కొనాల్సి ఉంటుంది.

- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.nata.in

కెరీర్

నవీన నిర్మాణాల్లో

ఆర్కిటెక్టులు.. నవ నిర్మాణాల్లో పాల్చుంచుకుంటారు. నవీన డిజైన్లు, నిర్మాణాల్లో ఆర్కిటెక్చర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వీరు క్లయింట్లకు నచ్చే విధంగా కట్టడాలకు ఆకర్షణీయ రూపునిచ్చేందుకు కృషిచేస్తారు. ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ ఔత్సాహికులకు సృజనాత్మకత, పరిశీలన జ్ఞానం, విశ్లేషణ నైపుణ్యాలు, మ్యాథమెటికల్ ఎబిలిటీ, డ్రాయింగ్ స్కిల్స్ ఉండాలి.

ఉన్నత విద్య

ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(ఎంఆర్క్) కోర్సు అందుబాటులో ఉంది. పీజీలో అర్బన్ డిజైనింగ్, రీజనల్ ప్లానింగ్ వంటి స్పెషలైజేషన్లలో చేరే వీలుంది. పీజీ తర్వాత ఆసక్తి మేరకు పీహెచ్‌డీ కోసం ప్రయత్నించొచ్చు.

ఉద్యోగావకాశాలు

బీఆర్క్ పూర్తిచేసిన వారికి ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో కొలువులు లభిస్తాయి. టౌన్ ప్లానింగ్, మౌలిక వసతుల సముదాయాలు, రియల్ ఎస్టేట్ వెంచర్స్‌లో అవకాశాలు ఉంటాయి. వీటితోపాటు ఆర్కిటెక్చర్ డిజైన్ సంస్థలు, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ సేవల కంపెనీలు, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, అర్బన్ డవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లు ప్రధాన ఉపాధి వేదికలుగా నిలుస్తాయి.

బొమ్మలు గీయాల్సిన అవసరం లేదు

ఈ సంవత్సరం నాటాలో డ్రాయింగ్ టెస్టును ఆన్‌లైన్‌లో జరుగనుంది. తదనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేశారు. గతంలో డ్రాయింగ్ టెస్టు సిలబస్.. స్కిల్స్‌ను పరీక్షించేదిగా ఉండేది. ప్రస్తుతం దాన్ని అవగాహనను పరీక్షించేదిగా మార్చారు. ఈ విధానంలో అభ్యర్థి బొమ్మలు గీయాల్సిన అవసరం లేదు. కేవలం కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ముందు కూర్చొని సమాధానాలు ఇస్తే సరిపోతుంది. ప్రశ్నలను సైతం పజిల్స్ రూపంలో అడిగే అవకాశం ఉంది.

ప్రొ.దా.ఎస్.కుమార్, ప్రిన్సిపల్,
స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్,
జేఎన్‌ఏఎఫ్‌ఏ విశ్వవిద్యాలయం.

స్కాలర్‌షిప్స్

మహిళలకు డీఆర్‌డీవో స్కాలర్‌షిప్

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో).. మహిళల కోసం స్కాలర్‌షిప్ స్కీమ్‌ను ప్రకటించింది. దీన్ని ఏరోనాటిక్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ బోర్డ్ ద్వారా అందిస్తుంది. ప్రతిభావంతులైన మహిళా విద్యార్థులు అంతరిక్షం, వైమానిక రంగాల్లో చేరేలా ప్రోత్సహించే ఉద్దేశంతో డీఆర్‌డీవో ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను ప్రవేశపెట్టింది.

- **మొత్తం స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 30(అండర్ గ్రాడ్యుయేట్-20, పోస్ట్‌గ్రాడ్యుయేట్-10)
- **విభాగాలు:** ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, స్పేస్ ఇంజనీరింగ్, రాకెటరీ, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్.

స్కాలర్‌షిప్ మొత్తం

- అండర్‌గ్రాడ్యుయేట్ లెవెల్లో నాలుగేళ్లపాటు సంవత్సరానికి రూ.1,20,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ లెవెల్లో రెండేళ్లపాటు నెలకు రూ.15,500 చొప్పున అందుతుంది.

అర్హతలు

- అండర్ గ్రాడ్యుయేట్(బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్) లెవెల్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు 2020-21 విద్యాసంవత్సరంలో సంబంధిత బ్రాంచ్‌లో బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్ కోర్సు మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందాలి. దాంతోపాటు జేఈఈ మెయిన్‌లో అర్హత పొందాలి.
- పోస్టు గ్రాడ్యుయేట్(ఎంఈ/ఎంటెక్/ఎంఎస్సీ ఇంజనీరింగ్) లెవెల్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు 2020-21 విద్యాసంవత్సరంలో సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎంఈ/ఎంటెక్/ఎంఎస్సీ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందాలి. దాంతోపాటు గేట్‌లో అర్హత సాధించి ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

- అండర్‌గ్రాడ్యుయేట్ లెవెల్ స్కాలర్‌షిప్‌కు జేఈఈ మెయిన్‌లో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. అలాగే పోస్ట్‌గ్రాడ్యుయేట్ లెవెల్ స్కాలర్‌షిప్‌కు గేట్‌లో ర్యాంకు ఆధారంగా ఎంపిక నిర్వహిస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

విద్య, ఉద్యోగ సమాచారం

యూపీఎస్సీలో 121 ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 121
- **పోస్టుల వివరాలు:** మెడికల్/రీసెర్చ్ ఆఫీసర్-36,అసిస్టెంట్ ఇంజనీర్-03,అసిస్టెంట్ ప్రొఫెసర్-60, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్-21,ఆర్కిటెక్ట్-01.
- **విభాగాలు:** హోమియోపతి, మెటలర్జీ, జనరల్ మెడిసిన్, న్యూరోసర్జన్, బాలిస్టిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ, డాక్యుమెంట్స్, ఫోటో, ఫిజిక్స్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో డిగ్రీ, పీజీ, బీఈ/బీటెక్, ఎంబీబీఎస్/డీఎం/డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 13.08.2020
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in

ఐఐటీ భువనేశ్వర్‌లో ఉద్యోగాలు

భువనేశ్వర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
- **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్-02, స్టాఫ్ నర్స్-02, ప్రోగ్రామర్-01, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్-04, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్-06, హెల్పర్-01, సిస్టమ్ ఇంటిగ్రేటర్-01, జేఆర్‌ఎఫ్/ఎస్‌ఆర్‌ఎఫ్/పోస్ట్‌కాడ్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, ఐటీఐ, గ్రాడ్యుయేషన్/పోస్టుగ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitment@iitbbs.ac.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 04.08.2020
- **వెబ్‌సైట్:** https://www.iitbbs.ac.in

ఐసీఎంఆర్-నిమ్స్‌లో జాబ్స్

న్యూఢిల్లీలోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్టాటిస్టిక్స్(నిమ్స్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్-04, రీసెర్చ్ అసోసియేట్/అసిస్టెంట్-02, డేటా ఎంట్రీ ఆపరేటర్-02, సైంటిస్ట్ (బి)-01, ప్రాజెక్టు ఆఫీసర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** icmrnims.prc@gmail
- **దరఖాస్తులకు చివరి తేది:** 04.08.2020
- **వెబ్‌సైట్:** http://icmrnims.nic.in

ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో 510 ఉద్యోగాలు

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 510
- **పోస్టుల వివరాలు:** స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్-10, యంగ్ ఫెలో-250, క్లస్టర్‌లెవెల్ రిసోర్స్ పర్సన్స్-250.
- **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్(ఎకనామిక్స్/రూరల్ డవలప్‌మెంట్/పొలిటికల్ సైన్స్/సోషియాలజీ/సోషల్ వర్క్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.08.2020
- **వెబ్‌సైట్:** http://nirdpr.org.in

నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌లో 1500 అప్రెంటిస్

అప్రెంటిస్

భారత ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని యూనిట్స్‌లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 1500
- **ఖాళీల వివరాలు:** వెల్డర్(గ్యాస్, ఎలక్ట్రిక్)-100, ఫిట్టర్-800, ఎలక్ట్రీషియన్-500, మోటార్ మెకానిక్-100.
- **అర్హత:** ఎస్‌సీవీటీ/ఎస్‌సీవీటీ గుర్తింపు పొందిన మధ్యప్రదేశ్/ ఉత్తరప్రదేశ్ ఆధారిత ఇన్‌స్టిట్యూట్‌లో సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 16-24 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 16.08.2020
- **వెబ్‌సైట్:** http://nclcil.in

కొచ్చిన్‌షిప్‌యార్డ్‌లో అప్రెంటిస్

భారత ప్రభుత్వ మినీరత్న కంపెనీ.. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(సీఎస్‌ఎల్)... ఒప్పంద ప్రాతిపదికన అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 358
- **అప్రెంటిస్ ఖాళీల వివరాలు:** టెక్నిషియన్ అప్రెంటిస్-08, ట్రేడ్ అప్రెంటిస్-350.
- **విభాగాలు:** ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, మెషినిస్ట్, ఎలక్ట్రానిక్ మెకానిక్,ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ప్లంబర్, మెకానిక్ డీజిల్, కార్పెంటర్, షీట్ మెటల్ వర్కర్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి వొకేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఐటీఐ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 04.08.2020
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.com

అడ్మిషన్స్

కేవీఎస్ ఒకటో తరగతిలో అడ్మిషన్స్

ప్రతిష్టాత్మక కేంద్రీయ విద్యాలయ సంగటన్ (కేవీఎస్) 2020-21 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 7 సాయంత్రం ముగుస్తుంది. ప్రాథమిక జాబితాను ఆగస్టు 11వ తేదీన ప్రకటిస్తారు. పదో తరగతి మినహా ఇతర తరగతుల్లో మిగిలిన సీట్లకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 24న ప్రారంభమవుతుంది. అన్ని తరగతుల్లో మిగిలిన సీట్లకు అందిన దరఖాస్తుల నుంచి ప్రయారిటీ ప్రకారం ఎంపిక చేసిన అభ్యర్థులను ఆగస్టు 26న ప్రకటిస్తారు.

- వివరాలకు: kvsonlineadmission.kvs.gov.in

డీటీయూలో వివిధ కోర్సులు

ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ(డీటీయూ) 2020-21 విద్యాసంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

- **కోర్సులు:** ఎంబీఏ (ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ వెంచర్ డవలప్‌మెంట్), ఎంబీఏ (ఫ్యామిలీ బిజినెస్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్), బీబీఏ, బీఏ (హెచ్) ఎకనామిక్స్.
- **అర్హత:** ఆయా కోర్సును అనుసరించి ఇంటర్మీడియెట్, బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 14.08.2020
- **వెబ్‌సైట్:** http://dtu.ac.in

ఐఐఎం, క్యాట్ 2020

దేశవ్యాప్తంగా ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)ల్లో.. వివిధ పీజీ, ఫెలో ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాల కోసం కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) 2020కు నోటిఫికేషన్ విడుదలైంది.

- కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్)-2020
- **అర్హత:** 50 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- క్యాట్ 2020 పరీక్ష తేది: 29.11.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.2000; ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 05.08.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 16.09.2020
- **వెబ్‌సైట్:** https://iimcat.ac.in

కెరీర్ కౌన్సెలింగ్

» నేను ఐటీవల సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తి చేశాను. నాకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల గురించి చెప్పండి? సురేశ్

- నిర్మాణ రంగంలో ఎంతో కీలకమైన కోర్సు సివిల్ ఇంజనీరింగ్. ఉన్నత విద్య పరంగా డిప్లొమా అభ్యర్థులు ఈసెట్‌లో ర్యాంకు ద్వారా బీఈ/బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరవచ్చు. దీని తర్వాత ఆసక్తిని బట్టి ఎంటెక్/ఎంఈ కూడా చేయవచ్చు. అలాగే సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారు ఆర్కిటెక్చరల్, ఎన్విరాన్‌మెంటల్, జియో-టెక్నికల్, జియోఫిజిక్స్, భూకంపం, రవాణా, వాతావరణం, సర్వేయింగ్, నిర్మాణం, డ్రాఫ్టింగ్ అండ్ డిజైన్, స్ట్రక్చరల్ డిజైన్, కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ వంటి స్పెషలైజేషన్స్‌లో అడ్వాన్స్ డిప్లొమా చేయవచ్చు. ఇవి ఉద్యోగ అన్వేషణలో అదనపు అర్హతగా ఉపయోగపడతాయి.



- సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా చేసినవారికి ఉద్యోగాల పరంగా చూస్తే నిర్మాణ రంగం ఎవర్‌గ్రీన్ అని చెప్పొచ్చు. ఎన్నో పేరు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయి. సర్వేయర్, సైట్ ఇంజనీర్, డ్రాఫ్ట్‌మెన్ వంటి ఉద్యోగాలు పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాల పరంగా కేంద్ర, రాష్ట్ర స్థాయిలోని ఆయా విభాగాల్లో తరచూ నోటిఫికేషన్లు వస్తుంటాయి. ముఖ్యంగా ల్యాండ్ సర్వేయర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, జూనియర్ ఇంజనీర్ వంటి ఉద్యోగాలతోపాటు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లోనూ సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా అభ్యర్థులకు అవకాశాలు లభిస్తాయి.

ఉద్యోగాలు

బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రీడాకారులకు ప్రత్యేకించిన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 28
- ఉద్యోగాలు: ఆఫీసర్లు 14, క్లర్కులు 14
- క్రీడా విభాగాలు: ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్.
- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ పూర్తిచేసి సంబంధిత స్పోర్ట్ ఈవెంట్లు, ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొని ఉండాలి.
- వయసు: జూలై 1 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ, ఫీల్డ్ ట్రయల్స్ ఆధారంగా.
- దరఖాస్తు ఫీజు: రూ.200 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.50)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
- వెబ్‌సైట్: www.bankofindia.co.in

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (డీఐఏటీ) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 11
- ఉద్యోగాలు: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్లు 2, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 7, కన్సల్టెంటు 1.
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి పీహెచ్‌డీ, పీజీ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 7
- వెబ్‌సైట్: www.diat.ac.in

జూనియర్ ఆఫీసర్లు

బామర్ లారీ అండ్ కో లిమిటెడ్ జూనియర్ ఆఫీసర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 10
- విభాగాలు: స్టోర్స్, సైట్ ఆపరేషన్స్, ఆపరేషన్స్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్, టెక్నికల్ సర్వీసెస్, ఎలక్ట్రికల్, వేర్ హౌస్ ఆపరేషన్స్, హెచ్‌ఆర్.
- అర్హత: డిప్లొమా / డిగ్రీ
- ఎంపిక: రాత పరీక్ష ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17
- వెబ్‌సైట్: www.blrecruit.in

కర్నూలు ఐఐఐటీడీఎంలో ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ

స్పెషలైజేషన్లు
ఫిజిక్స్
మేథమెటిక్స్
మెకానికల్ ఇంజనీరింగ్
కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

కర్నూలులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం) ఫుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులు స్పీడ్ పోస్టు ద్వారా దరఖాస్తు పంపించాలి.

అర్హత వివరాలు

- గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయుల్లో కనీసం 60 శాతం మార్కులు రావాలి.
- మేథమెటిక్స్ విభాగానికి ఎంఎస్సీ (మేథమెటిక్స్ / అప్లయిడ్ మేథమెటిక్స్) పూర్తిచేసి ఉండాలి. గేట్, యూజీసీ, సీఎస్ఐఆర్, ఎన్‌బీహెచ్ఎం, ఇన్‌స్పయిర్ ఫెలోషిప్‌ల్లో ఏదైనా ఒక అర్హత ఉండాలి.
- ఫిజిక్స్ విభాగానికి మెటీరియల్ సైన్స్, ఫిజిక్స్, అప్లయిడ్ ఫిజిక్స్ అంశాలకు సంబంధించి పీజీ చేసి ఉండాలి. గేట్, సీఎస్ఐఆర్ - నెట్, ఇన్‌స్పయిర్ ఫెలోషిప్‌ల్లో ఒక అర్హత అవసరం.
- ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధిత బ్రాంచీల్లో ఎంఈ / ఎంటెక్ / ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. గేట్ అర్హత తప్పనిసరి.

ఎంపిక:

- అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి టెస్టు లేదా ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- అభ్యర్థులు టెస్టు / ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభ ప్రకారం సెలెక్షన్ కమిటీ ప్రవేశాలు కల్పిస్తుంది.
- టెస్ట్ సిలబస్ గేట్-2020 మాదిరిగానే ఉంటుంది.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.500 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.250)
- దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
- అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ విడుదల: ఆగస్టు 18
- టెస్ట్ లేదా ఇంటర్వ్యూ తేదీలు: ఆగస్టు 27 నుంచి 31 వరకు
- చిరునామా: ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్, అకడమిక్ అఫైర్స్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్, జగన్నాథగట్టు, దిన్నెదేవరపాడు, కర్నూలు - 518007
- వెబ్‌సైట్: www.iiitk.ac.in

ఫెలోషిప్

- ఫుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌నకు ఎంపికైన అభ్యర్థులకు రీసెర్చ్ అసిస్టెంట్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు. ఇందుకోసం వారానికి ఎనిమిది గంటలు పనిచేయాలి.
- దీన్ని ప్రతి సెమిస్టరుకు రెన్యువల్ చేసుకోవాలి.
- మొదటి రెండేళ్లు నెలకు రూ.31,000 ; మూడు నుంచి అయిదో సంవత్సరం వరకు నెలకు రూ.35,000 ఇస్తారు.

దిక్కూచి



ఉస్మానియా పిజిఆర్‌సిడిఇలో

డిస్టెన్స్ కోర్సులు

యూజీ, పీజీ, పీజీ డిప్లొమాకి తోడు మరికొన్ని ప్రొఫెషనల్ కోర్సులను ప్రొఫెసర్ జి.రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అందిస్తోంది.

దక్షిణ భారతదేశంలోనే మూడో పురాతన విశ్వవిద్యాలయంగా ఉస్మానియా యూనివర్సిటీకి పేరుంది. 1918లో ఈ యూనివర్సిటీని నిజాం హయాంలో నెలకొల్పారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది తలమానికం. దీనికి అనుబంధంగా క్యాంపస్‌లోనే ప్రొఫెసర్ జి.రామి రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పిజిఆర్‌సిడిఇ)ను ఏర్పాటుచేశారు. తొలితరంలో ప్రారంభమైన దూరవిద్య కేంద్రాల్లో ఇది ఒకటి. ప్రస్తుతం ఆ సంస్థ రాబోయే విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

కోర్సులు - అర్హతలు

- **ఎంబిఎ, ఎంసిఎ:** డిగ్రీ ఉత్తీర్ణతకు తోడు ఏపీ/తెలంగాణ ఐసెట్ లేదా పిజిఆర్‌సిడిఇ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్‌లో క్వాలిఫై కావాలి
- **ఎమ్మే(ఉర్దూ, తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్, హిందీ):** సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ పాసై ఉండాలి.
- **ఎమ్మే(ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్):** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- **ఎమ్మే(ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, సైకాలజీ):** సంబంధిత సబ్జెక్టుతో డిగ్రీ పాసై ఉండాలి.
- **ఎంకాం:** బీకాం పాసై ఉండాలి
- **ఎమ్మెస్సీ మేథ్స్:** సంబంధిత సబ్జెక్టుతో డిగ్రీ పాసై ఉండాలి
- **ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్:** మేథ్స్, స్టాటిస్టిక్స్‌తో డిగ్రీ పాసై ఉండాలి
- **బిఎ, బీకామ్, బిబిఎ:** ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి
- **బిఎ మేథ్స్ అండ్ స్టాటిస్టిక్స్:** మేథ్స్ ఒక సబ్జెక్టుగా ఇంటర్ పాసై ఉండాలి.
- **పీజీ డిప్లొమా ఇన్(మేథ్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్):** మూడేళ్ళ డిగ్రీ పాసై ఉండాలి
- **పీజీ డిప్లొమా ఇన్ బయోఇన్ఫర్మాటిక్స్ :** కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ/ఎమ్మెస్సీ/బీఎస్సీ అగ్రికల్చర్/ బీవీఎస్సీ/బి.ఫార్మసీ/ ఎంబిబిఎస్/ బిడిఎస్/బిఎంఎంఎస్/బియుఎంఎస్/బిహెఎంఎస్/బిఇ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆసక్తి అర్హతలు ఉన్న అభ్యర్థులు ఆక్టోబర్ 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్:www.oucde.net

SCHOLARSHIP ALERT

Panjab University Junior Research Fellowship 2020

Description: University Institute of Engineering and Technology (UIET), Panjab University, Chandigarh, invites application for Panjab University Junior Research Fellowship 2020 from postgraduate degree holders. The fellowship is meant for the project entitled, 'Multi-Modal Framework for Monitoring Active Fire Locations (AFL) & Precision in Allied Agricultural Activities using Communication Technologies'.

Eligibility: The fellowship is open for candidates who have a first-class degree in ME/MTech/MS in Computer Science and Engineering/ Software Engineering/ Information Technology/ Electronics and Communication Engineering with GATE/UGC NET qualification and BE/BTech degree in Computer Science and Engineering/ Software Engineering/ Information Technology/ Electronics and Communication Engineering. **Prizes & Rewards:** INR 35,000 per month plus HRA **Last Date to Apply:** 07-08-2020 **Application mode:** Via email
Short Url: www.b4s.in/aj/CHD2

STFC Meritorious Scholarship Programme

Description: Shriram Transport Finance Company Limited has announced this scholarship programme to provide financial assistance to students from underprivileged families of commercial transport drivers. Under this programme, selected students will receive multi-year scholarships for professional studies after Class 10 and Class 12.

Eligibility: Students currently enroled in Diploma/ITI/Poly technic courses, or Graduation/ Engineering (3-4 year) programmes may apply for this scholarship, if they have scored at least 60% marks in Class 10 and Class 12. Applicants must come from the family of a commercial transport driver with an overall family income of less than INR 4 Lakhs per year.
Prizes & Rewards: Selected students will receive INR 15,000/- per year for ITI/Polytechnic/Diploma studies (max. 3 years), and up to INR 35,000/- per year (max. 4 years) for graduation/engineering studies.
Last Date to Apply: 31-08-2020. **Application mode:** Apply online
Short Url:www.b4s.in/aj/STFC1

NITK Surathkal Jr/Sr Research Fellowship 2020

Description: National Institute of Technology Karnataka, Surathkal invites applications for NITK Surathkal Junior/Senior Research Fellowship 2020 from graduate/postgraduate degree holders. The appointment as a Research Fellow will be on a purely temporary basis.
Eligibility: The Senior Research Fellowship is open for students who hold PG in Control Systems/Machine Design/ Manufacturing and BE/BTech in Mechanical Engineering with a minimum 80% marks or 8.0 CGPA on a 10-point scale. They should have knowledge of MATLAB, CATIA, Solid Works, Ansys, DELMIA, HEEDS, CodeSys PLC Programming, VB, VB.net, CSharp, etc. or minimum 2 years of industry experience in Machine Design.
The Junior Research Fellowship is open for students who have BE/BTech in Mechanical Engineering with minimum 65% marks. They should have knowledge of AutoCAD, CATIA, Solid Works, 3D Modelling, etc. with a minimum 1 year of industry experience of Machine Design, 2D and 3D Modelling and 3D Printing.
Prizes & Rewards: Up to INR 18,000 per month. **Last Date to Apply:** 07-08-2020. **Application mode:** Via email
Short Url: www.b4s.in/aj/TKS3

Courtesy: www.buddy4study.com

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్వధ్యాయా వర్ధతే విద్య
మంగళవారం
4-8-2020

కేంద్రంలో వైద్య కొలువు!

కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.. సంక్షిప్తంగా సీఎంఎస్! ఎంబీబీఎస్ అర్హతతో.. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పలు శాఖల్లో..గ్రేడ్-1, గ్రేడ్-2 హోదాల్లో.. గెజిటెడ్ ఆఫీసర్ ర్యాంకుతో వైద్య వృత్తిలో స్థిరపడేందుకు మార్గం వేసే పరీక్ష! ఎంబీబీఎస్.. తర్వాత పీజీ, సూపర్ స్పెషాలిటీ, డీఎన్‌బీ వంటి కోర్సులు పూర్తి చేస్తే తప్ప.. వైద్య వృత్తిలో స్థిరపడలేమనే భావనలో ఉన్న ఎంబీబీఎస్ విద్యార్థులకు.. కోర్సుచివరి సంవత్సరంలో ఉన్నప్పుడే.. కేంద్రంలో కొలువులకు బాట వేసే పరీక్ష.. కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్!యూపీఎస్సీ.. క్రమం తప్పకుండా.. ప్రతి ఏటా నిర్వహించే కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కు.. తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో.. సీఎంఎస్-2020కు అర్హతలు.. ఎంపిక విధానం.. పరీక్ష తీరుతెన్నుల గురించి తెలుసుకుందాం..

యూపీఎస్సీ సీఎంఎస్ 2020

అయిదు శాఖల్లో వైద్యుల భర్తీ

- యూపీఎస్‌సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ద్వారా కేటగిరీ-1, కేటగిరీ-2 పేరుతో కేంద్రంలో మొత్తం అయిదు విభాగాల్లో వైద్యుల భర్తీ ప్రక్రియ చేపట్టనున్నారు.

కేటగిరీ-1:

- సెంట్రల్ హెల్త్ సర్వీసెస్‌లో జూనియర్ స్కేల్ పోస్ట్స్ - ఖాళీలు: 182

కేటగిరీ-2:

- రైల్వేస్‌లో అసిస్టెంట్ డివిజినల్ మెడికల్ ఆఫీసర్ - 300
- ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ హెల్త్ సర్వీస్‌లో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ - 66 ఖాళీలు
- న్యూ ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ - 04 ఖాళీలు
- ఈస్ట్, నార్త్, సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్స్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గ్రేడ్-2-07 ఖాళీలు.
- ఇలా మొత్తం అయిదు శాఖల్లో కలిపి 559 ఖాళీల భర్తీకి తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది.
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత. చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు, కంప ల్సరీ రొటేటరీ ఇంటర్న్‌షిప్ చేస్తున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయో పరిమితి:** ఆగస్ట్ 1, 2020 నాటికి 32 ఏళ్ల మించకూడదు. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థు లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.

రెండంచెల ఎంపిక ప్రక్రియ

సీఎంఎస్ ద్వారా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో జరగనుంది. అవి.. రాత పరీక్ష, పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ).

ఆన్‌లైన్ విధానంలో రెండు పేపర్లు

- సీఎంఎస్ ఎంపిక ప్రక్రియ తొలిదశ రాత పరీక్షను పార్ట్-1 పేరుతో ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌గా రెండు పేపర్లలో నిర్వహించనున్నారు. ఒక్కో పేపర్‌కు 250 మార్కులు చొప్పున కేటాయించారు. అందుబాటులో ఉండే సమయం రెండు గంటలు.
- ఈ ఆన్‌లైన్ పరీక్షలో పేపర్-1ను జనరల్ మెడిసిన్ అండ్ పిడియాట్రిక్స్, పేపర్-2ను సర్జరీ, గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్, ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ విభాగాల్లో ఉంటాయి.
- పేపర్-1లో జనరల్ మెడిసిన్ నుంచి 96 ప్రశ్నలు, పిడియాట్రిక్స్ నుంచి 24 ప్రశ్నలు మొత్తం 120 ప్రశ్నలు అడుగుతారు.
- పేపర్-2లో సర్జరీ, గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్, ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ మూడు విభాగాల నుంచి 40 ప్రశ్నలు చొప్పున మొత్తం 120 ప్రశ్నలుంటాయి.

1:2 లేదా 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక

సీఎంఎస్ ఎంపిక ప్రక్రియలో తుది దశ పర్సనల్ ఇంటర్వ్యూ. ఇది వంద మార్కులకు జరుగుతుంది. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా మొత్తం ఖాళీలను పరిగణనలోకి తీసుకొని.. ఒక్కో పోస్ట్‌కు ఇద్దరు లేదా ముగ్గురు (1:2 లేదా 1:3 నిష్పత్తిలో) అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూలో అభ్యర్థులకు సామాజిక సమస్యలు, ప్రజారోగ్య సమస్యలపై అవగాహన వంటి అంశాలను పరిశీలిస్తారు.

ప్రొబేషనరీ ఆఫీసర్‌గా

రాత పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూలలోనూ విజయం సాధించి తుది జాబితాలో నిలిచిన అభ్యర్థులు తమకు కేటాయించిన శాఖలు లేదా విభాగాల్లో ముందుగా ఏడాది వ్యవధిలో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ప్రొబేషన్ ముగిసిన తర్వాత సంబంధిత శాఖలు నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే శాశ్వత కొలువు ఖరారవుతుంది. సెంట్రల్ హెల్త్ సర్వీస్ విభాగం, ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్, ఈస్ట్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లలో ప్రొబేషనరీ పిరియడ్‌ను రెండేళ్లుగా నిర్ణయించారు. రైల్వేస్‌లో మాత్రం ఏడాది వ్యవధిలోనే ప్రొబేషనరీ పిరియడ్ ఉంటుంది.

దరఖాస్తు ఉపసంహరణ

కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2020 విషయంలో ప్రధానంగా పేర్కొనాల్సిన అంశం.. తొలిసారిగా దరఖాస్తు ఉపసంహరణకు అభ్యర్థులకు అవకాశం కల్పించడం. ఫలితంగా తమ నన్నద్ధత స్థాయిపై సందేహం, ఇతర కారణాలు ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తును ఉపసంహరించుకోవచ్చు.తద్వారా తదుపరి నోటిఫికేషన్‌కు పూర్తి స్థాయిలో సన్నద్ధత పొందే అవకాశం ఉంటుంది.

ఇతర సంస్థల నియామకాల్లో ప్రాధాన్యం లభించేలా

సీఎంఎస్-2020లో ఇంటర్వ్యూ వరకు వెళ్లి.. ఎంపిక వన్ని అభ్యర్థులు.. ఇతర సంస్థల్లో నియామకాలు పొందేలా యూపీఎస్‌సీ కొత్తగా చర్యలు తీసుకుంది. అందుకోసం అభ్యర్థుల అంగీకారం మేరకు వారు పొందిన మార్కులను పోర్టల్‌లో అందుబాటులో ఉంచనుంది. ఫలితంగా ఈ అభ్యర్థులను ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ప్రైవేట్ సంస్థలు తమ నియామకాల విషయంలో ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంటుంది.

సీఎంఎస్ దరఖాస్తు విధానం

- అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకోసం **https://upsconline.nic.in** వెబ్‌సైట్‌లో ముందుగా లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ. 200 (మహిళా అభ్యర్థులు, ఎస్‌సీ, ఎస్టీ, పీడబ్ల్యుబీడీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు నుంచి మినహాయింపు)

సీఎంఎస్ ముఖ్య తేదీలు

- ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: ఆగస్ట్ 18, 2020
- ఆన్‌లైన్ దరఖాస్తు ఉపసంహరణ అవకాశం: ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకు.
- పరీక్ష తేదీ: అక్టోబర్ 22, 2020
- తెలుగు రాష్ట్రాల్లో రాత పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: **www.upsc.gov.in**

రాత పరీక్షలో విజయం సాధించాలంటే

ఆన్‌లైన్ విధానంలో రెండు పేపర్లుగా నిర్వహించే రాత పరీక్షలో విజయం సాధించాలంటే.. అభ్యర్థులు ఎంబీబీఎస్ కోర్సులోని సబ్జెక్ట్‌లపై గట్టి పట్టు సాధించాలి. ప్రధానంగా పేపర్-1కు సంబంధించి ప్రశ్నల వెయిటేజీని అనుసరించి జనరల్ మెడిసిన్‌పై పూర్తి అవగాహన పెంచుకోవాలి. అదే విధంగా కమ్యూనిటీ హెల్త్, వ్యాక్సీన్స్‌పై పట్టు సాధించడం కూడా అవసరం. ఇదే పేపర్‌లోని పిడియాట్రిక్స్ విభాగంలో ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలంటే.. చైల్డ్ హెల్త్‌కు సంబంధించి జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలు, నవజాత శిశువులకు సంబంధించిన ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- పేపర్-2 సిలబస్‌లో పేర్కొన్న మూడు విభాగాలు(సర్జరీ, గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్, ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్)కు ప్రశ్నల సంఖ్య, వెయిటేజీ పరంగా సమాన వెయిటేజీ ఉంది. అయితే ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్‌లో పరిపూర్ణ అవగాహనతో ఈ విభాగంలో అత్యధిక మార్కులు సొంతం చేసుకునే అవకాశం ఉంది. అదే విధంగా అనాటమీ, అప్లయిడ్ ఫిజియాలజీ వంటి అంశాల్లో పట్టు సాధించడం ద్వారా గైనకాలజీ విభాగంలోనూ మంచి మార్కులు పొందొచ్చు. ప్రివెంటివ్ సోషల్ అండ్ కమ్యూనిటీ మెడిసిన్‌కు సంబంధించి ప్రాథమిక భావనలు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా వర్గాలు,ప్రాంతాలలోని వైద్య సదుపాయాలు, న్యూట్రిషన్, కమ్యూనిటీ మెడిసిన్‌కు సంబంధించి ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి. ఇలా సిలబస్‌ను పరిశీలించి అందులో ప్రశ్నల సంఖ్య, వెయిటేజీని పరిగణనలోకి తీసుకుంటూ.. ఆయా అంశాలపై పట్టు సాధిస్తే రాత పరీక్షలో విజయం సాధించడం తేలికే. నెగెటివ్ మార్కింగ్ విధానం అమల్లో ఉంది. కాబట్టి అభ్యర్థులు ఆయా ప్రశ్నలకు కచ్చితమైన సమాధానాలు ఇవ్వగలిగే విధంగా సన్నద్ధం కావాలి.

చిన్న రైతుల మిత్రులు ఈ ఇంజనీర్లు!

- చిన్న, సన్నకారు రైతుల ఆదాయం 30-40% పెంచుతున్న ఐఐటీ ఇంజనీర్ల బృందం
- కరెంటు, నిర్వహణ ఖర్చు లేకుండా ఇటుకలతో 'కూరగాయలు, పండ్ల కూలర్' నిర్మాణం
- అడవి పందులు, ఏనుగుల నుంచి పంటలను రక్షించుకునే యంత్ర పరికరాల ఆవిష్కరణ

గుణవంత్ నెహెటె, షరయు కులకర్ణి, వికాశ్ ఝూ..

చేతి వరకు వచ్చిన పంటను కూడా నోటి వరకు రానివ్వని గడ్డు పరిస్థితులు చిన్న, సన్నకారు రైతులను కుంగదీస్తుంటాయి. ప్రతిష్టాత్మక ఐఐటీ పట్టా పొందిన యువ ఇంజనీర్లు ఎక్కువ దబ్బు ఇచ్చే కార్పొరేట్ ఉద్యోగాలు లేదా పనులు ఎంచుకోవటం సహజం. అయితే, ఐఐటీ ముంబై నుంచి పట్టా పుచ్చుకున్న ఈ ముగ్గురు మిత్ర బృందం మాత్రం అలా అనుకోలేదు. తమ జీవిక గౌరవ ప్రదంగా గడవడంతో పాటు చిన్న, సన్నకారు రైతుల తలరాతలు మార్చే పనులు చెయ్యాలని కంకణం కట్టుకున్నారు. అంతేకాదు.. రెండేళ్లు తిరిగే సరికి చక్కటి ఆవిష్కరణలను వెలువరించారు. కూరగాయలు, పండ్లు పండించే చిన్న, సన్నకారు రైతుల ఆదాయం 30-40% పెంచుకునే సులభమైన మార్గాలను చూపుతున్నారు. వేద రైతుల మొహాల్లో నవ్వులు పూయిస్తున్న ఈ మిత్ర త్రయం ఆవిష్కరణలేమిటో చూద్దాం రండి..

దేశంలో 60% మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. రైతుల్లో 85% మందికి అరెకరం నుంచి ఐదెకరాల లోపు మాత్రమే భూమి ఉంటుంది. వీరినే చిన్న, సన్నకారు రైతులు అని పిలుస్తున్నాం. వీరి భూముల్లో చాలా వరకు వర్షాధారమైనవే. బోరు కిందనో, బావి కిందనో సాగు చేసుకుంటూ.. పండించిన పంటను వారపు సంతలోనో, అప్పు ఇచ్చిన వ్యాపారికో అయినకాడికి అమ్ముకుంటూ అరకొర ఆదాయంతో కాలం వెళ్లదీస్తూ ఉంటారు చిన్న, సన్నకారు రైతులు. వీరి సమస్యలు ప్రత్యేకం. వాటి పరిష్కారాలూ అంతే. కొనుగోలు శక్తి అంతగా ఉండదు. కాబట్టి వీరి బతుకులను బాగు చేసే ఆవిష్కరణలపై కంపెనీలేవీ ఆసక్తి చూపవు. డబ్బున్న పెద్ద రైతులపైనే వారి దృష్టి ఉంటుంది. మరి ఈ బడుగు రైతుల బతుకుల్ని మాత్రమే పట్టించుకునే వారు లేరా? ఉన్నారు!

ముగ్గురు మిత్రులు..

గుణవంత్ నెహెటె, షరయు కులకర్ణి, వికాశ్ ఝూ.. ఈ ముగ్గురూ ముంబైలోని ఐఐటీ నుంచి రెండేళ్ల క్రితం పట్టా పుచ్చుకున్న ఇంజనీర్లు. చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. అయినా, తమ ప్రొఫెసర్ సూచన మేరకు వట్టి కాళ్లతో మట్టిలో కాళ్లు పెట్టారు. అసలు చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలేమిటో ప్రత్యక్షంగా తెలుసుకుంటే గాని వారికి తగిన సృజనాత్మక పరిష్కారాలు వెతకలేం అని గ్రహించి, గ్రామాల బాట పట్టారు. కొద్ది నెలల పాటు అనేక రాష్ట్రాల్లో మారుమూల ఊళ్లు పట్టుకు తిరిగారు. వారి సమస్యలను, వాటి మూలాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఒక్కొక్కటీ పరిష్కరించే ఆవిష్కరణలు చేస్తున్నారు.. వెలుగు బాటలు వేస్తున్నారు.

'రుకార్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట ఏర్పాటు చేసుకున్న స్టార్టప్ కంపెనీ ద్వారా తమ సృజనాత్మక ఆవిష్కరణలను రైతులకు అందిస్తూ రైతుల ఆదాయం పెంచుతున్నారు. శభాష్ అనిపించుకుంటున్నారు. ఇప్పటికి రెండు ఆవిష్కరణలను రైతులకు అందుబాటులోకి తెచ్చారు. ఒకటి.. విద్యుత్తు అవసరం లేకుండా పనిచేస్తే సబ్జీ(కూరగాయల) కూలర్. రెండు.. అటవీ జంతువుల నుంచి పంటలను రక్షించుకునే సోలార్ దీపం, వింత శబ్దాలు చేసే సోలార్ యంత్రం. మరో మూడు ఆవిష్కరణలు రైతుల క్షేత్రాల్లో ప్రయోగ దశల్లో ఉన్నాయని, త్వరలో వీటిని కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామని రుకార్ట్ బృంద నేత వికాశ్ ఝూ 'సాక్షి'తో చెప్పారు.

చిన్న రైతులు, చిరువ్యాపారులకూ ఉపయోగమే!

సబ్జీ (కూరగాయల) కూలర్‌ను నిర్మించుకున్నాక కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను పండించే చిన్న రైతుల ఆదాయం 30-40 శాతం పెరిగింది. అంతకుముందు సంతలో లేదా వ్యాపారి దగ్గరకు తీసుకెళ్లినా తక్కువ ధరకే ఇవ్వాల్సి వచ్చేది. ఇప్పుడు వ్యాపారులే రైతుల పొలం దగ్గరకు వచ్చి, రైతు చెప్పిన ధరకు కొనుక్కెళ్తున్నారు. కరోనా కష్టకాలంలో ఈ కూలర్లు మరింత ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. మార్కెట్లు సరిగ్గా లేకపోవడం వల్ల రైతుల ఇళ్ల దగ్గరకే వచ్చి వినియోగదారులు కొనుక్కెళ్తున్నారు. కూలర్లు నిర్మించుకున్న వారి ఉత్పత్తులకు మంచి గిరాకీ వచ్చింది. చిన్న రైతులకే కాదు, మార్కెట్లలో చిన్నా చితక వ్యాపారులకు కూడా ఈ కూలర్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఢిల్లీ, ముంబైలోని ధారవి ప్రాంతంలో కూరగాయలు అమ్మే

కూలర్‌లో నీటిని నింపుతున్న రైతు

చిన్న వ్యాపారులు కూడా వీటిని నిర్మించుకుంటున్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను వృథా కాకుండా దాచుకొని మంచి ఆదాయం గడిస్తున్నారు. రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు (ఎఫ్‌పీసిలు), మహిళా స్వయం సహాయక బృందాలు కూడా మా కూలర్ల ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో ఎవరు కోరినా మేమే వచ్చి అక్కడ ఏర్పాటు చేస్తాం. ఒక ప్రాంతం లేదా జిల్లాలో కనీసం 10-15 కూలర్లు నిర్మించుకుంటే.. ఒక్కో సబ్జీ కూలర్ నిర్మాణానికి రూ. 39,000 ఖర్చవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ బస్సు సర్వీసులు పెద్దగా కనిపించని ఒడిశా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో మాకు రవాణా ఖర్చు మహారాష్ట్ర, కర్ణాటకలో కన్నా 30% ఎక్కువ అవుతోంది. ఏపీ, తెలంగాణల్లో రైతులు అడిగితే ఈ కూలర్లను నిర్మిస్తాం.

– వికాశ్ ఝూ, 'రుకార్ట్' స్టార్టప్ వ్యవస్థాపకుడు, ముంబై namaste@rukart.org

కూరగాయల కూలర్‌తో ఆదాయం పెంపు

సాగుబడి

సమస్య: చిన్న, సన్నకారు రైతులు అరెకరం లోనో, ఎకరంలోనో కూరగాయలు, పండ్లను పండిస్తున్నారు. కానీ, వాటిని అతి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ముఖ్య కారణం అవి పాడవ్వకుండా దాచుకునే సదుపాయం లేకపోవటమే. చిన్న రైతులు కోసిన కూరగాయలు, పండ్లను మార్కెట్‌కు చేర్చడానికి 15-16 గంటల వ్యవధి పడుతోంది. అప్పటికి తాజాదనం కోల్పోయి వాడిపోతున్నాయి. దాంతో తక్కువ ధరే దొరుకుతోంది. ధర మరీ తక్కువగా ఉన్నప్పుడు కూడా వెనక్కి తీసుకెళ్లి ఎక్కడ పెట్టుకుంటాం అని ఏదో ఒక ధరకు అమ్ముకొని రైతులు ఉసూరుమంటూ ఇంటికి వస్తుంటారు.

చిన్న రైతు పొలం దగ్గర లేదా ఇంటి దగ్గర ఏర్పాటు నిల్వకేంద్రం ఏర్పాటు చేయగలిగితే కూరగాయలు, పండ్లను ఏదో ఒక ధరకు కొన్న రోజునే అమ్మేయాల్సిన అవసరం ఉండదు. మంచి ధరకు అమ్ముకోగలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. అంతేకాదు.. కూరగాయలు, పండ్లు రైతు దగ్గరి నుంచి వినియోగదారుడికి చేరే లోపే 30 నుంచి 50% పాడైపోతున్నాయి. కోత అనంతర దశలో కూరగాయలు, పండ్ల వృథాను కూడా అరికట్టవచ్చు.

పరిష్కారం: సబ్జీ (కూరగాయల) కూలర్. ఇటుకలు, మెటల్‌తో నిర్మించుకోవచ్చు. విద్యుత్తు అవసరం లేదు. నిర్వహణ వ్యయం లేదు. పండ్లు, కూరగాయలను ఎండాకాలంలోనూ 3-5 రోజులు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో వంద వరకు కూరగాయల కూలర్లను నిర్మించామని, అన్నీ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వికాశ్ ఝూ చెప్పారు. మరో 150 ఆర్డర్లు ఉన్నప్పటికీ కరోనా విలయం కారణంగా రోజుకు రెండు మాత్రమే నిర్మించగలుగుతున్నామన్నారు.

కూరగాయల కూలర్ నిర్మించేదిలా..

కూరగాయల కూలర్ పొడవు 7 అడుగులు, వెడల్పు 6 అడుగులు, ఎత్తు 3 అడుగులు. ఇందులో 120 కిలోల కూరగాయలు లేదా పండ్లతోపాటు 100 కిలోల ఆకుకూరలు నిల్వ చేసుకోవచ్చు. రైతు పొలం లేదా ఇంటి దగ్గర ఈ కూలర్‌ను నిర్మించుకోవచ్చు. ఆరుబయట, సమతలంగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేసుకోవాలి. దానికి పందిరి నీడ కల్పిస్తే మంచిది.

కూలర్ చుట్టూతా ఒక వరుస ఇటుకలు, సిమెంటుతో నిర్మిస్తారు. లోపలి భాగం రెండు, మూడు రకాల లోహాలతో చేసిన పెట్టెలను అమర్చుతారు. ఇటుకల గోడ, లోహపు పెట్టెకు మధ్య ఖాళీ ఉంటుంది. ఆ ఖాళీలో పగటి ఉష్ణోగ్రతను బట్టి రోజుకు 20 నుంచి 40 లీటర్ల వరకు నీరు పోయాల్సి ఉంటుంది. ఫైబర్ ట్రేలలో నింపిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను కూలర్‌లో నిల్వ చేసుకొని తలుపు మూసెయ్యాలి. నీటి చల్లదనం వల్ల కూలర్‌లో ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు తక్కువగా ఉంటుంది. ఇందులో కూరగాయలు కనీసం 3-5 రోజుల పాటు తాజాగా ఉంటాయి. దీన్ని నిర్మించడానికి రెండు-మూడు రోజుల సమయం పడుతుంది. విద్యుత్తు అవసరం లేదు. నిర్వహణ వ్యయం ఏమీ లేదు, రోజూ నీరు పోయటం తప్ప. మూడేళ్ల వరకు మరమ్మతుల అవసరం ఏమీ ఉండదని దీన్ని రూపొందించిన రుకార్ట్ ఇంజనీర్ల బృందం చెబుతోంది.

రైతుల ఆదాయం రెట్టింపు!

ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా లఫ్‌లంగ్ గ్రామంలో నాబార్డ్ ఆర్థిక తోడ్పాటుతో 20 మంది చిన్న రైతులు కూరగాయల కూలర్లను నిర్మించుకున్నారు. ఆదాయం అంతకు ముందుతో పోల్చితే దాదాపు రెట్టింపు అయ్యిందని 'రుకార్ట్' తెలిపింది. బీన్స్, టమాటో, క్యాబేజి, వంకాయలను లఫ్‌లంగ్ వాటర్‌షెడ్ ప్రాంత రైతులు సాగు చేస్తున్నారు. ఆదివారం రామగిరి మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముకునే వారు. అక్కడి దళారి వ్యాపారులు చెప్పిందే ధరగా ఉండేది. కూలర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత కూరగాయలను నిల్వ చేసుకొని రైతులంతా ఒక మాట మీద ఉండి మంచి ధరకు అమ్ముకుంటున్నారు. వ్యాపారులే ఇప్పుడు రైతుల దగ్గరకు వచ్చి చెప్పిన ధర ఇచ్చి కొనుక్కెళ్తున్నారు. ఇదీ కరెంటు అవసరం లేని కూలర్ల మహత్తు!

ఇటుక కూలర్ వల్ల రైతుల ఆదాయంలో పెరుగుదల

కూరగాయ	పాత ధర (కిలో/రూ.)	కొత్త ధర (కిలో/రూ.)
బీన్స్	20-25	40
టమాటో	10	20
వంకాయలు	15	20
బెండ	15	30
క్యాబేజి	10	30

విశాఖ ఐఐఎంలో స్టార్టప్ ప్రోగ్రామ్

విశాఖపట్నంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక స్టార్టప్ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. వ్యాపార ఆలోచనలు ఉంటే చాలు... వాటికి ఒక ఆచరణాత్మక రూపం కల్పించడం, మెంటారింగ్, నెట్‌వర్కింగ్ ద్వారా మహిళలకు ప్రోత్సాహం అందించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఐఐఎం బెంగళూరు సహకారంతో ఐఐఎం విశాఖపట్నం దీన్ని నిర్వహిస్తోంది.

వ్యాపారవేత్తలుగా మారాలనుకొనే మహిళలు ఈ స్టార్టప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. కంపెనీకి ఫౌండర్ లేదా కో-ఫౌండర్ హోదాలో ఉండాలి. వయసు 18 ఏళ్లు నిండాలి. మొత్తం మూడు దశల్లో ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తారు. ప్రోగ్రామ్ మొత్తం పూర్తిగా ఉచితం. దరఖాస్తు దశ నుంచి ప్రోగ్రామ్ పూర్తయ్యేవరకు ఎలాంటి ఫీజులు వసూలుచేయరు.

మూడు దశల్లో...

- మొదటి దశలో అయిదు వారాలు ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్వయం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా వీటిని నిర్వహిస్తారు.
- రెండో దశలో ఎంపిక చేసిన స్టార్టప్‌లను వర్చ్యువల్ పద్ధతిలో అభివృద్ధి చేస్తారు.
- మూడో దశలో స్టార్టప్‌లను ఆరు నెలలు ఇంక్యుబేషన్‌కు పంపిస్తారు. ఈ దశలో సంబంధిత భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేయాలి. స్టార్టప్‌లు తమ ఉత్పత్తులు లేదా సేవలను స్క్రీనింగ్ కమిటీకి పంపించాలి.
- ప్రోగ్రామ్ పూర్తిచేసినవారు బెంగళూరు, విశాఖపట్నం ఐఐఎంలలోని ప్రొఫెసర్లు, నిపుణులు, తోటి వ్యాపారవేత్తలతో సంప్రదించే అవకాశం ఉంటుంది. పరిశ్రమల అధిపతులు, తమ స్టార్టప్‌కు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే ఇన్వెస్టర్లను కూడా కలిసే అవకాశం ఉంటుంది. ప్రారంభించిన స్టార్టప్‌ల పనితీరును ఏడాదిపాటు ప్రతి మూన్నెళ్ల కోసారి ఐఐఎంలు పర్యవేక్షిస్తాయి. ఈ ప్రక్రియలో స్టార్టప్ విజయానికి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారు.
- ఆసక్తి ఉన్న మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఒక్క వ్యాపార ఆలోచనను మాత్రమే దరఖాస్తులో ప్రస్తావించాలి.
- దరఖాస్తుకు చివరి తేదీ: 21 ఆగస్టు
- ఈమెయిల్: wspqueries@iimb.ac.in
- వెబ్‌సైట్: https://www.iimv.ac.in/

దిక్సూచి

- **మొత్తం 559 ఖాళీలు ఉన్నాయి. వీటిలో**
- సెంట్రల్ హెల్త్ సర్వీస్‌లో జూనియర్ స్కేల్ పోస్టులు - 182 (8 ఖాళీలను దివ్యాంగులకు కేటాయించారు).
- రైల్వేస్‌లో అసిస్టెంట్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్లు - 300 (12 ఖాళీలను దివ్యాంగులకు కేటాయించారు).
- ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ హెల్త్ సర్వీసుల్లో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు - 66 (ఒక ఖాళీని దివ్యాంగులకు ప్రత్యేకించారు).
- న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు - 4 (ఒక ఖాళీని దివ్యాంగులకు ఉద్దేశించారు).
- ఈస్ట్, నార్త్, సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్లలో గ్రేడ్ 2 జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు - 7.

వయసు

- ఆగస్టు 1 నాటికి జూనియర్ స్కేల్ పోస్టులకు 35 ఏళ్లు; మిగిలినవాటికి 32 ఏళ్లు మించకూడదు.
- ఎస్సీ, ఎస్టీ, సైనికులకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు సడలింపు వర్తిస్తుంది.

అర్హత వివరాలు

- ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాక్టికల్స్ కూడా పూర్తి కావాలి. ఆఖరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం రొటేటింగ్ ఇంటర్న్‌షిప్ చేస్తున్నవారు కూడా పరీక్ష రాయవచ్చు. వీరికి ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన తరవాతనే పోస్టింగు ఇస్తారు.

కేంద్ర సంస్థల్లో మెడికల్ ఉద్యోగాలు



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో మెడికల్ ఆఫీసర్ల ఖాళీలను భర్తీ చేస్తారు. మహిళలకు ప్రాధాన్యం ఉంటుంది.

సీఎంఎస్ పరీక్ష విధానం

- ఇందులో రెండు పార్టులు ఉంటాయి.
- పార్టు - 1 పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ టెస్టు. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 250 మార్కులు కేటాయించారు. మొత్తం మార్కులు 500. ప్రతి పేపరుకూ రెండు గంటల పరీక్ష సమయం ఇస్తారు.
- పేపర్ - 1లో 120 ప్రశ్నలు ఇస్తారు. జనరల్ మెడిసిన్ నుంచి 96 ప్రశ్నలు, పీడియాట్రిక్స్ నుంచి 24 ప్రశ్నలు వస్తాయి.
- పేపర్ - 2లో సర్జరీ, గైనకాలజీ అండ్ అబ్‌స్టెట్రిక్స్, ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ విభాగాలకు సంబంధించి ఒక్కోదానిలో 40 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నలన్నీ ఎంబీబీఎస్ స్థాయిలో ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. పరీక్ష ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.
- కంప్యూటర్ బేస్డ్ టెస్టులో అర్హత పొందినవారిని పార్టు - 2కి అనుమతిస్తారు. ఇందులో పర్సనాలిటీ టెస్టు లేదా ఇంటర్వ్యూ ఉంటుంది. దీనికి 100 మార్కులు కేటాయించారు.
- ఇందులో జనరల్ నాలెడ్జ్, అకడమిక్ ప్రతిభ, సామాజిక అవగాహన, నిర్ణయాత్మక ధోరణి, నాయకత్వ లక్షణాలు అంశాలను పరీక్షిస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
- దరఖాస్తు ఫీజు: రూ.200 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- సీఎంఎస్ పరీక్ష తేదీ: అక్టోబరు 22
- పరీక్ష కేంద్రాలు: తిరుపతి, విశాఖపట్నం
- వెబ్‌సైట్: https://upsc.gov.in

UPSC

అడ్మిషన్లు

క్యాట్ 2020

క్యాట్ 2020 నోటిఫికేషన్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) విడుదల చేసింది. ఐఐఎంలు ఆఫర్ చేసే పీజీ, ఫెలో ప్రోగ్రామ్‌ల్లో సీటు ఎంపికకు సంబంధించి క్యాట్ స్కోర్ ప్రాథమిక ఆధారం మాత్రమే. వేరే మేనేజ్‌మెంట్ కళాశాలలు సైతం ఈ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటాయి. ఎంపిక ప్రక్రియతో ఐఐఎంలకు సంబంధం ఉండదు. ఈ టెస్ట్ నవంబర్ 29న రెండు సెషన్లుగా జరుగనుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 5న ఆరంభమై సెప్టెంబర్ 16తో ముగుస్తుంది. పరీక్ష ఫీజు రూ.2000. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులకు రూ.1000. యావత్తు ప్రక్రియ పూర్తయ్యే వరకు ఒకే ఈమెయిల్ ఐడి అలాగే మొబైల్ నెంబరు ఉపయోగించాలి. **వెబ్‌సైట్:** https://iimcat.ac.in

ఎన్ఐఎబిలో పిహెచ్‌డి

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఎబి) పిహెచ్‌డికి దరఖాస్తులు కోరుతోంది. తదుపరి జనరేషన్ వ్యాక్సిన్స్ నుంచి ఇమ్యూనాలజీ, పొటీన్ ఇంజనీరింగ్, డిసీజ్ డయాగ్నస్టిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్, న్యూట్రిషన్ తదితర అంశాల్లో పరిశోధనలు సాగిస్తోంది. అసక్తి, అర్హతలు ఉన్న అభ్యర్థులు ఆగస్టు 16లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ ఉంటుంది.
వెబ్‌సైట్:www.niab.res.in, www.niab.org.in,
for quaries: accademic@ niab.org.in

డీటీయూలో వివిధ కోర్సులు

ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ(డీటీయూ) 2020-21 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఎంబీఏ(ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ వెంచర్ డెవలప్‌మెంట్, ఫ్యామిలీ బిజినెస్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్), బీబీఏ, బీఏ(హెచ్) ఎకనామిక్స్ కోర్సులు ఉన్నాయి. ఇంటర్, బ్యాచిలర్ డిగ్రీ పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 14లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: http://dtu.ac.in

నల్సార్ ఎంబిఎ

దిక్సూచి



దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 10

మన దేశంలోనే పేరెన్నికగన్న న్యాయ విశ్వవిద్యాలయం 'నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా'. విశిష్ట పద్ధతిలో లా కోర్సును అందిస్తున్న ఈ సంస్థ 2013లోనే ఎంబిఎ కోర్సును ఆరంభించింది. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబిఎ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు 10లోపు దరఖాస్తు చేసుకోవాలి.

నల్సార్ సంస్థకు 50 ఎకరాల ఎకో ఫ్రెండ్లీ క్యాంపస్ ఉంది. వై-ఫైకి తోడు జాతీయ, అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ స్కూళ్ళలో పనిచేసిన అనుభవం ఉన్న ఫ్యాకల్టీ ఉంది. పరిశ్రమతో సంబంధం - అందుకు అవసరమైన సన్నద్ధత కలిగిన శిక్షణ, ఇంటర్ డిసిప్లినరీ టీచింగ్ - లెర్నింగ్ ప్రాసెస్, ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న విధానాలను కోర్సులో భాగం చేశారు. నల్సార్ అందిస్తున్న ఎంబిఎ పూర్తిగా ఇంటర్ డిసిప్లినరీ ప్రోగ్రామ్. ఎకనామిక్స్, మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ బిజినెస్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్ ఫండమెంటల్స్‌తో మొదలుపెట్టి లా, అకౌంటెన్సీ, కోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలన్నింటినీ కలగలిపి ఈ కోర్సును తీర్చిదిద్దింది.

రెండేళ్ళ కాలవ్యవధి కలిగిన ఈ కోర్సులో ఆరు టెర్మ్‌లు ఉంటాయి. కోర్సులో చేరిన ప్రతి విద్యార్థి మూడు ఇంటర్న్‌షిప్‌లు, పన్నెండు లైవ్ ప్రాజెక్టులు /మెటర్న్‌షిప్స్ చేయాల్సి ఉంటుంది. ప్రాక్టికల్ అనుభవానికి ప్రాధ్యాన్యం ఉన్న కోర్సు ఇది.

స్పెషలైజేషన్లు

కోర్సులో వివిధ స్పెషలైజేషన్లు ఉన్నాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ కేపిటల్ మార్కెట్స్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ అండ్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ గవర్నెన్స్, ఇన్నోవేషన్ అండ్ సస్టయినబిలిటీ మేనేజ్‌మెంట్, బిజినెస్ రెగ్యులేషన్స్, కోర్ట్ మేనేజ్‌మెంట్‌ను స్పెషలైజేషన్లుగా అందిస్తోంది.

అర్హత

కనీసం 50 శాతం మార్కులు లేదా అందుకు సమానమైన జిపిఎతో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. క్యాట్, ఎక్స్‌ఎటి, జిఆర్ఇ, జిమ్యాట్, సీమ్యాట్ స్కోర్‌లో ఏదైనా ఆమోదిస్తారు. ఇవేవీ లేనిపక్షంలో నల్సార్ మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను ఆన్‌లైన్‌లో రాయాల్సి ఉంటుంది. దీన్ని ఆగస్టు 16న నిర్వహిస్తున్నారు. అదే రోజు ఆన్‌లైన్ మోడ్‌లోనే గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఉంటాయి.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఆగస్టు 10
- **ఎంపిక:** ప్రవేశ పరీక్ష ద్వారా
- **ప్రవేశ పరీక్ష తేదీ:** ఆగస్టు 16
- **వెబ్‌సైట్:** https://doms.nalsar.ac.in/apply/

యూపీఎస్సీ- సీడీఎస్ ఎగ్జామ్(2)-2020

- 344 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యర్థులు అర్హులు
- రాత పరీక్ష తేదీ: 08.11.2020

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)... కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(2)-2020కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇండియన్ మిలిటరీ అకాడెమీ (డెహ్రాడూన్), ఇండియన్ నావెల్ అకాడెమీ (ఎజిమళ), ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ(హైదరాబాద్), ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ(చెన్నై)ల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పరీక్ష పేరు:** కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామ్ (2)-2020
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 344

విభాగాల వారీగా ఖాళీలు

- ఇండియన్ మిలిటరీ అకాడెమీ, డెహ్రాడూన్-100
- ఇండియన్ నావెల్ అకాడెమీ, ఎజిమళ-26
- ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ, హైదరాబాద్-32
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ(పురుషులు), చెన్నై-169
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ(మహిళలు), చెన్నై-17

విద్యార్హతలు

- ఇండియన్ మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీల్లో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ లేదా తత్సమాన అర్హత ఉండాలి.
- ఇండియన్ నావెల్ అకాడెమీలో ప్రవేశానికి ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేయాలి.
- ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో ప్రవేశానికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీతోపాటు 10+2 స్థాయిలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ చదివి ఉండాలి లేదా బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తి చేయాలి.

వయసు

- ఇండియన్ మిలిటరీ అకాడెమీకి అవివాహిత పురుష అభ్యర్థులు 02.07.1997 నుంచి 01.07.2002 మధ్య జన్మించి ఉండాలి.
- ఇండియన్ నావెల్ అకాడెమీకి అవివాహిత పురుష అభ్యర్థులు 02.07.1997 నుంచి 01.07.2002 మధ్య జన్మించి ఉండాలి.
- ఎయిర్‌ఫోర్స్ అకాడెమీకి జులై 01,2021 నాటికి వయసు 20 ఏళ్ల నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ(ఎస్ఎస్సీ కోర్సు పురుషులు) కోసం అవివాహిత పురుష అభ్యర్థులు 02.07.1996 నుంచి 01.07.2002 మధ్య జన్మించి ఉండాలి.
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ(ఎస్ఎస్సీ కోర్సు మహిళలు నాన్ టెక్నికల్) కోసం అవివాహిత మహిళలు 02.07.1996 నుంచి 01.07.2002 మధ్య జన్మించి ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

- రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుంది. ఇండియన్ మిలిటరీ అకాడెమీ, ఇండియన్ నావెల్ అకాడెమీ, ఎయిర్‌ఫోర్స్ అకాడెమీల్లో ప్రవేశానికి రాత పరీక్ష 300 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష ఆబ్జెక్టివ్ తరహాలో జరుగుతుంది. ఇందులో ఇంగ్లిష్‌కు 100 మార్కులు; జనరల్ నాలెడ్జ్‌కు 100 మార్కులు; ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్‌కు 100 మార్కులు ఉంటాయి. అలాగే ఈ విభాగాలకు సంబంధించి ఇంటర్వ్యూకు 300 మార్కులు కేటాయించారు.
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీలో ప్రవేశం కోసం 200 మార్కులకు రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో జరుగుతుంది. ఇందులో ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్ ఉంటాయి. దీనికి ఇంటర్వ్యూ 200 మార్కులకు నిర్వహిస్తారు.

ముఖ్య సమాచారం

- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం
- **పరీక్ష ఫీజు:** మహిళలు, ఎస్సీ/ఎస్టీలకు దరఖాస్తు ఫీజు నుంచి మినహాయింపు ఉంది. మిగతా అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.200.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.08.2020
- **దరఖాస్తుల ఉపసంహరణ:** 01.09.2020 నుంచి 07.09.2020 మధ్య దరఖాస్తులను ఉపసంహరించుకోవచ్చు.
- **వెబ్‌సైట్:** http:// upsconline. nic.in

ఆర్మీ జాబ్స్

సైన్యంలో.. డాక్టర్

- ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్(ఎస్ఎస్సీ) నోటిఫికేషన్ విడుదల
- ఎంబీబీఎస్ ఉత్తీర్ణులు అర్హులు
- దరఖాస్తులకు చివరి తేది: 16.08.2020

భారత సైన్యంలోని సాయుధ దళాల వైద్య సేవల కోసం ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్.. షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్సీ) ప్రాతిపదికన డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంబీబీఎస్ మొదటి లేదా రెండో ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించిన స్త్రీ, పురుష అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 16 తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

- **మొత్తం పోస్టుల సంఖ్య :** 300(పురుషులు -270, మహిళలు-30)

ఏఎఫ్ఎమ్ఎస్

- ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (ఏఎఫ్ఎమ్ఎస్).. భారత రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఇది సైన్యానికి సంబంధించిన మిలిటరీ ఆసుపత్రుల్లో వైద్యుల నియామకాలను చేపడుతుంది. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ నిర్దేశించిన బాధ్యతలు, మార్గదర్శకాలకు అనుగుణంగా డైరెక్టర్ జనరల్(డీజీ) పనిచేస్తారు.

అర్హతలు

- ఎంబీబీఎస్ మొదటి లేదా రెండో ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించాలి
- అభ్యర్థులు ఏదైనా రాష్ట్ర వైద్యమండలి/ఎంసీఐలో తమ పేరును నమోదు(పర్మనెంట్ రిజిస్ట్రేషన్) చేసుకొని ఉండాలి.
- స్టేట్ మెడికల్ కౌన్సిల్/ఎంసీఐ/ఎన్‌బీఈ గుర్తించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ/ డిప్లొమా హోల్డర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- జూన్ 30, 2020 లేదా అంతకుముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.
- **వయసు :** డిసెంబర్ 31,2020 నాటికి 45 ఏళ్లకు మించకుండా ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

- దరఖాస్తులను మెరిట్ ప్రాతిపదికన షార్ట్‌లిస్ట్ చేసి, ఇంటర్వ్యూలకు పిలుస్తారు.
- సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్‌ల ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.
- ఢిల్లీ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న ఆర్మీ హాస్పిటల్(ఆర్ అండ్ ఆర్)లో.. ఇంటర్వ్యూలు, మెడికల్ టెస్ట్‌లను నిర్వహించి.. అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

వేతనాలు

- ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఆకర్షణీయమైన వేతనాలతోపాటు ఇతర ప్రోత్సాహకాలు కూడా పొందవచ్చు. డిఫెన్స్ పే మ్యాట్రిక్స్ 10 లెవల్ ప్రకారం-వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలు అందుకుంటారు.
- బేసిక్ పే కింద రూ.61,300+ఎంఎస్‌పీ రూ.15,500+హెచ్ఆర్ఏ లభిస్తుంది. ఇవే కాకుండా ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సుల కింద రూ.3600-7200, డ్రెస్ అలవెన్సుల కింద రూ.20 వేలు అందుతాయి. అంతేకాకుండా డియర్‌నెస్ అలవెన్సులు, ప్రాంతాన్ని బట్టి వసతి సౌకర్యాలు లభిస్తాయి. అలాగే పీజీ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు.. పీజీ అలవెన్స్, స్పెషలిస్ట్ పేకు అర్హులు.
- సంవత్సరంలో 60 రోజుల వార్షిక సెలవులు, 20 రోజుల సాధారణ సెలవులు, ప్రయాణ రాయితీలు, ఉద్యోగి తల్లిదండ్రులకు, అతని కుటుంబానికి ఉచిత వైద్యం, బీమా సౌకర్యాలు వంటివి లభిస్తాయి.
- ఎంపికైన అభ్యర్థులు ఎయిర్‌ఫోర్స్/నేవీ కెప్టెన్ ర్యాంకు హోదాను పొందుతారు.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ :** 16.08.2020
- **దరఖాస్తు ఫీజు :** రూ.200
- **వెబ్‌సైట్ :** www.amcsscentry.gov.in

ఐబీపీఎస్-1167 పీవో/ఎంటీ పోస్టులు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్)..2021-22 సంవత్సరానికి వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్స్/మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

మొత్తం పోస్టుల సంఖ్య: 1167

పాల్గొనే బ్యాంకులు

- బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

విద్యార్హత

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు

- 01.08.2020 నాటికి 20-30 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు సడలింపు లభిస్తుంది.

Institute of Banking Personnel Selection

ఎంపిక విధానం

- ఆన్‌లైన్ ప్రిలిమినరీ, ఆన్‌లైన్ మెయిన్ పరీక్షలు, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ప్రిలిమినరీ పరీక్ష..** ఆన్‌లైన్ విధానంలో 100 ప్రశ్నలు-100 మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ప్రిలిమినరీ జరుగుతుంది. పరీక్ష సమయం 60 నిమిషాలు. ఇందులో ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30 ప్రశ్నలు-30 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 35 ప్రశ్నలు-35 మార్కులు, రీజనింగ్ ఎబిలిటీ 35 ప్రశ్నలు-35 మార్కులకు ఉంటాయి. ప్రిలిమినరీ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులను మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.
- **మెయిన్ పరీక్ష..** ఆన్‌లైన్ విధానంలో ఆబ్జెక్టివ్ తరహాలో 155 ప్రశ్నలు-200 మార్కులకు జరుగుతుంది. ఇందులో రీజనింగ్ అండ్ కంప్యూటర్ అప్టిట్యూడ్ 45 ప్రశ్నలు-60 మార్కులు; జనరల్/ఎకానమీ/బ్యాంకింగ్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు-40 మార్కులు; ఇంగ్లిష్ లాంగ్వేజ్ 35 ప్రశ్నలు-40 మార్కులు; డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ 35 ప్రశ్నలు-60 మార్కులకు ఉంటాయి. దీంతోపాటు ఇంగ్లిష్ లాంగ్వేజ్(లెటర్ రైటింగ్, ఎస్సే)పై జరిగే పరీక్షలో 2 ప్రశ్నలు 25 మార్కులకు ఉంటాయి. మొత్తం పరీక్ష సమయం మూడున్నర గంటలు.
- ప్రిలిమినరీ, మెయిన్‌లో ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలకు నెగిటివ్ మార్కులు ఉంటాయి. ప్రతి పొరపాటు సమాధానానికి 0.25 మార్కుల కోత విధిస్తారు.
- మెయిన్‌లోనూ ప్రతిభ చూపిన వారిని ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తారు. ఇంటర్వ్యూకు 100 మార్కులు కేటాయించారు. ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూలకు తుది ఎంపికలో 80:20 నిష్పత్తిలో వెయిటేజీ లభిస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో
- **దరఖాస్తు ఫీజు:** ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.175, మిగతా అభ్యర్థులకు రూ.850
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020
- **ప్రిలిమినరీ పరీక్ష తేదీలు:** 03.10.2020, 10.10.2020,11.10.2020
- **మెయిన్ పరీక్ష తేదీలు:** 28.11.2020
- **ఇంటర్వ్యూలు:** జనవరి/ఫిబ్రవరి 2021
- **వెబ్‌సైట్:** https://www.ibps.in/

కారు డోర్ లాక్.. ముగ్గురు చిన్నారులు మృతి

కృష్ణా జిల్లా రేమల్లెలో విషాదం

మృతిచెందిన చిన్నారులు సుహానా పర్వీన్, షేక్ అప్సానా, రింపా యాస్మిన్

రేమల్లే(హనుమాన్‌జంక్షన్ రూరల్): ముక్కు పచ్చలారని ముగ్గురు చిన్నారులు కారులో చిక్కుకుని ఊపిరాడక మరణించారు. ఈ విషాద ఘటన కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రేమల్లెలోని మోహన్ స్పిన్‌టెక్స్ ఫ్యాక్టరీలో గురువారం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు క్వార్టర్స్ వద్ద ఆడుకుంటూ పక్కనే ఆగి ఉన్న కారులోకి ఎక్కారు. కారు డోర్స్ లాక్ పడటంతో ముగ్గురు చిన్నారులు వాహనంలో ఇరుక్కుపోయారు. సమీపంలో ఎవ్వరూ లేకపోవటం, చిన్నారులకు డోర్ తెరవటం తెలియకపోవటంతో ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరయ్యారు. కొద్దిసేపటి తర్వాత క్వార్టర్స్‌కి వెళ్తున్న కార్మికులు కారులో చిన్నారులు విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కారు యాజమానికి సమాచారం ఇచ్చి డోరు ఓపెన్ చేసి సరికే ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన చిన్నారులు సుహానా పర్వీన్ (6), షేక్ అప్సానా (6), రింపా యాస్మిన్ (6)లుగా గుర్తించారు. మృతుల తల్లిదండ్రులు జీవనోపాధి నిమిత్తం అసోం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చి గతేడాదిగా మోహన్ స్పిన్‌టెక్స్‌లో పనిచేస్తున్నారు. ఈ ఘటనపై వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్ల విస్తరణకు టెండర్లు

- జ్యుడీషియల్ ప్రివ్యూ సూచనల మేరకు నిబంధనల సవరణ
- రూ.1,474.96 కోట్లతో టెండర్లను పిలవనున్న ప్రభుత్వం
- వచ్చే నెల 14, 15 తేదీల్లో టెండర్లు ఓపెన్

సాక్షి, అమరావతి: ఏపీలో రహదార్ల విస్తరణ పనులు శరవేగంగా జరగనున్నాయి. దశల వారీగా రాష్ట్రంలో 1,243.51 కి.మీ. మేర రూ.2,978.51 కోట్లతో రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) రుణ సాయంతో ఈ రహదారుల విస్తరణ చేపట్టనున్నారు. ఇందులో 70 శాతం ఎన్‌డీబీ, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నాయి. రాష్ట్ర, జిల్లా రహదారుల అభివృద్ధికి సంబంధించి మొదటి దశలో విస్తరణ పనులు జరగనున్నాయి. జ్యుడీషియల్ ప్రివ్యూ సూచనల మేరకు సవరణలు చేసిన ప్రభుత్వం ఈ నెలలోనే టెండర్లు పిలవనుంది.

జ్యుడీషియల్ ప్రివ్యూ పరిశీలన

- రూ.100 కోట్ల పై బడిన ఏ ప్రాజెక్టు అయినా పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు టెండర్ డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూ పరిశీలనకు పంపుతున్నారు.
- ఈ మేరకు టెండర్ డాక్యుమెంట్లను మే 28న జ్యుడీషియల్ ప్రివ్యూకు పంపించగా, పరిశీలన పూర్తయింది.
- రాష్ట్ర, జిల్లా రహదారుల అభివృద్ధికి సంబంధించి మొదటి దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,978.51 కోట్లు కేటాయించింది. ఇందులో తొలి దశలో రూ.1,474.96 కోట్లతో మొత్తం 91 రోడ్ల విస్తరణ పనులకు ఈ నెల 12, 14 తేదీల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు.

జిల్లాల వారీగా టెండర్లను ఆహ్వానించనుంది.

మొదటి దశలో తొమ్మిది జిల్లాల్లో 1,474.96 కోట్లతో టెండర్లు

- మొదటి దశలో ప.గో., తూ.గో., కృష్ణా, విశాఖ, కడప, అనంత, ప్రకాశం, కర్నూలు, చిత్తూరు.. తొమ్మిది జిల్లాల్లో టెండర్లు పిలవనున్నారు.
- ఈ నెల 12న రూ.792.78 కోట్లతో కడప, ప్రకాశం, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు టెండర్లు ఆహ్వానిస్తారు. ఈ నెల 14న రూ.682.18 కోట్లతో ప.గో., తూ.గో., కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో బిడ్లు ఆహ్వానిస్తారు.
- వచ్చే నెల 14, 15 తేదీల్లో టెండర్లను తెరిచి పనుల్ని ఖరారు చేస్తారు.

బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు గురువారం హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీర్రాజును చిరంజీవి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. -సాక్షి, అమరావతి

ఎఫ్‌పీవోల నోడల్ ఏజెన్సీగా వ్యవసాయ శాఖ

రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవోలు) ఏర్పాటు, నిర్వహణ బాధ్యతను వ్యవసాయ శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకమైన ఎఫ్‌పీవోల నిర్వహణకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారు. వ్యవసాయ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో సలహా సంప్రదింపుల కమిటీని, జిల్లా స్థాయిలో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది.

- రాష్ట్రస్థాయి సలహా సంప్రదింపుల కమిటీకి వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు.
- వ్యవసాయ అనుబంధ శాఖల కార్యదర్శులు, నాబార్డ్, ఎస్ఎల్‌బీసీ, ఎస్ఎఫ్ఏసీ, ఎన్ఎస్‌డీసీలతో ఇద్దరు వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు ఈ కమిటీలో ఉంటారు.
- నాబార్డ్ ప్రతినిధి రాష్ట్రస్థాయి కమిటీకి మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు.
- జిల్లా స్థాయి నిర్వహణ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారు.
- వివిధ శాఖలకు చెందిన మరో తొమ్మిది మంది సభ్యులుగా ఉంటారు.

దసరా ముహూర్తం!

ఏడాదిలో తెలంగాణ కొత్త సచివాలయ నిర్మాణం పూర్తి

కొత్త సచివాలయ భవనం నమూనా

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ కొత్త సచివాలయ భవనాన్ని ఏడాది కాలంలోనే సిద్ధం చేయాలన్న లక్ష్యంతో వేగంగా పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే దసరా రోజున పనులు ప్రారంభించి తదుపరి దసరాకు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేస్తోంది.

- డెక్కన్-కాకతీయ శైలిలో రూపుదిద్దుకోబోతున్న తెలంగాణ సచివాలయ భవనం ఎత్తు 278 అడుగులు. ఇందులో మధ్యభాగంలో ఉండే ప్రధాన గుమ్మటం ఎత్తే 111 అడుగులు కావటం విశేషం. భవనం మొత్తం ఏడంతస్తులుగా ఉండనుంది.
- కొత్త సచివాలయ బేస్‌మెంట్‌కు రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో లభించే ఎర్ర రాతిని వినియోగించనున్నారు.
- ఢిల్లీలోని పార్లమెంటు భవనాన్ని ఈ రాతితోనే నిర్మించారు.
- ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ.450 కోట్లు.

మృతి చెందిన హోంగార్డుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2019 జూలై 17 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 22 వరకు మృతి చెందిన 55 మంది హోంగార్డుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2.75 కోట్లు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఈ మేరకు పరిపాలనా అనుమతులు ఇస్తూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఉత్తర్వులిచ్చారు. కాగా, రాష్ట్ర అగ్నిమాపక శాఖలో అత్యవసర సేవల ఆధునీకరణకు రూ.5.90 కోట్లు, ఇంటిలిజెన్స్ విభాగంలో మౌలిక వసతుల కల్పనకు రూ.1.51 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎంఎస్ఎంఈలకు రూ.2,610 కోట్ల రుణాలు

రైతులకు రూ.1,523 కోట్లు

- పాడుపు సంఘాలకు రూ.2,204 కోట్లు
- ఇతర వాణిజ్య కార్యకలాపాలకు రూ.465 కోట్లు
- ఇప్పటివరకు 3.88 లక్షల ఖాతాలకు రూ.6,802 కోట్ల రుణాలు

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్' ప్యాకేజీ ద్వారా రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన 3,88,858 ఖాతాలకు ఇప్పటివరకు బ్యాంకులు రూ.6,802 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. ఇందులో భాగంగా లాక్‌డౌన్‌తో దెబ్బతిన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం (ఈసీఎల్‌జీఎస్) వర్తింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 92,146 ఎంఎస్ఎంఈలకు ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం కింద బ్యాంకులు రూ.2,610 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలాఖరు వరకు ఈ పథకాన్ని వర్తింప చేయనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంఎస్ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో బ్యాంకులు రుణాల మంజూరుకు శ్రద్ధ చూపిస్తున్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

- కేంద్ర ప్యాకేజీ కింద కిసాన్ క్రెడిట్ కార్డుపై ఇప్పటివరకు రాష్ట్రంలోని 45,094 రైతుల ఖాతాలకు బ్యాంకులు రూ.1,523 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. 2,60,986 స్వయం సహాయక సంఘాల ఖాతాలకు రూ.2,204 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. చిన్న వ్యాపారాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న 25,527 ఖాతాలకు రూ.465 కోట్ల రుణాలను మంజూరు చేశాయి.

రూ.10,000 కోట్ల రుణాలు లక్ష్యం

'ఎంఎస్ఎంఈలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రీస్టార్ట్ ప్యాకేజీతో పాటు కేంద్ర ప్రకటించిన ప్యాకేజీ ప్రయోజనాలను అందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. నెలకు రెండుసార్లు బ్యాంకర్ల సబ్ కమిటీతో సమావేశమై రుణాలను వేగంగా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించాం. కేంద్రం పేర్కొన్న నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలకు రూ.10,000 కోట్ల వరకు రుణం లభించాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.6 వేల కోట్లకుపైగా మంజూరయ్యాయి'

- జే.సుబ్రమణ్యం (పరిశ్రమల శాఖ డైరెక్టర్)

పర్యాటక రంగం ఇక పరుగులు

- ఆదాయ వనరులు సమకూర్చేందుకు కసరత్తు
- త్వరలో పర్యాటకులకు అనుమతి

సాక్షి, అమరావతి: కరోనా కారణంగా కుదేలైన పర్యాటక రంగాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పర్యాటకం ద్వారా తిరిగి ఆదాయవనరులు సమకూర్చుకునేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా పర్యాటక ప్రాంతాల్లోకి ఈ నెలలో పర్యాటకులను అనుమతించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఇప్పటికే పర్యాటక శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గతంలో మాదిరే ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా టూరిజం ప్యాకేజీలను నిర్ధారించే పనిలో నిమగ్నమయ్యారు.

- తిరుమల ప్యాకేజీలో భాగంగా టూర్లు పెంచడం, పర్యాటకులకు శీఘ్రదర్శనానికి చర్యలు తీసుకుంటున్నారు.
- పర్యాటక ప్రాంతాల్లో వాటర్ ప్లీట్ ఆపరేషన్స్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించనున్నారు.
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)లో రాష్ట్రంలోని ఏడు పర్యాటక ప్రాంతాల్లో 5 స్టార్, 7 స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు.
- టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, వాటిల్లో అందుబాటులో ఉన్న గదులు, టూరిజం అడ్వెంచర్స్‌కు సంబంధించిన ప్రదేశాలు, ఆయా చోట్ల ఉన్న సదుపాయాలు వంటి అన్నింటి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు.
- ప.గో.జిల్లా సింగనపల్లి, పేరంటాలపల్లి, పోచవరం, తూ.గో. జిల్లా గండి పోచమ్మ, రాజమండ్రి, విశాఖపట్నంలో రుషికొండ, గుంటూరు జిల్లాలో నాగార్జున సాగర్, కర్నూలు జిల్లా శ్రీశైలం, కృష్ణా జిల్లా విజయవాడలోని బెరం పార్కుల వద్ద కంట్రోల్ రూమ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు.
- ప్రతి కంట్రోల్ రూమ్‌లో టికెటింగ్ కౌంటర్, సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుంది. అగ్నిమాపక పరికరాలు, ప్రాథమిక చికిత్స కిట్, బ్రీత్ ఎనలైజర్ పరికరాలు అందుబాటులో ఉంటాయి. గజ ఈతగాళ్లతో పాటు లైఫ్ గార్డ్స్ సిద్ధంగా ఉంటాయి.
- బోట్లలో భద్రతా పరికరాలు ఉంటాయి. అన్ని బోట్లూ టూరిజం శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.

ఉద్యోగాలు

జీఐఎస్ నిపుణులు

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా) - భీమవరం, ఏలూరు ప్రాజెక్టుల కోసం కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 6
- ఉద్యోగాలు: జీఐఎస్ నిపుణులు 2, రీసెర్చ్ అసోసియేట్లు 2, రీసెర్చ్ అసిస్టెంట్లు 2
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి ప్లానింగ్ డిగ్రీ / పీజీ పూర్తి చేసి ఉండాలి. అనుభవం తప్పనిసరి.
- వేతనం: రీసెర్చ్ అసిస్టెంట్లకు రూ.20,000; మిగిలినవాటికి రూ.30,000
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా
  దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
  వెబ్‌సైట్: www.spav.ac.in

షిప్‌యార్డ్‌లో ఖాళీలు

విశాఖపట్నంలోని హిందుస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కింది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ఖాళీలు: 3
- ఉద్యోగాలు: చీఫ్ ప్రాజెక్టు కన్సల్టెంటు 1, ప్రాజెక్టు ఇంజనీర్లు (డైవింగ్ సిస్టం 1, ఎలక్ట్రికల్ 1).
- అర్హత: మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, షిప్ బిల్డింగ్, నావెల్ ఆర్కిటెక్చర్, డైవింగ్ విభాగాలకు సంబంధించి ఏదైనా ఒకదానిలో ఇంజనీరింగ్ డిప్లొమా లేదా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కనీసం పదేళ్ల అనుభవం తప్పనిసరి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 13
- హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17
  వెబ్‌సైట్: www.hslvizag.in

ప్రాజెక్ట్ ఇంజనీర్లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ప్రాజెక్ట్ ఇంజనీర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 21
- విభాగాలవారీ ఖాళీలు: ఈసీఈ 8, కంప్యూటర్ సైన్స్ 13
- అర్హత: సంబంధిత విభాగంలో బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17
- వెబ్‌సైట్: www.belindia.in

దిక్సూచి

5846 కానిస్టేబుల్ ఉద్యోగాలు

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో కానిస్టేబుల్ (ఢిల్లీ పోలీస్ ఎగ్జామినేషన్) ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ, ఇతర మార్గదర్శకాల ఆధారంగా నియామకాలు చేపడతారు. మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- అభ్యర్థులు జూలై 1 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. 1995 జూలై 2కు ముందుగానీ 2002 జూలై 1 తరవాతగానీ జన్మించి ఉండకూడదు. మినహాయింపులు వర్తిస్తాయి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
- సీబీఈ తేదీలు: నవంబరు 27 నుంచి డిసెంబరు 14 వరకు
- పరీక్ష కేంద్రాలు: చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖట్నం.
- వెబ్‌సైట్: https://ssc.nic.in

అర్హతలు

- దరఖాస్తు నాటికి గుర్తింపు పొందిన బోర్డు నుంచి పన్నెండో తరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
- ఢిల్లీ పోలీసు విశ్రాంత ఉద్యోగులు, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పిల్లలకు; ఇక్కడి బ్యాండ్స్‌మెన్, బగ్లర్స్, మౌంటెడ్ కానిస్టేబుళ్లు, డ్రైవర్లు, డిస్పాచ్ రైడర్లకు పదకొండో తరగతి పాసైతే చాలు.
- వ్యాలిడ్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. లెర్నర్ లైసెన్స్‌ను అంగీకరించరు.
- నిర్దేశించిన విధంగా శారీరక ప్రమాణాలు ఉండాలి.

ఖాళీల వివరాలు

- మొత్తం 5,846 ఖాళీలను ప్రకటించారు. వీటిలో జనరల్ అభ్యర్థులకు 2801, ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి 583, ఓబీసీలకు 1133, ఎస్సీలకు 1037, ఎస్టీలకు 302 ఖాళీలను కేటాయించారు.
- మహిళలకు 1944 ఖాళీలను ప్రత్యేకించారు. వీటిలో జనరల్ అభ్యర్థులకు 933, ఈడబ్ల్యూఎస్ వర్గానికి 202, ఓబీసీలకు 387, ఎస్సీలకు 328, ఎస్టీలకు 94 ఖాళీలు ఉన్నాయి.
- పురుషులకు 3433 ఖాళీలను కేటాయించారు. వీటిలో జనరల్ 1681, ఈడబ్ల్యూఎస్ 343, ఓబీసీ 662, ఎస్సీ 590, ఎస్టీ 157 ఖాళీలు ఉన్నాయి.
- మాజీ సైనికుల కేటగిరీలో పురుషులకు 226 ఖాళీలను కేటాయించారు. వీటిలో జనరల్ 94, ఈడబ్ల్యూఎస్ 19, ఓబీసీ 37, ఎస్సీ 52, ఎస్టీ 24 ఖాళీలు ఉన్నాయి. వీటిలోనే ఎస్సీ 19, ఎస్టీ 15 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి.
- మాజీ సైనికుల కమాండో కేటగిరీలో పురుషులకు 243 ఖాళీలను కేటాయించారు. వీటిలో జనరల్ 93, ఈడబ్ల్యూఎస్ 19, ఓబీసీ 37, ఎస్సీ 67, ఎస్టీ 27 ఖాళీలు ఉన్నాయి. వీటిలోనే ఎస్సీ 34, ఎస్టీ 19 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి.

పరీక్ష విధానం

- ఇది పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష. 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం గంటన్నర.
- జనరల్ నాలెడ్జ్ / కరెంట్ అఫైర్స్ నుంచి 50; రీజనింగ్ నుంచి 25; న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 15; కంప్యూటర్ ఫండమెంటల్స్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ వర్డ్, కమ్యూనికేషన్, ఇంటర్నెట్, వెబ్ బ్రౌజర్స్ అంశాల నుంచి 10 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలన్నీ పదోతరగతి / మెట్రిక్యులేషన్ స్థాయిలోనే ఉంటాయి.
- ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.

- పరీక్షను హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో నిర్వహిస్తారు.
- **ఎంపిక:** కటాఫ్ మార్కుల మేరకు అర్హత సాధించినవారిని 1:12 నిష్పత్తిలో ఫిజికల్ ఎండ్యూరెన్స్ అండ్ మెజర్‌మెంట్ టెస్ట్‌కు అనుమతిస్తారు. ఇది క్వాలిఫయింగ్ టెస్టు మాత్రమే. తరవాత మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ఉంటాయి.

పెద్దిటి ధాత్రిరెడ్డి
ర్యాంక్ 46

మాది ఉమ్మడి నల్లగొండ జిల్లా చౌటుప్పల్. నాన్న కృష్ణా రెడ్డి బిజినెస్‌మన్. అమ్మ సుశీల గృహిణి. నాకు అన్నయ్య గ్రీష్మన్ రెడ్డి ఉన్నాడు. తను బాంబే ఐఐటిలో చదువుకున్నాడు. తన స్ఫూర్తితోనే నేను ఖరగ్‌పూర్ ఐఐటిలో బీటెక్ చేశాను. సివిల్స్‌లో నా ఆప్షనల్ సబ్జెక్టు సోషియాలజీ.

పదోవంతు జీతానికే ఎందుకు ఈ మొగ్గు!

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

- ఐఐటిలో బీటెక్ తరవాత ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌లో ఫైనాన్షియల్ అనలిస్టుగా మంచి వేతనంపై చేరాను. లండన్, ముంబైలో పని చేశాను. ఆ సమయంలో అంతకుముందు నుంచి లోలోపలే ఉన్న సివిల్స్‌పై ఒక్కసారి దృష్టి మళ్ళింది. నిజానికి ఖరగ్‌పూర్ ఐఐటిలోనే అంకురం మొలకెత్తింది. అక్కడ గ్రామీణ సేవలో బాగా పార్టిసిపేట్ చేసేదాన్ని. ఫీడ్ ఇండియా పేరిట ఒక ఎన్జీఓను ఏర్పాటు చేశా. శుభకార్యాల్లో మిగిలిన ఆహార పదార్థాల పంపిణీకి ఒక యాప్‌ను రూపొందించాను. ఒకరకంగా అక్కడ ఎదురైన ఇబ్బందులే నన్ను సివిల్స్ దిశగా ఆలోచింప చేశాయి. మొదట జాబ్ చేసినప్పటికీ మళ్ళీ ఇటువైపే వచ్చాను. మొదటి యత్నంలో 233 ర్యాంక్‌తో ఐపిఎస్ సాధించాను. ప్రస్తుతం శిక్షణలో ఉన్నాను. తెలంగాణ కేడర్ వచ్చింది. ఇదిగో, రెండో యత్నంలో 46వ ర్యాంకుతో ఐఎఎస్ సాధించగలిగాను.
- ఈసారి నన్ను బిబి వ్యాస్ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. కొవిడ్‌కు ముందు మార్చి 3న నా ఇంటర్వ్యూ జరిగింది. ఇప్పటికే ఐపిఎస్ కావడంతో పోలీసు సంస్కరణలు వంటి అంశాలపై ప్రశ్నించారు. ఫైనాన్షియల్ అనలిస్టుగా నాకు వచ్చే జీతంలో పదో వంతుకూడా లేని సివిల్స్‌పై ఎందుకు దృష్టి మళ్ళించావని అడిగారు. ఉమన్ ఎంపవర్‌మెంట్ అలాగే నా హాబీ డ్రామాపై కూడా ప్రశ్నించారు. నేను కాలేజీలో డ్రామాల్లో పాల్గొనేదాన్ని. ఆ కళను సివిల్ సర్వెంట్‌గా ఎలా ఉపయోగిస్తావని అడిగారు.
- జాబ్ విషయంలో నాకు ఎలాంటి భయం ఉండేది కాదు. మొదటిసారి మెయిన్స్ రాసిన తరవాత గుర్గావ్‌లో ఒక స్వచ్ఛంద సంస్థలో చేశాను. ఏదైనా జాబ్ తెచ్చుకోగలననే ధీమా నాకు ఎప్పుడూ ఉండేది. సివిల్స్ రాకుంటే ఏమిటన్న భయం ఎన్నడూ కలుగలేదు. సివిల్స్‌లో మెయిన్స్ విషయానికి వస్తే, నాదంతా ఇంటిగ్రేటెడ్ దృష్టి. కొన్నాళ్ళు ఢిల్లీ వెళ్ళినప్పటికీ ఇంటిదగ్గర ఉండే ఎక్కువగా చదువుకున్నాను. ప్రశ్నకు తగ్గట్టు జవాబు ఎలా రాయడం అన్నది బాగా తెలుసుకున్నాను. ఆ పద్ధతిలో బాగా ప్రాక్టీస్ చేసేదాన్ని. అదే క్రమంలో టెస్ట్ సిరీస్ కూడా రాశాను. కావాల్సిన మెటీరియల్ సేకరించుకుని చదువుకోవడమే తప్ప, ఎన్నడూ కోచింగ్ అంటూ ఆధారపడేదాన్ని కాదు. అన్నింటికీ మించి కుటుంబ సభ్యుల తోడ్పాటు నాకు బలంగా ఉంది.

దిక్సూచి మెయిన్ ఇండియా ఎక్కడ?

ముక్కెర లక్ష్మి పవన గాయత్రి
ర్యాంక్ 427

మాది కరీంనగర్. నాన్న గౌతమ్ కుమార్ యాదవ్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్. అమ్మ శైలజ ప్రభుత్వ పాఠశాలో స్కూల్ అసిస్టెంట్‌గా చేస్తున్నారు. ఐఐటి ఖరగ్‌పూర్‌లో బిటెక్ ఎలక్ట్రికల్ పూర్తి చేశాను. తమ్ముడు ఐఐటి బాంబేలో చదువుతున్నాడు. అయిదో యత్నంలో ఈ ర్యాంక్ వచ్చింది. పొలిటికల్ సైన్స్ నా ఆప్షనల్ సబ్జెక్టు.

- బస్సీ బోర్డు నన్ను ఇంటర్వ్యూ చేసింది. స్నేక్ రోబోటిక్స్, మహిళా సాధికారికత, ఐఐటిలో నేను నేర్చుకున్న అంశాలు అలాగే ఉద్యోగంలో భాగంగా ఎలా అన్వయించుకోగలుగుతావని అడిగారు.
- ఎన్ఎస్ఎస్‌లో ఉండటంతో సమాజానికి ఏ మేరకు ఉపయోగపడగలను అని ఆలోచించేదాన్ని. అలాగే నేను చదువుకున్న సంస్థలోనూ గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే అవకాశం ఉండేది. ఇవన్నీ నన్ను సివిల్స్ రాసేలా పురికొల్పాయి. అలాగే నాకు ఫిజిక్స్, మేథ్స్ అంటే చాలా ఇష్టం. యూనిక్‌గా ఉండాలని అనుకుంటాను. ఫారిన్ సర్వీస్ వస్తే చాలా ఇష్టంగా చేరుతాను.
- నిజానికి ఈసారి రాసిన పరీక్షను చాలా బాగా ఎంజాయ్ చేశాను. ఐఐటిలో నాకు పది స్కేల్‌పై 9.57 వచ్చింది. మళ్ళీ అప్పటి ఉత్సాహం మొన్న మెయిన్స్ రాసినప్పుడు వచ్చింది. మెయిన్స్‌లో ఒక ప్రశ్న అడిగారు. మెయిన్ ఇండియా ఎక్కడ మనకు కనిపిస్తుందన్నది ఆ ప్రశ్న. ఐఐటి, ఎన్ఐటి ఉన్న ప్రాంతాల్లో మన మెయిన్ ఇండియా సాక్షాత్కరిస్తుందని రాశాను. ఆ సంస్థల్లో దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన విద్యార్థులూ ఉంటారు. తద్వారా అక్కడ అన్ని సంస్కృతులు వెల్లివిరుస్తూ ఉంటాయి. నిజానికి అవే భారతదేశానికి ప్రతీకలు అంటూ ముగించాను. అలా ఛాలెంజ్ విసిరే ప్రశ్నలకు జవాబులు రాయడం అంటే చాలా ఇష్టపడతాను. అంటే మన బుర్రకు పదును పెట్టవచ్చన్నమాట.

దస్తూరి నాకు ప్లస్ పాయింట్

కిరణ్మయి కొప్పిశెట్టి
ర్యాంక్ 633

మాది హైదరాబాద్. నాన్న లక్ష్మణరావు డిఆర్‌డిఎల్‌లో చేస్తారు. అమ్మ వెంకటలక్ష్మి టీచర్. నేను ఎంబిబిఎస్ తరవాత ఎమ్మెస్ కూడా చేశాను. నా భర్త విజయ్ కుమార్ వాణిజ్యపన్నుల విభాగంలో అసిస్టెంట్ కమిషనర్. మాకో బాబు ఉన్నాడు.

- గతసారి 573 ర్యాంక్‌తో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌కు ఎంపికయ్యాను. ఈ సారి వచ్చిన ర్యాంకుతో మళ్ళీ అదే సర్వీసు రావచ్చు.
- సివిల్స్ అనుకున్న తరవాత చేయలేనేమోనని అనిపించింది. అయితే, నా భర్త ప్రోత్సాహం నాకు ఎంతో ఉంది. నువ్వ ఇది చెయ్యగలవు అని పదేపదే చెబుతుంటారు. అమ్మా, నాన్న తోడ్పాటు కూడా ఎంతో ఉంది. బాబును చూసుకుంటూ నాకు సహకరిస్తున్నారు. మొదటినుంచీ లా ఎక్సలెన్స్ రాంబాబు గారి సూచనలు నాకు ఎంతో ఉపయోగపడ్డాయి. నా దస్తూరీ బాగుంటుంది. మెయిన్స్‌లో ఇది బాగా ఉపయోగపడిందని నా అభిప్రాయం. నా భావాలను నేను స్పష్టంగా తెలియజేయగలగడం కూడా నా ప్లస్‌పాయింట్.

భోస్లే బోర్డు నన్ను ఇంటర్వ్యూ చేసింది. మెడిసిన్‌పై లోతుగా ప్రశ్నించారు. హైదరాబాద్, జమ్మూ కాశ్మీర్ ఇంచుమించుగా ఒకేసారి భారత దేశంలో విలీనమయ్యాయి. అయితే జమ్మూ కాశ్మీర్ ఇంకా ఎందుకు మండుతోందని అడిగారు. అలాగే డాక్టర్‌కు, ఉపాధ్యాయుడికి సమాజంలో ఒకే రకమైన గౌరవం ఉంది. అయితే తప్పు దొర్లితే డాక్టర్‌పైనే ప్రజలు ఎందుకు దాడికి దిగుతుంటారని ప్రశ్నించారు. మొత్తమ్మీద ఇంటర్వ్యూ సాఫీగానే సాగింది.

ఎడ్యూ న్యూస్

నిఫ్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) క్యాంపస్ వివిధ షార్ట్ టర్మ్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. నిరంతర విద్యా కార్యక్రమం ద్వారా వృతి నిపుణులు, గృహిణులు, ఉద్యోగార్థులు, ఫ్యాషన్ లీడర్లు మొదలైనవారికి ప్రవేశం కల్పిస్తారు. ఆన్‌లైన్ టీచింగ్ అండ్ లైవ్ ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహిస్తారు.

కోర్సులు - కాలవ్యవధి

- ఫ్యాషన్ క్లాథింగ్ టెక్నాలజీ(ఎఫ్‌సిటి) - ఏడాది
- హోం డెకార్ అండ్ స్టైలింగ్(హెచ్‌డిఎస్) - ఆరు నెలలు
- ప్రాసెసింగ్ ఇంప్రూమెంట్ ఇన్ గార్మెంట్ ఇండస్ట్రీ - ఆరు నెలలు
- అపారెల్ రిటైలింగ్ అండ్ విజువల్ మర్చండైజింగ్ - మూడు నెలలు
- కాస్ట్యూమ్ జువెలరీ అండ్ ఫ్యాషన్ యాక్సెసరీస్ డిజైనింగ్ ఫర్ బిజినెస్ - మూడు నెలలు
- ఫ్యాషన్ బ్రాండింగ్ అండ్ సప్లయి చైన్ - మూడు నెలలు
- వెబ్‌సైట్: https://nift.ac.in/hyderabad/continuing-education

టీఎస్ఆర్‌జేసీ దరఖాస్తు గడువు పెంపు

తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాల(టీఎస్ఆర్‌జేసీ)ల్లో 2020-21 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ దరఖాస్తు గడవును ఆగస్టు 20 వరకు పొడిగించారు. ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు ఆసక్తిఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ https://tsrjdc.cgg.gov.in/ లేదా 040 - 24734899, 9490967222 నంబర్లలో సంప్రదించవచ్చు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
శనివారం
8-8-2020

పదితో పదిలమైన ఉద్యోగాలు

ఈ సంవత్సరం పదోతరగతి విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు. కుటుంబ పరిస్థితుల కారణంగానో లేదా ఇతరత్రా ఇబ్బందుల వల్లో కొంతమంది ఏదో ఒక కొలువులో స్థిరపడాలని కోరుకుంటారు. అలాంటి వారి కోసం ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేట్ రంగంలోనూ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. పదోతరగతి ఉత్తీర్ణులై కొలువుల ప్రయత్నంలో ఉన్న వారికి అందుబాటులో ఉన్న అవకాశాల గురించి తెలుసుకుందాం...

ప్రైవేట్ రంగం ఎంత విస్తరిస్తున్నా.. ప్రభుత్వ కొలువులకు క్రేజ్ తగ్గట్లేదు. ఇప్పటికీ భారతీయ యువత తొలి ప్రాధాన్యం ప్రభుత్వ కొలువే. అలాంటి వారి కోసం ప్రభుత్వం రంగంలోని వివిధ విభాగాలు క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నాయి.

వీటిపై దృష్టిపెట్టండి

పదోతరగతి అర్హతతో ప్రభుత్వ కొలువులో స్థిరపడాలనుకొనే వారు ప్రధానంగా రక్షణ రంగం, రైల్వే, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ సెక్టార్, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీసు డిపార్ట్‌మెంట్‌లపై దృష్టిపెట్టాలి. ఆయా విభాగాల్లో పదోతరగతి అర్హతతో నియామకాలు జరుగుతున్నాయి. వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా మంచి జీతం, ప్రోత్సాహకాలతోపాటు ఉద్యోగ సంతృప్తిని సైతం పొందవచ్చు.

భారతీయ రైల్వేలు

భారతీయ రైల్వే పదోతరగతి అర్హతతో పలు ఉద్యోగాలను అందిస్తోంది. దేశంలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నాయి. రైల్వేల్లో పదోతరగతి అర్హతతో గ్రూప్-సి, గ్రూప్-డి కింద కమర్షియల్ క్లర్క్, అకౌంట్స్ క్లర్క్ అండ్ టైపిస్ట్, ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్, అప్రెంటీస్, ఫిట్టర్, వెల్డర్, గ్రేడ్-3 సాంకేతిక నిపుణుడు, మెయింటైనర్ వంటి ఉద్యోగాలు లభిస్తాయి. గ్రూప్-సి, గ్రూ-డి నియామకాల్లో కొన్నింటికి పదోతరగతి కనీస ఉత్తీర్ణతయితే.. మరి కొన్నింటికి అదనంగా ఐటీఐ లేదా సాంకేతిక శిక్షణ సర్టిఫికెట్లు అవసరమవుతాయి.

రక్షణ రంగం

రక్షణ రంగంలో భారత వైమానిక దళం, నావికాదళం, పదాతి దళాలు పదోతరగతి అర్హతతో ఎంట్రీ లెవల్ కొలువులను అందిస్తున్నాయి. ఫీఫెన్స్ విభాగంలో సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ టెక్నికల్ అసిస్టెంట్, నర్సింగ్ అసిస్టెంట్, మహిళా కానిస్టేబుల్, నావిక్, మ్యుజీషియన్ వంటి కొలువులకు పదోతరగతి అర్హతగా ఉంది. అలాగే లాజిస్టిక్స్ సపోర్ట్‌కు సంబంధించిన మల్టీ టాస్కింగ్ సిబ్బంది, ఎలక్ట్రీషియన్లు, మెషినిస్టులు, పెయింటర్లు, వెల్డర్లు, కుక్స్, వాషర్‌మెన్, ఇంజన్ ఫిట్టర్ తదితర కొలువులు అందుబాటులో ఉంటున్నాయి. ఈ కొలువులను దక్కించుకోవడానికి కనీస విద్యార్హత పదోతరగతి. కాగా, కొన్ని పోస్టులకు ఐటీఐ, డిప్లొమా, నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్లు, ప్రత్యేక శిక్షణ తప్పనిసరి.

బ్యాంకింగ్

బ్యాంకింగ్ రంగం సైతం పదోతరగతి అర్హతో ఉద్యోగాలు అందిస్తోంది. బ్యాంకింగ్ విభాగంలోకి ప్రవేశించడం ద్వారా మంచి జీతంతోపాటు అనుబంధ ప్రోత్సాహకాలను సైతం అందుకోవచ్చు. స్వీపర్, మల్టీపర్పస్ స్టాఫ్, ఇతరత్రా పోస్టులను బ్యాంకులు పదోతరగతి అర్హతతో భర్తీ చేస్తున్నాయి. ఈ పోస్టులన్నీ సాధారణ, ప్రాథమిక విధులకు సంబంధించినవిగా ఉంటాయి.

ఎస్ఎస్‌సీ

స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) కేంద్ర ప్రభుత్వ నియామకాలను చేపట్టే సంస్థ. ఎస్ఎస్‌సీ.. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, బోర్డులకు సంబంధించిన నియామకాలు, శిక్షణను చేపడుతుంది. పదోతరగతి అర్హతతో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. ఈ దిశగా అభ్యర్థులకు మల్టీ టాస్కింగ్ సిబ్బంది, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, అస్సాం రైఫిల్స్, సీఆర్‌ఫీఎఫ్, ఎస్ఎస్‌బీ, ఎన్ఐఏ లల్లో కానిస్టేబుల్(జీడీ) కొలువులు అందుబాటులో ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ కొలువులు

కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర పరిపాలన విభాగంలోనూ పదోతరగతి విద్యార్హతో ఉద్యోగాలు లభిస్తాయి. మల్టీ టాస్కింగ్ విభాగంతోపాటు కండక్టర్, డ్రైవర్(హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది), నర్సింగ్ ఆర్డర్లీ (ఎంఎన్‌హో/ఎఫ్ఎన్‌ఓ)వంటి ఉద్యోగాలు లభిస్తాయి.

ఇవి కాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ఏఎల్, ఓఎన్‌జీసీ వంటి పీఎస్‌యూలు పదోతరగతి అర్హతతో బేసిక్ లెవల్ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాయి.

ప్రైవేటు రంగం

పదో తరగతి తర్వాత ప్రైవేటు రంగంలో ఉపాధి కోరుకునే వారికి చక్కటి మార్గం.. ఐటీఐ. పదోతరగతి తర్వాత 6 నెలల నుంచి రెండేళ్ల వ్యవధితో అందుబాటులో ఉన్న ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, వెల్డర్, టర్నర్, ప్లంబర్, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఫిట్టర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ తదితర కోర్సులను పూర్తి చేసి పరిశ్రమల్లో ఉద్యోగాలను అందుకోవచ్చు. ఐటీఐ అప్రెంటీస్‌షిప్‌ను పూర్తిచేసుకున్న అభ్యర్థులు ఎన్‌సీటీ అప్రెంటీస్‌షిప్ సర్టిఫికెట్ పొందితే.. ఉద్యోగ సాధనలో అదనపు ప్రాధాన్యం లభిస్తుంది. ట్రాన్స్‌కో, జెన్‌కో, రైల్వేస్, బీఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు ప్రైవేటు రంగంలోని ఉత్పత్తి సంస్థల్లో ఐటీఐ అభ్యర్థులకు అవకాశాలు ఉంటాయి.

పీఎంకేవీవై

మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియాలను లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం.. అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్/ఆన్ జాబ్ ట్రైనింగ్ ద్వారా యువతలో స్కిల్స్‌ను పెంపొందించేందుకు ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) పథకాన్ని ప్రారంభించింది. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ 2022 నాటికి 40 కోట్ల మందికి ప్రాక్టికల్ స్కిల్స్‌ను అందించే లక్ష్యంతో ఈ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ఇందులో భాగంగా ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని యువతకు ప్రాక్టికల్ నైపుణ్యాలు అందిస్తోంది. ఈ అవకాశాన్ని ఎనిమిదో తరగతి నుంచి బీటెక్ వరకు ఉన్న విద్యార్థులంతా వినియోగించుకోవచ్చు. అభ్యర్థుల అర్హత, ఎంపిక చేసుకున్న శిక్షణ స్థాయిల ఆధారంగా ట్రైనింగ్ అనంతరం సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తారు. ఈ స్కీమ్ కింద అభ్యర్థులకు రూ.8 వేల వరకు ఆర్థిక సాయం అందిస్తారు. దీనికోసం అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్ఎస్‌డీసీతో ఒప్పందం కుదుర్చుకున్న ట్రైనింగ్ కేంద్రాల్లో మాత్రమే శిక్షణ పొందాల్సి ఉంటుంది.

- **వెబ్‌సైట్:** www.pmkvyofficial.org

ఉద్యోగ సమాచారం

ఇండియన్ ఆర్మీలో..
టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు

ఇండియన్ ఆర్మీ 2020-21 సంవత్సరానికి సంబంధించి టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (132-టీజీసీ)లో ప్రవేశానికి అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 40(సివిల్-10, ఆర్కిటెక్చర్-01, మెకానికల్-03,ఎలక్ట్రికల్ / ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్-04, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/కంప్యూటర్ టెక్నాలజీ-09, ఈసీఈ-06, ఏరోనాటికల్/ ఏవియానిక్స్-02, ఏరోస్పేస్-01, న్యూక్లియర్ టెక్నాలజీ-01, ఆటోమొబైల్-01, లేజర్ టెక్నాలజీ-01, ఇండస్ట్రియల్ /మ్యానుఫ్యాక్చరింగ్-01.
- **వయోపరిమితి:** 2021 జనవరి 1 నాటికి 20 ఏళ్ల నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
- **అర్హతలు:** ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బీఈ/బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న వారు కూడా దరఖాస్తుకు అర్హులే. పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** అభ్యర్థులను రెండు దశలలో ఎంపికచేస్తారు. ముందుగా ఇంజనీరింగ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా జాబితా తయారుచేసి.. ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఆ తర్వాత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.
- **శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో49 వారాల పాటు శిక్షణ ఇస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలో ఉద్యోగం సొంతమవుతుంది. శిక్షణ సమయంలో నెలకు రూ.56,100 స్టయిఫండ్‌గా అందిస్తారు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 26.08.2020
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.joinindianarmy.nic.in

సీఆర్‌పీఎఫ్‌లో పారామెడికల్ రిక్రూట్‌మెంట్

దరఖాస్తులకు చివరి తేది: 31.08.2020

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్) పారామెడికల్ స్టాఫ్ ఎగ్జామ్-2020కు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. డిసెంబరు 20న రాత పరీక్ష నిర్వహించనున్నారు. తాజా నోటిఫికేష్ ద్వారా సీఆర్‌పీఎఫ్‌లోని గ్రూప్ బీ, గ్రూప్ సీలోని హెడ్ కానిస్టేబుల్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్, కాంబటైజ్ పారామెడికల్ పోస్టులను భర్తీ చేస్తున్నారు.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 789

ముఖ్య పోస్టులు- విద్యార్హతలు

- **ఇన్‌స్పెక్టర్(డైటీషియన్):** న్యూట్రిషన్ లేదా తత్సమాన సబ్జెక్టుతో బీఎస్సీ హోమ్‌సైన్స్/ హోమ్ ఎకనామిక్స్ లేదా ఎంఎస్సీ హోమ్ సైన్స్(ఫుడ్ అండ్ న్యూట్రిషన్) ఉత్తీర్ణత.
- **సబ్ ఇన్‌స్పెక్టర్(స్టాఫ్ నర్స్):** ఇంటర్‌తోపాటు జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీలో మూడున్నరేళ్ల డిప్లొమా ఉత్తీర్ణత. సెంట్రల్ నర్సింగ్ కౌన్సిల్ లేదా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదుచేసుకొని ఉండటం తప్పనిసరి.
- **సబ్ ఇన్‌స్పెక్టర్ (రేడియోగ్రాఫర్):** సైన్స్ సబ్జెక్టుల్లో ఇంటర్ లేదా తత్సమాన అర్హతతో పాటు రేడియోగ్రఫీలో రెండేళ్ల డిప్లొమా ఉండాలి.
- **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఫార్మసిస్ట్):** ఇంటర్ తత్సమాన అర్హతతోపాటు ఫార్మసీలో రెండేళ్ల డిప్లొమా ఉండాలి.
- **హెడ్ కానిస్టేబుల్(జూనియర్ ఎక్స్‌రే అసిస్టెంట్/లాబొరేటరీ అసిస్టెంట్):** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ ఉండాలి.
- **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఫిజియోథెరపిస్ట్):** సైన్స్‌తో ఇంటర్ లేదా తత్సమాన ఉత్తీర్ణతోపాటు ఫిజియోథెరపీలో మూడేళ్ల డిప్లొమా చేసుండాలి.

వయో పరిమితి

- **సబ్ ఇన్‌స్పెక్టర్:** 30ఏళ్లు; అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్: 20-25 ఏళ్లు; హెడ్ కానిస్టేబుల్ : 18-25ఏళ్లు; హెడ్ కానిస్టేబుల్(జూనియర్ ఎక్స్‌రే అసిస్టెంట్/లాబొరేటరీ అసిస్టెంట్/ ఎలక్ట్రీషియన్):20-25ఏళ్లు; హెడ్ కానిస్టేబుల్ (స్వీవార్డ్), కానిస్టేబుల్: 18- 23 ఏళ్లు.

ఎంపిక ప్రక్రియ

ఫిజికల్ స్టాండర్డ్ టెస్టు(పీఎస్‌టీ), ఫిజికల్ ఎలిజిబిలిటీ టెస్టు(పీఈటీ), రాత పరీక్ష, ట్రేడ్ టెస్టు, మెడికల్ ఎగ్జామినేషన్‌ల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

రాత పరీక్ష:

పీఎస్‌టీ, పీఈటీల్లో ఎంపికైన అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్/హిందీ కాంప్రహెన్షన్‌లపై 100 మార్కులకు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.

దరఖాస్తు విధానం

అభ్యర్థులు దరఖాస్తుతోపాటు సర్టిఫికెట్ల ఫోటోకాపీలు, రెండు తాజా పాస్‌పోర్ట్ ఫోటోలను జతచేసి డీఐజీపీ, గ్రూప్ సెంటర్, సీఆర్‌పీఎఫ్, భోపాల్, విలేజ్- బంగ్రాసియా, మధ్యప్రదేశ్-462045కు ఆగస్టు31లోగా పంపాలి. దరఖాస్తు పంపేటప్పుడు కవర్‌పై సెంట్రల్ రిజర్వ్ పోలీస్ పారామెడికల్ స్టాఫ్ ఎగ్జామినేషన్-2020 అని పేర్కొనాలి.

- **దరఖాస్తు ఫీజు:** గ్రూప్ బీ-రూ. 200; గ్రూప్ సీ-రూ.100.
- అభ్యర్థులు దరఖాస్తు రుసుమును పైన పేర్కొన్న అడ్రస్‌కు పోస్టల్ ఆర్డర్ ద్వారా లేదా బ్యాంకు డీడీ ద్వారా చెల్లించాలి.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** crpf.gov.in

ఎస్ఎస్‌సీ- 5846 కానిస్టేబుల్ పోస్టులు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ).. ఢిల్లీ పోలీస్ ఎగ్జామినేషన్-2020కు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా ఢిల్లీ పోలీసు విభాగంలో కానిస్టేబుల్(ఎగ్జిక్యూటివ్) పోస్టుల భర్తీ చేపడుతుంది. దేశవ్యాప్తంగా అర్హులైన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 5846(పురుషులు: 3902, మహిళలు: 1944)
- **వేతనం:** పే లెవెల్-3 (రూ.21700-రూ.69100)
- **అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి 10+2/ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు తప్పనిసరి.
- **వయసు:** 01.07.2020 నాటికి 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వయో సడలింపు లభిస్తుంది.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష, ఫిజికల్ ఎండ్యూరెన్స్ అండ్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **కంప్యూటర్ ఆధారిత పరీక్ష:** వంద మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే కంప్యూటర్ ఆధారిత పరీక్ష సమయం 90 నిమిషాలు. ఇందులో జనరల్ నాలెడ్జ్/కరెంట్ అఫైర్స్ 50 ప్రశ్నలు-50 మార్కులు; రీజనింగ్ 25 ప్రశ్నలు-25 మార్కులు; న్యూమరికల్ ఎబిలిటీ 15 ప్రశ్నలు-15 మార్కులు; కంప్యూటర్ బేసిక్స్‌పై 10 ప్రశ్నలు-10 మార్కులు అడుగుతారు. నెగిటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతి పొరపాటు సమాధానానికి 0.25 మార్కుల కోత ఉంటుంది.
- **రాత పరీక్ష తేది:** 27.11.2020 నుంచి 14.12.2020 వరకూ
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

జాబ్ పాయింట్

ఐఐటీ ఢిల్లీలో పోస్టులు

ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ-ఢిల్లీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 45
- **పోస్టుల వివరాలు:** జూనియర్/టెక్నికల్ సూపరింటెండెంట్-03,అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్-01,కేర్‌టేకర్-01, సీనియర్ మెకానిక్/సీనియర్ లేబొరేటరీ అసిస్టెంట్-02,లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్-04, సీనియర్ లేబొరేటరీ అసిస్టెంట్-28,జూనియర్ అసిస్టెంట్(అకౌంట్స్)-06.
- **విభాగాలు:** సెంటర్ ఫర్ బయోమెడికల్ ఇంజనీరింగ్,కంప్యూటర్ సర్వీసెస్ సెంటర్, ఫిజిక్స్, అప్లయిడ్ మెకానిక్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజైన్, మెకానికల్, లైబ్రరీ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీకాం, డిప్లొమా ఇంజనీరింగ్/బీఈ/బీటెక్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ట్రేడ్ టెస్ట్/కంప్యూటర్ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.08.2020
- **వెబ్‌సైట్:** https://ecampus.iitd.ac.in/IITDSR-0/login

ఎండీఎన్ఐవైలో ఖాళీలు

కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా(ఎండీఎన్ఐవై)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- **పోస్టుల వివరాలు:** సీనియర్ ప్రాజెక్టు కన్సల్టెంట్-01, ప్రాజెక్టు కోఆర్డినేటర్-01, కన్సల్టెంట్-07,అసిస్టెంట్ కన్సల్టెంట్-03.
- **విభాగాలు:** ఐటీ, నేచురోపతి, స్పోర్ట్స్,యోగా, ఫైనాన్స్, టెక్నికల్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్, బీఎన్‌వైఎస్/మాస్టర్స్ డిగ్రీ/పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/నేరుగా/ ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఈమెయిల్:** mdniy@yahoo.co.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.08.2020
- **వెబ్‌సైట్:** http://www.yogamdniy.nic.in/

టీఎంసీలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ పరిధిలోని టాటా మెమోరియల్ సెంటర్(టీఎంసీ)కు చెందిన ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్.. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 125
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్-01, నర్సు-115, క్లినికల్ కోఆర్డినేటర్ (న్యూరోసర్జరీ)-01, సైంటిఫిక్ అసిస్టెంట్-01,టెక్నీషియన్-06, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి 12వ తరగతి/డిప్లొమా, బీఎస్సీ/ఎంఎస్సీ(నర్సింగ్), జీఎన్ఎం ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 12.08.2020
- **వెబ్‌సైట్:** https://tmc.gov.in/

ఎన్ఐఎంహెచ్ఎన్ఎస్‌లో సైకియాట్రిస్ట్

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్స్ (ఎన్ఐఎంహెచ్ఎన్ఎస్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సైకియాట్రిస్ట్
- **పోస్టుల సంఖ్య:** 03
- **అర్హత:** సైకియాట్రిలో ఎండీ/డీఎన్‌బీ ఉత్తీర్ణత.
- **వయసు:** 37ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.08.2020
- **వెబ్‌సైట్:** https://nimhans.ac.in/

ఏఏఐలో 180 జేఈ పోస్టులు

భారత ప్రభుత్వ రంగ సంస్థ మినీ రత్న కంపెనీ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 180
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్ (సివిల్-15, ఎలక్ట్రికల్-15,ఎలక్ట్రానిక్స్-150)
- **అర్హత:** సంబంధిత విభాగాల్లో 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, గేట్ 2019 పరీక్ష అర్హత.
- **వయసు:** 27ఏళ్లు మించరాదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 03.08.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
- **వెబ్‌సైట్:** www.aai.aero

ఎయిమ్స్, జేబీ నగర్‌లో ఖాళీలు

బీబీనగర్ (తెలంగాణ)లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** గ్రూప్ బి(అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్, టెక్నీషియన్(లేబొరేటరీ),లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్, హాస్టల్ వార్డెన్), గ్రూప్ సి(స్టెనోగ్రాఫర్, లోయర్ డివిజన్ క్లర్క్).
- **అర్హత:** పోస్టును అనుసరించి 12వ తరగతి, డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, షార్ట్‌లిస్టింగ్, స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://www.jipmer.edu.in/

ఐఐఎం- టీలో లైబ్రరీ ట్రైనీ

తిరుచిరాపల్లిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం-టీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** లైబ్రరీ ట్రైనీ
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
- **అర్హత:** లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 18.08.2020 నాటికి 28 ఏళ్లకు మించకూడదు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.08.2020
- **వెబ్‌సైట్:** https://www.iimtrichy.ac.in/

దిక్సూచి

మంగళగిరి ఎయిమ్స్‌లో నర్సింగ్ ఆఫీసర్లు



న్యూఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) నర్సింగ్ ఆఫీసర్ల నియామకానికి కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ - 2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రుల్లో 3803 ఖాళీలను భర్తీ చేస్తారు. రాష్ట్రంలోని మంగళగిరి ఎయిమ్స్‌లో 140 ఖాళీలున్నాయి. రాత పరీక్షలో సాధించిన స్కోరు ఆధారంగా పోస్టింగు ఖరారు చేస్తారు.

అర్హతల వివరాలు

- ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ లేదా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు ఉన్న యూనివర్సిటీ నుంచి బీఎస్సీ (ఆనర్స్ నర్సింగ్ / నర్సింగ్) పూర్తిచేసి ఉండాలి.
- బీఎస్సీ (పోస్ట్ సర్టిఫికెట్) లేదా పోస్ట్ బేసిక్ బీఎస్సీ (నర్సింగ్) కోర్సులు చేసినవారు కూడా అర్హులే.
- డిప్లొమా ఇన్ జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి రెండేళ్ల అనుభవం తప్పనిసరి.
- స్టేట్ / ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌లో నర్సులు, మిడ్‌వైఫ్‌లుగా రిజిస్టరై ఉండాలి.
- దరఖాస్తు నాటికి వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. సైనికులు, ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు; దివ్యాంగులకు పదేళ్లు సడలింపు వర్తిస్తుంది.

పరీక్ష విధానం

- రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇందులో 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు.
- సబ్జెక్టుకు సంబంధించి 180 ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్ అండ్ ఆప్టిట్యూడ్ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు.
- ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. మొత్తం మార్కులు 200. పరీక్ష సమయం మూడు గంటలు.
- ప్రతి తప్పు సమాధానానికి మూడో వంతు మార్కులు కోత విధిస్తారు.
- ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే జనరల్ అభ్యర్థులకు 50 శాతం; ఓబీసీలకు 45 శాతం; ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం మార్కులు రావాలి. అన్ని కేటగిరీల్లో దివ్యాంగులకు 5 శాతం సడలింపు వర్తిస్తుంది.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.1500 (ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.1200 కాగా దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది).
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
- ఎన్‌ఓఆర్ సెట్ తేదీ: సెప్టెంబరు 1
- వెబ్‌సైట్: www.aiimsexams.org

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (ఐబీపీఎస్) ప్రొబేషనరీ ఆఫీసర్లు / మేనేజ్‌మెంట్ ట్రైనీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1167 ఖాళీలున్నాయి. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్స్, సోడల్ బ్యాంక్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది.

- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఆగస్టు 1 నాటికి 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వుడు వర్గాలవారికి సడలింపు వర్తిస్తుంది.

ప్రిలిమినరీ పరీక్ష

- ఇందులో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ నుంచి 30, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 35, రీజనింగ్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. మొత్తం మార్కులు 100. ప్రతి అంశానికి 20 నిముషాల చొప్పున మొత్తం 60 నిముషాల పరీక్ష సమయం ఇస్తారు.
- ఇందులో కటాఫ్ మేరకు అర్హత పొందినవారిని మెయిన్ ఎగ్జామ్‌కు అనుమతిస్తారు.

Institute of Banking Personnel Selection

ప్రభుత్వ బ్యాంకుల్లో 1167 పోస్టులు

మెయిన్ ఎగ్జామ్

- ఈ పరీక్ష మొత్తం 225 మార్కులకు ఉంటుంది. పరీక్ష సమయం మూడున్నర గంటలు. రీజనింగ్, కంప్యూటర్ ఆప్టిట్యూడ్ నుంచి ఇచ్చే 45 ప్రశ్నలకు (60 మార్కులు) ఒక గంట సమయం ఇస్తారు. అలాగే జనరల్ / ఎకానమీ / బ్యాంకింగ్ అవేర్‌నెస్ నుంచి 40 ప్రశ్నలకు (40 మార్కులు) 35 నిమిషాలు, ఇంగ్లీషు లాంగ్వేజ్ నుంచి 35 ప్రశ్నలకు (40 మార్కులు) 40 నిమిషాలు, డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ నుంచి 35 ప్రశ్నలకు (60 మార్కులు) 45 నిమిషాలు, లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే విభాగంలో 2 ప్రశ్నలకు (25 మార్కులు) 30 నిమిషాలు ఇస్తారు.
- రుణాత్మక మార్కులు ఉన్నాయి. ఆబ్జెక్టివ్ టెస్టుల్లో ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.

ఇంటర్వ్యూ

- మెయిన్ ఎగ్జామ్‌లో వచ్చిన స్కోరు ఆధారంగా అభ్యర్థులను ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఇంటర్వ్యూకి 100 మార్కులు ఉంటాయి. ఇందులో అర్హత పొందాలంటే కనీసం 40 శాతం మార్కులు రావాలి. రిజర్వుడు వర్గాలకు 5 శాతం సడలింపు ఉంటుంది. మెయిన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూలకు 80:20 నిష్పత్తిలో వెయిటేజీ ఉంటుంది.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26**
- **ప్రిలిమినరీ ఎగ్జామ్: అక్టోబరు 3, 10, 11**
- **వెబ్‌సైట్: www.ibps.in**

ఆన్‌లైన్‌లో డ్రాయింగ్

రూట్ మార్చిన నాటా

బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (బీఆర్క్) కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్(నాటా). కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏటా రెండుసార్లు ఈ పరీక్షను నిర్వహిస్తోంది. కొవిడ్-19 కారణంగా తొలి విడత జరగాల్సిన పరీక్ష వాయిదాపడింది. తాజాగా పలు మార్పులతో ఆగస్టు 28న నాటా-2020 నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. డ్రాయింగ్ టెస్ట్‌ను సైతం ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా డ్రాయింగ్ టెస్ట్ సిలబస్‌లోనూ పలు మార్పులు చేసింది.

● కోర్సు - అర్హతలు

బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(బీఆర్క్) కోర్సు కాల వ్యవధి అయిదేళ్లు. మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు, మొత్తంగా కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు.

● పరీక్ష విధానం

మొత్తం 200 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. ఇందులో పార్ట్-ఎ, పార్ట్-బి అనే రెండు భాగాలు ఉంటాయి. పార్ట్-ఎ డ్రాయింగ్‌పై, పార్ట్-బి పీసీఎం, జనరల్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్‌లపై నిర్వహిస్తారు.

● ఇంటి నుంచే..

కొవిడ్-19ను దృష్టిలో ఉంచుకుని నాటా-2020 పరీక్షను ఇంటి నుంచే రాసేలా అభ్యర్థికి వెసులుబాటు కల్పించారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ, పర్సనల్ కంప్యూటర్, ల్యాప్‌టాప్, వెబ్‌క్యామ్ వంటి టెక్నికల్/హార్డ్‌వేర్ సౌకర్యాలు లేనివారు కౌన్సిల్ కేటాయించిన కేంద్రం నుంచి పరీక్ష రాయొచ్చు. ఇందుకుగాను అభ్యర్థి తన అకౌంట్‌కి లాగిన్ అయి పరీక్ష కేంద్రం(ఇల్లు/టెస్ట్ సెంటర్)చాయిస్‌ను పేర్కొనాల్సి ఉంటుంది.

● అవగాహనకు పరీక్ష

ఈ ఏడాది నాటాలో డ్రాయింగ్ టెస్ట్ ఆన్‌లైన్‌లో జరుగనుంది. దీనికి అనుగుణంగా సిలబస్‌లో మార్పులు కూడా చేశారు. గతంలో డ్రాయింగ్ టెస్ట్ సిలబస్ అభ్యర్థి స్కిల్స్‌ను పరీక్షించేదిగా ఉండేది. ప్రస్తుతం దాన్ని అవగాహనను పరీక్షించేదిగా మార్పు చేశారు. అభ్యర్థి కంప్యూటర్ ముందు కూర్చొని సమాధానాలు ఇస్తే సరిపోతుంది.

సూచనలు

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: ఆగస్టు 12
తొలి విడత పరీక్ష తేదీ: ఆగస్టు 29. పరీక్ష రెండు సెషన్లలో జరుగుతుంది. ఉదయం 10 గంటలను నుంచి 12 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు. రెండోసారి నాటా-2020 పరీక్ష తేదీలను ఇంకా ప్రకటించలేదు.
వెబ్‌సైట్: https://www.nata.in

అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్‌లో

సిడేక్ ఆన్‌లైన్ డిప్లామా

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సిడేక్) - ఐటి, ఎలక్ట్రానిక్స్ అలాగే అనుబంధ ఏరియాల్లో రీసెర్చ్, డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్న సంస్థ. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తున్న సైంటిఫిక్ సొసైటీ ఇది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో డిప్లామా ఇన్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కోర్సును అందిస్తోంది.

ఈ కోర్సులో ప్రధానంగా ఫండమెంటల్స్ ఆఫ్ ప్రోగ్రామింగ్, ఆపరేటింగ్ సిస్టమ్ కాన్సెప్ట్స్, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ విత్ జావా, అల్గోరిథమ్స్ అండ్ డేటా స్ట్రక్చర్స్, డేటాబేస్ టెక్నాలజీస్, వెబ్ ప్రోగ్రామింగ్ టెక్నాలజీస్, వెబ్ బేస్డ్ జావా ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆటిట్యూడ్ అండ్ కమ్యూనికేషన్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ అండ్ ప్రాజెక్ట్ కోర్సులో మాడ్యూల్స్‌గా ఉంటాయి. పూర్తిగా ఆరు నెలల కాలవ్యవధి కలిగిన కోర్సు ఇది. ఆరువందల గంటల సేపు థియరీకి తోడు ల్యాబ్, ప్రాజెక్టు ఇందులో భాగం. నిరంతర ల్యాబ్, అసెస్‌మెంట్స్ ఉంటాయి. ఇండస్ట్రీతో అనుసంధానమైన ఈ కోర్సులో ట్యుటోరియల్, ఆన్‌లైన్‌లో పరీక్షలు ఉంటాయి.

అర్హత

కనీసం 50 శాతం మార్కులతో ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా కంప్యూటర్ సైన్స్/ఐటి/ ఎలక్ట్రానిక్స్/ ఫిజిక్స్/ మేథ్స్/ స్టాటిస్టిక్స్‌లో పీజీ లేదా మేనేజ్‌మెంట్‌లో పీజీ డిగ్రీకి తోడు ఐటి/ కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిగ్రీ లేదా ఎంసిఎ/ఎంసిఎం ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక

ఈ కోర్సులో చేరాలనుకునే అభ్యర్థికి లాప్‌టాప్ లేదా పీసీ ఉండాలి. మొబైల్‌తో కుదరదు. కోర్సు ఫీజు జిఎస్‌టి కాకుండా రూ.50,000. జాతీయ స్థాయిలో జరిగే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ఈ డిప్లామా కోర్సులోకి అభ్యర్థులను తీసుకుంటారు. ఈ కోర్సు చేసిన అభ్యర్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం సంస్థ సహకరిస్తుంది. ఏటా 300 కంపెనీలు ప్లేస్‌మెంట్స్ కోసం సంస్థను సందర్శిస్తూ ఉంటాయి.

సమాచారం

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 20
కామన్ అడ్మిషన్ టెస్ట్: ఆగస్టు 29, 30
కోర్సు ఆరంభం: సెప్టెంబర్ 29
కోర్సు పూర్తి: 2021 మార్చి 31
రిజిస్ట్రేషన్‌కు వెబ్‌సైట్: www.acts.cdac.in
9618141325 / 7382053731/training-hyd@cdac.in

మధిర వెంకట సత్యసాయి కార్తీక్

ర్యాంక్ 103

ఇన్‌టైమ్‌లో రాయడం ఇంపార్టెంట్

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

మాది రంగారెడ్డి జిల్లా మహేశ్వరం. నాన్న శ్రీనివాస్ ఎస్‌బిఐలో పనిచేస్తున్నారు. అమ్మ ప్రభావతి. ఆమెకు శారీ బోటిక్ ఉంది. నేను గోకరాజు రంగరాజు కాలేజీలో బీటెక్ సిఎస్ఇ చేశాను. సోషియాలజీ నా ఆప్షనల్ సబ్జెక్టు. నాలుగో యత్నంలో నాకు ఈ ర్యాంకు వచ్చింది. ఇచ్చిన టైమ్‌లో మెయిన్స్ రాయడం ఒక కళ. అందులో నైపుణ్యం సాధిస్తే విజయానికి దగ్గరయినట్లే లెక్క.

- నన్ను స్మితా నాగరాజు బోర్డు ఇంటర్వ్యూ చేసింది. బీటెక్‌లో నా సబ్జెక్టు కంప్యూటర్ సైన్స్ కావడంతో ఎథికల్ హ్యాకింగ్‌తో ఆరంభించారు. నక్సలిజం, దిశ ఎన్‌కౌంటర్ అన్నింటికీ మించి క్యాస్టిజమ్‌పై లోతుగా అడిగారు.

ఉద్యోగాలు

ఫైనాన్షియల్ కౌన్సిలర్

గుంటూరులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సెలర్ ఉద్యోగానికి స్థానికుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్నెట్ వినియోగంలో పూర్తి అవగాహన, స్థానిక భాషలో ప్రావీణ్యం ఉండాలి. రిటైరైన వారికి, వీఆర్ఎస్ తీసుకొన్నవారికి ప్రాధాన్యమిస్తారు.
- వయసు: 35 నుంచి 64 ఏళ్ల మధ్య ఉండాలి
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
- వెబ్‌సైట్: unionbankofindia.co.in

Union Bank of India

కొచ్చిన్ షిప్‌యార్డులో వర్క్‌మెన్

కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన వర్క్‌మెన్ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 471
- ఉద్యోగాలు: షీట్ మెటల్ వర్కర్లు 14, వెల్డర్లు 34, ఫిట్టర్లు 131, మెకానిక్ డీజిల్ 6, ఫిట్టర్ పైప్ / ప్లంబర్లు 17, పెయింటర్లు 5, ఎలక్ట్రీషియన్లు 49, క్రేన్ ఆపరేటర్లు 12, ఎలక్ట్రానిక్ మెకానిక్‌లు 61, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు 60, షిప్ రైట్‌వుడ్ / కార్పెంటర్లు 11, మెషినిస్ట్‌లు 3, ఆటో ఎలక్ట్రీషియన్లు 2, స్కాఫ్ ఫోల్డర్లు 7, ఏరియల్ వర్క్ ప్లాట్‌ఫాం ఆపరేటర్లు 2, సెమీ స్కిల్డ్ రిగ్గర్లు 37, సెరంగ్‌లు 2, జనరల్ వర్కర్లు 17, కుక్ 1
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: కుక్, జనరల్ వర్కర్లకు ఆగస్టు 10; మిగిలిన పోస్టులకు ఆగస్టు 20
- వెబ్‌సైట్: www.cochinshipyard.com

రీసెర్చ్ సిబ్బంది

వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 36
- ఉద్యోగాలు: ప్రాజెక్టు సైంటిస్టులు, జూనియర్ రీసెర్చ్ ఫెలోలు, సీనియర్ రీసెర్చ్ ఫెలోలు, జూనియర్ ప్రాజెక్ట్ ఫెలోలు, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్లు.
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
- వెబ్‌సైట్: www.wii.gov.in

भारतीय वन्यजीव संस्थान Wildlife Institute of India

ఐసర్ దరఖాస్తు గడువు పెంపు

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) అందిస్తోన్న బీఎస్, ఇంటెగ్రేటెడ్ బీఎస్ - ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి కేవీపీవై, స్టేట్, సెంట్రల్ బోర్డు విద్యార్థుల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. స్టేట్, సెంట్రల్ బోర్డులకు అవసరమైన కటాఫ్ మార్కుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ 16 ఆగస్టు. తిరుపతితోపాటు భోపాల్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురం, బెర్హాంపూర్‌లో ఈ సంస్థలున్నాయి. కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ టెస్ట్‌లో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఈ పరీక్ష సెప్టెంబరు 18న జరగనుంది. ఇతర వివరాలకు చూడాల్సిన వెబ్‌సైట్ www.iisertirupati.ac.in

డిసెంబరులో సీఎంఏ పరీక్షలు

సెప్టెంబరులో జరగాల్సిన సీఎంఏ ఇంటర్, ఫైనల్ పరీక్షలను మళ్లీ వాయిదావేశారు. ఈ పరీక్షలను డిసెంబరు 2020లో జరగాల్సిన సీఎంఏ పరీక్షలతో కలిపి నిర్వహిస్తారు. జూన్‌లో జరగాల్సిన ఈ పరీక్షలను కరోనా కారణంగా మొదట సెప్టెంబరుకు వాయిదా వేశారు. అయితే పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల డిసెంబరులో జరిగే పరీక్షలతో వీటిని కలిపి నిర్వహించనున్నట్టు ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అలాగే సీఎంఏ ఫౌండేషన్ పరీక్షను ఈసారి ఆన్‌లైన్ పద్ధతిలో ఒకే రోజు నిర్వహిస్తారు. సెప్టెంబరు 6న ఫౌండేషన్ పరీక్ష జరగనుంది. అభ్యర్థులు తమతమ ఇళ్లలోనే ఈ పరీక్ష రాసేవిధంగా ఏర్పాట్లు చేయనున్నారు. మొబైల్ నుంచి కూడా పరీక్ష రాసే సౌలభ్యం ఉంటుంది. దీనికి సంబంధించిన మరిన్ని విధివిధానాలను త్వరలో ప్రకటించనున్నారు. వివరాలు www.icmai.in వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

దిక్సూచి

ప్రముఖ సంస్థల్లో పీజీకి

జామ్ 2021

'జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్ (జామ్) 2021' ప్రకటన విడుదలైంది. సైన్స్, మేథ్స్ విభాగాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి జామ్ రాయాలి. బెంగళూరులోని ఐఐఎస్సీ ఈ పరీక్షను నిర్వహిస్తుంది. జామ్ స్కోరు ద్వారా ఐఐటీలు, ఐఐఎస్సీ, ఐసర్, నిట్ సంస్థల్లో ప్రవేశం కల్పిస్తారు. బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, జియాలజీ, మేథమెటిక్స్, మేథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ విభాగాల్లో పరీక్ష ఉంటుంది. ఈ ఏడాది నుంచి ఎకనామిక్స్‌లో కూడా ప్రవేశం పొందవచ్చు.

- **కోర్సులు:** ఐఐటీలు నిర్వహించే రెండేళ్ల వ్యవధిగల ఎంఎస్సీ, మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్; జాయింట్ ఎంఎస్సీ - పీహెచ్‌డీ; ఎంఎస్సీ - పీహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ; ఎంఎస్సీ - ఎంఎస్ (రీసెర్చ్), పీహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ; పోస్ట్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు. బెంగళూరు ఐఐఎస్సీలో ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రాములు.
- **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు 55 శాతం మార్కులు, రిజర్వుడు వర్గాలకు 50 శాతం మార్కులు ఉండాలి.

పరీక్ష విధానం

- ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. పేపర్ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది.. ప్రశ్నలను మూడు విభాగాలుగా ఇస్తారు. మొదటి విభాగంలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, రెండో విభాగంలో మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు, మూడో విభాగంలో న్యూమరికల్ సమాధానాల ప్రశ్నలు ఇస్తారు.
- మల్టిపుల్ ఛాయిస్ విధానంలో 30 ప్రశ్నలు ఇస్తారు. ఇచ్చిన నాలుగు ఆప్షన్లలో సరైనదాన్ని సమాధానంగా గుర్తించాలి. మొదటి పది ప్రశ్నలకు ఒక్కోదానికి ఒక మార్కు ఉంటుంది. తరవాతి 20 ప్రశ్నలకు ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి.
- మల్టిపుల్ సెలెక్ట్ విధానంలో 10 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి. ఇచ్చిన ఆప్షన్లలో ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉండవచ్చు. అన్నింటినీ గుర్తించాల్సి ఉంటుంది.
- న్యూమరికల్ సమాధానాల ప్రశ్నలు 20 వరకూ ఇస్తారు. మొదటి పది ప్రశ్నలకు ఒక్కోదానికి ఒక మార్కు, తరవాతి పది ప్రశ్నలకు ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి. ఈ ప్రశ్నలకు ఆప్షన్స్ ఉండవు. సింగిల్ నెంబరుతో సమాధానాన్ని ఎంటర్ చేయాల్సి ఉంటుంది.
- మొదటి విభాగంలో రుణాత్మక మార్కులు ఉంటాయి. తప్పు సమాధానాలు గుర్తిస్తే కేటాయించిన మార్కుల్లో మూడో వంతు మార్కులు కోత విధిస్తారు. మిగిలిన రెండు విభాగాలకు రుణాత్మక మార్కులు లేవు. అభ్యర్థులు రెండు సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు రాయవచ్చు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: ఒక పేపరుకు రూ.1500; రెండు పేపర్లకు రూ.2100 (రిజర్వుడు వర్గాలవారు ఒక పేపరుకు రూ.750; రెండు పేపర్లకు రూ.1050 చెల్లిస్తే చాలు)
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబరు 10
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 15
- జామ్ 2021 పరీక్ష తేదీ: 2021 ఫిబ్రవరి 14 (ఉదయం బయో టెక్నాలజీ, మేథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్; మధ్యాహ్నం కెమిస్ట్రీ, ఎకనామిక్స్, జియాలజీ, మేథమెటిక్స్ పరీక్షలు ఉంటాయి.)
- పరీక్ష కేంద్రాలు: తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం
- ఫలితాల విడుదల: 2021 మార్చి 20
- వెబ్‌సైట్: http://jam.iisc.ac.in

ఉద్యోగ వార్తలు

'ఎయిమ్స్'లో నర్సింగ్ ఆఫీసర్లు

3803 పోస్టులు

దేశవ్యాప్తంగా ఉన్న ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో నర్సింగ్ ఆఫీసర్ల నియామకానికి ప్రకటన వెలువడింది. మొత్తం 3803 ఖాళీలు ఉన్నాయి. 'నర్సింగ్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2020' ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 18లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీల వివరాలు

ఎయిమ్స్ న్యూఢిల్లీ	597	జోధ్‌పూర్	176	పాట్నా	200
భువనేశ్వర్	600	కళ్యాణి	600	రాయ్‌బరేలి	594
ధియోగఢ్	150	మంగళగిరి	140	రాయ్‌పూర్	246
గోరక్‌పూర్	100	నాగ్‌పూర్	100	రిషికేష్	300

అర్హత

బీఎస్సీ ఆనర్స్ నర్సింగ్/ బీఎస్సీ నర్సింగ్ లేదా నర్సింగ్‌లో బిఎస్సీ(పోస్ట్ సర్టిఫికెట్/ పోస్ట్- బేసిక్ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ లేదా స్టేట్ బాడీలో నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా నమోదై ఉండాలి. డిప్లొమా ఇన్ జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫ్రీ పాసైన పక్షంలో ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ లేదా స్టేట్ బాడీలో నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా నమోదై ఉండాలి. దీనికి తోడు 50 పడకల ఆసుపత్రిలో కనీసం రెండేళ్ళ అనుభవం ఉండాలి. 18 - 30 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. పరీక్ష ఫీజు రూ.1500. ఎస్సీ, ఎస్టీ, ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు రూ1200. దివ్యాంగులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఇచ్చారు.

పరీక్ష విధానం

ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుంది. సెప్టెంబర్ 1న దీన్ని నిర్వహిస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు. 200 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. 200 ప్రశ్నలు ఇస్తారు. 180 ప్రశ్నలు సంబంధిత సబ్జెక్ట్ నుంచి, 20 ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్ అండ్ ఆప్టిట్యూడ్ నుంచి ఉంటాయి. మైనస్ మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికి 1/3 వంతు మార్కు కోత విధిస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఆగస్టు 18
- **ఎంపిక:** ఆన్‌లైన్ పరీక్ష ద్వారా
- **పరీక్ష తేదీ:** సెప్టెంబరు 1
- **వెబ్‌సైట్:** www.aiimsexams.org

For enquiries ...

Assistant Controller(Exams) Examination Section All India Institute of Medical Sciences(AIIMS) Ansari Nagar, New Delhi -110 608.
Toll Free Number: 1800117898. Fax: 011 2658 8789.
Email: aiimsnorcet@gmail.com

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

కేస్ స్టడీస్‌తోనే నడిచింది

కేశారపు ప్రేమసాగర్ ర్యాంక్ 170

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి మా స్వస్థలం. నాన్న నవీన్ రెడ్డి ఉద్యోగి. అమ్మ అనిత గృహిణి. శ్రీనిధిలో బీటెక్ చేశాను. రెండో యత్నంలో నాకు ఈ ర్యాంకు వచ్చింది. అతిగా కష్టపడినంత మాత్రాన సివిల్స్‌లో నెగ్గుకురాలేం. రోజూ కనీసం అయిదు గంటల సేపు పద్ధతిగా, క్రమం తప్పకుండా చదవగలగాలి. అలాగే మెయిన్స్ కోసం బాగా ప్రాక్టీస్ చేయగలగాలి. అప్పుడే సివిల్స్‌లో విజయాన్ని చవిచూడగలుగుతాం. నన్ను మనోజ్ సోనీ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. మహాత్మాగాంధీ ఇప్పటికీ రిలవెంటా అంటూ అడిగిన ప్రశ్న కేస్ స్టడీస్ దిశగా తిరిగింది. గాంధీ అవసరం ఇప్పటికీ ఉందని, అయితే డిజటల్ రూపంలోకి తీసుకువచ్చి ఇప్పటి తరానికి అనుగుణంగా ఆయన విలువలను పరిచయం చేయాలని సూచించాను. అలా యావత్తు ఇంటర్వ్యూ కేస్ స్టడీస్‌తోనే సాగింది. వెయ్యిమంది చుట్టుముట్టినప్పుడు పది మందితో ఏం చేయవచ్చో మూడు ఆప్షన్లు చెప్పి ఒక్కదానితో లాభనష్టాలు వివరించండని అడిగారు. ఇదే తరహాలో మరికొన్ని ప్రశ్నలు ఉన్నాయి.

రేపటి నుంచి 'ఐడిపి ఎడ్యుకేషన్' వర్చ్యువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

విదేశాల్లో చదువులకు సంబంధించి వివిధ సేవలు అందించే 'ఐడిపి ఎడ్యుకేషన్' రేపటి నుంచి ఎనిమిది వారాలపాటు వర్చ్యువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహిస్తోంది. ఆస్ట్రేలియా, యూకే, అమెరికా, కెనడా, న్యూజీలాండ్, ఐర్లాండ్‌ల్లోని 150 టాప్ విద్యాసంస్థలు ఈ ఫెయిర్‌లో పాల్గొంటున్నాయి. ఈ నెల 10 నుంచి అక్టోబర్ 10 వరకు ఈ ఫెయిర్ కొనసాగుతుంది. కొవిడ్‌తో విదేశాల్లో చదువులకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడంలో ఈ ఫెయిర్ తోడ్పడుతుంది. ఇంటి నుంచే 'ఒన్ టు ఒన్' వీడియో కాల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. తమకు 700కు మించి ప్రపంచశ్రేణి విద్యా సంస్థలతో భాగస్వామ్యం ఉందని ఐడిపి ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్(దక్షిణాసియా) పీయూష్ కుమార్ వెల్లడించారు. విదేశాల్లో చదువుకు సంబంధించి నిర్ణయం తీసుకోవడంతో తమ సంస్థ ఇతోధికంగా సహాయపడుతుందని కూడా ఆయన వివరించారు. ఇదిలా ఉండగా సదరు విద్యాసంస్థలు, వాటి ర్యాంకింగ్స్, వీసాలు తదితరాలకు సంబంధించి ఎప్పటిమాదిరిగానే సహకారం కూడా ఉంటుంది. **వెబ్‌సైట్:** www.idp.com/india

సాక్షి భవిత
కెరీర్ కాన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్వర్ధయా వర్ధతే విద్య
సోమవారం
10-8-2020

SBI

ఎస్‌బీఐలో ఆఫీసర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 3850 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్(సీబీవో) కొలువుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ సర్కిల్‌లో 550 ఖాళీలు ఉన్నాయి. కొవిడ్ పరిస్థితుల కారణంగా ఈసారి రాత పరీక్ష నిర్వహించకుండా.. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూలు నిర్వహించనుంది. దాంతో ఇంటర్వ్యూ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో.. ఎస్‌బీఐ ఇంటర్వ్యూలో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాల గురించి తెలిపేలా కథనం...

బ్యాంక్ ఉద్యోగాలు

3850 సీబీఓ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ఎంపికైతే నెలకు రూ.40వేలకు పైగానే వేతనం

ఖాళీలు

సర్కిల్	ఖాళీలు
అహ్మదాబాద్	750
బెంగళూరు	750
భోపాల్	400
చెన్నై	550
హైదరాబాద్	550
జైపూర్	300
మహారాష్ట్ర(ముంబై మినహా)	550
మొత్తం	3850

అర్హతలు

- ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు లేదా రీజనల్ రూరల్ బ్యాంకుల్లో ఆఫీసర్‌గా కనీసం రెండేళ్ల పనిచేసి ఉండాలి.
- **వయసు:** ఆగస్టు 1 నాటికి 30 ఏళ్లకు మించరాదు. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు వయోసడలింపు ఉంటుంది.
- **వేతనం:** ఎంపికైన అభ్యర్థులకు ప్రారంభంలో రూ.23,700 మూల వేతనం చెల్లిస్తారు. అన్ని అలవెన్సులూ కలుపుకొని నెలకు రూ.40వేలకు పైగా అందుకునే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు సర్కిల్ బేస్డ్ ఆఫీసర్‌గా ప్రొబేషన్ ఉంటుంది. ఆ తర్వాత జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్ స్కేల్-1 లభిస్తుంది.

ఎంపిక ప్రక్రియ

- షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ఇంటర్వ్యూలో పొందిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్టును తయారుచేస్తారు.
- మెరిట్ లిస్టును రాష్ట్రం, కేటగిరీల వారీగా రూపొందిస్తారు.
- ఎంపిక ప్రక్రియకు సంబంధించి రాత పరీక్ష నిర్వహించే అవకాశం కూడా ఉంది.

ఇంటర్వ్యూ ప్రిపరేషన్ లోతైన అవగాహన

బ్యాంకు పేర్కొన్న అర్హతల ద్వారా ఇంటర్వ్యూ ఏ అంశంపై ఎక్కువగా ఫోకస్ చేస్తుందో తెలుసుకోవచ్చు. అభ్యర్థులకు కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలనే నిబంధన ద్వారా బ్యాంకు అనుభజ్ఞులను నియమించుకోవాలని చూస్తోంది. తద్వారా బ్యాంకింగ్ రంగంపై లోతైన పరిజ్ఞానం, అవగాహన ఉన్న వారికే కొలువులని చెబుతోంది.కాబట్టి ఔత్సాహికులంతా సంబంధిత డిపార్ట్‌మెంట్ పనితీరు గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలి. ఇంటర్వ్యూలో జాబ్ ప్రొఫైల్‌పై కచ్చితంగా ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి ఇంటర్వ్యూ ప్యానెల్ పట్ల సానుకూల ఫలితాలు రాబట్టాలంటే.. డిపార్ట్‌మెంట్ పనితీరుపై అవగాహన తప్పనిసరి.

గ్రాడ్యుయేషన్‌ను పట్టించుకోండి

బ్యాంకింగ్ కెరీర్‌కు మీ గ్రాడ్యుయేషన్ కోర్సు ఎలా ఉపయోగపడింది? అనే ప్రశ్న ఇంటర్వ్యూ ప్యానల్ నుంచి ఎదురయ్యే అవకాశం ఉంది. అభ్యర్థులకు గ్రాడ్యుయేషన్ కోర్సుపై అవగాహన ఉన్నప్పుడే.. ఈ ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వగలరు. అలాగే డిగ్రీలో చదివిన సబ్జెక్టులపై బేసిక్ ప్రశ్నలను కూడా అడగొచ్చు.కాబట్టి ఆయా అంశాలపై దృష్టిపెట్టాలి.

కమ్యూనికేషన్ స్కిల్స్

ఇంటర్వ్యూలో విజయానికి చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరి. ఇంటర్వ్యూ సందర్భంగా అభ్యర్థి సంభాషణ తుది ఫలితాలను ప్రభావితం చేస్తుంది. కొన్నిసార్లు పాజిటివ్ అంశాన్ని సైతం నెగిటివ్ పదాల్లో చెబితే ఫలితం ప్రతికూలంగా వచ్చే ఆస్కారం ఉంటుంది. ఒక అధికారిగా మంచి సంభాషణ, చక్కటి ప్రవర్తన కలిగుండాలి. కాబట్టి ప్యానల్ సభ్యులు కమ్యూనికేషన్ స్కిల్స్‌తోపాటు అభ్యర్థి కూర్చునే విధానం, హావభావాలు, బాడీ లాంగ్వేజ్‌లను పరిశీలిస్తారు.

కరెంట్ అఫైర్స్

పరీక్ష ఏదైనా కరెంట్ అఫైర్స్‌ను విస్మరించలేం. ఇంటర్వ్యూలో అభ్యర్థుల ప్రజెన్స్ ఆఫ్ మైండ్, అంతర్జాతీయ, జాతీయ వ్యవహారాలు, బ్యాంకింగ్ రంగంలో తాజా పరిణామాలు, ఆర్‌బీఐ నిర్ణయాలు, బ్యాంకింగ్ రంగంలో సమస్యలు, సవాళ్లు తదితర అంశాలపై అవగాహనను పరీక్షిస్తారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగంలోని అంశాలపై లోతుగా ప్రశ్నలు అడుగుతారు.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు, ఫీజు చెల్లింపునకు చివరితేదీ:** ఆగస్టు 16
- **దరఖాస్తు ఫీజు:** రూ.750; ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.
- **వెబ్‌సైట్:** https://bank.sbi/web/careers

ఐటీ కొలువుల సందడి

ప్రముఖ ఐటీ కంపెనీ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కష్టకాలంలో ఫ్రెషర్స్‌కు కొలువుల భరోసా ఇస్తోంది. ఈ సంవత్సరం ఏకంగా 40,000 కొత్త ఉద్యోగావకాశాలు కల్పించనుంది. కరోనా కారణంగా జాబ్ మార్కెట్ ఆశాజనకంగా లేని పరిస్థితుల్లో టీసీఎస్ భారీ రిక్రూట్‌మెంట్‌కు సిద్ధమవుతుండటంతో ఆశావాహుల్లో ఆనందం వ్యక్తమౌతోంది. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉపయోగపడేలా టీసీఎస్ ఎంపిక ప్రక్రియ, అర్హతలు, ప్రిపరేషన్లపై ప్రత్యేక కథనం...

సాఫ్ట్‌వేర్ జాబ్స్

- » భారీ రిక్రూట్‌మెంట్‌కు టీసీఎస్ ప్రణాళిక
- » ఫ్రెషర్స్‌కు 40,000 ఉద్యోగాలు!
- » సదావకాశం అంటున్న ప్లేస్‌మెంట్ నిపుణులు

క్రేజ్ టీసీఎస్

సమాచార, సాంకేతిక సేవల కన్సల్టింగ్ సంస్థ టీసీఎస్‌కు 46 దేశాల్లోని 149 ప్రాంతాల్లో క్యాంపస్‌లు ఉన్నాయి. దేశీయ ఐటీ రంగ కెరీర్ విషయానికొస్తే టీసీఎస్ ముందు వరుసలో నిలుస్తోంది. టీసీఎస్‌లో కొలువుతో జాబ్ సెక్యూరిటీ లభిస్తుందనే భావన ఇందుకు ప్రధాన కారణం. దాంతోపాటు చక్కటి పనివాతావరణం, కెరీర్ గ్రోత్ అవకాశాలు ప్రతిభావంతులను ఆకర్షిస్తున్నాయి. దీంతో కోర్సులు పూర్తి అవుతుండగానే అభ్యర్థులు టీసీఎస్‌లో ఉద్యోగ సాధనపై దృష్టిసారిస్తున్నారు.

రెండు మార్గాలు

టీసీఎస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, ఆఫ్ క్యాంపస్ డ్రైవ్స్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. ఈ రెండు పద్ధతులకు సంబంధించి ఎంపిక ప్రక్రియ, సిలబస్ పరంగా పెద్దగా ఎలాంటి వ్యత్యాసం ఉండదు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ విధానంలో పోటీ తక్కువగానూ, ఆఫ్ క్యాంపస్ మార్గంలో పోటీ ఎక్కువగా ఉంటుంది. కానీ, ఈ సంవత్సరం కరోనా కారణంగా క్యాంపస్ డ్రైవ్స్‌కు అవకాశం తక్కువనే చెప్పాలి. ఆఫ్ క్యాంపస్ అవకాశాల కోసం అభ్యర్థులు టీసీఎస్ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

అర్హతలు

- పదోతరగతి నుంచి అన్ని పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులై ఉండాలి. ఆయా పరీక్షల్లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత తప్పనిసరి.
- దరఖాస్తు సమయానికి తుది విద్యార్హతకు సంబంధించి ఒక బ్యాక్‌లాగ్‌ను మాత్రమే అనుమతిస్తారు. ఎంపిక సమయానికి బ్యాగ్‌లాగ్‌ను పూర్తి చేసుండాలి.
- ఆయా కోర్సులను రెగ్యులర్ విధానంలో చదువుతుండాలి. ఎడ్యుకేషన్‌కు సంబంధించి రెండేళ్లకు మించి గ్యాప్ ఉండకూడదు. గ్యాప్‌కు సంబంధించి సహేతుక కారణాలు ఉండాలి.
- కనీస వయసు 18 సంవత్సరాలు.
- బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ అన్ని స్ట్రీములు విద్యార్థులకు టీసీఎస్ అవకాశాలు కల్పిస్తోంది. ఆఫ్ క్యాంపస్ కొలువులకు సంబంధించి ఎంసీఏ, ఎంఎస్సీ విద్యార్థులు సైతం పోటీ పడవచ్చు.

ఎంపికప్రక్రియ

టీసీఎస్ ఎంపిక ప్రక్రియలో ఆన్‌లైన్ టెస్టుతో పాటు ఇంటర్వ్యూ ఉంటుంది.

ఆన్‌లైన్ టెస్టులో ఇంగ్లిష్, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్, ప్రోగ్రామింగ్ లాజిక్, కోడింగ్ తదితర అంశాలు ఉంటాయి.

ఇంగ్లిష్

బేసిక్ గ్రామర్ అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 15 ప్రశ్నల్లో 10 ఎంసీక్యూలు, 5 ఫబ్(ఫిల్ అప్ ది బ్లాన్సెస్) ప్రశ్నలు ఉంటాయి. ఈ విభాగంలో నెగిటివ్ మార్కింగ్(0.33 మార్కులు) ఉంటుంది. టెన్సెస్, ఆర్టికల్స్, సెంటెన్స్ కరెక్షన్, పారా జంబుల్స్, నౌన్స్, మోడల్స్, స్పెల్లింగ్స్, సినానిమ్స్, ఆంటోనిమ్స్, సబ్జెక్ట్-వర్బ్ అగ్రిమెంట్, క్లోజ్ టెస్టులను ప్రాక్టీస్ చేయాలి. 10-12 ప్రశ్నలకు తగ్గకుండా సమాధానాలు ఇవ్వగలగాలి. పరీక్ష సమయం పది నిమిషాలు.

క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్

మొత్తం 15 ప్రశ్నల్లో 10 ఎంసీక్యూలు, 5 ఫబ్ ప్రశ్నలు ఉంటాయి. నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. 12-14 ప్రశ్నలు గుర్తించేలా సన్నద్ధమవడం తప్పనిసరి. అరేంజ్‌మెంట్స్ అండ్ సిరీస్, పీ అండ్ సీ, నంబర్ సిస్టమ్, ఎల్‌సీఎఫ్, హెచ్‌సీఎఫ్, పర్సంటేజెస్, రేషియోలు, ప్రపోర్షన్ అండ్ యావరేజెస్, రీజనింగ్, పర్మ్ అండ్ టైమ్, జామెట్రి, డివిజబులిటీ, ప్రాఫిట్ అండ్ లాస్, ఏజెస్, సిరీస్ అండ్ ప్రోగ్రెషన్స్, ఈక్వేషన్స్ తదితర టాపిక్స్‌ను ప్రిపరేర వ్వాలి. పరీక్ష సమయం 30 నిమిషాలు.

కోడింగ్

7 ఎంసీక్యూలు, 3 ఫబ్ ప్రశ్నలు అడుగుతారు. నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. ఇందులో ప్రధానంగా సీ ఇన్‌పుట్ అండ్ ఔట్‌పుట్ థియరీపై ప్రశ్నలు అడుగుతారు. అలాగే డేటా స్ట్రక్చర్ టాపిక్స్‌పై ప్రశ్నలు వస్తాయి. పరీక్ష సమయం 30 నిమిషాలు.

ప్రోగ్రామింగ్ లాజిక్

సీ, సీ++, జావా, పైథాన్, పెర్ల్ లాంగ్వేజ్‌లపై ఉంటుంది. పది ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష సమయం 20 నిమిషాలు.

ఇంటర్వ్యూ టిప్స్

ఇంటర్వ్యూలో టెక్నికల్, మేనేజీరియల్, హెచ్‌ఆర్ రౌండ్లు ఉంటాయి.

టెక్నికల్ రౌండ్

- స్పెషలైజేషన్‌కు సంబంధించి రెండు డొమైన్‌లు లేదా టెక్నాలజీలను ఎంచుకొని వాటిలో జరిగిన అభివృద్ధి, ఇతర అప్‌డేట్‌లను తెలుసుకోవాలి.
- ప్రాథమిక ప్రోగ్రామింగ్ భావనలపై పట్టు సాధించాలి. ఈ దిశగా 'సి'లాంగ్వేజ్‌పై పరిజ్ఞానం అదనపు బలంగా ఉంటుంది.
- ప్రాజెక్టు వర్కులపై వివరణాత్మక ప్రశ్నలు అడుగుతారు. సాంకేతిక కార్యకలాపాలపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది.

మేనేజీరియల్ రౌండ్

- ఇందులో ఒత్తిడిలో అభ్యర్థి ఏ రీతిలో స్పందిస్తున్నాడనే విషయాన్ని అంచనా వేస్తారు. దాని కోసం ఇంటర్వ్యూయర్లు అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా గందరగోళ పరిచే, సంశయానికి గురిచేసే ప్రయత్నాలు చేస్తారు. అలాగే భావోద్వేగాలను పరీక్షించేలా ప్రశ్నలు అడుగుతారు. కఠిన పరిస్థితుల్లో అభ్యర్థి వ్యవహరించే తీరును పరీక్షిస్తారు.

హెచ్‌ఆర్ రౌండ్

- ఈ రౌండ్‌లో సంస్థ నిబంధనలు, షరతుల గురించి పేర్కొనడంతోపాటు వాటికి అభ్యర్థి ప్రవర్తన, ఆలోచన విధానం సరితూగుతుందా లేదా అని అంచనా వేస్తారు.
- ఈ కంపెనీలోనే ఎందుకు చేరాలనుకుంటున్నారనే ప్రశ్నతోపాటు ఇతర అభ్యర్థుల కంటే మీరే విధంగా బెటర్ అనుకుంటున్నారనే తరహాలో ప్రశ్నలు అడుగుతారు.
- పరిచయం, చేసిన కోర్సులు, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం, బలాలు, బలహీనతలు, సాఫ్ట్‌స్కిల్స్‌పై ప్రశ్నలు ఎదురవుతాయి.

రౌండప్

కోవిడ్ కేంద్రాలపై సర్కారు నజర్

- ఐసోలేషన్ హోటళ్లు, ఆస్పత్రుల్లో స్థితిపై ఆరా
- అగ్నిప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్: మొన్న అహ్మదాబాద్‌లో ఒక ఆస్పత్రిలో అగ్ని ప్రమాద సంఘటన.. నిన్న విజయవాడలో కరోనా బాధితులు ఐసోలేషన్ చికిత్స పొందుతున్న హోటల్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అలర్ట్ అయింది. ఆయా హోటళ్లతో పాటు అన్ని కరోనా ఆస్పత్రుల్లోనూ అగ్నిప్రమాద నివారణ నిబంధనలపై తక్షణమే తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసింది. తాజా అగ్ని ప్రమాదాల సంఘటన నేపథ్యంలో అన్ని ఆస్పత్రులు/కోవిడ్ కేర్ సెంటర్లు (హోటళ్లు) అగ్ని ప్రమాద నివారణకు భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించినట్లు ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. భద్రతా నిబంధనల ఉల్లంఘన జరిగితే తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆయన అన్ని ఆస్పత్రులు, కోవిడ్ కేర్ సెంటర్ల (హోటళ్ల)కు ఆదేశాలు ఇస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా హోటళ్లు ఏ మేరకు అగ్ని ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారన్న దానిపైనా వైద్య, ఆరోగ్య శాఖ తనిఖీలు చేయాలని యోచిస్తుంది.

త్రీస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్లలో ఏర్పాట్లు...

రాష్ట్రంలో కోవిడ్ కేంద్రాలుగా 36 హోటళ్ల అనుమతి పొందినా, మరో 50-60 హోటళ్లలో ఇష్టానుసారంగా కరోనా రోగులను ఐసోలేషన్లో ఉంచుతున్నట్లు వైద్య వర్గాలు గుర్తించినట్లు తెలిసింది. ఇందులో కొన్ని కనీసం ప్రమాణాలు కూడా పాటించడం లేదని బాధితులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. కోవిడ్ లక్షణాలతో బాధపడుతున్న పలువురు రోగులు ఇంట్లో అందరితో కలసి ఉండకుండా హోటల్ గదిలో సెల్ఫ్ ఐసోలేషన్ అయ్యేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో పలు త్రీస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్ల క్వారంటైన్ కేంద్రాలుగా మారుతున్నాయి. ఆయా హోటళ్లలో సుమారు మూడు వేల మంది వరకు కోవిడ్ రోగులు ఉన్నట్లు సమాచారం.

అగ్ని ప్రమాదాల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ సూచనలు

- ఆస్పత్రులు, హోటళ్లలో అగ్నిప్రమాద నివారణ కోసం జనరేటర్ అందుబాటులో ఉంచాలి. అగ్నిప్రమాదం జరిగితే విద్యుత్ సొకర్యాన్ని నిలిపివేసి జనరేటర్‌ను ఆన్ చేస్తారు.
- హోటల్ లేదా ఆస్పత్రి బిల్డింగ్‌పై పెద్ద నీటి తొట్టిని ఏర్పాటు చేయాలి.
- ప్రతీ ఫ్లోర్‌కు నీటిని అందించేందుకు వీలుగా పెద్ద పైపును ఏర్పాటు చేయాలి.
- అగ్నిప్రమాదంలో చేపట్టాల్సిన చర్యలపై అప్పుడప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలి.
- ఆయా భవనాలకు రెండు వైపులా మెట్లుండాలి. అగ్ని ప్రమాదం జరిగితే రోగులు, ఇతరులు బయటకు రావడానికి వీలుగా ఉండాలి.

ప్రైవేట్ కోవిడ్ సెంటర్ స్వర్ణప్యాలెస్ హోటల్‌లో చెలరేగుతున్న మంటలు

మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బాధితురాలిని క్షేమంగా కిందకు దించుతున్న సహాయక బృందం

మృత్యు కీలలు

10 మంది దుర్మరణం, 18 మందికి గాయాలు

సాక్షి, అమరావతి బ్యూరో/గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)/లబ్బీపేట(విజయవాడ తూర్పు): విజయవాడలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 10 మంది దుర్మరణం పాలవగా, మరో 18 మంది గాయపడ్డారు. నగరంలోని రమేశ్ ఆస్పత్రి.. ఏలూరు రోడ్డులో ప్రైవేట్ కోవిడ్ కేర్ సెంటర్‌గా వినియోగిస్తున్న హోటల్ స్వర్ణ ప్యాలెస్‌లో ఈ ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 31 మంది కోవిడ్ బాధితులు. వీరు కాకుండా ఆరుగురు సిబ్బంది మొత్తం 12 మంది హోటల్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు. రిసెప్షన్‌లో ఉన్న పాత విద్యుత్ కేబుళ్ల నుంచి పొగలు వ్యాపించి మంటలు వ్యాపించడమే ప్రమాదానికి కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అరగంటలోనే మంటలను అదుపులోకి తేవడంతో పెనుముప్పు తప్పింది. పోలీసులు, జాతీయ విపత్తు దళం (ఎన్డీఆర్ఎఫ్) సత్వరమే స్పందించి బాధితులను రక్షించి గాయపడ్డవారిని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఘటన విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, మేకతోటి సుచరిత, ఆళ్ల నాని, పేర్ని నాని, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, కలెక్టర్ ఇంతియాజ్, విజయవాడ పోలీస్ కమిషనర్ బత్తిన శ్రీనివాసులు ఘటనా స్థలిని సందర్శించి దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి సర్కార్ రూ.50 లక్షల చొప్పున భారీ పరిహారం ప్రకటించింది. ప్రధాని మోదీ.. సీఎం వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ సెంట్రల్ కార్యాలయ తహసీల్దార్ జయశ్రీ ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు రమేశ్ ఆస్పత్రి యాజమాన్యం, హోటల్ యాజమాన్యంపై 304(2), 308 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ప్రమాదం జరిగిందిలా..

- హోటల్ స్వర్ణ ప్యాలెస్ మొత్తం ఐదంతస్తుల్లో ఉంది. నాలుగు అంతస్తుల్లో రూములు ఉండగా, ఐదో అంతస్తులో మీటింగ్ హాల్ ఉంది. లాక్‌డౌన్‌తో మార్చి 24 నుంచి జూలై 17 వరకు హోటల్ మూతపడి ఉంది. జూలై 18 నుంచి రమేశ్ ఆస్పత్రి ఈ హోటల్‌లో ప్రైవేటు కోవిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది.
- హోటల్‌లో మొత్తం 45 గదులు ఉండగా ఇందులో 30 గదుల్లో ఏసీలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.
- హోటల్ రిసెప్షన్ పక్కనే భవనానికి సంబంధించిన మొత్తం విద్యుత్ పరికరాలకు చెందిన కరెంట్ బోర్డ్ ఉంది.
- తెల్లవారుజామున సుమారు 4.45 గంటలకు పాత విద్యుత్ కేబుళ్ల నుంచి పొగలు వ్యాపించి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న రిసెప్షన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో రిసెప్షన్ కాలిపోయింది. రోజూ హోటల్‌ను శానిటైజ్ చేస్తుండటంతో మంటలు సులువుగా పై అంతస్తులకు వ్యాపించాయి.
- గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు వరకు దట్టంగా మంటలు వ్యాపించాయి. రెండు, మూడో అంతస్తుల్లోకి పొగ చేరింది.

బాధితుల హాహాకారాలు..

- అగ్నిప్రమాదాన్ని గుర్తించిన కరోనా రోగులు భయాందోళనలకు గురయ్యారు. కొందరు నిద్రలోనే ప్రాణాలు విడిచారు.
- మరికొందరు పొగ వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ రక్షించాలని కిటికీల్లోంచి కేకలు వేశారు.
- ప్రాణభయంతో ఒకటో అంతస్తు నుంచి నలుగురు వ్యక్తులు హోటల్ పక్కన ఉన్న సందులోకి దూకి ప్రాణాలతో భయటపడ్డారు. మూడో అంతస్తు నుంచి ఇద్దరు రోగులు వెనుక వైపునకు దూకడంతో మృత్యువాత పడ్డారు.
- ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాధితులను భవనం లోని మెట్ల మార్గం ద్వారా తీసుకురావడం కుదరక పోవడంతో కిటికీ అద్దాలను పగల గొట్టి నిచ్చెన సాయంతో కిందికి తీసుకొచ్చారు.

గాయపడ్డవారు వివిధ ఆస్పత్రులకు తరలింపు

- ఘటనలో పది మంది మృతి చెందగా, మిగిలిన రోగులు సురక్షితంగా ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.
- గాయపడ్డవారిలో ఐదుగురిని రమేశ్ ఆస్పత్రికి, మరో ఐదుగురిని ఎం5 హోటల్‌లోని కోవిడ్ కేర్ సెంటర్‌కు, ఇద్దరిని స్వర్ణ హైట్స్ కోవిడ్ కేర్ సెంటర్‌కు, ఒకరిని వైబ్రెంట్ హోటల్‌కి, ఇద్దరిని మెట్రోపాలిటన్‌కు, ఒకరిని హెల్ప్ ఆస్పత్రికి తరలించారు.
- మరో ఐదుగురు ఇళ్లకు వెళ్లిపోయినట్లు అధికారులు గుర్తించారు.
- రమేశ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరికి శరీరం కాలిన గాయాలైనట్లు చెబుతున్నారు. అయితే వారందరూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

ప్రమాద స్థలిలోనే కరోనా పరీక్షలు..

- విజయవాడ అగ్నిప్రమాద మృతులకు యాంటీజెన్ ద్వారా కరోనా పరీక్షలు నిర్వహించారు.
- 10 మందిలో 8 మందికి కరోనా నెగెటివ్ రాగా.. ఇద్దరికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.
- పాజిటివ్‌గా తేలిన 2 మృతదేహాలను ప్రత్యేక జాగ్రత్తలతో అధికారులు తరలించారు.

విచారణకు రెండు కమిటీలు

విజయవాడలోని రమేశ్ హాస్పిటల్ అనుబంధ కోవిడ్ సెంటర్‌లో అగ్నిప్రమాద ఘటనపై విచారణకు రెండు కమిటీలను నియమించామని డిప్యూటీ సీఎం, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు. ఆస్పత్రికి అనుమతులు, ఇతర అంశాలపై విచారణకు ఆరోగ్యశ్రీ సీఈవో, వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్‌లతో ఒక కమిటీ, ప్రమాదానికి కారణాలపై ఇతర అధికారులతో మరో కమిటీని నియమించినట్లు చెప్పారు. 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఈ రెండు కమిటీలను ఆదేశించామన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- అగ్నిప్రమాదంపై సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున పరిహారం

సాక్షి, అమరావతి: విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహిస్తున్న కోవిడ్ కేర్ సెంటర్‌లో అగ్నిప్రమాదం జరగడంపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. ఘటన జరిగిన వెంటనే ప్రమాద కారణాలపై ఆరా తీశారు. ఘటనపై లోతుగా విచారణ జరపాలని, పూర్వాపరాలను తనకు నివేదించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

వైఎస్ జగన్‌కు ప్రధాని ఫోన్

అగ్నిప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకోవడానికి ప్రధాని మోదీ ఆదివారం సీఎం వైఎస్ జగన్‌కు ఫోన్ చేశారు. ఓ ప్రైవేట్ హాస్పిటల్ ఓ హోటల్‌లో కరోనా పేషెంట్లను ఉంచిందని, తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించిందని ప్రధానికి సీఎం తెలిపారు. అధికారులు వెంటనే సహాయక చర్యలను చేపట్టారని, దురదృష్టవశాత్తూ కొంతమంది మరణించారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా అధికారులను ఆదేశించామని ప్రధానికి చెప్పారు. బాధితులను అన్నిరకాలుగా ఆదుకుంటున్నామన్నారు.

త్వరగా కోలుకోవాలి..

దుర్ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని

సాక్షి, న్యూఢిల్లీ: '' విజయవాడ దుర్ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఎంతో విచారించాను. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను'' అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ట్వీట్‌లో పేర్కొన్నారు బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. విజయవాడలో కోవిడ్ కేర్ కేంద్రంలో అగ్నిప్రమాదం కారణంగా ప్రాణనష్టం వాటిల్లడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విచా రం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన తనను కలచివేసిందని.. గాయపడ్డ వారు త్వర గా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంతాపం తెలిపారు.

రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని

విజయవాడ కోవిడ్ సెంటర్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.2

దిక్సూచి

జాతీయ బ్యాంకుల్లో 1417 పీవోలు

జాతీయ బ్యాంకుల్లో 1417 ప్రొబేషనరీ ఆఫీసర్(పీవో)/మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఎంటి) పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. వేకెన్సీల పెంపుతో తాజా ప్రకటన విడుదలైంది. మొత్తం 11 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇందులో పార్టిసిపేట్ చేస్తున్నాయి. అయితే కేవలం నాలుగు బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను మాత్రమే ప్రకటించారు.

- ఎస్సీ 196, ఎస్టీ 89, ఒబిసి 300, ఇడబ్ల్యుఎస్ 142, జనరల్ 690 కలిపి మొత్తం 1417 పోస్టులు ఉన్నాయి. వీటిలోనే 83 పోస్టులను దివ్యాంగుల కోసం ప్రత్యేకించారు.
- ఈ ఏడాది ఆగస్టు 26 నాటికి అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆగస్టు 1 నాటికి అభ్యర్థుల వయస్సు 20-30 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.
- ఆన్‌లైన్‌లో నిర్వహించే ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్‌కు తోడు ఇంటర్వ్యూ కూడా ఉంటుంది.
- ప్రిలిమినరీ గంట కాలవ్యవధి కలిగిన పరీక్ష. ఒక్కోటి 20 నిమిషాలు చొప్పున మూడు టాపిక్స్ ఉంటాయి. ఇంగ్లీష్(30 ప్రశ్నలు 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్(35 ప్రశ్నలు 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ(35 ప్రశ్నలు 35 మార్కులు) నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. కాలపరిమితి టాపిక్ వారీగా దేనికదేగా ఉంటుంది. ప్రతి టాపిక్‌లో కటాఫ్ మార్కులు నిర్ణయిస్తారు. మెరిట్ ఆధారంగా మెయిన్‌కు అనుమతిస్తారు.
- మెయిన్ ఎగ్జామ్ మూడు గంటల పరీక్ష. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్(45 ప్రశ్నలు 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్(40 ప్రశ్నలు 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లీష్ లాంగ్వేజ్(35 ప్రశ్నలు 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాల్సిస్ అండ్ ఇంట్రప్రెటేషన్(35 ప్రశ్నలు 60 మార్కులు, 45 నిమిషాలు) మొత్తమ్మీద 155 ప్రశ్నలు, 200 మార్కులకు ఉంటుంది.
- దీనికి తోడు అదనంగా 30 నిమిషాలకు ఎస్సే, లెటర్ రైటింగ్ డిస్క్రిప్టివ్ పేపర్ కూడా ఉంటుంది. కాలపరిమితి టాపిక్ వారీగా దేనికదేగా ఉంటుంది. ప్రతి టాపిక్‌లో కటాఫ్ మార్కులు నిర్ణయిస్తారు. అంతిమంగా మెరిట్ ఆధారంగా ఇంటర్వ్యూకు అనుమతిస్తారు.
- ఇంగ్లీష్ మినహా మిగిలిన టాపిక్స్ అన్నీ ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. మెయిన్ ఎగ్జామ్‌కు 80 శాతం, ఇంటర్వ్యూకు 20 శాతం వెయిటేజ్ ఇచ్చి తుది జాబితాను ఖరారు చేస్తారు.

సమాచారం

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
ప్రిలిమనరీ ఎగ్జామ్: అక్టోబర్ 3, 10, 11
పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
మెయిన్ ఎగ్జామ్: నవంబర్ 28
పరీక్ష కేంద్రం: హైదరాబాద్
ఇంటర్వ్యూలు: 2021 జనవరి, ఫిబ్రవరి
తుది అలాట్‌మెంట్: 2021 ఏప్రిల్
వెబ్‌సైట్: www.ibps.in, http://cgrs.ibps.in/

SCHOLARSHIP ALERT

IIT Kharagpur

Civil Engineering Jr Research Fellowship 2020

Description: Indian Institute of Technology, Kharagpur invites applications for IIT Kharagpur Department of Civil Engineering Junior Research Fellowship 2020 from Bachelor's degree holders. The fellowship is meant for a project titled, "Large Scale CFD Modelling of the Hydrodynamics and Scour around Offshore Wind Farms(SCW)".
Eligibility: The fellowship is open for candidates below 40 years of age who hold a Bachelor's degree in Engineering (Civil, Mechanical, Aerospace, Ocean Engineering/ Computer Science) or Science. They must be GATE/NET qualified. They must have good computational skills (Computational Fluid Dynamics modeling), good English technical writing skills, and knowledge of OpenFoam is an added advantage.
Prizes & Rewards: Up to INR 31,000 per month
Last Date to Apply: 21-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/TKG8

Ocean Engg and Naval Architecture Jr Research Fellowship 2020

Description: Indian Institute of Technology, Kharagpur invites applications for IIT Kharagpur Department of Ocean Engg and Naval Architecture Junior Research Fellowship 2020 from BTech/BE in Mechanical/Civil Engineering/Ocean Engg degree holders. The fellowship is meant for the project titled, "Cavitation Bubble Dynamics Near Wettability Tailored Surfaces(BNW)".
Eligibility: The fellowship is open for candidates below 35 years of age who hold a BTech/BE in Mechanical/Civil Engineering/Ocean Engg and Naval Architecture with valid NET/GATE qualification OR an MTech/MS or equivalent degree in Mechanical/Civil Engineering /Ocean Engg and Naval Architecture with specialization in Fluid Mechanics/Solid Mechanics
Prizes & Rewards: Up to INR 31,000
Last Date to Apply: 18-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/TKG2

IIT Roorkee

Department of Physics Post Doctoral Fellowship 2020

Description: The Department of Physics at Indian Institute of Technology, Roorkee invites applications for IIT Roorkee Department of Physics Post Doctoral Fellowship 2020 from students having a PhD degree. The fellowship supports outstanding and enthusiastic researchers to conduct research on a project focusing on "Study of thermospheric and mesospheric cooling by Nitric Oxide radiative emissions".
Eligibility: The fellowship is open for candidates who hold a PhD in Physics/Atmospheric Physics /Space Physics/Computational Physics/ Meteorology OR have recently submitted their thesis (Note: Such candidates can apply subject to the condition that they have to furnish the proof of PhD degree at the time of interview at IIT Roorkee if shortlisted).
Prizes & Rewards: Up to INR 60,000 per month
Last Date to Apply: 25-08-2020
Application mode: Via email only
Short Url: www.b4s.in/aj/TRO7

Courtesy: www.buddy4study.com

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
11-8-2020

- ఆన్‌లైన్ బోధనపై మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర విద్యాశాఖ
- ప్రీ-ప్రైమరీ నుంచి 8వ తరగతి వరకు అనుసరించాల్సిన విధానాలు
- తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు

ఈ లెర్నింగ్

ఆన్‌లైన్ విద్య.. అందుకోండిలా!

కరోనా విపత్తు విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ విద్యా సంవత్సరం.. పిల్లలకు చదువులు ఉంటాయో లేదో అనే సందేహాలు.. అమూల్యమైన విద్యా సంవత్సరం కోల్పోతే.. ముమ్ముందు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందనే ఆందోళన కనిపిస్తోంది!! మరోవైపు పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో.. ఆన్‌లైన్ బోధన కొనసాగుతోంది. ఇక్కడ కూడా ల్యాప్‌టాప్స్, స్మార్ట్ ఫోన్స్, నెట్ కనెక్షన్ వంటి సదుపాయాలు లేని విద్యార్థులు ఆన్‌లైన్ బోధనకు దూరమవుతున్న వైనం! ఇలాంటి పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర విద్యాశాఖ.. డిజిటల్ ఎడ్యుకేషన్, ఆన్‌లైన్ బోధనకు సంబంధించి ఇటీవల స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. మౌలిక సదుపాయాలు మొదలు, అభ్యసన మార్గాలు, ఉపాధ్యాయులు అనుసరించాల్సిన విధానాలను వెల్లడించింది. ఈ నేపథ్యంలో.. కేంద్ర విద్యాశాఖ ఆన్‌లైన్ బోధనకు సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలపై విశ్లేషణ..

ముఖ్యంగా మానసిక పరిణితి అంతంతమాత్రంగా ఉండే పిల్లల వయసును దృష్టిలో పెట్టుకొని ప్రీ-ప్రైమరీ నుంచి ఎనిమిదో తరగతి వరకూ.. డిజిటల్ ఎడ్యుకేషన్ పరంగా అనుసరించాల్సిన విధానాలను కేంద్ర విద్యాశాఖ స్పష్టం చేసింది.

బోధన వ్యవధి

- ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతి వ్యవధి ఒక రోజులో 30 నిమిషాలకు మించకూడదు.
- ఒకటో తరగతి నుంచి నుంచి ఎనిమిదో తరగతి వరకు.. రోజుకు రెండు ఆన్‌లైన్ సెషన్స్.. ఒక్కో సెషన్ 45 నిమిషాల వ్యవధిలో ఉండాలి.
- తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు.. రోజుకు నాలుగు సెషన్లు చొప్పున నిర్వహించొచ్చు. ఒక్కో సెషన్ 30 నిమిషాల నుంచి 45 నిమిషాల వ్యవధిలో ఉంటే సరిపోతుంది.

నాలుగు రకాలుగా

ఆన్‌లైన్ బోధన అందరికీ అందేలా.. సదుపాయాల పరంగా విద్యార్థులను నాలుగు రకాలుగా వర్గీకరించారు. అవి..

- 4జీ నెట్‌వర్క్‌తో స్మార్ట్ ఫోన్ ఉన్న వారు.
- స్మార్ట్ ఫోన్ ఉండి ఇంటర్నెట్‌కు పరిమిత యాక్సెస్ ఉన్న వారు.
- కేవలం డీటీహెచ్ లేదా కేబుల్ కనెక్షన్‌తో టీవీ ఉన్న వారు.
- రేడియో లేదా ఎఫ్ఎం రేడియో ఉన్న బేసిక్ మొబైల్ కలిగున్నవారు.
- ఎలాంటి డిజిటల్ పరికరాలు లేని వారు.

ఆసక్తికి అనుగుణంగా టూల్స్

తల్లిదండ్రులు, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా తమకు అనువైన విధానాన్ని ఎంచుకునే అవకాశం విద్యాశాఖ కల్పించింది. అన్ని రకాల టెక్నికల్ టూల్స్ అందుబాటులో ఉన్న వారు ఆన్‌లైన్ అభ్యసనానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. దీనివల్ల ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌కు అవకాశం ఏర్పడి.. విద్యార్థులు తమ సందేహాలు నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది.

సదుపాయాలు లేకుంటే

సాంకేతిక సదుపాయాలు లేని వారు సైతం డిజిటల్ ఎడ్యుకేషన్ అందుకునే మార్గాలను విద్యాశాఖ సూచించింది. కేబుల్ లేదా డీటీహెచ్ ద్వారా అందుబాటులో ఉండే స్వయం ప్రభ, విక్టర్ ఛానల్ ద్వారా ఆయా అంశాలను నేర్చుకోవచ్చని తెలిపింది. టీవీ కూడా లేని వారి కోసం రేడియో, ఎఫ్ఎం ఛానెల్స్ ద్వారా తరగతి, అంశం వారీగా ఆడియో విధానంలో సదరు కంటెంట్‌ను ప్రసారం చేయాలని పేర్కొంది.

ఉపాధ్యాయులది కీలక పాత్ర

ఆన్‌లైన్ విద్య అందరికీ అందే విషయంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర కానుంది. తాజా మార్గదర్శకాల ప్రకారం-అధ్యాపకులు తమ మొబైల్ ఫోన్స్ ద్వారా.. విద్యార్థులకు డిజిటల్ పరికరాలతో ఉన్న యాక్సెస్‌పై సర్వే చేయాలి. దీనికి అనుగుణంగా విద్యార్థులకు ఆన్‌లైన్ టీచింగ్ సమయం, అంశం తదితరాల గురించి తెలియజేయాలి. నిర్దేశిత సమయంలో విద్యార్థుల సందేహాల నివృత్తికి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి. ఆఫ్‌లైన్ తరగతి బోధన మాదిరిగానే వారం, నెల వారీ ప్రణాళికలను రూపొందించాలి. వీటితోపాటు ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్‌మెంట్స్, కో-కరిక్యులర్ యాక్టివిటీస్, ప్రాజెక్ట్‌లకు సంబంధించిన వివరాలను కూడా ముందుగానే సిద్ధం చేసుకోవాలి.

అసెస్‌మెంట్

ఉపాధ్యాయులు ఆయా తరగతి, సెషన్, అంశాలకు సంబంధించి అసెస్‌మెంట్ (మూల్యాంక) కూడా నిర్వహించాలి. పెన్-పేపర్ విధానం వీలైనంత మేరకు ఆన్‌లైన్ విధానంలో ఉండేలా చూడాలి. అసెస్‌మెంట్‌లో భాగంగా ఓపెన్ బుక్ పరీక్షలను నిర్వహించాలి.

తల్లిదండ్రులు తోడుగా

ఆన్‌లైన్ తరగతుల సమయంలో తమ పిల్లలకు తల్లిదండ్రులు తోడుగా నిలవాలి. ముఖ్యంగా మూడు నుంచి 12 ఏళ్ల వయసులోపు ఉన్న విద్యార్థుల విషయంలో.. వారు ఆన్‌లైన్ క్లాస్‌లు లేదా టీవీ, రేడియో ద్వారా సదరు బోధన వింటున్నప్పుడు తమ పిల్లల పక్కనే ఉండాలి. ఈ సమయంలో వారికి ఏమైనా సమస్యలు ఎదురైతే.. టీచర్లతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. పిల్లలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి.

టీచర్లకు సదుపాయాలు

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ పరంగా విద్యాసంస్థలు టీచర్లకు పూర్తి స్థాయిలో ఐసీటీ సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. అంతేకాకుండా టీచర్లకు ప్రతి రోజు ఆరు నుంచి ఎనిమిది గంటలకు మించకుండా తరగతుల షెడ్యూల్ కేటాయించాలని సూచించింది. అదే విధంగా ప్రిన్సిపల్స్ నిరంతరం టీచర్లు, తల్లిదండ్రులతో సంప్రదింపులు సాగిస్తూ వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి.

ప్రీ-స్కూల్ నుంచి గ్రేడ్ 2 వరకు

ప్రీ-స్కూల్, గ్రేడ్-1,2 విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఆహ్లాదకర పరిస్థితుల్లో ఆన్‌లైన్ బోధన సాగాలని విద్యాశాఖ పేర్కొంది. ఆ మేరకు రీడింగ్, లిజనింగ్, డ్రాయింగ్, పజిల్స్ వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలంది. అదే విధంగా తల్లిదండ్రులను సంప్రదిస్తూ.. వారి పిల్లలు పూర్తిచేసిన అసైన్‌మెంట్‌లకు సంబంధించిన ఫొటోలు లేదా షార్ట్ వీడియోలు అందించేలా చూడాలని టీచర్లకు సూచించింది.

సీనియర్ స్టూడెంట్స్

సీనియర్ స్టూడెంట్స్ విషయంలో.. రెండు తరగతుల మధ్య కనీసం 10 నుంచి 15 నిమిషాల విరామం ఉండాలి. ఆన్‌లైన్ తరగతుల సమయంలో తోటి విద్యార్థులతో సంబంధిత అంశంపై చర్చించేలా ప్రోత్సహించాలి.

ఉత్సాహంగా ఉండేలా

ఆన్‌లైన్ తరగతులకు హాజరవుతున్న పిల్లలు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా.. మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు కేంద్ర విద్యాశాఖ సూచించింది. నిరంతరం పిల్లలతో మాట్లాడటం, వారి మానసిక పరిస్థితిని అంచనా వేయడం వంటివి చేయాలని పేర్కొంది. విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన వంటి లక్షణాలు కనిపిస్తే వారికి ఆహ్లాదభరిత వాతావరణాన్ని కల్పించాలని తెలిపింది. ఆటలు, వారికిష్టమైన ఇతర యాక్టివిటీస్‌తోపాటు యోగా, వ్యాయామం వంటివి చేసేలా ప్రోత్సహించాలని పేర్కొంది. ఇంటర్నెట్ వినియోగించే విద్యార్థులు తప్పుదోవ పట్టకుండా చర్యలు తీసుకోవాలని.. కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ వినియోగం తల్లిదండ్రుల ముందు చేసేలా చూడాలని సూచించింది. ఇంటర్నెట్ సర్ఫింగ్ విషయంలోనూ సమయ నిబంధన విధించాలని.. సెకండరీ స్థాయి విద్యార్థులు రెండు గంటలకు మించి స్క్రీన్ ముందు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. అలాగే ప్రతి రోజు నిద్ర పోవడానికి 40 నిమిషాల ముందుగానే మొబైల్ లేదా ఇంటర్నెట్ వినియోగం ఆపేలా చూడాలి.

రాష్ట్రాల బోర్డులు

డిజిటల్ ఎడ్యుకేషన్, ఆన్‌లైన్ తరగతుల విషయంలో ఆయా రాష్ట్రాల బోర్డులు, ఇన్‌స్టిట్యూట్స్ అనుసరించాల్సిన మార్గదర్శకాలను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అవి..

- స్వల్పకాలిక, దీర్ఘ కాలిక ప్రణాళికలు రూపొందించాలి.
- డిజిటల్ ఎడ్యుకేషన్‌ను అందిపుచ్చుకునేలా ఆయా వర్గాల సామర్థ్య స్థాయిలను రూపొందించాలి.
- విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఐవీఆర్ఎస్ ద్వారా వారి భద్రతను సమీక్షించాలి.
- టీచర్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలి.
- దీక్ష, ఈ-పాఠశాల, ఎన్ఆర్ఓఈఆర్, ఎన్‌డీఎల్ వంటి డిజిటల్ రిసోర్సెస్‌ను గుర్తించి.. తమ రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్రాల వారీగా సొంత సిలబస్‌ను అమలు చేస్తున్న బోర్డ్‌లు.. నిర్దిష్టంగా వెబ్ పోర్టల్స్, టీవీ చానెల్స్, రేడియో చానల్స్‌ను అందుబాటులోకి తేవాలి.
- ఎస్‌సీఈఆర్‌టీలు.. వన్ టైమ్ ఆఫ్‌లైన్ స్కూల్ బేస్డ్ ఎగ్జిట్ ఎగ్జామినేషన్ విధానంపై చర్చించాలి.

అనేక ప్లాట్‌ఫామ్స్

డిజిటల్ ఎడ్యుకేషన్ పరంగా ఇప్పుడు విద్యార్థులకు అనేక ప్లాట్‌ఫామ్స్ అందుబాటులో ఉన్నాయి. పీఎం ఈ-విద్య పేరిట దీక్ష, స్వయం ప్రభ, స్వయం, సీబీఎస్ఈ-శిక్షా వాణి వంటి సదుపాయాలు ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా ఐఐటీ-జేఈఈకి సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఐఐటీపీఎల్ పేరుతో ఐఐటీ ప్రొఫెసర్లు లెక్చర్స్ అందుబాటులోకి తెచ్చారు. అంతేకాకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో జరిగే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ అనే యాప్‌ను రూపొందించింది.

ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌కు సరితూగేలా

సొంత సిలబస్‌ను అమలు చేస్తున్న బోర్డ్‌లు.. ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ సిలబస్‌ను రూపొందించి.. ఆన్‌లైన్ క్లాస్‌లు బోధించాలని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థులకు క్యూఆర్ కోడ్ ఉన్న పుస్తకాలను అందించాలని సూచించింది.

పర్యవేక్షణ అవసరం

డిజిటల్ ఎడ్యుకేషన్, ఆన్‌లైన్ తరగతుల విషయంలో ఆయా రాష్ట్రాల బోర్డ్‌లు లేదా అధికార వర్గాల నిరంతర పర్యవేక్షణ అవసరం. ఆఫ్‌లైన్ తరగతులతో పోల్చితే.. ఆన్‌లైన్ క్లాస్‌ల విషయంలో పాఠశాలల యాజమాన్యాలను నియంత్రించడం కొంత కష్టంగా ఉంటుందనేది వాస్తవం. అయితే నిరంతరం వారి నుంచి టీచింగ్ ప్లాన్స్, షెడ్యూల్స్ వంటి వాటిని తెప్పించుకోవడం ద్వారా పర్యవేక్షించే అవకాశం ఉంది.

-ప్రొఫెసర్ పి.వి.ప్రకాశరావు, ఎన్‌సీఈఆర్‌టీ

ఉద్యోగ సమాచారం

కెరీర్ కౌన్సెలింగ్

» నేను ఈఈఈ పూర్తి చేసి.. ప్రస్తుతం ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాను. ప్రభుత్వ రంగ సంస్థ(పీఎస్‌యూ)లో ఉద్యోగం సాధించాలంటే.. ఏం చేయాలో చెప్పండి? - శ్రీనివాస్

గేట్ ప్రధాన మార్గం

ఇంజనీరింగ్ అభ్యర్థులు ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో ఉద్యోగం సాధించేందుకు ప్రధాన మార్గం.. గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్). పీఎస్‌యూలు గేట్ స్కోరు ఆధారంగా కొలువులను భర్తీ చేస్తున్నాయి. అర్హతులున్న అభ్యర్థులు ఆయా ప్రభుత్వ రంగ కంపెనీలు ప్రకటించిన గేట్ కటాఫ్ స్కోరును అనుసరించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అదే సమయంలో పలు పీఎస్‌యూలు గేట్ స్కోరుతో సంబంధం లేకుండా నియామకాలు చేపడుతున్నాయి. ఈ విధానంలో రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్‌పై రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించి.. కొలువులను ఖరారు చేస్తున్నాయి.

- **అర్హతలు:** » బీటెక్‌లో కనీసం 60 శాతం ఉత్తీర్ణత ఉండాలి. » వ్యాలిడ్ గేట్ స్కోరు తప్పనిసరి. » వయసు 21-30 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వయోసడలింపు ఉంటుంది.

» **వెబ్‌సైట్:** http://www.iitb.ac.in

యూజీసీ నెట్

ఇంజనీరింగ్ సబ్జెక్టులకు సంబంధించి వ్యాలిడ్ యూజీసీ నెట్ స్కోరు కలిగిన అభ్యర్థులు సైతం పీఎస్‌యూలో కొలువులు దక్కించుకోవచ్చు. హెచ్‌పీసీఎల్, ఓఎన్‌జీసీ, బెల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎన్‌టీపీసీ, ఎన్ఎంఆర్ఎల్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్), ఆయిల్ ఇండియా లిమిటెడ్‌లు యూజీసీ నెట్‌లో మెరిట్ ఆధారంగా నియామకాలు జరుపుతున్నాయి.

» **వెబ్‌సైట్:**https://ugcnet.nta.nic.in

బ్యాంక్స్ ప్రత్యేకం

- స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఐఐటీఎం పుణెలో పోస్టులు

భారత ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖకు చెందిన పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటిరియోలజీ(ఐఐటీఎం).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 66
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్స్-10, రీసెర్చ్ ఫెలో-56
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, సీఎస్ఐఆర్-యూజీసీ నెట్/గేట్ ఉత్తీర్ణత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.08.2020
» **వెబ్‌సైట్:** https://www.tropmet.res.in

ఆర్‌బీఐలో ఉద్యోగాలు

ముంబయిలోని భారత రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 39
» **పోస్టుల వివరాలు:** కన్సల్టెంట్, ఎకనమిస్ట్, డేటా అనలిస్ట్, రిస్క్ అనలిస్ట్, అకౌంట్స్ స్పెషలిస్ట్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్.
» **విభాగాలు:** అప్లయిడ్ మ్యాథమెటిక్స్,అప్లయిడ్ ఎకనామెట్రిక్స్, డేటా అనలిటిక్స్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్,సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఎంబీఏ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 22.08.2020
» **వెబ్‌సైట్:** https://www.rbi.org.in

సీఈఈఆర్ఐలో ప్రాజెక్టు స్టాఫ్

పిలానీ(రాజస్థాన్)లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఈఈఆర్ఐ).. తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 20
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్, ప్రాజెక్టు అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఎస్సీ,ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 13.08.2020
» **వెబ్‌సైట్:** https://www.ceeri.res.in



ఎన్‌హెచ్‌బీలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు

న్యూఢిల్లీలోని నేషనల్ హౌజింగ్ బ్యాంక్(ఎన్‌హెచ్‌బీ).. స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మేనేజర్.
» **విభాగాలు:** ఎకానమీ అండ్ స్ట్రాటజీ, ఎంఐఎస్, హ్యూమన్ రిసోర్సెస్, రిస్క్ మేనేజ్‌మెంట్,క్రెడిట్ అడిట్, లీగల్.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
» **వెబ్‌సైట్:** https://nhb.org.in

సీఈసీఆర్ఐలో ప్రాజెక్టు స్టాఫ్

కరైకుడిలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఈసీఆర్ఐ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 29
» **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో-02, జూనియర్ రీసెర్చ్ ఫెలో-04, ప్రాజెక్టు అసోసియేట్-21, ప్రాజెక్టు అసిస్టెంట్-02.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, ఎంఎస్సీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **ఇంటర్వ్యూ తేదీలు:** గూగుల్ మీట్స్ ద్వారా ఆగస్టు 13, 14, 17, 19 తేదీల్లో ఇంటర్వ్యూలు జరుగుతాయి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 11.08.2020
» **వెబ్‌సైట్:** https://www.cecri.res.in

టీఎంసీ, వారణాసిలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ అణుశక్తి విభాగానికి చెందిన వారణాసిలోని టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ).. హోమీ బాబా క్యాన్సర్ సెంటర్/ మహామనా పండిట్ మదన్‌మోహన్ మాలవీయ క్యాన్సర్ సెంటర్‌ల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 24
» **పోస్టులు:** ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మెడికల్ సూపరింటెండ్.
» **విభాగాలు:** సర్జికల్ అంకాలజీ, రేడియో డయాగ్నసిస్, అనెస్థీషియాలజీ, న్యూరో సర్జరీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్లలో పీజీ డిగ్రీ(ఎంసీహెచ్, ఎంఎస్/ఎండీ/డీఎన్‌బీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ/స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.08.2020
» **వెబ్‌సైట్:** https://tmc.gov.in/index.php/en

ఐబీఎస్‌డీ, ఇంఫాల్‌లో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఇంఫాల్(మణిపూర్)లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోరిసోర్సెస్ అండ్ సస్టయినబుల్ డవలప్‌మెంట్ (ఐబీఎస్‌డీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-01, ప్రాజెక్టు అసోసియేట్-03, ల్యాబొరేటరీ టెక్నీషియన్-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, ఎంఎస్సీ/ఎంటెక్/ఎంవీఎస్సీ/బీహెచ్ఎంఎస్/ఎంఫార్మ్/ఎంబీబీఎస్ , పీహెచ్‌డీ/ఎండీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** akbarmazid@nic.in, nanaocha.ibsd@nic.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.08.2020
» **వెబ్‌సైట్:** http://ibsd.gov.in/ibsd/home/index.php

సెయిల్, రూర్కెలాలో డాక్టర్ పోస్టులు

రూర్కెలా(ఒడిషా)లోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్)కు చెందిన రూర్కెలా స్టీల్ ప్లాంట్.. ఒప్పంద ప్రాతిపదికన ఇస్పాత్ జనరల్ హాస్పిటల్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 20
» **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్-07, జీడీఎంఓ-13.
» **అర్హత:** ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** recruitment.rsp@sail.in.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.08.2020
» **వెబ్‌సైట్:** https://www.sail.co.in

ఐఐటీ, మండిలో ప్రాజెక్టు స్టాఫ్

మండీ(హిమాచల్ ప్రదేశ్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసోసియేట్-02, ప్రాజెక్టు ఇంజనీర్-02, సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్-01.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీటెక్/ఎంఎస్సీ/ఎంసీఏ తత్సమాన అర్హత, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** operations@farmerzone.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
» **వెబ్‌సైట్:** http://www.iitmandi.ac.in

ఎయిమ్స్‌లో 3803 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఎన్ఓఆర్‌సెట్ 2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఎయిమ్స్‌లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తారు.

- నర్సింగ్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ -2020
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 3803
- **ఖాళీల వివరాలు:** ఎయిమ్స్ న్యూఢిల్లీ-597,ఎయిమ్ భువనేశ్వర్-600, ఎయిమ్స్ దియోగర్-150, ఎయిమ్స్ గోరఖ్‌పూర్-100,ఎయిమ్స్ జోధ్‌పూర్-176, ఎయిమ్స్ కళ్యాణి-600, ఎయిమ్స్ మంగళగిరి-140, ఎయిమ్స్ నాగ్‌పూర్-100,ఎయిమ్స్ పాట్నా-200, ఎయిమ్స్ రాయ్‌బరేలి-594, ఎయిమ్స్ రాయ్‌పూర్-246, ఎయిమ్స్ రిషికేస్-300.
- **అర్హత:** డిప్లొమా (జీఎన్ఎం)/బీఎస్సీ హానర్స్ నర్సింగ్/బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష విధానం:** 200 ప్రశ్నలు 200 మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో మల్టిపుల్ ఛాయిస్ విధానంలో పరీక్ష జరుగుతుంది. ఇందులో 180 ప్రశ్నలు- 180 మార్కులు సబ్జెక్టు సంబంధిత అంశాల నుంచి; 20 ప్రశ్నలు-20 మార్కులు జనరల్ నాలెడ్జ్ అండ్ అప్టిట్యూడ్ నుంచి అడుగుతారు. పరీక్ష సమయం 3గంటలు. నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కుల కోత వేస్తారు.
- **పరీక్ష తేది:** 01.09.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్/ఓబీసీ రూ.1500;ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ.1200.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.08.2020
- **వెబ్‌సైట్:** https://www.aiimsexams.org

ఉద్యోగాలు

విశాఖ డీసీసీబీలో సీఈఓ

విశాఖపట్నంలోని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో ఒప్పంద ప్రాతిపదికన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకానికి విజయవాడలోని ఆప్కాబ్ దరఖాస్తులు కోరుతోంది.

- వయసు: దరఖాస్తు నాటికి 62 ఏళ్లు మించకూడదు
- అర్హత: పీజీ ఉత్తీర్ణులు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, కాస్ట్ అకౌంటెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీతోపాటు సీఏఐఐబీ / డీబీఎఫ్ / డిప్లొమా ఇన్ కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ చేసినవారు కూడా అర్హులే. బ్యాంకింగ్ సెక్టారులో మిడిల్ / సీనియర్ లెవెల్ అధికారిగా కనీసం ఎనిమిదేళ్ల అనుభవం తప్పనిసరి. ఒప్పంద వ్యవధి: మూడేళ్లు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
  వెబ్‌సైట్: www.apcob.org

వైద్య సిబ్బంది

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరా మెడికల్ కాలేజ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోసం దరఖాస్తులు కోరుతోంది. ■ ఖాళీలు: 3

- ఉద్యోగాలు: మేల్ నర్సింగ్ ఆర్డర్లీ, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ, డేటా ఎంట్రీ ఆపరేటర్
- అర్హత: నర్సింగ్ ఆర్డర్లీలకు పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఏడాది అనుభవం ఉండాలి. ఆపరేటర్‌కు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లొమా చేసి ఉండాలి.
- వయసు: జూలై 1 నాటికి 42 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: సెలెక్షన్ కమిటీ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
  వెబ్‌సైట్: www.svmctpt.edu.in

తిరుపతి ఐసర్‌లో ఖాళీలు

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: ప్రైవేటు సెక్రటరీ, ఆఫీసు సూపరింటెండెంట్.
- అర్హత: ప్రైవేటు సెక్రటరీకి డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు స్టెనోగ్రఫీలో నిమిషానికి 100 పదాల వేగం ఉండాలి. హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం; ఎంఎస్ ఆఫీసు పరిజ్ఞానం తప్పనిసరి. ఆఫీసు సూపరింటెండెంట్‌కు పీజీతోపాటు వర్డ్ ప్రాసెసింగ్, స్ప్రెడ్ షీట్ పరిజ్ఞానం ఉండాలి.
- వయసు: పీఎస్‌కు 36, సూపరింటెండెంట్‌కు 30 ఏళ్లు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12.
  వెబ్‌సైట్: www.iisertirupati.ac.in

దిక్సూచి

ఇంజనీరింగ్ అభ్యర్థులకు ఆర్మీ ఆహ్వానం

ఇండియన్ ఆర్మీ 132వ టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (టీజీసీ - 132) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సు 2021 జనవరిలో ప్రారంభమవుతుంది. డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీ శిక్షణ ఇస్తుంది. దీని ద్వారా పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్ల నియామకాలు చేపడతారు. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన అవివాహిత పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

- **ఖాళీల వివరాలు:** వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో మొత్తం 40 ఖాళీలున్నాయి. వీటిలో సివిల్ 10, ఆర్కిటెక్చర్ 1, మెకానికల్ 3, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ 4, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 9, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్స్ 6, ఏరోనాటికల్ 2, ఏరోస్పేస్ 1, న్యూక్లియర్ టెక్నాలజీ 1, ఆటోమొబైల్ 1, లేజర్ టెక్నాలజీ 1, ఇండస్ట్రియల్ / మ్యానుఫ్యాక్చరింగ్ 1.
- **వయసు:** 2021 జనవరి 1 నాటికి 20 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 1994 జనవరి 2 నుంచి 2001 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి. జన్మదిన తేదీ ధృవీకరణకు పదోతర గతి లేదా తత్సమాన పరీక్ష సర్టిఫికెట్‌ను మాత్రమే అంగీకరిస్తారు.
- **అర్హతలు:** సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అర్హులే. వీరు ట్రైనింగ్ ప్రారంభానికి 12 వారాల ముందు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేయాలి.

ఎంపిక విధానం

- నిర్ణీత కటాఫ్ మార్కుల మేరకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూకి సెలెక్ట్ చేస్తారు.
- ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ రెండు దశల్లో అయిదు రోజులు ఉంటుంది.
- తరవాత మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు.
- ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ సెంటర్ల వివరాలను ఈమెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు.

ముఖ్య సమాచారం

- శిక్షణ వ్యవధి: 49 వారాలు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
- వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

పదోన్నతి అవకాశాలు

- ఎంపికైన అభ్యర్థులను ప్రొబేషన్ సమయానికి షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు. వీరికి లెఫ్టినెంట్ ర్యాంకు ఇస్తారు.
- ట్రైనింగ్ పూర్తిచేసుకొన్నవారిని పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు.
- రెండేళ్లకు కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్లకు లెఫ్టినెంట్ కల్నల్, 26 ఏళ్లకు కల్నల్ ఆ తరవాత బ్రిగేడియర్, మేజర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్‌గా పదోన్నతి పొందే అవకాశం ఉంటుంది.
- **వేతనం:** లెఫ్టినెంట్‌కు బేసిక్ వేతనం రూ.56,100 నుంచి ఆరంభమవుతుంది. మిలిటరీ సర్వీస్ పే, ఫ్లయింగ్, సియాచెన్, యూనిఫాం, ట్రాన్స్‌పోర్టు, ఎడ్యుకేషన్ అలవెన్సులు సహా ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారు.

దిక్సూచి

నల్సార్ డిస్టెన్స్ కోర్సులు

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఆగస్టు 31
- **వెబ్‌సైట్:** www.dde.nalsar.ac.in, www.nalsarpro.org

'ది నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్'(నల్సార్) 1998లో హైదరాబాద్‌లో ఏర్పాటైంది. క్యాంపస్‌లో అందిస్తున్న కోర్సులకు తోడు న్యాయసంబంధ పరిజ్ఞానాన్ని మరింత మందికి చేరువ చేసేందుకు రెండు దశాబ్దాల క్రితం డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను నెలకొల్పింది.

ఈ విభాగం ప్రత్యేకించి మలిచిన పీజీ, పీజీ డిప్లొమా కోర్సులను గ్రాడ్యుయేట్లకు అందిస్తోంది. ప్రాక్టికల్ వర్క్‌లో, నిర్ణయాలు తీసుకునే విషయంలో ఉపయోగపడేలా వీటిని తీర్చిదిద్దారు. ప్రాక్టికల్ సొల్యూషన్స్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. అకడమీషియన్లకు తోడు సంబంధిత ఇండస్ట్రీ, న్యాయవృత్తిలో కాకలుతీరిన వ్యక్తుల సేవలను కూడా తీసుకుంటున్నారు. నాన్ ప్రొఫెషనల్స్ కూడా అర్థం చేసుకునే విధంగా కోర్సు మెటీరియల్ ఉంటుంది. ఈ కోర్సుల్లో చేరిన వ్యక్తులకు పర్సనల్ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ఉంటుంది. నిర్దేశిత కాలవ్యవధికి తోడు తదుపరి రెండేళ్ళలోపు కోర్సును పూర్తి చేయాల్సి ఉంటుంది.

ఆసక్తిపరులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ సబ్జెక్టును మరింత లోతుగా, ప్రాక్టికల్‌గా తెలుసుకునే వీలు కల్పిస్తుంది. అయితే ఈ కోర్సులతో ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అంటూ ఏమీ ఉండవు. అయితే ఏవైన సంస్థలు ఉపాధి కల్పిస్తామని ముందుకు వచ్చినపక్షంలో కోర్సు చేసిన విద్యార్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచుతుంది.

కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరానికి సెంటర్ అందిస్తున్న కోర్సుల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో తరగతులు ఉంటాయి.

రెండేళ్ళ ఎమ్మే

- ఏవియేషన్ లా అండ్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్
- సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ లాస్
- స్పేస్ అండ్ టెలికమ్యూనికేషన్ లాస్

ఏడాది పీజీ డిప్లొమా

- పేటెంట్ లా
- సైబర్ లాస్
- మీడియా లాస్
- ఇంటర్నేషనల్ హ్యూమానిటేరియన్ లా
- యానిమల్ ప్రొడక్షన్
- ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్
- ఫ్యామిలీ డిస్ప్యూట్ రిజల్యూషన్
- ఏవియేషన్ లా అండ్ ఏవియేషన్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్
- అడ్వాన్స్‌డ్ మారిటైమ్ లాస్
- క్రిమినల్ లా అండ్ ఫోరెన్సిక్ సైన్స్
- ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ లెజిస్లేషన్
- జిఐఎస్ అండ్ రిమోట్ సెన్సింగ్ లాస్
- డ్రాఫ్టింగ్, నెగోషియేషన్, పర్ఫార్మెన్స్ ఆఫ్ కాంట్రాక్ట్స్

ఏదైనా డిసిప్లిన్‌లో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు

సుగర్ స్టడీస్‌లో అడ్మిషన్స్

రుచుల్లో తీపికి ఉన్న విలువ మనకు తెలియంది కాదు. అదే విధంగా ప్రధానంగా పంచదార(సుగర్) ప్రాధాన్యం మనకు తెలుసు. అలాంటి సుగర్ తయారీకి సంబంధించి విద్య, శిక్షణ, పరిశోధనలో ఆరితేరిన సంస్థ 'వసంతదాదా సుగర్ ఇన్‌స్టిట్యూట్'. మహారాష్ట్రలోని పుణె జిల్లా హవేలి తాలూకాలోని మంజరి బుద్రుక్‌లో ఈ సంస్థ ఉంది. సర్టిఫికెట్ నుంచి పరిశోధన వరకు వివిధ కోర్సులను ఇది అందిస్తోంది. ప్రస్తుతం వివిధ కోర్సులకు నోటిఫికేషన్ వెలువడింది.

కోర్సులు

- పీజీ డిగ్రీ, డిప్లొమా కోర్సులు(సుగర్ టెక్నాలజీ, సుగర్ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ఫర్మంటేషన్ అండ్ ఇండస్ట్రియల్ ఆల్కహాల్, సుగర్ ఇంజనీరింగ్ డిప్లొమా, సుగర్‌కేన్ డెవలప్‌మెంట్)
- ఎమ్మెస్సీ(ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, వైన్ - బ్రూయింగ్ అండ్ ఆల్కహాల్ టెక్నాలజీ) - సావిత్రిభాయ్ పూలే యూనివర్సిటీకి అనుబంధంగా నిర్వహిస్తున్నారు.
- సర్టిఫికెట్ కోర్సెస్ ఇన్(సుగర్ ఇంజనీరింగ్, సుగర్ మాన్యుఫాక్చర్, సుగర్ బాయిలింగ్, జూట్ సూపర్విజన్, ఇటిపి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్)
- **చివరి తేదీ:** ఆగస్టు 31
- కోర్సులు, అర్హతలు, ప్రవేశ పరీక్ష తదితరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** www.vsisugar.com/education&training/index.php

VSI సంశోధనేన సంవృద్ధిః

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

మూడు రాజధానులపై అడిగారు

మాది విశాఖపట్టణం. నాన్న శ్రీనివాస్ హెచ్‌పిసిఎల్‌లో చేస్తారు. అమ్మ రేవతి గృహిణి. తమ్ముడు కౌశిక్ కాంచీపురంలోని ఐఐటిడిఎంలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాడు. నేను ఐఐటి బాంబేలో 2017లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ చేశాను. తరవాత జెంషెడ్‌పూర్‌లోని టాటా కంపెనీలో చేశాను. అది కాదనుకుని సివిల్స్ వైపు వచ్చాను. 2018లో అటెంప్ట్ చేశాను. అయితే అదంత సీరియస్ కాదు. పరీక్షపై అవగాహన కలిగింది. ఒకరకంగా ఉద్యోగం వదలకుండా చేసిన యత్నమది. తదుపరి కోచింగ్ తీసుకున్నాను. మెంటార్‌గా 'లా ఎక్స్‌లెన్స్' రాంబాబుగారు ఎంతగానో ప్రోత్సహించారు.

నన్ను సత్యవతి మేడమ్ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. ఏపీలో మూడు రాజధానులు అలాగే ఇంగ్లీష్ మీడియం అమలు చేస్తే, తెలుగు నిర్లక్ష్యం కాదా అంటూ స్టేట్ స్పెసిఫిక్ ప్రశ్నలు అడిగారు. ఇంటర్‌లో కార్పొరేట్ కాలేజీలో చదువుకున్నాను. అందుకే అలాంటి కాలేజీలను ప్రస్తావించి కార్పొరేట్ విద్యపై ప్రశ్నలు అడిగారు. జార్ఖండ్, ఏపీలోని ట్రైబల్స్ సమస్యలను పోల్చి చెప్పమన్నారు. చైనా-భారత సంబంధాలపై లోతుగా అడిగారు.

మెయిన్స్‌లో నావరకు గ్రహించిన వాటిలో మొదటిది వేగం. ఇచ్చిన సమయంలో మొత్తం పేపర్ కంప్లీట్ చేయడంపై దృష్టి పెట్టడం అన్న మాట. రెండోది ప్రజంటేషన్. మూడోది అడిగిన ప్రశ్న ఏదైనప్పటికీ దానికి కరెంట్ ఈవెంట్‌తో అనుసంధానించి సమాధానం రాయడం. ఈ మూడు విషయాలపై దృష్టిపెట్టడంతో నేను మెయిన్స్‌లో స్కోరు చేయగలిగానని భావిస్తున్నాను.

ర్యాంక్ 428

కొల్లాబత్తుల కార్తీక్

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

బుధవారం
12-8-2020

ఐఐటీలు, ఐఐఎంల్లో.. ఇంజనీరింగ్.. మేనేజ్‌మెంట్.. ఒక చేతిలో సర్టిఫికెట్.. మరో చేతిలో ఆఫర్ లెటర్!!కోర్సుల చివరి సంవత్సరం పరీక్షలు ముగియకముందే..కంపెనీల నుంచి అపాయింట్‌మెంట్ లెటర్ అందుతుంది! కోర్సు పూర్తవగానే కార్పొరేట్ కంపెనీల్లో కొలువుదీరడమే!! అదంతా గతం.. ఇప్పుడు కరోనా కారణంగా సీన్ రివర్స్ అయింది. ఘనమైన ఐఐటీలు, ఐఐఎంల్లో సైతం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పరంగా గతమంత వెలుగు కనిపించడంలేదు. దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కాలేజీల్లోనూ ఇదే పరిస్థితి!! కంపెనీలు.. ప్లేస్‌మెంట్స్ ప్రక్రియను వేగవంతం చేయడం లేదు! గతంలో ఆఫర్స్ ఇచ్చినా.. అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వడంలో మాత్రం వేచిచూసే ధోరణి!! ఈ నేపథ్యంలో.. 2019-20 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సుల ప్లేస్‌మెంట్స్.. తాజా పరిస్థితుల గురించి తెలుసుకుందాం.



ప్లేస్‌మెంట్స్ దిగులు

- **నిఖిల్..** ప్రముఖ ఐఐటీ నుంచి ఈ ఏడాది బీటెక్ పట్టా పొందాడు. అంతకుముందే గతేడాది చివర్లో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో విజయం సాధించి.. ప్రముఖ ఐటీ సంస్థలో ఆఫర్ ఖరారు చేసుకున్నాడు. కానీ ఇప్పటి వరకు అపాయింట్‌మెంట్ లెటర్ చేతికందకపోవడంతో ఆందోళన చెందుతున్నాడు.
- **ధీరజ్..** ప్రతిష్టాత్మక ఐఐఎం నుంచి పీజీపీఎం పట్టా అందుకున్నాడు. అంతకుముందు సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్ కూడా సొంతం చేసుకున్నాడు. కానీ ఫైనల్ ప్లేస్‌మెంట్స్ కోసం కంపెనీలు పూర్తి స్థాయిలో రాకపోవడంతో.. కోరుకున్న కంపెనీలో కొలువు దక్కుతుందో లేదోనని దిగులు చెందుతున్నాడు.

వీళ్లిద్దరే కాదు.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా వేల మంది ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సుల ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ విషయంలో ఆందోళనకు గురవుతున్నారు. ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఐఐఎంలు మొదలు టైర్-1,2 కళాశాలల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. కరోనా ప్రభావంతో కంపెనీలు నూతన నియామకాలు ఖరారు చేసే విషయంలో వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తుండడమే ఇందుకు కారణం! వాస్తవానికి కొన్ని కంపెనీలు గతేడాది చివరి నుంచి ఈ ఏడాది మార్చి రెండో వారం వరకు పలు ఇన్‌స్టిట్యూట్‌లలో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించాయి. కొన్ని సంస్థలు విద్యార్థులకు ఆఫర్స్ ఖరారు చేశాయి. కానీ కరోనా లాక్‌డౌన్ ప్రకటించడంతో ఆఫర్స్ ఇచ్చిన కంపెనీలు.. అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వడంలో వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తున్నాయి.

ఆశాజనకంగానే ఆఫర్స్.. కానీ

వాస్తవానికి ప్రతి ఏటా కంపెనీలు డిసెంబర్ నుంచి మార్చి మధ్యలో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించి ఆఫర్లు ఖరారు చేస్తాయి. ఈ కోణంలో చూస్తే.. 2019-20 విద్యా సంవత్సరంలో కోర్సు పూర్తి చేసుకున్న ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఆశాజనక పరిస్థితులే కనిపించాయి. దాదాపు అన్ని ఐఐటీలు, ఐఐఎంలలో 70 శాతం విద్యార్థులకు ఆఫర్లు లభించాయి. కరోనా.. దాని కారణంగా విధించిన లాక్‌డౌన్‌తో అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. ముఖ్యంగా బీ-స్కూల్స్‌లో ఈ పరిస్థితి కొంత ఎక్కువగా కనిపిస్తోంది.

వాటిపైనా ప్రతికూల ప్రభావం

ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు వేసవిలో లభించే ఇంటర్న్‌షిప్స్, సమ్మర్ ప్లేస్‌మెంట్స్‌పై కరోనా ప్రతికూల ప్రభావం చూపింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యలో జరిగే ఇంటర్న్‌షిప్స్ విషయంలోనూ లాక్‌డౌన్ కారణంగా కంపెనీలు వేచి చూసే ధోరణి అనుసరించాయి. ఫలితంగా ఇంటర్న్‌షిప్ సమయంలో మంచి పనితీరుతో శాశ్వత కొలువు ఖరారు చేసుకోవాలనుకునే విద్యార్థుల ఆశలు నెరవేరలేదు. కొన్ని సంస్థలు ఇంటర్న్‌షిప్స్ అవకాశం ఇచ్చినా.. స్టయిఫండ్‌ను సగానికి సగం తగ్గించినట్లు ప్లేస్‌మెంట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి ఐఐఎం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సమయంలో రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు స్టయిఫండ్ లభిస్తుంది. కానీ ఈ ఏడాది ఆ మొత్తం రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకే ఉందని చెబుతున్నారు.

ఆ రంగాలే ప్రధానం

ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు క్యాంపస్ ఆఫర్స్ పరంగా ముందు వరుసలో నిలిచే రంగాలు.. బీఎఫ్ఎస్ఐ, రిటైల్, లాజిస్టిక్స్, ఐటీ, ఆటోమొబైల్. కాని ఈ ఏడాది ఈ రంగాలకు చెందిన కంపెనీలు ఆఫర్స్, జాయినింగ్ లెటర్స్ విషయంలో వేచి చూస్తున్నాయి. అదే విధంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రతి ఏటా ముందుండే స్టార్టప్ సంస్థలు సైతం ఈ సారి నియామకాల సంఖ్యను తగ్గించాయి.

ఆర్థిక పరిస్థితులే కారణం

సంస్థలు క్యాంపస్ ఆఫర్స్, అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చే విషయంలో జాప్యానికి ప్రస్తుతం ఆయా సంస్థల వ్యాపారాల పరంగా ఒడిదుడుకులు ఎదురుకావడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీంతోపాటు పలు సంస్థలు ఇప్పటికే తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించడం, కరోనా వ్యాప్తి నిరోధక చర్యలు చేపడుతుండడం మరో కారణంగా నిలుస్తోంది.

శిక్షణ కష్టమే

క్యాంపస్ ఆఫర్స్ ఖాయం చేసిన సంస్థలు.. అభ్యర్థులకు ఇచ్చిన జాబ్ ప్రొఫైల్ ఆధారంగా.. తమ సంస్థ అవసరాలకు అనుగుణంగా.. ముందుగా కొన్ని రోజులు సంస్థలో శిక్షణనిస్తాయి. తద్వారా సంస్థలో చేరిన ఉద్యోగులకు నిర్వహించాల్సిన విధులపై అవగాహన కల్పిస్తాయి. ముఖ్యంగా డేటా అనలిటిక్స్, డేటా ఆర్కిటెక్చర్, బిగ్ డేటా, ఆటోమేషన్ విభాగాల్లో శిక్షణ తప్పనిసరని కంపెనీలు భావిస్తున్నాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంస్థలకు ప్రధాన సమస్యగా మారింది. అపాయింట్‌మెంట్ లెటర్స్ జారీలో జాప్యానికి ఇది కూడా ఒక కారణమని చెబుతున్నారు.

సెప్టెంబర్ నాటికి పూర్వ స్థితి

ఆయా క్యాంపస్‌ల ప్లేస్‌మెంట్ వర్గాల సమాచారం ప్రకారం– సెప్టెంబర్ నాటికి పూర్వ స్థితి నెలకొంటుందని అంచనా వేస్తున్నారు. విద్యార్థులకు సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో విధుల్లో చేరే విధంగా సంస్థలు జాయినింగ్ లెటర్స్ ఇచ్చే అవకాశాలున్నాయని అంటున్నారు. అంతేకాకుండా ఆయా ప్రముఖ కంపెనీలు, ముఖ్యంగా టీసీఎస్ వంటి ఐటీ సంస్థల నియామక ప్రణాళికలకు సంబంధించిన ప్రకటనలు పరిగణనలోకి తీసుకుంటే.. ఐటీ దిగ్గజ సంస్థలు వేల సంఖ్యలో నియామకాలు చేపడతాయని భావిస్తున్నారు. కాబట్టి విద్యార్థులు అవకాశాల పరంగా ఆందోళన చెందొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

అవరోధాలు లేకుండా

ఈ ఏడాది చివరి సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు క్యాంపస్ ఆఫర్స్ పరంగా ఎలాంటి అవరోధాలు ఎదురు కావనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. డిసెంబర్ నాటికి పరిస్థితులు సానుకూలంగా మారి.. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి ప్రస్తుతం ఫైనలియర్‌లో అడుగుపెట్టే విద్యార్థులు.. ప్లేస్‌మెంట్స్‌లో విజయం దిశగా కృషి చేయలని సూచిస్తున్నారు. ఆన్‌లైన్ క్లాస్‌లు కొన్ని రోజులు సాగినా.. నవంబర్ నాటికి పూర్తి స్థాయిలో తరగతులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాబట్టి.. ఈ సమయంలో తమ నైపుణ్యాలు పెంచుకునేందుకు ప్రయత్నించాలని.. తద్వారా డిసెంబర్‌లో ప్రారంభమయ్యే క్యాంపస్ డ్రైవ్స్‌కు సర్వ సన్నద్ధంగా ఉండొచ్చంటున్నారు.

ఆ ఇన్‌స్టిట్యూట్‌ల సంగతి?!

ఐఐటీలు, ఐఐఎంల్లోనే ఆశాజనకంగా లేకుంటే.. ఇక తమ పరిస్థితి ఏంటనే ఆందోళన స్థానిక ఇన్‌స్టిట్యూట్‌ల విద్యార్థుల్లో కనిపిస్తోంది. అయితే ఇటీవల కాలంలో సంస్థలు నియామకాల పరంగా రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాయి. వాటిలో విజయం దిశగా కృషి చేస్తే కొలువులు ఖరారు చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి

కేవలం ఐఐటీలు, ఐఐఎంలే కాకుండా దేశ వ్యాప్తంగా ప్లేస్‌మెంట్స్‌రంగా అనిశ్చిత పరిస్థితి నెలకొందని.. ప్రముఖ జాబ్ కన్సల్టెన్సీ పోర్టల్ ఫస్ట్ నౌకరీ డాట్ కామ్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వే ప్రకారం..

- జాయినింగ్ డేట్స్‌లో జాప్యం జరుగుతుందని చెప్పిన విద్యార్థుల సంఖ్య-51 శాతం
- క్యాంపస్‌లకు రావడం వాయిదా వేసుకున్న సంస్థల సంఖ్య-47 శాతం
- ఎంప్లాయర్స్ స్పందించట్లేదని చెప్పిన వారి సంఖ్య-38 శాతం
- ఇచ్చిన ఆఫర్స్‌ను వెనక్కి తీసుకున్న సంస్థల సంఖ్య-10 శాతం
- ఇంటర్న్‌షిప్ ఆఫర్స్‌లో ఎలాంటి ప్రభావం లేదని చెప్పిన వారు-49 శాతం
- ఇంటర్న్‌షిప్ జాయినింగ్ డేట్‌లో జాప్యం ఉందని చెప్పిన వారు-23 శాతం
- ఇంటర్న్‌షిప్స్‌కు సరైన మార్గం క్యాంపస్ డ్రైవ్స్ అని చెప్పిన వారు-44 శాతం

- క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వేగవంతం చేయని కంపెనీలు
- ఆఫర్స్, అపాయింట్‌మెంట్స్ లెటర్స్ ఇవ్వడంలో జాప్యం
- ఆందోళనలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సుల విద్యార్థులు

క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్-2020 ముఖ్యాంశాలు

- ఐఐటీ ఢిల్లీ, గువహటి, గాంధీ నగర్‌లలో గతేడాది మాదిరిగానే పూర్తి స్థాయిలో క్యాంపస్ ఆఫర్స్
- ఇతర ఐఐటీల్లో గత ఏడాదితో పోల్చితే 35 శాతం మేర తగ్గిన క్యాంపస్ డ్రైవ్స్
- ఐఐఎంలలోనూ కోల్‌కత, బెంగళూరులలో వంద శాతం ప్లేస్‌మెంట్స్
- ఇతర ఐఐఎంలలోనూ ఆశాజనకంగానే ప్లేస్‌మెంట్స్.. కానీ జాయినింగ్ డేట్స్‌లో జాప్యం
- గత ఏడాదితో పోల్చితే కొంత మేర తగ్గిన పే ప్యాకేజీలు
- 2020-21 విద్యార్థుల విషయంలో ఇప్పటి నుంచి ప్రత్యేక కార్యాచరణ దిశగా ఐఐటీలు, ఐఐఎంలు.
- వర్చువల్ ఇంటర్వ్యూలు, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించేలా సంస్థలతో సంప్రదింపులు.
- ప్రీ-ఫైనల్ ఇయర్ విద్యార్థులు, 2021లో ఇంటర్న్‌షిప్స్ అందించే విషయంలోనూ ప్రత్యేక చర్యలు.

జాప్యం మాత్రమే

ఐఐఎంలలో ఆఫర్స్ అందుకున్న విద్యార్థులంతా మరి కొద్ది రోజుల్లోనే విధుల్లో చేరే విధంగా సంస్థలు జాయినింగ్ తేదీలు తెలియజేస్తాయి. ప్రస్తుతం కేవలం జాప్యమే తప్ప.. ఆఫర్స్‌ను వెనక్కి తీసుకుంటున్నాయనే విషయంలో వాస్తవం లేదు. కాబట్టి విద్యార్థులు ఆందోళన చెందక్కర్లేదు. వీలైతే తమకు లభించిన జాబ్ ప్రొఫైల్‌కు సంబంధించిన విధుల గురించి అవగాహన ఏర్పరచుకుంటే.. విధుల్లో మెరుగ్గా రాణించొచ్చు.

-ప్రొఫెసర్ దినేశ్‌కుమార్, చైర్ పర్సన్, కెరీర్ డెవలప్‌మెంట్ సర్వీస్, ఐఐఎం-బెంగళూరు

ఆందోళన వద్దు

ఆఫర్స్ అందుకున్న విద్యార్థులు జాయినింగ్ తేదీల విషయంలో సంస్థలు జాప్యం చేయడంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీల పని వాతావరణం, వ్యాపార వ్యవహారాలపై కొంత ప్రతికూలత కారణంగా జాప్యం జరుగుతోంది. కానీ ఆఫర్స్ అందుకున్న వారందరికీ అపాయింట్‌మెంట్ కన్‌ఫర్మ్ అవుతుంది.

-రవికుమార్ పట్నాయక్, కెరీర్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ఐఐటీ-భువనేశ్వర్

ఐఈఎస్-2020

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ ఎగ్జామినేషన్-2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబరు 16 నుంచి రాత పరీక్షలను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉపయోగపడేలా ఐఈఎస్ పరీక్ష స్వరూపం, సిలబస్‌కు సంబంధించిన వివరాలు..

యూపీఎస్సీ ఎగ్జామ్స్

- **పరీక్ష:** ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ ఎగ్జామినేషన్-2020
- **భర్తీ చేయనున్న మొత్తం పోస్టుల సంఖ్య:** 15

అర్హతలు

- అప్లయిడ్ ఎకనామిక్స్/ఎకనామెట్రిక్స్/ఎకనామిక్స్/బిజినెస్ ఎకనామిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.
- **వయసు:** 21 ఏళ్లనుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్ల వయో సడలింపు లభిస్తుంది.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, వైవా వోస్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. రాత పరీక్షకు 1000 మార్కులు, వైవా వోస్‌కు 200 మార్కులు కేటాయించారు.

పరీక్ష విధానం

ఐఈఎస్ పరీక్ష విధానంలో రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. రాత పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులను ఇంటర్వ్యూకి ఆహ్వానిస్తారు.

రాత పరీక్ష

రాత పరీక్షను వ్యాసరూప విధానంలో నిర్వహిస్తారు. మొత్తం ఆరు పేపర్లు ఉంటాయి.

పేపర్	సబ్జెక్టు	మార్కులు	సమయం
1	జనరల్ ఇంగ్లిష్	100	3 గం.
2	జనరల్ స్టడీస్	100	3 గం.
3	జనరల్ ఎకనామిక్స్-1	200	3 గం.
4	జనరల్ ఎకనామిక్స్-2	200	3 గం.
5	జనరల్ ఎకనామిక్స్-3	200	3 గం.
6	ఇండియన్ ఎకనామిక్స్	200	3 గం.

సిలబస్

- జనరల్ ఇంగ్లిష్: » ఎస్సే రైటింగ్ » పారాసేజ్ » ప్రెసిస్ రైటింగ్ » పదాల వాడకం వంటివి ఉంటాయి.
- జనరల్ స్టడీస్: » సమకాలిన అంశాలు » భారతీయ రాజకీయాలు » భారతదేశ చరిత్ర » భౌగోళిక స్వరూపంపై దృష్టిపెట్టాలి.

జనరల్ ఎకనామిక్స్ పేపర్ 1

- పార్ట్ ఎ: వినియోగదారుల డిమాండ్ సిద్ధాంతం, ఉత్పత్తి సిద్ధాంతం, విలువ సిద్ధాంతం, పంపిణీ సిద్ధాంతం, సంక్షేమ ఆర్థిక శాస్త్రం. అలాగే పార్ట్ బి: ఆర్థికశాస్త్రంలో పరిమాణాత్మక పద్ధతులు ఉంటాయి.

జనరల్ ఎకనామిక్స్ పేపర్ 2

ఆర్థిక ఆలోచన, జాతీయ ఆదాయ-సామాజిక అకౌంటింగ్ భావన, ఉపాధి సిద్ధాంతం, ఔట్‌పుట్, ద్రవ్యోల్బణం, ఆర్థిక, మూలధన మార్కెట్, ఆర్థిక వృద్ధి-అభివృద్ధి, అంతర్జాతీయ ఆర్థిక అంశాలు, చెల్లింపుల బ్యాలెన్స్, అంతర్జాతీయ సంస్థలు.

జనరల్ ఎకనామిక్స్ పేపర్ 3

పబ్లిక్ ఫైనాన్స్, ఎన్విరాన్‌మెంటల్ ఆర్థిక శాస్త్రం, పారిశ్రామిక ఆర్థిక శాస్త్రం, రాష్ట్రం, మార్కెట్-ప్రణాళిక తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.

ఇండియన్ ఎకనామిక్స్

అభివృద్ధి, ప్రణాళిక చరిత్ర, బడ్జెట్, ఆర్థిక విధానం, పేదరికం, నిరుద్యోగం, మానవాభివృద్ధి, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి వ్యూహాలు, పట్టణీకరణ, వలసలు-భారతదేశ అనుభవం, పరిశ్రమ, పారిశ్రామిక అభివృద్ధి వ్యూహం, లేబర్, విదేశీ వాణిజ్యం, డబ్బు, బ్యాంకింగ్ వంటి అంశాలపై దృష్టిపెట్టాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తు ఫీజు:** రూ.200(మహిళలు/ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీలకు ఫీజు నుంచి మినహాయింపు ఉంది)
- **దరఖాస్తులకు చివరి తేది:** 01.09.2020
- **దరఖాస్తుల ఉపసంహరణ:** 08.09.2020 నుంచి 14.09.2020 వరకు
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in, https//www.upsconline.nic.in

నాబార్డ్‌లో స్పెషలిస్ట్ కన్సల్టెంట్

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డవలప్‌మెంట్(నాబార్డ్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
- **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ కన్సల్టెంట్(ప్రాజెక్ట్ మేనేజర్, సీనియర్ అనలిస్ట్, అనలిటిక్స్ కమ్ చీఫ్ డేటా కన్సల్టెంట్, సైబర్ సెక్యూరిటీ మేనేజర్, రిస్క్ మేనేజర్ తదితరాలు)
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్/మాస్టర్స్ డిగ్రీ ఇన్ ఇంజనీరింగ్/మేనేజ్‌మెంట్ డిగ్రీ
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.08.2020
- **వెబ్‌సైట్:** https://www.nabard.org

స్పా, విజయవాడలో ఖాళీలు

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** జీఐఎస్ ఎక్స్‌పర్ట్-02, రీసెర్చ్ అసోసియేట్స్-02, రీసెర్చ్ అసిస్టెంట్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్, మాస్టర్ ఆఫ్ ప్లానింగ్ ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitmentdtcp@spav.ac.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 14.08.2020
- **వెబ్‌సైట్:** https://www.spav.ac.in

ఎన్ఐఈలో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ(ఎన్ఐఈ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 52
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సీనియర్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్, ప్రాజెక్టు టెక్నీషియన్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పీజీ డిగ్రీ, ఎంబీబీఎస్, ఎండీ/ఎంఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** nieprojectcell@nieicmr.org.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.08.2020
- **వెబ్‌సైట్:** http://nie.gov.in

ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐఎల్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 24
- **పోస్టుల వివరాలు:** టెక్నికల్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ ఆర్టిజన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత ట్రేడుల్లో /సబ్జెక్టుల్లో ఐటీఐ, డిప్లొమా (ఇంజనీరింగ్), ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.08.2020
- **వెబ్‌సైట్:** http://careers.ecil.co.in/login.php

ఆర్ఎంఆర్సీ, గోరఖ్‌పూర్‌లో ఉద్యోగాలు

గోరఖ్‌పూర్‌లోని ఐసీఎంఆర్-రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్(ఆర్ఎంఆర్సీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్, టెక్నికల్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ క్లర్క్, టెక్నీషియన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదోతరగతి, ఇంటర్మీడియట్, సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** rmrcgkp.rectt.2020@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.08.2020
- **వెబ్‌సైట్:** https://main.icmr.nic.in

నోటిఫికేషన్

ఏపీసెట్-2020

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్స్/అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టుల్లో నియామకాల్లో అర్హతకు నిర్వహించే.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఏపీ సెట్)-2020కు విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఏపీ సెట్)-2020
- ఏపీ సెట్ 2020 పరీక్ష తేది: 06.12.2020
- మొత్తం 30 సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు. అవి.. ఆంత్రోపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్; ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషన్‌అండ్ ప్లానెటరీ సైన్స్; ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, హిందీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్.
- **అర్హత:** కనీసం 55శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. బీసీ/ ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. అర్హత కోర్సు ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎలాంటి గరిష్ట వయోపరిమితి నిబంధన లేదు.

పరీక్ష విధానం

ఏపీ సెట్ పరీక్షలో పేపర్ 1, పేపర్ 2 ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. పేపర్ 1 అందరికీ కామన్‌గా 50 ప్రశ్నలు-100 మార్కులకు జరుగుతుంది. ఇది అభ్యర్థి టీచింగ్/ రీసెర్చ్ అప్టిట్యూడ్‌ను పరీక్షించే విధంగా ఉంటుంది. పేపర్ 1 ప్రశ్న పత్రం ఇంగ్లిష్/ తెలుగులో ఉంటుంది. పేపర్ 2 ఎంపిక చేసుకున్న సబ్జెక్టుపై 100 ప్రశ్నలు-200 మార్కులకు ఉంటుంది. మొత్తం 300 మార్కులకు ఏపీ సెట్ నిర్వహిస్తారు.

- **పరీక్ష సమయం:** పేపర్ 1 పరీక్ష సమయం ఒక గంట. అలాగే పేపర్ 2 పరీక్ష సమయం రెండు గంటలు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
- **వెబ్‌సైట్:** https://apset.net.in

అడ్మిషన్స్

ఏఎస్‌సీఐలో రెండు కొత్త స్పెషలైజేషన్లు

హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ)లో.. పీజీడీఎం కోర్సులో కొత్తగా రెండు స్పెషలైజేషన్లు ప్రవేశపెట్టారు. 2020-22 విద్యా సంవత్సరంలో రెండేళ్ల పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(పీజీడీఎం)లో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాఅనాలసిస్ అండ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' స్పెషలైజేషన్లు అందించనున్నారు. ప్రస్తుతం పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా

ఉద్యోగాలు

శ్రీకాకుళంలో కాంట్రాక్టు కొలువులు

శ్రీకాకుళం జిల్లా క్షయ నివారణ కార్యాలయం వివిధ యూనిట్లలో ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❑ ఖాళీలు: **13**

- ❑ ఉద్యోగాలు: సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్లు 6, సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్లు 3, ల్యాబ్ టెక్నీషియన్స్ 2, టీబీ కౌన్సెలర్ 1, టీబీ హెల్త్ విజిటర్ 1.
- ❑ అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సులు చేసి ఉండాలి.
- ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
- ❑ చిరునామా: ఎన్. అనురాధ, జిల్లా క్షయ నివారణ అధికారి కార్యాలయం, రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి, రూం నెం. 10, బలగ, శ్రీకాకుళం జిల్లా.
- ❑ వెబ్‌సైట్: srikakulam.ap.gov.in

ఎన్‌జీ రంగా వర్సిటీలో హెల్పర్స్

ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని అనకాపల్లి అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. ❑ ఖాళీలు: **4**

- ❑ ఉద్యోగాలు: టెక్నికల్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ టెక్నీషియన్, సెమీ స్కిల్డ్ హెల్పర్స్ 2
- ❑ అర్హత: టెక్నికల్ అసిస్టెంటుకు ఎంఎస్సీ (మైక్రో బయాలజీ / పాథాలజీ / బయోటెక్నాలజీ); ల్యాబొరేటరీ టెక్నీషియన్‌కు బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా డిగ్రీ (అగ్రికల్చర్ / సైన్స్) ఉత్తీర్ణులు లేదా డిప్లొమా (అగ్రికల్చరల్ పాలిటెక్నిక్) చేసినవారు; హెల్పర్స్‌కు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులు అర్హులు. ❑ ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 17
- ❑ వెబ్‌సైట్: www.angrau.ac.in

తిరుపతి ఐసర్‌లో ఖాళీలు

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) - ప్రాజెక్ట్ అసోసియేట్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ❑ అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (ఫిజిక్స్) లేదా ఫిజికల్ కెమిస్ట్రీ స్పెషలైజేషన్‌తో ఎంఎస్సీ (కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి. ఫిజిక్స్ పేపర్‌లో సీఎస్ఐఆర్ - యూజీసీ నెట్ లేదా గేట్ స్కోరు ఉండాలి. ఐఐఎస్సీ, ఐసర్, ఐఐటీలు నిర్వహించే జాతీయ స్థాయి పరీక్షల్లో అర్హత స్కోరు ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కోర్ల ద్వారానే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- ❑ ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 27
- ❑ వెబ్‌సైట్: www.iisertirupati.ac.in

దిక్సూచి

30 సబ్జెక్టుల్లో ఏపీ సెట్ 2020

విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్) 2020' నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీ చేసే అవకాశంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత లభిస్తుంది.

పరీక్ష విధానం

- రెండు పేపర్లు ఉంటాయి. మొదటిది జనరల్ పేపర్. ఇది అందరికీ కామన్‌గా ఉంటుంది. దీన్ని ఇంగ్లీషు, తెలుగు మాధ్యమాల్లో ఇస్తారు. రెండోది సబ్జెక్టుకు సంబంధించింది.
- కామర్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ పేపర్లను కూడా రెండు మాధ్యమాల్లో ఇస్తారు. మిగిలిన పేపర్లన్నింటినీ ఇంగ్లీషులోనే ఇస్తారు. లాంగ్వేజ్ పేపర్లను ఆయా భాషల్లో ఇస్తారు.
- మొదటి పేపర్ 100 మార్కులకు ఉంటుంది. 50 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. రీజనింగ్ ఎబిలిటీ, కాంప్రహెన్షన్, జనరల్ అవేర్‌నెస్ అంశాల్లో అభ్యర్థి పరిజ్ఞానాన్ని అంచనా వేస్తారు. ఈ పేపర్‌కు గంట సమయం ఉంటుంది.
- రెండో పేపర్లో ఎంచుకొన్న సబ్జెక్టు నుంచి 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. మొత్తం మార్కులు 200. దీనికి రెండు గంటల సమయం ఇస్తారు. రుణాత్మక మార్కులు లేవు.

ఏపీ సెట్ సబ్జెక్టులు

- ఆంత్రపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, ఎర్త్ - అట్మాస్ఫియరిక్ - ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మేథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిందీ, సంస్కృతం, తెలుగు, ఉర్దూ, సోషియాలజీ, సోషల్ వర్క్, విజువల్ ఆర్ట్స్.

అర్హత వివరాలు

- ఈ పరీక్ష రాయడానికి వయోపరిమితి నిబంధనలు ఏవీ లేవు.
- యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ అంటే ఎంబీఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంఏ తదితర కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు 50 శాతం మార్కులు వస్తే చాలు. చివరి సంవత్సర పరీక్షలు రాసి ఫలితాల కోసం చూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- 1991 సెప్టెంబరు 19 నాటికి పీజీ పూర్తిచేసిన పీహెచ్‌డీ అభ్యర్థులు కూడా అర్హులే. వీరికి కూడా 5 శాతం మార్కుల సడలింపు వర్తిస్తుంది.
- గతంలో ఏపీ సెట్, యూజీసీ నెట్ అర్హత పొందినవారు అదే సబ్జెక్టులో దరఖాస్తుకు అనర్హులు.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సులు చేసినవారు; విదేశీ సంస్థల నుంచి డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు పూర్తిచేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ, న్యూఢిల్లీ) నుంచి ఈ కోర్సులు పీజీకి సమానమైనవనే నిర్ధారణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.
- పీజీ స్పెషలైజేషన్‌కు సంబంధించిన సబ్జెకులకే దరఖాస్తు చేసుకోవాలి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1200; బీసీలకు రూ.1000; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు రూ. 700.
- దరఖాస్తు ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- హాల్ టికెట్ డౌన్‌లోడ్: నవంబరు 26 నుంచి
- ఏపీ సెట్ 2020 తేదీ: డిసెంబరు 6
- పరీక్ష కేంద్రాలు: విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి, కడప, కర్నూలు.
- వెబ్‌సైట్: apset.net.in

ఇంటర్‌తో దిక్సూచి

చదువు + ఉద్యోగం

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(టిఇఎస్) కోర్సు-44 నోటిఫికేషన్ వెలువడింది. ఈ కోర్సు 2021 జనవరిలో ప్రారంభమవుతుంది. దీని ద్వారా ఎంపికైన అభ్యర్థులకు అయిదేళ్ల శిక్షణ అనంతరం ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లతో 10+2(ఇంటర్) పూర్తిచేసిన అవివాహిత పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. మొత్తం 90 ఖాళీలు ఉన్నాయి.

అర్హత

10+2(ఇంటర్) లేదా తత్సమాన ఉత్తీర్ణతలు దరఖాస్తుకు అర్హులు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్‌లలో 70 శాతం మార్కులు వచ్చి ఉండాలి. దీనికి తోడు నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి. వయస్సు పదహారున్నర నుంచి పందొమ్మిదిన్నర ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 2001 జూలై 2 నుంచి 2004 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. జనన ధ్రువీకరణకు మెట్రిక్యులేషన్/పదో తరగతి లేదా తత్సమాన పరీక్ష సర్టిఫికెట్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

ఎంపిక

నిర్ణీత కటాఫ్ మార్కుల మేరకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూకి సెలెక్ట్ చేస్తారు. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ రెండు దశల్లో అయిదు రోజులు ఉంటుంది. తరవాత మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ సెంటర్ల వివరాలను ఈ మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు.

శిక్షణ

ఎంపికైన అభ్యర్థులకు అయిదేళ్ల పాటు శిక్షణ ఇస్తారు. మొదటి ఏడాది బేసిక్ మిలిటరీ ట్రైనింగ్ ఉంటుంది. దీన్ని గయలోని 'ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ'లో ఇస్తారు. తరవాత నాలుగేళ్ల టెక్నికల్ ట్రైనింగ్ ఉంటుంది. దీన్ని రెండు దశల్లో ఇస్తారు. ఫేజ్-1 మూడేళ్లు, ఫేజ్-2 ఏడాది. శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఇంజనీరింగ్ డిగ్రీని ప్రదానం చేస్తారు.

పదోన్నతి

ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిని పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్లుగా నియమిస్తారు. వీరికి లెఫ్ట్‌నెంట్ ర్యాంకు ఇస్తారు. రెండేళ్లకు కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్లకు లెఫ్ట్‌నెంట్ కల్నల్, 26 ఏళ్లకు కల్నల్ ఆ తరవాత బ్రిగ్రేడియర్, మేజర్ జనరల్, లెఫ్ట్‌నెంట్ జనరల్‌గా పదోన్నతి పొందే అవకాశం ఉంటుంది.

వేతనం

లెఫ్ట్‌నెంట్‌కు బేసిక్ పే రూ.56,100 నుంచి ఆరంభమవుతుంది. మిలిటరీ సర్వీస్ పే, ఫిక్స్‌డ్ స్టయిపెండ్ ఫర్ క్యాడెట్ ట్రైనింగ్, క్వాలిఫికేషన్ గ్రాంట్, ఫ్లయింగ్ అలవెన్స్, యూనిఫాం, కిట్ మెయింటెనెన్స్, పిల్లల ఎడ్యుకేషన్ అలవెన్సులు సహా ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** సెప్టెంబరు 9
- **వెబ్‌సైట్:** www.joinindianarmy.nic.in

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

భూక్యా నర్సింహ స్వామి

ర్యాంక్ 741

ములుగు జిల్లా పత్తిపల్లి మా స్వగ్రామం. నాన్న గన్యా నాయక్ రైతు. అమ్మ భద్రమ్మ. నాకు ఇద్దరు చెల్లెళ్ళు. ఐఎఫ్ఎస్‌కు వెళ్లక ముందు నేనూ, నా భార్య స్రవంతి ఇద్దరం సైంటిస్ట్‌లుగా పనిచేసేవాళ్లం. మాకు ఇద్దరు బాబులు. నేను ఢిల్లీలోని ఐసిఎఆర్‌లో హార్టికల్చర్‌లో పిహెచ్‌డి చేశాను. కేరళలోని కాసర్‌గడ్‌లో ఉన్న సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో సైంటిస్ట్‌గా పని చేశాను. గత ఏడాది ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) వచ్చింది. ప్రస్తుతం డెహ్రాడూన్‌లో శిక్షణ పొందుతున్నాను. సివిల్స్‌లో అగ్రికల్చర్ నా

ఐఎఫ్ఎస్ నుంచి సివిల్స్

ఆప్షనల్ సబ్జెక్టు. నాలుగో యత్నంలో నాకు ఈ ర్యాంకు వచ్చింది. ఐపిఎస్ లేదంటే ఐఆర్ఎస్ వస్తుందని అనుకుంటున్నాను.

నాన్న ఉదయం ఏడు గంటలకు పొలం పనులకు వెళితే రాత్రి ఏడు గంటలకు వచ్చే వారు. ఆయన కష్టం ముందు ఏదీ నాకు గొప్పగా అనిపించదు. ఆ కారణంగానే నేను జీవితం అంటే ఎప్పుడూ భయపడింది లేదు. అలాగే నా విజయాలు చూడటానికి నాన్న లేకపోవడం మాత్రం నాకు పెద్ద లోటు. నన్ను టిసిఎ అనంత్ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. సహజంగానే నా సబ్జెక్టుతో ఇంటర్వ్యూ మొదలుపెట్టారు. భూసంస్కరణలతో చిన్న కమతాలు ఏర్పడతాయి, దాంతో యాంత్రీకరణకు వీలుపడదు కదా అంటూ చిన్న చర్చకు వీలు కల్పించారు. తెలంగాణలో రైతుబంధు పేరిట డబ్బులు నేరుగా వేయడం మంచిదా లేదంటే అవసరమైన విత్తనాలు, ఎరువులు వంటివి సరఫరా చేయడం మేలా అంటూ అడిగారు. నక్సలిజం అలాగే ఆఫ్ఘనిస్థాన్‌లో తాజా పరిణామాలపై కూడా ప్రశ్నించారు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
గురువారం
13-8-2020

కేవీపీవైతో ప్రయోజనాలెన్నో!

స్కాలర్‌షిప్స్

విద్యార్థులను సైన్స్ పరిశోధనల దిశగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కిశోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కేవీపీవై) పథకాన్ని అమలుచేస్తోంది. కాగా, కరోనా కారణంగా వాయిదా పడిన కేవీపీవై దరఖాస్తుల ప్రక్రియ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కేవీపీవై 2020ను ఐఐఎస్సీ బెంగళూరు నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో.. విద్యార్థులకు ఉపయోగపడేలా కేవీపీవైతో ఒనగూరే ప్రయోజనాలు, అర్హతలు, ఎంపిక విధానం తదితరాల గురించి తెలుసుకుందాం.

కేవీపీవై దరఖాస్తుల ప్రక్రియ ఈ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. విద్యార్థులకు సెప్టెంబర్ వరకు దరఖాస్తులకు అవకాశం ఇచ్చి.. నవంబర్‌లో పరీక్ష నిర్వహించే వీలుంది.

ప్రయోజనాలు

- కేవీపీవై ఎంపిక ప్రక్రియలో విజయం సాధించిన విద్యార్థులకు సైన్స్ కోర్సులు అభ్యసించేందుకు ఐదేళ్లపాటు ఫెలోషిప్ లభిస్తుంది. ఏడాదికోసారి కాంటింజెన్సీ గ్రాంటును అందిస్తారు. ఎస్ఏ, ఎస్ఎక్స్, ఎస్‌బీ స్ట్రీమ్స్‌లో బీఎస్సీ, బీఎస్, బ్యాచిలర్ ఆఫ్ స్టాటిస్టిక్స్, బ్యాచిలర్ ఆఫ్ మ్యాథమెటిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు మొదటి మూడేళ్ల నెలకు రూ.5వేలు చొప్పున ఫెలోషిప్ అందుతుంది. దీంతోపాటు ఏటా రూ.20వేల కాంటింజెన్సీ గ్రాంట్ లభిస్తుంది.
- మూడు స్ట్రీమ్స్‌లోని చివరి రెండేళ్లు(పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ స్థాయిలో) నెలకు రూ.7వేల ఫెలోషిప్‌తోపాటు రూ.28వేల వార్షిక కాంటింజెన్సీ గ్రాంట్ అందుతుంది. పుస్తకాల కొనుగోలు, వర్క్‌షాప్‌లు, ఇతర సైన్స్ సదస్సులకు హాజరుకు సంబంధించిన రవాణా ఖర్చులకు కాంటింజెన్సీ గ్రాంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది.
- కేవీపీవై ఫెలోషిప్ పొందిన విద్యార్థులకు హార్వర్డ్, మిట్ వంటి ప్రముఖ విదేశీ యూనివర్సిటీలతోపాటు జాతీయ ఇన్‌స్టిట్యూట్స్ ప్రవేశాల్లోనూ ప్రాధాన్యత లభిస్తుంది.
- కేవీపీవై స్కాలర్స్ పొందిన వారికి జాతీయ పరిశోధనా సంస్థల్లో జరిగే ప్రోగ్రామ్స్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో సైన్స్; రీసెర్చ్ రంగంలోని నిష్ణాతులైన అధ్యాపకుల లెక్చర్లు వినే వీలుంటుంది. దీంతోపాటు తరచూ సమీపంలోని సైన్స్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్‌ను సందర్శించడం వల్ల శాస్త్రవేత్తల పరిశోధనలు, పనితీరుపై అవగాహన ఏర్పడుతుంది. వారితో అభిప్రాయాలను పంచుకొనే అవకాశం దక్కుతుంది. కేవీపీవై ఫెలోషిప్‌కి ఎంపికైన వారికి ప్రత్యేక ఐడీ కార్డులు జారీ చేస్తారు. ఈ ఐడీ కార్డు ఆధారంగా జాతీయ స్థాయి లేబొరేటరీలు; విశ్వవిద్యాలయాలు; ఇన్‌స్టిట్యూట్స్ తమ ల్యాబ్స్, లైబ్రరీలను వినియోగించుకునే సౌలభ్యం కల్పిస్తున్నాయి. దీంతోపాటు కేవీపీవై ఫెలోషిప్ ద్వారా సైన్స్ పరిశోధనల్లో టాప్ ఇన్‌స్టిట్యూట్స్ ఐఐఎస్సీ; ఐఐఎస్ఈఆర్‌లలో నేరుగా ప్రవేశం పొందే అవకాశం సైతం ఉంది.

ఎంపిక విధానం

కేవీపీవై ఫెలోషిప్‌లకు ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక జరుగుతుంది. కేవీపీవై ఆప్టిట్యూడ్ టెస్టు సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. ఇందులో ప్రతిభ చూపిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఫెలోషిప్ ఖరారు చేస్తారు.

అర్హతలు

ఎస్ఏ స్ట్రీమ్: సైన్స్ సబ్జెక్టుల్లో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ) ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు అర్హులు. పదోతరగతిలో మ్యాథ్స్, సైన్స్‌లో కనీసం 70 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ విద్యార్థులకు 65 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. వీరు స్కాలర్‌షిప్ పొందేందుకు ఇంటర్‌లో కనీసం 60 శాతం మార్కులతో(ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ విద్యార్థులకు 50 శాతం మార్కులు) ఉత్తీర్ణత సాధించాలి. అదేవిధంగా బేసిక్ సైన్స్ కోర్సులు (బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీ మ్యాథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్)ల్లో ప్రవేశం పొందడం తప్పనిసరి.

ఎస్ఎక్స్ స్ట్రీమ్: సైన్స్ కోర్సుల్లో(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ స్ట్రీమ్‌కు అర్హులు. పదోతరగతిలో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 75 శాతం(ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీలు 65 శాతం మార్కులు) మార్కులు పొందాలి. అలాగే సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 60శాతం మార్కులతో(ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూడీలు 50 శాతం మార్కులు) ఇంటర్ పూర్తిచేయాలి. బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీ మ్యాథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశం పొందాలి.

ఎస్‌బీ స్ట్రీమ్: బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీ మ్యాథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ కోర్సుల ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు ఎస్‌బీ స్ట్రీమ్‌కు అర్హులు. వీరు సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం(ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులు 50 శాతం మార్కులు) మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.

పరీక్ష విధానం

ఎస్ఏ స్ట్రీమ్:
పేపర్ రెండు విభాగాలుగా (పార్ట్1, పార్ట్ 2) ఉంటుంది.

- పార్ట్ 1లో మ్యాథమెటిక్స్ 15 ప్రశ్నలు-15 మార్కులకు; ఫిజిక్స్ 15 ప్రశ్నలు-15 మార్కులకు; కెమిస్ట్రీ 15 ప్రశ్నలు-15 మార్కులకు; బయాలజీ 15 ప్రశ్నలు-15 మార్కులకు ఉంటాయి.
- పార్ట్ 2లో మ్యాథమెటిక్స్ 5 ప్రశ్నలు-10 మార్కులకు; ఫిజిక్స్ 5 ప్రశ్నలు-10 మార్కులకు; కెమిస్ట్రీ 5 ప్రశ్నలు-10 మార్కులకు; బయాలజీ 5 ప్రశ్నలు-10 మార్కులకు ఉంటాయి.
- ఎస్ఏ స్ట్రీమ్‌కి హాజరయ్యే వారు అన్ని విభాగాలను అటెంప్ట్ చేయాల్సి ఉంటుంది. పార్ట్1లో ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కు కోత విధిస్తారు.

ఎస్ఎక్స్, ఎస్‌బీ స్ట్రీమ్:

- ఈ స్ట్రీమ్స్‌లో పేపర్ రెండు విభాగాలు (పార్ట్ 1, పార్ట్ 2)గా ఉంటుంది. పార్ట్ 1లో మ్యాథ్స్; ఫిజిక్స్; కెమిస్ట్రీ; బయాలజీ నుంచి 20 ప్రశ్నల చొప్పున అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది.
- పార్ట్ 2లో ప్రతి విభాగం నుంచి 10 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు ఉంటాయి. పార్ట్1లో ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కుల చొప్పున; పార్ట్ 2లో ప్రతి తప్పు సమాధానానికి 0.50 మార్కుల చొప్పున కోత విధిస్తారు.
- ఎస్ఎక్స్, ఎస్‌బీ స్ట్రీమ్‌లో పార్ట్ 1 నుంచి ఏవైనా మూడు; పార్ట్ 2 నుంచి ఏవైనా రెండు సబ్జెక్టులను అటెంప్ట్ చేసే వెసులుబాటు ఉంది.

వెబ్‌సైట్: http://www.kvpy.iisc.ernet.in

ఉద్యోగ సమాచారం

ఐపఆర్ఐలో వివిధ ఖాళీలు

న్యూఢిల్లీలోని ఐకార్-ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసోసియేట్, ఫీల్డ్ వర్కర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, యూజీసీ/సీఎస్ఐఆర్/ఐకార్ నెట్ అర్హత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** skjhaiari@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020
- **వెబ్‌సైట్:** https://www.iari.res.in/

ఐటీఐ లిమిటెడ్‌లో ఉద్యోగాలు

కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఐటీఐ లిమిటెడ్.. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 31
- **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్/టెక్నాలజీ)-2, జనరల్ మేనేజర్-టెక్నాలజీ/ప్రాజెక్ట్స్-2,జనరల్‌మేనేజర్-నెట్‌వర్క్స్-1,జనరల్‌మేనేజర్-ఐటీ,సెక్యూరిటీ-1,డీజీఎం-టెక్నాలజీ/ప్రాజెక్ట్-4,డీజీఎం-నెట్‌వర్క్స్-2,డీజీఎం-ఐటీ,సెక్యూరిటీ-2, మేనేజర్-టెక్నాలజీ/ప్రాజెక్ట్-6, మేనేజర్-నెట్‌వర్క్స్-3, మేనేజర్-ఐటీ, సెక్యూరిటీ-3, డిప్యూటీ మేనేజర్ (టెక్)-4, మెడికల్ సర్వీసస్-జనరల్ మేనేజర్/అడిషనల్ జనరల్ మేనేజర్-1
- **అర్హతలు:** అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/టెలికమ్యూనికేషన్/కంప్యూటర్ సైన్స్‌లో బీఈ/బీటెక్, ఎంటీబీఎస్+ పీజీ డిగ్రీ, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** స్కిల్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020
- **వెబ్‌సైట్:** https://www.itiltd.in/

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్ పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ కోటాలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య :** 28
- **పోస్టుల వివరాలు:** ఆఫీసర్లు-14, క్లర్క్-14.
- **క్రీడాంశాలు:** ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్.
- **అర్హతలు:** ● ఆఫీసర్(జేఎంజీఎస్-1) పోస్టుకు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ డిగ్రీ హుర్తిచేసి ఉండాలి. ● క్లర్క్ పోస్టుకు పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత క్రీడాంశంలో చాంపియన్‌షిప్ ఉండాలి.
- **వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, బీసీ అభ్యర్థులకు 3 ఏళ్ల వయోసడలింపు ఉంది.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ, ఫీల్డ్ ట్రయల్స్ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు ఫీజు:** ఎస్సీ/ఎస్టీ/వికలాంగ అభ్యర్థులకు రూ.50; జనరల్, ఇతర అభ్యర్థులకు రూ.200
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 16.08.2020
- **వెబ్‌సైట్:** www.bankofindia.co.in

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో 471 పోస్టులు

భారత ప్రభుత్వ రంగ మినీ రత్న కంపెనీ కొచ్చిన్‌లోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 471
- **పోస్టుల వివరాలు:** ఫ్యాబ్రికేషన్ అసిస్టెంట్-48, బోట్‌ఫిట్ అసిస్టెంట్-357, స్కాఫోల్డర్-07, ఏరియల్ వర్క్ ప్లాట్ ఫామ్ ఆపరేటర్-02, సెమీ స్కిల్డ్ రిగ్గర్-37, సీరంగ్-02, జనరల్ వర్కర్-17, కుక్-01.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.08.2020
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.com/

వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగాలు

కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరిధిలోని డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఐఐ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 36
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు సైంటిస్ట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో, సీనియర్ రీసెర్చ్ ఫెలో, జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ,పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
- **వెబ్‌సైట్:** https://wii.gov.in/

ఎన్‌సీడీఐఆర్, బెంగళూరులో ఖాళీలు

భారత ప్రభుత్వ సంస్థ అయిన బెంగళూరులోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) పరిధిలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మాటిక్స్ అండ్ రీసెర్చ్(ఎన్‌సీడీఐఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు సైంటిస్ట్‌లు-04,టెక్నికల్ ఆఫీసర్లు-03
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో స్టాటిస్టిక్స్/బయోస్టాటిస్టిక్స్‌లో డిగ్రీ, పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/ డీఎన్‌బీ)/ఎంబీబీఎస్ ఉత్తీర్ణత,అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్/ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్, ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** adm.ncdir@gov.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://www.ncdirindia.org/

కేబినెట్ సెక్రటేరియట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్

కేంద్ర కేబినెట్ సెక్రటేరియన్.. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఏడు ఈశాన్య రాష్ట్రాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- **పోస్టుల వివరాలు:** ఫీల్డ్ అసిస్టెంట్‌లు
- **అర్హత:** 10+2/ఇంటర్మీడియెట్‌తోపాటు నిర్దేశిత ఈశాన్య ప్రాంత భాషను రాయడం, చదవడం, మాట్లాడటం వచ్చి ఉండాలి.
- **వయసు:** 18-27ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, దేహదారుఢ్య పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://cabsec.gov.in/

అడ్మిషన్స్

జామ్-2021

ఐఐటీల్లో ఎంఎస్సీ, ఎంఎస్సీ-పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్(జామ్)-2021కు నోటిఫికేషన్ విడుదలైంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ) ఈ పరీక్షను నిర్వహించనుంది.

- **పరీక్ష:** జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్(జామ్)-2021
- **కోర్సులు:** ఎంఎస్సీ(రెండేళ్లు), మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్(రెండేళ్లు), జాయింట్ ఎంఎస్సీ-పీహెచ్‌డీ, ఎంఎస్సీ పీహెచ్‌డీ డ్యుయల్ డిగ్రీ, ఇతర పోస్ట్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్స్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్.
- **టెస్ట్ పేపర్స్:** బయోటెక్నాలజీ, మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకానమిక్స్, జియాలజీ, మ్యాథమెటిక్స్.
- **అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 10.09.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.10.2020
- **రాత పరీక్ష:** ఫిబ్రవరి14, 2021
- **వెబ్‌సైట్:** http://jam.iisc.ac.in/

సివిల్స్.. ఎఫ్ఏక్యూస్



యూపీఎస్సీ ఎగ్జామ్స్

- వెనుకబడిన చాప్టర్స్‌పై ఫోకస్ అవసరం
- ప్రాక్టీస్ టెస్టులతో సామర్థ్యం అంచనా
- అపోహలు వీడాలంటున్న నిపుణులు
- అక్టోబర్ 4న సివిల్స్ ప్రిలిమ్స్

సివిల్ సర్వీసెస్.. దేశంలో క్లాస్ వన్ సర్వీసులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి 24 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అభ్యర్థుల ఎంపికకు ఏటా నిర్వహించే పరీక్ష! 'కోవిడ్-19' ప్రభావంతో మే నెలలో జరగాల్సిన సివిల్స్ ప్రిలిమ్స్-2020 అక్టోబర్ 4వ తేదీకి వాయిదా పడింది. పరీక్షలు వాయిదా పడినా.. ఈ సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం పరీక్షలకు 50 రోజుల వ్యవధి ఉన్నందున సరైన ప్రణాళికతో చదవాలని సలహా ఇస్తున్నారు. సివిల్స్ ప్రిలిమ్స్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రధానంగా ఎదురయ్యే సందేహాలకు నిపుణుల సమాధానాలు..

కొవిడ్ కారణంగా సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా పడటంతో నా ప్రిపరేషన్ గందరగోళంలో పడింది. ఇప్పుడు మొదట చదివినంత శ్రద్ధ పెట్టలేకపోతున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో ప్రిలిమ్స్ రాయాలా, లేక ఈ అటెంప్ట్ వాయిదా వేసుకోవాలా?

సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా పడటం సీరియస్‌గా ప్రిపేర్ అవుతున్న చాలామంది అభ్యర్థులను కలవరపరిచింది. సివిల్స్ మాత్రమే కాదు.. పోటీ పరీక్షలు రాసే అందరిదీ ఇదే పరిస్థితి. కాబట్టి అందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇంకా దాదాపు 50 రోజుల సమయం అందుబాటులో ఉంది. ఇప్పటికే చాలావరకు సిలబస్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ సమయాన్ని మరింతగా సద్వినియోగం చేసుకొని పరీక్షలు రాయడమే మంచిది.

పరీక్షలు మరోసారి వాయిదా పడతాయని సోషల్ మీడియాలో పుకార్లు వస్తున్నాయి. వీటిని నమ్మొచ్చా?

ఎన్నో ఏళ్లుగా సివిల్స్‌తోపాటు పలు జాతీయ స్థాయి పరీక్షలు పక్కాగా ముందే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తుందన్న ఖ్యాతి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)కి ఉంది. ఏటా ఆ ప్రతిష్ఠను కొనసాగిస్తోంది. ఎంతో బలమైన కారణం ఉంటే తప్ప పరీక్షలు వాయిదా వేసే ప్రసక్తే ఉండదు. మే నెలలో పరీక్ష నిర్వహించే సమయానికి కోవిడ్ ప్రభావం అధికంగా ఉంటుందని ముందే అంచనా వేసి.. అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేశారు. మరోసారి వాయిదా పడే అవకాశం లేదు. నిస్సందేహంగా పరీక్షలకు సిద్ధమవ్వచ్చు.

సివిల్స్ ప్రిలిమ్స్ వాయిదా ప్రకటనతో నా ప్రిపరేషన్ దాదాపు ఆగిపోయింది. తిరిగి ప్రిపరేషన్ ప్రారంభిస్తే ఈ రెండు నెలల సమయంలో పోటీలో నిలవగలనా?

ఇలాంటి అనుమానాలు ఉన్నవారు చేయాల్సిందల్లా.. ముందు మీరు ఎంత సబ్జెక్టు కవర్ చేశారో స్వయంగా అంచనా వేసుకోవాలి. అందుకోసం ప్రాక్టీస్ పేపర్లు ఆన్సర్ చేయడం; ఎన్ని ప్రశ్నలకు కచ్చితంగా(ఊహించకుండా) జవాబులు గుర్తించగలిగారో చూసుకోవడం వంటివి చేయాలి. ఈ స్వయం పరీక్షల్లో స్కోరు 55 శాతం ఉంటే బాగా ప్రిపేర్ అవుతున్నట్టుగా అంచనా వేయవచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయాన్ని సబ్జెక్టుల వారీగా కేటాయించి మరింత ఉత్సాహంతో చదవడం మేలు.

'సెల్ఫ్ చెక్ టెస్ట్'లో 55 శాతం స్కోర్ చేయలేకపోతే ఏం చేయాలి, పరీక్ష రాయడం ఆపేయాలా?

ముందు మీరు ఏ సబ్జెక్టుల్లో.. ఏయే చాప్టర్స్‌లో సమాధానాలు గుర్తించలేకపోయారు? ఎందుకు గుర్తించలేకపోయారో తెలుసుకోవాలి. ఊహించకుండా ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించారో తెలుసుకోవాలి. ఏ సబ్జెక్టుల్లో అద్భుతంగా సమాధానాలు గుర్తించగలిగారో.. ఎక్కడ వెనుకబడ్డారో అంచనా వేసుకోవాలి. ఎక్కడా, ఏ ప్రశ్నకూ ఊహించి సమాధానాలు గుర్తించవద్దు. ఆ తర్వాత, వెనుకబడిన చాప్టర్స్‌కు ఎక్కువ సమయం కేటాయించి.. ప్రిపరేషన్ కొనసాగించండి. పరీక్ష సమయానికి రివిజన్ కూడా పూర్తయ్యేలా చాప్టర్స్ ప్రకారం టైమ్‌టేబుల్ వేసుకుని ముందుకు సాగాలి.

సివిల్స్ ప్రిలిమ్స్‌లో కరెంట్ అఫైర్స్ చాలా ముఖ్యమైన విభాగం. పరీక్షలు వాయిదా పడటంతో కొంతకాలంగా పత్రికలు సరిగా చదవలేదు. ఈ విభాగాన్ని ఎలా కవర్ చేయాలి?

సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు ఒక నెల ముందు వరకు కరెంట్ అఫైర్స్ చదవడం మంచిది. చాలా మంది 2019 జూన్1 నుంచి 2020 ఆగస్టు1 వరకు కరెంట్ అఫైర్స్‌ను చదువుతారు. దీనికి అదనంగా సెప్టెంబర్ 1 వరకూ జరిగే అతి ముఖ్యమైన అంశాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే కరెంట్ అఫైర్స్‌లో ప్రధానంగా 2020 జనవరి 1 నుంచి ఆగస్టు1 మధ్య సంభవించిన ప్రధానమైన అంశాలను బాగా గుర్తుంచుకోవాలి. న్యూస్ పేపర్లు చదవకపోయినా ప్రస్తుతం వివిధ న్యూస్ సైట్లలో ఆయా పత్రికల ఈపేపర్స్ అందుబాటులో ఉంటాయి. మీరు ఎప్పటి నుంచి పత్రికలు చదవడం ఆపేశారో అప్పటి నుంచి వర్తమాన విషయాలను నోట్స్ రాసుకోవచ్చు.

ప్రస్తుత షార్ట్ టైమ్ ప్రిపరేషన్‌ను మెయిన్స్‌లో భాగంగా చదవడం మంచిదేనా?

ఈ దశలో అభ్యర్థులు ప్రిలిమినరీపై పూర్తి దృష్టి పెట్టడం మంచిది. రెండు పరీక్షలకు చాలా చాప్టర్లు ఒకే విధంగా ఉన్నాయి. ప్రిలిమ్స్‌లో మల్టిపుల్ ఛాయిస్ జవాబులు గుర్తిస్తే, మెయిన్స్‌లో విశ్లేషణాత్మకంగా సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ప్రిలిమ్స్ కోసం సాగించిన ప్రిపరేషన్ ఆ తర్వాత మెయిన్స్‌కు కూడా ఉపయోగపడుతుంది.

ప్రస్తుత సమయంలో సబ్జెక్ట్ వారీగా పేపర్లు ప్రాక్టీస్ చేయడం మంచిదా! లేక సమగ్ర పేపర్లకు సమాధానాలు గుర్తించడం మేలా?

ప్రస్తుతం ప్రిలిమ్స్‌కు అందుబాటులో ఉన్న సమయం 50 రోజులు. ఇది సబ్జెక్టు వారీగా విభజించుకొని సెల్ఫ్ టెస్ట్ చేసుకునే సమయం కాదు. ప్రిలిమ్స్‌లో ఆయా పేపర్ వారీగా అన్ని సబ్జెక్టులకు కలిపి ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాయడమే మంచిది. దీనివల్ల వివిధ సబ్జెక్టులకు నిర్ణీత వ్యవధిలో సమాధానాలు గుర్తించే అవకాశం లభిస్తుంది. ఏ ఏరియాలో వెనుకబడ్డారో కూడా సులువుగా గుర్తించవచ్చు.

ప్రాక్టీస్ పేపర్లలో సమాధానాలు గుర్తించేందుకు ఏది ఉత్తమ మార్గం?

ప్రిలిమ్స్ సెల్ఫ్ టెస్ట్ కోసం ప్రశ్నపత్రం, ఓఆర్ఎం షీట్ హార్డ్ కాపీని తీసుకోవాలి. వాస్తవ ప్రిలిమ్స్ పరీక్ష రాసే సమయం మేరకు జవాబులు గుర్తించాలి. దీనివల్ల అభ్యర్థులు రియల్ ఎగ్జామ్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాయగలరు. మీరు రాస్తున్నది ప్రాక్టీస్ టెస్ట్‌గా కాకుండా, ని

రక్షణ సర్వీసుల్లో 344 ఆఫీసర్ ఉద్యోగాలు

యూపీఎస్సీ 'కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (II)' నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా ఇండియన్ మిలిటరీ, నేవల్, ఎయిర్‌ఫోర్స్, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీల్లో ఎంట్రీ కోర్సులకు ఎంపిక ఉంటుంది. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, పర్సనాలిటీ టెస్టులు కూడా నియామక ప్రక్రియలో భాగంగా ఉంటాయి. అవివాహితులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

పరీక్ష విధానం

- మిలిటరీ, నేవల్, ఎయిర్ ఫోర్స్ అకాడమీల్లో ప్రవేశానికి నిర్వహించే రాత పరీక్ష 300 మార్కులకు ఉంటుంది. ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మేథమెటిక్స్ నుంచి ఒక్కోదానిలో 100 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి పేపర్‌కూ రెండు గంటల సమయం ఇస్తారు.
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ ప్రవేశ పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జ్ అంశాలనుంచి ఒక్కోదానిలో 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో పేపర్‌కు సమయం రెండు గంటలు.
- ఎలిమెంటరీ మేథమెటిక్స్‌లో పదోతరగతి స్థాయి ప్రశ్నలు ఇస్తారు. మిగిలిన వాటిలో డిగ్రీ స్థాయి ప్రశ్నలు అడుగుతారు.
- ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. మేథ్స్, జీకే ప్రశ్నలను హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు.

ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ

- ఇందులో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో అర్హత సాధిస్తేనే రెండో దశకు అనుమతిస్తారు.
- మొదటి దశలో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ టెస్టులు, పిక్చర్ పర్‌సెప్షన్, డిస్క్రిప్షన్ టెస్టు ఉంటాయి. వీటి ఆధారంగా అభ్యర్థులను రెండో దశకు షార్ట్‌లిస్ట్ చేస్తారు. రెండో దశలో ఇంటర్వ్యూ, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్ టాస్క్, సైకాలజీ టెస్ట్‌లు ఉంటాయి.
- మిలిటరీ, నేవల్, ఎయిర్ ఫోర్స్ అకాడమీల్లో ఇంటర్వ్యూకి 300 మార్కులు; ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ ఇంటర్వ్యూకి 200 మార్కులు కేటాయించారు.
- వివరాలు joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఇండియన్ మిలిటరీ అకాడమీ, డెహ్రాడూన్

- ఇక్కడ 100 ఖాళీలు ఉన్నాయి. ఎన్‌సీసీ 'సీ' గ్రేడ్ సర్టిఫికెట్ ఉన్న ఆర్మీ అభ్యర్థులకు 13 ఖాళీలను కేటాయించారు.
- ఇందులో 151 (డీఈ) కోర్సు 2021 జూలై నుంచి ప్రారంభమవుతుంది.
- డిగ్రీ పూర్తిచేసిన పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమలా

- ఇక్కడ 26 ఖాళీలు ఉన్నాయి. ఎన్‌సీసీ 'సీ' సర్టిఫికెట్ ఉన్న నేవల్ వింగ్ అభ్యర్థులకు 6 ఖాళీలను కేటాయించారు.
- ఇందులో ఎగ్జిక్యూటివ్ (జనరల్ సర్వీస్) / హైడ్రో సంబంధిత కోర్సు 2021 జూలై నుంచి ప్రారంభమవుతుంది.
- ఇంజనీరింగ్ డిగ్రీ చేసిన పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్

- ఇక్కడ 32 ఖాళీలు ఉన్నాయి. ఎన్‌సీసీ - సీ సర్టిఫికెట్ ఉన్న ఎయిర్ వింగ్ అభ్యర్థులకు 3 ఖాళీలు కేటాయించారు.
- ఈ అకాడమీలో 210 (ప్రీ - ఫ్లయింగ్) కోర్సు 2021 జూలై నుంచి ప్రారంభమవుతుంది.
- ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్)తోపాటు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు లేదా ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై

- ఇక్కడ పురుషులకు 169, మహిళలకు 17 ఖాళీలు ఉన్నాయి.
- ఇందులో 114వ ఎస్ఎస్‌సీ (మెన్), 28వ ఎస్ఎస్‌సీ (విమెన్) నాన్ టెక్నికల్ కోర్సులు 2021 అక్టోబరు నుంచి ప్రారంభమవుతాయి.
- ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తుకు అర్హులు.

వయసు: మిలిటరీ, నేవల్ అకాడమీలకు 1997 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. ఎయిర్ ఫోర్స్ అకాడమీకి 2021 జూలై 1 నాటికి 20 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీకి 1996 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి.



ఎకనామిక్ సర్వీస్ ఎగ్జామ్ 2020

యూపీఎస్సీ ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ (ఐఈఎస్) ఎగ్జామినేషన్ - 2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నియామకాలతో పోల్చుకుంటే ఈసారి పోస్టుల సంఖ్య బాగా తగ్గింది. కేవలం 15 పోస్టులతోనే నోటిఫికేషన్ విడుదలైంది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచే అంశం.

ఈ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో జూనియర్ టైం స్కేల్ హోదాతో కెరీర్ ప్రారంభించే అవకాశం లభిస్తుంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాత పరీక్షలో నిర్దేశించిన విధంగా అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూకు పిలుస్తారు.

- **పరీక్ష విధానం:** రాత పరీక్ష మొత్తం 1000 మార్కులకు ఉంటుంది. ఇందులో ఆరు పేపర్లు ఉంటాయి. వాటిలో పేపర్-1 జనరల్ స్టడీస్, పేపర్-2 జనరల్ ఇంగ్లీష్. వీటిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. మిగిలిన 4 పేపర్లు (జనరల్ ఎకనామిక్స్‌లో 3 పేపర్లు, ఇండియన్ ఎకనామిక్స్ 1 పేపర్) డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటాయి. సమాధానాలను ఇంగ్లీష్‌లోనే రాయాల్సి ఉంటుంది. ప్రతి పేపర్‌కు సమయం 3 గంటలు.
- **అర్హత:** పీజీ (ఎకనామిక్స్ / అప్లయిడ్ ఎకనామిక్స్ / బిజినెస్ ఎకనామిక్స్ / ఎకనామెట్రిక్స్).
- **వయసు:** 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **రాత పరీక్షలు ప్రారంభం:** అక్టోబరు 16, 2020 నుంచి
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
- **దరఖాస్తుకు చివరి తేదీ:** 1 సెప్టెంబరు 2020
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

దిక్సూచి

ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ ఎగ్జామినేషన్

యూపీఎస్సీ ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ ఎగ్జామినేషన్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఎకనమిక్ అఫైర్స్ విభాగం పక్షాన ఈ ప్రకట జారీ అయింది. ఈ ఎగ్జామ్‌తో పదిహేను పోస్టులను భర్తీ చేయనున్నారు.

అభ్యర్థులు ఎకనామిక్స్/ అప్లయిడ్ ఎకనామిక్స్/ బిజినెస్ ఎకనామిక్స్/ ఎకనోమెట్రిక్స్‌లో అభ్యర్థులు పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. వయసు ఈ ఏడాది 1 నాటికి 21 -30 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.

రాత పరీక్ష, వైవావోస్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. రాత పరీక్షకు నిర్దేశించిన మార్కులు 1000. జనరల్ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ చెరి 100 మార్కులకు ఉంటాయి. జనరల్ ఎకనామిక్స్‌లో మూడు, ఇండియన్ ఎకనామిక్స్‌లో ఒకటి పేపర్లు ఉంటాయి. ఒక్కోటి 200 మార్కులకు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు కాలవ్యవధి మూడు గంటలు. వైవావోస్ 200 మార్కులకు ఉంటుంది. ఈ అయిదు పేపర్లు సంప్రదాయ పద్ధతిలో అంటే ఎస్సే తరహా ప్రశ్నలతోనే ఉంటాయి. సిలబస్‌ను నోటిఫికేషన్‌లో వివరంగా ఇచ్చారు.

- **పరీక్ష ఫీజు:** రూ.200. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, దివ్యాంగులను ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.
- **ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబర్ 1
- **వెబ్‌సైట్:** upsconline.nic.in

‘ఇన్నోవేషన్’లో ఎఐసిటిఇ - ఎంబిఎ

ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఎఐసిటిఇ) సరికొత్త పీజీడిఎం/ఎంబిఎ కోర్సును ఈ ఏడాది నుంచి పరిచయం చేస్తోంది. ఇన్నోవేషన్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ వెంచర్ డెవలప్‌మెంట్ (ఐఇవి)లో ఈ కోర్సును ఆఫర్ చేస్తోంది. ఇది పూర్తిగా అనేకానేక అవకాశాలను అభ్యర్థులకు కల్పించే కార్యచరణ ఉన్న ప్రోగ్రామ్. నాలుగు సెమిస్టర్లు - వివిధ మాడ్యూల్స్‌గా ఈ కోర్సును మలిచారు.

అర్హత - పరీక్ష విధానం

కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. దీనిలో ప్రవేశం కోసం ఎఐసిటిఇ ప్రత్యేకించి సెప్టెంబర్ 5న ఆన్‌లైన్ టెస్టును నిర్వహిస్తోంది. రెండు గంటల కాలవ్యవధి కలిగిన ఈ పరీక్షలో 150 మల్టిపుల్ ఛాయిస్ ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఉంటాయి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్/ బిజినెస్ మేథ్స్, అవేర్‌నెస్ ఆఫ్ బిజినెస్/ స్టార్టప్ అఫైర్స్, లాజికల్ రీజనింగ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్, రీడింగ్ కాంప్రహెన్షన్, సైకోమెట్రిక్ అసెస్‌మెంట్ నుంచి ప్రశ్నలు ఉంటాయి.

వెయిటేజ్ ఇలా..

సీటు ఎంపికలో ఈ టెస్టులో సాధించిన స్కోర్‌కు నలభై శాతం వెయిటేజ్ ఇస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్ఒపి, రికమెండేషన్ లెటర్‌కు పది శాతం, అనుభవం అలాగే సాధించిన విజయాలకు పది శాతం, ఇంటర్వ్యూకు నలభై శాతం వెయిటేజ్ ఇచ్చి మరీ నిగ్గతేలుస్తారు.

వరంగల్‌లోనూ కోర్సు

వరంగల్‌లోని ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ కోర్సును ఎంబిఎగా అందిస్తున్నారు. దీంతో పాటు దేశవ్యాప్తంగా పదిహేను యూనివర్సిటీ/కాలేజీలో దీన్నే ఎంబిఎ/ పీజీడిఎంగా అందిస్తున్నారు. ఒక్కో సంస్థలో 30 సీట్లు మొత్తం 450 సీట్లు మాత్రమే ఉన్నాయి.

సమాచారం

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
- **పరీక్ష ఫీజు:** రూ.500. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇబిసి, దివ్యాంగులకు మాత్రం రూ.250.
- **ఆన్‌లైన్ మాక్ టెస్ట్:** సెప్టెంబర్ 1, 2
- **ప్రొక్టర్డ్ ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబర్ 5
- **వెబ్‌సైట్:** www.aicte-india.org, www.mic.gov.in.
- **రిజిస్ట్రేషన్ లింక్:** http://cet.cbtexam.in
- **ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ:** https://www.srecwarangal.ac.in/

పిన్న వయస్కులతో పోటీపడ్డా

సివిల్స్ ర్యాంకర్స్ వాయిస్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లి మా స్వగ్రామం. నాన్న రాయమల్లు సింగరేణి ఉద్యోగి. అమ్మ పుష్ప గృహిణి. ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. ఎమ్మెస్సీ చేసి స్థిరపడ్డారు. నాకు భార్య సునీత, ఆరు, ఏడు తరగతులు చదువుతున్న ఇద్దరు పాపలు ఉన్నారు. ఇఇఇతో వరంగల్ పాలిటెక్నిక్‌లో డిప్లొమా చేసిన తరవాత ఉస్మానియా ఇంజనీరింగ్‌లో అదే బ్రాంచ్‌లో బీటెక్ చేశాను. ప్రస్తుతం బిహెచ్ఇఎల్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను.

అయిదో యత్నంలో సివిల్స్‌లో నాకు ఈ ర్యాంకు వచ్చింది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నా ఆప్షనల్ సబ్జెక్టు. మెంటార్‌గా ఎం.వి.రామారావుగారు బాగా సహాయం చేశారు. మనోజ్ సోనీ బోర్డు నన్ను ఇంటర్వ్యూ చేసింది. నా వర్క్ ఎక్స్‌పీరియెన్స్, ఆప్షనల్ సబ్జెక్టుపైనే నన్ను ఎక్కువగా అడిగారు. వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ, తెలంగాణలో అమలవుతున్న మిషన్ భగీరథపై కొన్ని ప్రశ్నలు అడిగారు.

2016లో ఇంటర్వ్యూలో పోయింది. అప్పట్లో 12 మార్కులు తక్కువ రావడంతో సెలెక్ట్ కాలేకపోయాను. 2018లో ఎస్సే సరిగ్గా రాయలేకపోయాను. ప్రజంటేషన్‌లో లోపం ఉందని గ్రహించిన నేను, మరింత కష్టపడ్డాను. ముఖ్యంగా మాక్ టెస్టులు చాలా ఎక్కువ రాసేవాడిని. వాటిని ఫ్యాకల్టీతో దిద్దించుకుని లోపాలను సవరించుకునే ప్రయత్నం చేసేవాడిని. అన్నింటికీ మించి వయస్సు మీరుతోంది. కొత్తగా రంగంలోకి వస్తున్నవారితో పోటీపడలేకపోతున్నాను అనే దిగులు ఒకటి ఉండేది. భార్య, పిల్లలు, హాయిగా ఉద్యోగం ఉంది కదా, ఎందుకొచ్చిన ఈ కష్టాలు అని మిత్రులు కూడా ఆటపట్టించేవారు. అయినప్పటికీ ఒకరకమైన పట్టుదల పెరిగింది. ఏదో ఒక సర్వీస్ సాధించిన తరవాతే విశ్రమించాలన్న కసి పెరిగింది. దాంతో లోపాలు అన్నీ సవరించుకుని ఈసారి ప్రయత్నం చేశాను. ఈ పర్యాయం ఏమీ రాకున్నా మరోసారి రాసేవాడినే తప్ప వదిలిపెట్టే వాడిని కాదు. లక్ష్యం ఉన్నతమైనప్పుడు కష్టపడితేనే సాధించగలం, మధ్యలో విడిచిపెడితే ఏమీ ఉండదు అనే భావించేవాడిని. మధ్యలో వదిలేస్తే లక్ష్యానికి అర్థం ఉండదనిపించేది. నిరాశకు లోనైనప్పుడు ఇదే నన్ను తట్టిలేపేది.

ర్యాంక్ 690 దరిపెల్లి రమేష్

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
14-8-2020

ఎడ్యు ట్రెండ్స్

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ).. కోవిడ్ నేపథ్యంలో.. కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఎస్ఈ తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు.. 2020-21 విద్యా సంవత్సరంలో.. ప్రతి తరగతిలోనూ.. 30 శాతం మేరకు సిలబస్‌ను కుదిస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే ఏడాది జరిగే వార్షిక పరీక్షల పరంగా విద్యార్థులపై ఒత్తిడిని నివారించేందుకు సిలబస్‌ను కుదించినట్లు సీబీఎస్ఈ వర్గాలు పేర్కొంటున్నాయి. తగ్గించిన సిలబస్‌తో విద్యార్థులపై ప్రస్తుతానికి ఒత్తిడి తగ్గినా.. భవిష్యత్తులో జేఈఈ, నీట్ వంటి పరీక్షల పరంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో... సీబీఎస్ఈ సిలబస్ కుదింపు నిర్ణయం.. దానివల్ల రానున్న కాలంలో విద్యార్థులపై ప్రభావం తదితర అంశాలపై విశ్లేషణ..

సీబీఎస్ఈ సిలబస్ కుదింపు..

విద్యార్థులపై ప్రభావం ఏ పాటి?!

- 9 నుంచి 12వ తరగతి వరకు 30 శాతం మేర సిలబస్ కుదింపు
- మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్‌లలో ముఖ్యమైన టాపిక్స్ తొలగింపు
- జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ రాసే విద్యార్థులు స్వీయ అవగాహనకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్న నిపుణులు

సీబీఎస్ఈ 9 నుంచి 12వ తరగతుల వరకు సిలబస్‌ను కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. తరగతులు, సబ్జెక్ట్‌ల వారీగా తగ్గించాల్సిన అంశాలను కూడా స్పష్టంగా పేర్కొంది. సీబీఎస్ఈ సిలబస్ కుదింపు.. ముఖ్యంగా మ్యాథమెటిక్స్, సైన్స్ సబ్జెక్ట్‌లలో ఆయా అంశాలను తగ్గించడం పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై కొంత ప్రతికూల ప్రభావం చూపే ఆస్కారముందనే వాదన వినిపిస్తోంది.

11, 12 తరగతులపై ప్రభావం

సిలబస్ కుదింపు కారణంగా ఎక్కువగా ప్రభావితమయ్యేది 11,12వ తరగతుల విద్యార్థులే. ఈ విద్యా సంవత్సరంలో(2020-21).. 12వ తరగతిలో అడుగుపెట్టే.. వచ్చే ఏడాది అంటే 2021లో జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై సిలబస్ కుదింపు ప్రభావం చూపనుంది. అలాగే ఈ ఏడాది 11వ తరగతిలో చేరే విద్యార్థులు.. 2022లో ప్రవేశ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. వీరిపైనా మారిన సిలబస్ ప్రభావం ఉంటుంది. దీనికి పరిష్కారంగా కుదించిన సిలబస్ మేరకు పోటీ పరీక్షల సిలబస్‌ను కూడా మార్చాల్సి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

మ్యాథ్స్, సైన్స్ సిలబస్

- సిలబస్ కుదిస్తే విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందనే మాట వాస్తవమైనప్పటికీ.. మ్యాథమెటిక్స్, సైన్స్ సబ్జెక్ట్‌ల(ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ) సిలబస్ కుదింపు..ప్రవేశ పరీక్షల పరంగా సన్నద్ధతకు ప్రతికూలంగా మారుతుందంటున్నారు. జేఈఈ- మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ ఎంట్రన్స్ టెస్టుల్లో 11,12 తరగతుల సిలబస్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సిలబస్ కుదింపుతో విద్యార్థులు ఆయా అంశాల్లో అకడమిక్‌గా అవగాహన పొందడం కష్టమవుతుంది. ఇది పోటీ పరీక్షల్లో వారి ప్రతిభపై ప్రభావం చూపుతుంది.
- ఇప్పుడు 11 తరగతిలో అడుగుపెట్టే విద్యార్థులు.. 12వ తరగతిలో ఆయా టాపిక్స్‌కు కొనసాగింపుగా ఉండే అంశాల విషయంలో సన్నద్ధత పొందలేరు. ప్రవేశ పరీక్షల్లో 12వ తరగతి టాపిక్స్‌కు వెయిటేజ్ కొంత ఎక్కువనే చెప్పొచ్చు. 12వ తరగతిలో తగ్గించిన సిలబస్ నుంచి ప్రవేశ పరీక్షల్లో ప్రశ్నలు అడిగితే.. వాటికి సమాధానాలు రాబట్టడం విద్యార్థులకు కష్టంగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

అనుసంధాన సమస్య

- సిలబస్ కుదింపుతో ఇంటర్ రిలేటెడ్ (అనుసంధాన) టాపిక్స్ ఉండే సబ్జెక్ట్‌ల విషయంలో మరింత సమస్య ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఉదాహరణకు ఫిజిక్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. ప్రతి టాపిక్‌కు తదుపరి యూనిట్‌లోని టాపిక్‌కు మధ్య అనుసంధానం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమికంగా.. కుదించిన సిలబస్‌లో సదరు టాపిక్‌పై పూర్తిస్థాయి అవగాహన లభించదు. పర్యవసానంగా దానికి అనుసంధానంగా ఉండే తదుపరి టాపిక్‌లోని అంశాలను అవగాహన చేసుకోవడం కష్టంగా మారుతుంది.
- ఉదాహరణకు బయాలజీని పరిగణనలోకి తీసుకుంటే.. ప్లాంట్ అనాటమీ, మార్ఫాలజీ వంటి టాపిక్స్‌ను కూడా కుదించారు. కానీ వీటికి ఎంట్రన్స్‌లలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది.
- మ్యాథమెటిక్స్ పరంగా చూస్తే.. ప్రాపర్టీస్ ఆఫ్ డిటర్మినెంట్స్‌లో సిలబస్‌ను కుదించారు. ఏ టాపిక్ అయినా వాటి ధర్మాల(ప్రాపర్టీస్)కు సంబంధించి పూర్తిస్థాయి అవగాహన ఉంటేనే.. ఎలాంటి ప్రశ్నలు ఎదురైనా సమాధానం రాయగలిగే సన్నద్ధత లభిస్తుంది.

ప్రవేశ పరీక్షల సిలబస్‌పై కసరత్తు!

సీబీఎస్ఈ సిలబస్‌ను కుదించడం, అవి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల ప్రదర్శనపై ప్రభావం చూపుతాయనే అభిప్రాయాల నేపథ్యంలో.. భవిష్యత్‌లో జేఈఈ-మెయిన్, అడ్వాన్స్‌డ్ నీట్ ఎంట్రన్స్ టెస్ట్‌ల ప్రశ్న పత్రాలను మారిన సిలబస్‌కు అనుగుణంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)..సబ్జెక్ట్ నిపుణుల కమిటీకి సీబీఎస్ఈ కొత్త సిలబస్‌ను అందించింది. ఎన్‌టీఏ వర్గాల సమాచారం ప్రకారం-సదరు సబ్జెక్ట్ నిపుణులు రివైజ్డ్ సిలబస్‌ను పరిశీలించి..దానికి అనుగుణంగా ఎంట్రన్స్ టెస్టుల సిలబస్ రూపకల్పనపై కసరత్తు చేస్తున్నారు. జేఈఈ-అడ్వాన్స్‌డ్ విషయంలోనూ ఐఐటీలకు సంబంధించి జాయింట్ అడ్మిషన్ బోర్డ్ కూడా ఇదే తరహా కసరత్తు ప్రారంభించింది.

స్వయం సన్నద్ధత

విద్యార్థులు మారిన సిలబస్‌కు అనుగుణంగా అకడమిక్‌గా ముందుకు సాగుతూనే.. పోటీ పరీక్షల్లో సిలబస్ పరంగా స్వయం సన్నద్ధత పొందేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని సబ్జెక్ట్ నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా రివైజ్డ్ సిలబస్‌ను పరిశీలించి.. అందులో కుదించిన అంశాలకు సంబంధించి నేర్చుకోవాల్సిన టాపిక్స్‌పై అధ్యాపకుల సలహాలతో అవగాహన పెంచుకోవాలంటున్నారు. ఇందుకోసం ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను అభ్యసించాలని పేర్కొంటున్నారు.

బేసిక్స్‌పై ప్రభావం

సీబీఎస్ఈ 9,10 తరగతుల్లోనూ అన్ని సబ్జెక్ట్‌లలో సిలబస్‌ను కుదించింది. దీనివల్ల ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించి బేసిక్స్‌పై అవగాహన పెంచుకునే విషయంలో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫలితంగా భవిష్యత్తులో సదరు సబ్జెక్ట్‌ల అడ్వాన్స్‌డ్ టాపిక్స్‌లో రాణించడం కష్టంగా మారుతుందని సబ్జెక్ట్ నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ ఏడాది సమస్య లేదు

సీబీఎస్ఈ సిలబస్ కుదింపు నేపథ్యంలో ఈ ఏడాది ఎంట్రన్స్‌లలో ఏమైనా మార్పులు ఉంటాయా? అనే సందేహాలను విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. అయితే 12వ తరగతి ఉత్తీర్ణత ఆధారంగా ఈ సంవత్సరం ప్రవేశ పరీక్షలు జరుగనున్నాయి. 2019-20 సంవత్సరానికి 12వ తరగతి తత్సమాన కోర్సులు పూర్తయ్యాయి. కాబట్టి ఈ ఏడాది ప్రవేశ పరీక్షలు గతేడాది మాదిరిగానే ఉంటాయని గుర్తించాలి.

తప్పనిసరి అనుకుంటే బోధించొచ్చు

సీబీఎస్ఈ సిలబస్‌ను రివైజ్ చేయడం, కుదించడం అనేది ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం. అయితే టీచర్లు ఏదైనా ఒక టాపిక్‌కు సంబంధించి రివైజ్డ్ సిలబస్ కంటే మరింత బోధన అవసరం అని భావిస్తే దానికి అనుగుణంగా బోధన సాగించొచ్చు. ఇందులో ఎలాంటి నిబంధనలు లేవు.

-వికాస్ అరోరా, రీజనల్ ఆఫీసర్, సీబీఎస్ఈ బెంగళూరు రీజియన్

స్వీయ ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం

సీబీఎస్ఈ సిలబస్‌ను కుదించినా.. విద్యార్థులు దానికే పరిమితం కాకుండా.. ఆయా చాప్టర్స్‌లో అన్ని అంశాల్లో పట్టు సాధించేందుకు స్వీయ ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకోసం ప్రత్యేక సమయం కేటాయించాలి. ఆన్‌లైన్ పోర్టల్స్, ఇతర మార్గాల ద్వారా అన్ని అంశాల్లోనూ అవగాహన పొందేందుకు కృషి చేయాలి. సిలబస్ తగ్గించడం వల్ల ప్రస్తుతం ఒత్తిడి తగ్గినా.. ఆ తర్వాత ఎంట్రన్స్ టెస్ట్‌ల విషయంలో ఒత్తిడికి గురయ్యే ఆస్కారముంది. - ఆర్.కేదారేశ్వర్, మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్ నిపుణులు

కెమిస్ట్రీలో మార్పులు.. సన్నద్ధత ఇలా

కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లో చాలా ముఖ్యమైన అంశాలను తగ్గించారు. ఎంతో కీలకంగా భావించే పి-బ్లాక్ మూలకాలను ఇందుకు ఉదాహరణగా పేర్కొనొచ్చు. ఇలాంటి టాపిక్స్ విషయంలో విద్యార్థులు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలతోపాటు ఇతర ప్రామాణిక పుస్తకాలను చదివి.. అవగాహన పెంచుకోవాలి.

- డి.కె.రూ, కెమిస్ట్రీ సబ్జెక్ట్ నిపుణులు

టెలిమెడిసిన్

అప్‌కమింగ్ కెరీర్

వైద్యసేవల రంగంలో టెలిమెడిసిన్ ఒక విప్లవం. కరోనా భౌతిక దూరాన్ని అనివార్యం చేయడంతో.. టెలిమెడిసిన్ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ప్రాథమిక చికిత్సలో ఇప్పుడు అనివార్యంగా మారింది. దాంతో టెలిమెడిసిన్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. అసలు టెలిమెడిసిన్ అంటే ఏమిటి.. టెలిమెడిసిన్‌లో రాణించేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాల గురించి తెలుసుకుందాం..

కరోనా తెచ్చిన మార్పు

టెలిమెడిసిన్ సేవలను కరోనాకు ముందు, కరోనాకు తర్వాత అని అని పేర్కొనవచ్చు. కరోనా మహమ్మారి కారణంగా పేషెంట్లు డాక్టర్‌ను నేరుగా సంప్రదించలేని పరిస్థితి. ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు హాస్పిటల్‌కు వెళ్లాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన దుస్థితి. ఇలాంటి సమస్యలకు పరిష్కారంగా నిలిచిన పద్ధతే టెలిమెడిసిన్. ఈ విధానంలో వ్యాధిగ్రస్తులు డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాక్టర్‌ను సంప్రదించవచ్చు. అవసరమైన సూచనలను అందుకోవచ్చు.

వైద్యం ఇలా

టెలిమెడిసిన్ విధానంలో వీడియో కాన్ఫరెన్సింగ్, రిమోట్ మానిటరింగ్, వైర్‌లెస్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ సంప్రదింపుల ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుతాయి. టెలిమెడిసిన్ సేవలకు డాక్టర్లు జూమ్ ఫర్ హెల్త్‌కేర్, వీసీ, గాట్ మీటింగ్, డాక్ట్‌ీ.మీ., సింపుల్ ప్రాక్టిస్ టెలిహెల్త్, రింగ్ సెంట్రల్ ఫర్ హెల్త్‌కేర్, హెచ్‌పీఏఏ వంటి కాంప్లియంట్ వీడియో కాన్ఫరెన్సింగ్ టూల్స్‌ను వినియోగిస్తున్నారు.

కొవిడ్-19 సమయం

కొవిడ్ -19 మొదలైనప్పటి నుంచి టెలిమెడిసిన్ సేవల్లో భారీ డిమాండ్ కనిపిస్తోంది. కరోనా కారణంగా డాక్టర్లు, పేషెంట్లు, పారామెడికల్ సిబ్బందిలో టెలిమెడిసిన్ వినియోగం పెరిగిందని నీతి ఆయోగ్ వెల్లడించింది. వ్యాక్సిన్ విస్తృత స్థాయిలో అందుబాటులోకి వచ్చే వరకు కరోనాపై ప్రజల్లో ఆందోళన తగ్గేలా కనిపించడం లేదు. ఒక వేళ వ్యాక్సిన్ వచ్చినప్పటికీ.. వైద్యరంగంలో సేవల పరంగా జరిగే జాప్యాన్ని అధిగమించేందుకు టెలిమెడిసిన్ పరిష్కారంగా కొనసాగనుంది.

వృద్ధి పెరుగుతోంది

కొవిడ్ ప్రారంభంకాకముందే టెలిమెడిసిన్ సేవల్లో వృద్ధి మొదలైంది. కరోనా రాకతో అది పదింతలైందని చెప్పొచ్చు. మార్కెట్ రీసెర్చ్ ఫ్యూచర్ రిపోర్ట్(ఎంఆర్ఎఫ్ఆర్) ప్రకారం- గ్లోబల్ టెలిహెల్త్ మార్కెట్ 22.74 శాతం మేర వృద్ధి చెందుతూ.. 2024 నాటికి 16,173.8 మిలియన్ డాలర్లకు చేరనుంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే.. ఈ అంచనా మరింత పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు.

ఈ సేవల

టెలిమెడిసిన్ ద్వారా ఎమర్జెన్సీ కాని దీర్ఘకాలిక వ్యాధులతోపాటు ఫ్లూ, ఇన్ఫెక్షన్లు, నొప్పులు, మానసిక ఆరోగ్య సమస్యలకు సంహాలు ఇవ్వడం, మందులను సూచించడం చేయొచ్చు. అంతేకాకుండా గైనకాలజీ, డయాబెటిక్స్ విభాగంలోనూ సేవలందించొచ్చు.

ప్రయోజనాలు

- టెలిమెడిసిన్‌తో వైద్య సేవల లభ్యత, అందుబాటు, ఖర్చు, వైద్య సేవల నాణ్యతల కోణంలో రోగులకు అనేక ప్రయోజనాలు ఉంటాయి.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు గంటల తరబడి ప్రయాణించి..వ్యయప్రయాసలకు ఓర్చి హాస్పిటల్‌కు రావాల్సిన అవసరం ఉండదు. ఉన్నచోటు నుంచే వైద్యసేవలు పొందవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాస్పిటల్స్ టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్టు డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు అందించగలుగుతాయి.
- కరోనా సమయంలో పీపీఈ కిట్లు, గ్లౌజ్‌లు, శానిటైజర్ల వినియోగాన్ని తగ్గించవచ్చు.
- హాస్పిటల్స్‌తోపాటు జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల సందర్శనను నివారించొచ్చు.

కెరీర్

ప్రస్తుతం టెలిమెడిసిన్ కెరీర్‌కి మంచి స్కోప్ ఉంది. వాస్తవానికి టెలిమెడిసిన్, సంప్రదాయ ప్రాక్టీస్‌ల మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదు. టెలిమెడిసిన్‌కు కావాల్సిందల్లా ప్రాథమిక సాంకేతికతపై అవగాహన, వర్చువల్‌గా పేషెంట్స్‌తో సంభాషించగలిగే సామర్థ్యాలు మాత్రమే. టెలిమెడిసిన్‌లో హెల్త్‌కేర్ సిస్టమ్స్, ప్రాక్టీసింగ్ పద్ధతులు, నర్సింగ్ సేవలు, సాంకేతికతలు ప్రధాన భూమిక పోషిస్తాయి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్నవారు టెలిమెడిసన్ ద్వారా ఉపాధి పొందొచ్చు. ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డులు, ఏఐ డయాగ్నోసిస్, సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానితమైన మెడికల్ స్ట్రీమింగ్ పరికరాల ద్వారా టెలిమెడిసిన్ ప్రొవైడర్లు రోగ నిర్ధారణ, చికిత్సల్లో నాణ్యమైన సేవలు అందిస్తున్నారు. ఈ దిశగా అర్హులైన వారికి ప్లానింగ్, డిజైనింగ్, కోఆర్డినేటింగ్ విభాగాల్లో ప్రోగ్రామింగ్ మేనేజర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తదితర ఉద్యోగాలు లభిస్తాయి.

విద్య ఉద్యోగ సమాచారం

ఏఐఐఎస్‌హెచ్, మైసూర్‌లో ఖాళీలు

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని అటానమస్ సంస్థ మైసూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 06
- పోస్టుల వివరాలు: లాంగ్వేజ్ పాథాలజీ లెక్చరర్ -01, ఆడియాలజీ లెక్చరర్ -03, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్-02.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్ట్‌ల్లో బీఎస్సీ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, స్కిల్ టెస్ట్, రాతపరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 17.08.2020
- వెబ్‌సైట్: https://aiishmysore.in/en/

సీడీఎఫ్‌డీ,హైదరాబాద్‌లో పోస్టులు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఎఫ్‌డీ)... ఒప్పంద పాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 04
- పోస్టుల వివరాలు: మేనేజర్-02, ప్రాజెక్టు కోఆర్డినేటర్-01, టెక్నికల్ అసోసియేట్-01.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్ట్‌ల్లో బీఎస్సీ/ఎంఎస్సీ, ఎంకామ్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 04.09.2020
- వెబ్‌సైట్: http://www.cdfd.org.in/

డీఆర్‌డీవో-ఐటీఆర్‌లో పోస్టులు

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన డీఆర్‌డీవో- ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్(ఐటీఆర్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 04
- పోస్టుల వివరాలు: జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్)-03, రీసెర్చ్ అసోసియేట్-01.-అర్హత: సంబంధిత సబ్జెక్ట్‌ల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, గేట్ స్కోర్ ఉండాలి.
- వయసు: 28 ఏళ్లకు మించరాదు.
- ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఈమెయిల్: hrd@itr.drdo.in
- దరఖాస్తులకు చివరి తేది: 04.09.2020
- వెబ్‌సైట్: https://www.drdo.gov.in/

ఐఐటీ,ఖరగ్‌పూర్‌లో ఖాళీలు

ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 12
- పోస్టుల వివరాలు: డిప్యూటీ చీఫ్ సిస్టమ్ మేనేజర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ రిజిస్ట్రార్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సీనియర్ నెట్‌వర్క్ ఇంజనీర్,సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ గ్రేడ్-2, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/సీనియర్ ఆర్కిటెక్ట్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/సిస్టమ్ ఇంజనీర్/నెట్‌వర్క్ ఇంజనీర్, కౌన్సెలర్.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్ట్‌ల్లో బీఈ/బీటెక్/ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 21.09.2020
- దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది: 30.09.2020
- వెబ్‌సైట్: http://www.iitkgp.ac.in/

అప్రెంటిస్

హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్),

హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్)కు చెందిన తాలోజా కాపర్ ప్రాజెక్టులో అప్రెంటీస్ ఖాళీల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 08(ఫిట్టర్-04, టర్నర్-01, ఎలక్ట్రీషియన్-03)
- అర్హతలు: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత ట్రేడులో ఐటీఐ పాసయ్యుండాలి.
- వయోపరిమితి: 2020 ఆగస్ట్ 1 నాటికి 25 ఏళ్ల ఉండాలి. ఎస్సీ/ఎస్టీకి 5 ఏళ్లు, ఓబీసీకి 3 ఏళ్లు, వికలాంగ అభ్యర్థులకు 10 ఏళ్ల వయస్సు సడలింపు ఉంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును నింపిన తర్వాత అర్హతకు సంబంధించి సర్టిఫికేట్‌ల జిరాక్స్ కాపీలను, దరఖాస్తును డిప్యూటీ మేనేజర్(హెచ్ఆర్), తలోజా కాపర్ ప్రాజెక్టు, ఈ33-36, ఎంఐడీసీ, తలోజా-410208 అడ్రస్‌కు పోస్ట్ చేయాలి.
- ఎంపిక విధానం: రాతపరీక్ష ద్వారా ఎంపికచేస్తారు.
- దరఖాస్తుకు చివరి తేది: 07.09.2020
- శిక్షణా కాలం: ఒక సంవత్సరం
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.hindustancopper.com

వెల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా

డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా.. ఇంటర్న్‌షిప్ ఖాళీల భర్తీకిఅర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీల సంఖ్య : 09
- వయో పరిమితి: అభ్యర్థులకు 2020 ఆగస్ట్ 24 నాటికి 28 ఏళ్ల మించకూడదు.
- అర్హతలు:
- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 60 శాతం మార్కులతో ఏదైనా సబ్జెక్టులో పీజీ చేసి ఉండాలి. ✦ ఇంగ్లిష్‌లో రాయడం, భావవ్యక్తీకరణ నైపుణాలు కలిగి ఉండాలి.
- అభ్యర్థులు సహజ, సాంస్కృతిక వారసత్వం గురించి అవగాహన కలిగి ఉండాలి.
- ఎంఎస్ ఆఫీస్‌లో ప్రావీణ్యం ఉండాలి.
- స్టయిపండ్ : నెలకు రూ.8000;
- శిక్షణా కాలం: 6 నెలలు
- దరఖాస్తుకు చివరి తేది: 24.08.2020
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఈమెయిల్ : Contactc2cindia@wii.gov.in
- వెబ్‌సైట్: https://wii.gov.in/

అడ్మిషన్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లొమా కోర్సు

భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ పరిధిలోని నాగ్‌పూర్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌పీటీఐ) ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో పీజీ డిప్లొమా కోర్సును అందిస్తోంది. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- కోర్సు: ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు
- మొత్తం సీట్ల సంఖ్య : 60
- అర్హతలు: బీఈ/బీటెక్ లేదా ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ పవర్ ఇంజనీరింగ్ పాసయ్యుండాలి.
- ఎంపిక విధానం: బీఈ/బీటెక్‌లో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు.
- దరఖాస్తు విధానం: వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారంను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలన్నీ నింపి 'ఎన్‌పీటీఐ, నాగ్‌పూర్' పేరుమీదుగా రూ.500ల డీడీని తీసుకొని ప్రిన్సిపల్ డైరెక్టర్, ఎన్‌పీటీఐ, నాగ్‌పూర్ అడ్రస్‌కు పోస్ట్ ద్వారా పంపించాలి.
- దరఖాస్తుకు చివరి తేది: 30.08.2020
- వెబ్‌సైట్: www.nptinagpur.com, www.npti.gov.in

ఉద్యోగాలు

శ్రీ సిటీ ఐఐఐటీలో ఖాళీలు

చిత్తూరు శ్రీ సిటీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒప్పంద ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

- ఖాళీలు: **3**
- ఉద్యోగాలు: టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ మేనేజర్, ప్రాజెక్ట్ మేనేజర్ / సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్, రిజిస్ట్రార్.
- అర్హత: ఇంక్యుబేటర్ మేనేజర్‌కు ఇంజనీరింగ్ డిగ్రీతోపాటు ఎంబీఏ పూర్తిచేసి ఉండాలి. కనీసం రెండ్నే అనుభవం తప్పనిసరి. సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్‌కు సివిల్ ఇంజనీరింగులో పీజీ ఉత్తీర్ణతతోపాటు కనీసం పదేళ్ల అనుభవం ఉండాలి. రిజిస్ట్రార్‌కు 50 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా లేదా అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో 15 ఏళ్ల అనుభవం ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- ఎంపిక: రాత పరీక్ష / స్కిల్ టెస్టు / ఇంటర్వ్యూ ద్వారా
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
- వెబ్‌సైట్: www.iiits.ac.in

ప్రాజెక్ట్ ఇంజనీర్లు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) ప్రాజెక్ట్ ఇంజనీర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **60**
- అర్హత: ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్, టెలీ కమ్యూనికేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెడికల్ ఎలక్ట్రానిక్స్, మెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. రెండేళ్ల అనుభవం తప్పనిసరి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, అనుభవం ఆధారంగా.
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
- వెబ్‌సైట్: www.bel-india.in

దిక్సూచి



వివిధ సంస్థల్లో

220 కొలువులు

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఉన్న ఏరియా ఆఫీసులు, వ్యవసాయ క్షేత్రాల్లో అవసరమైన ఉద్యోగుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. పలు విభాగాల్లో మొత్తం 220 ఖాళీలు ఉన్నాయి. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా నియామకాలు చేపడతారు.

ఖాళీల వివరాలు

- లీగల్ అసిస్టెంట్లు 3; మేనేజ్‌మెంట్ ట్రైనీలు (ప్రొడక్షన్ 16, హార్టీకల్చర్ 1, మార్కెటింగ్ 7, హ్యూమన్ రిసోర్స్ 2, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ 4, సివిల్ ఇంజనీరింగ్ 1, క్వాలిటీ కంట్రోల్ 2, మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ 3); సీనియర్ ట్రైనీ (అగ్రికల్చర్ 29, ప్లాంట్ ప్రొడక్షన్ 3, హార్టీకల్చర్ 1, మార్కెటింగ్ 10, హ్యూమన్ రిసోర్స్ 5, లాజిస్టిక్స్ 5, క్వాలిటీ కంట్రోల్ 1, అకౌంట్స్ 5); డిప్లొమా ట్రైనీ (అగ్రికల్చర్ 4, ఎలక్ట్రికల్ 3); ట్రైనీ (అగ్రికల్చర్ 18, మార్కెటింగ్ 17, హ్యూమన్ రిసోర్స్ 8, అగ్రి స్టోర్స్ 6, పర్చేజ్ 2, టెక్నీషియన్ 27, స్టోర్స్ ఇంజనీరింగ్ 9, స్టెనోగ్రాఫర్ 13, క్వాలిటీ కంట్రోల్ 3, డేటా ఎంట్రీ ఆపరేటర్ 3, అకౌంట్స్ 6); ట్రైనీమేట్ (అగ్రికల్చర్) 3.

ఎంపిక విధానం

- మేనేజ్‌మెంట్ ట్రైనీలకు రాత పరీక్ష ఉంటుంది. ఇందులో వచ్చిన మార్కుల ఆధారంగా ఇంటర్వ్యూకి పిలుస్తారు. రాత పరీక్షకు 70 శాతం, ఇంటర్వ్యూకి 30 శాతం వెయిటేజీ ఇస్తారు.
- మిగిలిన ఉద్యోగాలకు రాత పరీక్ష ఆధారంగా పోస్టింగ్ ఇస్తారు. స్టెనోగ్రాఫర్, హెచ్‌ఆర్ ఉద్యోగాలకు స్కిల్ టెస్ట్ కూడా ఉంటుంది.

వేతనం

- లీగల్ అసిస్టెంట్లకు రూ.22,000 మూలవేతనం ఇస్తారు. మేనేజ్‌మెంట్ ట్రైనీలకు రూ.47,480; సీనియర్ / డిప్లొమా ట్రైనీలకు రూ.26,114; ట్రైనీలకు రూ.20,179; ట్రైనీమేట్స్‌లకు రూ.19,586 కన్సాలిడేటెడ్ స్టయిపెండ్ ఉంటుంది.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు కింద రూ.500. రిజర్వుడ్ వర్గాలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
- వెబ్‌సైట్: www.indiaseeds.com

విద్యార్హతలు, వయసు

- లీగల్ అసిస్టెంట్లకు లా డిగ్రీతోపాటు ఏడాది అనుభవం, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం.
- మేనేజ్‌మెంట్ ట్రైనీలకు సంబంధిత విభాగంలో డిగ్రీ / ఇంజనీరింగ్ డిగ్రీ / పీజీ ఉండాలి. 60 శాతం మార్కులు తప్పనిసరి.
- సీనియర్ ట్రైనీలకు ఆయా విభాగాల్లో 55 శాతం మార్కులతో ఎంఎస్సీ ఉండాలి. మార్కెటింగ్, హెచ్‌ఆర్, లాజిస్టిక్స్, అకౌంట్స్ విభాగాలకు ఎంబీఏ అవసరం.
- డిప్లొమా ట్రైనీలకు సంబంధిత డిప్లొమా కోర్సు పూర్తిచేసి ఉండాలి. ట్రైనీలకు బీఎస్సీ (అగ్రికల్చర్) ఉత్తీర్ణులై ఉండాలి. టెక్నీషియన్ విభాగానికి మాత్రం సంబంధిత ట్రేడ్‌లో 60 శాతం మార్కులతో ఐటీఐ కోర్సు పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు బీసీఏ, అకౌంటెంట్లకు బీకాం అవసరం. ట్రైనీమేట్‌కు ఇంటర్ (బైపీసీ) ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** ఆగస్టు 4 నాటికి లీగల్ అసిస్టెంట్లకు 30 ఏళ్లు, మేనేజ్‌మెంట్ / సీనియర్ / డిప్లొమా ట్రైనీలకు 27 ఏళ్లు, ట్రైనీ మేట్లకు 25 ఏళ్లు మించకూడదు. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు వర్తిస్తుంది.

ignou THE PEOPLE'S UNIVERSITY

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్

ఇగ్నో సర్టిఫికెట్ కోర్సు

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) వచ్చే సెషన్ నుంచి 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్'లో సర్టిఫికెట్ కోర్సును ఆఫర్ చేస్తోంది. ఘన రూపంలో ఉండే చెత్తతో పర్యావరణానికి ముఖ్యంగా మానవుల ఆరోగ్యానికి ఎలా ముప్పువాటిల్లుతోందో తెలియజేయడమే ఈ కోర్సు ఉద్దేశం. ఆగస్టు 16లోపు దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://ignouadmission.samarth.edu.in/

T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.

16న టైమ్ 'బ్యాంక్' స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రముఖ కోచింగ్ సంస్థ టైమ్ ఈ నెల 16న బ్యాంకింగ్ పరీక్షార్థులకు టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఆ రోజు ఉదయం 10 గంటలకు తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటివద్దే కూర్చుని అభ్యర్థులు ఈ టెస్ట్ రాయవచ్చు. ఈ టెస్ట్‌లో టాపర్‌కు కోచింగ్ ఫీజులో వంద శాతం మినహాయింపు ఉంటుంది. ఈ నెల 10లోపు చేరిన అభ్యర్థులకు ఇది వర్తించదు. **రిజిస్ట్రేషన్:** https://www.time4education.com/local/articlecms/page.php?id=4211

మహీంద్రా ఎకోలే

ఫస్ట్ కౌన్సెలింగ్‌కు రేపే ఆఖరు

హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఎకోలె సెంట్రలె స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎంఇసి)లో బీటెక్‌లో ప్రవేశానికి సంబంధించి మొదటి విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తుకు ఆఖరు తేదీ ఆగస్టు 15. కొవిడ్ నేపథ్యంలో కోర్సులో ప్రవేశానికి ఉద్దేశించిన నిబంధనల్లో మార్పు చేశారు. మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో 80 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులు లేదా జెఇఇ మెయిన్స్‌లో అర్హత అంటే 2020 అడ్వాన్స్‌డ్ రాసేందుకు క్వాలిఫై అయిన లేదా వాలిడ్ ఎస్ఎటి సబ్జెక్టు స్కోర్/ ఎస్ఎటి స్కోర్/ ఎసిటి స్కోర్ కలిగి ఉన్న విద్యార్థులు కౌన్సెలింగ్‌కు అర్హులు. ఏడు అకడమిక్ డిసిప్లిన్‌లో కలిపి మొత్తం 400 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

రిజిస్ట్రేషన్: www.mechyd.ac.in

దిక్సూచి

సరి కొత్తగా గేట్ 2021

హ్యుమానిటీస్‌కూ విస్తరణ

ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ విభాగాల్లో పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నిర్వహించే 'గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (గేట్) 2021' ప్రకటన వెలువడింది. కొత్తవాటితో కలిపి 27 సబ్జెక్టు పేపర్లు ఉంటాయి. ఈ పరీక్షను ఐఐటీ బాంబే నిర్వహిస్తోంది. ఈ పరీక్షలో సాధించిన స్కోరు ద్వారా నేరుగా డాక్టోరల్ ప్రోగ్రామ్స్‌లో కూడా చేరవచ్చు. ఈ స్కోరుకి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. గేట్ 2021లో సిలబస్ సహా పరీక్ష విధానంలో అనేక మార్పులు చేశారు.

మరిన్ని సబ్జెక్టులకు

- ఇంజనీరింగ్ విభాగాలు సహా లైఫ్ సైన్సెస్, మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, ఎకాలజీ అండ్ ఎవల్యూషన్, జియాలజీ అండ్ జియో ఫిజిక్స్ తదితర సబ్జెక్టుల్లో గేట్ ఎగ్జామ్ ఉంటుంది.
- ఈ ఏడాది నుంచి ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(ఇఎస్), హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(హెచ్ఎస్) (ఎకనామిక్స్, ఇంగ్లీష్, లింగ్విస్టిక్స్, ఫిలాసఫీ, సైకాలజీ, సోషియాలజీ) పేపర్లను ప్రవేశపెట్టారు.
- అభ్యర్థులు రెండు పేపర్లు రాయవచ్చు.

పరీక్ష విధానంలో మార్పులు

- ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. పరీక్ష సమయం 3 గంటలు. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, న్యూమరికల్ ఆన్సర్ ప్రశ్నలతోపాటు ఈసారి నుంచి మల్టిపుల్ సెలెక్ట్ టైప్ ప్రశ్నలు కూడా ఇవ్వనున్నారు. పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. మొత్తం 65 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నల సంఖ్యలో కూడా మార్పులు చేశారు. జనరల్ ఆప్టిట్యూడ్ నుంచి 10 ప్రశ్నలు(15 మార్కులు), ఎంచుకొన్న సబ్జెక్టు నుంచి 55 ప్రశ్నలు(85 మార్కులు) ఇస్తారు.

అర్హతలు

- ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, ఫార్మసీ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసినవారు అర్హులు.
- సైన్స్, కామర్స్, ఆర్ట్స్ విభాగాల్లో మూడేళ్ల డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఇంటర్ / డిప్లొమా తరవాత ఇంటిగ్రేటెడ్ ఎంఈ / ఎంటెక్ ప్రోగ్రాములు, డ్యూయెల్ డిగ్రీ చేస్తున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు.
- ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ, ఇంటిగ్రేటెడ్ బీఎస్ - ఎంఎస్, బీఎస్సీ (రీసెర్చ్) / బీఎస్, పోస్ట్ బేసిక్ ఎంఈ / ఎంటెక్ చదువుతున్నవారు కూడా రాయవచ్చు. ఎంబీబీఎస్, ఇంటర్ తరవాత ఆరేళ్ల డీఫార్మసీ కోర్సులు పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- ఆర్ట్స్, సైన్స్, మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాలకు సంబంధించి ఎమ్మెస్సీ / ఎమ్మే / ఎంసిఎ ఉత్తీర్ణులు అర్హులు.
- ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. కోర్సును అనుసరించి అవి పూర్తికాకపోయినా గేట్ రాసే వీలుంది. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఉద్యోగావకాశాలు

గేట్ స్కోరుతో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి సంస్థలు ఏటా వందల సంఖ్యలో ట్రైనీ ఇంజనీర్ల నియామకాలు చేపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సీనియర్ ఫీల్డు ఆఫీసర్లు, క్యాబినెట్ సెక్రటేరియెట్‌లో సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ల భర్తీ కూడా గేట్ స్కోరు ఆధారంగానే ఉంటుంది.

సమాచారం

- **దరఖాస్తు ప్రారంభం:** సెప్టెంబరు 14
- **చివరి తేదీ:** సెప్టెంబరు 30
- **గేట్ 2021 పరీక్ష తేదీలు:** 2021 ఫిబ్రవరి 5, 6, 7, 12, 13, 14
- **ఫలితాల విడుదల:** 2021 మార్చి 22
- **వెబ్‌సైట్:** http://gate.iitb.ac.in/

ఉద్యోగాలు

సింహపురి యూనివర్సిటీ

నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ ఒప్పంద ప్రాతిపదికన సివిల్ ఇంజనీర్ (కన్సల్టెంట్) నియామకానికి విశ్రాంత సివిల్ ఇంజనీర్ల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఆసక్తిగలవారు రెండు పాస్‌పోర్టు సైజు కలర్ ఫోటోలు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరు కావాలి.

- ఒప్పంద వ్యవధి: ఏడాది
- వయసు: 65 ఏళ్లు మించకూడదు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 18
- వేదిక: అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఎస్‌పిఎస్‌ఆర్ భవనం
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17

వెబ్‌సైట్: simhapuriuniv.ac.in

ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్లు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ✦ ఖాళీలు: 24

- ఉద్యోగాలు: టెక్నికల్ ఆఫీసర్లు, సైంటిఫిక్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఆర్టిజన్.
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ, ఇంజనీరింగ్ డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ ఇంటర్వ్యూకి ఆఖరు తేదీ: ఆగస్టు 18

వెబ్‌సైట్: careers.ecil.co.in

సెయిల్‌లో డాక్టర్లు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) బొకారో స్టీల్ ప్లాంట్‌లోని జనరల్ ఆసుపత్రి కోసం ఒప్పంద ప్రాతిపదికన వైద్యుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. ✦ ఖాళీలు: 21

- ఉద్యోగాలు: సూపర్ స్పెషలిస్టులు 5, స్పెషలిస్టులు 6, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 10
- విభాగాలు: యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, న్యూరాలజీ, కార్డియాలజీ, ఎండోక్రైనాలజీ, ఆర్థోపీడిక్స్, మెడిసిన్, రేడియాలజీ, సర్జరీ
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి డీఎం, ఎంసీహెచ్, పీజీ, ఎంబీబీఎస్ పూర్తిచేసి ఉండాలి
- ఇంటర్వ్యూ: ఆగస్టు 19

వెబ్‌సైట్: www.sailcareers.com

కరోనా అనంతర దిక్సూచి సామర్థ్యాలు ఇవే!

ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలపై కరోనా ప్రభావం ఎక్కువగా ఉంది. దాదాపు అన్ని దేశాల్లో నిరుద్యోగుల శాతం పెరిగింది. కొత్త ఉద్యోగాలు లేకపోగా, ఉన్నవాటిలోనూ కోతలు తప్పడం లేదు. మరోవైపు భవిష్యత్తు ఉద్యోగాల స్వభావంలో చాలా మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడున్న అర్హతలు, సామర్థ్యాలు చాలావరకు ఉపయోగపడవని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొవిడ్ అనంతర పరిస్థితుల్లో ఉద్యోగం సాధించాలంటే అభ్యర్థులు కొన్ని ప్రత్యేక సామర్థ్యాలు పెంపొందించుకోవాల్సిందే!

పెర్‌ఫ్యూమ్... శానిటైజర్

కరోనా నేపథ్యంలో అనేక కంపెనీలు పరిస్థితులకు తగ్గట్టు తమ ఉత్పత్తులను, సేవలను మార్చుకున్నాయి. రేసింగ్ కార్లను తయారుచేసే మెర్సిడెస్ కంపెనీ శ్వాసతీసుకొనే పరికరాలను తయారుచేయడం ప్రారంభించింది. సువాసనలు వెదజల్లే పెర్‌ఫ్యూమ్‌లు తయారుచేసే బహుళజాతి కంపెనీలు శానిటైజర్లు తయారుచేస్తున్నాయి. ఖరీదైన సూట్‌లు తయారుచేసే కంపెనీలు మాస్క్‌లను కూడా ఉత్పత్తి చేస్తున్నాయి. సేవలందించే విధానంలో కూడా మార్పులు వచ్చాయి. సంక్షోభంలో నిలదొక్కుకోవాలంటే పరిస్థితులకు అనుగుణంగా సృజనాత్మకత, నవ్యత్వం చూపించాల్సి ఉంటుందనడానికి ఇదే నిదర్శనం. భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించాలన్నా సృజనాత్మకతకు, నూతన ఆలోచనలకు పదునుపెట్టడం తప్పనిసరి.

డేటా విశ్లేషణకు డిమాండ్

భవిష్యత్తులో కరోనా లాంటి అవరోధాలను ఎదుర్కోవడానికి కంపెనీలకు డేటా చాలా ఉపయోగపడుతుంది. మారుతున్న ప్రజల అవసరాలను గుర్తించి దానికి తగ్గట్టు వ్యాపారంలో మార్పులు చేసుకోవాలంటే డేటాను సరిగా విశ్లేషించగలగాలి. డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దాన్ని సరిగా అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, తద్వారా నూతన వ్యాపార అవకాశాలను సృష్టించగల అభ్యర్థులు కంపెనీలకు తక్షణ అవసరం. మంచి డేటా ఎనలిటిక్స్ సామర్థ్యాలు ఉన్నవారికి గతంలో కంటే సమీప భవిష్యత్తులో అద్భుతమైన అవకాశాలు వస్తాయని నిపుణుల అంచనా.

విమర్శనాత్మక దృష్టి

క్రిటికల్ థింకింగ్ అవసరాన్ని కూడా కరోనా కళ్లకు కట్టింది. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు, అధ్యయనాలను నియంత్రించడానికి ప్రభుత్వాలు కూడా తంటాలుపడుతున్నాయి. తప్పుడు సమాచారాన్ని నమ్మి కంపెనీలు నిర్ణయాలు తీసుకొంటే వినియోగదారుల్లో నమ్మకం పోతుంది. అందుకే కుప్పలుతెప్పలుగా అందుబాటులో ఉండే సమాచారాన్ని విమర్శనాత్మక దృష్టితో పరిశీలించి, నిగ్గుదేల్చగల నిపుణుల అవసరాన్ని కంపెనీలు కూడా గుర్తిస్తున్నాయి. అభ్యర్థులు క్రిటికల్ థింకింగ్ సామర్థ్యాలు పెంపొందించుకోవడం ద్వారా ఈ అవకాశాలను అందుకోవచ్చు.

టెక్నాలజీపై పట్టు

కరోనా ప్రభావం తగ్గిన తర్వాత ఉద్యోగాల పరిస్థితి మళ్లీ పూర్వపు స్థితికి వస్తుందనే గ్యారంటీ లేదు. కంపెనీల వ్యాపార స్వభావంలో చాలా మార్పులు రావచ్చు. వీటికి అనుగుణంగా అభ్యర్థులు కొత్త సామర్థ్యాలను పెంపొందించుకోవాలి. ముఖ్యంగా టెక్నాలజీపై పట్టు సాధించాలి. కరోనా అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కంపెనీలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వర్చువల్ అండ్ ఆగ్మెంటెడ్ రియాలిటీ, రోబోటిక్స్ టెక్నాలజీతో భవిష్యత్తు సవాళ్లకు సిద్ధమవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని సీఈఓ నుంచి ఆఫీస్ బాయ్ వరకు.. హోదాతో సంబంధం లేకుండా టెక్నాలజీ వాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

కొత్త సవాళ్లు

కరోనా నేపథ్యంలో టీమ్‌లను నడిపించే నాయకులకు అనేక కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి పెరగడం, వర్క్ ప్లేస్‌లు ఎక్కడెక్కడో ఉండటం, మరోవైపు ఉద్యోగాల్లో అనిశ్చితి, భవిష్యత్తు పట్ల ఆందోళనలు ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. పని సాఫీగా జరగాలంటే ఉద్యోగులతో ఎమోషనల్‌గా కనెక్ట్ కావడం కీలకంగా మారింది. భౌతిక దూరం, టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడాల్సి రావడం, అంతర్గతంగా వర్క్‌ఫోర్స్ మార్పులు చేర్పులు మరికొంత కాలం కొనసాగేవే. వీటన్నిటిని సమర్థంగా చేయగల నాయకులు కంపెనీలకు ప్రస్తుతం అవసరం. అభ్యర్థులు ఈ దిశగా సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించాలి.

దిక్సూచి

కానిస్టేబుల్ కొలువులు

ఢిల్లీ పోలీస్ విభాగంలో 5846 పోస్టులు

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) ఉద్యోగార్థుల కోసం భారీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఢిల్లీ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ (ఎగ్జిక్యూటివ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 5846 పోస్టులు ఉన్నాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ టెస్టుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మహిళ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీల వివరాలు

ఎగ్జిక్యూటివ్ కానిస్టేబుల్(పురుష) 3433, మహిళలు 1944, ఎక్స్ సర్వీస్‌మన్(పురుష) 226, ఎక్స్ సర్వీస్‌మన్ కమాండో 243.

అర్హత

ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజికల్ టెస్టులు నిర్వహించే సమయానికి లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. 2020 జూలై 1 నాటికి 18 నుంచి 25 ఏళ్లలోపు వయసు ఉన్నవారు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

నియామక ప్రక్రియ

ఇందులో భాగంగా ముందుగా కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహిస్తారు. అందులో ప్రతిభ చూపినవారికి ఫిజికల్ ఎండ్యూరెన్స్ అండ్ మెజర్‌మెంట్స్ టెస్టులు చేపడతారు. అందులోనూ అర్హత సాధించినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఎన్‌సిసి సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఎన్‌సిసి-సి ఉంటే 5, బి ఉన్నవారికి 3, ఎ ఉంటే 2 మార్కులు కలుపుతారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** సెప్టెంబరు 7
- **ఫీజు:** రూ.100, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఇచ్చారు.
- **ఆన్‌లైన్ పరీక్షలు:** నవంబరు 27 నుంచి డిసెంబరు 14 వరకు
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

ఫిజికల్ టెస్టులు

పురుష అభ్యర్థులు

- 170 సెం.మీ. ఎత్తు ఉండాలి.
- ఛాతీ కనీసం 81 సెం.మీ. ఉండాలి. ఊపిరి పీల్చినప్పుడు 85 సెం.మీ.కి విస్తరించాలి.
- 1.6 కి.మీ. దూరాన్ని 6 నిమిషాల్లో చేరుకోవాలి.
- 14 అడుగుల లాంగ్ జంప్
- 3.9 అడుగుల ఎత్తు హైజంప్

మహిళా అభ్యర్థులు

- 157 సెం.మీ ఎత్తు ఉండాలి.
- 1.6 కి.మీ. దూరాన్ని 8 నిమిషాల్లో చేరుకోవాలి.
- 10 అడుగుల లాంగ్ జంప్
- 3 అడుగుల ఎత్తు హైజంప్

పరీక్ష విధానం

ఎస్ఎస్సి ఆధ్వర్వంలో నవంబరు చివరలో పరీక్షలు మొదలవుతాయి. డిసెంబరు వరకు షిఫ్ట్ విధానంలో కొనసాగుతాయి. ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. 100 పశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. మైనస్ మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికి పావు మార్కు చొప్పున తగ్గిస్తారు. జనరల్ నాలెడ్జ్/కరెంట్ అఫైర్స్ నుంచి 50, రీజనింగ్ 25, న్యూమరికల్ ఎబిలిటీ 15, కంప్యూటర్ ఫండమెంటల్స్ నుంచి 10 ప్రశ్నలు వస్తాయి. పదో తరగతి స్థాయిలోనే ప్రశ్నలన్నీ ఉంటాయి.

BULLETIN BOARD

BSc degree

IIT Madras invites applications for online BSc degree in Programming and Data Science. Apply by 15th September 2020. For more information, log on to www.onlinedegree.iitm.ac.in.

MSc in drug delivery

The University of Sheffield, UK is inviting applications for MSc in Drug Discovery Science course. For more information, log on to www.sheffield.ac.uk/postgraduate/ taught/courses/2020/drug-discovery-science-msc or write to chem-pgadmissions@ sheffield. ac.uk.

MSc in clinical health

The University of Strathclyde, Glasgow is inviting applications for MSc in Clinical Health Psychology course. For more information write to hass-pg-enquiries@strath.ac.uk.

Education fair

IDP Education is conducting virtual education fair with institutions from Australia, UK, US, Canada, New Zealand, and Ireland participating. For more information, visit www.idp.com/india.

Occupational english test

Doctors and nurses applying for positions in the United States can now validate their English language proficiency with Occupational English Test. For more information, log on to www.occupationalenglishtest. org/l/ecfmg/.

తెలంగాణలో 85 మెడికల్ పోస్టులు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన 85 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 35 జనరల్ మెడిసిన్, 35 అనెస్థీషియా, 15 టిబి అండ్ సిడి ఉద్యోగాలు హైదరాబాద్‌లోని టిమ్స్, గాంధీ ఆస్పత్రిలో కలిపి ఉన్నాయి. ప్రస్తుతం ఒక ఏడాది కాలానికి తీసుకుంటున్నారు. అవసర మైతే వారి సేవలను కొనసాగిస్తారు. ఎంపికైన వారికి నెలకు రూ.లక్ష పాతికవేలతోపాటు ఇన్సెంటివ్స్ ఉంటాయి. ఆసక్తి ఉన్న పోస్టుగ్రాడ్యుయేట్‌లు ఈ నెల 17న వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలి. హైదరాబాద్‌లోని కోఠిలో ఉన్న డిఎం అండ్ హెచ్ ఎస్ క్యాంపస్‌లో గల డిఎంఇ ఆడిటోరియంలో ఆ రోజు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఎస్ఎస్సి, ఎంబిబిఎస్, పీజీ, సీనియర్ రెసిడెన్సీ సర్టిఫికెట్, ఇంటిగ్రేటెడ్ కేస్ట్ సర్టిఫికెట్ ఒరిజనల్స్‌కు తోడు ఒక సెట్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు తీసుకుని ఇంటర్వ్యూకు అభ్యర్థులు హాజరుకావాలి. టిఎస్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ పత్రాన్నీ తీసుకురావాలి.

సచివాలయ పోస్టులకు
సిద్ధమవుదాం ఇలా

గ్రామ, వార్డు సచివాలయం పోస్టులకు దరఖాస్తు చేసిన 11లక్షల అభ్యర్థుల్లో దాదాపు సగం మంది కేటగిరీ-1 పోస్టుల కోసం పోటీపడుతున్నారు. వీటిలో గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 5, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, గ్రామ మహిళా పోలీస్, వార్డు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. వీటన్నిటికి ఒకే పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తంగా చూసుకుంటే ఒక్కో పోస్టుకు దాదాపు 70 మంది చొప్పున పోటీపడుతున్నారు.

ప్రభుత్వ పథకాలు కీలకం

సచివాలయ పరీక్షల్లో జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ అంశాలు కామన్‌గా ఉన్నాయి. కాబట్టి ఇందులో సాధించే మార్కులు నిర్ణయాత్మకంగా మారతాయి. కేటగిరీ-1లోని పోస్టులకు పేపర్ 1, పేపర్ 2 కూడా జనరల్ స్టడీస్ అంశాలే ఉంటాయి. ఇందులో చరిత్ర, పాలిటీ, ఎకనామీ, జాగ్రఫీ, విభజన తరవాత రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్ల తదితర అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. మిగతా కేటగిరీ పోస్టులకు పేపర్-2లో ఎంచుకున్న పోస్ట్‌ను బట్టి ప్రశ్నలు అడుగుతారు. సంక్షేమ పథకాల అమలు కోసం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థులు ఆయా పథకాలను క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. వీటిపై ఎక్కువ ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. నవరత్నాలు, వివిధ సామాజిక వర్గాలకు అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజోపయోగ కార్యక్రమాల గురించి తెలుసుకోవాలి. వివిధ పథకాలకు బడ్జెట్ కేటాయింపులను కూడా పరిశీలించాలి.

గ్రామ, వార్డు సచివాలయం పోస్టులకు సెప్టెంబరు 20 నుంచి రాత పరీక్షలు నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. 19 రకాల పోస్టులకు దాదాపు వారం రోజులపాటు పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రిపరేషన్‌కు మెరుగులు దిద్దుకోవాలి. కోచింగ్‌కు అవకాశం లేనందున ఆన్‌లైన్ రిసోర్సెస్‌ను సమర్థంగా ఉపయోగించుకోవాలి.

రాష్ట్ర విభజన, సమస్యలు

కేటగిరీ-1 పోస్టుల్లో మొదటి పేపర్‌కు కొనసాగింపుగా రెండో పేపర్ ఉంటుంది. ఇందులో పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ, హిస్టరీ, రాష్ట్ర విభజన వంటి అంశాలను మరింత లోతుగా అడిగే అవకాశం ఉంది. ముఖ్యంగా 73, 74 రాజ్యాంగ సవరణలు, విభజన తరవాత రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రం, ఆంధ్రప్రదేశ్ భౌగోళిక లక్షణాలు - చరిత్ర, సంస్కృతిపై దాని ప్రభావం, ఈ ప్రాంతాన్ని పాలించిన రాజ వంశాలు, అప్పటి సామాజిక - ఆర్థిక పరిస్థితులు, యూరోపియన్ల రాక, సామాజిక-సాంస్కృతిక ఉద్యమాలు, ఆంధ్ర ఉద్యమ ఆవిర్భావం, భారత రాజ్యాంగ స్వభావం - ముఖ్య లక్షణాలు, రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పార్లమెంట్, శాసనసభ, న్యాయ వ్యవస్థ, భారత రాజకీయ పార్టీలు, భారత్‌లో సంక్షేమ యంత్రాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన రాజ్యాంగ రక్షణలు వంటి అంశాలపై పట్టు సాధించాలి. ఈ పేపర్ కోసం గ్రూప్-1, 2 కోసం ఉద్దేశించిన ప్రామాణిక పుస్తకాలను చదవడం ప్రయోజనకరం.

- జంగా వంశీకృష్ణ
పోటీ పరీక్షల నిపుణులు

గత ప్రశ్నపత్రాల ప్రాక్టీస్

ప్రభుత్వ పథకాలు, బిల్లులు, ప్రభుత్వ తాజా నిర్ణయాలపై దృష్టిపెట్టాలి. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల పేర్లు, వాటి లక్ష్యం కచ్చితంగా తెలుసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ప్రభుత్వ విధానాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకోవచ్చు. రాష్ట్ర విభజనతో ముడిపడిన అంశాలు, ప్రాజెక్టులు, ఆయా అంశాల తాజా పరిస్థితి వంటి అంశాలపై అవగాహన అవసరం. సచివాలయం పరీక్షల గత ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా ప్రాక్టీస్ చేయాలి. ఏపీపీఎస్సీ గత నియామకాల ప్రశ్నపత్రాలు కూడా ప్రాక్టీస్ చేస్తే మంచిది.

ఉద్యోగాలు

ఆపరేటర్లు

ఇండో డానిష్ టూల్‌రూమ్ (ఐడీటీఆర్) ఒప్పంద ప్రాతిపదికన ఆపరేటర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: **28**
- ★ ఉద్యోగం: సీఎన్‌సీ మిల్లింగ్ అండ్ టర్నింగ్ ఆపరేటర్లు
- ★ అర్హత: మెకానికల్, ప్రొడక్షన్, ఇండస్ట్రియల్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ / బీటెక్ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. లేదా టూల్ అండ్ డైమేకింగ్‌లో నాలుగేళ్ల డిప్లొమా ఉండాలి.
- ★ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ★ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.bopter.gov.in

కన్సల్టెంట్లు

ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: **11**
- ★ ఉద్యోగాలు: ప్రాజెక్టు మేనేజర్ 1, అకడమిక్ కన్సల్టెంట్లు 9, టెక్నికల్ కన్సల్టెంట్లు 2
- ★ అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి బిఈ / బీటెక్ (కంప్యూటర్ సైన్స్ / ఐటీ), డిప్లొమా (కంప్యూటర్ నెట్‌వర్కింగ్), పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ, నెట్ అర్హత తదితరాలు ఉండాలి.
- ★ ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ★ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23

వెబ్‌సైట్: www.edcilindia.co.in

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

న్యూఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఒప్పంద ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ★ ఖాళీలు: **28**
- ★ విభాగాలు: కార్డియాక్ రేడియాలజీ, ఆర్థోపీడిక్స్, పాథాలజీ, అంకాలజీ తదితరాలు
- ★ అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ పూర్తిచేసి ఉండాలి
- ★ వేతనం: నెలకు రూ.1,42,506
- ★ ఇంటర్వ్యూలు: ఆగస్టు 25 నుంచి 27 వరకు

వెబ్‌సైట్: www.aiims.edu

ఉద్యోగ

సిడిఎస్ ఎగ్జామినేషన్



సవాళ్లను స్వీకరించే సత్తా ఉన్న యువతను భారత సైన్యం ఆహ్వానిస్తోంది. త్రివిధ దళాల్లోని పలు పోస్టులకు ఏటా రిక్రూట్‌మెంట్ జరుగుతూనే ఉంటుంది. వీటిలో ప్రధానమైనది కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్(సిడిఎస్) ఎగ్జామినేషన్. ఏటా రెండు సార్లు ఈ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఇందులో ఎంపికైన అభ్యర్థులు ఇండియన్ మిలిటరీ, నేవల్, ఎయిర్ ఫోర్స్, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో మొదట శిక్షణ పొందుతారు. అనంతరం వారిని సర్వీస్‌లోకి తీసుకుంటారు. తాజాగా 344 ఖాళీల భర్తీకి యూపీఎస్సీ ప్రకటన విడుదల చేసింది.

ఇండియన్ మిలిటరీ అకాడమీ, డెహ్రాడూన్

వచ్చే ఏడాది జూలైలో కోర్సు ఆరంభమవుతుంది. ఎన్‌సిసి 'సి' సర్టిఫికెట్(ఆర్మీ వింగ్) పొందిన అభ్యర్థులకు ప్రత్యేకించిన 13 ఖాళీలు సహా 100 పోస్టులు ఉన్నాయి. అవివాహితులైన పురుష అభ్యర్థులు అర్హులు. 1997 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. **అర్హత:** డిగ్రీ / తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి.

ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమెలా

ఎగ్జిక్యూటివ్(జనరల్ సర్వీస్) కోర్సు వచ్చే ఏడాది జూలైలో ఆరంభమవుతుంది. ఎన్‌సిసి 'సి' సర్టిఫికెట్(నేవల్ వింగ్) పొందిన అభ్యర్థులకు ప్రత్యేకించిన 06 ఖాళీలు సహా 26 పోస్టులు ఉన్నాయి. అవివాహితులైన పురుష అభ్యర్థులు అర్హులు. 1997 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. **అర్హత:** ఇంజనీరింగ్‌లో డిగ్రీ

ఎయిర్ ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్

వచ్చే ఏడాది జూలైలో ప్రి ఫ్లయింగ్ ట్రైనింగ్ కోర్సు ప్రారంభమవుతుంది. 32 ఖాళీలు ఉన్నాయి. అవివాహితులైన పురుష అభ్యర్థులు అర్హులు. 1997 జూలై 2 నుంచి 2001 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: ఇంజనీరింగ్ డిగ్రీ లేదా డిగ్రీ(10+2 స్థాయిలో మేథమెటిక్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి) కోర్సులో ఉత్తీర్ణత.

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై

- ఎస్ఎస్‌సి మెన్(నాన్ టెక్నికల్)లో 169 ఖాళీలు ఉన్నాయి. 1996 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి.
- ఎస్ఎస్‌సి ఉమెన్(నాన్ టెక్నికల్)లో 17 ఖాళీలు ఉన్నాయి. 1996 జూలై 2 నుంచి 2002 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. అవివాహితులు, పిల్లలు లేని విత్తంతువులు - విడాకులు తీసుకున్న మహిళలు, పునర్వివాహం చేసుకోని స్త్రీలు అర్హులు. **అర్హత:** డిగ్రీ / తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత.

ఎంపిక విధానం

ఎంపిక విధానంలో రెండు దశలు ఉంటాయి. అవి రాత పరీక్ష, ఇంటెలిజెన్స్ పర్సనాలిటీ టెస్ట్. రాత పరీక్షలో నిర్దేశిత అర్హత సాధించిన వారు ఇంటెలిజెన్స్ పర్సనాలిటీ టెస్ట్‌కు హాజరు కావాలి. ఈ రెండు దశల్లో సాధించిన మెరిట్ ఆధారంగా నియమాకాన్ని ఖరారు చేస్తారు.

పరీక్ష విధానం

ఎంచుకున్న విభాగాన్ని బట్టి రాత పరీక్షను వేర్వేరుగా ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఇండియన్ మిలిటరీ అకాడమీ, ఇండియన్ నేవల్ అకాడమీ, ఎయిర్‌ఫోర్స్ అకాడమీలకు నిర్వహించే రాత పరీక్షకు కేటాయించిన మార్కులు 300. ఇందులో మూడు విభాగాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. అవి.. ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మేథమెటిక్స్(ఒక్కో విభాగంలో 100 మార్కులు, సమయం 120 నిమిషాలు). ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీకి నిర్వహించే రాత పరీక్షకు కేటాయించిన మార్కులు 200. ఇందులో రెండు విభాగాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. అవి.. ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్(ఒక్కో విభాగంలో 100 మార్కులు, సమయం 120 నిమిషాలు). నెగిటివ్ మార్కులు కూడా ఉన్నా యి. ప్రతి తప్పునకు 0.33 మార్కు కోత విధిస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** ఆగస్టు 25
- **దరఖాస్తుల ఉపసంహరణ:** సెప్టెంబరు 1 నుంచి 7 వరకు
- **ఫీజు:** రూ.200. మహిళ, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.
- **పరీక్ష తేదీ:** నవంబరు 8.
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **వెబ్‌సైట్:** http://upsc.gov.in, http://upsconline.nic.in

జాబ్స్

ఎన్ఇఇఆర్ఐ

హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఎన్విరానామెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్ఇఇఆర్ఐ) ప్రాజెక్ట్ సాఫ్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ప్రాజెక్ట్ అసిస్టెంట్ 8, ప్రాజెక్ట్ అసోసియేట్ 2 ఖాళీలు ఉన్నాయి. పోస్టుని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆసక్తిగలవారు ఆగస్టు 24లోపు ఈమెయిల్ hzcpare-cruit@gmail.com ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.neeri.res.in/

సీడీఎఫ్‌డీ

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్‌డీ) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మేనేజర్ - 2, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ - 1, టెక్నికల్ అసోసియేట్ -1 ఖాళీలు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/ఎమ్మెస్సీ, ఎంకామ్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆసక్తిగలవారు ఆన్‌లైన్‌లో సెప్టెంబరు 4లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** http://www.cdfd.org.in/

ఎన్ఐటి వరంగల్ న్యూస్‌లెటర్

వరంగల్‌లోని ఎన్ఐటి(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) న్యూస్‌లెటర్‌ను పునరుద్ధరించింది. త్రైమాసిక పత్రికగా మొదటి సంచికను తీసుకువచ్చింది. డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి రమణారావు సందేశానికి తోడు పలు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది.
ఎన్ఐటి ఈ మధ్య కాలంలో సాధించిన విజయాలు, చేపట్టిన ప్రాజెక్టులు, రూపొందించిన పరిశోధన పత్రాలు, సంస్థాగతంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలను పొందుపరిచింది. కొత్తగా తీసుకున్న ఫ్యాకల్టీ మెంబర్ల వివరాలు, వారిని ఉద్దేశించి నిర్వహించిన డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ వంటివన్నీ ఉన్నాయి. అలాగే వివిధ తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో సంస్థపై వచ్చిన ఐటెమ్స్‌తో కలిపి మొదటి సంచికను సర్వాంగ సుందరంగా తీసుకువచ్చారు. ఎన్ఐటిలో ఏమి జరుగుతోందని తెలుసుకోగోరే ఆసక్తిపరులకు అవసరమైన విధంగా తొలి సంచికను తీర్చిదిద్దారు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

సోమవారం
17-8-2020

ఉద్యోగ సమాచారం

ఐఎస్ఐ, కోల్‌కతాలో ప్రాజెక్టు లింక్డ్ పర్సన్స్

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)..తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు లింక్డ్ పర్సన్స్
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 35 ఏళ్లకు మించరాదు.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 20.08.2020
» **వెబ్‌సైట్:** **https://web.isical.ac.in**

సీడ్యాక్‌లో ఉద్యోగాలు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీడ్యాక్)..ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 31
» **పోస్టుల వివరాలు:** అడ్వర్టైజ్ ఇంజనీర్‌లు
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రజెంటేషన్, పర్సనల్ డిస్కషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.08.2020
» **వెబ్‌సైట్:** **https://cdac.in**

ఎన్‌సీఎల్‌లో ప్రాజెక్టు అసిస్టెంట్

పుణెలోని సీఎస్ఐఆర్- నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ(ఎన్‌సీఎల్)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్‌లు
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఎస్సీ, ఎంఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **biohod@ncl.res.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.08.2020
» **వెబ్‌సైట్:** **https://www.ncl-india.org**

ఐబీపీఎస్‌లో ఖాళీలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్)..ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** డివిజన్ హెడ్ అండ్ సీఏఫ్‌వో-01, డివిజన్ హెడ్-01, బ్యాంకర్ ఫ్యాకల్టీ-02.
» **అర్హత:** పోస్టును అనుసరించి బీకాం/ఎకాం, సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
» **వెబ్‌సైట్:** **https://www.ibps.in**

ఓఎన్‌జీసీలో మెడికల్ ఆఫీసర్

అసోంలోని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఓఎన్‌జీసీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్-జనరల్ డ్యూటీ, ఎమర్జెన్సీ డ్యూటీ, ఆక్యుపేషనల్‌హెల్త్, ఫీల్డ్ డ్యూటీ, హోమియోపతి, గైనకాలజీ, రేడియాలజీ, సర్జరీ, అనెస్థీషియా, ఫిజిషియన్.
» **అర్హత:** ఆయా విభాగాన్ని అనుసరించి ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ఎంఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హత, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.09.2020
» **వెబ్‌సైట్:** **https://www.ongcindia.com**

జిప్‌మర్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన పుదుచ్చేరి, కరైకల్‌లోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మర్).. ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 59
» **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్-21, అసిస్టెంట్ ప్రొఫెసర్-38
» **విభాగాలు:** అనాటమీ, అనెస్థీషియాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఆప్తల్మాలజీ, ఆర్థో పెడిక్స్, పీడియాట్రిక్ సర్జరీ, ఫార్మాకాలజీ, డెర్మటాలజీ, అంకాలజీ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ(ఎండీ/ఎంఎస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** పర్సనల్ ఇంటర్వ్యూ/వీడియో కాన్ఫరెన్సింగ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
» **వెబ్‌సైట్:** **https://main.jipmer.edu.in**

టిస్, గువహటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్), గువహటి.. ఒప్పంద ప్రాతిపదికన ఆఫ్ క్యాంపస్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్
» **అర్హత:** పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రజంటేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 20.08.2020
» **వెబ్‌సైట్:** **https://www.tiss.edu**

కెరీర్ కౌన్సెలింగ్ Q A

» నేను బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాను. నాకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల గురించి వివరించండి?
-అమల

- బీఎస్సీ అగ్రికల్చరల్ విద్యార్థులు ఉన్నత విద్యా పరంగా వ్యవసాయ అనుబంధ కోర్సుల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌ను ఎంచుకోవచ్చు. ఈ దిశగా ఆగ్రోనమీ, సాయిల్ సైన్సెస్, హార్టికల్చర్, ప్లాంట్ బ్రీడింగ్, ఎంటమాలజీ, యానిమల్ సైన్స్, ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్, ప్లాంట్ బయోకెమిస్ట్రీ, అగ్రికల్చర్ ఎకనామిక్స్ తదితర స్పెషలైజేషన్స్‌ను అందుబాటులో ఉన్నాయి. రెండేళ్ల వ్యవధిలోని ఎమ్మెస్సీ పూర్తి చేసిన వారికి మార్కెట్‌లో అవకాశాలు మెండుగా లభిస్తున్నాయి.
- కెరీర్‌లో స్థిరపడాలనుకొనే బీఎస్సీ అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వ రంగంలో వ్యవసాయ అభివృద్ధి అధికారులు (ఏడీవోలు), బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు (బీడీఓలు)గా కెరీర్‌ను ప్రారంభించే అవకాశం ఉంటుంది.

ఇతర జాబ్ ప్రొఫైల్స్

- అగ్రికల్చరల్ రీసెర్చ్ సైంటిస్ట్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్, ప్లాంట్ మేనేజర్, ప్రొడక్షన్ మేనేజర్, ఫార్మ్ మేనేజర్, అగ్రికల్చర్ లోన్ ఆఫీసర్, ఆపరేషన్స్ మేనేజర్

సివిల్స్ ప్రత్యేకం
ఇలా చదివితే సివిల్స్‌లో విజయం మీదే..

గ్రూప్స్ ప్రత్యేకం
గ్రూప్ 1-2 లో ఉద్యోగం సాధించడం ఎలా..?

SAKSHI CURRENT AFFAIRS
GET IT ON Google Play | Available on the App Store
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

మీ పిల్లలకు క్రీడలు అంటే ఇష్టమా.. ఆటలు బాగా ఆడతారా! ఇంజనీరింగ్, మెడిసిన్, అకౌంటెన్సీ వంటి కోర్సుల్లాగే.. క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకోవచ్చు. అద్భుత విజయాలు సొంతం చేసుకోవచ్చు. అందుకు ఉదాహరణ సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోని, కోహ్లీ, సానియా మీర్జా, పీవీ సింధు, అభినవ్ బింద్రా, విశ్వనాథ్ ఆనంద్, మేరీకోమ్.. ఇలా చెప్పుకుంటే చాలామందే ఉన్నారు. ఆటల్లో ప్రతిభ చాటితే ప్రభుత్వ కొలువుతో పాటు సమాజంలో గుర్తింపు, ఆదాయం లభిస్తుంది. క్రీడా రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని తెలుసుకుంటున్న తల్లిండ్రులు తమ పిల్లలను అటు వైపు ప్రోత్సహిస్తున్నారు. అందుకు తగ్గట్టే ఇప్పుడు స్పోర్ట్స్ కోర్సులు సైతం అందుబాటులోకి వస్తున్నాయి. దేశంలోనే తొలి నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (ఇంపాల్) స్పోర్ట్స్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో.. స్పోర్ట్స్ కెరీర్, కోర్సులు, అవకాశాల గురించి తెలుసుకుందాం..

☆ స్పోర్ట్ కోర్సులకు డిమాండ్
☆ ఇంపాల్‌లో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ
☆ యూజీ/పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

క్రీడలతో.. టాప్ కెరీర్!

అద్భుతమైన కెరీర్

మన దేశంలో క్రికెట్‌ను ఎంతగా ప్రేమిస్తారో.. క్రీడాకారులను అంతగా ఆరాధిస్తారు. క్రికెట్ ఒక్కటే కాదు.. జాతీయ క్రీడ హాకీ, బ్యాడ్మింటన్, వాలీ బాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, సైక్లింగ్, చెస్, అథ్లెటిక్స్, కబడ్డీ.. ఇలా అన్ని క్రీడలకు అభిమానులున్నారు. ఆయా క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి అద్భుతమైన గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తోంది. గుర్తింపుతోపాటే ఆర్జనకు అవకాశం ఉంది. స్కూల్ స్థాయిలో క్రీడా ప్రతిభ చూపినవారికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని వివిధ స్పోర్ట్స్ సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) పరిధిలో పలు అకాడమీలు ఉన్నాయి. ప్రతిభావంతులైన క్రీడాకారులుగా మార్చడానికి ఇక్కడ శిక్షణస్తారు.

ఏయే కోర్సులు

గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు సంబంధించి డిప్లొమా స్థాయి నుంచి పీహెచ్‌డీ వరకు పలు స్థాయిల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా క్రీడాకారుల ఆరోగ్యం చూసేందుకు, కోచింగ్ ఇచ్చేందుకు, వారి మేనేజ్‌మెంట్ కోసం, ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెప్పేందుకు, వారి మానసిక సామర్థ్యం పెంచేందుకు కోర్సులు ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కోర్సులు: » డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ మెడిసిన్ » డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ » బీఎస్సీ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ » బ్యాచిలర్/మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ » బీఏ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ » బీఎస్సీ(హానర్స్) స్పోర్ట్స్ సైన్స్ » బీఎస్సీ స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ మేనేజ్‌మెంట్ » బ్యాచిలర్ ఆఫ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్(బీఎస్ఎం)» బీబీఏ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ » ఎంఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్/స్పోర్ట్స్ సైన్స్ » పీజీ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ మెడిసిన్/స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్/ స్పోర్ట్స్ బిజినెస్ » ఎంబీఏ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ » మాస్టర్ ఆఫ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్.

కోర్సుల్లో ప్రవేశం- అర్హతలు

స్పోర్ట్స్ రంగంలో కెరీర్ కోరుకునే వారు ఇంటర్ నుంచే ఆయా కోర్సుల్లో చేరే వీలుంది. 10+2/ఇంటర్మీడియెట్ పూర్తిచేసి.. పూర్తి శారీరక ఆరోగ్యంతో ఉన్నవారు అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరవచ్చు. యూజీ కోర్సులు చేసిన వారు పీజీ కోర్సులకు వెళ్లవచ్చు. ఎంబీబీఎస్ తర్వాత స్పోర్ట్స్ మెడిసిన్‌లో డిప్లొమా/పీజీ డిప్లొమా చేయవచ్చు. ఆయా కోర్సుల్లో ప్రవేశాలు అభ్యర్థుల మెరిట్ ఆధారంగా చేపడతారు.

దేశంలో పలు స్పోర్ట్స్ శిక్షణ సంస్థలు

- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ (పాటియాలా)
- ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ (న్యూఢిల్లీ)
- లక్ష్మీబాయి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (గ్వాలియర్)
- లక్ష్మీబాయి నేషనల్ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (తిరువనంతపురం)
- టాటా ఫుట్‌బాల్ అకాడమీ (జంషెడ్‌పూర్)
- నేషనల్ క్రికెట్ అకాడమీ(బెంగళూరు)
- నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (ఇంపాల్)

నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ

మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో ఏర్పాటు చేసిన 'నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ' పలు కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వశాఖ ఆధర్యంలోని ఈ సెంట్రల్ యూనివర్సిటీలో 2020-22 విద్యా సంవత్సరానికి వివిధ యూజీ/పీజీ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు బ్యాచిలర్ స్థాయి కోర్సులు, రెండు పీజీ స్థాయి కోర్సులు.. మొత్తం నాలుగు కోర్సులను నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అందిస్తోంది.

బీఎస్సీ (స్పోర్ట్స్ కోచింగ్)

ఎనిమిది సెమిస్టర్లు, నాలుగేళ్ల కాలపరిమితి గల బీఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్ కోర్సులో.. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్‌బాల్, హాకీ, షూటింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. ఈ కోర్సులో చేరేందుకు 10+2/ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులవ్వాలి. స్పోర్ట్స్ పార్టిసిపేషన్ ఉండాలి. వయసు జులై1, 2020 నాటికి 17-23 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపిక ప్రక్రియలో ఇంటర్నెట్ బేస్డ్ ప్రొక్టర్డ్ టెస్ట్‌కు 50 శాతం, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్‌కు 50 శాతం వెయిటేజ్ ఉంటుంది.

బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ (బీపీఈఎస్)

ఈ కోర్సు కాలపరిమితి మూడేళ్లు. ఆరు సెమిస్టర్లు ఉంటాయి. ఈ కోర్సులో చేరేందుకు 10+2/ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణతతోపాటు స్పోర్ట్స్ పార్టిసిపేషన్ ఉండాలి. వయసు జులై 1, 2020 నాటికి 17-23 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపిక ప్రక్రియలో ఇంటర్నెట్ బేస్డ్ ప్రొక్టర్డ్ టెస్ట్‌కు 70 శాతం, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్‌కు 30 శాతం వెయిటేజ్ ఉంటుంది.

ఎంఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్(రెండేళ్లు)

కోర్సు కాల వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లుగా ఉంటుంది. బీఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్/గ్రాడ్యుయేషన్ విత్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్, బీపీఈఎస్ విత్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్/ బీపీఈడీ లేదా తత్సమానమైన కోర్సుల్లో 50 శాతం మార్కులు తప్పనిసరి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ.. ఇంటర్నెట్ బేస్డ్ ప్రొక్టర్డ్ టెస్ట్‌కు 100 మార్కులు, క్రీడా ప్రతిభకు 30 మార్కులు, వైవా 20 మార్కులకు నిర్వహిస్తారు.

ఎంపీ స్పోర్ట్స్ సైకాలజీ

ఈ కోర్సు కాల వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లుగా ఉంటుంది. ప్రవేశానికి అభ్యర్థి బీపీఈఎస్/ బీపీఈడీ/ బీఏ (హానర్స్) ఇన్ సైకాలజీ/ బీఏ సైకాలజీ/స్పోర్ట్స్ సైకాలజీలో 50 మార్కులు తప్పనిసరి. ఎంపిక ప్రక్రియ ఇంటర్‌నెట్ బేస్డ్ ప్రొక్టర్డ్ టెస్ట్‌కు 100 మార్కులు, వైవా 30 మార్కులు, క్రీడా ప్రతిభకు 20 మార్కులకు ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** **https://www.nsu.ac.in**

కంప్యూటర్ సైన్స్.. షైనింగ్

సమస్త ప్రపంచం టెక్నాలజీ మయం! ప్రస్తుతం కంప్యూటర్‌ను కాదని ఏ పనీ చేయలేని స్థితి. ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా కంప్యూటర్‌పై ఆధారపడాల్సిందే! ఇదే సమయంలో నెట్‌వర్క్ కమ్యూనికేషన్, కంప్యూటర్ టెక్నాలజీల్లో తరచూ మార్పులొస్తున్నాయి. దాంతో కంపెనీలకు కంప్యూటర్ నిపుణుల అవసరం తప్పనిసరిగా మారుతోంది. ఎంసెట్, జేఈఈ వంటి పరీక్షల్లో టాప్ ర్యాంకులో నిలిచిన విద్యార్థుల తొలి చాయిస్ సీఎస్ఈ. కారణం.. జాబ్ మార్కెట్‌లో సీఎస్ఈకి డిమాండ్!! ఈ నేపథ్యంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కెరీర్‌పై ప్రత్యేక కథనం..



సాఫ్ట్‌వేర్ అప్లికేషన్

ఒక నిర్దిష్ట పనికి కొన్ని రకాల ప్రోగ్రామ్స్‌ను కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్లు రూపొందిస్తారు. వాటినే సాఫ్ట్‌వేర్‌గా పిలుస్తారు. కంప్యూటర్ సైన్స్‌లో సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కీలక విభాగంగా ఉంటుంది. కంప్యూటర్ రంగంలో కెరీర్‌ను ప్రారంభించాలనుకొనే అభ్యర్థులు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పట్టుసాధించడం తప్పనిసరి. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌లో రెండు రకాల కెరీర్లు ఉంటాయి. అందులో ఒకటి సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్ కాగా, మరొకటి సిస్టమ్ అనలిస్టు. సిస్టమ్ అనలిస్టులు సిస్టమ్‌ను విశ్లేషించి భిన్నమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందిస్తారు. అనంతరం కంప్యూటర్ ఒక సమస్యను సాధించే క్రమంలో.. అవసరమయ్యే ఆదేశాలను(ఇన్‌స్ట్రక్షన్స్)ను ప్రోగ్రామర్లు రూపొందిస్తారు.

ప్రోగ్రామర్స్/కోడర్స్

ప్రోగ్రామర్లు కంప్యూటర్‌ను ఉపయోగించి వివిధ పనులు చేసేందుకు వీలుగా ప్రోగ్రామ్స్‌ను రూపొందిస్తారు. సాఫ్ట్‌వేర్ అనలిస్టులు ఇచ్చిన స్ట్రాటజీలు, సూచనలు ఆధారంగా కంప్యూటర్ ప్రోగ్రామ్స్ రూపొందుతాయి.

కంప్యూటర్ ఆపరేషన్స్

కంప్యూటర్ ఆపరేషన్స్ ప్రధానంగా కంప్యూటర్ హార్డ్‌వేర్ విభాగానికి సంబంధించినవి. కంప్యూటర్ ఆపరేటర్లు ఆర్గనైజేషన్‌లోని కంప్యూటర్లు, వాటిలోని వివిధ భాగాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సరిదిద్ది పని సాఫీగా జరిగేలా చూస్తారు.

సపోర్ట్ అండ్ అప్లికేషన్ సర్వీసెస్

కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ చదివి ఉద్యోగంలో చేరిన అభ్యర్థులందరినీ సపోర్ట్ అండ్ అప్లికేషన్ సర్వీస్ బృందంలో భాగంగా చూడొచ్చు. నిర్దిష్టంగా ఈ విభాగంలో పనిచేసే వారు సాఫ్ట్‌వేర్ అవసరాలు, సాఫ్ట్‌వేర్ వినియోగాలను సూచించడం, పర్యవేక్షించడం చేస్తారు.

చదివే అంశాలు

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్‌కు సంబంధించిన భాగాలు, వాటి పనితీరు, సి, సి++, జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు, డేటా స్ట్రక్చర్స్, అల్గారిథమ్స్, కంప్యూటర్ నెట్‌వర్క్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ వంటి అంశాలను అధ్యయనం చేస్తారు.

నైపుణ్యాలు

- సాఫ్ట్‌వేర్ ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటుంది. నిత్యం ఏదో ఒక కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తుంది. కంప్యూటర్ సైన్స్ రంగంలో పనిచేయాలనుకునేవారు /పనిచేస్తున్నవారు మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ అవుతూ ఉండాలి. సీఎస్ఈ విద్యార్థులు టెక్నాలజీతో ఎక్కువ సమయం పనిచేయాల్సి ఉంటుంది. కాబట్టి సహనం తప్పనిసరి. సాఫ్ట్‌వేర్‌లో సమయ పాలన కీలకం. అలాగే సూక్ష్మ పరిశీలనా నైపుణ్యాలుండాలి. ప్రతి అంశాన్నీ లోతుగా అధ్యయనం చేయాలి. నిర్దేశిత డెడ్‌లైన్ వచ్చేవరకు ఓర్పు, సహనంతో పనిచేయగలగాలి. వీటితోపాటు కీలకమైన మరికొన్ని స్కిల్స్.. » ప్రోగ్రామింగ్ స్కిల్స్ » ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ » బేసిక్ వెబ్‌డెవలప్‌మెంట్ నాలెడ్జ్ » క్రిటికల్ థింకింగ్, అనలిటికల్ నాలెడ్జ్ » బేసిక్స్ ఆఫ్ మెషీన్ లెర్నింగ్ » డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గారిథమ్స్ » ఫాస్ట్ లెర్నింగ్ స్కిల్స్.

ఉన్నత విద్య

కంప్యూటర్స్‌లో బీఈ/బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత విద్య పరంగా విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. పీజీ స్థాయిలో మాస్టర్ ఇన్ టెక్నాలజీ(ఎంటెక్), మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) వంటి కోర్సుల్లో చేరొచ్చు. ఆర్థికంగా స్తోమత కలిగిన వారు విదేశాల్లో ఎంఎస్ చేసేందుకు ప్రయత్నించొచ్చు.

అవకాశాలు

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు నైపుణ్యాలుంటే.. దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఐటీతోపాటు మెకానికల్, సివిల్, బయోమెడికల్ ఇంజనీరింగ్ ఆధారిత కంపెనీలు సైతం టెక్నాలజీ విభాగంలో పనిచేయడానికి సీఎస్ఈ విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నాయి.

జాబ్ ప్రొఫైల్స్

సిస్టమ్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, ఇంజనీరింగ్ సపోర్ట్ స్పెషలిస్ట్, డేటా వేర్ హౌజ్ అనలిస్టు, సిస్టమ్ డిజైనర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, లెక్చరర్, కంప్యూటర్ ఆపరేటర్, రీసెర్చ్ అనలిస్ట్,

టాప్ రిక్రూటర్లు

» ఇన్ఫోసిస్ »టీసీఎస్ » విప్రో » టెక్ మహీంద్రా » గూగుల్ » ఒరాకిల్ » మైక్రోసాఫ్ట్ » ఐబీఎం » డెలాయిట్ » యాక్సెంచర్ » హెచ్‌సీఎల్.

విద్యార్థులు.. ఇలా చేస్తే మేలు

- ఇంటర్మీడియెట్‌లో పుస్తకాలతో కుస్తీ పట్టడం అలవాటైన విద్యార్థులు ఇంజనీరింగ్‌లోనూ అదే తీరుతో వ్యవహరిస్తున్నారు. ఇంజనీరింగ్‌లో సబ్జెక్టు నైపుణ్యాలతోపాటు ప్రాక్టికల్ స్కిల్స్‌పైనా దృష్టిపెట్టాలి.
- ఇంజనీరింగ్ విద్యార్థులకు అవుట్ ఆఫ్ ది బాక్స్ థింకింగ్ ఉండాలి. అప్పుడే సబ్జెక్టుకు సంబంధించి వాస్తవ పరిజ్ఞానం అలవడుతుంది.
- విద్యార్థులు ప్రతి అంశాన్ని ప్రాక్టికల్ దృక్పథంతో అధ్యయనం చేయాలి. అప్లికేషన్ ఓరియెంటేషన్‌ను పెంచుకోవాలి.
- ఇంజనీరింగ్ తొలి ఏడాది నుంచే ఇంటర్న్‌షిప్‌లకు హాజరవ్వడం లాభిస్తుంది. ఆ దిశగా సెలవులను వినియోగించుకోవాలి. అలాగే రియల్‌టైమ్ ప్రాజెక్టు వర్క్ చేయాలి.
- ఇన్నోవేటివ్ థింకింగ్‌తో వాస్తవ నైపుణ్యాలు పెరుగుతాయి. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కాబట్టి విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, అప్లికేషన్ అప్రోచ్‌ను పెంపొందించుకోవాలి.

ఉద్యోగాలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారతీయ రిజర్వ్ బ్యాంక్ కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **39**
- ఉద్యోగాలు: కన్సల్టెంట్లు 6, ఎకనామిస్ట్ 1, డేటా అనలిస్టులు 5, రిస్కు అనలిస్టులు 3, ఐఎన్ ఆడిటర్లు 2, స్పెషలిస్ట్ ఇన్ ఫోరెన్సిక్ ఆడిట్ 1, అకౌంట్స్ స్పెషలిస్టు 1, సిస్టం అడ్మినిస్ట్రేటర్లు 9, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్లు 5, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు 6.
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి బీఈ / బీటెక్ / ఎంటెక్, సీఏ / ఐసీడబ్ల్యూఏ / ఎంబీఏ, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
- వెబ్‌సైట్: www.rbi.org.in

సీడాక్‌లో ఇంజనీర్లు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్) - అడ్జసెంట్ ఇంజనీర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **31**
- విభాగాలు: హై పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ అండ్ గ్రిడ్ - క్లవుడ్ కంప్యూటింగ్, మల్టీ లింగ్యువల్ కంప్యూటింగ్ అండ్ హెరిటేజ్ కంప్యూటింగ్, ప్రొఫెషనల్ ఎలక్ట్రానిక్స్ - వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్, సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ ఫోరెన్సిక్స్, హెల్త్ ఇన్ఫర్మాటిక్స్, ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్.
- అర్హత: సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్/ఎంఈ/ ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: ప్రజెంటేషన్, పర్సనల్ డిస్కషన్ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
- వెబ్‌సైట్: www.cdac.in

ఐఐఎఫ్‌పీటీలో ఖాళీలు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పీటీ) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **20**
- ఉద్యోగాలు: ఫ్యాకల్టీ 3, సీనియర్ / జూనియర్ రీసెర్చ్ ఫెలో 14, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2, యంగ్ ప్రొఫెషనల్ 1
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
- వెబ్‌సైట్: www.iifpt.edu.in

దిక్సూచి



ముఖ్య సమాచారం

దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9

వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

ఇండియన్ ఆర్మీ 10 + 2 టెక్నికల్ ఎంట్రీ స్కీం 44వ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది 2021 జనవరిలో ప్రారంభమవుతుంది. ఈ కోర్సు పూర్తిచేసినవారికి ఇంజనీరింగ్ డిగ్రీతోపాటు పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్ ఉద్యోగం ఇస్తారు. మొత్తం 90 ఖాళీలు ఉన్నాయి. అవివాహిత పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

ఇంటర్‌తోనే

ఆర్మీ ఆఫీసర్

అర్హతల వివరాలు

- కోర్సు ప్రారంభం నాటికి అభ్యర్థులకు పదహారున్నరేళ్ల నుంచి పందొమ్మిదిన్నరేళ్ల మధ్య వయసు ఉండాలి. అంటే 2001 జూలై 2 తరవాత 2004 జూలై 1కి ముందు జన్మించి ఉండాలి.
- గుర్తింపు పొందిన బోర్డు నుంచి మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 70 శాతం మార్కులు తప్పనిసరి.
- ఇండియన్ ఆర్మీ సూచించిన విధంగా శారీరక ప్రమాణాలు ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

- కటాఫ్ మార్కుల ప్రకారం అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలకి పిలుస్తారు. ఇందులో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో అర్హత సాధిస్తేనే రెండో దశకు అనుమతిస్తారు. ఇంటర్వ్యూలు అయిదు రోజులు ఉంటాయి. తరవాత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.
- ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా ఎంపికైనవారిని ట్రైనింగ్‌కు అనుమతిస్తూ జాయినింగ్ లెటర్ ఇస్తారు.

పదోన్నతులు, వేతనం

- నాలుగేళ్ల శిక్షణ పూర్తికాగానే లెఫ్టినెంట్ ర్యాంక్ హోదాలో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్‌గా నియమిస్తారు. కోర్సు మొత్తం పూర్తయితేనే ఇంజనీరింగ్ డిగ్రీ ప్రదానం చేస్తారు.
- రెండేళ్ల సర్వీసు తరవాత కెప్టెన్ ర్యాంక్ ఇస్తారు. ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్లకు లెఫ్టినెంట్ కల్నల్, 26 ఏళ్లకు కల్నల్ హోదా లభిస్తుంది.
- ప్రారంభ వేతనం రూ.56,100 సహా మిలిటరీ సర్వీస్ పే రూ.15,500; ఫ్లయింగ్ అలవెన్స్ రూ.25,000; సియాచెన్ అలవెన్స్ రూ.42,500; పిల్లలకు ఎడ్యుకేషన్ అలవెన్స్ రూ.2250; హాస్టల్ సబ్సిడీ రూ.6750; డీఏ, యూనిఫాం అలవెన్స్ కింద ఒక్కోదానికి ఏడాదికి రూ.20,000 ఇస్తారు.

అయిదేళ్ల శిక్షణ

- ఎంపికైన అభ్యర్థులు మొత్తం అయిదేళ్ల శిక్షణ ఉంటుంది. ఎనిమిది సెమిస్టర్లు ఉంటాయి.
- గయ ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాదిపాటు బేసిక్ మిలిటరీ ట్రైనింగ్ ఇస్తారు.
- దీని తరవాత నాలుగేళ్లు టెక్నికల్ ట్రైనింగ్ ఉంటుంది. దీనికి సంబంధించి మొదటి దశలో మూడేళ్లు ప్రీ కమిషన్ ట్రైనింగ్, రెండో దశలో ఏడాదిపాటు పోస్ట్ కమిషన్ ట్రైనింగ్ ఉంటాయి. సీఎంఈ - పుణె, ఎంసీటీఈ - మెహౌ, ఎంసీఈఎంఈ - సికింద్రాబాద్ అకాడమీలు శిక్షణ ఇస్తాయి.

జామ్ 2021

దిక్సూచి

'జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్ (జామ్) 2021' ప్రకటన విడుదలైంది. సైన్స్, మేథ్స్ విభాగాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి జామ్ రాయాలి. బెంగళూరు లోని ఐఐఎస్సీ ఈ పరీక్షను నిర్వహిస్తోంది. జామ్ స్కోరు ద్వారా ఐఐటీలు, ఐఐఎస్సీ, ఐసర్, నిట్ సంస్థల్లో ప్రవేశం కల్పిస్తారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, జియాలజీ, మేథ మెటిక్స్, మేథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ విభాగాల్లో పరీక్ష ఉంటుంది. ఈ ఏడాది నుంచి ఎకనామిక్స్‌లో కూడా ప్రవేశం పొందవచ్చు.



కోర్సులు - అర్హత

ఐఐటీలు నిర్వహించే రెండేళ్ల వ్యవధిగల ఎమ్మెస్సీ, మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్; జాయింట్ ఎమ్మెస్సీ - పీహెచ్‌డీ; ఎమ్మెస్సీ - పీహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ; ఎమ్మెస్సీ - ఎంఎస్(రీసెర్చ్), పీహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ; పోస్ట్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు. బెంగళూరు ఐఐఎస్సీలో ఇంటి గ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రాములు. సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు 55 శాతం మార్కులు, రిజర్వుడు వర్గాలకు 50 శాతం మార్కులు ఉండాలి.

పరీక్ష విధానం

ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. పేపర్ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది.. ప్రశ్నలను మూడు విభాగాలుగా ఇస్తారు. మొదటి విభాగంలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, రెండో విభాగంలో మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు, మూడో విభాగంలో న్యూమరికల్ సమాధానాల ప్రశ్నలు ఇస్తారు. మల్టిపుల్ ఛాయిస్ విధానంలో 30 ప్రశ్నలు ఇస్తారు. ఇచ్చిన నాలుగు ఆప్షన్లలో సరైనదాన్ని సమాధానంగా గుర్తించాలి. మొదటి పది ప్రశ్నలకు ఒక్కోదానికి ఒక మార్కు ఉంటుంది. తరవాతి 20 ప్రశ్నలకు ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి. మల్టిపుల్ సెలెక్ట్ విధానంలో 10 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి. ఇచ్చిన ఆప్షన్లలో ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉండవచ్చు. అన్నింటినీ గుర్తించాల్సి ఉంటుంది. న్యూమరికల్ సమాధానాల ప్రశ్నలు 20 వరకూ ఇస్తారు. మొదటి పది ప్రశ్నలకు ఒక్కోదానికి ఒక మార్కు, తరవాతి పది ప్రశ్నలకు ఒక్కోదానికి రెండు మార్కులు ఉంటాయి. ఈ ప్రశ్నలకు ఆప్షన్స్ ఉండవు. సింగిల్ నెంబరుతో సమాధానాన్ని ఎంటర్ చేయాల్సి ఉంటుంది. మొదటి విభాగంలో రుణాత్మక మార్కులు ఉంటాయి. ఏదైనా సమాధానం తప్పుగా గుర్తిస్తే దానికి కేటాయించిన మార్కుల్లో మూడో వంతు కోత విధిస్తారు. మిగిలిన రెండు విభాగాలకు రుణాత్మక మార్కులు లేవు. అభ్యర్థులు రెండు సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు రాయవచ్చు.

సమాచారం

* **దరఖాస్తు ఫీజు:** ఒక పేపరుకు రూ.1500; రెండు పేపర్లకు రూ.2100(మహిళలు/రిజర్వుడు వర్గాలవారు ఒక పేపరుకు రూ.750; రెండు పేపర్లకు రూ.1050 చెల్లిస్తే చాలు)
* **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం:** సెప్టెంబరు 10
* **చివరి తేదీ:** అక్టోబరు 15
* **జామ్ 2021 పరీక్ష తేదీ:** 2021 ఫిబ్రవరి 14(ఉదయం బయో టెక్నాలజీ, మేథమెటికల్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్; మధ్యాహ్నం కెమిస్ట్రీ, ఎకనామిక్స్, జియాలజీ, మేథమెటిక్స్ పరీక్షలు ఉంటాయి.)
* **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్
* **వెబ్‌సైట్:** http://jam.iisc.ac.in

IIT Kharagpur Dept of Mech.Eng Jr.Research Fellowship 2020

Description: Indian Institute of Technology, Kharagpur invites applications for IIT Kharagpur Department of Mechanical Engineering Junior Research Fellowship 2020 from BTech/BE/MS/MTech degree holders. The fellows are required to work on the project titled, "CFD based Design of Mechanical Heart Valves(DHV)".
Eligibility: The fellowship is open for candidates who hold a BTech/BE degree in Mechanical Engineering with valid GATE/NET score OR hold an MTech/MS or equivalent degree in Mechanical/Aerospace Engineering with specialization in Fluid - Thermal/Aerodynamics. They must have scored first division all through from Class 10. They must have experience in working with CFD solvers and have C/Fortran programming skill.
Prizes & Rewards: Up to INR 31,000 per month
Last Date to Apply: 24-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ITK3

'NIFT' SARTHAK Financial Assistance Scheme 2020

Description: National Institute of Fashion Technology (NIFT) is inviting applications for National Institute of Fashion Technology (NIFT) SARTHAK Financial Assistance Scheme 2020 from undergraduate and postgraduate students. The scheme is meant to provide financial assistance to meritorious, needy and deserving students, belonging to the economically weaker sections of society.
Eligibility: The scheme is open for undergraduate and postgraduate students of the regular programme of NIFT (excluding those admitted under NRI/ NRI sponsored category). They must fall within the parental income slab of -
- Up to INR 1.5 lakh
- Between INR 1.5 lakh and INR 2.5 lakh
- Between INR 2.5 lakh and INR 4 lakh

Prizes & Rewards: Up to 100% of the tuition fee
Last Date to Apply: 24-08-2020
Application mode: By hand or by post
Short Url: www.b4s.in/aj/NIF5

Pondicherry University Dept. of Ecology & Environmental Sciences Research Associateship/Jr. Research Fellowship 2020

Description: Pondicherry University is inviting applications for Pondicherry University Department of Ecology & Environmental Sciences Research Associateship/Junior Research Fellowship 2020 from master's and PhD degree holders. The fellowship is meant for the project titled, "Assessment of Changes for the Conservation and Management of Sathyamangalam Tiger Reserve".
Eligibility: The fellowship is open for candidates below 28 years of age who hold an MSc degree in Ecology/ Environmental Science/ Botany/ Zoology/ Forestry/ Life Science/ Wildlife Science with 55% marks. They must be UGC/CSIR NET or GATE qualified in a relevant subject. The research associateship is open for candidates below 35 years of age who hold a PhD degree in above-mentioned fields. They must have published research work in peer-reviewed journals and have shown evidence of independent research work. Also, they must have experience in plant taxonomy. **Prizes & Rewards:** Up to INR 47,000 per month
Last Date to Apply: 31-08-2020
Application mode: Via email and by post
Short Url: www.b4s.in/aj/PON3

SCHOLARSHIP ALERT

Courtesy: www.buddy4study.com

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
18-8-2020

ఎయిర్‌ఫోర్స్ జాబ్స్

గగనతల గస్తీ.. ఘనమైన కొలువు

గగనతలం నుంచి.. రేయింబవళ్లు శత్రు దేశాల కదలికలపై నిఘా.. క్షణాల్లో శత్రు శిబిరాలను ధ్వంసం చేసే ఫైటర్ జెట్స్.. లిప్తపాటులో శత్రు మూకలను మట్టుబెట్టే తెగువ గల ఫైటర్ పైలట్స్.. ఇలాంటి ప్రత్యేకతలెన్నో కలిగిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (వైమానిక దళం)..దేశ భద్రతలో అత్యంత కీలకంగా నిలుస్తోంది. ఎయిర్‌ఫోర్స్ ఏటా క్రమం తప్పకుండా కొలువుల భర్తీ చేపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో లభించే కొలువులు, అర్హతలు, ఎంపిక విధానాలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం..

ఎయిర్‌ఫోర్స్.. ఇంటర్ మొదలు పీజీ, ప్రొఫెషనల్ డిగ్రీల వరకు.. ప్రతి ఒక్కరికీ వారి అర్హతలకు తగిన ఉద్యోగాలు సొంతం చేసుకునే అవకాశం కల్పిస్తోంది. యానిఫామ్ ర్యాంకులే కాకుండా.. పరోక్షంగా దేశ సేవ చేయాలనుకునే వారికి సైతం ఎయిర్‌ఫోర్స్‌లో పలు విభాగాల్లో కొలువులు దక్కించుకునే వెసులుబాటు ఉంది. ఎయిర్‌ఫోర్స్ ఆయా విభాగాల్లో ఖాళీల భర్తీకి ప్రతి ఏటా క్రమం తప్పకుండా నోటిఫికేషన్‌లు విడుదల చేస్తోంది.

నిరంతర నియామకాలు

ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఆఫీసర్స్ ర్యాంకులో.. 66వేల మందికిపైగా పనిచేస్తున్నారు. అలాగే ఇతర ర్యాంకుల్లో దాదాపు 1.3 లక్షల మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఎయిర్‌ఫోర్స్.. మానవ వనరుల కొరత లేకుండా నిరంతరం నియామకాలు చేపడుతోంది. అందుకోసం పలు మార్గాల ద్వారా నోటిఫికేషన్లు విడుదల చేస్తూ.. ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తోంది. అర్హులైన అభ్యర్థులు ముందు నుంచే ఆయా నియామక ప్రక్రియకు తగ్గట్టు సిద్ధమైతే.. చక్కటి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎయిర్‌ఫోర్స్‌లో భారీ స్థాయిలో ఆధునికీకరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పెద్ద ఎత్తున ఆన్ మ్యాన్డ్ ఫైటర్ జెట్ విమానాల కొనుగోలు, మిస్సైల్స్ తయారీ వంటి చర్యలకు ఉపక్రమిస్తోంది. బడ్జెట్‌లోనూ భారీగా కేటాయింపులు చేశారు.

ఎన్‌డీఏ ద్వారా

నేషనల్ డిఫెన్స్ అకాడెమీ(ఎన్‌డీఏ) పరీక్ష ద్వారా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్ హోదాతో కెరీర్ ప్రారంభించే అవకాశం ఉంది. దీనికి దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్హత ఇంటర్మీడియెట్. ఎన్‌డీఏ నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) ఏటా రెండు సార్లు విడుదల చేస్తుంది. ఎన్‌డీఏ రాత పరీక్షలో విజయం సాధించి.. ఆ తర్వాత ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలోనూ ప్రతిభ చూపిన అభ్యర్థులను ముందుగా ఎయిర్‌ఫోర్స్ క్యాడెట్లుగా ఎంపిక చేస్తారు. వీరికి ఎయిర్‌ఫోర్స్ అకాడమీ(హైదరాబాద్)లో ఫీల్డ్ ట్రైనింగ్ ఇస్తారు. ఫీల్డ్ ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఎయిర్‌ఫోర్స్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ హోదా కల్పిస్తారు. నిర్దేశిత వ్యవధిలో ఫీల్డ్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత.. బ్యాచిలర్ డిగ్రీ పట్టా కూడా అందిస్తారు.

సీడీఎస్ఈ

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీడీఎస్ఈ)లో ప్రతిభ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌లో అడుగు పెట్టే అవకాశం ఉంది. ఈ పరీక్ష రాసేందుకు అర్హత డిగ్రీ. సీడీఎస్ పరీక్షలో నెగ్గిన అభ్యర్థులకు ఎస్ఎస్‌బీ ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. ఇందులోనూ సత్తా చాటితే.. ఎయిర్‌ఫోర్స్ అకాడమీ(హైదరాబాద్)లో 74 వారాల శిక్షణ ఉంటుంది. శిక్షణ తర్వాత లెఫ్టినెంట్ హోదాతో పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకుతో కొలువుదీరే అవకాశం లభిస్తుంది.

ఏఎఫ్‌క్యాట్

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విభాగం సొంతంగా చేపట్టే నియామక ప్రక్రియ.. ఏఎఫ్‌క్యాట్(ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్). ఈ పరీక్షలో ప్రతిభ ఆధారంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో.. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ విభాగాల్లో అవివాహిత పురుషులు, మహిళలు..గెజిటెడ్ ఆఫీసర్‌హోదాతో స్థిరపడొచ్చు.

- **ఫ్లయింగ్‌బ్రాంచ్:** ఏఎఫ్‌క్యాట్ ద్వారా ఫ్లయింగ్ బ్రాంచ్‌లో అడుగు పెట్టాలనుకుంటే.. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 60 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. దాంతోపాటు ఇంటర్మీడియెట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్‌లలో 60 శాతం మార్కులు సొంతం చేసుకోవాలి. లేదా 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **గ్రౌండ్ డ్యూటీ:** ఏఎఫ్‌క్యాట్ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌లో గ్రౌండ్ డ్యూటీ విభాగాల్లో విధులు నిర్వహించే అవకాశం ఉంది. ఇందులో గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ ఉంటాయి.
- **గ్రౌండ్ డ్యూటీ(టెక్నికల్):** ఇంటర్మీడియెట్, బీటెక్/ఎంటెక్‌లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ విభాగానికి దరఖాస్తు చేసుకోవచ్చు.
- **గ్రౌండ్ డ్యూటీ(నాన్ టెక్నికల్):** గ్రౌండ్ డ్యూటీ నాన్-టెక్నికల్ విభాగాల్లో అడ్మినిస్ట్రేషన్ అండ్ లాజిస్టిక్స్, అకౌంట్స్ వంటి కొలువులు అందుబాటులో ఉన్నాయి.
- **అడ్మినిస్ట్రేషన్ అండ్ లాజిస్టిక్స్:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 60 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి.
- **అకౌంట్స్:** 60 శాతం మార్కులతో బీకామ్ లేదా తత్సమాన అర్హత ఉండాలి.
- **ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్(ఫ్లయింగ్ బ్యాచ్):** దీనికి దరఖాస్తు చేసుకునేందుకు ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ సీనియర్ డివిజన్ 'సి' సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు అర్హులు. ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తోపాటు 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత తప్పనిసరి. దీంతోపాటు ఇంటర్ మ్యాథ్స్, ఫిజిక్స్‌లో 60శాతం మార్కులు రావాలి. ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి తర్వాత ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. అందులోనూ విజయం సాధించిన వారికి ఫ్లయింగ్ ఆఫీసర్ హోదాతో కొలువు కల్పిస్తారు.
- **వయో పరిమితి:** ఏఎఫ్‌క్యాట్, ఎన్‌సీసీ ఫ్లయింగ్ బ్రాంచ్: నిర్దేశిత గడువు నాటికి వయోపరిమితి 26 ఏళ్ల దాటకూడదు.
- **గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్/నాన్ టెక్నికల్ బ్రాంచులు:** నిర్దేశిత తేదీ నాటికి 20-26 ఏళ్ల మధ్య ఉండాలి.
- **రెండు దశల ఎంపిక ప్రక్రియ:** ఎయిర్‌ఫోర్స్‌లో నియామకాలకు చేపట్టే ఏఎఫ్‌క్యాట్ ఎంపిక ప్రక్రియ రెండు దశలుగా ఉంటుంది. తొలిదశలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన అభ్యర్థులకు డెహ్రాడూన్, వారణాసి, గాంధీనగర్‌లలోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీల్లో.. ఏదైనా ఒక అకాడమీ నుంచి తదుపరి దశ ఎస్ఎస్‌బీ ఎంపిక ప్రక్రియకు పిలుపు వస్తుంది. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలోనూ విజయం సాధించిన అభ్యర్థులకు సైకలాజికల్ టెస్ట్, ఫ్లయింగ్ బ్రాంచ్‌కు ఎంపికైన వారికి కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టమ్(సీపీఎస్ఎస్) టెస్టు నిర్వహిస్తారు. వీటిలోనూ విజయం సాధిస్తే.. మెడికల్ టెస్ట్ ఉంటుంది. ఇలా అన్నింటిలోనూ చూపిన ప్రతిభ ఆధారంగా తుది జాబితా రూపొందిస్తారు.

మహిళలకూ అవకాశాలు

ఎయిర్‌ఫోర్స్‌లో మహిళలకూ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఆ వివరాలు..

ఫ్లయింగ్ బ్రాంచ్

షార్ట్ సర్వీస్ కమిషన్ విధానంలో ఫ్లయింగ్ బ్రాంచ్‌లో మహిళలు అవకాశం అందుకోవచ్చు. రాత పరీక్ష, తదుపరి దశలో జరిగే ఇంటర్వ్యూలో విజయం సాధిస్తే పైలట్‌గా ఎంపిక చేస్తారు. ఇటీవల కాలంలో ఫైటర్ విమానాలు నడిపే అవకాశం మహిళలకు కూడా కల్పిస్తున్నారు. ఈ ఫ్లయింగ్ బ్రాంచ్‌కు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణనిస్తారు.

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. అదే విధంగా ఇంటర్మీడియెట్‌లో ఎంపీసీ గ్రూప్ చదివుండాలి.

గ్రౌండ్ డ్యూటీ-టెక్నికల్

ఈ విధానంలో మహిళా అభ్యర్థులను షార్ట్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఏరోనాటికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో మహిళలకు అవకాశం కల్పిస్తారు. బీటెక్/బీఈలో సంబంధిత బ్రాంచ్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్మీడియెట్‌లో ఎంపీసీ గ్రూప్‌లో 60 శాతం మార్కులు పొందిన వారు ఇందుకు అర్హులు.

గ్రౌండ్ డ్యూటీ -నాన్ టెక్నికల్

ఈ విధానంలో అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, లాజిస్టిక్స్ విభాగాల్లో మహిళలను ఎంపిక చేస్తారు. అర్హత: 60 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. అకౌంట్స్ విభాగానికి బీకాం ఉత్తీర్ణులు మాత్రమే అర్హులు.

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్

వైమానిక దళంలో ఫ్లయింగ్ విభాగంలో మహిళలు కొలువులు అందుకునేందుకు అందుబాటులో ఉన్న మరో మార్గం.. ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ(ఫ్లయింగ్). ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ సీనియర్ డివిజన్‌లో 'సి' సర్టిఫికెట్ ఉండి.. బ్యాచిలర్ డిగ్రీలో 60 శాతం మార్కులు, ఇంటర్మీడియెట్ ఎంపీసీ గ్రూప్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.

- పీటీతోపాటు గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాల్లో మెటీరియాలజీ; ఎడ్యుకేషన్ విభాగాల్లోనూ మహిళలకు షార్ట్ సర్వీస్ కమిషన్ హోదాలో అవకాశాలు అందుబాటులో ఉంటాయి.

గ్రూప్ ఎక్స్, గ్రూప్ వై కొలువులు

ఇంటర్మీడియెట్ లేదా డిప్లొమా మాత్రమే పూర్తి చేసి.. ఎయిర్‌ఫోర్స్‌లో చేరాలనుకునే వారికి అందుబాటులో ఉన్న అవకాశం.. గ్రూప్ ఎక్స్, గ్రూప్-వై ఉద్యోగాలు. ఆ వివరాలు..

- **గ్రూప్-ఎక్స్:** ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ లేదా తత్సమాన విద్యలో(మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులుగా) 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. లేదా మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమాలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. డిప్లొమాలో ఇంగ్లిష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు తప్పనిసరి.
- **గ్రూప్-వై:** ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్(లేదా) తత్సమాన కోర్సు 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఇంగ్లిష్ సబ్జెక్టులోనూ 50శాతం మార్కులు రావాలి. లేదా రెండేళ్ల ఒకేషనల్ ఇంటర్‌ను 50 శాతం మార్కులతో పూర్తి చేయాలి. ఒకేషనల్ కోర్సులో ఇంగ్లిష్ సబ్జెక్టులో 50శాతం మార్కులు పొందాలి.
- **గ్రూప్ వై మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్:** గ్రూప్-వై మెడికల్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. 10+2/ఇంటర్మీడియెట్/తత్సమాన కోర్సు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లిష్ సబ్జెక్టులుగా 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఇంగ్లిష్ సబ్జెక్టులో 50శాతం మార్కులు తప్పనిసరి. డిప్లొమా విద్యార్థులు గ్రూప్-ఎక్స్ పోస్టులకు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.
- **వయసు:** నిర్దిష్ట తేదీ నాటికి 21 ఏళ్లకు మించరాదు.
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రెండు దశలు ఫేజ్-1, ఫేజ్-2లో పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఫేజ్-1లో ఆన్‌లైన్ టెస్ట్ ఉంటుంది. ఫేజ్-1లో అర్హత సాధించిన అభ్యర్థులను ఫేజ్-2కు ఎంపిక చేస్తారు. ఇందులోనూ విజయం సాధించి.. తుది జాబితాలో నిలిచి కొలువు సొంతం చేసుకున్న వారికి ఎయిర్‌క్రాఫ్ట్స్‌మెన్ హోదాతో కెరీర్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అనుభవం, పనితీరు ఆధారంగా లీడింగ్ ఎయిర్ క్రాఫ్ట్స్‌మెన్, కార్పోరల్, సార్జెంట్, జూనియర్ వారెంట్ ఆఫీసర్, వారెంట్ ఆఫీసర్, మాస్టర్ వారెంట్ ఆఫీసర్ హోదాలకు చేరుకోవచ్చు.
- **వెబ్‌సైట్:** https://indianairforce.nic.in

- క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న ఎయిర్‌ఫోర్స్
- ఇంటర్ నుంచి పీజీ దాకా.. ప్రతి ఒక్కరికీ అవకాశాలు

విద్య, ఉద్యోగ సమాచారం

నీట్ ఎస్ఎస్-2020

- నీట్‌సూపర్ స్పెషాలిటీ నోటిఫికేషన్ విడుదల
- డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ కోర్సుల్లో ప్రవేశాలు

వైద్య విద్యలో సూపర్ స్పెషాలిటీ కోర్సులైన డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ ఎస్ఎస్(సూపర్ స్పెషాలిటీ) నోటిఫికేషన్ వెలువడింది. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఎన్‌బీఈ).. పరీక్ష నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. ఈ నేపథ్యంలో.. నీట్ ఎస్ఎస్ దరఖాస్తులు, అర్హతలు, పరీక్ష విధానం గురించి తెలుసుకుందాం..

నీట్ ఎస్ఎస్

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ సూపర్ స్పెషాలిటీ. దీనినే నీట్ ఎస్ఎస్ అంటారు. వైద్య విద్యలో సూపర్ స్పెషాలిటీ కోర్సులైన డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ ల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఏడాదికి ఒకసారి ఈ పరీక్ష జరుగుతుంది. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్(ఎన్‌బీఈ)..ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలను చూస్తుంది. ఎయిమ్స్ న్యూఢిల్లీ, జిప్‌మర్ పుదుచ్చేరి, పీజీఐ ఎంఈఆర్ చండీగఢ్, నిమ్ హాన్స్ బెంగళూర్, శ్రీ చిత్రా తిరునల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ, తిరువనంతపురం మినహా దేశంలోని అన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీల్లో నీట్ ఎస్ఎస్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

అర్హతలు

- నీట్ ఎస్ఎస్‌కు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ/ప్రొవిజనల్ పాస్ సర్టిఫికెట్(ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ) లేదా తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలి.
- సెప్టెంబర్ 25, 2020 కంటే ముందు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

పరీక్ష విధానం

- నీట్ ఎస్ఎస్ పరీక్షను సీబీటీ(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. ఇంగ్లిష్ మాధ్యమంలో నిర్వహించే ఈ పరీక్ష ప్రశ్నపత్రం రెండు సెక్షన్‌లుగా (పార్ట్-ఏ, పార్ట్-బీ) ఉంటుంది. మొత్తం వంద మార్కులకు పరీక్ష జరుగుతుంది. ప్రశ్నలు పీజీ స్థాయిలో ఉంటాయి.

సిలబస్

- వంద మార్కులకు జరిగే పరీక్షలో పార్ట్-ఏ 40 శాతం, పార్ట్-బీకి 60 శాతం వెయిటేజ్ ఉంటుంది.
- నీట్ ఎస్ఎస్ పరీక్షల్లో పార్ట్-ఏ, బీలల్లో 40 శాతం ప్రశ్నలు ఫీడర్ బోర్డ్ సూపర్ స్పెషాలిటీ కోర్సుల నుంచి అడుగుతారు. అలాగే 60 శాతం ప్రశ్నలు దరఖాస్తు సమయంలో అభ్యర్థులు ఎంపిక చేసుకున్న సూపర్ స్పెషాలిటీ కోర్సుల నుంచి అడుగుతారు.
- పార్ట్-బీకి సంబంధించి పీజీ స్థాయిలో సంబంధిత విభాగాల నుంచి ప్రశ్నలను అడుగుతారు. క్లినికల్ ప్రాక్టీస్, బేసిక్ సైన్సెస్ నుంచి ప్రశ్నలు ఉంటాయి.

నెగిటివ్ మార్కులు

ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు కేటాయిస్తారు. అలాగే ప్రతి తప్పు సమాధానానికి ఒక్క మార్కు చొప్పున కోత విధిస్తారు.

పరీక్ష ఫీజు

- నీట్ ఎస్ఎస్ పరీక్షకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు (అన్ని కేటగిరీల వారు) రూ.4,425(రూ.3,750 ఫీజు+ రూ.675 జీఎస్టీ) పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** 23.08.2020
- **అడ్మిట్ కార్డ్:** 07 సెప్టెంబర్ 2020
- **పరీక్ష తేదీ:** 15 సెప్టెంబర్ 2020
- **ఫలితాలు:** 25 సెప్టెంబర్ 2020
- **కౌన్సెలింగ్:** అక్టోబర్ చివరి వారంలో
- **వెబ్‌సైట్:** nbe.edu.in

సీసీఆర్‌హెచ్‌లో రీసెర్చ్ అసోసియేట్

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి సంస్థ సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి(సీసీఆర్‌హెచ్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్
- **అర్హత:** పీహెచ్‌డీ(మైక్రోబయాలజీ/బయోటెక్నాలజీ/లైఫ్‌సైన్సెస్/బయోమెడికల్ సైన్సెస్/బయోసైన్స్), ఎండీ(ఫార్మకాలజీ)/మాస్టర్స్ డిగ్రీ(వెటర్నరీ సైన్స్/ఫార్మకాలజీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitment.srf@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 27.08.2020
- **వెబ్‌సైట్:** http://www.iifsr.res.in

ఐఐటీ హైదరాబాద్‌లో రీసెర్చ్ అసోసియేట్

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 01
- **అర్హత:** బీఈ/బీటెక్(మెకానికల్/ఏరోస్పేస్ ఇంజనీరింగ్), ఎంఈ/ఎంటెక్ (మెకానికల్/ఏరోస్పేస్ ఇంజనీరింగ్).
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** mahesh@mae.iith.ac.in
- **ఇంటర్వ్యూ తేదీ:** 24.08.2020
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 20.08.2020
- **వెబ్‌సైట్:** https://iith.ac.in

ఎన్‌ఈఈఆర్‌ఐ-హైదరాబాద్‌లో పోస్టులు

సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) ఆధ్వర్యంలోని హైదరాబాద్‌లోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఈఈఆర్ఐ).. ఖాళీల భర్తీకి దరఖాస్తులకు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్-08, ప్రాజెక్టు అసోసియేట్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ (బోటనీ/జువాలజీ/బయోటెక్నాలజీ/కెమిస్ట్రీ/ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ /ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/సాయిల్ సైన్స్), బీఈ/బీటెక్/ఎంఎస్సీ(ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ /ఎన్విరాన్‌మెంటల్ బయోటెక్నాలజీ/కెమిస్ట్రీ/అనలిటికల్ కెమిస్ట్రీ/మెటీరియాలజీ/అట్మాస్పియరిక్ సైన్స్/మెరైన్ సైన్స్/కెమికల్ ఇంజనీరింగ్/ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, సాయిల్ సైన్స్) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** hzcparecruit@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 24.08.2020
- **వెబ్‌సైట్:** https://www.neeri.res.in

ఐఐఎఫ్ఎస్ఆర్ మీరట్‌లో రీసెర్చ్ స్టాఫ్

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌కు చెందిన మీరట్(ఉత్తరప్రదేశ్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మింగ్ సిస్టమ్స్ రీసెర్చ్ (ఐఐఎఫ్ఎస్ఆర్).. తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 12
- **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో-04, యంగ్ ప్రొఫెషనల్స్-08.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా/గ్రాడ్యుయేషన్, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitment.srf@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 27.08.2020
- **వెబ్‌సైట్:** http://www.iifsr.res.in

ఐఐటీ హైదరాబాద్‌లో రీసెర్చ్ అసోసియేట్

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 01
- **అర్హత:** బీఈ/బీటెక్(మెకానికల్/ఏరోస్పేస్ ఇంజనీరింగ్), ఎంఈ/ఎంటెక్ (మెకానికల్/ఏరోస్పేస్ ఇంజనీరింగ్).
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** mahesh@mae.iith.ac.in
- **ఇంటర్వ్యూ తేదీ:** 24.08.2020
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 20.08.2020
- **వెబ్‌సైట్:** https://iith.ac.in

ఐపీసీలో ఉద్యోగాలు

ఘజియాబాద్‌లోని భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్(ఐపీసీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 28
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ సైంటిస్ట్-21,సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్-7.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో డీఫార్మసీ/ఎంబీబీఎస్/బీడీఎస్, మాస్టర్స్ డిగ్రీ(ఫార్మసీ/కెమిస్ట్రీ/బయో కెమిస్ట్రీ/మైక్రో బయాలజీ/క్లినికల్ ఫార్మకాలజీ/ఫార్మసీ ప్రాక్టీస్/క్లినికల్ రీసెర్చ్), పీజీ(ఫార్మసీ/బయోకెమిస్ట్రీ/ఫార్మకాలజీ/మైక్రోబయాలజీ/కెమిస్ట్రీ/బయోమెడికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** contractualmanpoweratipc@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 24.08.2020
- **వెబ్‌సైట్:** http://www.ipc.gov.in

కెమికల్స్, పెట్రో కెమికల్స్ విభాగంలో ఖాళీలు

భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ విభాగం... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** కన్సల్టెంట్-09, యంగ్ ప్రొఫెషనల

ఉద్యోగాలు

కడపలో ల్యాబ్ టెక్నీషియన్లు

కడప ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలోని వీఆర్‌డీఎల్ ల్యాబ్‌లో టెక్నీషియన్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు. ◗ ఖాళీలు: 14

- అర్హత: బీఎస్సీ (ల్యాబ్ టెక్నీషియన్) లేదా డీఎంఎల్‌టీ కోర్సు చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్ (ఒకేషనల్), ఏడాది అప్రెంటీస్‌షిప్ చేసినవారు కూడా అర్హులే. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాలో స్వయంగా అందజేయాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
- చిరునామా: ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, కడప.
వెబ్‌సైట్: kadapa.ap.gov.in

ఐఐటీ ఢిల్లీ

ఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ◗ ఖాళీలు: 45

- ఉద్యోగాలు: జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంటు 2, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, కేర్ టేకర్ 1, జూనియర్ సూపరింటెండెంటు 1, సీనియర్ మెకానిక్ / సీనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంట్లు 2, లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్లు 4, సీనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంట్లు 28, జూనియర్ అసిస్టెంట్లు (అకౌంట్స్) 6
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.iitd.ac.in

ఇర్కాన్‌లో మేనేజర్లు

ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 6
- ఉద్యోగాలు: మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు
- అర్హత: ఉద్యోగ నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో బీఈ / బీటెక్ / ఎంఈ / ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.ircon.org

దిక్సూచి

ఫారిన్ ట్రేడ్‌లో సర్టిఫికెట్ కోర్సులు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి) అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన విభాగాల్లో సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్‌ను ప్రకటించింది. ఈ కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. వారాంతపు రోజుల్లో తరగతులు ఉంటాయి. ఆన్‌లైన్ సెషన్స్‌ని రికార్డు చేసి 48 గంటలు అభ్యర్థికి అందుబాటులో ఉంచుతారు. వేగవంతమైన ఇంటర్నెట్ యాక్సెస్ ద్వారా ఇంట్లో, కార్యాలయంలో, ప్రయాణం చేస్తూ కూడా తరగతులు వినవచ్చు. అంతర్జాతీయ వ్యాపారాంశాల మీద ఆసక్తి ఉన్నవారికి, ఉద్యోగస్తులకు ఇది చక్కని అవకాశం.

పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్

- కోర్సు వ్యవధి 13 నెలలు. తరగతులు నవంబరులో ప్రారంభమవుతాయి.
- ఈ కోర్సులో ప్రధానంగా ఏడు కీలకాంశాలను బోధిస్తారు. వీటికి క్రెడిట్స్ ఉంటాయి. అవి..

ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్	- 2 క్రెడిట్స్
గ్లోబల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్	- 3 క్రెడిట్స్
ట్రేడ్ లాజిస్టిక్స్ అండ్ డాక్యుమెంటేషన్	- 2 క్రెడిట్స్
ప్రాజెక్ట్ ఫైనాన్స్	- 2 క్రెడిట్స్
ఫైనాన్సింగ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్	- 2 క్రెడిట్స్
ఇంటర్నేషనల్ కమోడిటి డెరివేటివ్ మార్కెట్స్	- 2 క్రెడిట్స్
మెర్జర్స్ అండ్ అక్విజిషన్	- 2 క్రెడిట్స్

- ప్రతి ఆదివారం ఉదయం గం. 10.30 ని. నుంచి మధ్యాహ్నం గం. 1.30 ని. వరకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తారు.
- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- కోర్సు ఫీజు: రూ.1,40,000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 శాతం రాయితీ ఉంటుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 25
- అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ విడుదల: అక్టోబరు 26 నుంచి నవంబరు 10 వరకు.

సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ మేనేజ్‌మెంట్

- కోర్సు వ్యవధి 4 నెలలు. ఈ కోర్సు కూడా నవంబరులోనే ప్రారంభమవుతుంది.
- ఈ కోర్సులో అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన ఆరు అంశాలను బోధిస్తారు. అవి..
- ఇంటర్నేషనల్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
- ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆపరేషన్స్ అండ్ డాక్యుమెంటేషన్
- ఇండియాస్ ఫారిన్ ట్రేడ్ అండ్ పాలసీ
- ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫైనాన్స్
- కస్టమ్ రెగ్యులేషన్స్ అండ్ ఇంపోర్ట్ ప్రొసీజర్
- ఇంటర్నేషనల్ ట్రేడ్ లాజిస్టిక్స్
- ప్రతి శనివారం మధ్యాహ్నం గం. 2 నుంచి సాయంత్రం గం. 6 వరకు; ప్రతి ఆదివారం ఉదయం గం. 9 నుంచి సాయంత్రం గం. 6 వరకు ఆన్‌లైన్ తరగతులు ఉంటాయి.
- అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. రెండేళ్ల పోస్ట్ డిప్లొమాతోపాటు పని అనుభవం ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కోర్సు ఫీజు: రూ.75,000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 రాయితీ వర్తిస్తుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 15
- అభ్యర్థుల షార్ట్‌లిస్టు విడుదల: అక్టోబరు 16
- కోర్సు ఫీజు చెల్లించేందుకు గడువు తేదీలు: అక్టోబరు 16 నుంచి నవంబరు 10 వరకు

ముఖ్య సమాచారం

- కోర్సులకు సంబంధించిన కేస్ స్టడీస్, పీపీటీ తదితరాలను ఆన్‌లైన్ ద్వారా అందిస్తారు. స్టడీ మెటీరియల్‌ని కొరియర్ ద్వారా పంపుతారు.
- అభ్యర్థులు కనీసం 70 శాతం సెషన్లను అటెండ్ చేయాలి. కోర్సులకు సంబంధించిన ఇటర్నల్, ఫైనల్ ఎగ్జామ్స్ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. క్యాంపస్‌కు రానవసరంలేదు.
- ప్రతి సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు వస్తేనే సంబంధిత సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు.
- వెబ్‌సైట్: www.iift.edu

దిక్సూచి

ఐఐఆర్ఎస్‌లో రీసెర్చ్

డెహ్రాడూన్‌లోని ఇస్రో - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ తాత్కాలిక ప్రాతిపదికన పరిశోధనకు దరఖాస్తులు కోరుతోంది. 17 జూనియర్ రీసెర్చ్ ఫెలో, ఒకటి రీసెర్చ్ అసోసియేట్ ఖాళీలు ఉన్నాయి. ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www.iirs.gov.in

జిప్మర్‌లో 59 మెడికల్ పోస్టులు

పుదుచ్చేరిలోని జిప్మర్ వివిధ మెడికల్ పోస్టులకు ప్రకటన విడుదల చేసింది. పుదుచ్చేరి, కరైకల్ క్యాంపస్‌లలో కలిపి 59 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు వివిధ విభాగాల్లో ఉన్నాయి. ఇవి రెగ్యులర్ పోస్టులు. వీటికి నిర్దేశించిన రిజర్వేషన్ వివరాలను కూడా ప్రకటనలో పొందుపరిచారు. అర్హతలు, ఆసక్తి ఉన్న వ్యక్తులు సెప్టెంబర్ 18లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. హార్డ్‌కాపీకి సర్టిఫికెట్ల కాపీలు జత చేసి సెప్టెంబర్ 30 లోపు పంపుకోవాలి. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www.jipmer.edu.in

ఈమెయిల్: facultyrect2020@gmil.com

గుజరాత్ మారిటైమ్ యూనివర్సిటీ

గుజరాత్ మారిటైమ్ యూనివర్సిటీ దిగువ పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎల్ఎల్ఎం(మారిటైమ్), ఎల్ఎల్ఎం(ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ లా), ఎంబిఎ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్ కోర్సులను ఆఫర్ చేస్తోంది. అదేవిధంగా మారిటైమ్, ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ లా సబ్జెక్టుల్లో పిజిడిఎంను వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం అందిస్తోంది. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www.gmu.edu.in

పదకొండులో ప్రవేశానికి
'నవోదయ' పిలుపు

గ్రామీణ ప్రాంతాల్లోని తెలివైన విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు ఏర్పాటైనవే జవహర్ నవోదయ విద్యాలయాలు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ పరిధిలో స్వతంత్ర ప్రతిపత్తితో ఏర్పాటైన నవోదయ విద్యాలయ సమితి ఈ పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉంటుంది. ప్రస్తుతం లేటరల్ ఎంట్రీ కింద పదకొండో తరగతితో పరిమితంగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను కోరుతోంది.

లేటరల్ ఎంట్రీకి

- ఆరు నుంచి పన్నెండో తరగతి వరకు ఈ విద్యాలయాల్లో చదువుకునే అవకాశం ఉంది. చదువుకుతోడు క్రీడలు వంటి విద్యేతర కార్యకలాపాలకు ఈ పాఠశాలల్లో ప్రాధాన్యం ఇస్తారు. తద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారు. సిబిఎస్ఇకి అనుబంధంగా ఈ పాఠశాలలు పని చేస్తాయి. పది, పన్నెండు తరగతుల్లో ఏటా 98 శాతానికి మించి ఫలితాలను సాధిస్తున్నాయి. త్రిభాష విధానాన్ని అమలు చేస్తున్నాయి.
- 'నీట్' అలాగే 'జెఇఇ మెయిన్'లో అర్హత సాధించేందుకుగాను ఇక్కడ ప్రత్యేక శిక్షణ కూడా ఉంది. గత ఏడాది జెఇఇ మెయిన్‌లో 966 మంది, నీట్‌లో 12654 మంది అంటే 38 శాతం మంది అర్హత పొందారు. పన్నెండు తరవాత ఆరుగురు ఏకంగా అంతర్జాతీయ అడ్మిషన్స్ పొందారు. అన్నింటికీ మించి వసతి, భోజనం, విద్య ఈ పాఠశాలల్లో పూర్తిగా ఉచితం. విద్యార్థి కంప్యూటర్ నిష్పత్తి 1:8.
- ప్రస్తుతం ఈ పాఠశాలల్లో పదకొండో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు ఆసక్తిపరుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. సదరు పాఠశాలల్లో సైన్స్, కామర్స్, హ్యుమానిటీస్, ఒకేషనల్ కోర్సుల్లో చేరే అవకాశం ఉంది.
- తాము చేరాలనుకుంటున్న నవోదయ పాఠశాల ఉన్న రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో విద్యార్థి పదోతరగతి చదివి ఉండాలి. 2002 జూన్ 2 - 2006 మే 31 (ఆ రెండు రోజులు కలుపుకొని) మధ్య జన్మించి ఉండాలి. వయసుకు సంబంధించి రిజర్వుడు వర్గాలకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.
- పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా సీటు ఆఫర్ చేస్తారు. ఇందుకుగాను జిల్లాలవారీగా అక్కడి పాఠశాలల్లోని మెరిట్ జాబితాను సిద్ధం చేస్తారు. జిల్లా స్థాయిలో ఎంపిక పూర్తయిన తరవాత రాష్ట్ర స్థాయిలో మెరిట్‌ను రూపొందిస్తారు.

సబ్జెక్టుల సగటు అర్హత (శాతంలో)

గ్రూపు	జనరల్/ఒబిసి	ఎస్సీ,ఎస్టీ
మేథ్స్‌తో సైన్స్	62.50	60
మేథ్స్ లేకుండా సైన్స్	57	53
మేథ్స్‌తో కామర్స్	50	50
మేథ్స్ లేకుండా కామర్స్	50	50

నోట్: సబ్జెక్టులకు సైతం వేర్వేరుగా అర్హత శాతం ఉంది. హ్యుమానిటీస్, ఒకేషనల్ స్ట్రీమ్‌లో చేరేందుకు పదో తరగతి పాసైతే సరిపోతుంది. తెలంగాణలోని ఒక్క మెదక్(వర్గల్) పాఠశాలలో మాత్రమే ఒకేషనల్ (హాస్పిటాలిటీ అండ్ టూరిజం) కోర్సును ఆఫర్ చేస్తున్నారు.

- ఎన్‌సిసి, స్కౌట్స్‌లో ఉండి సర్టిఫికెట్/ పురస్కారం పొందిన విద్యార్థులకు అదనంగా మార్కులను ఎంపిక ప్రక్రియలో భాగంగా కలుపుతారు.

పదకొండో తరగతిలో చేరేందుకు ఎంపికైన విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డులో ఉంచుతారు. సమితి వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే విద్యార్థికి పోస్టు ద్వారానూ తెలియజేస్తారు.

- అర్హతలకు తోడు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: www.navodaya.gov.in, www.nvsadmissionclasseleven.in

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
19-8-2020

కెరీర్ ఎంపిక.. కొత్త వ్యూహం!

ఈ ప్రపంచం అవకాశాలను వడ్డించిన ఓ విస్తరి..! మునుపెన్నడూ లేనన్ని వినూత్న కెరీర్లు యువతకు ఇప్పుడు అందుబాటులోకి వస్తున్నాయి. కార్పొరేట్ ప్రపంచంలో విభిన్న జాబ్ ప్రొఫైల్స్‌తో ఉద్యోగాలు ఊరిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ది బెస్ట్ కెరీర్‌ను ఎంచుకోవడం ఎలా?! కెరీర్ ఎంపికలో గుర్తుంచుకోవాల్సిన అంశాలేంటి.. డొమైన్‌ల వారీగా ఏయే కెరీర్స్‌కు డిమాండ్ అధికంగా ఉంది? తదితర ప్రశ్నలు విద్యార్థులకు ఎదురవడం సహజం. ఈ నేపథ్యంలో.. కెరీర్ ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం..

కెరీర్ కౌన్సెలింగ్ Q&A

» నేను బీఏ ఇంగ్లిష్ చదువుతున్నాను. దీని తర్వాత ఉద్యోగ, ఉన్నత విద్యావకాశాలను తెలియజేయండి?

-రవి

● డిగ్రీలో ఇంగ్లిష్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు అనేకం. ఉన్నత విద్య పరంగా చూస్తే ఎంఏ ఇంగ్లిష్, ఆ తర్వాత పీహెచ్‌డీ సైతం పూర్తి చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా అధికశాతం యూనివర్సిటీలు ఎంఏ ఇంగ్లిష్, ఇంగ్లిష్ పీహెచ్‌డీ కోర్సులను అందిస్తున్నాయి. ఆయా కోర్సులను పూర్తి చేసుకోవడం ద్వారా ఇంగ్లిష్ లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా రాణించొచ్చు. ఇంగ్లిష్‌పై పట్టు సాధించిన వారికి ప్రస్తుతం బోధన రంగంలో ఉపాధి మార్గాలు పుష్కలం. బీఏ ఇంగ్లిష్ తర్వాత బీఈడీ కూడా పూర్తి చేస్తే.. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని స్కూల్స్‌లో ఇంగ్లిష్ టీచర్‌గా ఉద్యోగం దక్కించుకోవచ్చు. ఇంగ్లిష్ ఉపాధ్యాయలకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉంది. సివిల్స్ వంటి పోటీ పరీక్షలు రాసేందుకు కూడా బీఏ ఇంగ్లిష్ ఎంతో అనుకూలంగా ఉంటుంది. వీటితోపాటు మీడియా రంగంలోనూ అవకాశాలు సొంతం చేసుకునే వీలుంది. న్యూస్ పేపర్స్‌లో, మ్యాగజైన్‌లో, ఎలక్ట్రానిక్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేయవచ్చు. ఇంకా వెబ్ కంటెంట్ రైటర్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, కాపీ రైటర్, ఫీచర్ రైటర్, స్క్రిప్ట్ రైటర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా, ఇంగ్లిష్ ట్రాన్స్‌లేటర్‌గాను పనిచేయవచ్చు. బీఏ తర్వాత ఆసక్తి ఉంటే ఎల్ఎల్‌బీ, ఎంబీఏ వంటి కోర్సులనూ ఎంచుకోవచ్చు.

డిగ్రీ చేతికొచ్చింది. ఇంకేముంది ఉద్యోగంలో స్థిరపడటమే తరువాయి...! అయితే అందివచ్చిన ఏ ఉద్యోగంలోనైనా చేరేందుకు సిద్ధమా.. లేదా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారా.. రెండో మార్గాన్ని అనుసరించిన వారికే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఏ రంగం సరితూగుతుంది.. ఏ జాబ్ ప్రొఫైల్ సూటవుతుంది.. వంటి అంశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకున్న వారికి ఉజ్వల భవిష్యత్ సొంతమవడం ఖాయం. కెరీర్‌ను ఎంపిక చేసుకొనే సమయంలో అభిరుచి, స్వీయ నైపుణ్యాలను మేళవించి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే ఫలితాలు ఫలప్రదంగా ఉంటాయి.

మిమ్మల్ని తెలుసుకోండి

కెరీర్‌ను ఎంచుకునే ముందు ప్రతి విద్యార్థి తన గురించి తాను తెలుసుకోవాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు, తెలిసినవారు, సీనియర్ల అభిప్రాయాలు పరిగణించాలి. దాంతోపాటు స్వీయ అవలోకనం చేపట్టాలి.

- **ఆసక్తులు:** అభ్యర్థులు ఏ సబ్జెక్టుల్లో ఆసక్తి ఉంది.. ఏ రంగంపై ఇష్టం ఉంది.. వేటికి సంబంధించిన బుక్స్ ఎక్కువగా కొనడం, చదవడం చేస్తున్నారు.. వంటి ప్రశ్నలు సంధించుకోవాలి. ఇలా చేయడం ద్వారా స్వీయ ఆసక్తులను తెలుసుకోవచ్చు. స్వీయ ఆసక్తులను తెలుసుకోకుండా కెరీర్ నిర్ణయం తీసుకుంటే.. సదరు ఉద్యోగంలో రాణించడంలో ఇబ్బందులు ఎదురయ్యే ఆస్కారం ఉంది. అంతేకాకుండా కెరీర్‌లో ఎదుగూ బొదుగూ లేకుండా మిగిలిపోవాల్సి వస్తుంది.
- **సమర్థత:** ఏయే సబ్జెక్టుల్లో ఆసక్తి ఉందనే విషయం తెలుసుకోవడంతోపాటు వాటిలో ఏ టాపిక్స్‌లో అత్యంత సమర్థతను, నైపుణ్యాలను కలిగున్నారో గుర్తించాలి. ఆ దిశగా ఆసక్తులు, సమర్థతలు, నైపుణ్యాలతో కూడిన జాబితాను తయారుచేసుకోవాలి.

అవగాహన

ఆసక్తులు, సమర్థతలపై నిర్ణయానికొచ్చిన తర్వాత సదరు సబ్జెక్టు అందించే కెరీర్ల గురించి అధ్యయనం చేయాలి. ఏయే విభాగాలు, రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాలి. దీనికోసం ఇప్పటికే ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారిని సంప్రదించాలి. అలా సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఏ కెరీర్‌ను ఎంచుకోవాలి? దేన్ని తిరస్కరించాలో నిర్ణయించుకోవాలి.

సైన్స్

సైన్స్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ వంటి కెరీర్లు ఎంచుకోవచ్చు.

- **ఇంజనీరింగ్:** ప్రస్తుతం అత్యధిక మంది ఎంచుకుంటున్న కెరీర్ ఇంజనీరింగ్. ఇది గత కొన్నేళ్లుగా ఎవర్‌గ్రీన్ కెరీర్‌గా నిలుస్తోంది. ఇంజనీరింగ్‌లో సైంటిఫిక్, మ్యాథమెటికల్ సూత్రాలను వాణిజ్య రంగానికి వినియోగించాల్సి ఉంటుంది. అలాంటి సామర్థ్యాలను సొంతం చేసుకోగలిగితే కెరీర్‌కి ఆకాశమే హద్దని చెప్పొచ్చు. ఇటీవల కాలంలో ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్(సీఎస్ఈ) బ్రాంచ్ కొలువుల అందించడంలో ముందుంటోంది. అలాగే బీటెక్‌లో ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, సివిల్ వంటి కోర్ బ్రాంచులతోపాటు పలు నూతన డొమైన్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అభ్యసించడం ద్వారా వినూత్న కెరీర్లను సొంతం చేసుకోవచ్చు.
- **మెడిసిన్:** మెడికల్ ఫీల్డ్ ఎవర్‌గ్రీన్ కెరీర్‌ను అందిస్తుంది. ఈ విభాగంలో ఎంబీబీఎస్ నుంచి యానిమల్ హజ్బెండ్రీ వరకు, హోమియోపతి నుంచి ఫిజియోథెరపీ వరకు భిన్న జాబ్ ప్రొఫైల్స్ అందుబాటులో ఉన్నాయి. అలాగే యువతకు నర్సింగ్, ఎక్సరే, డయాగ్నసిస్ విభాగాల్లోనూ సుస్థిర కెరీర్ లభిస్తుంది. ప్రస్తుత కరోనా పరిస్థితులను చూస్తుంటే.. భవిష్యత్‌లో హెల్త్‌కేర్ రంగం మరింతగా విస్తరించి విభిన్న అవకాశాలు అందించడం ఖాయంగా కనిపిస్తోంది.
- **ఫార్మసీ:** సైన్స్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న మరో ప్రామిసింగ్ కెరీర్.. ఫార్మా. మానవాళి ప్రాణాలను కాపాడేందుకు ఎప్పటికప్పుడు మందులు తయారుచేసే బృహత్తర బాధ్యతను ఫార్మా రంగం నిర్వహిస్తోంది. ఫార్మా రంగం రోజు రోజుకీ విస్తరిస్తోంది. ఇందులో ప్రవేశించిన వారు తమ అనుభవం, నైపుణ్యాలతో ఆకర్షణీయ కెరీర్‌ను సొంతం చేసుకునే వీలుంది.

కామర్స్

కామర్స్ నిపుణులు కంపెనీకి వెన్నుముకగా నిలుస్తారు. కామర్స్ రంగంలో పలు జాబ్ ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ ఉంది. సీఏ, సీఎస్, సీఎంఏ వంటి కోర్సులు పూర్తి చేయడం ద్వారా మంచి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

- **చార్టెడ్ అకౌంటెంట్:** ట్యాక్సేషన్, ఆడిట్స్, మెర్జర్స్(విలీనం)లో కంపెనీలకు సీఏల సేవలు కీలకంగా నిలుస్తాయి. ఇంటర్ తర్వాత సీఏ కోర్సులో చేరొచ్చు.
- **ఆక్చ్యుయేరియల్ స్పెషలిస్టు:** కంపెనీల ఫైనాన్షియల్ రిస్కులను అంచనా వేస్తారు. విద్యార్థులు ఆక్చ్యుయేరియల్ కామన్ ఎంట్రన్స్ టెస్టు(ఏసెట్)కు హాజరవ్వడం ద్వారా డిగ్రీ అభ్యసించేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆక్చ్యుయేరియల్ ఆఫ్ ఇండియా వద్ద నమోదు చేసుకోవచ్చు.
- **కంపెనీ సెక్రటరీ:** నిబంధనలకు అనుగుణంగా డైరెక్టర్లు, టాప్ మేనేజ్‌మెంట్, కంపెనీ నడుచుకునేలా కంపెనీ సెక్రటరీ జాగ్రత్తలు తీసుకుంటారు. విద్యార్థులు ఇంటర్ తర్వాత సీఎస్ కోర్సులో చేరొచ్చు. అలాగే సీఎంఏ కోర్సు కూడా కామర్స్ విద్యార్థులకు ఉజ్వల అవకాశాలు కల్పిస్తోంది. ఇంటర్ అర్హతతో ఈ కోర్సులో చేరే వీలుంది.
- వీటితోపాటు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ విభాగాల్లోనూ కామర్స్ విద్యార్థులకు క్రేజీ అవకాశాలు లభిస్తున్నాయి.

ఆర్ట్స్

- **లా:** ఆర్ట్స్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాల్లో ముందు వరుసలో నిలుస్తోంది..లా కోర్సు. న్యాయవాద కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాల్లో అవకాశాలు ఉంటాయి. అలాగే సొంతంగా ప్రాక్టీస్ చేయొచ్చు.
- **హ్యూమానిటీస్:** ఇందులో ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషల్‌వర్క్, ఆంత్రోపాలజీ తదితర స్పెషలైజేషన్లు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.
- **మీడియా:** బ్యాచిలర్ ఆఫ్ మాస్ మీడియా, కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం కోర్సులు పూర్తి చేసిన వారికి న్యూస్ పేపర్లు, మ్యాగజీన్లు, టెలివిజన్,సినిమా రంగాల్లో అవకాశాలు ఉంటాయి.
- వీటితోపాటు ఆర్ట్స్ విద్యార్థులకు డిజైన్ అండ్ యానిమేషన్ రంగం సైతం చక్కటి కెరీర్‌ను అందిస్తోంది.

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

యూపీఎస్సీలో ఖాళీలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 24

» **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, లెక్చరర్, సబ్ ఎడిటర్ తదితరాలు.

» **అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ(బోటనీ/ఫార్మసీ, ఫిజిక్స్, అప్లయిడ్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, పాలిమర్ కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, ఫిజియోథెరపీ, ప్రాస్థెటిక్స్/ఆర్థోటిక్స్ అప్లియెన్సెస్, సైకాలజీ)/గ్రాడ్యుయేషన్ డిగ్రీ(టెలికమ్యూనికేషన్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), లా డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 27.08.2020

» **వెబ్‌సైట్:** **https://www.upsc.gov.in**

ఎన్ఐవోటీలో సైంటిస్ట్

భారత ప్రభుత్వ ఎర్త్‌సైన్సెస్ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషియన్ టెక్నాలజీ(ఎన్ఐవోటీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05

» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్‌లు-04, టెక్నీషియన్-01.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పదో తరగతి, ఐటీఐ, ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్/మెరైన్ ఇంజనీరింగ్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020

» **వెబ్‌సైట్:** **https://www.niot.res.in/niot1/index.php**

ఆర్‌జీసీబీలో సైంటిస్ట్ పోస్టులు

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన కేరళలోని రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ(ఆర్‌జీసీబీ).. సైంటిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06

» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్‌లు

» **అర్హత:** ఎండీ/పీహెచ్‌డీ/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **ఈమెయిల్:** **facultyrecruitment@rgcb.res.in**

» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020

» **వెబ్‌సైట్:** **https://rgcb.res.in**

సాయుధ బలగాల్లో అసిస్టెంట్ కమాండెంట్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ ఎగ్జామినేషన్(అసిస్టెంట్ కమాండెంట్స్(గ్రూప్ ఏ) 2020కు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిద్వారా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్‌పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్),ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), శస్త్రసీమాబల్ (ఎస్ఎస్‌బీ)ల్లో పోస్టులను భర్తీ చేయనుంది. సీపీపీఎఫ్ రాత పరీక్ష డిసెంబర్ 20, 2020న జరుగనుంది.

» సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ ఎగ్జామ్ (సీఏపీఎఫ్) 2020 నోటిఫికేషన్ విడుదల

» 209 అసిస్టెంట్ కమాండెంట్స్ పోస్టుల భర్తీకి యూపీఎస్సీ ఎంపిక ప్రక్రియ

» ఏదైనా డిగ్రీతో దరఖాస్తు చేసుకోవచ్చు

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 209

» **పోస్టుల వివరాలు:** బీఎస్ఎఫ్ 78, సీఆర్‌పీఎఫ్ 13, సీఐఎస్ఎఫ్ 69, ఐటీబీపీ 27, ఎస్ఎస్‌బీ 22.

» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేయాలి. ఫైనల్ పరీక్షలు రాసి, ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులకు మహిళలు, పురుషులు ఇద్దరూ అర్హులే.

» **వయసు:** ఆగస్టు1, 2020 నాటికి 20-25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల గరిష్ట వయో సడలింపు లభిస్తుంది.

» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ/పర్సనాలిటీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్స్/ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్టుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **రాత పరీక్ష:** రాత పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ 1 జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్‌పై 250 మార్కులకు జరుగుతుంది. ఇది పూర్తిగా ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. అలాగే పేపర్ 2లో జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రహెన్సన్ ఉంటాయి. దీనికి 200 మార్కులకు కేటాయించారు. పేపర్2లో పార్ట్‌ఏ వ్యాస రూప తరహా ప్రశ్నలు 80 మార్కులకు, పార్ట్ బీ కాంప్రెహెన్షన్, ప్రిసైజ్ రైటింగ్, కమ్యూనికేషన్/లాంగ్వేజ్ స్కిల్స్‌పై 120 మార్కులకు నిర్వహిస్తారు.

ముఖ్య సమాచారం

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020

» **దరఖాస్తు ఫీజు:** రూ.200(మహిళలు/ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)

» **దరఖాస్తుల ఉపసంహరణ:** 14.09.2020 నుంచి 20.09.2020 వరకు

» **పరీక్ష తేది:** 20.12.2020

» **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం

» **వెబ్‌సైట్:** **https://www.upsc.gov.in/, https://www.upsconline.nic.in**

డీఆర్‌డీవో- డిఫెన్స్ ల్యాబొరేటరీలో ఖాళీలు

జోధ్‌పూర్ (రాజస్థాన్)లోని డీఆర్‌డీవో-డిఫెన్స్ ల్యాబొరేటరీ.. వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 10

» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-02, జూనియర్ రీసెర్చ్ ఫెలో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్)-08.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.

» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020

» **వెబ్‌సైట్:** **https://www.drdo.gov.in**

బెల్‌లో ప్రాజెక్టు ఇంజనీర్ పోస్టులు

భారత రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 60

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు ఇంజనీర్-మెడికల్ డివైజెస్

» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ(ఇంజనీరింగ్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **వయసు:** 01.08.2020 నాటికి 28ఏళ్లకు మించకూడదు.

» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, పని అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020

» **వెబ్‌సైట్:** **http://www.bel-india.in**

ఎస్ఎస్‌బీలో 1522 కానిస్టేబుల్ పోస్టులు

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్‌బీ).. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 1522

» **పోస్టుల వివరాలు:** కానిస్టేబుల్

» **అర్హత:** పదో తరగతి, సంబంధిత ట్రేడుల్లో/సబ్జెక్టుల్లో సర్టిఫికెట్ కోర్సు, డిప్లొమా, డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం ఉండాలి.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020

» **వెబ్‌సైట్:** **http://www.ssbrectt.gov.in**

సీఐఎంఎఫ్ఆర్‌లో ప్రాజెక్టు అసిస్టెంట్‌లు

ధన్‌బాద్(జార్ఖండ్)లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ ఫ్యుయల్ రీసెర్చ్ (సీఐఎంఎఫ్ఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 15

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్‌లు

» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, గేట్ అర్హత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020

» **వెబ్‌సైట్:** **https://cimfr.nic.in**

ఐఐటీ, ఢిల్లీలో అసిస్టెంట్ లైబ్రేరియన్

ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ లైబ్రేరియన్

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03

» **అర్హత:** లైబ్రరీ సైన్స్, ఇన్ఫర్మేషన్ సైన్స్/డాక్యుమెంటేషన్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020

» **వెబ్‌సైట్:** **https://home.iitd.ac.in**

ఐసీటీఎస్‌లో సైంటిఫిక్, అడ్మినిస్ట్రేటివ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)కు చెందిన బెంగళూరులోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థియొరిటికల్ సైన్సెస్(ఐసీటీఎస్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07

» **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ అసిస్టెంట్-04, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-03.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020

» **వెబ్‌సైట్:** **https://icts.res.in**

సీడీఎఫ్‌డీ, హైదరాబాద్‌లో ఖాళీలు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నసిస్ (సీడీఎఫ్‌డీ)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03

» **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో-01, డేటా అనలిస్ట్-02.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, బీవీఎస్సీ, బీఫార్మసీ, ఎంబీబీఎస్/బీడీఎస్, ఎంఈ/ఎంటెక్, ఎంఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020

» **వెబ్‌సైట్:** **http://www.cfd.org.in**

సీఎస్ఎంసీఎస్ఆర్ఐలో ప్రాజెక్టు స్టాఫ్

సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఎస్ఆర్ఐ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసోసియేట్-07, ప్రాజెక్టు అసిస్టెంట్-03.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ,ఎంఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **ఈమెయిల్:** **dineshkumar@csmcri.res.in**

» **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020

» **వెబ్‌సైట్:** **https://www.csmcri.res.in/home**

దిక్సూచి

విదేశాల్లో చదువుకోవాలనుకుంటున్న భారతీయ విద్యార్థులు కొంత గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కరోనా ప్రభావం వల్ల అనేక విదేశీ యూనివర్సిటీలు అడ్మిషన్ ప్రక్రియను నిలిపివేశాయి. లాంగ్వేజ్ టెస్ట్‌లు, వీసా కార్యకలాపాలు స్తంభించడం, అంతర్జాతీయ రాకపోకలు నిలిచిపోవడంతో చాలామంది భారతీయ విద్యార్థులు తమ ప్రణాళికలు మార్చుకుంటున్నారు. విదేశీ ఎంబసీలు ఇప్పుడిప్పుడే తమ కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తుండటం కొంత ఊరట కలిగించే పరిణామం. విద్యార్థులు వచ్చే సెషన్ అడ్మిషన్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించవచ్చు.

ఏటా లక్షల సంఖ్యలో భారతీయ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికా, బ్రిటన్, కెనడా, ఇతర ఐరోపా దేశాలు వెళ్తుంటారు. ఆయా దేశాల్లో ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు కరోనా వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. సీటు వచ్చినప్పటికీ యూనివర్సిటీకి వెళ్లే పరిస్థితి లేదు. కొంతమంది అడ్మిషన్ వదులుకొని తర్వాతి సెషన్ కోసం ఎదురుచూస్తున్నారు. దీనివల్ల విద్యాసంవత్సరం నష్టపోతున్నారు. బ్యాంకు లోన్లు తీసుకున్నవారు దీని వల్ల మరింత నష్టపోతారు.

సందిగ్ధంలో స్టడీ అబ్రాడ్

ఆన్‌లైన్ క్లాసులపై అనాసక్తి

మన విద్యార్థులు ఎక్కువమంది టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సుల కోసం విదేశాలు వెళ్తుంటారు. యూనివర్సిటీలకు వెళ్లడం ద్వారా వచ్చే ప్రాక్టికల్ నాలెడ్జ్, ఎక్స్‌పోజర్ ఆన్‌లైన్ క్లాసుల ద్వారా రాదు. విదేశాలు వెళ్లడానికి శ్రమకోర్చి ఎన్నో టెస్ట్‌లు రాసి, లక్షల్లో ఫీజులు చెల్లించి... చివరికి ఇంటిదగ్గరే ఉంటూ ఆన్‌లైన్ క్లాసులకు హాజరవడం ఏవిధంగా చూసినా తృప్తినివ్వదు. విద్యార్థులు కేవలం డిగ్రీల కోసం విదేశాలకు వెళ్లడం లేదు. చదువుకుంటూనే వర్క్ చేస్తూ, అనుభవం సాధిస్తారు. చదువు పూర్తయ్యాక అక్కడే స్థిరపడటానికి ఇది తోడ్పడుతుంది. ఆన్‌లైన్ క్లాసుల వల్ల ఇది నెరవేరడం లేదు.

- కిరణ్ గల్లా
P2P ఓవర్సీస్ కన్సల్టెంట్స్

మంచి స్కోర్లకు అవకాశం

అమెరికా, బ్రిటన్, కెనడా, న్యూజీలాండ్, ఇతర ఐరోపా దేశాల్లోని చాలా యూనివర్సిటీలు ఆగస్టు / సెప్టెంబరు అడ్మిషన్లను వాయిదా వేశాయి. విద్యార్థులు ఈ సెషన్‌లోనే ఎక్కువగా జాయిన్ అవుతుంటారు. మరిన్ని కోర్సులు ఈ సమయంలో అందుబాటులో ఉంటాయి. అందువల్ల యూనివర్సిటీలు మళ్లీ అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభిస్తాయి. ఎంబసీలు ఇప్పపడిప్పుడే పనిచేయడం ప్రారంభిస్తున్నాయి. అందువల్ల జనవరి సెషన్ అడ్మిషన్లు కొనసాగే అవకాశం ఉంది. కరోనా పరిస్థితులు ఎలా ఉన్నా విదేశాల్లో చదువుకోవడంవైపే విద్యార్థులు మొగ్గు చూపిస్తారు. రానున్న అడ్మిషన్ సెషన్లకు మరింత సమయం లభిస్తుంది. టెస్ట్‌లలో మంచి స్కోర్లు తెచ్చుకోవడానికి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఇప్పటికే అడ్మిషన్ వస్తే..

కరోనా ఇబ్బందులు తలెత్తడానికి ముందే అడ్మిషన్ ఖరారైన విద్యార్థులు కూడా చాలామంది ఉన్నారు. వీసా ప్రక్రియ, ఇంటర్నేషనల్ ట్రావెలింగ్ లేకపోవడంతో విదేశాలకు వెళ్లలేకపోయారు. ఆఫ్‌లైన్ క్లాసులపై స్పష్టత లేకపోవడంతో కొన్ని యూనివర్సిటీలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నాయి. వీటికి హాజరవడం ఇష్టం లేకపోతే అడ్మిషన్ సెషన్‌ను మార్చుకోవడానికి లేదా వాయిదా వేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి వచ్చే జనవరి లేదా ఆగస్టు / సెప్టెంబరు 2021 సెషన్‌కు అడ్మిషన్ మార్చుకోవచ్చు. ఈమేరకు ఆయా యూనివర్సిటీలకు సమాచారం ఇవ్వాలి.

ఉద్యోగాలు

జిప్మర్‌లో టెక్నీషియన్లు

జవహర్‌లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఖాళీలు: **52**
- ఉద్యోగాలు: అనెస్తీషియా టెక్నీషియన్లు 20, బయోమెడికల్ ఇంజనీర్లు 2, ఎక్స్‌రే టెక్నీషియన్లు 10, మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజిస్టులు 20
- అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అనుభవం తప్పనిసరి.
- ఇంటర్వ్యూలు: అనెస్తీషియా టెక్నీషియన్లకు ఆగస్టు 20న, బయోమెడికల్ ఇంజనీర్లకు ఆగస్టు 21న, ఎక్స్‌రే టెక్నీషియన్లకు ఆగస్టు 24న, మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజిస్టులకు ఆగస్టు 26న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

వెబ్‌సైట్: www.jipmer.edu.in

హిందుస్థాన్ ఏరోనాటిక్స్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఒప్పంద ప్రాతిపదికన డిప్లొమా టెక్నీషియన్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **15**
- విభాగాలవారీ ఖాళీలు: మెకానికల్ 4, ఎలక్ట్రికల్ 11
- అర్హత: సంబంధిత విభాగంలో 60 శాతం మార్కులతో ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం చాలు
- వయసు: ఆగస్టు 1 నాటికి 31 ఏళ్ల మించకూడదు.
- ఒప్పంద వ్యవధి: నాలుగేళ్లు
- వేతనం: నెలకు రూ.43,100
- ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

వెబ్‌సైట్: www.hal-india.co.in

రీసెర్చ్ ఫెలోలు

పుణెలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియొరాలజీ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 66
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్స్ 10, రీసెర్చ్ ఫెలోలు 56
- వయసు: ఏప్రిల్ నాటికి రీసెర్చ్ అసోసియేట్స్‌కి 35 ఏళ్ళు, రీసెర్చ్ ఫెలోలకి 28 ఏళ్ళు ఉండాలి.
- అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ ఉత్తీర్ణతతోపాటు సీఎస్ఐఆర్ యూజీసి నెట్ అర్హత పొంది ఉండాలి.
- స్టయిపెండ్: రీసెర్చ్ అసోసియేట్స్‌కి రూ. 47,000, రీసెర్చ్ ఫెలోలకి రూ. 31,000
- ఒప్పంద వ్యవధి: రీసెర్చ్ అసోసియేట్స్‌కి ఏడాది, రీసెర్చ్ ఫెలోకి నాలుగేళ్లు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరుతేదీ: ఆగస్టు 30

వెబ్‌సైట్: www.tropmet.res.in

జాబ్స్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారతీయ రిజర్వ్ బ్యాంక్ కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 39 పోస్టులు ఉన్నాయి. ఇందులో కన్సల్టెంట్లు 6, ఎకనామిస్ట్ 1, డేటా అనలిస్టులు 5, రిస్కు అనలిస్టులు 3, ఐఎన్ ఆడిటర్లు 2, స్పెషలిస్ట్ ఇన్ ఫోరెన్సిక్ ఆడిట్ 1, అకౌంట్స్ స్పెషలిస్టు 1, సిస్టం అడ్మినిస్ట్రేటర్లు 9, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్లు 5, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు 6 ఉద్యోగాలు ఉన్నాయి. ఉద్యోగాన్ని అనుసరించి బీఈ/బీటెక్/ఎంటెక్, సీఏ/ఐసీడబ్ల్యూఏఐ/ఎంబీఏ, పీజీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.rbi.org.in

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) పలు పోస్టుల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. అందులో భాగంగా 24 ఖాళీలను భర్తీ చేయనుంది. సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, లెక్చరర్, సబ్ ఎడిటర్ తదితర ఉద్యోగాలు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ చేసిన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 27లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

కొచ్చిన్ షిప్‌యార్డు

కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన వర్క్‌మెన్ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. షీట్ మెటల్ వర్కర్లు 14, వెల్డర్లు 34, ఫిట్టర్లు 131, మెకానిక్ డీజిల్ 6, ఫిట్టర్ ఫైప్ / ప్లంబర్లు 17, పెయింటర్లు 5, ఎలక్ట్రీషియన్లు 49, క్రేన్ ఆపరేటర్లు 12, ఎలక్ట్రానిక్ మెకానిక్‌లు 61, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు 60, షిప్ రైట్‌వుడ్/కార్పెంటర్లు 11, మెషినిస్ట్‌లు 3, ఆటో ఎలక్ట్రీషియన్లు 2, స్కాఫ్ ఫోల్డర్లు 7, ఏరియల్ వర్క్ ప్లాట్‌ఫాం ఆపరేటర్లు 2, సెమీ స్కిల్డ్ రిగ్గర్లు 37, సరంగ్‌లు 2 ఉద్యోగాలు ఉన్నాయి. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 20లోపు దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: www.cochinshipyard.com

దిక్సూచి

విశాఖ ఐఐఎంలో స్టార్టప్ ప్రోగ్రామ్



విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక స్టార్టప్ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. వ్యాపార ఆలోచనలు ఉంటే చాలు... వాటికి ఒక ఆచరణాత్మక రూపం కల్పించడం, మెంటారింగ్, నెట్‌వర్కింగ్ ద్వారా మహిళలకు ప్రోత్సాహం అందించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఐఐఎం బెంగళూరు సహకారంతో దీన్ని నిర్వహిస్తోంది. వ్యాపారవేత్తలుగా మారాలనుకొనే మహిళలు ఈ స్టార్టప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. కంపెనీకి ఫౌండర్ లేదా కో-ఫౌండర్ హోదాలో ఉండాలి. వయసు 18 ఏళ్లు నిండాలి. మొత్తం మూడు దశల్లో ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తారు. ప్రోగ్రామ్ మొత్తం పూర్తిగా ఉచితం. దరఖాస్తు దశ నుంచి ప్రోగ్రామ్ పూర్తయ్యేవరకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరు.

మూడు దశల్లో...

1. మొదటి దశలో అయిదు వారాలు ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్వయం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా వీటిని నిర్వహిస్తారు.
2. రెండో దశలో ఎంపిక చేసిన స్టార్టప్‌లను వర్చ్యువల్ పద్ధతిలో అభివృద్ధి చేస్తారు.
3. మూడో దశలో స్టార్టప్‌లను ఆరు నెలలు ఇంక్యుబేషన్‌కు పంపిస్తారు. ఈ దశలో సంబంధిత భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేయాలి. స్టార్టప్‌లు తమ ఉత్పత్తులు లేదా సేవలను స్క్రీనింగ్ కమిటీకి పంపించాలి.

ప్రోగ్రామ్ పూర్తిచేసినవారు బెంగళూరు, విశాఖపట్నం ఐఐఎంలలోని ప్రొఫెసర్లు, నిపుణులు, తోటి వ్యాపారవేత్తలతో సంప్రదించే అవకాశం ఉంటుంది. పరిశ్రమల అధిపతులు, తమ స్టార్టప్‌కు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే ఇన్వెస్టర్లను కూడా కలిసే అవకాశం ఉంటుంది. ప్రారంభించిన స్టార్టప్‌ల పనితీరును ఏడాదిపాటు ప్రతి మూన్నెళ్లకోసారి ఐఐఎంలు పర్యవేక్షిస్తాయి. ఈ ప్రక్రియలో స్టార్టప్ విజయానికి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారు.

సమాచారం

- ఆసక్తి ఉన్న మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఒక్క వ్యాపార ఆలోచనను మాత్రమే దరఖాస్తులో ప్రస్తావించాలి. వ్యవస్థాపకులు ఒకే ఒక్కరైనప్పటికీ సదరు వ్యక్తి దరఖాస్తును అంగీకరిస్తారు. అయితే ఒక్కరే స్టార్టప్‌ని ముందుకు తీసుకువెళ్లడం చాలా కష్టమని సూచిస్తున్నారు. కనీసం ఒక్కరు కో-ఫౌండర్‌గా ఉంటే స్టార్టప్ మరింత విజయవంతమవుతుందని చెబుతున్నారు.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 21
- **ఈమెయిల్:** wspqueries@iimb.ac.in
- **వెబ్‌సైట్:** https://www.iimv.ac.in/

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

గురువారం
20-8-2020

ఇంటర్‌తోనే ఆర్మీలో లెఫ్టినెంట్



దేశ రక్షణలో భాగస్వామి అవడం, సైన్యంలో చేరి మాతృ భూమికి సేవ చేసే అవకాశం.. ఉన్నత స్థాయి హోదాతోపాటు ఉన్నత విద్య.. ఇవన్నీ పైసా ఖర్చు లేకుండా పొందే అవకాశం వస్తే..! ఎగిరి గంతేస్తాం. చిన్న వయసులోనే ఇంటర్‌తోనే చక్కటి అవకాశాన్ని కల్పిస్తోంది.. ఇండియన్ ఆర్మీ!! అందుకోసం ప్రతి ఏటా 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(టెస్) నోటిఫికేషన్ విడుదల చేస్తోంది. దీనిద్వారా అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి.. ఉన్నత స్థాయి విద్య, శిక్షణ ఇచ్చి ఆర్మీలోని ఉన్నత స్థాయి ఉద్యోగాలలో పనిచేసే అవకాశాన్ని కల్పిస్తోంది. తాజాగా ఇండియన్ ఆర్మీ 10+2 ఎంట్రీ స్కీమ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో.. అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం, అందించే విద్యా, ఉద్యోగం, వేతనాలు, కెరీర్‌పై సమగ్ర సమాచారం..

పైసా ఖర్చు లేకుండా ఉన్నత చదువు, ఉద్యోగం

10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ నోటిఫికేషన్ విడుదల

- కోర్సు: 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్
- కోర్సు ప్రారంభం: జనవరి 2021
- మొత్తం పోస్టుల సంఖ్య : 90

అర్హతలు

» ప్రభుత్వ గుర్తింపు పొందిన బోర్డు నుంచి 10+2/ఇంటర్మీడియెట్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో 70శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.

వయసు

» జూలై 2, 2001 నుంచి జూలై 1, 2004 మధ్య జన్మించి ఉండాలి. అభ్యర్థి 16 1/2 ఏళ్ల నుంచి 19 1/2 మధ్య వయసు కలిగి ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

ఇంటర్ లేదా తత్సమాన విద్యలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. ఎంపికైన వారికి ఐదు రోజుల పాటు అలహాబాద్, భోపాల్, బెంగళూర్, కపుర్తలా.. ఇలా అభ్యర్థులకు కేటాయించిన ఏదో ఒక ప్రాంతంలో సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టెస్ట్, సర్వీస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ఎస్‌బీ) ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. ఇందులోనూ ప్రతిభ చూపించిన అభ్యర్థులను చివరిగా మెడికల్ టెస్ట్‌లు చేస్తారు.

పర్మనెంట్ కమిషన్

ఆర్మీ 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు కోర్సును విజయవంతంగా పూర్తిచేసినట్లయితే.. వారిని పర్మనెంట్ కమిషన్ కింద ఆర్మీలో లెఫ్టినెంట్ ర్యాంకును కల్పిస్తారు.

శిక్షణ

ఇండియన్ ఆర్మీ 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్‌లో ఎంపికైన అభ్యర్థులకు మొత్తం ఐదేళ్ల పాటు శిక్షణ ఉంటుంది. ఇందులో బేసిక్ మిలిటరీ ట్రైనింగ్, టెక్నికల్ ట్రైనింగ్ ఉంటాయి.

» **బేసిక్ మిలిటరీ ట్రెయినింగ్ :** బేసిక్ మిలిటరీ ట్రైనింగ్ ఒక ఏడాది పాటు ఉంటుంది. బిహార్ రాష్ట్రంలోని గయలోని ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో ఈ శిక్షణను అందిస్తారు.

» **టెక్నికల్ ట్రెయినింగ్ :** బేసిక్ మిలిటరీ ట్రైనింగ్ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు రెండు దశల్లో టెక్నికల్ ట్రైనింగ్ ఇస్తారు. ఫేజ్ -1 కింద మూడేళ్ల పాటు ప్రీ కమిషన్ శిక్షణ అందిస్తారు. ఆ తర్వాత ఫేజ్-2 కింద ఏడాదిపాటు పోస్ట్ కమిషన్ ట్రైనింగ్ ఉంటుంది. రెండు ఫేజ్‌ల్లో అందించే శిక్షణను సీఎంఈ పూణే, ఎంసీటీఈ మావ్, ఎంసీఈఎంఈ సికింద్రాబాద్‌ల్లో నిర్వహిస్తారు.

శిక్షణ అనంతరం

ఎంపికైన అభ్యర్థులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించి, విజయవంతంగా పూర్తి చేసుకున్నాక ఇంజనీరింగ్ డిగ్రీ పట్టా ఇస్తారు. జేఎన్‌యూ ఈ డిగ్రీ పట్టాను అందిస్తుంది. డిగ్రీ పట్టాను పొందిన అభ్యర్థులను లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకొని పర్మినెంట్ ఉద్యోగులుగా పరిగణిస్తారు.

స్టైపెండ్ రూ.56,000

మూడేళ్ల ట్రైనింగ్ అనంతరం అభ్యర్థులకు నెలకు రూ.56,100 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారు. నాలుగేళ్ల ట్రెయినింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు పూర్తి వేతనం అమలవుతుంది.

కెరీర్ స్కోప్

సైన్యంలో కెరీర్‌కు ఎటువంటి డోకా లేదు. అది హోదా విషయంలో కానీ వేతనాల విషయంలో కానీ ఉజ్వల కెరీర్ సొంతమవుతుంది. శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదాతో కెరీర్ ప్రారంభించిన రెండేళ్లకు(కెప్టెన్), ఆరేళ్లకు (మేజర్), పదమూడేళ్లకు(లెఫ్టినెంట్ కల్నల్), ఇరవై ఆరేళ్లకు (కల్నల్).. ఇలా వివిధ హోదాల్లో పదోన్నతులు పొందుతారు. భవిష్యత్తులో పనితీరు ఆధారంగా విభాగానికి అధిపతి అయ్యే కూడా అవకాశం దక్కించుకోవచ్చు.

దరఖాస్తు విధానం

ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులో ఏమైనా పొరపాట్లు ఉంటే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ముగిసే వరకు ఎడిట్ ఆప్షన్ ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ పూర్తైన తర్వాత దరఖాస్తుకు సంబంధించిన రెండు కాపీల ప్రింట్ అవుట్ తీసుకోవాలి. రెండు దశల్లో జరిగే ఎంపిక ప్రక్రియలో దరఖాస్తు కాపీలను కూడా తీసుకవెళ్లాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫీజు

» ఆర్మీ 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ కోర్సుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎటువంటి దరఖాస్తు ఫీజు లేదు.

ముఖ్యమైన తేదీలు

» దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ : 10.08.2020
» దరఖాస్తులకు చివరి తేదీ:09.09.2020
» వెబ్‌సైట్ : www.joinindianarmy.nic.in

వేతనాలు

ర్యాంకు	లెవల్	వేతనం(రూపాయల్లో)
లెఫ్టినెంట్	10	56,100–1,77,500
కెప్టెన్	10బి	61,300–1,93,900
మేజర్	11	69,400–2,07,200
లెఫ్టినెంట్‌కల్నల్	12ఏ1,	21,200–2,12,400
కల్నల్	13	1,30,600–2,15,900
బ్రిగేడియర్	13ఏ	1,39,600–2,17,000
మేజర్ జనరల్	14	1,44,200–2,18,200
లెఫ్టినెంట్ జనరల్ హెచ్‌ఏజీ స్కేల్	15	1,82,200–2,24,100
లెఫ్టినెంట్ జనరల్ హెచ్‌ఏజీ +స్కేల్	16	2,05,400–2,24,400
వీసీఓఏఎస్/ఆర్మీ కేడర్ / లెఫ్టినెంట్ జనరల్ (ఎన్‌ఎఫ్‌ఏసీజీ)	17	2,25,000–(ఫిక్స్‌డ్)
సీఓఏఎస్	18	2,50,000 (ఫిక్స్‌డ్)

ఇండియన్ ఆర్మీకి సంబంధించి హోదా పెరిగేకొద్దీ వేతనాలు, అలవెన్సులు, ఇతర ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. పనిచేసే ప్రదేశాన్ని బట్టి ప్రత్యేక అలవెన్సులు అందిస్తారు. పిల్లలకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అలవెన్స్, ఫ్రీ రేషన్ వంటి ఇతర సౌకర్యాలు లభిస్తాయి.

ఉద్యోగాలు

నిన్‌లో కన్సల్టెంట్, రీసెర్చ్ అసోసియేట్

icmr | NIN
INDIAN COUNCIL OF MEDICAL RESEARCH | NATIONAL INSTITUTE OF NUTRITION

హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(నిన్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02
- **పోస్టుల వివరాలు:** కన్సల్టెంట్-01, రీసెర్చ్ అసోసియేట్-01.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ/పర్సనల్ డిస్కషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.08.2020
- **వెబ్‌సైట్:** https://www.nin.res.in/

నిన్‌లో ప్రాజెక్టు అసిస్టెంట్, ఎంటీఎస్

హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(నిన్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్ -03, మల్టీ స్టాఫ్(ఎంటీఎస్) -01.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ/పర్సనల్ డిస్కషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 21.08.2020
- **వెబ్‌సైట్:** https://www.nin.res.in/

ఎండీఎన్ఐవైలో ఖాళీలు

న్యూఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్ఐవై)... తాత్కాలిక ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం పోస్టుల సంఖ్య:** 09

- **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో, రీసెర్చ్ అసిస్టెంట్, యోగా థెరపిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, గ్రాడ్యుయేషన్, సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఈమెయిల్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020
- **వెబ్‌సైట్:** www.yogamdniy.nic.in/

ఎయిమ్స్ న్యూఢిల్లీలో పోస్టులు

AIIMS New Delhi

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో-02, సైంటిస్ట్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.08.2020
- **వెబ్‌సైట్:** www.aiims.edu/en.html

డబ్ల్యూఐహెచ్‌జీ, డెహ్రాడూన్‌లో సైంటిస్ట్

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన డెహ్రాడూన్‌లోని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ.. ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్-04, టెక్నికల్ ఆఫీసర్-02, ఫీల్డ్ అండ్ ల్యాబొరేటరీ అసిస్టెంట్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** విద్యార్హతలు, మెరిట్, అనుభవం ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** registraroffice@wihg.res.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
- **వెబ్‌సైట్:** http://www.wihg.res.in/

అప్రెంటిస్

ఎస్ఈసీఆర్‌లో అప్రెంటిస్

బిలాస్‌పూర్ డివిజన్‌గా ఉన్న సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే(ఎస్ఈసీఆర్).. అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 432
- **విభాగాలు:** స్టెనోగ్రాఫర్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, వైర్‌మెన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్, పెయింటర్ తదితరాలు.
- **అర్హత:** ఇంటర్మీడియెట్, ఐటీఐ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.08.2020
- **వెబ్‌సైట్:** secr.indianrailways.gov.in/

హెచ్ఈసీఎల్‌లో క్రాఫ్ట్‌మెన్‌షిప్ ట్రైనింగ్

రాంచీ(జార్ఖండ్)లోని హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఈసీఎల్).. క్రాఫ్ట్‌మెన్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ కింద ట్రెయినీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **క్రాఫ్ట్‌మెన్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్**
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 164
- **ఖాళీల వివరాలు:** ఎలక్ట్రీషియన్ -20, ఫిట్టర్-40,మెషినిస్ట్-16,వెల్డర్-40, కంప్యూటర్ ఆపరేటర్ కమ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(కోపా)-48.
- **అర్హత:** 10+2 విధానంలో పదో తరగతి/ మెట్రిక్యులేషన్/తత్సమాన ఉత్తీర్ణత.
- **వయసు:** 31.07.2020 నాటికి 14-40 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 29.08.2020
- **వెబ్‌సైట్:** http://www.hecltd.com

ఎన్ఎఫ్ఆర్‌లో 4499 అప్రెంటిస్ ఖాళీలు

North East Frontier Railway

గువహటిలోని నార్త్ ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే (ఎన్ఎఫ్ఆర్) ఆధ్వర్యంలోని రైల్వే రిక్రూట్‌మెంట్ విభాగం... వివిధ డివిజన్‌లలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 4499
- **విభాగాలు:** వెల్డర్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, ఎలక్ట్రిషియన్, లైన్‌మెన్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత విభాగాన్ని అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్, ఐటీఐ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
- **వెబ్‌సైట్:** https://nfr.indianrailways.gov.in/

ప్రతి పరిచయం.. విలువైనదే!!

- ఉద్యోగార్థికి పరిచయాలు అవసరం
- చక్కటి నెట్‌వర్కింగ్‌తో అవకాశాలు
- పూర్వ విద్యార్థుల అసోసియేషన్స్‌తో మేలు

డిగ్రీ చేతికొచ్చిన ప్రతి ఒక్కరూ ఉద్యోగ వేట ప్రారంభిస్తారు. కొందరికి క్యాంపస్ ఎంపికల్లో కోరుకున్న కొలువు సొంతమైతే.. మరికొందరికి తెలిసినవారి ద్వారా ఉద్యోగం దక్కుతుంది. మా కంపెనీలో ఈ తరహా పోస్టుల భర్తీ చేపడుతున్నారు.. మీకు ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోండి.. నేను కూడా రిఫర్ చేస్తా అంటుంటారు. ఇటీవల కాలంలో చాలామంది ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. నేటి కరోనా కాలంలో..ఉద్యోగాలు కరువుతున్న వేళ.. నెట్‌వర్కింగ్ నిరుద్యోగులకు ఊరట ఇస్తోంది.

ఏదో కారణంతో ఉద్యోగం వదులుకోవాల్సి రావడం.. పట్టా చేతిలో ఉన్నా.. కొలువు దక్కకపోవడం నేడు సర్వసాధారణమే! ఇప్పుడున్న పరిస్థితుల్లో కోరుకున్న జాబ్ దొరకడం అంత సులువు కాదు. ఇలాంటి సమయంలో నెట్‌వర్కింగ్ అంటే.. ముఖ్యంగా సీనియర్లు, ఇతర కంపెనీల్లోని పరిచయస్తులు, పూర్వ విద్యార్థుల అసోసియేస్లు, పాత స్నేహాలు ఉద్యోగావకాశాల సమాచారం ఇవ్వడంలో చక్కగా ఉపయోగపడుతున్నాయి.

పరిచయాలు ఓ వరం

ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో మానవ అవసరాలు మరింతగా పెరిగాయి. చదువుకునేటప్పటి నుంచే సరైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా బంధువులు, కుటుంబ స్నేహితులు, పొరుగువారు, కళాశాల పూర్వ విద్యార్థులు, అలూమ్నీ అసోసియేషన్‌లోని వ్యక్తులు.. ఇలా ఎవరైనా సరే ఉద్యోగ మార్గాలను చూపే వారితో సత్సంబంధాలు పెంచుకోవాలి. ముఖ్యంగా ఇప్పటికే మీరు ఉద్యోగంలో ఉన్నట్టయితే.. మీ ఆఫీస్ సిబ్బంది, ఇతర ప్రాంతాలు, కంపెనీల్లో పనిచేస్తున్న వారి స్నేహితులతో కలిసి నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకోవాలి. దీనిద్వారా మీరు చేస్తున్న ఉద్యోగం, కోరుకుంటున్న మార్పు.. అలాంటి అవకాశాలు వారి సంస్థల్లో ఉన్నాయో లేదో తెలుసుకోవచ్చు. ఒకవేళ అవకాశాలు ఉంటే.. వారితో సంప్రదించి ఉద్యోగం కోసం ప్రయత్నించవచ్చు. మీ కంపెనీలో పనిచేసి ప్రస్తుతం మరో సంస్థలో చేరినవారిని సాయం అడిగేందుకు మొహమాటపడొద్దు. వీలున్నప్పుడు ఫోన్ చేసి అవకాశాల గురించి అడగడంలో తప్పులేదు. లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించొచ్చు.

వేడుకలే వేదికలు

ఏదైనా వేడుకకు హాజరైనప్పుడు అక్కడకు వివిధ రంగాల్లో వివిధ కంపెనీల్లో పనిచేసే అనేక మంది వస్తారు. అక్కడ వారితో సంభాషణలు, పరిచయాలు.. కొత్త అవకాశాలకు మార్గం వేస్తాయని గుర్తించాలి. ఆయా రంగాల్లో, కంపెనీల్లో పనిచేసే వారు.. తమ సంస్థల్లో అవకాశాల గురించి సమాచారం ఇచ్చే అవకాశం ఉంటుంది. అధికశాతం మంది తమ స్నేహితులకు, పరిచయస్తులకు ఉద్యోగ వేటలో సాయం చేయాలనే భావిస్తారు. కాబట్టి మీ అర్హతలు, మీ కోరుకుంటున్న కొలువు గురించి చెబితే.. అవకాశం ఉన్నప్పుడు మీకు తప్పక సమాచారం ఇస్తారు. కొందరు తమకు తెలిసిన చోట ప్రయత్నిస్తామని చెబితే.. మరికొందరు ఇప్పటికే తమ సంస్థలో ఉన్న ఖాళీల గురించి వివరిస్తారు. ఉద్యోగ సహాయాన్ని అందించగల వ్యక్తులతో సత్సంబంధాలు కొనసాగించాలి. ఫలితంగా వారు పనిచేసే కంపెనీల్లో నియామకాలు చేపట్టినప్పుడు మీకు సమాచారం అందిస్తారు.

ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్

ఏదైనా బిజినెస్ లేదా అసోసియేషన్ సమావేశానికి వెళ్లినప్పుడు.. అక్కడి ప్రొఫెషనల్స్‌తో జరిపే చర్చ కెరీర్‌లో ఎంతో ఉపయోగపడుతుంది. అలాంటిచోట జరిగే సంభాషణల్లో మీకు కొత్త స్నేహితులు దొరుకుతారు. వారిద్వారా కొత్త అవకాశాలు అందుకోవచ్చు. ప్రస్తుతం మీరు చేస్తున్న ఉద్యోగం, భవిష్యత్‌లో చేరుకోవాలనుకుంటున్న లక్ష్యం, మీ అవసరాలను వారితో పంచుకుంటే.. వారిద్వారా మరో కొత్త మార్గం దొరుకుతుంది. బిజినెస్ కార్డులు మార్చుకోవడం ద్వారా వారితో కమ్యూనికేషన్ కొనసాగించొచ్చు. ప్రొఫెషనల్ సమావేశాల్లో ఏర్పడే నెట్‌వర్క్ ఫలితంగా.. అవతలివారు కంపెనీలు మారుతున్నప్పుడల్లా తెలిసినవారిని ఆయా ఉద్యోగాలకు రిఫర్ చేసే అవకాశం ఉంటుంది. దాంతో కొత్త కొలువులకు ద్వారాలు తెరుచుకుంటాయి.

పూర్వ విద్యార్థులు

ప్రస్తుతం ఆన్ లైన్ వేదికగా ఎన్నో నెట్‌వర్కింగ్ సైట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇన్ డీడ్‌కామ్, లింక్‌డిన్ ఆ కోవకు చెందినవే. ఇలాంటి పోర్టల్స్‌లో వివరాలు పొందుపరచడం ద్వారా కొత్త పరిచయాలు పెరుగుతాయి. అప్పటికే మీకు తెలిసిన వారు అలాంటి నెట్‌వర్కింగ్‌లో ఉంటే.. మిమ్మల్ని సంప్రదించేందుకు ఆస్కారం ఉంటుంది. అలాగే మీ కాలేజీ పూర్వ విద్యార్థి అసోసియేషన్స్‌తో సంప్రదించడం మేలు. ప్రస్తుతం దాదాపు అన్ని యూనివర్సిటీలు, కళాశాలలు తమకు సొంతంగా ఆన్ లైన్ కెరీర్ నెట్‌వర్క్‌లు ఏర్పాటు చేసుకుంటున్నాయి. మీరు చదువుకున్న కాలేజీ/యూనివర్సిటీ నెట్‌వర్క్‌లో చేరినట్టయితే.. మీ ఉద్యోగ శోధనకు మీ పూర్వ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మీకు సహాయం చేసే వీలుంది.

ఇలా చేయడం మేలు

- మీకున్న పరిచయస్తుల్లో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలుసుకోండి. వారిద్వారా ఉద్యోగావకాశాల గురించి తెలుసుకోవచ్చు.
- మీ విద్యా నేపథ్యం, అనుభవం, మీరు సాధించిన విజయాలను రెజ్యూమ్‌లో పొందుపరచండి. అందులో మీ అనుభవం కంపెనీకి ఎలా ఉపయోగపడుతుందో వివరించాలి. ఫలానా కంపెనీలో అవకాశం ఉందని పరిచయస్తులో లేదా రెఫరల్స్ ఎవరైనా చెప్పినప్పుడు వెంటనే ఈ రెజ్యూమ్ పంపేందుకు అవకాశం ఉంటుంది.
- ఆన్‌లైన్ నెట్‌వర్కింగ్‌లో మీరు ఎవరికి మెయిల్ పంపారో, ఎక్కడ పోస్ట్ చేసారో ట్రాక్ చేయండి.
- మీ బలాబలాలు తెలుసుకోవడం మరిచిపోవద్దు. వీటిని రెజ్యూమెలోగాని కవర్ లెటర్‌లో గాని ప్రస్తావించాల్సి వస్తుంది. లేదా ఇంటర్వ్యూల్లో అడిగినప్పుడు చెప్పాల్సి ఉంటుంది. కాబట్టి ముందుగానే సిద్ధంగా ఉండటం మంచిది.

తిరుపతి వేద యూనివర్సిటీలో

సంప్రదాయ కోర్సులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరా వేదిక్ యూనివర్సిటీ సంప్రదాయ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. శాస్త్రి (బీఏ), ఆచార్య (ఎంఏ), విశిష్టాచార్య (ఎంఫిల్), విద్యావర్ధీ (పీహెచ్‌డీ) కోర్సులు ఉన్నాయి. ఎంట్రెన్స్ టెస్టు ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. అన్ని కోర్సులకు సంస్కృత భాషా ప్రావీణ్యం తప్పనిసరి. ఆసక్తిగలవారు సెప్టెంబరు 15 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.svvedicuniversity.ac.in

- **డిగ్రీ, పీజీ కోర్సుల విభాగాలు:** వేదాధ్యయన, ఆగమాధ్యయన, పౌరోహిత్యాధ్యయన, వేద భాషాధ్యయన, వేదాంగ అండ్ శాస్త్ర.

శాస్త్రి (బీఏ)

- కోర్సు వ్యవధి మూడేళ్లు. ప్రతి విభాగంలో 15 సీట్లు ఉన్నాయి.
- అర్హత: ఎంచుకొన్న విభాగం ప్రకారం ఆయా వేదాలకు సంబంధించి మూలాంత అధ్యయన (సంహిత + బ్రాహ్మణ), కళ్యాణోత్సవాంత భాగ, ఉపనయనాంత భాగ పూర్తిచేసి ఉండాలి. జూన్ 30 నాటికి 17 నుంచి 22 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.
- ఎంట్రెన్స్ టెస్టు: మెయిన్ సబ్జెక్టులో 60 మార్కులకు ఓరల్ టెస్టు, సంస్కృతంలో 30, ఇంగ్లీషులో 10 మార్కులకు రాత పరీక్ష ఉంటాయి.

ఆచార్య (ఎంఏ)

- కోర్సు వ్యవధి రెండేళ్లు. ఈ కోర్సులో కూడా ప్రతి విభాగంలో 15 సీట్లు ఉన్నాయి.
- అర్హత: విభాగాన్ని అనుసరించి క్రమాంత, రహస్యాంత భాగం, ప్రతిష్టాంత భాగ, షోడశ సంస్కారాంత భాగ, అష్టాదశ సంస్కారాంత, అపర ప్రయోగ భాష్యం వంటి డిగ్రీ కోర్సులు చేసి ఉండాలి. జూన్ 30 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.
- ఎంట్రెన్సు టెస్టు: మెయిన్ సబ్జెక్టులో 70 మార్కులకు ఓరల్ టెస్టు, సంస్కృతంలో 30 మార్కులకు రాత పరీక్ష ఉంటాయి.

డిప్లొమా కోర్సులు

- విభాగాలు: రుగ్వేదం, శుక్ల యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం
- అర్హత: పై విభాగాలకు వరసగా ఐతరేయ బ్రాహ్మణ అండ్ ఉపనిషత్, శతపత బ్రాహ్మణ అండ్ ఉపనిషత్, ఛందోగ్య బ్రాహ్మణ అండ్ ఉపనిషత్, గోపథ బ్రాహ్మణ అండ్ ఉపనిషత్ పూర్తిచేసి ఉండాలి. కనీసం 16 ఏళ్లు ఉండాలి.
- వంద మార్కులకు ఓరల్ టెస్టు ఉంటుంది.

పీజీ డిప్లొమా

- విభాగాలు: వేదాంగ, లక్షణ శాస్త్ర (కృష్ణ యజుర్వేదం), పౌరోహిత్య.
- అర్హత: ఈ విభాగాలకు వరసగా ఏదైనా ఒక వేదంలో మూలాంత అధ్యయనం, శాస్త్రి / క్రమాంత అధ్యయనం (కృష్ణ యజుర్వేదం), శాస్త్రి (పౌరోహిత్యం) / షోడశ సంస్కారాంత అధ్యయనం పూర్తిచేసి ఉండాలి. కనీసం 20 ఏళ్లు ఉండాలి. ఈ కోర్సుల్లో ప్రవేశానికి కూడా 100 మార్కులకు ఓరల్ టెస్టు ఉంటుంది.

దిక్సూచి

యూపీఎస్సీ ఎగ్జామ్ క్యాలెండర్ 2021

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) 2021వ సంవత్సరానికి వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏడాది పొడవునా నిర్వహించే వివిధ పరీక్షల నోటిఫికేషన్లు, నిర్వహణ తేదీలను ముందుగానే ప్రకటించడం యూపీఎస్సీ ఆనవాయితీ. సివిల్ సర్వీసెస్ సహా ఫారెస్ట్ సర్వీస్, ఇంజనీరింగ్ సర్వీసులకు ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్స్; ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ; సీడీఎస్ (I & II) తదితర పరీక్షల తేదీలను ప్రకటించింది. సివిల్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్ 2020ని వచ్చే ఏడాది జనవరి 8, 9, 10, 16, 17 తేదీల్లో; ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (మెయిన్) ఎగ్జామ్ 2020ని ఫిబ్రవరి 28 నుంచి మార్చి 9 వరకు నిర్వహిస్తారు.

వెబ్‌సైట్: upsc.gov.in.

పరీక్ష పేరు	నోటిఫికేషన్ తేదీ	దరఖాస్తుకు చివరితేదీ	పరీక్ష తేదీ
కంబైన్డ్ జియో - సైంటిస్ట్ (ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్ 2021	2020 అక్టోబరు 7	2020 అక్టోబరు 27	2021 ఫిబ్రవరి 21
సీడీఎస్ ఎగ్జామినేషన్ (I) 2021	2020 అక్టోబరు 28	2020 నవంబరు 17	2021 ఫిబ్రవరి 7
సీఐఎస్ఎఫ్ ఏసీ (ఈఎక్స్‌ఈ) ఎల్‌డీసీఈ - 2021	2020 డిసెంబరు 2	2020 డిసెంబరు 22	2021 మార్చి 14
ఎన్‌డీఏ & ఎన్ఏ ఎగ్జామినేషన్ (I) 2021	2020 డిసెంబరు 30	2021 జనవరి 19	2021 ఏప్రిల్ 18
ఈఓ/ ఏఓ ఇన్ ఈపీఎఫ్ఓ	-	-	2021 మే 9
సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ)ఎగ్జామినేషన్ 2021	2021 ఫిబ్రవరి 10	2021 మార్చి 2	2021 జూన్ 27
ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్ 2021 (సీఎస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ ద్వారా)	2021 ఫిబ్రవరి 10	2021 మార్చి 2	2021 జూన్ 27
ఐఈఎస్ / ఐఎస్ఎస్ ఎగ్జామినేషన్ 2021	2021 ఏప్రిల్ 7	2021 ఏప్రిల్ 27	2021 జూలై 16
కంబైన్డ్ జియో సైంటిస్ట్ (మెయిన్) ఎగ్జామినేషన్ 2021	-	-	2021 జూలై 17
ఇంజనీరింగ్ సర్వీస్ (ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్ 2021	2021 ఏప్రిల్ 7	2021 ఏప్రిల్ 27	2021 జూలై 18
సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (ఏసీ) ఎగ్జామినేషన్ 2021	2021 ఏప్రిల్ 15	2021 మే 5	2021 ఆగస్టు 8
కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2021	2021 మే 5	2021 మే 25	2021 ఆగస్టు 29
ఎన్‌డీఏ & ఎన్ఏ ఎగ్జామినేషన్ (II) 2021	2021 జూన్ 9	2021 జూన్ 29	2021 సెప్టెంబరు 5
సివిల్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్ 2021	-	-	2021 సెప్టెంబరు 17
ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్ 2021	-	-	2021 అక్టోబరు 10
సీడీఎస్ ఎగ్జామినేషన్ (II) 2021	2021 ఆగస్టు 4	2021 ఆగస్టు 24	2021 నవంబరు 14
ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (మెయిన్)ఎగ్జామినేషన్ 2021	-	-	2021 నవంబరు 21
ఎస్.ఓ/ స్టెనో (జీడీ - బి/ జీడీ - 1) ఎల్‌డీసీఈ	2021 సెప్టెంబరు 15	2021 అక్టోబరు 5	2021 డిసెంబరు 11

ఐఐఎఫ్‌పీటీ

దిక్సూచి

ఇంజనీరింగ్ కోర్సులు

తమిళనాడులోని తంజావూర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ(ఐఐఎఫ్‌పీటీ) 'ఆహార కోర్సు'ల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫుడ్ టెక్నాలజీ విభాగంలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ(బీటెక్), మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ(ఎంటెక్), పీహెచ్‌డీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఆహార రంగంలో సైంటిస్టులుగా, ప్రాసెస్ ఇంజనీర్లుగా రాణించాలనుకొనేవారికి ఇది చక్కని అవకాశం.

సమాచారం

- బీటెక్ ప్రోగ్రామ్ దరఖాస్తు ఆఖరు తేదీని త్వరలో ప్రకటిస్తారు.
- ఎంటెక్, పీహెచ్‌డీ ప్రోగ్రాములకు చివరితేదీ సెప్టెంబరు 30
- **వెబ్‌సైట్:** www.iifpt.edu.in

ఎంటెక్ ప్రోగ్రామ్

కోర్సు కాలవ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఇందులో ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్ స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో స్పెషలైజేషన్‌లో 12 సీట్లు ఉన్నాయి. సంస్థ నిర్వహించే ఆన్‌లైన్ ఎగ్జామ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. అకడమిక్ మార్కులకు 30 శాతం, ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు 70 శాతం వెయిటేజీ ఇస్తారు.

అర్హత: మొదటి స్పెషలైజేషన్‌కు ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్, ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ ప్రిజర్వేషన్ టెక్నాలజీ, డెయిరీ టెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ఫిషరీస్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఏదైనా ఒకదానిలో బీఈ/ బీటెక్ పూర్తిచేసి ఉండాలి. రెండోదానికి పై వాటితోపాటు హోం సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో ఇంజనీరింగ్ డిగ్రీ చేసినవారు అర్హులు. మూడోదానికి పై వాటితోపాటు ఇండస్ట్రియల్ & అప్లయిడ్ మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. 70 శాతం మార్కులు తప్పనిసరి. క్రెడిట్ పద్ధతయితే 4కి 3 లేదా 10కి 7 చొప్పున ఓజీపీఏ ఉండాలి.

బీటెక్ ప్రోగ్రామ్

ఇది నాలుగేళ్ల కోర్సు. ఎనిమిది సెమిస్టర్లు ఉంటాయి. మొత్తం 75 సీట్లు ఉన్నాయి. ఇందులో ఓపెన్ కేటగిరీకి 29, ఓపెన్ ఈడబ్ల్యూఎస్‌కు 8, ఓపెన్ దివ్యాంగులకు 1, ఓబీసీలకు 19, ఓబీసీ దివ్యాంగులకు 1, ఎస్సీలకు 10, ఎస్సీ దివ్యాంగులకు 1, ఎస్టీలకు 6 సీట్లు కేటాయించారు.

అర్హత: జేఈఈ మెయిన్ 2020లో పేపర్ - 1 రాసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కోరు ఆధారంగా జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ ప్రవేశం కల్పిస్తుంది.

పీహెచ్‌డీ ప్రోగ్రామ్

కోర్సు కాల వ్యవధి మూడేళ్లు. ఆరు సెమిస్టర్లు ఉంటాయి. ఇందులో ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ స్పెషలైజేషన్లు ఎంచుకోవచ్చు. ఒక్కో స్పెషలైజేషన్‌కు 8 సీట్లు ఉన్నాయి.

అర్హత: పైన తెలిపిన విభాగాల్లో 70 శాతం మార్కులతో ఎంఈ/ ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి. అకడమిక్ మార్కులు, రాత పరీక్ష స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ప్రవేశం లభిస్తుంది.

ఎన్‌టీపీసీలో 60 పోస్టులు

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) లిమిటెడ్ మన దేశంలోనే అతి పెద్ద విద్యుత్తు ఉత్పాదక సంస్థ. ప్రస్తుతం ఈ సంస్థ 60 మెడికల్ స్పెషలిస్ట్/ ఆఫీసర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎంపికైన అభ్యర్థులు ఎన్‌టీపీసీకి చెందిన ప్రాజెక్ట్/ స్టేషన్ ఆసుపత్రుల్లో పనిచేయాల్సి ఉంటుంది.

మెడికల్ స్పెషలిస్ట్

జనరల్ మెడిసిన్ 12, ఒ అండ్ జి 5, పీడియాట్రిక్స్ 6 - మొత్తం 23 పోస్టులు ఉన్నాయి. ఎంబీబీఎస్‌కు తోడు మెడిసిన్/ ఒ అండ్ జి/ పీడియాటిక్స్‌లో ఎండి/ఎమ్మెస్ డిగ్రీ ఉండాలి. వీటిలో మళ్ళీ ఇ4 లెవెల్ పోస్టులకు ఎండి/ఎమ్మెస్ తరవాత కనీసం ఒక ఏడాది అనుభవం ఉండాలి. ఇ3 పోస్టులకు ఫ్రెషర్స్ అర్హులు. గరిష్ఠ వయోపరిమితి 37 సంవత్సరాలు. ఎంపికైన వారికి ఇ3 - రూ.60,000 - రూ.1,80,00 అలాగే ఇ4 - రూ.70,000 - రూ.2,00,00 స్కేలు ఇస్తారు.

మెడికల్ ఆఫీసర్

37 పోస్టులు ఉన్నాయి. ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్న్‌షిప్ కాకుండా కనీసం రెండేళ్ళపాటు అనుభవం ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి 37 సంవత్సరాలు. ఎంపికైన వారికి రూ.50,000 - రూ.1,60,00 స్కేలు ఇస్తారు.

- రాత పరీక్షకు 85 శాతం, ఇంటర్వ్యూకు 15 శాతం వెయిటేజ్ ఇచ్చి ఎంపిక చేస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.300. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులు, మహిళలను ఫీజు చెల్లింపు నుంచి మినహాయించారు. ఆసక్తి, అర్హతలు ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 2లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:
http://open.ntpccareers.net/2020_Medical/index_files/Employment%20News%20Ad%20English.pdf

సీడాక్‌లో ఇంజనీర్లు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్) - అడ్జసెంట్ ఇంజనీర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. హై పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ అండ్ గ్రిడ్ - క్లౌడ్ కంప్యూటింగ్, మల్టీ లింగ్యువల్ కంప్యూటింగ్ అండ్ హెరిటేజ్ కంప్యూటింగ్, ప్రొఫెషనల్ ఎలక్ట్రానిక్స్ - వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ ఫోరెన్సిక్స్, హెల్త్ ఇన్ఫర్మాటిక్స్, ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ విభాగాల్లో మొత్తం 31 ఖాళీలు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్ పూర్తిచేసినవారు అర్హులు. ప్రజెంటేషన్, పర్సనల్ డిస్కషన్ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆసక్తిగలవారు ఆగస్టు 25లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.cdac.in

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
21-8-2020

కరోనా కాలం.. ఏ రంగంలో చూసినా.. మందగమనం!
ఉద్యోగాల పరంగా అత్యంత ప్రతికూల పరిస్థితులు!
కొత్త నియామకాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్న కంపెనీలు!
ఇలాంటి సమయంలో.. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ..
యువతకు కొలువుల కామధేనువులుగా మారాయి.. ఎడ్ టెక్, గేమింగ్ రంగాలు!
నైపుణ్యాలు, అర్హతలున్న వారికి.. చక్కటి ఉపాధి వేదికలుగా నిలుస్తున్నాయి ఈ రెండు రంగాలు! వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో సైతం పని చేసే అవకాశం కల్పిస్తూ.. మంచి ఆదాయానికి మార్గం వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఎడ్ టెక్, గేమింగ్ రంగాల్లో వృద్ధికి కారణాలు, నూతన నియామకాలు, లభించే ఉద్యోగాలు, అర్హతలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం..

ఎడ్ టెక్, గేమింగ్..

కరోనా కాలంలోనూ కొలువులు

- **ఎడ్యుకేషన్ టెక్నాలజీ..** సంక్షిప్తంగా ఎడ్‌టెక్. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దాదాపు 60 శాతం మేర వృద్ధి నమోదైన రంగం!
- **గేమింగ్..** ఈ రంగం కూడా వెలుగులీనుతోంది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 40 శాతం మేర వృద్ధి నమోదు చేసుకుంది!!
- ఇలా వృద్ధి బాటలో పయనిస్తున్న ఎడ్‌టెక్, గేమింగ్ రంగాలు.. యువతకు కొలువుల కామధేనువులుగా మారుతున్నాయి.

కారణమిదే

ఎడ్ టెక్, గేమింగ్ రంగాలు.. వృద్ధి బాటలో పయనించడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, కొవిడ్ కారణంగా విద్యాసంస్థలు బంద్ అయి.. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం పెరగడం. రెండోది, లాక్‌డౌన్ కారణంగా చిన్న, పెద్ద తేడా లేకుండా ఎక్కువ మంది ఇంటికే పరిమితమై.. ఖాళీ సమయంలో ఆన్‌లైన్ గేమ్స్‌తో కాలక్షేపం చేయడం!! ఈ రెండు ప్రధాన కారణాలతో ఏప్రిల్ నుంచి జూలై వరకు ఈ రెండు రంగాలు వృద్ధి బాటలో పయనిస్తున్నాయి.

ఎడ్ టెక్.. ఉద్యోగాలకు వేదిక

ఎడ్ టెక్ రంగం గత నాలుగు నెలల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలకు వేదికగా నిలిచింది. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌ను అందించే ఎడ్‌టెక్ సంస్థలు.. పెరుగుతున్న వినియోగానికి తగ్గట్టు సేవలు అందించేందుకు వీలుగా భారీ సంఖ్యలో నియామకాలు చేపడుతున్నాయి. అప్‌గ్రాడ్, వేదాంతు, సింప్లీ లెర్న్, కాలేజ్ దేఖో, అన్‌అకాడమీ వంటి ఎడ్ టెక్ సంస్థలు దాదాపు పది వేల కొత్త నియామకాలు చేపట్టాయి. ప్రధానంగా ఆన్‌లైన్ టీచింగ్, కంటెంట్ అప్‌లోడ్, ఎస్ఈఎం, అనలిటిక్స్ విభాగాల్లో ఉద్యోగాలు లభి స్తున్నాయి. ఆన్‌లైన్ లెర్నింగ్‌కు పెరుగుతున్న ప్రాధా న్యం దృష్ట్యా మరెన్నో కొత్త ఎడ్‌టెక్ సంస్థలు ఏర్పాట వుతూ.. ఉద్యోగాలకు వేదికగా నిలుస్తున్నాయి.

టీచింగ్

ఎడ్‌టెక్‌లో టీచింగ్ విభాగం కీలంగా మారింది. ఇందులో ఉద్యోగం సొంతం చేసుకోవాలంటే.. సబ్జెక్ట్‌పై పట్టు, ఆయా టాపిక్‌ను లెర్నర్స్‌కు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించగలిగే నైపుణ్యంతోపాటు టెక్నాలజీపై కొంత అవగాహన అవసరం. విద్యార్హతల పరంగా బ్యాచిలర్ డిగ్రీ, పీజీ, టెక్ ప్రొఫెషనల్స్.. ఇలా ఎవరైనా ఈ విభాగంలో కొలువులు సొంతం చేసుకునే అవకాశం ఉంది. వీరికి కావల్సిందల్లా.. యాక్టివిటీ బేస్డ్ టీచింగ్‌పై ఆసక్తి, అవగాహన ఉండటమే.

కంటెంట్ హెడ్

ఎడ్ టెక్ సంస్థల్లో మరో కీలకమైన కొలువు.. కంటెంట్ హెడ్. తరగతులు, సబ్జెక్ట్‌లు, టాపిక్స్ వారీగా ఎలాంటి కంటెంట్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలి.. లెర్నర్స్‌కు ఉపయోగపడే కంటెంట్ ఏంటి? అనే విషయాలపై అవగాహన కలిగి.. సదరు కంటెంట్‌ను రూపకల్పన చేయడం కంటెంట్ హెడ్ ప్రధాన విధులు. సంస్థలు కంటెంట్ హెడ్ పోస్ట్‌లకు పీజీ, ప్రొఫెషనల్ కోర్సులు చదివిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

కంటెంట్ డెవలపర్

అందుబాటులో ఉంచాలని నిర్ణయించిన కంటెంట్‌కు సంబంధించి సమగ్ర సమాచారాన్ని డెవలప్ చేయడం కంటెంట్ డెవలపర్ ప్రధాన విధిగా నిలుస్తోంది.

కంటెంట్ అప్‌లోడర్

కంటెంట్ హెడ్, కంటెంట్ డెవలపర్స్ నిర్ణయించిన, డవలప్ చేసిన కంటెంట్‌ను కంటెంట్ అప్‌లోడర్ సదరు వెబ్‌సైట్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. అప్‌లోడింగ్, వెబ్‌పేజ్ అడ్మినిస్ట్రేషన్, డిజైనింగ్ విభాగాల్లో నైపుణ్యం ఉంటే.. కంటెంట్ అప్‌లోడర్‌గా కొలువు సొంతం చేసుకోవచ్చు.

ఆకర్షణీయ వేతనాలు

- ఎడ్ టెక్ సంస్థల్లో జాబ్ ప్రొఫైల్ ఆధారంగా నెలకు రూ.25 వేల నుంచి రూ. లక్ష వరకు వేతనాలు అందుకునే వీలుంది.
- ఆన్‌లైన్ టీచింగ్ విభాగంలో సబ్జెక్ట్ వారీగా నైపుణ్యాన్ని బట్టి గంటకు రూ.వేయి నుంచి రూ.5వేల వరకు ఇస్తున్నాయి.
- కంటెంట్ హెడ్‌కు నెలకు రూ.40వేల వరకు వేతనం లభిస్తోంది.
- కంటెంట్ డెవలపర్స్‌కు కూడా రూ.30వేల నుంచి రూ.40వేల వరకు వేతనం అందుతోంది.
- డేటా అనలిస్ట్‌లు స్కిల్స్‌ను అనుసరించి కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.లక్ష వరకు ఆర్జించే అవకాశం ఉంది.
- నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్స్, సోషల్ మీడియా స్పెషలిస్ట్‌లు కూడా నెలకు సగటున రూ.30 వేల వరకు వేతనం అందుకోవచ్చు.

డేటా అనలిస్ట్

ఎడ్ టెక్ సంస్థల్లో పూర్తి స్థాయి టెక్నికల్ ఉద్యోగంగా డేటా అనలిస్ట్‌లను పేర్కొనొచ్చు. యూజర్ల ప్రొఫైల్‌ను క్రోడీకరించి.. వారి అవసరాలను గుర్తించి.. అందుకు తగ్గ కంటెంట్, ఇతర సమాచారం గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం వీరి విధులు. బీటెక్, ఎంటెక్, ఎంబీఏ అర్హతలతోపాటు డేటా అనాలిస్‌పై అవగాహన కలిగిన వారిని సంస్థలు డేటా అనలిస్ట్‌లుగా నియమించుకుంటున్నాయి.

సోషల్ మీడియా స్పెషలిస్ట్

ఎడ్‌టెక్ సంస్థలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని పలు సోషల్ మీడియా సాధనాల ద్వారా యూజర్లకు తెలియజేయడం సోషల్ మీడియా స్పెషలిస్ట్ ప్రధాన విధులు. సోషల్ మీడియా మార్కెటింగ్ కోర్సును పూర్తిచేయడం ద్వారా సోషల్ మీడియా స్పెషలిస్ట్ కొలువు సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం పలు ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్

ఆన్‌లైన్ విధానంలో సేవలందించే క్రమంలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా చూసేందుకు నెట్‌వర్క్ అడ్మిస్ట్రేటర్స్‌ను కూడా ఎడ్‌టెక్ సంస్థలు నియమించుకుంటున్నాయి. సీఎస్ఈ బ్రాంచ్‌తో బీటెక్, ఎంటెక్ చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

మరెన్నో కొలువులు

ఎడ్‌టెక్ సంస్థల్లో జనరల్ అడ్మినిస్ట్రేషన్, అకౌంటింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ విభాగాల్లోనూ కొలువులు లభిస్తున్నాయి. పెద్ద స్థాయి సంస్థలు ఈ విభాగాల్లో సంబంధిత స్పెషలైజేషన్లతో ఎంబీఏ ఉత్తీర్ణులను నియమిస్తుండగా.. చిన్న కంపెనీలు బీకాం, బీబీఏ అర్హతలున్న వారికి అవకాశం కల్పిస్తున్నాయి.

పెరిగిన యూజర్లు

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ పరంగా గత అయిదు నెలల్లో లెర్నర్స్ సంఖ్య మూడింతలు పెరిగింది. ఈ మేరకు ఈ రంగంలో నియామకాలు కూడా పెరుగుతున్నాయి. ప్రధానంగా కంటెంట్ ప్రొవైడర్స్, ఫ్రీలాన్స్ ఎడ్యుకేటర్స్‌కు డిమాండ్ నెలకొంది. ఈ పరిస్థితి ఈ అకడమిక్ ఇయర్ మొత్తం కొనసాగే అవకాశం ఉంది. ఆఫ్‌లైన్ క్లాస్‌లు ప్రారంభమైన తర్వాత కూడా విద్యార్థులు ఆన్‌లైన్ ట్యూటరింగ్‌కు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.

– వంశీ కృష్ణ, కో ఫౌండర్, వేదాంతు డాట్ కామ్

గేమింగ్.. రైజింగ్

కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ గేమింగ్ రంగం వృద్ధి బాటలో పయనిస్తోందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ ప్రకారం-ఈ రంగం 12 శాతం వృద్ధి నమోదు చేసుకోవడమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. లాక్‌డౌన్ సమయంలో ఆన్‌లైన్ గేమ్స్ వినియోగదారుల సంఖ్య 628 మిలియన్లకు చేరుకుంది. దీంతో ఈ రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి.

గేమ్ డిజైనర్స్

గేమింగ్ విభాగంలో అత్యంత కీలక కొలువు.. గేమ్ డిజైనర్స్. యూజర్లను ఆకట్టుకునేలా కొత్త ఆలోచనలతో ఆన్‌లైన్ గేమ్స్ రూపొందించడం.. వాటిని వినియోగించే తీరుకు రూపకల్పన చేయడం.. గేమ్ డిజైనర్స్ ప్రధాన విధులు.

క్యారెక్టర్ యానిమేటర్

ఆన్‌లైన్ గేమ్‌కు సంబంధించి ఏదైనా ఒక క్యారెక్టర్‌ను 3-డీ టెక్నాలజీతో రూపమివ్వడం క్యారెక్టర్ యానిమేటర్ ప్రధాన బాధ్యత. గేమింగ్ అండ్ యానిమేషన్‌లో స్పెషలైజ్డ్ కోర్సులు పూర్తి చేసి.. నైపుణ్యాలు సొంతం చేసుకున్న అభ్యర్థులు అవకాశాలు దక్కించుకోవచ్చు.

స్క్రిప్ట్ రైటర్

ఆన్‌లైన్ గేమ్‌కు సంబంధించి అవసరమైన స్క్రిప్ట్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ గేమ్స్ సంభాషణల రూపంలోనూ ఉంటున్నాయి. దీంతో స్క్రిప్ట్ రైటర్స్‌కు గేమింగ్ విభాగంలో ప్రాధాన్యం పెరుగుతోంది.

3-డీ మోడలర్

యానిమేషన్ ఆధారిత ఆన్‌లైన్ గేమ్స్ రూపొందించే క్రమంలో 3-డీ మోడలర్ జాబ్ ప్రొఫైల్ కీలకంగా నిలుస్తోంది. ముఖ్యంగా గేమ్ డిజైన్‌కు సంబంధించిన వ్యవహారాల్లో వీరు పాల్పంచుకోవాల్సి ఉంటుంది.

గేమ్ క్వాలిటీ అష్యూరెన్స్ టెస్టర్

నిర్దిష్టంగా ఒక గేమ్‌ను రూపొందించాక.. దాని లోటుపాట్లను పరిశీలించడం, యూజర్ ఫ్రెండ్లీగా సదరు గేమ్ ఉందా? లేదా? పరీక్షించడం వంటివి గేమ్ క్వాలిటీ అష్యూరెన్స్ టెస్టర్ చేయాల్సి ఉంటుంది.

ఆకర్షణీయ వేతనాలు

ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో ఆకర్షణీయ వేతనాలు లభిస్తున్నాయి. డిజైనింగ్, క్వాలిటీ టెస్టింగ్, 3-డీ మోడలింగ్ విభాగాల్లో అర్హతలు, నైపుణ్యాన్ని అనుసరించి నెలకు సగటున రూ.40వేల వరకు వేతనం అందుతోంది. స్క్రిప్ట్ రైటింగ్ విభాగంలోనూ నెలకు రూ.25వేల నుంచి రూ. 30 వేల వరకు వేతనాలు పొందొచ్చు.

అందుబాటులో కోర్సులు

గేమింగ్ విభాగంలో స్థిరపడాలనుకునే వారికి ప్రస్తుతం అకడమిక్‌గా పలు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పలు సంస్థలు బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో మీడియా యానిమేషన్ అండ్ డిజైన్, యానిమేషన్ అండ్ కంప్యూటర్ గ్రాఫిక్స్ వంటి కోర్సులు.. పీజీ స్థాయిలో గేమింగ్, గేమ్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ స్పెషలైజేషన్లు అందిస్తున్నాయి. వీటిని పూర్తి చేయడం ద్వారా గేమింగ్ రంగంలో కొలువులు దక్కించుకోవచ్చు. ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారానూ గేమింగ్, యానిమేషన్‌కు సంబంధించిన కోర్సులు అభ్యసించే అవకాశం ఉంది.

ప్రణాళికతో చదివితే.. విజయం ఖాయం

- వచ్చే నెలలో టీఎస్, ఏపీ ఎంసెట్-2020
- పరీక్షలకు అందుబాటులో ఉన్న సమయం 20 రోజులే
- ప్రణాళిక, రివిజన్ ముఖ్యం అంటున్న నిపుణులు
- ఆన్‌లైన్ మాక్ టెస్టులతో సామర్థ్య విశ్లేషణ

తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మెడికల్(వెటర్నరీ, ఫార్మసీ) కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎంసెట్‌కు రంగం సిద్ధమైంది. టీఎస్ ఎంసెట్(ఇంజనీరింగ్) సెప్టెంబర్ 9 నుంచి.. ఏపీ ఎంసెట్ సెప్టెంబర్ 17 నుంచి నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోవిడ్-19 కారణంగా వాయిదాపడ్డ ఈ పరీక్షలను ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

టైమ్ మేనేజ్‌మెంట్

ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో వచ్చే నెలలో నిర్వహించనున్న ఎంసెట్‌కు చాలా తక్కువ సమయం మిగిలి ఉంది. ఈ కాలాన్ని చక్కగా వినియోగించుకుని పరీక్షలకు సిద్ధమైతే ఆశించిన ర్యాంకు సాధించవచ్చంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఎంసెట్ అభ్యర్థులకు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యం. విద్యార్థులు తాము రాయాల్సిన పరీక్ష తేదీ ప్రకారం-అందుబాటులో ఉన్న రోజులను ఆయా సబ్జెక్టులకు అనుగుణంగా విభజించి చదవాలి. ఇప్పటికే చదివిన సిలబస్ కావడంతో పెద్దగా కష్ట పడాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకవేళ విద్యార్థులు రెండు రాష్ట్రాలకు చెందిన పరీక్షలు రాస్తున్నట్లయితే.. మీ తొలి ప్రాధాన్యం దేనికో ముందుగా ఆ సిలబస్‌ను పూర్తి చేయాలి. మీరు వేసుకున్న టైమ్ టేబుల్‌లో ఆయా సబ్జెక్టుకు కేటాయించిన సమయం కంటే ముందే పూర్తి చేయడానికి ప్రయత్నించాలి. ఆ తర్వాత మిగిలిన సమయాన్ని ఇప్పటివరకు చదవని చాప్టర్స్‌కు, సందేహాల నివృత్తికి కేటాయించవచ్చు. విద్యార్థులు మొదట సులభమైన చాప్టర్స్‌ను పూర్తి చేసి.. తర్వాత కష్టమైన అంశాలపై దృష్టిపెట్టాలి.

రివిజన్ తప్పనిసరి

పరీక్షకు కనీసం నాలుగు రోజుల ముందే పూర్తి సిలబస్‌తోపాటు ముఖ్యమైన అంశాలను చదవడం ముగించాలి. చివరి నాలుగు రోజులను పూర్తిగా రివిజన్ కోసం కేటాయించుకోవాలి. ఎంసెట్ ఇంజనీరింగ్‌కు సంబంధించి ఫిజిక్స్ నుంచి 40 ప్రశ్నలు, కెమిస్ట్రీ 40 ప్రశ్నలు, మ్యాథ్స్ నుంచి 80 ప్రశ్నలు వస్తాయి. ఎంసెట్ అగ్రికల్చర్, మెడికల్ పరీక్షకు సంబంధించి ఫిజిక్స్ నుంచి 40 ప్రశ్నలు, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు, జువాలజీ నుంచి 40 ప్రశ్నలు, బోటనీ నుంచి 40 ప్రశ్నలు ఉంటాయి. కాబట్టి సిలబస్ ప్రకారం ఎందులో వెనుకంజలో ఉన్నారో ఆయా చాప్టర్స్‌కు అధిక సమయం కేటాయించడం మంచిది.

పాత ప్రశ్నపత్రాలు- మాక్ టెస్ట్

విద్యార్థులు పుస్తకాలు, నోట్స్ మాత్రమే కాకుండా.. కనీసం గత ఐదేళ్ల కాలానికి సంబంధించిన ఎంసెట్ పాత పేపర్లు ప్రాక్టీస్ చేయాలి. దానివల్ల ప్రశ్నల తీరుతెన్నులు తెలుస్తాయి. అంతేకాకుండా ఏ చాప్టర్స్ నుంచి ఎలాంటి ప్రశ్నలు వస్తున్నాయో అంచనా వేయవచ్చు. వాటిని సాధన చేయడం ద్వారా మీ సామర్థ్యం స్థాయి తెలుసుకోవచ్చు. అవసరానికి తగ్గట్టు ప్రిపరేషన్‌ను మార్చుకునే అవకాశం కూడా ఉంటుంది. దీంతోపాటు ప్రతిరోజు ఒక మాక్ టెస్ట్ రాయడం మేలు చేస్తుంది. వాస్తవ పరీక్ష ఎలా జరుగుతుందో అలాగే టైమ్ ప్రకారం ఆన్‌లైన్‌లోనే రాయడం ద్వారా అభ్యర్థి తన ప్రదర్శనను విశ్లేషించుకోవచ్చు. దీనివల్ల పరీక్ష హాల్లో ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాయగలరు.

ఆరోగ్యం ముఖ్యం

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. కొంతమంది ఏకధాటిగా ప్రిపరేషన్‌లో పడిపోయి.. ఒత్తిడికి లోనవుతూ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. పూర్తి సమయాన్ని చదువుకే కేటాయించడం వల్ల అనారోగ్యం బారిన పడే ఆస్కారముంది. కాబట్టి రోజుకు కనీసం 7-8 గంటలు నిద్రకు కేటాయించాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకునేందుకు యోగా, ధ్యానం చేయాలి. జంక్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండాలి.

టీఎస్/ఏపీ ఎంసెట్ 2020

- **టీఎస్ ఎంసెట్(ఇంజనీరింగ్) తేదీలు:** 2020 సెప్టెంబర్ 9, 10, 11, 14
- **ఏపీ ఎంసెట్ తేదీలు:** 2020 సెప్టెంబర్ 17 నుంచి 25 వరకు
- **పరీక్ష విధానం :** ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
- **పరీక్ష సమయం :** 3 గంటలు (180 నిమిషాలు)
- **ప్రశ్నల తీరు :** మల్టిపుల్ చాయిస్ (ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు)
- **మొత్తం ప్రశ్నల సంఖ్య :** 160
- **ఇంజనీరింగ్ కోర్సులకు :** ఫిజిక్స్-40 ప్రశ్నలు, కెమిస్ట్రీ -40 ప్రశ్నలు, మ్యాథ్స్-80 ప్రశ్నలు
- **అగ్రికల్చర్/మెడికల్ కోర్సులకు :** ఫిజిక్స్-40 ప్రశ్నలు, కెమిస్ట్రీ-40 ప్రశ్నలు, జువాలజీ-40 ప్రశ్నలు, బోటనీ- 40 ప్రశ్నలు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు, నెగెటివ్ మార్కుల విధానం లేదు
- **వెబ్‌సైట్స్:** https://eamcet.tsche.ac.in, https://sche.ap.gov.in

ఉద్యోగ సమాచారం

ఈసీఐఎల్‌లో 350 టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు

అటామిక్ ఎనర్జీ విభాగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ, హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** టెక్నికల్ ఆఫీసర్
» **ఒప్పంద కాలం:** 9నెలలు, సంస్థ అవసరాన్ని బట్టి పొడిగించే అవకాశం ఉంది.
» **నెలకు వేతనం:** రూ.23,000
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 350
» **అర్హతలు:** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్‌ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్/మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్/ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీలో 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 31.07.2020 నాటికి 30 ఏళ్లకు మించరాదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వయోసడలింపు లభిస్తుంది.
» **ఎంపిక విధానం:** బీఈ/బీటెక్‌లో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.08.2020
» **వెబ్‌సైట్:** http://www.ecil.co.in/

సీఎస్ఐఆర్-ఐఐటీఆర్‌లో సైంటిస్ట్ పోస్టులు

సీఎస్ఐఆర్‌కు చెందిన లక్నో(ఉత్తర ప్రదేశ్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రీసెర్చ్(ఐఐటీఆర్).. సైంటిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్-08, సీనియర్ సైంటిస్ట్-03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ, ఎండీ ఉత్తీర్ణత, పరిశోధన అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం:** 19.08.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.09.2020
» **వెబ్‌సైట్:** http://iitrindia.org/En/Recruitment.aspx

ఎఫ్ఎస్ఎస్ఏఐలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** డైరెక్టర్(టెక్నికల్)-02, ప్రిన్సిపల్ మేనేజర్-01, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్/మాస్టర్స్ ఇన్ ఇంజనీరింగ్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. » **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
» **వెబ్‌సైట్:** https://www.fssai.gov.in/

ఇర్కాన్ న్యూఢిల్లీలో పోస్టులు



భారత రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ ,న్యూఢిల్లీలోని ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్/ఎంఈ/ఎంటెక్(ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్/ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్).
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. »దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.09.2020
» **వెబ్‌సైట్:** https://www.ircon.org

ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో 107 ఖాళీలు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్‌కు చెందిన డెహ్రాడూన్(ఉత్తరాఖండ్)లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్.. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 107
» **పోస్టుల వివరాలు:** లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్-01, టెక్నికల్ అసిస్టెంట్-62,స్టెనోగ్రేడ్2-04,మల్టీటాస్కింగ్ స్టాఫ్-40.
» **అర్హతలు:** పోస్టును అనుసరించి లైబ్రరీ సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ/సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ/బీఎస్సీ ఇన్ ఇన్‌స్ట్రుమెంటేషన్/మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా/సైన్స్‌లో 10+2/పదోతరగతి ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** స్క్రీనింగ్/స్కిల్‌టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
» **వెబ్‌సైట్:** http://fri.icfre.gov.in/, http//frirecruitment.icfre.gov.in



దిక్సూచి

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 185 విద్యాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా లాటరీ పద్ధతిలో ప్రవేశం కల్పిస్తారు. ప్రవేశ పరీక్ష రాయనవసరం లేదు. స్కూలు ఫీజులు ఉండవు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది.

సంక్షేమ గురుకులాల్లో

లాటరీ ద్వారా ప్రవేశాలు

ఖాళీల వివరాలు

- రాష్ట్రంలో మొత్తం 14,940 సీట్లు ఉన్నాయి.
- జిల్లాలవారీ ఖాళీలు ఇలా ఉన్నాయి.

జిల్లా	మొత్తం సీట్లు	బాలికల సీట్లు	బాలుర సీట్లు
శ్రీకాకుళం	880	560	320
విజయనగరం	800	480	320
విశాఖపట్నం	880	560	320
తూర్పు గోదావరి	1440	960	480
పశ్చిమ గొదావరి	960	560	400
కృష్ణా	1120	800	320
గుంటూరు	1440	720	720
ప్రకాశం	1200	880	320
నెల్లూరు	1260	870	390
చిత్తూరు	1200	880	320
కడప	1520	960	560
అనంతపురం	1200	720	480
కర్నూలు	1040	800	240

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు లేదు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
- వెబ్‌సైట్: apgpcet.apcfss.in

రిజర్వేషన్ల సమాచారం

- ప్రతి గురుకుల విద్యాలయంలో ఎస్సీలకు 75 శాతం, కన్వర్టెడ్ క్రిస్టియన్లకు 12 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 5 శాతం, ఇతరులకు 2 శాతం సీట్లు కేటాయించారు.
- కర్మాగారాల్లో పనిచేసిన పిల్లలు, వెట్టి చాకిరి నుంచి విముక్తులైన పిల్లలు, అనాథ బాలబాలికలు వంటి ప్రత్యేక కేటగిరీలు సహా సైనికోద్యోగుల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయించారు. దివ్యాంగులకు 3 శాతం సీట్లు ప్రత్యేకించారు. ఏ కేటగిరీలోనైనా సీట్లు మిగిలితే వాటిని ఎస్సీ విద్యార్థులకు కేటాయిస్తారు.

ప్రవేశార్హతలు

- విద్యార్థులు సొంత జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో మూడు, నాలుగు తరగతులు చదివుండాలి.
- జనరల్, బీసీ, కన్వర్టెడ్ క్రిస్టియన్ విద్యార్థులు 2009 సెప్టెంబరు 1 నుంచి 2011 ఆగస్టు 31 మధ్య; ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2007 సెప్టెంబరు 1 నుంచి 2011 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి.
- కుటుంబ వార్షికాదాయం రూ.1,00,000 మించరాదు.
- సొంత జిల్లాలో ప్రవేశానికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు విధానం

- ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గానీ, దగ్గరలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా కానీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు.
- ఎంచుకొన్న పాఠశాల వివరాలను దరఖాస్తులో తప్పనిసరిగా నమోదు చేయాలి.
- దరఖాస్తులో ఒకసారి నమోదు చేసిన వివరాలను మార్చడం కుదరదు.
- దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరవాత ఎటువంటి మార్పులను పరిగణనలోకి తీసుకోరు.

సౌకర్యాలు

- విద్యా బోధనతోపాటు భోజన, వసతి సౌకర్యాలు ఉచితం.
- నాలుగు జతల యూనిఫాం, రెండు జతల షూలు, మూడు జతల సాక్స్, బెల్టు, టై ఇస్తారు.
- కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి.
- డిజిటల్ తరగతి గదులు ఉంటాయి.
- ఉచితంగా కంప్యూటర్ విద్య నేర్పిస్తారు.

విశాఖ ఐఎంయూలో లేటరల్ ఎంట్రీ స్కీం

విశాఖపట్నంలోని ఇండియన్ మ్యారిటైం యూనివర్సిటీ క్యాంపస్ లేటరల్ ఎంట్రీ స్కీంకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్ విభాగం అందిస్తోన్న బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశం కల్పిస్తారు. పదకొండు సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అడ్మిషన్ ఇస్తారు. ఈ కోర్సు వ్యవధి మూడేళ్లు. ఇందులో ఆరు సెమిస్టర్లు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిగా నింపి, అవసరమైన ధృవపత్రాలు జతచేసి క్యాంపస్‌కు పంపాలి.

అర్హతల వివరాలు

- గోవాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ షిప్ బిల్డింగ్ టెక్నాలజీ (ఐఎస్‌బీటీ) నుంచి నాలుగేళ్ల డిప్లొమా (షిప్ బిల్డింగ్ ఇంజనీరింగ్) కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థ నుంచి మెకానికల్ లేదా సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు కూడా అర్హులే.
- చెన్నైలోని ఏఎంఈటీ యూనివర్సిటీ నుంచి నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఆఫ్‌షోర్ ఇంజనీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కోర్సు ఏదైనా 60 శాతం మార్కులు తప్పనిసరి.
- సప్లిమెంటరీ అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.
- పురుషులకు 18 నుంచి 26 ఏళ్ల మధ్య, మహిళలకు 18 నుంచి 28 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- **ఎంపిక:** అభ్యర్థుల వయసు, విద్యార్హతలను పరిశీలించి వారు డిప్లొమా కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేస్తారు. తరవాత అభ్యర్థులు క్యాంపస్‌లో నిర్వహించే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.1000 (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.700)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
- వెబ్‌సైట్: www.imuv.edu.in

23న టైమ్ లాబిజ్ క్విజ్

ప్రసిద్ధ కోచింగ్ సంస్థ 'టైమ్' ఈ నెల 23న లాబిజ్ క్విజ్‌ను నిర్వహిస్తోంది. 10, 12 తరగతులకు చెందిన విద్యార్థుల కోసం ఈ క్విజ్‌ను నిర్వహిస్తోంది. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి ఆరు గంటలకు రెండు స్లాటుల్లో పరీక్ష జరుగుతుంది. సమకాలీన వ్యాపారం, న్యాయ విషయాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించాలన్న ఉద్దేశంతో ఈ క్విజ్‌ను టైమ్ నిర్వహిస్తోంది. అదేవిధంగా థియరీ లేదంటే సంబంధిత పరిజ్ఞానానికి ఆచరణకు మధ్య అంతరాన్ని తెలుసుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. ఆసక్తి ఉన్న విద్యార్థులు కింది లింక్ ద్వారా క్విజ్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=4506

ఆర్ఐఎంసీలో అడ్మిషన్స్

డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్(ఆర్ఐఎంసీ) ఎనిమిదో తరగతిలో వచ్చే ఏడాది(2021) జూలైలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 2008 జూలై 2 - 2010 జనవరి 1 మధ్య జన్మించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాలురు అర్హులు. డెహ్రాడూన్‌లోని ఆర్ఐఎంసీ నుంచి దరఖాస్తులు పొందాలి. పూర్తి చేసిన దరఖాస్తులను మాత్రం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయానికి సెప్టెంబర్ 30లోగా అందేలా చూసుకోవాలి.

వెబ్‌సైట్: www.rimc.gov.in, www.tspsc.gov.in

సీఆర్‌పీఎఫ్‌లో స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్స్

సీఆర్‌పీఎఫ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 69 స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్స్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. సంబంధిత విభాగంలో పీజీ/ పీజీ డిప్లొమా ఉండాలి. డిగ్రీ పొందిన తరవాత ఏడాదిన్నర, డిప్లొమా అయితే రెండేళ్ళ అనుభవం ఉండాలి. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో రేడియాలజీ విభాగంలో ఒక పోస్టు ఉంది. మిగిలిన పోస్టులు దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్‌పీఎఫ్ ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటికి దేశంలో నాలుగు చోట్ల వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నారు. వాటిలో హైదరాబాద్ కూడా ఒక కేంద్రం, హైదరాబాద్ సహా మరికొన్ని ఆసుపత్రుల్లోని పోస్టులకు ఇక్కడ వాక్ ఇన్ ఇంటర్వ్యూ సెప్టెంబర్ 15, 16 తేదీల్లో జరుగుతుంది. హైదరాబాద్ (కాంపోజిట్ హాస్పిటల్, సీఆర్‌పీఎఫ్, జిసి)లో ఇంటర్వ్యూ ఉంటుంది. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సెట్: www.crpf.gov.in

డీఆర్‌డీఓ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీఓ) మహిళల కోసం స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ని ప్రకటించింది. అంతరిక్షం సహా వైమానిక రంగాల్లో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో దీన్ని రూపొందించారు. ఈ స్కీమ్‌కి ఏరోనాటిక్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారం అందిస్తోంది. మొత్తం 30 స్కాలర్‌షిప్‌లు ప్రకటించారు. గ్రాడ్యుయేట్ లెవెల్లో 20, పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్లో 10 ఖాళీలు ఉన్నాయి. ఆసక్తిగల మహిళలు సెప్టెంబరు 30లోపు ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

విభాగాలు

ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, స్పేస్ ఇంజనీరింగ్ అండ్ రాకెట్రీ, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్.

అర్హత

గ్రాడ్యుయేట్ లెవెల్‌కు జేఈఈ (మెయిన్)లో అర్హత స్కోరు సహా బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్‌కు గేట్ అర్హత స్కోరు సహా ఎంఈ / ఎంటెక్ / ఎం ఎస్సీ (ఇంజనీరింగ్) కోర్సులో చేరి ఉండాలి. డిగ్రీలో 60 శాతం మార్కులు తప్పనిసరి. డ్యూయెల్ డిగ్రీ కోర్సుల్లో చేరిన వారు, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ అభ్యర్థులు కూడా ఈ స్కీమ్‌కి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక

గ్రాడ్యుయేట్ లెవెల్‌కు జేఈఈ (మెయిన్) స్కోరు ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్‌కు గేట్ స్కోరు ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

స్కాలర్‌షిప్

- గ్రాడ్యుయేషన్ లెవెల్లో నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.1,20,000 ఇస్తారు.
- పోస్ట్ గ్రాడ్యుయేషన్ లెవెల్లో రెండేళ్లపాటు నెలకు రూ.15,500 ఇస్తారు.
- డ్యూయెల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ చేసేవారికి మొదటి నాలుగేళ్లు మాత్రమే గ్రాడ్యుయేట్ లెవెల్ స్కాలర్‌షిప్ ఇస్తారు.
- డీఆర్‌డీఓ, ఏఆర్‌డీబీ సంస్థల్లో కోర్సుకు సంబంధించిన ప్రాజెక్టు వర్కులు చేసుకొనే సౌకర్యం కల్పిస్తారు.
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in



ఈసీఐఎల్‌లో 350 టెక్నికల్ ఆఫీసర్లు

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) 350 టెక్నికల్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది. అకడమిక్ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఎంపికైనవారికి నెలకు రూ.23,000 వేతనంగా చెల్లిస్తారు. ఒప్పంద కాలం 9 నెలలు. సంస్థ అవసరాలు, అభ్యర్థుల ప్రతిభ మేరకు ఒప్పంద కాలాన్ని పొడిగించవచ్చు.

ఖాళీల వివరాలు

ప్రధాన కేంద్రంతో పాటు జోనల్ కార్యాలయాల్లో మొత్తం 350 పోస్టులు ఉన్నాయి. హైదరాబాద్ 200, న్యూఢిల్లీ 40, బెంగళూరు 50, ముంబై 40, కోల్‌కతా 20. ఇందులో జనరల్ అభ్యర్థులకు 160, ఇడబ్ల్యూఎస్ 16, ఓబీసీ 90, ఎస్సీ 58, ఎస్టీ అభ్యర్థులకు 26 పోస్టులు కేటాయించారు.

అర్హత - ఎంపిక

60 శాతం మార్కులతో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/మెకానికల్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. 2020 జూలై 31 నాటికి అభ్యర్థి వయసు 30 ఏళ్ల మించకూడదు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 30
- **డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీ:** అధికారిక వెబ్‌సైట్‌లో తరువాత పొందుపరుస్తారు.
- **వెబ్‌సైట్:** http://www.ecil.co.in/

క్రేజీ జాబ్స్

వన్నె తగ్గని కొలువులు...

ఆరంకెల వేతనాలు!!

కరోనా(కొవిడ్-19).. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలపై ప్రభావం చూపుతోంది. ఆ రంగం.. ఈ రంగం అనే తేడా లేదు! ఆ ఉద్యోగం.. ఈ ఉద్యోగం అనే తారతమ్యాలు లేవు!! కరోనాతో కొలువుల కలలు కరిగిపోతున్నాయ్.. ఉద్యోగం ఉంటుందో..ఊడుతుందో తెలియదు. అన్నింటా ఊగిసలాటే! ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ... వన్నె తగ్గని ఉద్యోగాలు కొన్ని ఉన్నాయి!! అవే.. డేటా సైంటిస్ట్, బ్లాక్‌చైన్ ఎక్స్‌పర్ట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, ప్రాడక్ట్ మేనేజర్, డిజిటల్ మార్కెటర్స్.. ఇటీవల పలు సర్వేల అంచనాల ప్రకారం- ఈ జాబ్స్ హాట్ కేక్‌లు.. వీరికి కళ్లు చెదిరే వేతనాలు లభిస్తున్నాయి!! రోజురోజుకూ.. డిమాండ్ పెరగడమే కాని, తగ్గే ముచ్చటే లేదు!! ఈ క్రేజీ జాబ్స్‌కు అంత డిమాండ్ ఎందుకో తెలుసుకుందామా..!

డేటా సైంటిస్ట్

ప్రపంచవ్యాప్తంగా భారీ జీతాలు అందుకోవడంలో డేటాసైంటిస్ట్‌లు ముందుంటున్నారు. భారీ జీతమే కాదు.. విపరీతమైన డిమాండ్ ఉన్న ఉద్యోగం డేటా సైంటిస్ట్! రంగం ఏదైనా.. జరగబోయే పరిణామాలను గణాంక సహితంగా ముందే అంచనావేసి.. ఖచ్చితత్వంతో కూడిన సమాచారాన్ని అందించేదే డేటాసైన్స్. విద్య, వైద్యం, వ్యాపార రంగం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలు.. గతంలో ఎదుర్కొన్న ఒడిదుడుకుల వివరాలు తెలుసుకొని.. భవిష్యత్తులో ఎటువంటి వ్యూహాలను అనుసరించడం ద్వారా విజయతీరాలను చేరుకునే వీలుందో ఖచ్చితంగా అంచనా వేసి చేప్పేవాళ్లే.. డేటా సైంటిస్ట్‌లు. కరోనా ప్రభావం ఏమాత్రం పడని జాబ్.. డేటాసైన్స్ అంటున్నారు నిపుణులు.

బ్లాక్‌చైన్ ఎక్స్‌పర్ట్

నేటి ఇంటర్నెట్ యుగంలో సైబర్ దాడుల బారిన పడి లక్షలు పోగొట్టుకుంటున్న ఉదంతాలు రోజూ వింటున్నాం. సైబర్ నేరాల కారణంగా వ్యక్తులే కాదు.. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయి. మరి ఉత్పాతం లాంటి ఈ సైబర్ దాడుల నుంచి విలువైన సమాచారాన్ని రక్షించుకోవడం ఎలా?! అంటే.. అందుకు సమాధానమే.. బ్లాక్ చైన్ టెక్నాలజీ!! సైబర్ దొంగతనాలకు కళ్లెం వేయడానికి అభివృద్ధి పరిచిన లేటెస్ట్ టెక్నాలజీ.. బ్లాక్ చైన్! ఇది సమాచారాన్ని వివిధ బ్లాకుల్లో నిక్షిప్తమయ్యేలా చేస్తుంది. సమాచారానికి ఎటువంటి హాని కలగకుండా సురక్షితంగా ఉండేలా పనిచేస్తుంది. ఎంతో క్లిష్టమైన బ్లాక్‌చైన్ టెక్నాలజీలో నైపుణ్యం సాధించిన వారే బ్లాక్‌చైన్ నిపుణులు. వీరికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమాండ్ నెలకొంది. బ్లాక్‌చైన్ ఎక్స్‌పర్ట్స్‌కు కళ్లు చెదిరే వేతనాలు లభిస్తున్నాయి. కరోనా కాలంలోనూ ఆరంకెల వేతనాలు పొందుతున్న ఉద్యోగాల జాబితాలో బ్లాక్‌చైన్ ఎక్స్‌పర్ట్స్ ముందువరుసలో నిలుస్తున్నారు.

ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్

వ్యాపార సంస్థలకు కానీ, వ్యక్తులకు కానీ ఆదాయాన్ని తెచ్చి పెట్టే ఆర్థికపరమైన సలహాలు అందించడంలో... సంస్థ మూలధన పెట్టుబడి సేకరణలో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లదే కీలకపాత్ర. వీరి జీతం లక్షల్లోనే ఉంటుంది. గోల్డ్ మ్యాన్ శ్యాచ్స్, జేపీ మోర్గాన్ చేస్, డచ్ బ్యాంక్, హెచ్‌ఎస్‌బీసీ, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్లీ, సిటీ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్‌కు ఉజ్వల కెరీర్ అవకాశాలు లభిస్తాయి.

సాఫ్ట్‌వేర్ డెవలపర్

కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను అభివృద్ధి చేయడం వెనుక ఉండే మేధస్సు.. సాఫ్ట్‌వేర్ డవలపర్! వీరు కంప్యూటర్ పనిచేయడానికి ఎంతో కీలకమైన అప్లికేషన్ సాఫ్ట్‌వేర్, సిస్టమ్ సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్‌లో నిమగ్నమై ఉంటారు. ప్రస్తుత ఇంటర్నెట్ కాలంలో వెబ్‌సైట్ లేకుంటే గడిచే పరిస్థితి లేదు. అలాంటి వెబ్‌సైట్‌లను డవలప్‌చేయడం తోపాటు, నిర్వహణలోనూ సాఫ్ట్‌వేర్ డెవలపర్లదే కీలక పాత్ర. వెబ్‌సైట్‌ను రూపొందించడం దగ్గర నుంచి నిర్వహణ.. ఫ్రంట్ అండ్ బ్యాక్ ఎండ్ వరకూ.. సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ బాధ్యత వహిస్తారు. వీరికి ఆరంకెల జీతం ఖాయమన్నది నిపుణుల అభిప్రాయం.

ప్రాడక్ట్ మేనేజర్

కంపెనీ తయారు చేసిన వస్తువుకు సంబంధించి మార్కెట్లో ఉన్న డిమాండ్.. మార్కెట్ ఒడిదుడుకులను సరిగా అంచనా వేయడం.. కొత్తగా మార్కెట్లోకి వస్తున్న ఉత్పత్తులను విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేసే సామర్థ్యం కలిగి ఉండటం.. కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకునే చతురత.. ఇలాంటి అనేక నైపుణ్యాల కలబోతే.. ప్రాడక్ట్ మేనేజర్‌లు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రాడక్ట్ మేనేజర్లకు భారీ డిమాండ్ ఉంది. తాజా అంచనాల ప్రకారం-అత్యధిక వేతనాలు లీసుకునే ఉద్యోగాల్లో ప్రాడక్ట్ మేనేజర్ ఒకటి. నైపుణ్యం, సామర్థ్యం, అంకిత భావం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారే ప్రాడక్ట్ మేనేజర్‌లుగా రాణిస్తారు. వీరి జీతం లక్షల్లోనే ఉంటుంది.

డిజిటల్ మార్కెటర్స్

ప్రస్తుత ఈ-కామర్స్ యుగంలో ఎక్కడ చూసినా డిజిటల్ మార్కెటింగ్ హవా నడుస్తోంది. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న రంగాల్లో డిజిటల్ మార్కెటింగ్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ కంపెనీ సక్సెస్‌కు ఆ సంస్థ అనుసరించే మార్కెటింగ్ విధానాలే అత్యంత కీలకం. వినియోగదారుడిని దృష్టిలో పెట్టుకొనే ప్రతీ సంస్థ తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తుంది. నేడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ కనిపిస్తోంది. దీంతోపాటు ల్యాప్‌ట్యాప్, ఇంటర్నెట్ వినియోగం, ఆన్‌లైన్ మార్కెటింగ్ పెరిగిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియా తదితర మార్గాల ద్వారా కస్టమర్స్‌తో రిలేషన్‌షిప్‌ను బిల్డప్ చేసుకోవడమే డిజిటల్ మార్కెటింగ్. డిజిటల్ మార్కెటింగ్‌లో ప్రతిభావంతులకు పనితీరును బట్టి ఆకర్షణీయ వేతనాలు లభిస్తున్నాయి!!

కెరీర్ కౌన్సెలింగ్

- నేను ఐటీ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాను. అంతర్జాతీయ సంబంధాలలో పీజీ చేసి.. యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుదామనుకుంటున్నాను. నా నిర్ణయం సరైందో కాదో తెలపండి? పావని

✣ ఐటీ ఇంజనీరింగ్‌కు అంతర్జాతీయ సంబంధాల్లో పీజీకి పొంతన లేదు. కాని ఏదైనా గ్రాడ్యుయేషన్ తర్వాత ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో పీజీ చేసే అవకాశం ఉంది. దేశంలోని పలు యూనివర్సిటీలు ఈ కోర్సును అందిస్తున్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్ కల్పిస్తాయి. రెగ్యులర్ ప్రోగ్రామ్ కంటే.. దూర విద్య విధానంలో పీజీ చేస్తూ... యూపీఎస్సీ సివిల్స్ వంటి పరీక్షలకు సిద్ధం అవడం మేలు. సివిల్స్ అనేది మూడంచెల ఎంపిక ప్రక్రియ(ప్రిలిమ్స్, మెయిన్, ఇంటర్వ్యూ). అదో సుదీర్ఘ పోరాటం వంటిది. సక్సెస్ రేటు చాలా తక్కువ. కాబట్టి ప్రత్యామ్నాయ కెరీర్‌ను సిద్ధం చేసుకోవాలి. ఎందుకంటే.. నాలుగైదేళ్ల ప్రిపరేషన్ తర్వాత సివిల్స్‌కు ఎంపిక కాకుంటే.. మరో కెరీర్ మార్గం సిద్ధంగా ఉండటం చాలా అవసరం.

- నేను బీడీఎస్ చదువుతున్నాను. ప్రస్తుతం ఇంటర్న్‌షిప్ చేస్తున్నాను. దంతవైద్యం పట్ల ఆసక్తి లేదు. నాకు ఫోటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైనింగ్ అంటే ఇష్టం. దేశంలో ఉత్తమ ఫోటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు ఏవి? దంతవైద్యం కాకుండా.. ఇంకా ఏమైనా మంచి కోర్సుల గురించి తెలియజేయండి? సునిల్

✣ మీరు ముందుగా బీడీఎస్‌ను పూర్తి చేయండి. బీడీఎస్ తర్వాత బెస్ట్ ఆప్షన్.. ఎండీఎస్‌ను చేయడం. బీడీఎస్, ఎండీఎస్ తర్వాత గుర్తింపు పొందిన దంత కళాశాలలో లెక్చరర్‌గా పనిచేయవచ్చు.బీడీఎస్‌తోనే లెక్చరర్‌గా పనిచేయాల నుకుంటే.. వేతనం తక్కువగా ఉంటుంది. ఇక ఫోటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సుల విషయానికి వస్తే..



ఫోటోగ్రఫీని హాబీగా నేర్చుకొని కొనసాగించొచ్చు. ఇంటీరియర్ డిజైన్‌కు సంబంధించి దేశంలో ఎస్ఐడీ అహ్మదాబాద్, ఢిల్లీ; సర్ జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్, ముంబై; పెరల్ అకాడమీ, ఢిల్లీ; సీఈపీటీ, గుజరాత్ వంటి వాటికి మంచి పేరుంది.

- నేను ప్రస్తుతం బికామ్ ఫైనల్‌లో ఉన్నా. ఎంబీఏ ఎంట్రెన్స్‌ల కోసం సన్నద్ధమవుతున్నా. దేశంలో ఫైనాన్స్ సబ్జెక్టు లేకుండా ఎంబీఏ/పీజీడీఎం కోర్సులు అందించే కళాశాలలు గురించి తెలియజేయండి? ఓ ప్రకాశ్

✣ ఎంబీఏ, పీజీడీఎం.. దాదాపు రెండూ ఒకటే అని చెప్పొచ్చు. పీజీడీఎం ఇండస్ట్రీ ఓరియెంటెడ్‌గా ఉంటుంది. ఇందులో ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇస్తారు. ఆచరణాత్మక విధానం ఎక్కువ. అయితే పీజీడీఎం అనేది డిప్లొమా కోర్సు. ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్ ఎప్పటికప్పుడు ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టు మారిపోతుంది. అలాగే ఎంబీఏ అనేది పీజీ డిగ్రీ కోర్సు. ఇది విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో అందుబాటులో ఉంటుంది. పీజీడీఎం, ఎంబీఏ.. రెండింట్లోనూ మొదటి సంవత్సరంలో ఫైనాన్స్ సబ్జెక్టు చదవక తప్పదు. ఆసక్తి మేరకు రెండో సంవత్సరంలో మార్కెటింగ్ స్పెషలైజేషన్ ఎంచుకోవచ్చు. దేశంలో మేనేజ్‌మెంట్ పీజీ(ఎంబీఏ/పీజీడీఎం) కోర్సులకు అందుబాటులో ఉన్న ఉత్తమ కళాశాలలు.. ఐఐఎం అహ్మదాబాద్, ఐఐఎం కలకత్తా, ఐఐఎం బెంగళూరు, ఎఫ్ఎంఎస్ ఢిల్లీ, ఐఐఎం లక్నో, ఎక్స్ఎల్ఆర్ఐ జెంషెడ్‌పూర్, ఐఐఎం కోజికోడ్, ఐఎస్‌బీ హైదరాబాద్ తదితరాలు. వీటిల్లో ప్రవేశానికి క్యాట్, జీమ్యాట్ వంటి ఎంట్రెన్స్ టెస్ట్‌లో ప్రతిభ చూపాల్సి ఉంటుంది.

ఎడ్యు న్యూస్

ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ పరీక్ష-2020 తేదీలు

2020-21 సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్).. ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ ఆఫీసర్ స్కేల్-1, స్కేల్-2, స్కేల్-3, ఆఫీస్ అసిస్టెంట్ల పరీక్ష తేదీలను మళ్లీ ప్రకటించింది. ఆఫీసర్ స్కేల్-1, ఆఫీస్ అసిస్టెంట్ల ప్రాథమిక పరీక్ష సెప్టెంబర్ 12, 13, 19, 20, 26 తేదీలలో జరగనుంది. ఆఫీసర్ స్కేల్-1 ప్రధాన పరీక్ష అక్టోబర్ 18న, ఆఫీస్ అసిస్టెంట్ ప్రధాన పరీక్ష అక్టోబర్ 31న జరగనుంది. ఆఫీసర్ స్కేల్-2, స్కేల్-3 పోస్టులకు ఒకే పరీక్ష ఉంటుంది. అది అక్టోబర్ 18న జరగనుంది. పూర్తి వివరాలకు వెబ్‌సైట్: ibps.in

Institute of Banking Personnel Selection

ఆఫ్‌బీట్ కెరీర్స్

కళలకు పట్టం..

ఫైన్ ఆర్ట్స్

ప్రపంచంలోని జీవరాశులను, ప్రకృతి అందాలను సరికొత్తగా చూపించే ఫోటోగ్రఫీ.. మనసును ఆనందపరిచే చిత్రలేఖనం.. ఆకట్టుకునే శిల్పాలు.. ఇవన్నీ ఫైన్ ఆర్ట్స్ కిందకు వస్తాయి. ఈ లలిత కళలు మనసుకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇవ్వడమే కాకుండా.. ఆదాయ మార్గంగా కూడా దోహదపడతాయి. దేశంలోని యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు అందించే ఫైన్ ఆర్ట్స్ కోర్సులను పూర్తిచేసుకొని.. నైపుణ్యాలు సొంతం చేసుకోవడం ద్వారా ఉజ్వల కెరీర్ అవకాశాలు అందుకోవచ్చు. ఇంటర్ తర్వాత సంప్రదాయ డిగ్రీలు కాకుండా.. భిన్నమైన కెరీర్‌ను ప్రారంభించాలనుకునే వారికి ఫైన్ ఆర్ట్స్ కోర్సులు చక్కని మార్గంగా చెప్పవచ్చు.

ఆసక్తి, అభిరుచి

కళలపై ఆసక్తి ఉండి.. వాటిద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే వారికి అనువైన కోర్సులు.. ఫైన్ ఆర్ట్స్. ప్రొఫెషనల్ కోర్సులు, సంప్రదాయ డిగ్రీలు కాకుండా.. ఆసక్తి, అభిరుచికి తగ్గ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు లలిత కళలను ఎంచుకోవచ్చు. ఫోటోగ్రఫీ, పెయింటింగ్, యానిమేషన్, స్కల్ప్చర్, మ్యూజిక్, డ్యాన్స్ వంటి వాటిల్లో నచ్చిన కోర్సులో చేరొచ్చు.

కోర్సులు

దేశవ్యాప్తంగా ఉన్న పలు యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్స్.. ఫైన్‌ఆర్ట్స్‌కు సంబంధించి సర్టిఫికెట్, డిప్లొమా, యూజీ,పీజీ,పీహెచ్‌డీ కోర్సులు అందిస్తున్నాయి.

అర్హతలు

ఫైన్ ఆర్ట్స్‌లో బ్యాచిలర్ స్థాయి కోర్సులో చేరాలనుకునే విద్యార్థులు.. ఏదైనా గ్రూప్‌తో ఇంటర్మీడియెట్ తత్సమాన విద్యార్హతను కలిగి ఉండాలి.

సర్టిఫికెట్ కోర్సులు

ఫైన్ ఆర్ట్స్‌కు సంబంధించి మూడు నెలల నుంచి ఆరు నెలల కాలవ్యవధి కలిగిన సర్టిఫికేట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. డ్రాయింగ్ అండ్ యానిమేషన్, మేకింగ్ అండ్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్, క్రాఫ్టింగ్, క్రియేటివ్ కమ్యూనికేషన్, పర్ఫామింగ్ అండ్ విజువల్ ఆర్ట్స్, ప్రొఫెషనల్ కోర్స్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వంటి వాటిని నుంచి విద్యార్థి తనకు ఆసక్తి ఉన్న కోర్సును ఎంచుకోవచ్చు.

అండర్ గ్రాడ్యుయేషన్

డిగ్రీ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(బీఎఫ్ఏ), బీఎఫ్ఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్(బీవీఏ), బ్యాచిలర్ ఆఫ్ పర్ఫామింగ్ ఆర్ట్స్(బీపీఏ), బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్(బీఏ) కోర్సులను ఆయా యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్నాయి. బీఏ కోర్సు వ్యవధి మూడేళ్లు. కాగా మిగతా కోర్సుల కాల వ్యవధి మూడు నుంచి నాలుగేళ్లుగా ఉంది.

పీజీ కోర్సులు

డిగ్రీస్థాయిలో ఫైన్ ఆర్ట్స్ కోర్సులను చదివిన వారు మాత్రమే పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో చేరేందుకు వీలుంటుంది. మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(ఎంఎఫ్ఏ), మాస్టర్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్(ఎంవీఏ), మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ ఫైన్ ఆర్ట్స్, ఎంఫిల్, ఎంఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

పీహెచ్‌డీ

ఫైన్ ఆర్ట్స్‌కు సంబంధించి పీహెచ్‌డీ కోర్సులోనూ చేరే అవకాశముంది.

కోర్సులను అందించే సంస్థలు

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ), పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా యూనివర్సిటీలు వివిధ ఫైన్ ఆర్ట్స్ కోర్సులను అందిస్తున్నాయి.

ఉద్యోగావకాశాలు

ఫైన్ ఆర్ట్స్ కోర్సులు పూర్తిచేసిన వారు ఉద్యోగావకాశాలతోపాటు స్వయం ఉపాధి కూడా పొందొచ్చు. వీరికి ఆర్ట్ స్టూడియోలు, ప్రచురణ సంస్థలు, వస్త్ర పరిశ్రమలు, సినిమాలు, అడ్వర్‌టైజింగ్ కంపెనీలు, మల్టీమీడియా, యానిమేషన్ సంస్థల్లో ఉపాధి లభిస్తుంది. గ్రాఫిక్ డిజైనర్, విజువలైజింగ్, ఆర్టిస్ట్, ఆర్ట్ ప్రొఫెషనల్, పెయింటర్, క్రాఫ్ట్ ఆర్టిస్ట్, యానిమేటర్, ఆర్ట్ కన్సర్వేటర్, ఆర్ట్ డైరెక్టర్, మ్యూజిక్, డ్యాన్స్ టీచర్, మల్టిమీడియా ప్రోగ్రామర్ తదితర ఉద్యోగాలు సంపాదించవచ్చు.

వేతనాలు

ఫైన్ ఆర్ట్స్ కోర్సులు పూర్తిచేసిన వారికి ప్రారంభ వేతనం రూ.15వేల నుంచి మొదలవుతుంది. అలాగే పని చేసే సంస్థను బట్టి వేతనాల్లో వ్యత్యాసం ఉంటుంది. పబ్లిషింగ్ హౌజ్‌లు, మేగజీన్లు, అడ్వర్టైజింగ్ వంటి సంస్థల్లో రూ.25 నుంచి రూ.30 వేల వరకు వేతనాలు పొందవచ్చు. అనుభవం, నైపుణ్యాలకు అనుగుణంగా ఆకర్షణీయ వేతనాలు అందుకునే వీలుంది.

ఉద్యోగాలు

■ గుంటూరు జిల్లాలో ఖాళీలు

గుంటూరు జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకాన్ని అమలు చేసేందుకు రూపొందించిన ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ విభాగం పర్యవేక్షణకు షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. దరఖాస్తుతోపాటు 10వ తరగతి మార్కుల జాబితా, కులధృవీకరణ పత్రం, అనుభవానికి సంబంధించిన సర్టిఫికెట్ కాపీలను జతచేయాలి.

- అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. సామాజిక స్పృహ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- ఈమెయిల్ దరఖాస్తు తేదీ: ఆగస్టు 23
- ఈ మెయిల్: pmagyguntur@gmail.com
- వెబ్‌సైట్: guntur.ap.gov.in

■ నెల్లూరులో కోఆర్డినేటర్లు

నెల్లూరు జిల్లా సంయుక్త కలెక్టరు కార్యాలయం కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **3**
- ఉద్యోగాలు: జిల్లా కోఆర్డినేటర్, సహాయ జిల్లా కోఆర్డినేటర్, టౌన్ కోఆర్డినేటర్.
- అర్హత: ప్రథమ శ్రేణి మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి. కంప్యూటర్‌లో డేటా అనాలిసిస్ స్కిల్స్, ప్రెజెంటేషన్, ఎంఐఎస్ రిపోర్టులపై పరిజ్ఞానం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషులో డ్రాఫ్టింగ్ స్కిల్స్ తప్పని సరి. కనీసం ఏడాది అనుభవం అవసరం.
- వయసు: 50 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు అయిదేళ్ల సడలింపు వర్తిస్తుంది
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
- వెబ్‌సైట్: spsnellore.ap.gov.in

■ సెక్యూరిటీ ఆఫీసర్

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ, సెంట్రల్ పారామిలిటరీ ఫోర్సెస్‌లో కనీసం అయిదేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి. లేదా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ పోలీసు విభాగాల్లో కమిషనర్ / సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ / అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో అయిదేళ్లు పనిచేసి ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in

మహిళా విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులు

తిరుపతిలోని శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పీజీసెట్ 2020 దరఖాస్తు గడువు పెంచింది. తెలుగు రాష్ట్రాల మహిళలు ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంఎస్సీ కోర్సుల్లో సైకాలజీ సబ్జెక్టును ప్రవేశపెడుతూ రెండు కొత్త స్పెషలైజేషన్లతో నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం.

కొత్త స్పెషలైజేషన్లు

- సైకాలజీకి సంబంధించి రెండు స్పెషలైజేషన్లు ఉన్నాయి. అవి..

క్లినికల్ సైకాలజీ, కౌన్సెలింగ్ సైకాలజీ

- పీజీసెట్ 2020 ద్వారానే ఎంఎస్సీ (సైకాలజీ) కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఇందులో 35 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి రెండేళ్లు.

అర్హతల వివరాలు

- సైకాలజీలో బీఎస్సీ లేదా బీఏ పూర్తిచేసినవారు, బీఎస్సీ (నర్సింగ్) ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఫిజియోథెరఫీ, సోషల్ వర్క్ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- బీఎస్సీ (బయోలాజికల్ సైన్స్), హోం సైన్స్ (హెచ్‌డీఎఫ్ఎస్), బీహెచ్ఎంఎస్, బీఏఎంఎస్ కోర్సులు చేసినవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- మెడిసిన్, జువాలజీ, బయోకెమిస్ట్రీ సంబంధిత డిగ్రీ కోర్సులు చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- వెబ్‌సైట్: www.spmvv.ac.in

ఉద్యోగ అవకాశాలు

- క్లినికల్ సైకాలజీ చేస్తే ఫోరెన్సిక్ సైకాలజిస్టులు, చైల్డ్ సైకాలజిస్టులు, ఫ్యామిలీ / మ్యారేజ్ కౌన్సెలర్లు, హ్యూమన్ రిసోర్సెస్ నిపుణులుగా అవకాశాలు ఉంటాయి.
- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్లినికల్ సైకాలజిస్టులుగా చేరవచ్చు. సబ్‌స్టాన్స్ అబ్యూజ్ కౌన్సెలర్, రిహాబిలిటేషన్ కౌన్సెలర్, కౌన్సెలింగ్ సైకాలజిస్టులుగా చేరే అవకాశాలు ఉన్నాయి.
- బిహేవియర్ హెల్త్ సైకాలజిస్టు, మెంటల్ హెల్త్ సోషల్ వర్కర్, కమ్యూనిటీ మెంటల్ హెల్త్ స్పెషలిస్టు, జీరియాట్రిక్ సైకాలజిస్టులుగా పనిచేయవచ్చు.
- కౌన్సెలింగ్ సైకాలజీ చేసినవారు మెంటల్ హెల్త్, మ్యారేజ్ అండ్ ఫ్యామిలీ, స్కూల్, కెరీర్ కౌన్సెలర్లుగా రాణించే వీలుంది. కౌన్సెలింగ్ సైకాలజిస్టు, బిహేవియర్ హెల్త్ సైకాలజిస్టు, మెంటల్ హెల్త్, సోషల్ వర్కర్‌గా అవకాశాలు ఉంటాయి.

ఈసీఐఎల్‌లో అప్రెంటీస్‌లు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ట్రేడ్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది. వివిధ ట్రేడ్‌లలో మొత్తం 285 సీట్లు ఉన్నాయి. వీటిలో 12 సీట్లను దివ్యాంగులకు కేటాయించారు.

- ట్రేడ్‌ల వారీగా ఖాళీలు: ఎలక్ట్రీషియన్లు 38, ఎలక్ట్రానిక్ మెకానిక్‌లు 81, ఫిట్టర్లు 80, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ 7, ఎంఎంవీ 3, టర్నర్లు 9, మెషినిస్టులు 12, ఎంఎం టూల్ మెయింట్లు 4, కార్పెంటర్లు 7, కోపా 10, డీజిల్ మెకానిక్‌లు 5, ప్లంబర్లు 3, ఎస్ఎం డబ్ల్యూ 3, వెల్టర్లు 16, పెయింటర్లు 7.
- అప్రెంటీస్‌షిప్ వ్యవధి ఒక సంవత్సరం. సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సుకు ఎన్‌సీవీటీ గుర్తింపు ఉండాలి. అక్టోబరు 11 నాటికి 18 ఏళ్ల నిండి ఉండాలి. ఐటీఐ కోర్సులో వచ్చిన మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు. సెప్టెంబరు 24 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. అక్టోబరు 12 నుంచి అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ ప్రారంభమవుతుంది.
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 24
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- వెబ్‌సైట్: www.ecil.co.in

శ్రీవేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ

సంప్రదాయ కోర్సులకు ఆహ్వానం

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరా వేదిక్ యూనివర్సిటీ 2006 జూలై 12న ఆరంభమైంది. ఈ వర్సిటీకి కావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. ప్రస్తుతం ఈ వర్సిటీ వివిధ సంప్రదాయ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. శాస్త్రి(బీఏ), ఆచార్య(ఎంఏ), విశిష్టాచార్య(ఎంఫిల్), విద్యావర్థి(పీహెచ్‌డీ) కోర్సులు ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ఆధారంగా కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సులకు సంస్కృతంలో ప్రావీణ్యం తప్పనిసరి. ఆసక్తిగలవారు సెప్టెంబరు 15 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

డిగ్రీ, పీజీ కోర్సుల విభాగాలు: వేదాధ్యయన, ఆగమాధ్యయన, పౌరోహిత్యాధ్యయన, వేద భాషాధ్యయన, వేదాంగ అండ్ శాస్త్ర.

శాస్త్రి(బీఏ)

కోర్సు వ్యవధి మూడేళ్లు. ప్రతి విభాగంలో 15 సీట్లు ఉన్నాయి. ఎంచుకొన్న విభాగం ప్రకారం ఆయా వేదాలకు సంబంధించి మూలాంత అధ్యయన (సంహిత + బ్రాహ్మణ), కళ్యాణోత్సవాంత భాగ, ఉపనయనాంత భాగ పూర్తిచేసి ఉండాలి. జూన్ 30 నాటికి 17 నుంచి 22 ఏళ్ల మధ్య వయసువారు అర్హులు.

ప్రవేశ పరీక్ష: మెయిన్ సబ్జెక్టులో 60 మార్కులకు ఓరల్ టెస్టు, సంస్కృతంలో 30, ఇంగ్లిష్‌లో 10 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది.

ఆచార్య(ఎమ్మే)

కోర్సు వ్యవధి రెండేళ్లు. ఈ కోర్సులో కూడా ప్రతి విభాగంలో 15 సీట్లు ఉన్నాయి. విభాగాన్ని అనుసరించి క్రమాంత, రహస్యాంత భాగం, ప్రతిష్టాంత భాగ, షోడశ సంస్కారాంత భాగ, అష్టాదశ సంస్కారాంత, అపర ప్రయోగ భాష్యం వంటి డిగ్రీ కోర్సులు చేసినవారు అర్హులు. జూన్ 30 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.

ప్రవేశ పరీక్ష: మెయిన్ సబ్జెక్టులో 70 మార్కులకు మౌఖిక పరీక్ష, సంస్కృతంలో 30 మార్కులకు రాత పరీక్ష ఉంటాయి.

డిప్లొమా కోర్సులు

- **విభాగాలు:** రుగ్వేదం, శుక్ల యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం.
- **అర్హత:** పై విభాగాలకు వరసగా ఐతరేయ బ్రాహ్మణ మరియు ఉపనిషత్, శతపత బ్రాహ్మణ మరియు ఉపనిషత్, ఛందోగ్య బ్రాహ్మణ మరియు ఉపనిషత్, గోపథ బ్రాహ్మణ మరియు ఉపనిషత్ పూర్తిచేసి ఉండాలి. వయస్సు కనీసం 16 ఏళ్లు ఉండాలి. వంద మార్కులకు మౌఖిక పరీక్ష ఉంటుంది.

పీజీ డిప్లొమా

- **విభాగాలు:** వేదాంగ, లక్షణ శాస్త్ర (కృష్ణ యజుర్వేదం), పౌరోహిత్య.
- **అర్హత:** ఈ విభాగాలకు వరసగా ఏదైనా ఒక వేదంలో మూలాంత అధ్యయనం, శాస్త్రి/క్రమాంత అధ్యయనం(కృష్ణ యజుర్వేదం), శాస్త్రి (పౌరోహిత్యం)/షోడశ సంస్కారాంత అధ్యయనం పూర్తిచేసి ఉండాలి. కనీసం 20 ఏళ్లు ఉండాలి. ఈ కోర్సుల్లో ప్రవేశానికి కూడా 100 మార్కులకు మౌఖిక పరీక్ష ఉంటుంది.

సమాచారం

- **దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 15
- **ఎంపిక:** ప్రవేశ పరీక్ష ఆధారంగా
- **వెబ్‌సైట్:** www.svvedicuniversity.ac.in

ఎన్‌హెచ్‌పీసీలో
86 ఇంజనీర్లు/ఆఫీసర్లు

'మినీరత్న'గా వెలుగొందుతున్న ఎన్‌హెచ్‌పీసీ 86 ట్రైనీఇంజనీర్లు/ ఆఫీసర్లలకు దరఖాస్తులను కోరుతోంది.

ట్రైనీ ఇంజనీర్: సివిల్ 30, మెకానికల్ 21 ఖాళీలు ఉన్నాయి. కనీసం 60శాతం మార్కులతో సంబంధిత డిసిప్లిన్‌లో ఫుల్‌టైమ్ బీఈ/బీటెక్ లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలి.

ట్రైనీ ఆఫీసర్: పర్సనల్ ఆఫీసర్ 5, లా 8, ఫైనాన్స్ 22 పోస్టులు ఉన్నాయి. పర్సనల్‌కు సంబంధిత సబ్జెక్టులో పీజీ, లా పోస్టుకు న్యాయశాస్త్రంలో డిగ్రీ, ఫైనాన్స్ పోస్టులకు సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణులై ఉండాలి.

- అభ్యర్థి వయస్సు ఈ ఏడాది అక్టోబర్ 1 నాటికి 30 సంవత్సరాలకు లోపు ఉండాలి. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది. పోస్టును బట్టి గేట్/ యూజీసీ నెట్/ క్లాట్ పీజీ రాసి ఉండాలి. వాటిలో సాధించిన మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్టింగ్ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 29తో ఆరంభమై సెప్టెంబర్ 28తో ముగుస్తుంది.

వెబ్‌సైట్: www.nhpcindia.com

BULLETIN BOARD

Educator award

Learning Matters invites applications from educators for Star Educator Awards 2020. Apply by August 24. To know more about the awards and to nominate, log on to www.learningmatters.xyz/stareducatorawards.

BBA course

SP Jain School of Global Management invites applications for Bachelor of Business Administration programme. For more information, log on to www.spjain.org.

Career camp

Coding Ninjas is conducting Career Camp: Ninjas Pro (for final year students and graduates) and Ninjas Scholar (for 1st – 3rd year students). Apply by August 23. For more information, log on to https://careercamp. codingninjas. com/ninjas-scholar .

UG programmes

The Indian Institute of Art and Design in collaboration with Kingston School of Art, London is offering undergraduate programmes in Fashion Design, Fashion Business Management, Communication Design and Interior Architecture and Design. For more information, log on to www.iiad.edu.in

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
సోమవారం
24-8-2020

కాన్సెప్ట్స్ ప్రాక్టీస్

క్యాట్ సక్సెస్ మంత్ర..!

ఉద్యోగ సమాచారం

టీఎంసీ కోల్‌కతాలో ఖాళీలు

కోల్‌కతాలోని టాటా మెడికల్ సెంటర్ (టీఎంసీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్-01, ప్రాజెక్ట్ టెక్నీషియన్-02, జూనియర్ నర్స్-02
» **అర్హత:** పోస్టును అనుసరించి ఏఎన్ఎం, ఇంటర్మీడియెట్, డిప్లొమా(ఫార్మసీ), పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.08.2020
» **వెబ్‌సైట్:** https://tmckolkata.com/tmc

హాల్‌లో డిప్లొమా టెక్నీషియన్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ.. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 15
» **పోస్టుల వివరాలు:** డిప్లొమా టెక్నీషియన్(మెకానికల్-04, ఎలక్ట్రికల్-11)
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్/టెక్నాలజీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020
» **వెబ్‌సైట్:** https://hal-india.co.in

సీఎస్ఐఆర్ -నీరీలో ప్రాజెక్టు అసిస్టెంట్

చెన్నైలోని సీఎస్ఐఆర్-నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(నీరీ).. తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్/ఎంఎస్సీ ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, స్థానిక భాష వచ్చి ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
» **వెబ్‌సైట్:** https://www.csircmc.res.in

ఐజీఐడీ, ఇంఫాల్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఇంఫాల్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోరిసోర్సెస్ అండ్ సస్టెనబుల్ డవలప్‌మెంట్ (ఐబీఎస్‌డీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు సైంటిస్ట్-06, రీసెర్చ్ అసోసియేట్-03, ప్రాజెక్టు అసోసియేట్-07.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** nanaocha.ibsd@nic.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 07.09.2020
» **వెబ్‌సైట్:** http://ibsd.gov.in/ibsd/home/index.php

నిన్‌లో టెక్నికల్ అసిస్టెంట్ ఖాళీలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(నిన్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02
» **పోస్టుల వివరాలు:** టెక్నికల్ అసిస్టెంట్
» **అర్హత:** సైన్స్ గ్రాడ్యుయేషన్, డీఎంఎల్‌టీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 30 ఏళ్లు మించకూడదు
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
» **వెబ్‌సైట్:** https://www.nin.res.in

నైపర్, రాయ్‌బరేలీలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన రాయ్‌బరేలీ(ఉత్తర్‌ప్రదేశ్)లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైపర్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
» **పోస్టుల వివరాలు:** టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు (అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు)
» **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఎమ్మెస్సీ/ఎంఫార్మసీ/ఎంవీఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 24.08.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 24.09.2020
» **వెబ్‌సైట్:** http://niperraebareli.edu.in

- ఐఐఎంల్లో ప్రవేశాలకు తొలి మెట్టు 'క్యాట్'
- క్యాట్ 2020 నోటిఫికేషన్ విడుదల
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 16.09.2020

దేశవ్యాప్తంగా ఉన్న 20 ఐఐఎంల్లో పీజీ, పీహెచ్‌డీ/ఫెలోప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలకు వీలు కల్పించే పరీక్ష.. క్యాట్. ఇది క్లిష్టమైన ఎంట్రన్స్ టెస్ట్‌లలో ఒకటిగా పేరొందిన పరీక్ష. కారణం.. ఈ పరీక్ష విధానం.. అడిగే ప్రశ్నలే శైలే!

ఆన్‌లైన్ విధానం

కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)ను ఆన్‌లైన్ విధానంలో మూడు సెక్షన్లలో నిర్వహిస్తారు. అవి..

- వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్- 34 ప్రశ్నలు
- డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్-32 ప్రశ్నలు
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్-32 ప్రశ్నలు
- మొత్తం ప్రశ్నల సంఖ్య- 100
- ప్రతి సెక్షన్‌కు గంట చొప్పున మొత్తం మూడు గంటల వ్యవధిలో పరీక్ష ఉంటుంది.

ఎంసీక్యూ, నాన్-ఎంసీక్యూస్

క్యాట్-2020లో ఆబ్జెక్టివ్ విధానంలో బహుళైచ్ఛిక ప్రశ్నల తోపాటు, నాన్-ఎంసీక్యూలను కూడా అడగాలని నిర్ణయించారు. ఎంసీక్యూలకు నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. నాన్-ఎంసీక్యూ ప్రశ్నల విషయంలో మాత్రం నెగెటివ్ మార్కుల విధానం లేదు.

విభాగాల వారీగా

ఐఐఎంలు క్యాట్ స్కోర్ ఆధారంగా తదుపరి దశ ప్రవేశ ప్రక్రియ నిర్వహిస్తాయి. అందుకోసం ప్రతి సెక్షన్‌లోనూ నిర్ణీత కటాఫ్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. కాబట్టి పరీక్షలో ప్రతి విభాగంలోనూ మంచి పర్సంటైల్ సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు ప్రతి సెక్షన్‌లోనూ 70 నుంచి 90 పర్సంటైల్.. మొత్తం మూడు సెక్షన్లు కలిపి 85కు పైగా పర్సంటైల్ సాధించేందుకు ప్రయత్నించడం ద్వారా మలి దశకు మార్గం సుగమం చేసుకోవచ్చు.

వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్

ఇది అభ్యర్థుల ఇంగ్లిష్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ నాలెడ్జ్‌ను పరీక్షించే విభాగం. ఇందులో రాణించాలంటే.. యాంటానిమ్స్, సినానిమ్స్, బేసిక్ గ్రామర్‌పై పట్టు సాధించాలి. అదే విధంగా ఫ్యాక్ట్స్, ఇన్ఫరెన్సెస్, జంబుల్డ్ పారాగ్రాఫ్స్‌లను ప్రాక్టీస్ చేయడం మేలు చేస్తుంది. రీడింగ్ కాంప్రహెన్షన్‌కు సంబంధించి ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలు అడుగుతారు. ఇందులో మంచి మార్కులు సాధించాలంటే.. అసెంప్షన్స్, స్టేట్‌మెంట్స్‌పై పట్టు సాధించాలి.

డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్

ఈ విభాగంలో అభ్యర్థుల్లోని తార్కిక విశ్లేషణ నైపుణ్యాన్ని పరిశీలించే విధంగా ప్రశ్నలు ఉంటాయి. ఇందులో మెరుగైన స్కోర్ సాధించాలంటే.. టేబుల్స్, గ్రాఫ్స్, చార్ట్స్ ఆధారిత ప్రాబ్లమ్స్‌ను ప్రాక్టీస్ చేయాలి. లాజికల్ రీజనింగ్ విషయంలో.. క్యూబ్స్, క్లాక్స్, నంబర్ సిరీస్, లెటర్ సిరీస్, సీటింగ్ అరేంజ్‌మెంట్ వంటి అంశాలను బాగా ప్రాక్టీస్ చేయాలి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

ఇది పూర్తిగా అభ్యర్థుల్లోని మ్యాథమెటికల్, అర్థమెటికల్ స్కిల్స్‌ను పరీక్షించే విధంగా ఉంటుంది. ఇందులో అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలంటే.. అర్థమెటిక్‌కు సంబంధించిన పర్సంటేజెస్, రేషియోస్, డిస్టెన్స్ అండ్ టైం వంటి అంశాలపై పట్టు సాధించాలి. మ్యాథమెటిక్స్‌కు సంబంధించి అల్‌జీబ్రా, మోడ్రన్ మ్యాథ్స్, జామెట్రీలపై అవగాహన పెంచుకోవాలి.

కాన్సెప్ట్స్, ప్రాక్టీస్

క్యాట్‌లో మెరుగైన స్కోర్, పర్సంటైల్ సాధించేందుకు ప్రతి సెక్షన్ కీలకమే. కాబట్టి అభ్యర్థులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ముందుగా సిలబస్‌ను పరిశీలించి.. వాటికి సంబంధించిన కాన్సెప్ట్‌లపై అవగాహన ఏర్పరచుకోవాలి. ఆ తర్వాత ప్రామాణిక మెటీరియల్ ఆధారంగా ప్రిపరేషన్ సాగించాలి. దీంతోపాటు ప్రతి టాపిక్ పూర్తయిన తర్వాత ప్రాక్టీస్ చేయడం ఎంతో మేలు చేస్తుంది.

మాక్‌టెస్టులు, మోడల్ టెస్ట్‌లు

క్యాట్ సన్నద్ధతలో అభ్యర్థులు మోడల్ టెస్ట్‌లు, మాక్ టెస్ట్‌లకు హాజరు కావడం మేలు చేస్తుంది. కనీసం ఆరు మాక్ టెస్ట్‌లు రాసేలా ప్లాన్ చేసుకోవాలి. ఆయా మాక్ టెస్ట్‌ల ఫలితాలను విశ్లేషించుకొని..ఇంకా పట్టు సాధించాల్సిన అంశాలను గుర్తించి.. వాటిపై మరింత ఎక్కువ దృష్టి సారించాలి.

మలిదశ కీలకం

ఐఐఎంలు క్యాట్ స్కోర్ ఆధారంగా దరఖాస్తులను పరిశీలించి.. అర్హులైన అభ్యర్థులకు మలి దశలో గ్రూప్ డిస్కషన్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నాయి. వీటికి నిర్దిష్ట వెయిటేజీ కేటాయించే విధానాన్ని అనుసరిస్తున్నాయి. గత ప్రవేశ విధానాలను పరిశీలిస్తే.. క్యాట్ స్కోర్‌కు 50 నుంచి 70శాతం, జీడీ/పీఐలకు 30 నుంచి 50 శాతం మధ్యలో వెయిటేజీ లభిస్తోంది. కాబట్టి అభ్యర్థులు గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ, రిటెన్ ఎబిలిటీ టెస్ట్‌లలో రాణించేందుకు గట్టిగా కృషి చేయాలి.

జీడీ, పీఐలు... ఇలా

ఐఐఎంలు మలి దశలో నిర్వహించే గ్రూప్ డిస్కషన్‌లో భాగంగా అభ్యర్థులను నిర్దిష్ట సంఖ్యలో బృందాలుగా విభజించి.. ఒక్కో బృందానికి ఏదైనా టాపిక్ ఇచ్చి దానిపై మాట్లాడమంటారు. ఒక్కో బృందంలో ఎనిమిది నుంచి పది మంది అభ్యర్థులు ఉంటున్నారు. జీడీ సమయంలోనే కొన్ని ఐఐఎంలు రిటెన్ ఎబిలిటీ టెస్ట్‌ను నిర్వహిస్తున్నాయి. ఏదైనా ఒక అంశాన్ని లేదా అంతకుముందు గ్రూప్ డిస్కషన్‌లో పేర్కొన్న టాపిక్‌పై తమ అభిప్రాయాలను నిర్దిష్ట పద పరిమితితో రాయాలని అడుగుతున్నాయి. ఈ రెండూ పూర్తయిన తర్వాత చివరగా నిర్వహించే ప్రక్రియ..పర్సనల్ ఇంటర్వ్యూ. ఇందులో అభ్యర్థులు మేనేజ్‌మెంట్ విద్యను ఎందుకు అభ్యసించాలనుకుంటున్నారు.. ఐఐఎంలనే ఎంచుకోవడానికి కారణం.. భవిష్యత్తు లక్ష్యాలు, ఆసక్తులు.. తదితర ప్రశ్నలు అడుగుతున్నారు. వీటన్నింటినీ విజయవంతంగా పూర్తిచేసుకొని తుది జాబితాలో నిలిస్తే ఐఐఎంల్లో ప్రవేశం లభిస్తుంది.

20 ఐఐఎంలు.. అయిదు వేల సీట్లు

ప్రస్తుతం క్యాట్-2020 ద్వారా దేశంలోని మొత్తం 20 ఐఐఎంలలో పీజీ స్థాయిలో 4,951 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టిట్యూట్‌ల వారీగా సీట్లు.. » అహ్మదాబాద్-395 » బెంగళూరు-400 » కోల్‌కత-460 » లక్నో-500 » ఇండోర్-450 » నాగ్‌పూర్-130 » ఉదయ్‌పూర్-325 » త్రిచీ-240 » కాశీపూర్-240 » కోజికోడ్-480 » బోధ్‌గయ-120 » రోహతక్-264 » రాంచీ-185 » సిర్మౌర్-120 » అమృత్‌సర్-160 » షిల్లాంగ్-92 » రాయ్‌పూర్-90 » జమ్ము-90 » సంబల్‌పూర్-90 » విశాఖపట్నం-120.

ఎంబీఏ స్పెషల్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లు. ఇవి దేశంలోని ప్రతిష్టాత్మక బీస్కూల్స్!! వీటిల్లో మేనేజ్‌మెంట్ పీజీ పూర్తి చేసుకుంటే.. కార్పొరేట్ కంపెనీలు ఎర్రతివాచీ పరుస్తాయి! ప్రారంభ వేతనం రూ.లక్షల్లోనే ఉంటుంది! అలాంటి ఐఐఎంల్లో ప్రవేశానికి.. తొలి మెట్టు.. కామన్ అడ్మిషన్ టెస్ట్.. సంక్షిప్తంగా క్యాట్! సంప్రదాయ డిగ్రీల నుంచి ప్రొఫెషనల్ కోర్సుల వరకు.. బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ.. క్యాట్‌కు అర్హులే. ఇందులో సాధించిన పర్సంటైల్ ఆధారంగా.. ఐఐఎంలు తదుపరి ఎంపిక ప్రక్రియ చేపట్టి ప్రవేశాలు ఖరారు చేస్తాయి. తాజాగా క్యాట్-2020 నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో. .క్యాట్ విధి విధానాలు, ఐఐఎంల ప్రవేశ ప్రక్రియ, విజయానికి మార్గాలను తెలుసుకుందాం...

క్యాట్-2020 ముఖ్య సమాచారం

- **అర్హత:** 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత (ఎస్సీ,ఎస్టీ,పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 45 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత).
- బ్యాచిలర్ డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** సెప్టెంబర్ 16, 2020
- **అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ నడుపాయం:** అక్టోబర్ 28-నవంబర్ 29
- **క్యాట్ 2020 పరీక్ష తేదీ:** నవంబర్ 29, 2020 (రెండు సెషన్లలో జరుగుతుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన సెషన్‌కు మాత్రమే హాజరు కావాలి.)
- **ఫలితాల వెల్లడి:** జనవరి 2021 చివరి వారం
- **వెబ్‌సైట్:** www.iimcat.ac.in

పర్సంటైల్ నిర్ధారణకు పకడ్బందీ విధానం

"క్యాట్‌ను రెండు సెషన్లలో నిర్వహిస్తున్న నేపథ్యంలో.. సులభంగా ప్రశ్నలు వచ్చిన సెషన్ అభ్యర్థులు మంచి పర్సంటైల్ సాధిస్తారనే అభిప్రాయాల్లో వాస్తవం లేదు. స్కోర్ నార్మలైజేషన్ విధానాన్ని అనుసరిస్తున్నాం. దీనివల్ల ఒకవేళ ఒక సెషన్‌లో ప్రశ్నలు సులభంగా వచ్చినా.. ఈ నార్మలైజేషన్ విధానం వల్ల రెండు సెషన్ల అభ్యర్థులకూ పర్సంటైల్ విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లిష్‌పై అవగాహన ఉన్న వారెవరైనా క్యాట్‌లో మెరుగైన ప్రతిభ చూపే అవకాశం ఉంది.

– ప్రొఫెసర్ హర్షాల్ లావలేకర్,
క్యాట్-2020 కన్వీనర్

నీట్‌గా విజయం!

వైద్య విద్యలో చేరాలనుకునే విద్యార్థులు నీట్(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్)లో ఉత్తమ ర్యాంక్ సాధించాలన్న పట్టుదలతో ఉంటారు. కోవిడ్ మూలంగా నీట్ వాయిదా పడటంతో.. విద్యార్థులు తొలుత కొంత ఆందోళన చెందారు. ఇప్పుడు సెప్టెంబర్ 13న పరీక్ష నిర్వహించాలని నిర్ణయించడం.. ఈ షెడ్యూల్ వాయిదా వేయడం కుదరదని సుప్రీంకోర్టు చెప్పడంతో ముందుగా నిర్ణయించిన తేదీనే నీట్-2020 జరుగనుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర వైద్య విద్య కోర్సుల్లో సీటు సాధించాలంటే.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ 20 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉత్తమ స్కోర్ సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

స్మార్ట్ స్టడీ

నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు హాజరవుతుంటారు. పోటీ అధికం. గతంలో అనుకున్న షెడ్యూల్ ప్రకారం పరీక్ష జరుగుతుందని ఊహించిన విద్యార్థులు.. అందుకు తగ్గట్టుగా సిలబస్ పూర్తిచేశారు. కొవిడ్ కారణంగా పరీక్ష వాయిదా పడటంతో కొంత డీలా పడినా.. మళ్లీ రెట్టించిన ఉత్సాహంతో ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఇప్పుడున్న సమయంలో సిలబస్ అంతా పూర్తిచేయడం సాధ్యం కాదు. కాబట్టి గరిష్ట వెయిటేజీ అంటే ఎక్కువ మార్కులు సాధించి పెట్టే చాప్టర్స్‌ను గుర్తించి.. వాటిపై తదేక దృష్టిపెట్టాలి. మొదట ముఖ్యమైన అంశాల రివిజన్ ప్రారంభించాలి. దాంతోపాటే పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయడం మంచిది. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన విషయాలు, గతంలో అధిక స్కోర్స్‌కు ఉపయోగపడిన పుస్తకాల నుంచి సినాప్సిస్ రాసుకున్న నోట్స్‌ను మళ్లీ మళ్లీ చదవాలి.

పునశ్చరణ

ప్రస్తుతం పరీక్షకు అందుబాటులో ఉన్న సమయం సుమారు ఇరవై రోజులు. ఈ సమయంలో సిలబస్ ప్రకారం-ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ(జువాలజీ, బోటనీ) పరంగా రోజువారీ ప్రిపరేషన్ ప్రణాళిక రూపొందించుకోవాలి. సబ్జెక్టుల వారీగా కేటాయించుకొని.. రివిజన్(పునశ్చరణ) చేసేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే ముఖ్యమైన ఫార్ములాలను రోజుకు ఒకసారైనా చదవాలి. అవి మీకు వచ్చినవే అయినా సరే మరోసారి చూడాలి. ఇప్పుడు కొత్త అంశాల జోలికి వెళ్లడం వల్ల గందరగోళానికి గురయ్యే ఆస్కారముంది.

సొంత నోట్స్

ప్రస్తుతం ఉన్న సమయం చాలా తక్కువ. ఇప్పుడు మీరు ఎంత సిలబస్ పూర్తిచేశారు అనేదాని కంటే.. ఎంత గుర్తుంచుకున్నారు అనే దానిపైనే మీ స్కోర్ ఆధారపడుతుంది. అందువల్ల ఇప్పటికే చదివిన నోట్స్‌ను ప్రతిరోజూ చదవాలి. సిలబస్ ప్రకారం మీరు రాసుకున్న నోట్స్‌లోని ముఖ్యమైన పాయింట్స్‌ను చూడగానే.. మొత్తం చాప్టర్, దానికి సంబంధించిన అంశాలు సులభంగా గుర్తుకురావాలి. ఈ సమయంలో విస్తృతంగా చదవడం కాకుండా.. ఇప్పటికే చదివిన అంశాలను గుర్తుచేసుకోవడమే ఉత్తమం అనేది నిపుణుల సలహా.

మాక్ టెస్టులు

నీట్ అభ్యర్థులు అందుబాటులో ఉన్న ఈ కొద్ది సమయంలో.. ప్రిపరేషన్ కోసం రోజుకు కనీసం 10 నుంచి 12 గంటలు సమయం కేటాయించాలి. దీనికి మాక్ టెస్టులు అదనం. వాస్తవ పరీక్ష ఎలా జరుగుతుందో అలాగే టైమ్ పెట్టుకుని మాక్ టెస్టులు ప్రతిరోజు రాయాలి. దీనివల్ల పరీక్ష హాల్‌లో ఎలాంటి ఆందోళన లేకుండా.. ఆయా సబ్జెక్టుల ప్రశ్నలకు సరిగా సమాధానాలు గుర్తించగలరు. మాక్ టెస్టులు రాయడం ద్వారా పరీక్ష భయాన్ని(ఎగ్జామ్ ఫియర్) దూరం చేసుకోవచ్చు. మాక్ టెస్టులు ప్రిపరేషన్ స్థాయిని విశ్లేషించుకునేందుకు ఎంతగానో దోహదపడతాయి. దాంతోపాటు గత ఐదేళ్ల పాత ప్రశ్న పత్రాలను అధ్యయనం చేయాలి. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే.. అతి ముఖ్యమైన అంశం టైమ్ మేనేజ్‌మెంట్. కాబట్టి ప్రిపరేషన్ పరంగా,రివిజన్ కోసం,మాక్ టెస్టుల విషయంలో టైమ్ మేనేజ్‌మెంట్‌ను తప్పనిసరిగా పాటించాలి.

ఒత్తిడిని దరిచేరనివ్వొద్దు

పరీక్ష తేదీ గుర్తుకు రాగానే చాలామంది విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. ఇతరులు తమ కంటే బాగా చదివి ఉంటారని.. తాము పోటీలో వెనుకబడిపోతామని భావించి ఆందోళన చెందుతుంటారు. ప్రతి విద్యార్థి మీలాంటి వారేనని మరిచిపోవద్దు. మీరు చదివినట్టుగానే ఇతర విద్యార్థులు చదువుతారు. ఒత్తిడికి గురైతే ఆనారోగ్యం పాలై.. అసలు పరీక్ష రాసే అవకాశం కూడా కోల్పోయే ప్రమాదముంది. కాబట్టి పౌష్టికాహారం తీసుకుంటూ కనీసం 6 లేదా 7 గంటలు నిద్రకు తప్పనిసరిగా కేటాయించాలి.

మెడికల్ స్పెషల్

- » సెప్టెంబర్ 13న నీట్ 2020 పరీక్ష
- » సొంత నోట్స్ చదవడమే ఉత్తమం
- » సిలబస్ ప్రకారం రోజువారీ టైమ్ టేబుల్
- » ప్రతిరోజు మాక్ టెస్టుల ప్రాక్టీస్‌తో మేలు

నీట్ 2020- ముఖ్య సమాచారం

- **నీట్ యూజీ అంటే:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(అండర్ గ్రాడ్యుయేట్)
- **నిర్వహణ సంస్థ:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)
- **నీట్ ద్వారా ప్రవేశం కల్పించే కోర్సులు:** ఎంబీబీఎస్/బీడీఎస్, బీఏఎంఎస్/బీఎస్ఎంఎస్ /బీయూఎంఎస్/బీహెచ్ఎంఎస్ తదితర వైద్య విద్య సంబంధ కోర్సులు.
- **నీట్ 2020 పరీక్ష తేది:** 13.09.2020
- **పరీక్ష సమయం:** మూడు గంటలు(మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు)
- **పరీక్ష విధానం:**పెన్ పేపర్ విధానంలో పరీక్ష జరుగుతుంది.
- **మొత్తం ప్రశ్నల సంఖ్య:** 180(ఫిజిక్స్-45 ప్రశ్నలు,కెమిస్ట్రీ-45 ప్రశ్నలు,బయాలజీ (బాటనీ, జువాలజీ) 90 ప్రశ్నలు)
- **మొత్తం మార్కులు:** 720
- **మార్కుల విధానం:** సరైన సమాధానానికి 4 మార్కులు కేటాయిస్తారు. తప్పు సమాధానానికి ఒక మార్కు కోత ఉంటుంది. అటెంప్ట్ చేయని ప్రశ్నకు జీరో మార్కులు.
- **వెబ్‌సైట:** https://ntaneet.nic.in/ntaneet/welcome.aspx

సక్సెస్ టిప్స్

- ఎంబీబీఎస్ సీటు పొందలంటే.. విద్యార్థి 550 నుంచి 650 మార్కులు లక్ష్యంగా పెట్టుకోవాలి.
- ఎగ్జామ్ హాల్‌లో ప్రశ్న పత్రం ఇచ్చాక.. మొదట కొన్ని నిమిషాలపాటు ఇచ్చిన ప్రశ్నలను చదివి అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.
- ప్రశ్నను పూర్తిగా చదివి అర్థం చేసుకున్న తర్వాత మాత్రమే సమాధానాలు గుర్తించాలి.
- తొలుత బాగా తెలిసిన విభాగం నుంచి సమాధానాలు గుర్తించడం మొదలు పెడితే.. ఒత్తిడి, ఆందోళన తగ్గి.. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- పరీక్షకు కేటాయించిన మూడుగంటల్లో.. మొదటి గంటలో బాగా తెలిసినవి లేదా సులభమైన ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. రెండో రౌండ్ లేదా రెండో గంటలో కాస్త కష్టమనిపించే ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. చివరి గంటలో బాగా క్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు రాసేందుకు ప్రయత్నించాలి.
- నెగిటివ్ మార్కుల విధానం ఉన్నందున తెలియని ప్రశ్నలను వదిలివేయడమే మేలు.
- ఏ ప్రశ్నకూ 2 నిమిషాల కంటే ఎక్కువ సమయం కేటాయించవద్దు.
- సాధ్యమైనంత ఎక్కువ ప్రశ్నలకు ఖచ్చితత్వంతో సమాధానాలు గుర్తించడం ద్వారా మంచి స్కోర్ సాధించొచ్చు.
- పరీక్షకు కనీసం రెండురోజుల ముందు వరకు మీ ప్రిపరేషన్ స్థాయిని తెలుసుకునేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీస్(ఎన్‌టీఏ) అందుబాటులో ఉంచిన ఉచిత మాక్ ఎగ్జామ్స్ రాయడం మంచిది.

అధిక వెయిటేజీ చాప్టర్స్‌కు ప్రాధాన్యం

"ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నీట్,జేఈఈ నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. విద్యార్థులు మరో ఆలోచన పెట్టుకోవద్దు. ప్రస్తుత సమయంలో రివిజన్‌లో భాగంగా అధిక వెయిటేజ్ అంశాలను మరోసారి చదవాలి. ముఖ్యంగా బయో ప్లాంట్, హ్యూమన్ ఫిజియాలజీ, రీ ప్రొడక్షన్(పునరుత్పత్తి), లివింగ్ వరల్డ్ (జీవన ప్రపంచం)తోపాటు ఫిజిక్స్‌లో మెకానిక్స్, హీట్ అండ్ కేటీజీ, కెమ్-ఆర్గానిక్ వంటి కీలక అంశాలను పునశ్చరణ చేయాలి. కోవిడ్ పరిస్థితుల్లో నీట్ పరీక్ష జరుగుతోంది. కాబట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థి పరీక్షకు వెళ్లేటప్పుడు వెంట తల్లిదండ్రులు/ సంరక్షకులు ఎవరో ఒకరు తోడుండటం మంచిది. విద్యార్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న అన్ని సూచనలను పూర్తిగా చదివి, దాని ప్రకారం నడుమకోవాలి. చివరి నిమిషంలో ఒత్తిడికి గురికాకుండా ఉండాలి.

– యశస్వి సంతోష్, స్పార్క్ అకాడమీ డైరెక్టర్

ఉద్యోగాలు

ఆచార్య రంగా యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఉద్యోగాలు: కంప్యూటర్ ఆపరేటర్, యంగ్ ప్రొఫెషనల్, సీనియర్ రీసెర్చ్ ఫెలో.
- అర్హత: కంప్యూటర్ ఆపరేటర్‌కు డిగ్రీతో పాటు పీజీడీసీఏ ఉండాలి. సర్వర్, డేటా బేస్ మేనేజ్‌మెంట్‌లో పరిజ్ఞానం, కనీసం మూడేళ్ల అనుభవం తప్పనిసరి. యంగ్ ప్రొఫెషనల్‌కు డిగ్రీ (లైఫ్ సైన్స్ / అగ్రికల్చర్) లేదా డిప్లొమా (అగ్రికల్చర్) ఉండాలి. సీనియర్ రీసెర్చ్ ఫెలోకు పీజీ (అగ్రికల్చర్ / ఎంటమాలజీ) / ఎంటమాలజీ స్పెషలైజేషన్‌తో ఎంఎస్సీ (జువాలజీ / లైఫ్ సైన్సెస్) చేసుండాలి.
- వయసు: సీనియర్ రీసెర్చ్ ఫెలోకి పురుషులకు 35 ఏళ్లు, మహిళలకు 40 ఏళ్లు; మిగిలిన ఉద్యోగాలకి పురుషులకు 40 ఏళ్లు, మహిళలకు 45 ఏళ్లు మించకూడదు.
- వేతనం: ఆపరేటర్‌కు రూ.20,000; యంగ్ ప్రొఫెషనల్‌కు రూ.15,000; సీనియర్ రీసెర్చ్ ఫెలోకు రూ.31,000, హెచ్ఆర్‌ఏ
- ఇంటర్వ్యూ తేదీ: కంప్యూటర్ ఆపరేటర్‌కు ఆగస్టు 27; యంగ్ ప్రొఫెషనల్, సీనియర్ రీసెర్చ్ ఫెలోలకు ఆగస్టు 31.
- వేదిక: రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్, లాం ఫాం, గుంటూరు - 34.
- వెబ్‌సైట్: www.angrau.ac.in

కృషి విజ్ఞాన కేంద్రంలో ఖాళీలు

ఆచార్య రంగా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని కర్నూలు జిల్లా బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్లు (హార్టీకల్చర్, క్రాప్ ప్రొటెక్షన్), ప్రోగ్రామ్ అసిస్టెంట్
- అర్హత: రీసెర్చ్ అసోసియేట్లకు సంబంధిత విభాగాల్లో ఎంఎస్సీ లేదా పీహెచ్‌డీ ఉండాలి. ప్రోగ్రామ్ అసిస్టెంట్‌కు బీఎస్సీ (అగ్రికల్చర్) అవసరం. అన్ని పోస్టులకు కంప్యూటర్ పరిజ్ఞానం, తెలుగు భాషా ప్రావీణ్యం తప్పనిసరి.
- వయసు: పురుషులకు 40 ఏళ్లు, మహిళలకు 45 ఏళ్లు మించకూడదు.
- ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 28
- వేదిక: కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి - 518360, కర్నూలు జిల్లా.
- వెబ్‌సైట్: www.angrau.ac.in

సాయుధ బలగాల్లోకి స్వాగతం

ఖాళీల వివరాలు

మొత్తం 209 ఖాళీలను ప్రకటించారు. సాయుధ బలగాలవారీ ఖాళీలు ఇలా ఉన్నాయి.

- బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) - 78
- సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ - 13
- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) - 69
- ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) - 27
- సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) - 22

అర్హతలు

- డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. చివరి సంవత్సర పరీక్షలు రాసినవారు కూడా దరఖాస్తు చేయవచ్చు.
- ఎన్‌సీసీ సర్టిఫికెట్లు ఉన్నవారికి ఇంటర్వ్యూ, పర్సనాలిటీ టెస్టుల్లో ప్రాధాన్యమిస్తారు.
- పురుషులు 165 సెం.మీ ఎత్తు, 81 సెం.మీ ఛాతి, 50 కిలోల బరువు ఉండాలి.
- మహిళలు 157 సెం.మీ ఎత్తు, 46 కిలోల బరువు ఉండాలి.
- **వయసు:** ఆగస్టు 1 నాటికి 20 - 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్ల సడలింపు వర్తిస్తుంది.

రాత పరీక్ష విధానం

- రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపరు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో పేపరు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది.
- మొదటి పేపరులో జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి మొత్తం 250 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 250. ప్రశ్నలను ఇంగ్లీషు, హిందీ మాధ్యమాల్లో ఇస్తారు. రుణాత్మక మార్కులు ఉన్నాయి. ఇందులో నిర్ణీత అర్హత మార్కులు సాధిస్తేనే రెండో పేపరును పరిగణనలోకి తీసుకుంటారు.
- రెండో పేపరులో జనరల్ స్టడీస్, ఎస్సే అండ్ కాంప్రహెన్షన్‌కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. ఎస్సే రాయడానికి హిందీ లేదా ఇంగ్లీషు మాధ్యమాన్ని ఎంచుకోవచ్చు. ప్రెసిస్ రైటింగ్, కాంప్రహెన్షన్, లాంగ్వేజ్ స్కిల్స్ తదితర ప్రశ్నలకు ఇంగ్లీషులోనే సమాధానాలు రాయాలి.

ఇంటర్వ్యూ / పర్సనాలిటీ టెస్ట్

- వైద్య పరీక్షల్లో ఫిట్‌గా ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ / పర్సనాలిటీ టెస్టు నిర్వహిస్తారు. దీనికి 150 మార్కులు కేటాయించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను ప్రకటించి పోస్టింగు ఖరారు చేస్తారు.

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్

- వంద మీటర్ల పరుగు: పురుషులు 16, మహిళలు 18 సెకన్లలో పూర్తిచేయాలి.
- 800 మీటర్ల పరుగు: పురుషులు 3 నిమిషాల 45 సెకన్లు, మహిళలు 4 నిమిషాల 45 సెకన్లలో పూర్తిచేయాలి.

- పురుషులు షాట్‌పుట్‌లో 7.26 కిలోల మెటల్ బాల్‌ను 4.5 మీటర్ల దూరానికి విసరాలి. మహిళలకు ఈ అంశాన్ని మినహాయించారు.
- లాంగ్‌జంప్: పురుషులు 3.5 మీటర్ల జంప్‌ను, మహిళలు 3 మీటర్ల జంప్‌ను మూడు ఛాన్సుల్లో పూర్తిచేయాలి.

దిక్సూచి

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) 'సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (ఏసీ) ఎగ్జామినేషన్ 2020 ప్రకటన విడుదల చేసింది. దీని ద్వారా కేంద్ర సాయుధ బలగాల్లో అసిస్టెంట్ కమాండెంట్ల నియామకాలు చేపడతారు. మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.



ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.200 (ఎస్సీ, ఎస్టీ, మహిళలు ఫీజు చెల్లించనవసరం లేదు.)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
- రాత పరీక్ష తేదీ: డిసెంబరు 20
- పరీక్ష కేంద్రాలు: తిరుపతి, విశాఖపట్నం
- వెబ్‌సైట్: upsconline.nic.in

• స్పెషల్ డిఫెన్స్‌లో

534 కొలువులు

స్పెషల్ డిఫెన్స్ పర్సనల్ ఫోరం వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం 534 పోస్టులు ఉన్నాయి. త్రివిధ దళాలు, పారామిలటరీ ఫోర్సెస్ సంక్షేమం కోసం ఈ సంస్థ ప్రత్యేకంగా పనిచేస్తోంది. రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, ఫిజికల్ టెస్టుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఇంటెలిజెన్స్ ఆఫీసర్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్, గ్రాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, క్లర్క్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీల వివరాలు

ఇంటెలిజెన్స్ ఆఫీసర్ 37, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ 35, గ్రాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 49, మెడికల్ ఆఫీసర్ 10, లోయర్ డివిజినల్ క్లర్క్ 58(పీహెచ్ అభ్యర్థులకు 14), సెక్యూరిటీ అసిస్టెంట్(2) 44, బారియర్ గార్డ్ 77, ల్యాబ్ టెక్నీషియన్ 5, ఫైర్‌మన్ 15, ఎలక్ట్రీషియన్ 39, వాల్వ్‌మన్/ప్లంబర్ 21, డ్రైవర్ 35, కుక్ 37, టేబుల్ బాయ్ 35, సఫాయి కర్మచారి 37.

అర్హతలు

- **ఇంటెలిజెన్స్ ఆఫీసర్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్, గ్రాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్:** ఈ పోస్టులకు గ్రాడ్యుయేట్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ఉన్న ఎక్స్ సర్వీస్‌మన్ కూడా అర్హులే. వయసు 18-32 ఏళ్ల మధ్య ఉండాలి.
- **మెడికల్ ఆఫీసర్:** బిఎఎంఎస్/ఎంబిబిఎస్ ఉత్తీర్ణత. వయసు 18-32 ఏళ్ల మధ్య ఉండాలి.
- **క్లర్క్:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానమైన అర్హత ఉన్నవారు అర్హులు. కనీస కంప్యూటర్(మైక్రోసాఫ్ట్ ఆఫీస్) పరిజ్ఞానం ఉండాలి. వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **సెక్యూరిటీ అసిస్టెంట్(2), బారియర్ గార్డ్:** పదో తరగతి ఉత్తీర్ణత లేదా తత్సమాన విద్యార్హత ఉన్నవారు అర్హులు. దీనితో పాటు 165 సెం.మీ ఎత్తు, 79 సెం.మీ ఛాతి, గాలి పీల్చినప్పుడు 84 సెం.మీ వ్యాకోచించాలి. వయసు 18-32 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ల్యాబ్ టెక్నీషియన్:** సైన్స్ గ్రూప్‌లో 10+2 ఉత్తీర్ణతతో పాటు ఏడాది డిప్లొమా ఇన్ ల్యాబరేటరీ లేదా ఎంఎల్‌టీ. ఎంఎల్‌టీలో గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. వయసు 18-28 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఫైర్‌మన్:** 10+2 ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలో బేసిక్ ట్రైనింగ్ కోర్సు. దీనితో పాటు 165 సెం.మీ ఎత్తు, 80 సెం.మీ ఛాతి, గాలి పీల్చినప్పుడు 85 సెం.మీ వ్యాకోచించుకోవాలి. బరువు 52 కేజీలు. వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎలక్ట్రీషియన్, వాల్వ్‌మెన్/ప్లంబర్:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఐటీఐ. వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **డ్రైవర్:** పదో తరగతి ఉత్తీర్ణతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ మెలకువలు తెలిసి ఉండాలి. వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **కుక్, టేబుల్ బాయ్, సఫాయివాలా:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత. కుక్ వయసు 18-30 ఏళ్ల మధ్య, టేబుల్ బాయి వయసు 18-28, సఫాయివాలా వయసు 18-27(ఓబీసీ 18-30, ఎస్సీ/ఎస్టీ 18-35) మధ్య ఉండాలి.

సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:
సెప్టెంబరు 25

దరఖాస్తు ఫీజు: రూ.500, ఎస్సీ/ఎస్టీలకు రూ.300, ఓబీసీ, ఎక్స్‌సర్వీస్‌మన్‌కు రూ.400, మహిళలకు రూ.200. దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

నోట్: రాతపరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కనుక అభ్యర్థి తరచుగా వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలి.

వెబ్‌సైట్: www.specialdefence.com

పూర్తి వివరాలకు ఆగస్టు 15-21 ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ చూడగలరు

ఎంపిక

- ఇంటెలిజెన్స్ ఆఫీసర్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్, గ్రాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(2), మెడికల్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- లోయర్ డివిజినల్ క్లర్క్ పోస్టుకు రాతపరీక్ష, కంప్యూటర్‌పై టైపింగ్ టెస్ట్ ఉంటుంది.
- సెక్యూరిటీ అసిస్టెంట్(2), బారియర్ గార్డ్ ఉద్యోగాలకు రాతపరీక్ష, ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తారు.
- ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు రాత పరీక్ష.
- ఫైర్‌మన్, ఎలక్ట్రీషియన్, వాల్వ్‌మన్/ప్లంబర్, డ్రైవర్, కుక్, టేబుల్ బాయ్, సఫాయివాలా ఉద్యోగాలకు రాతపరీక్షతో పాటు, ఫిజికల్/ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు.
- రాతపరీక్ష 90 నిమిషాల్లో 100 మార్కులకు మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. మైనస్ మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికి 1/4 వంతు మార్కు కోత విధిస్తారు.

ఫిజికల్ టెస్టులు

దీన్ని రెండు కేటగిరీలుగా నిర్వహిస్తారు. కేటగిరీ-1లో బారియర్ గార్డ్, ఫైర్‌మన్ పోస్టులు, కేటగిరీ-2లో ఎలక్ట్రీషియన్, వాల్వ్‌మెన్/ప్లంబర్, డ్రైవర్, కుక్, టేబుల్ బాయ్, సఫాయివాలా పోస్టులు వస్తాయి.

కేటగిరీ-1

- పురుష అభ్యర్థులు 100 మీటర్ల పరుగును 14 సెకన్లలో, 800 మీటర్ల పరుగును 2 నిమిషాల 45 సెకన్లలో పూర్తి చేయాలి. మూడు చాన్స్‌ల్లో 1.25 మీటర్ల హైజంప్, 4 మీటర్ల లాంగ్ జంప్ దూకాలి.
- మహిళ అభ్యర్థులు 100 మీటర్ల పరుగును 17 సెకన్లలో, 400 మీటర్ల పరుగును 2 నిమిషాల 15 సెకన్లలో పూర్తి చేయాలి. మూడు చాన్స్‌ల్లో 70 సెం.మీ. హైజంప్, 2 మీ. లాంగ్ జంప్ దూకాలి.
- ఎక్స్ సర్వీస్‌మన్ అభ్యర్థులు 400 మీ. బ్రిస్క్ వాక్‌ను 3 నిమిషాల్లో పూర్తి చేయాలి. 40 సెకన్లలో ఆరుసార్లు చిన్-అప్, 40 కేజీల బరువును 2 నిమిషాల్లో 60 మీటర్ల దూరం మోసుకెళ్లారు.

కేటగిరీ-2

- ఇందులో దివ్యాంగులకు మినహాయింపు ఇచ్చారు.
- పురుష అభ్యర్థులు 3 నిమిషాల్లో 800 మీ. పరుగు, నిమిషం వ్యవధిలో ఎనిమిది సార్లు చిన్ అప్, రెండు చాన్స్‌ల్లో 11 అడుగుల లాంగ్ జంప్, 2 నిమిషాల్లో 40 కేజీల బరువును 100 మీ. దూరం మోసుకెళ్లాలి.
- మహిళ అభ్యర్థులు 2 నిమిషాల్లో 400 మీ. పరుగు, కిందకు దించకుండా 30 కేజీల బరువును 25 మీ. దూరం మోసుకెళ్లాలి.
- ఎక్స్ సర్వీస్‌మన్ 400 మీ. బ్రిస్క్ వాక్‌ను 3 నిమిషాల్లో పూర్తి చేయాలి. 40 సెకన్లలో ఆరు సార్లు చిన్-అప్, 40 కేజీల బరువును 2 నిమిషాల్లో 60 మీటర్ల దూరం మోసుకెళ్లారు.
- సఫాయివాలా పోస్టుకు దరఖాస్తు చేసుకున్న వారు వీటితో పాటు 5 నిమిషాల్లో డ్రైనేజీ, రోడ్డు, నల్లాలను శుభ్రం చేయాల్సి ఉంటుంది.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

మంగళవారం
25-8-2020

బ్యాంక్ జాబ్స్

పీవోకు మార్గం

బ్యాంకు కొలువులే లక్ష్యంగా ప్రిపేరవుతున్న వారి కోసం మరో నోటిఫికేషన్ వెలువడింది. తాజాగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) 1167 ప్రొబేషనరీ ఆఫీసర్ /మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీని ప్రకటించింది. ఈ నేపథ్యంలో.. ఐబీపీఎస్ పీవో పోస్టుల వివరాలు, అర్హతలు, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, సిలబస్ గురించిన సమాచారం...

» 1167 పీవో/మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి ఐబీపీఎస్ నోటిఫికేషన్
» ఏదైనా డిగ్రీతో దరఖాస్తు చేసుకోవచ్చు

మొత్తం పోస్టుల సంఖ్య

1167(బ్యాంక్ ఆఫ్ ఇండియా-734; పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్-83; యూకో బ్యాంక్- 350)

- **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 2020, ఆగస్టు 1 నాటికి 20-30 ఏళ్ల ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు వయోసడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం

ప్రిలిమినరీ(100 మార్కులు), మెయిన్(225 మార్కులు), ఇంటర్వ్యూ(100 మార్కులు) ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మెయిన్‌లో సాధించిన మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసి.. ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తారు.

ప్రిలిమినరీ

ప్రిలిమినరీ పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి. ఇంగ్లిష్ లాంగ్వేజ్‌పై 30 మార్కులకు 30 ప్రశ్నలు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ నుంచి 35 మార్కులకు 35 ప్రశ్నలు, రీజనింగ్ ఎబిలిటీపై 35 మార్కులకు 35 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి విభాగాన్నీ 20 నిమిషాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

మెయిన్

మెయిన్ పరీక్షలో ఐదు విభాగాలుంటాయి. పరీక్షను మొత్తం 225 మార్కులకు నిర్వహిస్తారు. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ నుంచి 60 మార్కులకు 45 ప్రశ్నలు, జనరల్/ఎకానమీ/బ్యాంకింగ్ అవేర్‌నెస్ నుంచి 40 మార్కులకు 40 ప్రశ్నలు, ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో 40 మార్కులు 35 ప్రశ్నలు, డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్‌పై 60 మార్కులకు 35 ప్రశ్నలు.. అలాగే ఇంగ్లిష్ లాంగ్వేజ్(లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే)కు సంబంధించి 25 మార్కులకు 2 ప్రశ్నలు అడుగుతారు.

ఇంటర్వ్యూ

మెయిన్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇది 100 మార్కులకు ఉంటుంది. ఇందులో జనరల్ అభ్యర్థులు కనీసం 40 శాతం మార్కులు, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు కనీసం 35 శాతం మార్కులు సాధించాలి. మెయిన్, ఇంటర్వ్యూల్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.

సిలబస్ విశ్లేషణ

ఇంగ్లిష్ లాంగ్వేజ్

రీడింగ్ కాంప్రహెన్షన్, సినానిమ్స్, యాంటోనిమ్స్, పారాజంబుల్స్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, క్లోజ్ టెస్టు, స్పాటింగ్ ద ఎర్రర్స్, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ ద సెంటెన్సెస్ తదితర అంశాలు ఉంటాయి.

రీజనింగ్ ఎబిలిటీ

ఇందులో పజిల్ టెస్టు, సర్క్యులర్ అరేంజ్‌మెంట్, లీనియర్ అరేంజ్‌మెంట్, ఇన్‌ఈక్వాలిటీస్, ఇన్‌పుట్-ఔట్‌పుట్, బ్లడ్ రిలేషన్, డైరెక్షన్ సెన్స్, కోడింగ్-డీ కోడింగ్, డేటా సఫిషియన్సీ, ఫిగర్ సిరీస్, ఆల్ఫాన్యూమరిక్ సిరీస్ వంటి అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

డేటా ఇంటర్‌ప్రిటేషన్-టేబుల్,బార్,పైఛార్ట్, నంబర్ సిరీస్, నంబర్ సిస్టమ్, అప్రాక్సిమేషన్, రేషియో అండ్ ప్రపోర్షన్, పర్సంటేజెస్, ప్రాఫిట్ అండ్ లాస్, టైమ్ అండ్ డిస్టెన్స్, టైమ్ అండ్ వర్క్, యావరేజెస్, మెన్సురేషన్, ఎస్ఐ అండ్ సీఐ, పెర్ముటేషన్ అండ్ కాంబినేషన్, ప్రాబబిలిటీ, ఇన్ ఈక్వాలిటీస్ తదితర అంశాలపై ప్రశ్నలు ఎదురవుతాయి.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు

హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు, ఫీజు చెల్లింపునకు చివరి తేదీ:** 26.08.2020
- **ఫీజు:** రూ.850, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ విద్యార్థులకు రూ.175.
- **ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష:** అక్టోబరు 3,10,11 తేదీల్లో జరుగుతుంది.
- **ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష:** నవంబరు 28,2020
- **ఇంటర్వ్యూ:** జనవరి/ఫిబ్రవరి, 2021.
- **వెబ్‌సైట్: https://www.ibps.in**

సందేహాలొద్దు

ఏకాగ్రతే ముద్దు!

జేఈఈ మెయిన్-2020

ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, జీఎఫ్‌టీఐల్లో ప్రవేశం పొందేందుకు.., ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించేందుకు.. జేఈఈ మెయిన్‌లో సత్తా చాటడం తప్పనిసరి. సెప్టెంబరు 1 నుంచి 6 వరకు జేఈఈ మెయిన్ జరుగనుంది. ఈ నేపథ్యంలో.. పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులకు ఉపయోగపడే ఎగ్జామ్ డే టిప్స్...

చర్చలు వద్దు

చాలామంది విద్యార్థులు పరీక్ష చివరి నిమిషం వరకు స్నేహితులతో చర్చిస్తుంటారు. ఇది సరి కాదు. పరీక్షకు ముందు రోజు, పరీక్ష రోజున సాధ్యమైనంత తక్కువ మందితో మాట్లాడాలి. స్నేహితులతో ప్రిపరేషన్ గురించి అస్సలు చర్చించరాదు. ఇతరులతో పరీక్షపై చర్చించడం వల్ల ఏకాగ్రతకు భంగం వాటిల్లొచ్చు. అదేవిధంగా కొత్త సందేహాలు సైతం తలెత్తవచ్చు. అదే జరిగితే ఒత్తిడి పెరిగి విజయావకాశాలు సన్నగిల్లుతాయి. పరీక్షలో విజయానికి ఏకాగ్రత చాలా అవసరమని గుర్తించాలి.

అతిగా చదవొద్దు

విద్యార్థులు పరీక్షకు ముందు రోజు అతిగా చదవకూడదు. కేవలం అప్పటివరకు చదివిన అంశాలను మాత్రమే మననం చేసుకోవాలి. యోగా, మెడిటేషన్ వంటివి చేయాలి. సాధ్యమైనంత వరకు ప్రశాంతంగా ఉండాలి. ఇలా చేయడం ద్వారా ఒత్తిడి దూరం అవుతుంది. దీంతో పాటు సులభంగా జీర్ణం అయ్యే ఆహారం తీసుకోవాలి. లైట్ ఆపి నిద్రకు ఉపక్రమించే ముందు ముఖ్యమైన టాపిక్స్, ఈక్వేషన్స్ గురించి ఒకసారి మనసులోనే గుర్తుకు తెచ్చుకోవాలి.

గంట ముందుగానే

పరీక్ష రోజు అలారం పెట్టుకొని త్వరగా నిద్ర లేవాలి. తేలికైన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. నూనె పదార్థాలకు దూరంగా ఉండాలి. రిపోర్టింగ్ సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. అడ్మిట్ కార్డు, ఐడీ ప్రూఫ్, రివిజన్ నోట్స్‌ను వెంట తీసుకెళ్లాలి. పరీక్ష కేంద్రానికి చేరుకునే సమయంలో, పరీక్ష హాల్లోకి ప్రవేశించిన తర్వాత ఫోకస్డ్‌గా వ్యవహరించాలి. ఒత్తిడికి గురవ్వరాదు.

టెక్నికాలిటీస్

పరీక్ష హాల్లోకి ప్రవేశించిన అభ్యర్థులు సాకర్యవంతంగా కూర్చోవాలి. అనంతరం కంప్యూటర్ టెక్నికాలిటీస్‌ను సరిచూసుకోవాలి. కంప్యూటర్ స్క్రీన్‌తోపాటు ఇతరత్రా సాధనాలు సరిగ్గా పనిచేస్తున్నాయా? లేదా?! అని పరిశీలించాలి. కంప్యూటర్, మౌస్ చేతికందగానే స్క్రోల్ చేసి.. ప్రశ్నలన్నీ స్క్రీన్‌పై కనిపిస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. ఆ తర్వాతే సమాధానాలు గుర్తించేందుకు ఉపక్రమించాలి.

ప్రారంభించండిలా

అభ్యర్థులు ఇష్టమైన టాపిక్ లేదా సబ్జెక్టుతో సమాధానాలు ఇవ్వడం ప్రారంభించాలి. ఇలా చేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అనంతరం మధ్యస్థ, ట్రికీ ప్రశ్నలు సాధిస్తే మెరుగైన ఫలితాలుంటాయి. పరీక్షలో ప్రతి మార్కు ర్యాంకును ప్రభావితం చేస్తుంది. కాబట్టి అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తుపెట్టుకొని కంగారు పడకుండా సమాధానాలు గుర్తించాలి.

పోటీ అందరికీ సమానమే

ప్రవేశ పరీక్షల్లో అడిగే ప్రశ్నల్లో 50 శాతం నాలెడ్జ్ ఆధారితంగా ఉంటాయి. మిగిలిన 50 శాతం శాతం ప్రశ్నలు అనలిటికల్, మెమొరీ బేస్డ్‌గా ఉంటాయి. పరీక్షలో పోటీ అందరికీ సమానంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు ఎగ్జామ్‌ను క్రాక్ చేయగలనా? లేదా అనే సందేహాల్ని పక్కన పెట్టాలి. ప్రశ్నపత్రం సులభంగా ఉందా? కఠినంగా ఉందా? అనే దానితో సంబంధం లేకుండా.. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే ధ్యేయంగా కదలాలి. ఈ దిశగా జేఈఈ సిలబస్‌పై అవగాహన, విశ్లేషణ సామర్థ్యాలు, పరీక్ష రోజు అవలంభించే వ్యూహం, ఆత్మవిశ్వాసాలు కీలకంగా నిలుస్తాయి.

సెప్టెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకూ పరీక్షలు

స్మార్ట్ గెస్సింగ్

- జవాబులు తెలియని న్యూమరికల్ వ్యాల్యూస్ ఆప్షన్స్‌గా ఉన్న ప్రశ్నల్లో.. గరిష్ఠ, కనిష్ఠ వ్యాల్యూస్‌ను విడిచిపెట్టాలి. ఆరవై శాతం సందర్భాల్లో ఆ రెండు వాల్యూస్ సరైన సమాధానాలుగా ఉండవు. కాబట్టి న్యూమరికల్ వ్యాల్యూస్ ఆప్షన్స్‌గా ఉన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియనప్పుడు ఈ పద్ధతిని అనుసరించడం లాభిస్తుంది.
- అలాగే యూనిట్స్, వ్యాల్యూస్ ఆప్షన్స్‌గా ఉన్న ప్రశ్నల్లో యూనిట్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. యూనిట్, వ్యాల్యూస్ ఆప్షన్లలో కామన్‌గా ఉన్న నంబర్ సరైన సమాధానం అయ్యే అవకాశాలెక్కువగా ఉంటాయి.

పరీక్షకు ముందు రోజు

- మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లోని కీలక ఫార్ములాలను రివిజన్ చేయాలి.
- కొత్త టాపిక్స్‌ను చదవరాదు.
- ఎక్కువ సేపు మేల్కొని ఉండకూడదు.
- రాత్రి 10-10.30 గంటల మధ్య నిద్రకు ఉపక్రమించాలి.
- రాత్రి భోజనం మితంగా తీసుకోవాలి.

పరీక్ష రోజు ఇలా

- సింపుల్ అండ్ లైట్ బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి
- స్నేహితులతో సబ్జెక్టు విషయాలను చర్చించరాదు.
- గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.
- సులభమైన ప్రశ్నలతో పరీక్షను ప్రారంభించాలి.
- ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్ష రాయాలి.

జేఈఈ మెయిన్ 2020 ముఖ్య సమాచారం

- **జేఈఈ మెయిన్‌తో ప్రయోజనం:** నిట్‌లు, ఐఐఐటీలు, జీఎఫ్‌టీఐల్లో ప్రవేశాలతో పాటు ఐఐటీల్లో అడ్మిషన్స్ కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత పరీక్ష.
- **జేఈఈ మెయిన్ 2020 పరీక్ష తేదీలు:** సెప్టెంబర్ 1 నుంచి ఆరో తేదీ వరకు
- **బీఆర్క్/బీప్లానింగ్ కోసం పరీక్ష తేది:** సెప్టెంబర్ 1న
- **బీఈ/బీటెక్ కోసం పరీక్ష తేదీలు:** సెప్టెంబర్ 2వ తేదీ నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు
- **జేఈఈ మెయిన్ పరీక్ష విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్
- **బీఈ/బీటెక్ జేఈఈ మెయిన్‌లో సబ్జెక్టులు:** మ్యాథ్స్(25 ప్రశ్నలు), ఫిజిక్స్(25 ప్రశ్నలు), కెమిస్ట్రీ(25 ప్రశ్నలు).
- **పరీక్ష సమయం:** మూడు గంటలు
- **వెబ్‌సైట్: https://jeemain.nta.nic.in**

సీడీఎస్ఈ 2020

త్రివిధ దళాల్లో తిరుగులేని కెరీర్

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్.. సాయుధ బలగాల్లో కొలువంటే యువతలో ఎనలేని క్రేజ్! త్రివిధ దళాల్లో ఉద్యోగం లభిస్తే.. సమాజంలో గౌరవం, ఉన్నతమైన కెరీర్ సొంతమవుతుందనే ఆలోచన. ఇలాంటి వారికి చక్కటి మార్గంగా నిలుస్తోంది.. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీడీఎస్ఈ)! ఈ పరీక్షలో విజయం సాధించి.. తదుపరి దశ ఎంపిక ప్రక్రియలోనూ ప్రతిభ చూపితే.. త్రివిధ దళాల్లో ఆఫీసర్ హోదాలో పర్మనెంట్ కమిషన్‌తో కెరీర్ ప్రారంభించొచ్చు. ఇటీవల సీడీఎస్ఈ(2)- 2020కి యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో.. సీడీఎస్ఈ పరీక్ష విధానం.. అర్హతలు.. ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

సీడీఎస్ఈ(2)-2020 నోటిఫికేషన్ విడుదల

బ్యాచిలర్ డిగ్రీతోనే సాయుధ బలగాల్లో ఆఫీసర్

ఆకర్షణీయ వేతనాలు, పదోన్నతులకు అవకాశం

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది 25.08.2020

త్రివిధ దళాల్లోని ఆఫీసర్ కేడర్ ఉద్యోగాల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తుంది. బ్యాచిలర్ డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులు అర్హులు. ఏటా రెండుసార్లు సీడీఎస్ఈ(1), సీడీఎస్ఈ(2) పేరుతో నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. తాజాగా సీడీఎస్ఈ(2)-2020కి నోటిఫికేషన్ విడుదలైంది.

మొత్తం 344 ఖాళీల భర్తీ

సీడీఎస్ఈ(2)-2020 ద్వారా త్రివిధ దళాలకు చెందిన మొత్తం అయిదు అకాడమీలలో ఖాళీల భర్తీ చేపట్టనున్నారు. ఆయా అకాడమీలు, ఖాళీల వివరాలు..

- ఇండియన్ మిలటరీ అకాడమీ(డెహ్రాడూన్): 100
- ఇండియన్ నేవల్ అకాడమీ(ఎజిమలా): 26
- ఎయిర్‌ఫోర్స్ అకాడమీ(హైదరాబాద్): 32
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ(చెన్నై)(పురుషులు): 169
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ(చెన్నై)(మహిళలు): 17

శిక్షణ.. ఆ తర్వాత కొలువు

సీడీఎస్ఈ పరీక్ష, ఆ తర్వాత నిర్వహించే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలో విజయం సాధించి.. తుది జాబితాలో నిలిచిన అభ్యర్థులకు వారు ఎంపికైన అకాడమీలలో ముందుగా శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణ కూడా పూర్తి చేసుకుంటే.. సంబంధిత దళంలో ఆఫీసర్ హోదాలో పర్మనెంట్ కమిషన్ లభిస్తుంది.

అకాడమీలు.. అర్హతల వివరాలు

- ఆయా అకాడమీల్లో ప్రవేశానికి సంబంధించి నిర్వహించే సీడీఎస్ఈకి హాజరు కావడానికి... అకాడమీ ఆధారంగా అర్హత నిబంధనలు పేర్కొన్నారు.

ఐఎంఏ, ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ

- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు: మిలటరీ అకాడమీ:** జూలై 2, 1997-జూలై 1, 2002 మధ్య జన్మించిన అవివాహిత పురుష అభ్యర్థులు అర్హులు; **ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ:** జూలై 2, 1996- జూలై 1, 2002 మధ్య జన్మించి ఉండాలి.

నేవల్ అకాడమీ

- **అర్హత:** బీటెక్/బీఈ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** జూలై 2, 1997-జూలై 1, 2002 మధ్య జన్మించిన అవివాహిత పురుష అభ్యర్థులు అర్హులు.

ఎయిర్‌ఫోర్స్ అకాడమీ

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి లేదా ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ.
- **వయసు:** జూలై 2, 1997-జూలై 1, 2002 మధ్య జన్మించి ఉండాలి. డీజీసీఏ జారీచేసిన కమర్షియల్ పైలట్ లైసెన్స్ ఉన్నవారికి రెండేళ్ల సడలింపు ఉంటుంది. నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

మహిళలు- ఆఫీసర్స్ ట్రైనింగ్

- మహిళా అభ్యర్థులు ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీకి మాత్రమే అర్హులు.
- విద్యార్హత చివరి సంవత్సరం విద్యార్థులు కూడా సీడీఎస్ఈకి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులే. ఎలాంటి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉండకూడదు. కోర్సు ప్రారంభానికి ముందు ఉత్తీర్ణత పత్రాలు చూపించాల్సి ఉంటుంది. ఆర్మీ/నేవీ/ఎయిర్‌ఫోర్స్‌కు మొదట ప్రాధాన్యమిచ్చేవారు ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ సమయానికి ప్రొవిజినల్ సర్టిఫికెట్ చూపించాలి.

రాత పరీక్ష విధానం

సీడీఎస్ఈ రాత పరీక్ష కూడా రెండు విధాలుగా ఉంటుంది. ఇండియ మిలటరీ అకాడమీ(ఐఎంఏ), ఇండియన్ నేవల్ అకాడమీ, ఎయిర్‌ఫోర్స్ అకాడమీ అభ్యర్థులకు 300 మార్కులకు; ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ అభ్యర్థులకు 200 మార్కులకు పరీక్ష జరుగుతుంది. ఆబ్జెక్టివ్ తరహాలో జరిగే రాత పరీక్షలో నెగెటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతి తప్పు సమాధానానికి మూడో వంతు మార్కులు కోత విధిస్తారు.

ఐఎంఏ, నేవల్, ఎయిర్‌ఫోర్స్ పరీక్ష విధానం

సబ్జెక్ట్	వ్యవధి	మార్కులు
ఇంగ్లిష్	2 గం.	100
జనరల్ నాలెడ్జ్ ఎలిమెంటరీ	2 గం.	100
మ్యాథమెటిక్స్	2 గం.	100

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ పరీక్ష విధానం

సబ్జెక్ట్	వ్యవధి	మార్కులు
ఇంగ్లిష్	2 గం.	100
జనరల్ నాలెడ్జ్	2 గం.	100

- రాత పరీక్షలో నిర్దేశిత కటాఫ్ మార్కులు పొందిన అభ్యర్థులకు సర్వీస్ సెలక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బీ) ఆధ్వర్యంలో ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. అన్ని అకాడమీల అభ్యర్థులకు ఉమ్మడిగా అయిదు రోజులపాటు జరుగుతుంది. ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి టెస్టులను 6 రోజులపాటు నిర్వహిస్తారు.

ఇంటర్వ్యూకు 300 మార్కులు

- ఇండియన్ మిలిటరీ అకాడమీ, నేవల్ అకాడమీ, ఎయిర్‌ఫోర్స్‌లకు సంబంధించి ఇంటర్వ్యూకు 300 మార్కులు, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ ఇంటర్వ్యూకు 200 మార్కులు కేటాయించారు.
- ఎస్ఎస్‌బీ టెస్టుల్లో వేర్వేరు పరీక్షలు నిర్వహించి.. ఆఫీసర్ ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాలున్న అభ్యర్థులను గుర్తిస్తారు. ఈ టెస్టులో మొదటి రోజు స్క్రీనింగ్ టెస్టు ఉంటుంది. ఇదే స్టేజ్-1 టెస్ట్. ఈ దశలో అర్హత సాధిస్తే స్టేజ్-2కు అనుమతిస్తారు.
- స్టేజ్-1లో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ (ఓఐఆర్) టెస్టులు ఉంటాయి. స్టేజ్-2లో సైకాలజీ టెస్టులు, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్ టాస్కులు, ఇంటర్వ్యూలు, కాన్ఫరెన్స్‌లు జరుగుతాయి. వీటిని నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు.
- ఆ తర్వాత పర్డ్ అసోసియేషన్ టెస్ట్(డబ్ల్యూఏటీ), సిట్యుయేషన్ రియాక్షన్ టెస్ట్ (ఎస్ఆర్‌టీ)ల ద్వారా విద్యార్థుల సమయస్ఫూర్తిని పరీక్షిస్తారు. తుదిగా సెల్ఫ్ డిస్క్రిప్షన్ టెస్ట్(ఎస్‌డీ)లో అభ్యర్థి తన కుటుంబం, స్నేహితులు, కాలేజీ, ఉపాధ్యాయుల గురించి రాయాలి. ఈ టెస్టుల తర్వాత రెండు రోజుల పాటు 9 రకాల గ్రూప్ టాస్కులు ఉంటాయి.
- వీటన్నింటి తర్వాత బోర్డ్ ప్రెసిడెంట్ లేదా సీనియర్ సభ్యుడు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. తర్వాత చివరగా కాన్ఫరెన్స్ ఉంటుంది. ప్యానెల్ ముందు విద్యార్థులు వేర్వేరుగా హాజరవ్వాలి. ఫ్లయింగ్ బ్రాంచ్ వారికి పీపీబీటీ జరుగుతుంది. ఎంపిక చేసిన అభ్యర్థులకు శారీరక, వైద్య పరీక్షలు నిర్వహించి.. రాత పరీక్ష, ఎస్ఎస్‌బీ టెస్టుల్లో ప్రతిభ ఆధారంగా ఫైనల్ మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారు.

యూపీఎస్సీ ఎగ్జామ్స్

సన్నద్ధత ఇలా

సీడీఎస్ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు మంచి స్కోర్ సాధించేందుకు మొదటి నుంచే సిలబస్ అంశాలపై పెట్టి ప్రిపరేషన్ సాగించాలి.

ఇంగ్లిష్

అభ్యర్థుల ఇంగ్లిష్ పరిజ్ఞానాన్ని పరీక్షించడానికి ఉద్దేశించిన విభాగం ఇది. 100 మార్కులకు పరీక్ష జరుగుతుంది. ఇంగ్లిష్‌పై అభ్యర్థి అవగాహనను పరీక్షించేలా ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లిష్‌లో యాంటానిమ్స్, సినానిమ్స్, స్పాటింగ్ ద ఎర్రర్స్, ఆర్డరింగ్ ఆఫ్ సెంటెన్సెస్, సెంటెన్సెస్‌లో పదాల ఆర్డరింగ్, ప్యాసేజ్‌లు, సెంటెన్స్ ఇంప్రూవ్‌మెంట్స్, ఇడియమ్స్, ఫ్రేజెసెస్, క్లోజ్ టెస్టు, ఫిల్‌అప్స్, అనాలజీస్ సెక్షన్ల నుంచి ప్రశ్నలు అడుగుతారు. సెంటెన్స్ ఇంప్రూవ్‌మెంట్, స్పాటింగ్ ద ఎర్రర్స్ విభాగాల్లో మార్కులు సాధించేందుకు గ్రామర్ రూల్స్ తెలుసుకోవాలి. అలాగే ఇడియమ్స్ అండ్ ఫ్రేజెసెస్ కోసం సాధ్యమైనంత ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి.

జనరల్ నాలెడ్జ్

ఈ సెక్షన్‌కు 100 మార్కులు కేటాయించారు. ఇందులో కరెంట్ అఫైర్స్, జాగ్రఫీ, హిస్టరీ, ఇండియన్ పాలిటీ, ఎకానమీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ తదితర అన్ని సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. డిఫెన్స్‌కు సంబంధించిన ప్రధాన కార్యాలయాలు, ప్రాముఖ్యం ఉన్న అంశాలు, అవార్డులు, జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజెస్- అందులో పాల్గొన్న దేశాలు, ఆయా ఉమ్మడి సైనిక విన్యాసాల పేర్లు మొదలైన వాటిని తెలుసుకోవడం మేలు. కరెంట్ అఫైర్స్ నుంచి ఎక్కువగా ప్రశ్నలు అడుగుతున్నారు.

ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్

ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీకి మినహా మిగతా పోస్టులకు మ్యాథమెటిక్స్ విభాగం ఉంటుంది. ఇది 100 మార్కులకు జరుగుతుంది. పదో తరగతి స్థాయిలో ప్రశ్నలు ఉంటాయి. టైమ్ అండ్ డిస్టెన్స్, స్టాటిస్టిక్స్ అండ్ ప్రాబబిలిటీ, వాల్యూమ్ అండ్ సర్ఫేస్ ఏరియా, లీనియర్ అండ్ క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, ట్రిగనామెట్రీ, ఫ్యాక్టరైజేషన్ తదితర చాప్టర్ల నుంచి ప్రశ్నలు అడుగుతారు. పదో తరగతి స్థాయి పుస్తకాలు ఒకటికి నాలుగుసార్లు చదవడం ద్వారా సన్నద్ధత లభిస్తుంది.

సీడీఎస్ఈ(2)-2020 ముఖ్య తేదీలు

- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 25, 2020
- **దరఖాస్తుల సవరణ:** సెప్టెంబర్ 1, నుంచి సెప్టెంబర్ 7 వరకు
- **రాత పరీక్ష తేదీ:** నవంబర్ 8, 2020.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం
- **వెబ్‌సైట్: https://upsconline.nic.in, www.ups.gov.in**

ఉద్యోగాలు

విశాఖ ఐఐఎంలో మేనేజర్

IIM
भारतीय प्रबंध संस्थान विशाखपट्टणम
Indian Institute of Management Visakhapatnam
विद्या परं दैवतम्

విశాఖపట్నంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూరల్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ - ఇంక్యుబేషన్ మేనేజర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- అర్హత: స్టెమ్ కోర్సుల్లో డిగ్రీ, ఏదైనా పీజీ. కనీసం 55 శాతం మార్కులు అవసరం. మేనేజర్ స్థాయిలో కనీసం ఎనిమిదేళ్ల పని చేసుండాలి.
- దరఖాస్తు: ఈమెయిల్ ద్వారా సీవీ పంపించాలి.
- చివరితేదీ: 7 సెప్టెంబరు
  ఈమెయిల్ ఐడీ: coo@iimvfield.com

దక్షిణ మధ్య రైల్వేలో ఖాళీలు

సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం కాంట్రాక్టు పద్ధతిలో కింది ఖాళీలను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: స్పెషలిస్ట్ డాక్టర్ - 1, కాంట్రాక్ట్ మెడికల్ ప్రాక్టీషనర్ - 8, నర్సింగ్ సిస్టర్ - 16, ఫార్మాసిస్ట్ - 1, హాస్పటల్ అటెండెంట్ - 16.
- ఎంపిక: టెలిఫోన్ లేదా ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని, అన్ని వివరాలతో ఈమెయిల్ చేయాలి. గూగుల్ ఫామ్ కూడా నింపాలి.
- చివరి తేదీ: 28 ఆగస్టు
  వెబ్‌సైట్: scr.indianrailways.gov.in/

బోధనా సిబ్బంది

జవహర్‌లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (జిప్మర్) - పుదుచ్చేరి, కరైకల్ క్యాంపసుల్లో బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 59
- ఉద్యోగాలు: పుదుచ్చేరి క్యాంపస్‌లో ప్రొఫెసర్లు 18, అసిస్టెంటు ప్రొఫెసర్లు 14 ; కరైకల్ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు 3, అసిస్టెంటు ప్రొఫెసర్లు 24
- విభాగాలు: ఫార్మకాలజీ, ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్, రేడియో డయాగ్నసిస్, రేడియేషన్ అంకాలజీ, సర్జరీ, సర్జికల్ అంకాలజీ, యూరాలజీ
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
  వెబ్‌సైట్: www.jipmer.edu.in

దిక్సూచి

ఈసీఐఎల్‌లో కాంట్రాక్టు పోస్టులు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కాంట్రాక్టు పద్ధతిలో టెక్నికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా 5 జోన్లలో ఖాళీలున్నాయి. తాత్కాలిక ఉద్యోగం అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ సంస్థలో పని చేసిన అనుభవం అభ్యర్థులకు బాగా ఉపయోగపడుతుంది.

అభ్యర్థులు ఇంజనీరింగ్ (బీఈ / బీటెక్) ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు అవసరం. ఈసీఈ, ఈఈఈ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఐటీ బ్రాంచీల అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక ఏదైనా పరిశ్రమలో కనీసం ఏడాది పని చేసుండాలి. ఇందులో కనీసం మూన్నెళ్లు ఈవీఎం, వీవీప్యాట్‌లకు సంబంధించిన విభాగాల్లో పనిచేసిన అనుభవం అవసరం.

- **ఖాళీల వివరాలు:** మొత్తం 350 పోస్టులు ఉన్నాయి. 160 ఖాళీలను అన్‌రిజర్వుడ్ కేటగిరీకి కేటాయించారు. ఎస్సీలకు 58, ఎస్టీలకు 26, ఓబీసీలకు 90, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 16 పోస్టులు కేటాయించారు.
- **వయసు:** 31 జులై 1990 తర్వాత జన్మించిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. జులై 31, 2020 నాటికి 30 ఏళ్ల మించకూడదు. రిజర్వుడ్ కేటగిరీలకు నిబంధనలను అనుసరించి మినహాయింపులు ఉంటాయి.
- **వేతనం:** ఎంపికైనవారికి నెలకు రూ.23,000 వేతనం చెల్లిస్తారు. కాంట్రాక్టు వ్యవధి 9 నెలలు. కంపెనీ అవసరం, అభ్యర్థి పనితీరును బట్టి కాంట్రాక్టును పొడిగించే అవకాశం ఉంటుంది.

ఎంపిక విధానం: ఇంజనీరింగ్ డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. తర్వాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులు దరఖాస్తు సమయంలో ఎంచుకున్న విధంగా సంబంధిత జోన్లలో జాయిన్ కావాలి. అభ్యర్థులు తాము ఎంచుకున్న జోన్‌లోనే డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలి. జోన్లవారీగా ఖాళీలు ఇలా ఉన్నాయి... హైదరాబాద్ - 200, న్యూఢిల్లీ - 40, బెంగళూరు - 50, ముంబయి - 40, కోల్‌కతా - 20. కంపెనీ అవసరాలను బట్టి ఏ జోన్‌లో అయినా పని చేయడానికి సిద్ధంగా ఉండాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం: ఆన్‌లైన్**
- **చివరి తేదీ: 30 ఆగస్టు**
- **డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీ, ఇతర వివరాలను సంస్థ వెబ్‌సైట్‌లో పెడతారు.**
- **వెబ్‌సైట్: www.ecil.co.in**

ECIL

దిక్సూచి

జెఇఇ మెయిన్ లాస్ట్ మినిట్ టిప్స్

జెఇఇ మెయిన్ తేదీలు ఖరారయ్యాయి. సెప్టెంబర్ 1 నుంచి 6 వరకు రెండో విడత మెయిన్ ఎగ్జామ్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించనుంది. తొలివిడత ఈ ఏడాది జనవరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ రెండు విడతల్లో మార్కులపరంగా మొదట్లో ఉన్న రెండున్నర లక్షల మందికి జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసే అవకాశం కలుగుతుంది. అలాగే ఈ మెయిన్‌లో లభించిన మెరిట్ ఆధారంగానే ఎన్ఐటి సహా ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పలు ఇంజనీరింగ్ సంస్థల్లో చేరే అవకాశం లభిస్తుంది. వాయిదాతో ఇన్నాళ్ళు సాగిన ప్రిపరేషన్ ఒకెత్తు. ఇప్పుడు పరీక్షకు సన్నద్ధం కావడం మరొక ఎత్తు. కొద్దిపాటి జాగ్రత్తలతో మంచి స్కోర్ సాధించవచ్చు. ఇప్పుడే మొదటిసారి రాస్తున్న విద్యార్థులు కొద్దిగా ఎక్కువగా తెలుసుకోవాలి. జనవరి విడత రాసి ఉంటే పరీక్షపై ఇప్పటికే అవగాహన కలిగి ఉంటుంది.

ముఖ్యమైన కాన్సెప్టులు

అయిదు నుంచి పది నెలల ముందు నుంచీ ఒక పద్ధతి ప్రకారం కచ్చితత్వం అదే సమయంలో వేగం పెంచుకుంటూ వెళితే ఈ టెస్టులో మంచి స్కోరు సాధించవచ్చన్నది నిపుణుల మాట. వాయిదాలతో నిజానికి అలాంటి అవకాశం ఎవరో ఒక్కరికే కాదు, అందరికీ చిక్కింది. అలాగే ఎప్పుడు పరీక్ష నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి అందరినీ ఒకేలా ఇబ్బంది పెట్టింది. ఒక పక్క అవకాశం, మరోపక్క అనిశ్చితి అలాగే ఊగిసలాట ధోరణి కొనసాగింది. అయితే ఇప్పటికిప్పుడు కొత్తగా ఏమీ నేర్చుకునే ప్రయత్నం చేయకూడదు. ఇప్పటికే నేర్చుకున్న కాన్సెప్టులను మరోసారి పదును పెట్టుకోవాలి. గుర్తుంచుకునే లేదా రివైజ్ చేసుకునే విషయంలో లెక్చరర్ చెప్పినట్టు లేదంటే మీకు నచ్చిన పద్ధతిని అనుసరించవచ్చు. ఇది జాతీయస్థాయిలో జరుగుతున్న పరీక్ష. అందువల్ల ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలను అనుసరించడమే మేలు చేస్తుంది.

టైమ్ మేనేజ్‌మెంట్

కొత్త విధానం ప్రకారం ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్‌లో ఒక్కోదానిలో 25 చొప్పున మొత్తం 75 ప్రశ్నలు మాత్రమే అడుగుతారు. గట్టిగా వారం కూడా లేనందున టైమ్ మేనేజ్‌మెంట్‌కు ప్రాముఖ్యం ఇవ్వాలి. అందుబాటులో ఉన్న మెటీరియల్ కాదు, ఇంత వరకు ప్రిపేరైన దానిపై ప్రస్తుతం దృష్టి పెట్టాలి. ఉన్న కొద్దిపాటి సమయాన్ని సులువు నుంచి కష్టం దిశగా విభజించుకుని మరీ ప్రిపేరవ్వాలి. కష్టమైనవి పట్టుకుని సులువైన వాటిని విడిచిపెడితే, చివరకు పరీక్షలో వచ్చిన ప్రశ్నలకు కూడా కచ్చితంగా గుర్తించలేని పరిస్థితి ఎదురవుతుంది. ఇక్కడ బలం పెంచుకునే విధానమే తప్ప సులువు, కష్టాన్ని బ్యాలెన్స్ చేసే పనిని ఇప్పుడు పెట్టుకోరాదు. సులువుతో మొదలుపెట్టి ఒక మాదిరి కష్టం దిశగా ప్లాన్ చేసుకుంటే ఈ కొద్ది రోజులను సద్వినియోగం చేసుకోవచ్చు.

పరీక్ష రోజు వ్యూహం

ఇచ్చిన గడువులోపు ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. మైనస్ మార్కులు ఉన్నందున జవాబు గుర్తించే విషయంలో జాగరూకులై ఉండాలి. ఏ పరీక్షకైనా సింపుల్ సూత్రం ఒకటే. మొదటి రౌండ్‌లో కచ్చితంగా తెలిసిన వాటికి టిక్ పెట్టేయాలి. రెండో రౌండ్‌లో కొద్దిగా కష్టం ఉన్నవి, మూడోది అలాగే చివరి రౌండ్‌లో ప్రయత్నించగలిగేవి గుర్తించాలి. ఆ తీరులో ఒక పక్కా ప్లాన్‌ను ఎవరికి వారు రూపొందించుకోవాలి. కష్టంగా ఉన్న ప్రాబ్లెమ్స్‌ను సాల్వ్ చేసే పనిలో నిమగ్నమై, ఉన్న కొద్దిపాటి సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లో వృథా చేసుకోకూడదు. పరీక్ష మూడు గంటల్లో ప్రతి నిమిషం విలువైనదే. ఎక్కువ సంఖ్యలో మార్క్ టెస్టులు రాసిన విద్యార్థులకు ఈ విషయం ఇప్పటికే అవగతమై ఉంటుంది.

సమప్రాధాన్యం

రోజుకు ఎనిమిది గంటల సేపు నిద్ర, అవసరమైన మోతాదులో ఆహారం, ఎప్పుడూ చేసే కొద్ది సేపు వ్యాయామం, రిలాక్స్ అయ్యేందుకు చేపట్టే చర్యల్లో ఎలాంటి మార్పు అవసరం లేదు. వేటినీ తగ్గించుకోవాల్సి అవసరమూ లేదు. ఏదైనా ఒక టి తగ్గించుకుంటే ఆ ఒత్తిడి మరోదానిపై పడుతుంది. చివరగా అది లక్ష్యాన్ని దెబ్బతీస్తుంది. నిద్ర తగ్గించుకునేందుకు ఆహారం తక్కువ తీసుకుంటారు. దాంతో నీరసిస్తారు. అందుకు బదులుగా మసాలా, నూనె పదార్థాలకు దూరంగా ఉంటే మంచిది. నిద్ర రాకుండా ఉండేందుకు టీ తాగడం అంత మంచిది కాదు. నిద్ర వచ్చినప్పుడు ఆపుకోవడం కంటే అప్పటికప్పుడు రెస్ట్ తీసుకోవడం మంచిది. ఇంతకు మునుపు కొద్దిగా బద్ధకించినా ఇప్పుడు మాత్రం దాన్ని దూరంగా పెట్టండి. పరీక్ష అంటే ఒత్తిడి సహజం. అయితే దాన్ని సాధ్యమైనంత తగ్గించుకోవడమే మంచి విద్యార్థి చేయాల్సిన పని.

'స్పెషల్ డిఫెన్స్'పై ఎంప్లాయిమెంట్ న్యూస్ వివరణ

ఆగస్టు 15-21 ఎంప్లాయిమెంట్ న్యూస్‌లోలో 'ఆఫీస్ ఆఫ్ ద స్పెషల్ డిఫెన్స్ పర్సనల్ ఫోరమ్' పేరుతో ఇచ్చిన ఖాళీల ప్రకటనను ఉపసంహరించుకున్నట్టు 'ఎంప్లాయిమెంట్ న్యూస్' తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. ప్రకటనల తనిఖీ, ఆమోదం తెలిపే వ్యవస్థను ఇకపై పటిష్టీకరిస్తామని స్పష్టం చేసింది. పై ప్రకటనపై కారిజెండెమ్(తప్పు ఒప్పుల పట్టిక)ను 22-28 ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఇవ్వనున్నట్టు తెలిపింది.

'ఎంఎస్ఐటి' స్పాట్ అడ్మిషన్స్

'మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ'(ఎంఎస్ఐటి) స్పాట్ అడ్మిషన్స్‌కు నోటిఫికేషన్ వెలువడింది. హైదరాబాద్, అనంతపురం, కాకినాడలలో ఉన్న జెఎన్‌టియు, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలు కన్సార్టియంగా ఏర్పడి ఈ ప్రోగ్రామ్‌ని ఆఫర్ చేస్తున్నాయి. ఏ డిసిప్లిన్‌లోనైనా బిఇ/ బిటెక్ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేయవచ్చు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 31లోపు వెబ్ కౌన్సెలింగ్ కోసం https://www.msitprogram. net/webcounselling/లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సెప్టెంబరు 2న జరిగే ఆన్‌లైన్ వెబ్ కౌన్సెలింగ్‌లో పాల్గొనాలి. వివరాలకు వెబ్‌సైట్ www.msitprogram.net, ఫోన్ నంబర్లను 7799834583, 7799834585 సంప్రదించవచ్చు.

'సింగరేణి కాలరీస్'లో మెడికల్ కన్సల్టెంట్లు

భద్రాద్రి కొత్తగూడెంలోని 'ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్'(ఎస్‌సిసిఎల్) 'జనరల్ మెడికల్ కన్సల్టెంట్' పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది. మొత్తం 21 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 13 పోస్టులు లోకల్ అభ్యర్థులకు, 8 ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తారు. నెలకు రూ.85,000 వేతనంగా చెల్లిస్తారు. ఎంబీబీఎస్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారు ఆగస్టు 29న జరిగే వాక్‌ఇన్‌కి హాజరుకావాల్సి ఉంటుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 28లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తును సమర్పించాలి.

ఇంటర్వ్యూ వేదిక: The S.C.C.L, Head Office, Kothagudem.

వెబ్‌సైట్: https://scclmines.com/scclnew/index.asp

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్వర్ధయా వర్ధతే విద్య
బుధవారం
26-8-2020

ఆతిథ్య పరీక్షకు సిద్ధమా..!

ఆతిథ్య రంగంలో స్థిరపడాలనుకొనే వారికి బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చక్కటి మార్గమని చెప్పొచ్చు. ఈ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (ఎన్‌సీహెచ్ఎం జేఈఈ)- 2020 ఈ నెల 29న జరగనుంది. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉపయోగపడేలా ప్రిపరేషన్, ఎగ్జామ్ డే టిప్స్‌తో పాటు కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం..

ఈనెల 29న ఎన్‌సీహెచ్ఎం జేఈఈ 2020

బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రవేశాలకు మార్గం

నిర్వహణ సంస్థ: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)

కెరీర్ కౌన్సెలింగ్ Q&A

ఇంటర్ ఎంపీసీ పూర్తయింది. మ్యాథ్స్ లెక్చరర్ అవ్వాలనుకుంటున్నాను. ఏం చేయాలో చెప్పండి?

- మాధవి

మ్యాథ్స్ లెక్చరర్ కెరీర్‌నులక్ష్యంగా పెట్టుకున్న ఇంటర్ విద్యార్థులు ముందుగా మ్యాథ్స్‌ను ఒక సబ్జెక్టుగా గ్రాడ్యుయేషన్‌ను(బీఎస్సీ) పూర్తిచేయాలి. అనంతరం కనీసం 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ మాథ్స్‌లో ఉత్తీర్ణులవ్వాల్సి ఉంటుంది. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఎమ్మెస్సీలో ప్రవేశానికి స్థానిక యూనివర్సిటీలతోపాటు జాతీయ స్థాయిలో కామన్ ఎంట్రన్స్ టెస్టులు అందుబాటులో ఉన్నాయి. మాస్టర్స్ అనంతరం యూజీసీ నెట్, సీఎస్ఐఆర్-నెట్ వంటి వాటిలో ప్రతిభ ద్వారా జాతీయ స్థాయి ఇన్‌స్టిట్యూట్స్‌లో లెక్చరర్/అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలను దక్కించుకోవచ్చు. అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సెట్ ద్వారా స్థానిక(రాష్ట్ర స్థాయి) కళాశాలలు, యూనివర్సిటీల్లో లెక్చరర్‌షిప్ అవకాశం లభిస్తుంది. పీజీ తర్వాత పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు బోధన రంగంలో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయి.

ఫార్మ్ డి కోర్సులో చేరాలనుకుంటున్నాను. ఫార్మ్ డి తర్వాత ఎలాంటి అవకాశాలు లభిస్తాయో వివరించండి?

- రాజేశ్

ఫార్మ్ డి అంటే.. డాక్టర్ ఆఫ్ ఫార్మసీ. ఈ కోర్సు వ్యవధి ఆరేళ్లు. ఐదేళ్ల అకడెమిక్ స్టడీతోపాటు ఏడాది ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఫార్మ్ డిలో చేరేందుకు అర్హులు. తెలుగు రాష్ట్రాల్లో ఎంసెట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. బీఫార్మసీ అభ్యర్థులు పోస్ట్ లేటర్ ఎంట్రీ విధానంలో ఫార్మ్ డి(పోస్టు బెకాల్యురేట్)లో చేరవచ్చు. ఫార్మ్ డి కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, క్వాలిటీ అష్యూరెన్స్ అండ్ ఇంప్రూవ్‌మెంట్, హెల్త్‌కేర్ టెక్నికల్ అడ్వాన్స్‌మెంట్, ఫార్మాస్యూటికల్ సెక్టార్‌లల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రీసెర్చ్ సైంటిస్ట్, రెగ్యులేటరీ అఫైర్స్ మేనేజర్, క్వాలిటీ అష్యూరెన్స్ మేనేజర్, మెడికల్ రైటర్, క్లినికల్ ఫార్మాసిస్టు, ఫార్మాసిస్టు, ఫార్మసీ మేనేజర్, ఫార్మసీ టెక్నీషియన్ తదితర కొలువులు దక్కించుకోవచ్చు.

రిక్రూటర్స్: సిప్లా, పిరమల్, సన్ ఫార్మాస్యూటికల్స్, అరబిందో ఫార్మా, డా.రెడ్డీస్ ల్యాబొరేటరీస్, మైలాన్ ఫార్మాస్యూటికల్స్, జైడస్ కాడిలా, గ్లెన్ మార్క్ ఫార్మా తదితర కంపెనీల్లో ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

హోటల్ మేనేజ్‌మెంట్ జేఈఈ

దేశవ్యాప్తంగా ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) క్యాంపస్‌ల్లో బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షే ఎన్‌సీహెచ్ఎం-జేఈఈ. 10+2/ఇంటర్ అర్హతతో ఈ పరీక్షకు హాజరుకావచ్చు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ఐహెచ్ఎంలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఇన్‌స్టిట్యూట్స్‌లో హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుల్లో ప్రవేశాలు లభిస్తాయి.

ఐహెచ్ఎం

ఆతిథ్య రంగానికి సుశిక్షితులైన మానవ వనరులను అందించేందుకు కేంద్ర పర్యాటక శాఖ.. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లను(ఐహెచ్ఎం) ఏర్పాటు చేసింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 21 ఐహెచ్ఎంలు ఉండగా, వాటిలో దాదాపు 6,395 సీట్లున్నాయి. న్యూఢిల్లీ పీఎస్‌యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐహెచ్ఎంలో 90 సీట్లున్నాయి. వీటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో 25, ప్రైవేటురంగంలో 24 హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి. కేంద్రం ఆధీనంలోని ఐహెచ్ఎం క్యాంపస్‌ల్లోని సీట్లను కామన్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేస్తారు. కాగా, మిగతా ఇన్‌స్టిట్యూట్‌లు మాత్రం ఎన్‌సీహెచ్ఎం-జేఈఈలో ర్యాంకు ఆధారంగా వేర్వేరుగా కౌన్సెలింగ్ జరిపి.. ప్రవేశాలను ఖరారు చేస్తాయి.

పరీక్ష స్వరూపం

ఎన్‌సీహెచ్ఎం జేఈఈని ఐదు విభాగాల్లో 200 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. పరీక్ష వ్యవధి మూడు గంటలు. ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు ఉంటాయి. తప్పు సమాధానానికి ఒక మార్కు కోత విధిస్తారు.

విభాగం	ప్రశ్నలు
న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్	30
రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్	30
జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్	30
ఇంగ్లిష్ లాంగ్వేజ్	60
ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్	50
మొత్తం ప్రశ్నలు	200

ప్రిపరేషన్

- మ్యాథ్స్‌లో న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్‌కు సంబంధించిన మాదిరి ప్రశ్నలను సాధించాలి.
- మ్యాథమెటికల్ ఆపరేషన్స్, కోడింగ్-డీకోడింగ్, నంబర్ సిరీస్, బ్లడ్ రిలేషన్స్, శాతాలు, లాభనష్టాలు, నంబర్ సిస్టమ్, సగటు, కాలం-పని, సాధారణ వడ్డీ, బారు వడ్డీ, వేగం, దూరం, నిష్పత్తులు, జామెట్రీల్లోని సూత్రాలను క్విక్ రివ్యూ చేయాలి.
- గ్రాఫ్‌లు, పైచార్ట్‌లు, ఫ్లోచార్ట్‌లను ప్రాక్టీస్ చేయాలి.
- సామాజిక, సమకాలీన పరిణామాలపై అవగాహనను పరీక్షించుకోవాలి. హైస్కూల్ స్థాయిలో చరిత్ర, రాజ్యాంగం, జాగ్రఫీ, ఎకనామిక్స్ ముఖ్యాంశాలను మరోసారి పునశ్చరణ చేయాలి.
- కీలక యుద్ధాలు-పర్యవసనాలు,స్వాతంత్ర్యోద్యమంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. కరెంట్ అఫైర్స్‌లో ముఖ్య సదస్సులు, సమావేశాలు, వార్తల్లోని వ్యక్తులు, తాజా అంతర్జాతీయ అంశాల(కరోనా సమాచారం)పై దృష్టి సారించాలి.
- ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో టెన్సెస్, ప్రిపోజిషన్స్, వన్ వర్డ్ సబ్‌స్టిట్యూట్స్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, యాంటానిమ్స్, సినానిమ్స్, సెంటెన్స్ ఫార్మేషన్, స్పాటింగ్ ద ఎర్రర్స్, సీక్వెన్స్ ఆఫ్ వర్డ్స్‌పై పట్టుతో ఎక్కువ మార్కులు సాధించొచ్చు.

ఎగ్జామ్ డే టిప్స్

- పరీక్ష మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జరగనుంది. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు సెంటర్‌కు చేరుకునే ప్రయత్నం చేయాలి.
- పరీక్ష హాల్‌లోకి ప్రవేశించాక.. ఇచ్చిన ప్రశ్నపత్రాన్ని ఆసాంతం చదవాలి. తద్వారా పరీక్షక్లిష్టతపై అవగాహనకు వస్తుంది.
- తొలుత తేలిక ప్రశ్నలతో మొదలుపెట్టి అనంతరం మధ్యస్థ, కఠిన ప్రశ్నలను సాధించాలి.
- నిర్దేశించిన సమయం కంటే అరగంట ముందు పరీక్షను ముగించేలా వ్యవహరించాలి. ఫలితంగా చివరి అరగంట సమాధానాలను చెక్ చేసుకోవచ్చు.

ఉపాధి వేదికలు, అవకాశాలు

బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును పూర్తిచేసిన అభ్యర్థులకు అవకాశాలు అనేకం. ముఖ్యంగా » హోటల్స్, అనుబంధ విభాగాలు » కిచెన్, హౌజ్ కీపింగ్ మేనేజ్‌మెంట్ » గెస్ట్/కస్టమర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ » ఇండియన్ నేవీ హాస్పిటాలిటీ సర్వీసెస్ » హాస్పిటల్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటరింగ్ » ఫ్యాకల్టీ ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్/ఫుడ్ క్రాఫ్ట్స్ మేనేజ్‌మెంట్ » మార్కెటింగ్ అండ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ » రైల్వే హాస్పిటాలిటీ అండ్ కేటరింగ్ సర్వీసెస్ » స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్స్ తదితర విభాగాల్లో ఉద్యోగాలు దక్కించుకోవచ్చు. స్వయం ఉపాధి దిశగా కూడా ప్రయత్నించొచ్చు.

ఎన్‌సీహెచ్ఎం జేఈఈ 2020 ముఖ్య సమాచారం

- **పరీక్షతో ప్రయోజనం:** బీఎస్సీ(హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్)లో ప్రవేశం
- **ఇన్‌స్టిట్యూట్స్:** 21 సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, 25 స్టేట్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, 01 పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్, 24 ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లలో ఎన్‌సీహెచ్ఎం జేఈఈ 2020 స్కోర్‌తో ప్రవేశం లభిస్తుంది.
- **పరీక్ష నిర్వహణ సంస్థ:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ).
- **ఎన్‌సీహెచ్ఎం జేఈఈ 2020 పరీక్ష తేది:** 29.08.2020
- **పరీక్ష విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్.
- **పరీక్ష సమయం:** మూడు గంటలు(మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు.
- **పరీక్ష రాసేందుకు అర్హత:** 10+2/ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత.
- **వయసు:** 01.07.2020 నాటికి 25ఏళ్ల లోపు ఉండాలి.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, కర్నూలు, రాజమండ్రి,తిరుపతి,విజయవాడ,విశాఖపట్నం, హైదరాబాద్/సికింద్రాబాద్/రంగారెడ్డి, కరీంనగర్.
- **వెబ్‌సైట్:** https://nchmjee.nta.nic.in

ఎన్‌టీపీసీలో మెడికల్ స్పెషలిస్ట్, మెడికల్ ఆఫీసర్ పోస్టులు

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎన్‌టీపీసీ లిమిటెడ్.. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 60
- **పోస్టుల వివరాలు:** మెడికల్ స్పెషలిస్ట్-23, మెడికల్ ఆఫీసర్(జీడీఎంఓ)-37
- **అర్హత:** పోస్టును అనుసరించి ఎంబీబీఎస్, ఎంబీబీఎస్‌తోపాటు ఎండీ/ఎంఎస్ ఇన్ మెడిసిన్/ ఓ అండ్ జీ/పిడియాట్రిక్స్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 37 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
- **వెబ్‌సైట్:** http://open.ntpccareers.net

సీఎస్ఐఆర్-ఎన్‌సీఎల్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

పుణెలోని సీఎస్ఐఆర్-నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ (ఎన్‌సీఎల్).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్-01, ప్రాజెక్ట్ సైంటిస్ట్-07.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీటెక్/ఎమ్మెస్సీ, ఎంఈ/ ఎంటెక్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** v.koteswara@ncl.res.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 27.08.2020
- **వెబ్‌సైట్:** https://www.ncl-india.org

ఎన్‌హెచ్‌పీసీలో ట్రైనీ ఇంజనీర్, ట్రైనీ ఆఫీసర్

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మినీ రత్న కంపెనీ.. ఫరీదాబాద్(హర్యానా)లోని ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్.. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 86
- **పోస్టుల వివరాలు:** ట్రైనీ ఇంజనీర్ (సివిల్, మెకానికల్)-51, ట్రైనీ ఆఫీసర్ (హెచ్ఆర్, లా, ఫైనాన్స్)-35.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్, సీఏ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, సంబంధిత జాతీయ పరీక్షల్లో (గేట్, యూజీసీ నెట్, క్లాట్, సీఏ/సీఎంఏ) అర్హత ఉండాలి.
- **ఎంపిక ప్రక్రియ:** ట్రైనీ ఇంజనీర్ పోస్టులకు గేట్ 2020 స్కోర్ ఆధారంగా, ట్రైనీ ఆఫీసర్ (హెచ్ఆర్) పోస్టులకు యూజీసీ నేట్ 2020 ఆధారంగా, ట్రైనీ ఆఫీసర్ లాకు క్లాట్ 2020, ట్రైనీ ఆఫీసర్‌కు సీఏ/సీఎంఏ స్కోర్ ఆధారంగా షార్ట్ లిస్ట్ చేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 29.08.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
- **వెబ్‌సైట్:** http://www.nhpcindia.com

ఎన్‌సీటీఈలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ).. వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 18
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్-03, స్టెనోగ్రాఫర్-09, డేటా ఎంట్రీ ఆపరేటర్-01, లోయర్ డివిజన్ క్లర్క్-05.
- **అర్హత:** పోస్టులను అనుసరించి 10+2/ఇంటర్మీడియెట్, డిగ్రీ, టైపింగ్ స్కిల్, డేటా ఎంట్రీ స్కిల్, అనుభవం ఉండాలి
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
- **వెబ్‌సైట్:** https://ncte.gov.in

ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీలో పోస్టులు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్(ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **పోస్టుల వివరాలు:** సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, ఫైనాన్స్ కంట్రోలర్.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, ఎంబీఏ/సీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 09.09.2020
- **వెబ్‌సైట్:** http://nhsrcindia.org/current-vacancies

జేఎంఐలో టీచింగ్ పోస్టులు

సెంట్రల్ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా (జేఎంఐ).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 14
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఇంగ్లిష్, హిందీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, హిస్టరీ, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎడ్యుకేషన్, కామర్స్, మేనేజ్‌మెంట్).
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://www.jmi.ac.in

సింగరేణిలో మెడికల్ కన్సల్టెంట్ పోస్టులు

ప్రభుత్వ రంగ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం(తెలంగాణ) లోని ద సింగరేణి కాలరీస్ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్)...జనరల్ మెడికల్ కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- **పోస్టుల వివరాలు:** జనరల్ మెడికల్ కన్సల్టెంట్(మేల్/ఫిమేల్)
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** వాక్ ఇన్ ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **వాక్ ఇన్ తేది:** 29.08.2020
- **వేదిక:** ద ఎస్‌సీసీఎల్,హెడ్ ఆఫీస్, కొత్తగూడెం
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
- **వెబ్‌సైట్:** https://scclmines.com/scclnew/index.asp

ఓఎన్‌జీసీలో మెడికల్ ఆఫీసర్

ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఓఎన్‌జీసీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
- **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** khatri_ashok@ongc.co.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** https://www.ongcindia.com

ఐసీఎంఆర్ -ఆర్ఎంఆర్ఐఎంఎస్‌లో ఉద్యోగాలు

పాట్నా(బిహార్)లోని ఐసీఎంఆర్- రాజేంద్ర మెమోరియల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఆర్ఎంఆర్ఐఎంఎస్)... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** జూనియర్ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్, క్లినికల్ రీసెర్చ్ కోఆర్డినేటర్, ఫార్మసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, డిప్లొమా, సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** ao-rmrip@icmr.gov.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
- **వెబ్‌సైట్:** https://www.rmrims.org.in

నిమ్‌హాన్స్, బెంగళూరులో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖకు చెందిన బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్(నిమ్‌హాన్స్).. వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ ఫెలో-01, రీసెర్చ్ అసిస్టెంట్-06
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ /ఎంఫిల్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 27.08.2020
- **ఈమెయిల్:** impactnimhans@gmail.com
- **వెబ్‌సైట్:** https://nimhans.ac.in

ఎంసెట్ ప్రత్యేకం
స్టడీమెటీరియల్
బిట్ బ్యాంక్
ఆన్‌లైన్ టెస్టులు
మోడల్ పేపర్స్
ప్రీవియస్ పేపర్స్
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

దిక్సూచి

ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ) 2020-21 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాములో లేటరల్ ఎంట్రీ స్కీమ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అర్హులైన వారికి సెకండ్, థర్డ్ ఇయర్‌లో ప్రవేశం కల్పిస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సెప్టెంబరు 1 వరకు అందుబాటులో ఉంటుంది. పూర్తి వివరాలకు సంబంధిత క్యాంపస్‌ల అధికారిక వెబ్‌సైట్‌ను చూడవచ్చు.



ఐఎంయూ

లేటరల్ ఎంట్రీ స్కీమ్

బీటెక్(మెరైన్ ఇంజనీరింగ్)

ఈ కోర్సు కోల్‌కతా, ముంబై పోర్టు, చెన్నై క్యాంపస్‌లలో అందుబాటులో ఉంది. 55 శాతం మార్కులతో మూడేళ్ల మెరైన్/మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత

లేదా 55 శాతం మార్కులతో నాలుగేళ్ల షిప్ బిల్డింగ్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత సాధించినవారికి నేరుగా సెకండియర్‌లో ప్రవేశం కల్పిస్తారు. 25 ఏళ్లలోపు పురుషులు, 27 ఏళ్లలోపు మహిళలు దరఖాస్తులకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

బీటెక్(నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్)

ఈ కోర్సును విశాఖపట్నం క్యాంపస్ నిర్వహిస్తోంది. గోవాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షిప్ బిల్డింగ్ టెక్నాలజీ (ఐఎస్‌బీటీ) నుంచి నాలుగేళ్ల డిప్లొమా(షిప్ బిల్డింగ్ ఇంజనీరింగ్) కోర్సు పూర్తిచేసి ఉండాలి. ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థ నుంచి మెకానికల్ లేదా సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు కూడా అర్హులే. చెన్నైలోని ఏఎంఈటీ యూనివర్సిటీ నుంచి నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఆఫ్‌షోర్ ఇంజనీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు ఏదైనా 60 శాతం మార్కులు తప్పనిసరి. వీరికి నేరుగా సెకండియర్‌లో ప్రవేశం కల్పిస్తారు. 26 ఏళ్లలోపు పురుషులు, 28 ఏళ్లలోపు మహిళలు దరఖాస్తులకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

- ఈ కోర్సులో నేరుగా థర్డ్ ఇయర్‌లో ప్రవేశం పొందాలనుకునేవారు 60% మార్కులతో బీఎస్సీ(షిప్ బిల్డింగ్- రిపేర్) ఉత్తీర్ణతతో పాటు టెన్త్, ఇంటర్ ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో 50% మార్కులు సాధించాలి. 27 ఏళ్లలోపు పురుషులు, 29 ఏళ్లలోపు మహిళలు దరఖాస్తులకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

బీఎస్సీ(నాటికల్ సైన్స్)

ఈ కోర్సు నవీ ముంబై, కొచ్చిన్, చెన్నై క్యాంపస్‌లలో అందుబాటులో ఉంది. ఏడాది వ్యవధి గల డిప్లొమా ఇన్ నాటికల్ సైన్స్‌లో 60 శాతం మార్కులు, టెన్త్, ఇంటర్ ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో 50 శాతం మార్కులు సాధించినవారు అర్హులు. వీరికి నేరుగా సెకండియర్‌లో ప్రవేశం కల్పిస్తారు. 25 ఏళ్లలోపు పురుషులు, 27 ఏళ్లలోపు మహిళలు దరఖాస్తులకు అర్హులు. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

వెబ్‌సైట్: https://www.imu.edu.in//

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వివిధ కేంద్ర మంత్రిత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 35 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 24 స్పెషలిస్ట్ గ్రేడ్-3 అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒకటి రీసెర్చ్ ఆఫీసర్, మూడు సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, ఏడు జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలు ఉన్నాయి. పోస్టులను అనుసరించి సంబంధిత సబ్జెక్టులు/స్పెషలైజేషన్లలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 10లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

సౌత్ సెంట్రల్ రైల్వేలో మెడికల్ స్టాఫ్

సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్‌సీఆర్) మెడికల్ సిబ్బంది నియామకానికి ప్రకటన విడుదల చేసింది. మొత్తం 42 పోస్టులు ఉన్నాయి. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది. అర్హత ఉన్నవారు ఆగస్టు 28లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైనవారు కాజీపేటలోని కొవిడ్ కేర్ సెంటర్‌లో పనిచేయాల్సి ఉంటుంది.

ఖాళీల వివరాలు: స్పెషలిస్ట్ డాక్టర్ - 1, మెడికల్ ప్రాక్టీషనర్ - 8, నర్సింగ్ సిస్టర్స్ - 16, ఫార్మసిస్ట్ - 1, హాస్పిటల్ అటెండెంట్స్ - 16.

వేతనం: స్పెషలిస్ట్ డాక్టర్ - రూ.95,000, మెడికల్ ప్రాక్టీషనర్ - రూ.75,000, నర్సింగ్ సిస్టర్స్ - రూ.59,439, ఫార్మసిస్ట్ - రూ.40,470, హాస్పిటల్ అటెండెంట్స్ - రూ.21,419.

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, జీఎన్ఎం/బీఎస్సీ(నర్సింగ్), డిప్లొమా(ఫార్మసీ), ఎంబీబీఎస్ ఉత్తీర్ణత. ఆసక్తి ఉన్నవారు ఈ-మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ తేదీ, సమయాన్ని దరఖాస్తు సమయంలో అభ్యర్థి ఇచ్చిన, ఫోన్ లేదా ఈ-మెయిల్‌కి సమాచారం ఇస్తారు.

ఈ-మెయిల్

- **స్పెషలిస్ట్ డాక్టర్:** specialdoctorsmedical@gmail.com
- **మెడికల్ ప్రాక్టీషనర్:** contractmpractmedical@gmail.com
- **నర్సింగ్ సిస్టర్స్:** nursungsismedical@gmail.com
- **ఫార్మసిస్ట్:** pharmacistsmedical@gmail.com
- **హాస్పిటల్ అటెండెంట్స్:** hospitalattendents@gmail.com
- **వెబ్‌సైట్:** https://scr.indianrailways.gov.in

ఉద్యోగాలు

గుంటూరులో వైద్య సిబ్బంది

గుంటూరు జిల్లాలో వైద్య విధాన పరిషత్ వైద్యశాలలు, కొవిడ్ కేర్ సెంటర్లలో కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

- ఉద్యోగాలు: రేడియోగ్రాఫర్, ఈసీజీ టెక్నీషియన్
- అర్హత: రేడియోగ్రాఫర్‌కు ఇంటర్‌తోపాటు సీఆర్‌ఏ సర్టిఫికెట్ ఉండాలి. ఈసీజీ టెక్నీషియన్‌కు ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థ నుంచి ఈసీజీ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసి ఉండాలి. రెండు ఉద్యోగాలకు ఏపీ పారా మెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 26
- వేదిక: జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి కార్యాలయం, గుంటూరు.

వెబ్‌సైట్: guntur.ap.gov.in

కడప ఆసుపత్రిలో చైల్డ్ సైకాలజిస్టు

కడప జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చైల్డ్ సైకాలజిస్టు నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు.

- అర్హత: ఎంఏ (సైకాలజీ) ఉత్తీర్ణతతో పాటు పీజీ డిప్లొమా (చైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్) లేదా బీఈడీ / ఎంఈడీ చేసి ఉండాలి.
- దరఖాస్తు విధానం: అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిచేసిన దరఖాస్తును ఆసుపత్రి కార్యాలయంలో ఏర్పాటుచేసిన డ్రాప్‌బాక్స్‌లో వేయాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 27

వెబ్‌సైట్: kadapa.ap.gov.in

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 35
- ఉద్యోగాలు: స్పెషలిస్ట్ గ్రేడ్-3 అసిస్టెంట్ ప్రొఫెసర్లు 24, రీసెర్చ్ ఆఫీసర్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లు 3, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 7
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీ / పీజీ; ఎంబీబీఎస్; ఎండీ / ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10

వెబ్‌సైట్: www.upsconline.nic.in

దిక్సూచి

శాస్త్ర పరిశోధనలకు..
సీఎస్ఐఆర్ నెట్ 2020

శాస్త్ర పరిశోధన రంగంలో కెరీర్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు మనదేశంలో అనేక ఫెలోషిప్‌లు, రీసెర్చ్ అవకాశాలున్నాయి. వీటిలో ప్రధానమైంది.. సీఎస్ఐఆర్ - యూజీసీ నెట్. ఈ పరీక్ష ద్వారా జేఆర్ఎఫ్ సాధిస్తే ప్రముఖ సంస్థల్లో పరిశోధన చేసే అవకాశం లభిస్తుంది. కరోనా నేపథ్యంలో దరఖాస్తు చేసుకోలేని వారికి మరో అవకాశం కల్పిస్తూ సీఎస్ఐఆర్ నోటిఫికేషన్ జారీచేసింది.



అర్హతల వివరాలు

- కనీసం 55 శాతం మార్కులతో ఎంఎస్సీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 శాతం చాలు.
- ఇంటిగ్రేటెడ్ బీఎస్ - ఎంఎస్, బీఈ, బీటెక్, బీఫార్మసీ, ఎంబీబీఎస్ అభ్యర్థులు కూడా అర్హులే.
- ఎంఎస్సీ (ఆనర్స్) పూర్తిచేసి ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ - పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో చేరినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎంఎస్సీ కోర్సులు చదువుతున్నవారూ ఈ పరీక్ష రాయవచ్చు. కోర్సు పూర్తయిన తరవాతనే ఫెలోషిప్‌నకు అర్హత పొందుతారు.
- 1991 సెప్టెంబరు 19 నాటికి 50 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన డాక్టరేట్ అభ్యర్థులు లెక్చరర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- డిగ్రీ చేసిన అభ్యర్థులు కూడా సీఎస్ఐఆర్ ఫెలోషిప్‌నకు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు రెండేళ్ల వ్యవధిలో పీహెచ్‌డీ లేదా ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో చేరాలి.
- **వయసు:** జూన్ 21 నాటికి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు 28 ఏళ్ల మించకూడదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.

స్పెషలైజేషన్లు

కెమికల్ సైన్సెస్, ఎర్త్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మేథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1000; ఓబీసీలకు రూ.500; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.250
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
- వెబ్‌సైట్: https://csirnet.nta.nic.in/

పరీక్ష విధానం

- ఇందులో A, B, C అనే మూడు పార్ట్‌లు ఉంటాయి. ప్రతీ పార్ట్‌లో ఆబ్జెక్టివ్ తరహా మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు.
- మొత్తం 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం మూడు గంటలు.
- ఎంచుకొన్న స్పెషలైజేషన్ ప్రకారం ఆయా విభాగాల్లో ప్రశ్నల సంఖ్య, మార్కులు మారుతుంటాయి.
- రుణాత్మక మార్కులు ఉన్నాయి.
- పార్టు-Aలో జనరల్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, గ్రాఫికల్ అనాలిసిస్, అనలిటికల్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ, పజిల్స్ తదితర అంశాలనుంచి ప్రశ్నలు ఇస్తారు.
- పార్టు-Bలో ఎంచుకొన్న స్పెషలైజేషన్‌కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు.
- పారు-Cలో శాస్త్రీయ అంశాలు, పద్ధతులు, వాటి అప్లికేషన్స్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు.
- ప్రశ్నలను హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
గురువారం
27-8-2020

ఇక గేట్ అందరిదీ..!

- పలు కీలక మార్పులతో గేట్-2021 నోటిఫికేషన్ విడుదల
- ఇంజనీరింగ్‌తోపాటు సైన్స్/కామర్స్/ఆర్ట్స్ విద్యార్థులూ అర్హులే
- మూడేళ్ల సంప్రదాయ బ్యాచిలర్ డిగ్రీతో దరఖాస్తు చేసుకోవచ్చు
- ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరకావచ్చు
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్.. సంక్షిప్తంగా గేట్! ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎస్‌సీ, ఇతర కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్‌లు, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష! ఇటీవల కీలక మార్పులతో గేట్ 2021నోటిఫికేషన్ వెలువడింది. ఇంజనీరింగ్/ టెక్నాలజీ/ ఆర్కిటెక్చర్‌తోపాటు ఇకపై ఆర్ట్స్/కామర్స్/సైన్స్‌లలో బ్యాచిలర్ డిగ్రీ విద్యార్థులు కూడా గేట్‌కు హాజరయ్యే అవకాశం కల్పించారు. అందుకోసం కొత్తగా హ్యుమానిటీస్ అండ్ సోషల్‌సైన్సెస్‌కు సంబంధించి పేపర్ ప్రవేశపెట్టారు. అదే విధంగా ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులు కూడా గేట్‌కు హాజరయ్యే వెసులుబాటు కల్పించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు ఆరు రోజుల పాటు రోజుకు రెండు సెషన్లలో గేట్ పరీక్ష జరుగనుంది. ఈ నేపథ్యంలో గేట్-2021లో ప్రవేశ పెట్టిన కీలక మార్పులు, పరీక్ష విధానం, గేట్‌తో ప్రయోజనాలు.. విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై విశ్లేషణ..

గేట్ రాసేందుకు ఇంతకాలం ఇంజనీరింగ్ విద్యార్థులకు మాత్రమే అర్హత ఉండేది. ఇప్పుడు బీటెక్/బీఈతోపాటు మూడేళ్ల వ్యవధిలో ఉండే ఆర్ట్స్/సైన్స్/కామర్స్ డిగ్రీల విద్యార్థులు కూడా గేట్‌కు హాజరుకావచ్చు. గేట్ పరీక్షతో ప్రయోజనాలు అనేకం. ముఖ్యంగా ఐఐటీలు, నిట్‌లు వంటి ప్రముఖ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ఎంటెక్, పీహెచ్‌డీల్లో ప్రవేశం పొందొచ్చు. అలాగే గేట్ స్కోర్‌తో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఆయా ఇన్‌స్టిట్యూట్‌ల నిబంధనల మేరకు స్కాలర్‌షిప్/అసిస్టెంట్‌షిప్ లభిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు కూడా గేట్ స్కోర్ ఉపయోగపడుతుంది. గేట్ స్కోర్‌కు మూడేళ్ల పాటు వాలిడిటీ ఉంటుంది.

పేపర్ల సంఖ్య 27కు పెంపు

గేట్-2020లో 25 పేపర్లకే పరీక్ష నిర్వహించగా.. గేట్-2021లో ఆ సంఖ్య 27కు పెంచారు. అదనంగా రెండు పేపర్లను ప్రవేశపెట్టారు. ఇందులో ఒకటి ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పేపర్, కాగా మరొకటి హ్యుమానిటీస్ అండ్ సోషల్‌సైన్సెస్(ఎక్స్‌హెచ్) పేపర్.

హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎందుకు?

ఇంజనీరింగ్ విద్యను అందించే ఐఐటీలు హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పేపర్‌ను ప్రవేశ పెట్టడం ఏమిటి? అనే ఆలోచన కలగడం సహజమే. ప్రస్తుతం పలు ఐఐటీలు పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో హ్యుమానిటీస్ కోర్సులను నిర్వహిస్తున్నాయి. ఉదాహరణకు ఐఐటీ చెన్నై, గువహటిలలో డెవలప్‌మెంట్ స్టడీస్‌లో ఎంఏ కోర్సు ఉంది. అదే విధంగా ఐఐటీ గాంధీనగర్‌లో సైకాలజీ అండ్ సోషియాలజీలో పీజీ కోర్సు అందిస్తున్నారు. ఇలా పలు ఐఐటీలు ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్‌లో పీజీ స్థాయిలో కోర్సులు అందిస్తూ.. వాటిలో ప్రవేశానికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం లేదా యూజీసీ-నెట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పించడం జరుగుతోంది. ఇలా కాకుండా ఒకే ప్రవేశ పరీక్ష ఉండాలనే ఐఐటీ వర్గాల ఆలోచన కారణంగా హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పేపర్‌ను కూడా గేట్‌లో చేర్చారు. హ్యుమానిటీస్‌లో బ్యాచిలర్ డిగ్రీ చదివిన అభ్యర్థులు ఎక్స్‌హెచ్ పేపర్ పేరుతో ఎకనామిక్స్/ఇంగ్లిష్/లింగ్విస్టిక్స్/ సోషియాలజీ/సైకాలజీ/ఫిలాసఫీ సబ్జెక్ట్‌లలో పరీక్షకు హాజరు కావచ్చు. అభ్యర్థులు ఏ సబ్జెక్ట్‌కు హాజరవ్వాలనుకుంటున్నారో దరఖాస్తు సమయంలోనే తెలియజేయాల్సి ఉంటుంది.

హ్యుమానిటీస్‌తో స్కాలర్‌షిప్ అవకాశం

గేట్ 2021లో హ్యుమానిటీస్ పేపర్‌ను ప్రవేశ పెట్టడం వల్ల ఇంజనీరింగ్ విద్యార్థులకు లభించినట్లే.. హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ అభ్యర్థులు సైతం స్కాలర్‌షిప్ సదుపాయం పొందే వీలుంటుంది. ఇప్పటి వరకు విద్యార్థులు ఆయా ఐఐటీలు వేర్వేరుగా నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల ద్వారా అడ్మిషన్ ఖరారు చేసుకుంటున్నా.. ఎలాంటి ఆర్థిక చేయూత లభించట్లేదు.

మూడో సంవత్సరం విద్యార్థులూ అర్హులే

ఇప్పటి వరకు బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకే గేట్‌కు అర్హత ఉండేది. తాజాగా గేట్-2021లో బీటెక్ మూడో సంవత్సరం(ప్రీ ఫైనల్ ఇయర్) విద్యార్థులకు కూడా అవకాశం కల్పించారు. ఫలితంగా మూడో సంవత్సరంలోనే గేట్‌కు హాజరై మంచి స్కోర్ రాకుంటే.. బలాలు, బలహీనతలు బేరీజు వేసుకొని, ఫైనలియర్‌లో మరోసారి గేట్‌కు హాజరయ్యే అవకాశం ఉంటుంది. గేట్ స్కోర్‌కు మూడేళ్ల వాలిడిటీ ఉండటం వల్ల మూడో సంవత్సరంలోనే మంచి స్కోర్ తెచ్చుకుంటే.. చివరి సంవత్సరంలో పూర్తి స్థాయిలో అకడెమిక్స్, ప్లేస్‌మెంట్స్‌పై దృష్టి పెట్టే సమయం లభిస్తుంది.

రెండు పేపర్లకు అనుమతి

గేట్-2021 పరంగా మరో ప్రధాన మార్పు.. ఇంజనీరింగ్ అభ్యర్థులు రెండు పేపర్లకు హాజరయ్యే అవకాశం కల్పించడం. ఇంతకాలం ఒక పేపర్‌కు మాత్రమే అర్హత ఉండేది. ఇంటర్ డిసిప్లినరీ దృక్పథాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తాజాగా కోర్ సబ్జెక్ట్‌తోపాటు మరో సబ్జెక్ట్‌ను కూడా ఎంచుకునే అవకాశాన్ని కల్పించారు. అభ్యర్థులు బీటెక్‌లో చదివిన కోర్ సబ్జెక్ట్‌ను బట్టి అర్హత ఉన్న మరో సబ్జెక్ట్‌ను గేట్ నిర్వాహక కమిటీ నిర్ధారించింది. దీంతో అభ్యర్థులు ఆ నిర్దిష్ట సబ్జెక్ట్‌నే రెండో పేపర్‌గా ఎంచుకోవాల్సి ఉంటుంది.

పరీక్ష విధానం

- గేట్ పరీక్ష మొత్తం మూడు గంటల వ్యవధిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది.
- మొత్తం 65 ప్రశ్నలను 100 మార్కులకు అడుగుతారు.
- జనరల్ ఆప్టిట్యూడ్ విభాగం 15 మార్కులకు ఉంటుంది. ఎంచుకున్న సబ్జెక్టుకు 85 మార్కులు కేటాయించారు.

ఎంసీక్యూ, ఎంఎస్‌క్యూ, ఎన్‌ఏటీ ప్రశ్నలు

గేట్‌లో అన్ని పేపర్లలోనూ ఎంసీక్యూ(బహుళైచ్ఛిక), ఎంఎస్‌క్యూ(మల్టిపుల్ సెలక్ట్ క్వొశ్చన్స్), ఎన్‌ఏటీ(న్యూమరికల్ ఆన్సర్ టైప్) ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి అభ్యర్థులు చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ముఖ్యంగా మల్టిపుల్ సెలక్ట్ క్వొశ్చన్స్ విధానంలో ఒకటి కంటే ఎక్కువ ఆప్షన్లు సమాధానంగా ఉండే ప్రశ్నలు ఎదురవుతాయి. ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలంటే.. సంబంధిత టాపిక్‌పై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి.

ఎక్స్‌హెచ్ పేపర్ స్వరూపం

- గేట్‌లో కొత్తగా ప్రవేశ పెట్టిన హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పేపర్ కూడా 65 ప్రశ్నలతో వంద మార్కులకు నిర్వహిస్తారు.
- ఇందులో జనరల్ ఆప్టిట్యూడ్ నుంచి 10 ప్రశ్నలు 15 మార్కులకు ఉంటాయి. ఇందులో ఒక మార్కు ప్రశ్నలు అయిదు, రెండు మార్కుల ప్రశ్నలు అయిదు అడుగుతారు.
- రీడింగ్ అండ్ కాంప్రహెన్షన్ విభాగం పేరుతో 25 మార్కులకు పదిహేను ప్రశ్నలు ఉంటాయి. వీటిలో అయిదు ఒక మార్కు ప్రశ్నలు, రెండు మార్కుల ప్రశ్నలు 10 ఎదురవుతాయి.
- సబ్జెక్ట్ కొశ్చన్స్ విభాగం నుంచి 40 ప్రశ్నలు 60 మార్కులకు ఉంటాయి. వీటిలో ఒక మార్కు ప్రశ్నలు 20, రెండు మార్కుల ప్రశ్నలు 20 అడుగుతారు.

బేసిక్స్‌పై పట్టు

గేట్‌లో బెస్ట్ స్కోర్ సాధించి ఐఐటీల్లో అడుగుపెట్టేందుకు మార్గం సుగమం చేసుకోవాలంటే.. అభ్యర్థులు తాము ఎంచుకున్న సబ్జెక్ట్‌లో బేసిక్స్ నుంచి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ వరకూ.. అన్ని విషయాలపై అన్ని కోణాల్లో అవగాహన పెంచుకోవాలి. అప్పుడే ప్రశ్న ఎలా అడిగినా.. సమాధానం ఇచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ప్రతి టాపిక్‌కు సంబంధించి ప్రాథమిక భావనలపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవాలి.

సిలబస్‌పై స్పష్టత

గేట్ ప్రిపరేషన్ పరంగా అభ్యర్థులు ముందుగా సిలబస్‌ను ఆసాంతం పరిశీలించి స్పష్టత తెచ్చుకోవాలి. ఆ తర్వాత గేట్ సిలబస్‌ను అకడమిక్ సిలబస్‌తో అనుసంధానం చేసుకుంటూ.. ప్రిపరేషన్ సాగించాలి. వీక్లీ టెస్ట్‌లు, మాక్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరు కావడం కూడా మేలు చేస్తుంది.

ఆన్‌లైన్ టూల్స్‌పై అవగాహన

గేట్ పరీక్ష పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతుంది. కాబట్టి అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో పరీక్షకు హాజరయ్యే విషయంలోనూ పరిపూర్ణత సాధించాలి. ముఖ్యంగా వర్చువల్ కాలిక్యులేటర్ వినియోగం, ఆన్‌స్క్రీన్ ఆన్సర్స్ రికగ్నిషన్ వంటి అంశాలపై అవగాహన పొందాలి. ఇందుకోసం వీలైతే ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌లకు హాజరవడం ఉపయుక్తంగా ఉంటుంది.

వెయిటేజీని అనుసరిస్తూ.. ప్రిపరేషన్

అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించి ఆయా టాపిక్స్, వాటికి గత అయిదారేళ్లుగా గేట్‌లో లభిస్తున్న వెయిటేజ్, అకడమిక్‌గా ఉన్న వెయిటేజీ ప్రాధాన్యాన్ని అనుసరిస్తూ ప్రిపరేషన్ సాగించాలి. డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారానికి ప్రిపరేషన్ పూర్తి చేసుకునేలా టైమ్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఆ తర్వాత అందుబాటులో ఉన్న సమయంలో ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌లు, మాక్ టెస్ట్‌లకు హాజరవ్వాలి. ఇలా ఇప్పటి నుంచే నిర్దిష్ట ప్రణాళికతో అడుగులు వేస్తే.. పరీక్షలో మంచి స్కోర్ సొంతం చేసుకునే అవకాశం లభిస్తుంది.

గేట్-2021 ముఖ్య సమాచారం

- **గేట్‌లో మొత్తం పేపర్ల సంఖ్య :** 27
- **అర్హత:** ఇంజనీరింగ్/టెక్నాలజీ/ఆర్కిటెక్చర్/కామర్స్/ సైన్స్/ఆర్ట్స్ విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. ఆయా కోర్సుల చివరి సంవత్సరం విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. బీటెక్ విద్యార్థుల విషయంలో మూడో సంవత్సరం విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు:** సెప్టెంబర్ 14, 2020 – సెప్టెంబర్ 30, 2020
- **ఆన్‌లైన్ అడ్మిట్ కార్డ్ సదుపాయం:** జనవరి 8, 2021 నుంచి.
- **పరీక్ష తేదీలు:** 2021 ఫిబ్రవరి 5, 6, 7, 12, 13, 14 తేదీల్లో రోజుకు రెండు సెషన్ల (ఉదయం 9:00-12:00, 3:00 -6:00)లో పరీక్ష జరుగుతుంది.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://gate.iitb.ac.in

అడ్మిషన్స్

ఐఎంయూలో బీటెక్, బీఎస్సీ లేటరల్ ఎంట్రీ

భారత ప్రభుత్వ షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ (ఐఎంయూ)... 2020-21 విద్యాసంవత్సరానికి లేటరల్ ఎంట్రీ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సులు:** బీటెక్ మెరైన్ ఇంజనీరింగ్ (కోల్‌కతా, ముంబై పోర్ట్, చెన్నై క్యాంపస్‌లు); బీటెక్ నావల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషియన్ ఇంజనీరింగ్(విశాఖపట్నం క్యాంపస్); బీఎస్సీ నాటికల్ సైన్స్(నవీ ముంబై, కొచ్చిన్, చెన్నై క్యాంపస్‌లు)
- **అర్హత:** సంబంధిత విభాగాల్లో డిప్లొమా(ఇంజనీరింగ్), బీఎస్సీ ఉత్తీర్ణత.
- **దరఖాస్తులకు చివరి తేది:** 01.09.2020
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://www.imu.edu.in/

ఆర్ఐఎంసీ, డెహ్రాడూన్‌లో ఎనిమిదో తరగతి ప్రవేశాలు

డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ కాలేజీ(ఆర్ఐఎంసీ)లో ఎనిమిదో తరగతి ప్రవేశాలకు తెలంగాణకు చెందిన బాలుర నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ).. దరఖాస్తులు కోరుతోంది.

- పరీక్ష: రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్(ఆర్ఐఎంసీ), డెహ్రాడూన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్
- **అర్హత:** 7వ తరగతి ఉత్తీర్ణులైన బాలురు మాత్రమే అర్హులు.
- **వయసు:** 02.07.2008 నుంచి 01.01.2010 మధ్య జన్మించి ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ప్రవేశ పరీక్ష తేది:** 2020 డిసెంబర్1,2 తేదీల్లో
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **దరఖాస్తు విధానం:** ఆర్ఐఎంసీ డెహ్రాడూన్ నుంచి అప్లికేషన్ ఫామ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తిచేసిన దరఖాస్తుకు ఇతర ధృవపత్రాలు జతచేసి.. టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి పంపించాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
- **వెబ్‌సైట్:** https://www.tspsc.gov.in/

సీయూఓలో ఎంబీఏ

కొరాపూట్(ఒడిషా)లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఒడిషా(సీయూఓ).. 2020 విద్యాసంవత్సరానికి ఎంబీఏలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** ఎంబీఏ(ఎగ్జిక్యూటివ్) ప్రోగ్రాం-2020
- **అర్హత:** బ్యాచిలర్స్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ అప్టిట్యూడ్ టెస్ట్(ఈమెట్) ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 07.09.2020
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://cuo.ac.in/

అప్రెంటిస్

కొచ్చిన్‌షిప్ యార్డ్‌లో 139 అప్రెంటిస్ ఖాళీలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మినీ రత్న కంపెనీ..కొచ్చీలోని కొచ్చిన్‌షిప్ యార్డ్ లిమిటెడ్.. అప్రెంటిస్ ఖాళీ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 139
- **అప్రెంటిస్ వివరాలు:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-67, టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటిస్-72.
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెరైన్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కంప్యూటర్ ఇంజనీరింగ్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా (ఇంజనీరింగ్), బీఈ/బీటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.com/

పవర్ గ్రిడ్‌లో 33 అప్రెంటిస్ ఖాళీలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ.. గురుగ్రామ్‌లోని పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ .. అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.



- **మొత్తం ఖాళీల సంఖ్య:** 33
- **అప్రెంటిస్ వివరాలు:** ఎగ్జిక్యూటివ్(హ్యూమన్ రిసోర్సెస్)
- **అర్హత:** ఎంబీఏ(హెచ్‌ఆర్)/ఎంఎస్‌డబ్ల్యూ/ పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ పర్సనల్‌మేనేజ్‌మెంట్/పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://www.powergridindia.com/

ఈసీఐఎల్‌లో 285 ఐటీఐ ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలు

అటామిక్ ఎనర్జీ విభాగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్)... అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 285
- **అప్రెంటిస్ వివరాలు:** ఐటీఐ ట్రేడ్ అప్రెంటిషిప్
- **విభాగాలు:** ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, కార్పెంటర్, వెల్డర్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ(ఎన్‌సీవీటీ) ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఐటీఐలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
- **వెబ్‌సైట్:** http://www.ecil.co.in/

స్కాలర్‌షిప్స్/ఫెలోషిప్స్

ఐఐటీ ఖరగ్‌పూర్ కోరల్ ఫెలోషిప్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)-ఖరగ్‌పూర్ 2020 ఏడాదికి గానుకోరల్ జూనియర్ / సీనియర్ ఫెలోషిప్‌లకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తోంది.

- **అర్హతలు :** సైన్స్ లేదా ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అలాగే నెట్/గేట్ పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలి. అంతేకాకుండా రిమోట్ సెన్సింగ్, మోడలింగ్‌లో అనుభవం కలిగిన వారై ఉండాలి.
- **సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కోసం 2 ఏళ్ల పాటు** సంబంధిత రంగంలో పనిచేసినవారై ఉండాలి.
- **వయసు :** 27 ఏళ్లకు మించకూడదు.
- **ప్రైజెస్ అండ్ రివార్డ్స్ :** ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 31,000 అందిస్తారు.
- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులకు చివరి తేదీ :** 31.08.2020
- **వెబ్‌సైట్ :** http://www.iitkgp.ac.in/

దలైలామా ట్రస్ట్ పోస్ట్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్

ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, టిబెటన్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అండ్ వేల్ఫేర్ ఫండ్ అర్హులైన అభ్యర్థులకు దలైలామా ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్‌లను అందిస్తుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు.

- **అర్హతలు :** ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీని చదువుతున్నవారై ఉండాలి.
- **ప్రైజెస్ అండ్ రివార్డ్స్ :** ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన వారికి నగదు రూపంలో బహుమతిని అందిస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ :** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://tibet.net/thedalailama-trust-scholarship-2020/

నేషనల్ మెరిటోరియస్ ఇన్వెన్షన్ అవార్డ్స్ ఎన్ఆర్డీసీ

NATIONAL RESEARCH DEVELOPMENT CORPORATION
నేషనల్ రిసెర్చ్ డివెలప్‌మెంట్ కార్పొరేషన్
(An Enterprise of DSIR)
Ministry of Science and Technology, Govt. Of India
Facilitating Technology Transfer Since 1953

నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశంతో నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్డీసీ) అందించే నేషనల్ మెరిటోరియస్ ఇన్వెన్షన్ అవార్డ్స్ 2020కి నోటిఫికేషన్ వెలువడింది. ఇందులో నేషనల్ ఇన్నోవేషన్ అవార్డ్, నేషనల్ సోషైటల్ ఇన్నోవేషన్ అవార్డ్, నేషనల్ బడ్డింగ్ ఇన్నోవేటర్స్ అవార్డ్స్‌గా మూడు విభాగాల్లో మెరిటోరియస్ ఆవిష్కరణలకు వీటిని అందిస్తారు. పన్ను రహితంగా నగదు రూపంలో ఈ అవార్డును ఇస్తారు.

- **అర్హతలు :** సైంటిస్ట్‌లు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, బ్యాచిలర్, మాస్టర్స్, డాక్టోరల్ (పీహెచ్‌డీ) డిగ్రీలను అభ్యసించే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు :** 28 ఏళ్లకు మించకుండా ఉండాలి.
- **ప్రైజెస్ అండ్ రివార్డ్స్ :** ఎన్ఆర్డీసీ అందించే నేషనల్ మెరిటోరియస్ ఇన్వెన్షన్ అవార్డ్స్ ఎంపికై వారికి రూ.5,00,000 వరకు నగదు బహుమతిని అందిస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ :** 31.08.2020
- **వెబ్‌సైట్ :** http://nrdcindia.com/Pages/Awards

ఉద్యోగాలు

గుంటూరులో కోఆర్డినేటర్లు

గుంటూరు జాయింట్ కలెక్టర్ కార్యాలయం ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 3**

- ఉద్యోగాలు: జిల్లా కోఆర్డినేటర్, అసిస్టెంట్ జిల్లా కోఆర్డినేటర్, టౌన్ కోఆర్డినేటర్.
- అర్హత: ప్రథమ శ్రేణి మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు తెలుగు, ఇంగ్లీషు డ్రాఫ్టింగ్ స్కిల్స్ ఉండాలి. ఎంఐఎస్ రిపోర్టులు తయారుచేయడంలో అవగాహన అవసరం. డేటా అనలైజింగ్ స్కిల్స్‌లో జిల్లా కోఆర్డినేటర్‌కు మూడేళ్లు, మిగిలినవారికి ఏడాది అనుభవం ఉండాలి.
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 1
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
- చిరునామా: పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టరు, కలెక్టరు కార్యాలయం, గుంటూరు.
- ఈమెయిల్: jcvswsgntrecruitment@gmail.com
- వెబ్‌సైట్: guntur.ap.gov.in

విజయవాడలో ఎస్ఆర్ఎఫ్‌లు

విజయవాడలోని రీజనల్ ఆయుర్వేద రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్కిన్ డిజార్డర్స్ కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- **ఖాళీలు: 5**
- ఉద్యోగాలు: సీనియర్ రీసెర్చ్ ఫెలోలు 4, కన్సల్టెంట్ - బయోకెమిస్ట్రీ 1
- అర్హత: ఎస్ఆర్ఎఫ్‌లకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బీఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. ఆయుష్, ఐసీఎంఆర్, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ రీసెర్చ్ ప్రాజెక్టుల్లో పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. సైంటిఫిక్ డాక్యుమెంట్లు, ఆర్టికల్స్, టెక్నికల్ రిపోర్టులకు సంబంధించి డ్రాఫ్టింగ్, ఎడిటింగ్ స్కిల్స్ ఉండాలి. కన్సల్టెంట్‌కు ఎండీ (బయో కెమిస్ట్రీ / పాథాలజీ) పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్ / స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో గుర్తింపు పొంది ఉండాలి.
- వయసు: జనవరి 1 నాటికి ఎస్ఆర్ఎఫ్‌లకు 35 ఏళ్లు, కన్సల్టెంట్‌కు 40 ఏళ్లు మించకూడదు.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఇంటర్వ్యూ: ఆగస్టు 29
- వెబ్‌సైట్: www.ccras.nic.in

దిక్సూచి



ఖాళీల వివరాలు

- మొత్తం 70 సీట్లు ఉన్నాయి.
- తెలుగు రాష్ట్రాల అభ్యర్థుల కోసం వెంకటగిరి ఎస్ పీకేఎం ఐఐహెచ్‌టీ క్యాంపస్‌లో 47 సీట్లు కేటాయించారు.
- తమిళనాడు, సేలం ఐఐహెచ్‌టీలో 11; కర్ణాటక, గడగ్ కెహెచ్‌టీఐలో 4 సీట్లు ఉన్నాయి.
- ఒడిశా, బర్గర్ ఐఐహెచ్‌టీలో తెలంగాణ అభ్యర్థులకు 8 సీట్లు ప్రత్యేకించారు.

నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ డిప్లామా కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సు వ్యవధి మూడేళ్లు. కోర్సు చివరలో 'అప్పారెల్ అండ్ గార్మెంట్ మేకింగ్ టెక్నాలజీ' అంశాన్ని అదనంగా బోధిస్తారు. ఈ కోర్సుకు తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెంకటగిరి ఐఐహెచ్‌టీలో

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ

అర్హతల వివరాలు

- 10వ తరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
- జూలై 1 నాటికి జనరల్, బీసీ అభ్యర్థులకు 15 నుంచి 23 ఏళ్ల మధ్య; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 15 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.

స్టయిపెండ్

- కోర్సులో ప్రవేశం పొందిన అభ్యర్థులకు స్టయిపెండ్ సౌకర్యం కల్పిస్తారు.
- మొదటి సంవత్సరం నెలకు రూ.1000; రెండో సంవత్సరం నెలకు రూ.1100; మూడో సంవత్సరం నెలకు రూ.1200 ఇస్తారు.

వసతి సౌకర్యం

- బాలికలకు, మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశం పొందిన బాలురకు వసతి సౌకర్యం లేదు.
- కొవిడ్ - 19 పరిస్థితులను అనుసరించి రెండు, మూడు సంవత్సరాలు చదువుతున్న బాలురకు వసతి సౌకర్యం కల్పిస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.100
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 31
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- వెబ్‌సైట్: www.iihtvgr.com

ఎంపిక విధానం

- 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ప్రస్తుతం రాష్ట్రంలో 10వ తరగతి మార్కులు ప్రకటించనందున అభ్యర్థుల ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని అభ్యర్థులకు తర్వాత తెలియజేస్తారు.

SCHOLARSHIP ALERT

CORAL Junior/Senior Research Fellowship 2020

Description: Indian Institute of Technology Kharagpur invites applications for IIT Kharagpur CORAL Junior/Senior Research Fellowship 2020 from postgraduate degree holders. The fellows are required to work on the project titled, "A Biotechnological Approach to Elucidate Adaptation Mechanism, Migration Pattern and Reproductive Biology of Indicator Temperate Alpine Plants in the Himalayas in Response to Changing Climate(BBI)".
Eligibility: The fellowship is open for candidates below 27 years of age who hold a master's degree in Science or Engineering. They must be NET/GATE qualified and have relevant experience in remote sensing and modelling. They must have 2-years of relevant experience (for SRF).
Prizes & Rewards:up to INR 31,000 per month
Last Date to Apply: 31-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/KGP5

The Dalai Lama Trust Postgradute Scholarship 2020

Description: The Department of Education, Tibetan Children's Educational and Welfare Fund invites applications for The Dalai Lama Trust Postgraduate Scholarship 2020 from postgraduate degree applicants.
Eligibility: The scholarship is open for postgraduate degree applicants who have consistently performed well in academics but couldn't score well in the exam (Recommendation from school required), OR are responsible, sincere, honest and bearing good moral conduct (Recommendation from school required), OR are orphan, semi-orphan or belong to destitute family (Recommendation from Tibetan Settlement Office required).
Prizes & Rewards: Variable awards
Last Date to Apply: 31-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/DLT3

National Meritorious Invention Awards NRDC 2020

Description: National Research Development Corporation (NRDC) invites applications for National Meritorious Invention Awards NRDC 2020 from Indian students. It offers tax-free cash awards to meritorious inventions in three categories i.e., National Innovation Award, National Societal Innovation Award and National Budding Innovators Award.
Eligibility: The awards are meant for scientists, working professionals and students pursuing bachelor's, master's and doctoral (PhD) degree programme. The age of the students should be below 28 years.
Prizes & Rewards: Up to INR 5 Lakh
Last Date to Apply: 31-08-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/NMI5

Courtesy: www.buddy4study.com

దిక్సూచి

సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగాల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది. మొత్తం 209 పోస్టులు ఉన్నాయి. రాతపరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

UPSC

సీఏపీఎఫ్‌లో 209 పోస్టులు

ఖాళీల వివరాలు

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్)	78
సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)	13
సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్)	69
ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటీబీపీ)	27
సశస్త్ర సీమబల్(ఎస్ఎస్‌బీ)	22

అర్హతలు

బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. అభ్యర్థి వయసు 2020 ఆగస్టు 1 నాటికి 20-25 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలవారికి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు రూ.200. ఎస్సీ/ఎస్టీ/మహిళ అభ్యర్థులను ఫీజు చెల్లింపు నుంచి మినహాయించారు.

ఎంపిక విధానం

ఎంపిక ప్రక్రియలో నాలుగు దశలు ఉంటాయి. మొదటిది రాత పరీక్ష, రెండోది ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్/ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్(పీఈటీ)& మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, మూడోది ఇంటర్వ్యూ/పర్సనాల్టీ టెస్ట్, చివరి దశ ఫైనల్ సెలెక్షన్/మెరిట్. నిర్దేశించిన విధంగా వివిధ దశల్లో అర్హత సాధిస్తేనే ఒకదాని తరవాత మరొకటి రౌండ్‌కు హాజరయ్యే అవకాశం లభిస్తుంది.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** సెప్టెంబరు 7
- **అప్లికేషన్ విత్‌డ్రా తేదీలు:** సెప్టెంబరు 14 నుంచి 20 వరకు
- **పరీక్ష తేదీ:** డిసెంబరు 20
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in

పరీక్ష విధానం

యూపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్ష జరుగుతుంది. పరీక్షను రెండు సెషన్స్‌లో నిర్వహిస్తారు. పేపర్-1 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్ నుంచి 250 మార్కులకు పేపర్-1, జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రహెన్షన్‌కు సంబంధించి 200 మార్కులకు పేపర్-2 ఉంటాయి. ఇంటర్వ్యూ 150 మార్కులకు ఉంటుంది. పేపర్-1లో ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. మైనస్ మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికి 1/3 వంతు మార్కు కోత విధిస్తారు.

ఫిజికల్ అండ్ మెడికల్ స్టాండర్డ్స్

- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులకు 165 సెం.మీ. ఎత్తు, 81 సెం.మీ ఛాతీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. వ్యాకోచించుకోవాలి, 50 కేజీల బరువు ఉండాలి. మహిళ అభ్యర్థులు 157 సెం.మీ. ఎత్తు, 46 కేజీల బరువు ఉండాలి.
- **ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్(పీఈటీ):** పురుష అభ్యర్థులు 100 మీ. పరుగును 16 సెకన్లలో, 800 మీ. పరుగును 3 ని. 45 సెకన్లలో పూర్తి చేయాలి. మూడు ఛాన్స్‌లో 3.5 మీ. లాంగ్ జంప్, 7.26 కేజీల షాట్‌పుట్‌ను 4.5 మీ. విసరాలి; మహిళ అభ్యర్థులు 100 మీ. పరుగును 18 సెకన్లలో, 800 మీ. పరుగును 4 ని. 45 సెకన్లలో పూర్తి చేయాలి. మూడు ఛాన్స్‌లో 3 మీ. లాంగ్ జంప్ దూకాలి.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
28-8-2020

ఉద్యోగ సమాచారం

పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లో కంపెనీ సెక్రటరీ

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ.. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(పీజీసీఐఎల్)..ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **అర్హత:** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ)లో అసోసియేట్ మెంబర్ అయి ఉండాలి. సంబంధిత అనుభవం ఉండాలి.
- **వయసు:** 12.09.2020 నాటికి 29 ఏళ్లకు మించరాదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 12.09.2020
- **వెబ్‌సైట్:** www.powergridindia.com/

సెంట్రల్ రైల్వేలో స్పెషలిస్ట్ పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న సెంట్రల్ రైల్వే ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్/ సూపర్ స్పెషలిస్ట్‌లు
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **విభాగాలు:** కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, ఫిజీషియన్, డెర్మటాలజిస్ట్, రేడియాలజిస్ట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, పోస్టు డాక్టోరల్(డీఎం/ఎంసీహెచ్)ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 21.09.2020
- **వెబ్‌సైట్:** https://cr.indianrailways.gov.in

ఎస్‌టీపీఐ-బెంగళూరులో ఉద్యోగాలు

బెంగళూరులోని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీపీఐ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
- **పోస్టుల వివరాలు:** మెంబర్ టెక్నికల్ సపోర్ట్ స్టాఫ్, అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పదో తరగతి, ఐటీఐ, డిగ్రీ(ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ఐటీ/టెలికమ్యూనికేషన్/కామర్స్), బీకాం, ఎంబీఏ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** స్క్రీనింగ్, రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.09.2020
- **వెబ్‌సైట్:** http://blr.stpi.in/

ఆయిల్ ఇండియాలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ.. ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఐఓఎల్).. అసోం, అరుణాచల్ ప్రదేశ్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** ఆపరేటర్(హెచ్ఎంవీ)
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 36
- **అర్హత:** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
- **వెబ్‌సైట్:** https://www.oil-india.com/

ఎస్‌సీఆర్-సికింద్రాబాద్‌లో ఉద్యోగాలు

సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్‌సీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 42
- **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ డాక్టర్, మెడికల్ ప్రాక్టీషనర్, నర్సింగ్‌సిస్టర్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పదోతరగతి, ఇంటర్మీడియెట్, డిప్లొమా, నర్స్ అండ్ మిడ్‌వైఫరీ, ఎంబీబీఎస్, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** టెలిఫోనిక్/ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.08.2020
- **వెబ్‌సైట్:** scr.indianrailways.gov.in

యూపీఎస్సీలో 35 ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 35
- **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్-24, రీసెర్చ్ ఆఫీసర్-01, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్-03, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్-07.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులు/ స్పెషలైజేషన్లలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్ , పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.09.2020
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in/

ఐఐటీ గువహాటిలో ఖాళీలు

గువహాటిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సిస్టమ్ ఇంజనీర్, ఆఫీస్ అసిస్టెంట్, అటెండెంట్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పదోతరగతి, బీఈ/బీటెక్, ఎంబీఏ/ఎమ్మెస్సీ/ఎంకామ్/ఎంఏ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** rnd_recruitment@iitg.ac.in
- **ఇంటర్వ్యూ తేది:** 07.09.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 01.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iitg.ac.in/

డీఆర్‌డీవో-డీఎల్‌ఆర్‌ఎల్‌లో జేఆర్ఎఫ్

డీఆర్‌డీవోకి చెందిన హైదరాబాద్‌లోని డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ లేబొరేటరీ(డీఎల్ఆర్ఎల్)... జేఆర్ఎఫ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్స్(జేఆర్ఎఫ్)
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 10(ఈసీఈ-07, మెకానికల్ ఇంజనీరింగ్-03)
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
- **వయసు:** 28 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/

సివిల్స్ ప్రత్యేకం
ఇలా చదివితే సివిల్స్‌లో విజయం మీదే..

గ్రూప్స్ ప్రత్యేకం
గ్రూప్ 1-2 లో ఉద్యోగం సాధించడం ఎలా..?

GET IT ON Google Play | Available on the App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఐఐఎస్సీ, ఐఐటీలు దేశం గర్వించదగ్గ విద్యాసంస్థలు. వీటిలో ఏ కోర్సు చదివినా కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లడం ఖాయం. తాజాగా ఐఐటీలు, ఐఐఎస్సీలో ఎమ్మెస్సీ, జాయింట్ ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ, ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ డ్యూయల్ డిగ్రీ, మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్, పోస్ట్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్స్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలకు వీలుకల్పించే జాయింట్ అడ్మిషన్ టెస్టు ఫర్ మాస్టర్స్ (జామ్)- 2021కు నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో.. జామ్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్న ఇన్‌స్టిట్యూట్‌లు, కోర్సులు, టెస్టు పేపర్లు, పరీక్ష విధానం గురించి తెలుసుకుందాం..

జామ్‌లో జయం ఇలా!

- ఐఐఎస్సీ, ఐఐటీల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు జామ్ 2021 నోటిఫికేషన్ విడుదల
- నిర్వహణ సంస్థ ఐఐఎస్సీ బెంగళూరు
- ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష
- దరఖాస్తులకు చివరి తేది: అక్టోబర్ 15

జామ్ 2021 ముఖ్యసమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- దరఖాస్తు ఫీజు: ఒక పేపర్‌కు రూ.1500, రెండు పేపర్లకు రూ.2100, మహిళలు/ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూడీ కేటగిరీ అభ్యర్థులకు ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1050
- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: సెప్టెంబరు 10,2020
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 15,2020
- అడ్మిట్ కార్డుల జారీ: జనవరి 5, 2021
- పరీక్ష తేదీ: ఫిబ్రవరి 14, 2021
- ఫలితాల వెల్లడి: మార్చి 20, 2021
- వెబ్‌సైట్: https://jam.iisc.ac.in

ఇన్‌స్టిట్యూట్‌లు

ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ-ఖిలాయ్, భువనేశ్వర్, బాంబే, ఢిల్లీ, ధన్‌బాద్, గాంధీనగర్,గువహటి, హైదరాబాద్,ఇండోర్, జోధ్‌పూర్, కాన్పూర్, ఖరగ్‌పూర్, మద్రాస్, మండి, పాలక్కడ్, పట్నా, రూర్కీ, రోపార్, తిరుపతి, వారణాసి. వీటితోపాటు ఎన్ఐటీలు, ఐసర్‌లు, ఐఐఈఎస్‌టీ శిబ్‌పూర్, ఎస్ఎల్ఐఈటీ పంజాబ్‌లు జామ్ స్కోరును అంగీకరిస్తున్నాయి.

టెస్టు పేపర్లు

జామ్‌ను ఏడు పేపర్లలో నిర్వహిస్తున్నారు. అవి..- బయోటెక్నాలజీ, - కెమిస్ట్రీ, - ఎకనామిక్స్, - జియాలజీ, - మ్యాథమెటిక్స్, - మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్, - ఫిజిక్స్. అభ్యర్థి గరిష్టంగా రెండింటికి హాజరవ్వొచ్చు.

కోర్సులు

- ఎమ్మెస్సీ(రెండేళ్లు), మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్(రెండేళ్లు), జాయింట్ ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ, ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ డ్యూయల్ డిగ్రీ, పోస్ట్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్స్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్.

అర్హత

- సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా 5.5 సీజీపీఏ ఉండాలి.

పరీక్ష స్వరూపం

- జామ్‌ను ఆన్‌లైన్‌లో మల్టిపుల్ చాయిస్ విధానంలో నిర్వహిస్తారు. పరీక్ష వ్యవధి మూడు గంటలు. 100 మార్కులకు 60 ప్రశ్నలను అడుగుతారు. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
- సెక్షన్ ఎ: 30 మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్స్(ఎంసీక్యూ)ఉంటాయి. ఇందులో 10 ఒక మార్కు, 20 రెండు మార్కుల ప్రశ్నలు ఉంటాయి.
- సెక్షన్ బి: 10 మల్టిపుల్ సెలక్ట్ కొశ్చన్స్(ఎంఎస్‌క్యూ) ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు ఉంటాయి. వీటిలో ఒకటి కంటే ఎక్కువ సరైన సమాధానాలు ఉంటాయి.
- సెక్షన్ సి: 20 న్యూమరికల్ ఆన్సర్ టైప్ క్వశ్చన్స్ ఉంటాయి. ఇందులో 10 ప్రశ్నలకు 1 మార్కు, 10 ప్రశ్నలకు 2 మార్కులు కేటాయించారు.
- ప్రతి తప్పు సమాధానానికి 1/3 వంతు మార్కు కోత విధిస్తారు.

ప్రవేశ విధానం

జామ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను మాత్రమే ప్రవేశాలకు పరిగణలోకి తీసుకుంటారు. ప్రవేశాలకు సంబంధించి అభ్యర్థులు ముందుగా జామ్ ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెసింగ్ సిస్టమ్ (జేఓఏపీఎస్)లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారంలు జేఓఏపీఎస్‌లో అందుబాటులో ఉంటాయి.

సిలబస్, ప్రిపరేషన్

కెమిస్ట్రీ

ఫిజికల్ కెమిస్ట్రీ: బేసిక్ మ్యాథమెటికల్ కాన్సెప్టులు, అటామిక్ అండ్ మాలిక్యులర్ స్ట్రక్చర్, థియరీ ఆఫ్ గ్యాసెస్, సాలిడ్ స్టేట్, కెమికల్ థర్మోడైనమిక్స్, కెమికల్ అండ్ ఫేజ్ ఈక్విలిబ్రియా, ఎలక్ట్రోకెమిస్ట్రీ, కెమికల్ కైనటిక్స్, అబ్సార్ప్షన్, స్పెక్ట్రోమెట్రి.

ఆర్గానిక్ కెమిస్ట్రీ: ఆర్గానిక్ కెమిస్ట్రీ అండ్ స్పెక్ట్రోమెట్రి బేసిక్ కాన్సెప్టులు, ఆర్గానిక్ రియాక్షన్ మెకానిజం, సింథటిక్ అప్లికేషన్స్, క్వాలిటేటివ్ ఆర్గానిక్ అనాలసిస్, నేచురల్ ప్రొడక్ట్స్ కెమిస్ట్రీ.ఆరోమాటిక్ అండ్ హెటిరోసైక్లిక్ కెమిస్ట్రీ.

ఇనార్గానిక్ కెమిస్ట్రీ: పిరియాడిక్ టేబుల్, కెమికల్ బాండింగ్, షేప్స్ ఆఫ్ కాంపౌండ్స్, మెయిన్ గ్రూప్ ఎలిమెంట్స్, ట్రాన్సిషన్ మెటల్స్, బయో ఇనార్గానిక్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ.

బయోటెక్నాలజీ

బయోటెక్నాలజీ పేపర్‌కు హాజరయ్యే అభ్యర్థులు బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్‌ను ప్రిపేర వ్వాల్సి ఉంటుంది. బయాలజీని టెన్త్, ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో ప్రిపేరవ్వాలి. జనరల్ బయాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ ఫిజియాలజీ, బేసిక్ బయోటెక్నాలజీ, మాలిక్యులర్ బయాలజీ, సెల్ బయాలజీ, మైక్రోబయాలజీ చాప్టర్లను ప్రిపేర వ్వాలి. కెమిస్ట్రీ సంబంధించి పదోతరగతి, ఇంటర్, డిగ్రీ పాఠ్యాంశాలను చదవాలి. మ్యాథ్స్, ఫిజిక్స్‌లను ఇంటర్ స్థాయిలో చదివితే సరిపోతుంది.

ఎకనామిక్స్

మైక్రో ఎకనామిక్స్, మాక్రో ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ ఫర్ ఎకనామిక్స్, ఇండియన్ ఎకానమీ, మ్యాథమెటిక్స్ ఫర్ ఎకనామిక్స్‌లను అధ్యయనం చేయాలి.

జియాలజీ

ప్లానెట్ ఎర్త్, జియో మార్ఫాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పాలియోంటాలజీ, స్టాటిగ్రఫీ, మినరలజీ, పెట్రోలజీ, ఎకనామిక్ జియాలజీ, అప్లయిడ్ జియాలజీలను చదవాలి.

మ్యాథమెటిక్స్

సీక్వెన్సెస్ అండ్ సిరీస్ ఆఫ్ రియల్ నంబర్స్, ఫంక్షన్స్ ఆఫ్ వన్/టూ/త్రీ రియల్ వేరియబుల్, ఇంటిగ్రల్ క్యాల్కులస్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, వెక్టార్ క్యాల్కులస్, గ్రూప్ థియరీ, లీనియర్ ఆల్జీబ్రా, రియల్ అనాలసిస్ పాఠ్యాంశాలను ప్రిపేరవ్వాలి.

మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్

ఈ పేపర్‌లో మ్యాథ్స్‌కు 40 శాతం, స్టాటిస్టిక్స్‌కు 60 శాతం వెయిటేజీ ఉంటుంది. మ్యాథ్స్‌లో సీక్వెన్సెస్ అండ్ సిరీస్, డిఫరెన్షియల్ క్యాల్కులస్, ఇంటిగ్రల్ క్యాల్కులస్, మాట్రిసెస్ చాప్టర్లను అధ్యయనం చేయాలి. స్టాటిస్టిక్స్‌లో ప్రాబబిలిటీ, ర్యాండమ్ వేరియబుల్స్, స్టాండర్డ్ డిస్ట్రిబ్యూషన్, జాయింట్ డిస్ట్రిబ్యూషన్, సాంప్లింగ్ డిస్ట్రిబ్యూషన్, లిమిట్ థీరమ్స్, ఎస్టిమేషన్, టెస్టింగ్ ఆఫ్ హైపో థీసిస్‌లను అధ్యయనం చేయాలి.

ఫిజిక్స్

మ్యాథమెటికల్ మెథడ్స్, మెకానిక్స్ అండ్ జనరల్ ప్రాపర్టీస్ ఆఫ్ మేటర్, ఆసిలేషన్స్, వేవ్స్ అండ్ ఆప్టిక్స్, ఎలక్ట్రిసిటీ అండ్ మ్యాగ్నటిజం, కైనటిక్ థియరీ, థర్మోడైనమిక్స్, మోడ్రన్ ఫిజిక్స్, సాలిడ్ స్టేట్ ఫిజిక్స్, డివైజెస్ అండ్ ఎలక్ట్రానిక్స్ పాఠ్యాంశాలను ప్రిపేరవ్వాలి.

మేటి ఇన్‌స్టిట్యూట్స్‌లో బయోటెక్

- జీపటీ-బి 2020 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
- బయోటెక్,అనుబంధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు
- ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతినెలా స్టూడెంట్‌షిప్

జీపటీ-బీ.. గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్-బయోటెక్నాలజీ! భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం తరపున రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఈ పరీక్షను నిర్వహిస్తోంది. ఈ పరీక్షలో సాధించిన స్కోర్ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థల్లో బయోటెక్నాలజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) కోర్సుల్లో చేరే అవకాశం లభిస్తుంది. ఆయా కోర్సుల్లో ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు ప్రతీ నెల స్టైఫండ్ సైతం అందుతుంది. కొవిడ్ కారణంగా గతంలో వాయిదా పడ్డ జీపటీ-బి 2020కు ప్రస్తుతం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ప్రవేశం కల్పించే కోర్సులు..అర్హతలు.. పరీక్ష విధానం గురించి తెలుసుకుందాం..

జీపటీ బీ పరీక్ష ద్వారా కేంద్ర బయోటెక్నాలజీ విభాగం మద్దతున్న ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ, ఎంవీఎస్సీ, ఎంటెక్ బయోటెక్నాలజీ, అనుబంధ విభాగాల్లో ఎమ్మెస్సీలో ప్రవేశాలు కల్పిస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న 62 భాగస్వామ్య విద్యాసంస్థల్లో 1221 సీట్లలో అభ్యర్థులకు ప్రవేశాలు కల్పిస్తారు. గతంలో కంబైన్డ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫర్ బయోటెక్నాలజీ (సీఈఈబీ)గా పిలిచే ఈ పరీక్షలను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) నిర్వహించేది.



జీపటీ-బయోటెక్నాలజీ

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జీవులు,వాటి నిర్మాణక్రమం, కృత్రిమ జీవజాలం వంటి వాటిపై మానవాభివృద్ధికి తోడ్పడే విధంగా పరిశోధనలు చేసే రంగమే.. బయోటెక్నాలజీ. ఇదో మల్టీడిసిప్లినరీ విభాగం. ప్రస్తుతం బయోటెక్నాలజీ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ నెలకొంది. కాబట్టి ఈ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించిన అభ్యర్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పొచ్చు. ప్రముఖ విద్యాసంస్థల్లో పీజీ బయోటెక్నాలజీ కోర్సుల్లో చేరాలనుకునే వారికి జీపటీ-బి చక్కటి మార్గం. ఆయా ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతినెలా స్టూడెంట్‌షిప్ కూడా లభిస్తుంది.

కోర్సులు-అర్హతలు

- ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ అగ్రిక ల్చర్ బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలు కోరుకునే విద్యార్థులు... డిగ్రీ(10+ 2+3) స్థాయిలో బీఎస్సీ (అగ్రికల్చర్/ హార్టికల్చర్/ అగ్రి బయోటెక్నాలజీ/ ఫారెస్ట్రీ/ బయోఇన్ఫ ర్మాటిక్స్/సెరీకల్చర్/ మైక్రోబయాలజీ/ బయాలజీ) కోర్సుల్లో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.
- ఎంటెక్ బయోటెక్నాలజీ/దాని అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకునే వారు బీఈ/బీటెక్ డిగ్రీ 60 శాతం మార్కులతో పూర్తిచేసి ఉండాలి.
- ఎంవీఎస్సీ యానిమల్ బయోటెక్నాలజీ కోర్సులు చేయాలనుకునే వారు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ స్థాయిలో బీవీఎస్సీ అండ్ ఏహెచ్‌ను 60 శాతం మార్కులతో పూర్తిచేయాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.

పరీక్షా విధానం

జీపటీ-బి పరీక్షను ఆన్‌లైన్(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. రెండు సెక్షన్(ఏ, బీ)లు ఉంటాయి. మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు అడుగుతారు. పరీక్షా సమయం మూడు గంటలు.

సెక్షన్-ఎ

ఇందులో 60 తప్పనిసరి మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఈ విభాగానికి సంబంధించి ఇంటర్ లేదా తత్సమాన స్థాయిలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ మెటిక్స్, బయాలజీల నుంచి ప్రశ్నలు అడుగు తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు చొప్పున కేటాయిస్తారు. అలాగే సెక్షన్ ఏలో నెగిటివ్ మార్కింగ్ విధానం కూడా ఉంది. ప్రతి తప్పు సమాధానానికి అర మార్కు కోత విధిస్తారు.

సెక్షన్-బి

ఈ విభాగానికి సంబంధించి 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. వీటిల్లో ఏవైనా 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి సరైన సమాధానానికి 3 మార్కులు లభిస్తాయి. అలాగే ప్రతి తప్పు సమాధానానికి 1 మార్కు కోత విధిస్తారు. సెక్షన్ బిలో ప్రశ్నలు డిగ్రీ స్థాయి బేసిక్ బయాలజీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, అనుబంధ విభాగాల నుంచి అడుగుతారు.

స్టూడెంట్‌షిప్

ఆయా భాగస్వామ్య ఇన్‌స్టిట్యూట్స్‌లో జీపటీ-బిలో స్కోర్ ఆధారంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతినెలా స్టూడెంట్‌షిప్ లభిస్తుంది. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, అనుబంధ విభాగాల విద్యార్థులకు నెలకు రూ.5000, ఎమ్మెస్సీ అగ్రికల్చర్ బయోటెక్నాలజీ వారికి నెలకు రూ.7500, ఎంటెక్ /ఎంవీఎస్సీ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.12000 స్టూడెంట్‌షిప్‌గా చెల్లిస్తారు. మొదటి ఏడాది చూపించిన ప్రతిభ ఆధారంగానే తదుపరి ఏడాది స్టూడెంట్‌షిప్ కొనసాగింపు ఆధారాపడి ఉంటుంది.

ముఖ్యమైన సమాచారం

- దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- దరఖాస్తులకు చివరి తేది: ఆగస్టు 30, 2020
- ఎడిట్ ఆప్షన్ : సెప్టెంబర్ 3-5వ తేదీ వరకు
- అడ్మిట్ కార్డ్ : సెప్టెంబర్ 22, 2020 నుంచి అక్టోబర్ 03,2020 వరకు
- పరీక్ష తేదీ : అక్టోబర్ 03, 2020
- వెబ్‌సైట్ : www.rcb.res.in/GATB.



దిక్సూచి

సాధారణం దిశగా... స్టడీ అబ్రాడ్

కరోనా నేపథ్యంలో విదేశాల్లో చదవాలనుకొనే విద్యార్థుల ప్రయత్నాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. దాదాపు ఆర్నెళ్ల తర్వాత పరిస్థితులు నెమ్మదిగా సాధారణ స్థితికి వస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలు విద్యార్థులకు వీసా జారీ ప్రక్రియను పునరుద్ధరించాయి. లాక్‌డౌన్‌కు ముందే అడ్మిషన్ పొందినవారికి మరింత త్వరగా, తేలిగ్గా వీసాల జారీకి ప్రణాళికలు రూపొందించాయి.

తెలుగు విద్యార్థులు ఉన్నత చదువులకు అధిక ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికా. ఢిల్లీతోపాటు హైదరాబాద్, ముంబయి, చెన్నై, కోల్‌కతాలోని అమెరికా ఎంబసీలు ఆగస్టు 17 నుంచి స్టూడెంట్ వీసా ప్రక్రియను ప్రారంభించాయి. కొవిడ్‌ను దృష్టిలో ఉంచుకొని పరిమిత సంఖ్యలో దరఖాస్తులను అనుమతిస్తున్నాయి. విద్యార్థుల అడ్మిషన్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. విద్యార్థులు తమ అడ్మిషన్ అవసరాలను బట్టి ఆన్‌లైన్‌లో స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చు.

హైదరాబాద్‌లో వీసా సెంటర్లు

- మనదేశ విద్యార్థుల కోసం ఫ్రాన్స్ దేశవ్యాప్తంగా ఏడు వీసా సెంటర్లను ప్రారంభించింది. హైదరాబాద్‌తోపాటు చైన్నై, ముంబయి, కోల్‌కతా, బెంగళూరు, కొచ్చి, ఢిల్లీలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతివారం కొన్ని దరఖాస్తులను ప్రాసెస్ చేస్తుంది. పోస్టు ద్వారా దరఖాస్తు చేయాలని ఫ్రాన్స్ సూచిస్తోంది. వీసా వచ్చిన విద్యార్థులు ఫ్రాన్స్ వెళ్లడానికి ముందుగా కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలి.

- జర్మనీ కూడా హైదరాబాద్, చెన్నై వీసా సెంటర్ల ద్వారా పరిమిత సంఖ్యలో దరఖాస్తులను ప్రాసెస్ చేయడం ప్రారంభించింది. విద్యార్థులు డి కేటగిరీ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. మాస్టర్స్, పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టొరల్ కోర్సుల్లో అడ్మిషన్, పూర్తి స్కాలర్‌షిప్ ఆఫర్ ఉన్న విద్యార్థులు వీసా కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించవచ్చు.

టెస్ట్ స్కోర్లకు సమయం

- ఆస్ట్రేలియా కూడా స్టూడెంట్ వీసాల జారీని మళ్లీ ప్రారంభించింది. పోస్ట్ స్టడీ వర్క్ వీసాల విషయంలో నిబంధలను సడలించింది. ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొంది ఆన్‌లైన్ క్లాసులకు హాజరవుతున్నవారికి, అడ్మిషన్ వాయిదా వేసుకున్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. లాంగ్వేజ్ టెస్ట్ స్కోర్లు చూపించడానికి మరింత సమయం ఇస్తున్నారు.

- కిరణ్ గల్లా
P2P ఓవర్సీస్ కన్సల్టెంట్స్

కెనడా మినహాయింపులు

- కెనడా కూడా ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక విధానాలను రూపొందించింది. దరఖాస్తు విషయంలో మినహాయింపులు కూడా ఇస్తోంది. కరోనా వల్ల ఏవైనా డాక్యుమెంట్లు అందుబాటులో లేకపోతే, దానికి కారణాలు తెలియజేస్తూ లెటర్ ఇస్తే సరిపోతుంది. విద్యార్హతలు, అడ్మిషన్ వివరాల ఆధారంగా వీసా అప్లికేషన్‌ను ప్రాసెస్ చేస్తుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం వీలుకాకపోతే పేపర్ దరఖాస్తులను కూడా అనుమతిస్తుంది. మార్చికి ముందే అడ్మిషన్ ఖరారైనా వారికి స్టడీ పర్మిట్ వీసాలు, ట్రావెల్ అంశాల్లో నిబంధనలను సరళతరం చేసింది.
- బ్రిటన్ కూడా కోల్‌కతాను మినహాయించి, దేశంలోని ఇతర అన్ని కేంద్రాల్లో వీసా జారీ ప్రక్రియను పూర్తిగా పునరుద్ధరించింది. స్టూడెంట్ వీసా దరఖాస్తులను అనుమతిస్తుంది. కోర్సు ప్రారంభం కావడానికి 3 నెలలు ముందు నుంచి వీసాకోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఉద్యోగాలు

వైజాగ్‌లో కన్సల్టెంట్

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన అసోసియేట్ అడ్వైజర్ / సీనియర్ కన్సల్టెంట్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: చార్టర్డ్ అకౌంటెన్సీ లేదా కాస్ట్ అకౌంటెన్సీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. ప్రభుత్వ / ప్రైవేటు సంస్థల్లో చీఫ్ జనరల్ మేనేజర్ / జనరల్ మేనేజర్ గా అయిదేళ్ల అనుభవం తప్పనిసరి.
- వయసు: ఆగస్టు 1 నాటికి 64 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.vizagsteel.com

ట్రైనీ ఇంజనీర్లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **18**
- ఉద్యోగాలు: ట్రైనీ ఇంజనీర్లు 9, ట్రైనీ ఆఫీసర్లు 2, ప్రాజెక్ట్ ఇంజనీర్లు 6, ప్రాజెక్ట్ ఆఫీసర్ 1.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్
- అర్హత: ఇంజనీర్లకు సంబంధిత విభాగంలో బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. ఆఫీసర్లకు ఎంబీఏ (ఫైనాన్స్) / ఎంఎస్‌డబ్ల్యూ పూర్తిచేసి ఉండాలి. ట్రైనీలకు ఏడాది, మిగిలినవారికి రెండేళ్ల అనుభవం ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

వెబ్‌సైట్: www.bel-india.in

మేనేజర్ ఖాళీలు

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఇంజనీర్లు, మేనేజర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **40**
- విభాగాలు: ప్రొడక్షన్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఫైర్ అండ్ సేఫ్టీ.
- అర్హత: సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
- చిరునామా: చీఫ్ మేనేజర్ (హెచ్ఆర్), నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, ఎ-11, సెక్టార్ 24, గౌతమ్ బుద్ధ నగర్, నోయిడా - 201301.

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

దిక్సూచి

స్కిల్ సెట్

దేశీయ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం కలిగిన వర్కర్లను అందించేందుకు ఏర్పడినవే ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఐటిఐ)లు. నాణ్యత, పారిశ్రామిక ఉత్పత్తుల పెంపు, నిరుద్యోగాన్ని తగ్గించడం, సాంకేతిక అలాగే పారిశ్రామిక దృక్పథం అలవర్చడం తదితర లక్ష్యాలతో ఐటిఐలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఐటిఐల్లోని వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది.

తెలంగాణ రాష్ట్రంలో 63 ప్రభుత్వ, 208 ప్రైవేటు ఐటిఐలు ఉన్నాయి. ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడుల పరిధిలో ఒకేషనల్ ట్రైనింగ్‌కు ఈ ఐటిఐలు ప్రాధాన్యం ఇస్తాయి. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ (ఎన్‌సివిటి)కి అనుబంధంగా ఈ ట్రేడులను అందిస్తున్నాయి. జాతీయ నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ విభాగం వివిధ ట్రేడులకు సంబంధించిన సిలబస్‌ను రూపొందిస్తుంది. తెలంగాణలోని ఐటిఐలు ప్రస్తుతం ఈ పరిధిలోనే 24 ఇంజనీరింగ్, 6 నాన్ ఇంజనీరింగ్ కలిపి 30 ట్రేడులను అందిస్తున్నాయి. కోర్సును స్వభావాన్ని బట్టి వీటిని ఏడాది, రెండేళ్ళ కాలవ్యవధి కలిగిన కోర్సులుగా అందిస్తున్నారు. కరికులమ్‌లో భాగంగా 70 శాతం ప్రాక్టికల్, 30 శాతం థియరీ పరిజ్ఞానం ఉంటుంది.

- ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. కోర్సును బట్టి ఎనిమిదో తరగతి/పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ ఏడాది ఆగస్టు 1 నాటికి వయస్సు పద్నాలుగు సంవత్సరాలు నిండి ఉండాలి.
- ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లను డిపార్ట్‌మెంటల్ అధికారులు వెరిఫై చేస్తారు. సీట్ల భర్తీ ప్రక్రియలో నిబంధనల మేరకు రిజర్వేషన్లను పాటిస్తారు. అలాగే మైనార్టీ, స్పెషల్ కేటగిరి ఐటిఐల్లో కూడా నిర్దేశిత నిబంధనల మేరకే సీట్ల భర్తీ జరుగుతుంది.
- ఎంపికైన పక్షంలో వార్షిక ఫీజు గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ ట్రేడులకు రూ.15,000, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లకు రూ.12,000 కాగా పట్టణ ప్రాంతాల్లో రూ.16,500, రూ.13,200గా ఉంటుంది.

ఐటిఐ ప్రవేశాలకు నోటిఫికేషన్

ట్రేడులు

ఇంజనీరింగ్

కార్పెంటర్, డెంటల్ లేబరేటరీ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్, డ్రాఫ్ట్స్‌మన్(సివిల్), డ్రాఫ్ట్స్‌మన్(మెకానికల్), ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఫౌండ్రీ మన్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ (కెమికల్), ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, మెకానిక్ మోటార్ వెహికల్, లేబరేటరీ అసిస్టెంట్(కెమికల్ ప్లాంట్), మెషినిస్ట్ గ్రైండర్, మెషినిస్ట్, మెకానిక్ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, మెకానిక్ ఆటోబాడీ పెయింటింగ్, మెకానిక్ ఆటోబాడీ రిపెయిర్, మెకానిక్ డీజిల్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ ఆపరేటర్, ప్లంబర్, షీట్ మెటల్ వర్కర్, టర్నర్, వెల్డర్, వైర్‌మన్

నాన్ ఇంజనీరింగ్

కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్ మేకింగ్, హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సూయింగ్ టెక్నాలజీ, స్టెనోగ్రాఫర్ అండ్ సెక్రటేరియల్ అసిస్టెంట్(ఇంగ్లీష్), లితో ఆఫ్‌సెట్ మెషీన్ బైండర్

- **ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబర్ 7
- **ఫోన్ నెంబర్లు:** 9063500829/9063400829
- **వెబ్‌సైట్:** https://iti.telangana.gov.in, https://iti.telangana.gov.in/pdf/English_Prospectus_2020.pdf

సిపెట్‌లో డిప్లామా లేటరల్ ఎంట్రీ

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(సిపెట్)-సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ టెక్నాలజీ సపోర్ట్(సీఎస్‌టీఎస్) 2020-21 విద్యా సంవత్సరానికి లేటరల్ ఎంట్రీ ద్వారా డిప్లామా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. డిప్లామా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ(డీపీటీ), డిప్లామా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ) కోర్సులను అందిస్తోంది. పదోతరగతి, నిర్దేశిత ట్రేడుల్లో ఐటీఐ లేదా ఎంపీసీ/బైపీసీ/ ఒకేషనల్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసినవారు దరఖాస్తుకు అర్హులు. వీరికి నేరుగా సెకండియర్‌లో ప్రవేశం కల్పిస్తారు. ఆసక్తి ఉన్నవారు ఆఫ్‌లైన్ విధానంలో ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా: సిపెట్-సీఎస్‌టీఎస్, ఐడీఏ, ఫేజ్-2, చర్లపల్లి, హైదరాబాద్ - 500051.

వెబ్‌సైట్: https://www.cipet.gov.in/

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పీజీ డిప్లామా

నాగ్‌పూర్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పీటీఐ) పీజీ డిప్లామా ఇన్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. కోర్సు కాలవ్యవధి 26 వారాలు. సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, తత్సమాన ఉత్తీర్ణత ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. అకడమిక్ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆసక్తిఉన్నవారు ఆఫ్‌లైన్ విధానంలో ఆగస్టు 30లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా: Principal Director, NPTI, Nagpur.

వెబ్‌సైట్: http://npti.gov.in/

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆన్‌లైన్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ) మెషిన్ లెర్నింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. డేటా సైన్స్, అనలిటిక్స్, క్వాలిటీ తదితర విభాగాల్లో డిగ్రీ/డిప్లామా ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన తొలి 30 మందికి మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సును సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభించాలని తాత్కాలికంగా నిర్ణయించారు. ఆసక్తిఉన్నవారు ఈ-మెయిల్ baisihyd@gmail.com ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://isihyd.ac.in/

ర్యాంకుల్లో మేటి..

ఐఐటీ మద్రాస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మద్రాస్(ఐఐటీఎం).. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2020లో తొలి స్థానం దక్కించుకుంది. ఈ నేపథ్యంలో.. ఐఐటీ మద్రాస్ ప్రత్యేకతలు, అందిస్తున్న కోర్సులు, ప్రవేశ విధానం గురించి తెలుసుకుందాం..

ప్రత్యేకత

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సాంకేతిక విద్య, పరిశోధనల్లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా గుర్తింపు పొందింది. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 550 మంది అధ్యాపకులు, 8000 మంది విద్యార్థులు, 1250 అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ఉన్నారు. క్యాంపస్ 250 హెక్టార్లలో విస్తరించి ఉంది. ఐఐటీలో మొత్తం పదహారు డిపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. దాదాపు 100 ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి.

కోర్సు.. బీటెక్

✧ **స్పెషలైజేషన్స్:** ఏరోస్పేస్ ఇంజనీరింగ్; కెమికల్ ఇంజనీరింగ్; సివిల్ ఇంజనీరింగ్; కంప్యూటర్ సైన్స్ -ఇంజనీరింగ్; ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్; ఇంజనీరింగ్ ఫిజిక్స్; మెకానికల్ ఇంజనీరింగ్; మెటలర్జికల్- మెటీరియల్ ఇంజనీరింగ్; నావల్ ఆర్కిటెక్చర్ - ఓషన్ ఇంజనీరింగ్.
✧ **ప్రవేశం:** జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పొందిన ర్యాంకు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

డ్యూయల్ డిగ్రీ (బీటెక్+ఎంటెక్)

✧ ఏరోస్పేస్, బయలాజికల్, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ వంటి 15 ఇంజనీరింగ్ విభాగాల్లో డ్యూయల్ డిగ్రీని ఆఫర్‌చేస్తోంది.
✧ **ప్రవేశం:** జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పొందిన ర్యాంకు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

బీఎస్-ఎంఎస్

✧ బయలాజికల్ సైన్సెస్, -ఫిజికల్ సైన్స్‌లో బీఎస్-ఎంఎస్ కోర్సులను అందిస్తోంది. ఈ కోర్సులో ప్రవేశాలను జాయింట్ అడ్మిషన్స్ కమిటీ ఖరారు చేస్తుంది.

ఇంటిగ్రేటెడ్ ఎంఏ(ఐదేళ్లు)

✧ డెవలప్‌మెంట్ స్టడీస్, ✧ ఇంగ్లిష్ స్టడీస్‌లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఏ కోర్సును అందిస్తోంది.
✧ **అర్హత:** 60 శాతం మార్కులతో సైన్స్, కామర్స్, ఆర్ట్స్ సబ్జెక్టుల్లో ఇంటర్ ఉత్తీర్ణులైన వారు ప్రవేశానికి అర్హులు. ఈ కోర్సులో ప్రవేశాలను ఐఐటీ నిర్వహించే హెచ్ఎస్ఈఈ ద్వారా ఖరారు చేస్తారు.

ఎంటెక్

✧ ఏరోస్పేస్ ఇంజనీరింగ్, అప్లైడ్ మెకానిక్స్, ఫ్లూయిడ్ మెకానిక్స్/ సాలిడ్ మెకానిక్స్, బయోమెడికల్, క్లినికల్ ఇంజనీరింగ్-బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ తదితర 15 స్పెషలైజేషన్స్‌లో ఎంటెక్ ప్రోగ్రామ్‌ను ఆఫర్‌చేస్తోంది.
✧ **ప్రవేశం:** గేట్ ద్వారా ఎంటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశం కల్పిస్తారు. బీటెక్‌లో 8 సీజీపీఏ అంతకంటే ఎక్కువ ఉన్న విద్యార్థులు గేట్ సంబంధం లేకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎమ్మెస్సీ

✧ కెమిస్ట్రీ, - మ్యాథమెటిక్స్, - ఫిజిక్స్‌లో ఎమ్మెస్సీ కోర్సును అందిస్తోంది.
✧ **ప్రవేశం :** జామ్ ర్యాంకు ఆధారంగా కోర్సులో ప్రవేశం కల్పిస్తారు.

ఇతర కోర్సులు

ఎంబీఏ, ఎంఎస్, పీజీ డిప్లొమా ఇన్ మెట్రో రైల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, పీహెచ్‌డీ తదితర కోర్సులను సైతం ఐఐటీ మద్రాస్ అందిస్తోంది.
✧ **వెబ్‌సైట్:** www.iitm.ac.in

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాసంవత్సరాన్ని ఇంకా ప్రకటించలేదు. మరోవైపు ఆన్‌లైన్ తరగతుల నిర్వహణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలు ప్రైవేటు విద్యాసంస్థలు ఆన్‌లైన్ తరగతులను మొదలుపెట్టేశాయి. దాంతో ఆన్‌లైన్ బోధన ద్వారా విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందా?! కొంతమంది నిపుణులు పేర్కొంటున్నట్లు ఆన్‌లైన్ విద్య పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందా..? ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆన్‌లైన్ బోధనకు సిద్ధంగా ఉన్నారా.. 'డిజిటల్ విభజన' సమస్యగా పరిణమిస్తుందా.. ఆన్‌లైన్ బోధన అనివార్యమా.. ఆన్‌లైన్ చదువుల్లో జీవం ఉంటుందా.. ఇలా అనేక ప్రశ్నలు తలెత్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఆన్‌లైన్ విద్యతో సానుకూల, ప్రతికూల అంశాలపై విశ్లేషణ..

- కరోనా కారణంగా చదువుకు దూరమైన లక్షల మంది
- కొత్త విద్యాసంవత్సరంపై స్పష్టత కోసం ఎదురుచూపులు
- ఆన్‌లైన్ బోధనతో సానుకూల-ప్రతికూల అంశాలు

ఆన్‌లైన్‌లో లైఫ్ ఉందా!

అనివార్యమేనా...!

దేశంలో మార్చి నెల నుంచే విద్యాసంస్థలు అన్నీ బంద్ అయ్యాయి. దాంతో లక్షల మంది విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారు. చదువులకు దూరమయ్యారు. మరోవైపు కరోనా కేసుల ఉధృతి ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యాసంస్థలు తెరవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకూ ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. కొన్ని రాష్ట్రాలు మాత్రం సెప్టెంబర్‌లో స్కూల్స్ ప్రారంభిస్తే ఎలా ఉంటుంది.. ఆన్‌లైన్ బోధనకు అనుమతి వంటి అంశాలపై ఆలోచిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం స్కూల్స్ ప్రారంభంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకోవాల్సిందిగా రాష్ట్రాలను కోరింది. ఇప్పటికే ఆగస్టు చివరికి వచ్చేశాం. ఇంకా ఆలస్యం చేస్తే విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదమూ ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ అంశం తెరపైకి వస్తోంది.

ఆంక్షలు

ఆన్‌లైన్ తరగతుల నిర్వహణపై పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు 5వ తరగతి వరకు ఆన్‌లైన్ బోధనను నిషేధించాయి. అయితే ప్రభుత్వాలు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నేర్చుకోవడాన్ని నియంత్రించే బదులు ఉపాధ్యాయుల సంసిద్ధత, డిజిటల్ కనెక్టివిటీ, సైబర్ భద్రతలపై దృష్టిపెడితే మంచిదనే అభిప్రాయాన్ని కొంత మంది వెలిబుచ్చుతున్నారు.

మానసిక ఆరోగ్యం

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ నివేదిక- ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న విద్యార్థులకు వర్చువల్ తరగతులు అనువైనవి కావని పేర్కొంది. ఈ వయోవర్గంలోని పిల్లల స్క్రీన్ సమయాన్ని కేవలం ఒక గంటగా పేర్కొంది. పిల్లలు ఇంటర్నెట్, గాడ్జెట్స్‌ను అతిగా వినియోగించడం ద్వారా వారిలో భావోద్వేగ ప్రజ్ఞ, సామాజిక ప్రజ్ఞ లోపించే ప్రమాదముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

డిజిటల్ విభజన

మన దేశంలో ఆన్‌లైన్ తరగతుల పరంగా డిజిటల్ విభజన ప్రధాన సమస్యగా తెరపైకొస్తోంది. ఇప్పటికే చాలా మంది విద్యార్థులు ఇంటర్నెట్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్ వంటి డిజిటల్ సాకర్యాలకు దూరంగా ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, డిజిటల్ పరికరాలు(ల్యాప్‌టాప్,స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్) అందుబాటులో లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ చేపడితే విద్య అసమానతలు మరింతగా పెరిగే ఆస్కారముందనే వాదన వినిపిస్తోంది. విద్యాసమానత్వాన్ని సాధించాలంటే..గ్రామీణ, పేద విద్యార్థులకు డిజిటల్ సాకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందంటున్నారు.

ఉపాధ్యాయుల సంసిద్ధత

మన దేశంలోని అధికశాతం మంది ఉపాధ్యాయులకు తరగతి గది బోధనలోనే అనుభవం ఉంది. కానీ, ఆన్‌లైన్ బోధన దీనికి పూర్తి భిన్నమైంది. టెక్నాలజీని ఎలా ఉపయోగించాలి.. టెక్నాలజీని బోధనలో ఎలా ఏకీకృతం చేయాలి..వంటి అంశాలు తెలియకుండా ఆన్‌లైన్ బోధన విజయవంతం కాదు. తరగతి గదిలో అద్భుతంగా బోధించే ఉపాధ్యాయుడు సైతం ఆన్‌లైన్‌లో బోధించేటప్పుడు విద్యార్థులతో అనుసంధానం అవడంలో విఫలం కావొచ్చు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడటానికి.. కెమెరాను చూస్తూ వర్చువల్ క్లాస్‌లో సంభాషించడానికి మధ్య వ్యత్యాసం ఉంటుంది. కాబట్టి ఆన్‌లైన్ బోధన కోసం ఉపాధ్యాయులను సంసిద్ధం చేయకుండా.. ఆన్‌లైన్ విద్యను సమర్థవంతంగా అందించడం సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఫీజులు.. నాణ్యత

విద్యాసంస్థలు ఆన్‌లైన్ బోధనపై ఎందుకు ఆసక్తి చూపుతున్నాయి?! అనే ప్రశ్నకు కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అకడెమిక్ క్యాలెండర్‌తో ముందుకు వెళ్తున్నామని చెబుతున్నాయి. అయితే ఎక్కువ శాతం ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లు ఆన్‌లైన్ తరగతుల పేరిట విద్యార్థుల నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీగా ఫీజులు చెల్లించినా.. నాణ్యమైన బోధన దక్కడం సందేహమే అంటున్నారు.

ప్రయోజనాలెన్నో

టెక్నాలజీ ఒక శక్తిమంతమైన సాధనం. దీన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు సరిగా వినియోగించుకుంటే సానుకూల ఫలితాలను సాధించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రాథమిక స్థాయిలో మాత్రం ఆన్‌లైన్ తరగతులు అంతగా సానుకూల ప్రభావాన్ని చూపవు అంటున్నారు. కాబట్టి ఆన్‌లైన్ బోధనకు సంబంధించిన మార్గదర్శకాలు వివిధ వయసుల విద్యార్థులు, వారిలో విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపయోగపడే వనరులు, విద్యార్థులు వెచ్చించాల్సిన స్క్రీన్ సమయాన్ని పేర్కొనేవిగా ఉంటే మేలంటున్నారు.

రాబోయే కాలం..

కొత్త కొలువులకు ఆహ్వానం!

టెక్నాలజీ ప్రవేశం, మారుతున్న అవకాశాలకు తగ్గట్టు.. సరికొత్త కెరీర్స్ తెరపైకి వస్తున్నాయి. ఆయా నైపుణ్యాలు సొంతం చేసుకున్న వారికి ఉపాధి వేదికలుగా మారుతున్నాయి. అలాంటి ఫ్యూచర్ కెరీర్స్ కోవకు చెందినవే.. డిజిటల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్, ఎక్సిటింగ్ స్పీసిస్ రివైవలిస్టు, వెదర్ మ్యానిపులేషన్ ఇంజనీరింగ్, డ్రోన్ మేనేజర్స్, 3డీ ప్రింటింగ్ ఎక్స్‌పర్ట్, స్మార్ట్‌సిటీ మేనేజర్ వంటివి. ఆయా భవిష్యత్ కెరీర్స్ గురించి తెలుసుకుందాం..

డిజిటల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్

ఇంటర్నెట్ ద్వారా మెంటల్ హెల్త్ కౌన్సెలింగ్ సేవలను అందించడాన్నే డిజిటల్ రిహాబిలిటేషన్ కౌన్సెలింగ్ అంటారు. డిజిటల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్లు ఇ-మెయిల్, రియల్ టైమ్ చాట్, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా క్లయింట్లకు మానసిక చికిత్స, ఇతరత్రా సలహాలు అందిస్తారు.
ఉపాధి వేదికలు : ➠ ప్రైవేటు ప్రాక్టీస్, ➠ మానసిక ఆరోగ్య సేవా సంస్థలు, ➠ ఒకేషనల్ రిహాబిలిటేషన్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్లు, ➠ రాష్ట్ర, స్థానిక సంస్థలు నిర్వహిస్తోన్న కేంద్రాలు, పథకాలు.

ఎక్సిటింగ్ స్పీసీస్ రివైవలిస్టు

అంతరించిపోయిన లేదా అంతరించిపోతున్న జాతిని పోలి ఉండే జీవిని ఉత్పత్తి చేయడాన్ని ఎక్స్‌టింగ్ రివైవలిజం అంటారు. దీనికోసం ఎక్సిటింగ్ స్పీసీస్ రివైవలిస్టులు భిన్న పద్ధతులను అనుసరిస్తారు. వీటిలో క్లోనింగ్ విస్తృత ప్రాచుర్యం పొందింది. దీంతోపాటు జీనోమ్ ఎడిటింగ్, సెలక్టివ్ బ్రీడింగ్ పద్ధతులు ప్రస్తుతం ఆచరణలో ఉన్నాయి. ఎక్సిటింగ్ స్పీసీస్ రివైవలిస్టులకు రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్, ల్యాబ్స్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

వెదర్ మ్యానిపులేషన్ ఇంజనీరింగ్

ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు వెదర్ మాడిఫికేషన్ లేదా మ్యానిపులేషన్ కోసం ప్రయత్నిస్తున్నాయి. భారత్ విషయానికొస్తే కరవు ప్రాంతాల్లో వర్షాలు కురిపించేందుకు క్లౌడ్ సీడింగ్ పద్ధతిని అనుసరిస్తోంది. ఇందులో భాగంగా వెదర్ మ్యానిపులేషన్ ఇంజనీర్లు, నిపుణులు ఎయిర్ క్రాఫ్ట్‌ల ద్వారా సిల్వర్ అయోడైడ్,ఇతర పదార్థాలను ఆకాశంలో వెదజల్లుతున్నారు. తద్వారా ఆకాశంలోని మేఘాలను కరిగించి వర్షాలు కురిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. అట్మాస్ఫియరిక్ ఫిజిక్స్, ఓషనోగ్రఫీ కోర్సులు పూర్తి చేసిన వారికి వెదర్ మాడిఫికేషన్ విభాగాల్లో కొలువులు లభిస్తాయి.

డ్రోన్ మేనేజర్స్

ఇటీవల కాలంలో డ్రోన్ల వినియోగం అన్ని రంగాలకు విస్తరిస్తోంది. రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్, ట్రాన్స్‌పోర్ట్, సర్వైవలెన్స్, షూటింగ్ విభాగాల్లో డ్రోన్లను పెద్ద సంఖ్యలో వినియోగిస్తున్నారు. డ్రోన్ల కమర్షియల్ వినియోగం పెరగడంతో.. కంపెనీలు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, మార్కెటింగ్, ఆపరేషన్స్ స్పెషలిస్టులతోపాటు మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్‌ను కూడా పెద్ద సంఖ్యలో నియమించుకుంటున్నాయి

3డీ ప్రింటింగ్ ఎక్స్‌పెర్ట్

కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్(క్యాడ్), డిజిటల్ 3డీ మోడల్‌ను ఉపయోగించి త్రీ డైమెన్షనల్ ఆకృతులు రూపొందించడాన్ని 3డీ ప్రింటింగ్ అంటారు. ప్రస్తుతం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ వేగంగా వృద్ధి చెందుతోంది. ప్రతి ఇండస్ట్రీలో 3డీ ప్రింటర్స్‌ను వినియోగిస్తున్నారు. దీంతో 3డీ ప్రింటింగ్ ఎక్స్‌పర్ట్‌లకు మార్కెట్‌లో ఉద్యోగ అవకాశాల పరంగా ఆశాజనక పరిస్థితులు నెలకొన్నాయి. మెకానికల్, ఇండస్ట్రియల్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు 3డీ ప్రింటింగ్ విభాగంలోకి ప్రవేశించవచ్చు. అలాగే యానిమేషన్ అండ్ డిజైన్ కోర్సులు పూర్తి చేసిన వారికి సైతం 3డీ ప్రింటింగ్‌లో ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

స్మార్ట్‌సిటీ మేనేజర్

స్మార్ట్‌సిటీ మేనేజర్లు పట్టణ జీవితాన్ని మెరుగుపరిచేందుకు డిజిటల్ పరిష్కారాలను సూచిస్తారు. ఈ దిశగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికతలను ఉపయోగిస్తారు. తద్వారా పట్టణ ప్రాంతంలో ఇంధన సరఫరా, రవాణా, లాజిస్టిక్స్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్-ఐటీ, రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్స్, ప్రొడక్ట్ డిజైన్ సేవలను మెరుగుపరిచేందుకు కృషిచేస్తారు. స్మార్ట్‌సిటీస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అనేక ఇన్‌స్టిట్యూట్స్ మాస్టర్స్ ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్నాయి. ఆర్కిటెక్చర్, అడ్మినిస్ట్రేషన్, టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, జాగ్రఫీ, హ్యూమానిటీస్, ఇంజనీరింగ్‌ల్లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన వారు ఆయా కోర్సుల్లో ప్రవేశించవచ్చు.
జాబ్ రోల్స్: ➠ డిజైన్ మేనేజర్, ➠ అర్బన్ ప్లానింగ్ టీమ్ లీడర్, ➠ సిటీ మార్కెటింగ్ మేనేజర్, ➠ స్మార్ట్‌సిటీ స్ట్రాటజీ కన్సల్టెంట్, ➠ బిజినెస్ అండ్ అర్బన్ సొల్యూషన్స్ మేనేజర్.

గెస్ట్‌కాలం

'ఆన్‌లైన్'ను అందిపుచ్చుకోవాలి!

- ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌కు ఎన్నో మార్గాలు
- విధానం ఎంపికలో జాగ్రత్త అవసరం
- ఐఐటీ-ధర్వాడ్ డైరెక్టర్.. ప్రొఫెసర్ పసుమర్తి శేషు

'ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు అకడమిక్ నైపుణ్యాలు పొందేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ విధానాలను అనుసరించాల్సిందే. ప్రస్తుత పరిస్థితి మరికొన్ని నెలలపాటు కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. కాబట్టి ముఖ్యంగా ఉన్నత విద్య, ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు ఆన్‌లైన్ మార్గాలను అన్వేషించి నైపుణ్యార్జనకు కృషి చేయాలి' అంటున్నారు.. ఐఐటీ-ధర్వాడ్ డైరెక్టర్.. ప్రొఫెసర్ పసుమర్తి శేషు. నిట్ వరంగల్ నుంచి బీటెక్ పూర్తి చేసి.. ఐఐటీ చెన్నైలో ఎంటెక్, పీహెచ్‌డీ తర్వాత బోధన వృత్తిలో ప్రవేశించి.. దాదాపు మూడు దశాబ్దాల అనుభవం గడించిన ప్రొఫెసర్ పసుమర్తి శేషుతో.. ఈ వారం గెస్ట్ కాలమ్..

అనిశ్చిత వాతావరణం

కోవిడ్ కారణంగా ప్రస్తుతం విద్యా రంగంలో అనిశ్చిత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు..అందులోనూ చివరి సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థుల పరిస్థితి మరింత అగమ్యంగా ఉంది. ఒకవైపు కోర్సు పూర్తి చేసుకోనున్న సంవత్సరం.. మరోవైపు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్.. అందుకు అవసరమైన నైపుణ్యాలు సొంతం చేసుకోవాలి. వీటన్నింటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాధానం ఒక్కటే.. అది ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌వైపు దృష్టిపెట్టడం!

కొన్నేళ్లుగా ఉన్నదే!

ఆన్‌లైన్ లెర్నింగ్ అనేది గత కొన్నేళ్లుగా అందుబాటులో ఉన్న విధానమే! ఇంతకాలం జాబ్ మార్కెట్ నైపుణ్యాలను అందించే అదనపు కోర్సులు, సర్టిఫికేషన్స్ ఉండేవి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు ఇది అకడమిక్స్‌లో అంతర్భాగంగా మారుతోంది. ఇప్పటికే జాబ్ మార్కెట్ నైపుణ్యాల పరంగా ఆయా కోర్సులను అభ్యసిస్తున్న ఇంజనీరింగ్ తదితర కోర్సుల విద్యార్థులకు.. ఆన్‌లైన్‌లో అకడమిక్స్ లెర్నింగ్ పెద్ద కష్టమైన విషయం కాదు. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకునే ప్లాట్‌ఫామ్స్‌ది కీలక పాత్ర అని చెప్పొచ్చు.

కోర్ టు కంప్యూటర్స్

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ అనేది కంప్యూటర్ సైన్స్,కోర్ బ్రాంచెస్, ఐటీ వరకూ.. ఇలా అన్ని కోర్సుల విద్యార్థులకు అందుబాటులో ఉంది. చివరకు మెకానికల్‌కు సంబంధించి కంప్యుటేషనల్ మెకానిక్స్, వర్చువల్ ల్యాబొరేటరీస్ వంటివి కూడా ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ సబ్జెక్ట్ పుస్తకాలకు అనుగుణంగా ఆన్‌లైన్ విధానంలో నైపుణ్యాలు సొంతం చేసుకునే అవకాశం ఉంది.

మౌలిక వసతులు ముఖ్యం

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ద్వారా నైపుణ్యాలు సొంతం చేసుకోవాలంటే.. అందుకు తగిన రీతిలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలి. ముఖ్యంగా ఐసీటీ టూల్స్ మెరుగైనవి ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా ఆన్‌లైన్ లెర్నింగ్‌కు అనువైన పరిస్థితులను ఏర్పాటు చేసుకోవాలి.

పోర్టల్స్, ఫ్యాకల్టీ

ప్రస్తుతం ఎన్నో ఆన్‌లైన్ లెర్నింగ్ పోర్టల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. సదరు పోర్టల్స్ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యంగా వాటి టీచింగ్ ఫ్యాకల్టీకున్న నైపుణ్యాలు, ఆయా పోర్టల్‌కున్న ప్రామాణికతను పరిగణనలోకి తీసుకోవాలి. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్‌పీటీఈఎల్ కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వడం మేలు. ఇందులో ఫ్యాకల్టీ సభ్యులంతా జాతీయ స్థాయిలోని ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లకు చెందిన వారే ఉంటున్నారు.

సెల్ఫ్ అసెస్‌మెంట్

ఆన్‌లైన్ లెర్నింగ్ విషయంలో విద్యార్థులు గుర్తుంచుకోవాల్సిన మరో ముఖ్యమైన అంశం.. సెల్ఫ్ అసెస్‌మెంట్. కేవలం ఒక టాపిక్‌కు సంబంధించి లెర్నింగ్‌కే పరిమితం కాకుండా.. సదరు టాపిక్‌లో తాము పొందిన అవగాహనను తెలుసుకునే విధంగా సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానాన్ని అనుసరించాలి. ప్రముఖ పోర్టల్స్ టాపిక్స్ వారీగా నిర్వహించే పరీక్షలకు హాజరవడం మేలు చేస్తుంది.

ఆ ఇన్‌స్టిట్యూట్‌లలోనూ

ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లు కూడా స్వయంగా తమ విద్యార్థుల కోసం ఆన్‌లైన్ లెర్నింగ్ సదుపాయాన్ని అందిస్తున్నాయి. దీన్ని వినియోగించుకోవడం మరింత మేలు చేస్తుంది. అప్పటికే తమకు పరిచయమైన ఫ్యాకల్టీనే ఈ క్లాస్‌లను కూడా బోధిస్తారు. కాబట్టి విద్యార్థులు కూడా ఎలాంటి బిడియం లేకుండా తమ సందేహాలను నివృత్తి చేసుకోగలుగుతారు.

కాన్ఫరెన్సింగ్‌తో సహచరులతో సంప్రదింపులు

ఆన్‌లైన్ లెర్నింగ్ పరంగా విద్యార్థులు తమ సహచర విద్యార్థులను వ్యక్తిగతంగా కలవకుండానే కాన్ఫరెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో సంప్రదించే సదుపాయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. వీటిని వినియోగించుకోవాలి. ముఖ్యంగా ఆయా కోర్సుల చివరి సంవత్సరం విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్‌కు సంబంధించి ఇలాంటి విధానం అనుసరించడం ఉపయుక్తంగా ఉంటుంది.

మరో మూడు, నాలుగు నెలలు

ప్రస్తుతం నెలకొన్న కోవిడ్ పరిస్థితుల కారణంగా మరో మూడు, నాలుగు నెలలు విద్యా రంగంపైనా ప్రభావం కొనసాగుతుంది. కాబట్టి విద్యార్థులు అప్పటి వరకు ఆఫ్‌లైన్ క్లాస్‌ల కోసం వేచి చూడకుండా.. ఆన్‌లైన్ విధానాలపై వెంటనే దృష్టి పెట్టాలి. కోర్సు, సంవత్సరంతో సంబంధం లేకుండా విద్యార్థులంతా దీన్ని అనుసరించడం మేలు. అప్పుడే విద్యా సంవత్సరం కోల్పోకుండా లేదా బ్యాక్‌లాగ్స్ ఉండకుండా చూసుకునేందుకు వీలు కలుగుతుంది.

విద్యార్థులకు సలహా

ఏ కోర్సు విద్యార్థులైనా ఈ విద్యా సంవత్సరాన్ని వృథా చేసుకోకుండా ఉండేలా వ్యవహరించాలన్నదే నా సూచన. ఆఫ్‌లైన్ తరగతులు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయని ఆశిద్దాం. అయితే వాటి గురించి వేచి చూడకుండా.. విద్యార్థులు స్వీయ పరిజ్ఞానం పొందేలా ఆన్‌లైన్ టూల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) తాత్కాలిక ప్రాతిపదికన సోషల్ మీడియా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 72 ఖాళీలు ఉన్నాయి. డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ / పీజీ చేసిన వారికి పాధాన్యం ఇస్తారు.

డిజిటల్ అనలిస్ట్ ఖాళీలు

- **స్పెషల్ ఆఫీసర్:** ఒక పోస్టు ఉంది. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పీజీ చేసినవారు అర్హులు. కనీసం నాలుగు నుంచి ఆరేళ్ల అనుభవం తప్పనిసరి.
- బీఈ / బీటెక్ / ఎంటెక్ / ఎంబీఏ అభ్యర్థులకు, డిజిటల్ మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **అనలిస్టులు:** 46 ఖాళీలు ఉన్నాయి.
- డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం తప్పనిసరి.
- **డిజిటల్ క్యాంపెయినర్స్:** 25 పోస్టులు ఉన్నాయి
- డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కనీసం ఏడాది అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. తరవాత ఆన్‌లైన్ (స్కైప్ / వాట్సప్ / గూగుల్ మీట్) ద్వారా పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. స్కిల్ టెస్టు కూడా ఉంటుంది.
- **ముఖ్య సమాచారం**
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
- ఈ మెయిల్: jobsatapdc@gmail.com
- వెబ్‌సైట్: www.apdc.ap.gov.in/, http://ipr.ap.nic.in/

ఉద్యోగాలు

ఐఐఎఫ్‌టీలో బోధనా సిబ్బంది

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ - బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **16**
- ఉద్యోగాలు: ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- విభాగాలు: ఎకనామిక్స్, ఫైనాన్స్ ట్రైడ్ ఆపరేషన్స్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మార్కెటింగ్
- అర్హత: సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి. బోధన / పరిశోధన / పారిశ్రామిక రంగాల్లో అనుభవం ఉండాలి.
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
- వెబ్‌సైట్: http://docs.iift.ac.in/recruit/faculty

సీఆర్‌పీఎఫ్‌లో స్పెషలిస్టులు

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) దేశవ్యాప్తంగా ఉన్న కాంపోజిట్ ఆసుపత్రుల్లో ఒప్పంద ప్రాతిపదికన స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఖాళీలు: **69**
- విభాగాలు: అనెస్థీషియా, మెడిసిన్, సైకియాట్రీ, రేడియాలజీ, ఆర్థోపెడిక్స్ తదితరాలు
- అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ / డిప్లొమా ఉండాలి. పీజీ తరవాత ఒకటిన్నర సంవత్సరం, పీజీ డిప్లొమా తరవాత రెండున్నర సంవత్సరాలు అనుభవం ఉండాలి.
- ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 15, 16
- వెబ్‌సైట్: www.crpf.gov.in

ఏపీ, ఇస్రో సంయుక్తంగా

నేవిగేషన్‌లో ఆన్‌లైన్ శిక్షణ

నౌకలు, విమానాలు, కార్లు తదితరాల స్థానాన్ని తెలుసుకోవడానికి ఉపగ్రహాల ఆధారిత నేవిగేషన్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ప్రస్తుతం అన్ని రకాల వాహనాలు, మొబైల్ ఫోన్లలో సైతం జీపీఎస్, జీఎన్ఎస్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. వీటి గురించి తెలుసుకోవడానికి యువత అమితాసక్తి కనబరుస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 'గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్' పేరుతో ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తోంది. ఇందుకు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఆర్ఎస్) సహకారం అందిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం....

అర్హత

- డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, పరిశోధనా సిబ్బంది కూడా అర్హులే.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బంది కూడా ఈ కోర్సుకు రిజిస్టర్ చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- కోర్సు పూర్తిచేసినవారికి ఈ-సర్టిఫికెట్ ఇస్తారు.
- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 'ఇనిస్టిట్యూట్' అని ఉన్న చోట ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఎంపిక చేయాలి.
- కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 14 నుంచి
- కోర్సు పూర్తయ్యే తేదీ: సెప్టెంబరు 25
- తరగతుల సమయం: సోమవారం నుంచి శుక్రవారం వరకు సాయంత్రం గం. 4 నుంచి గం. 5.30 ని. వరకు
- వెబ్‌సైట్: https://www.iirs.gov.in/EDUSAT-News

దిక్సూచి

కోర్సులోని అంశాలు

- జీపీఎస్, జీఎన్ఎస్ వ్యవస్థల పరిచయం.
- జీపీఎస్ రిసీవర్లు, ప్రాసెసింగ్ పద్ధతులు, వాటిలోని లోపాలు, కచ్చితత్వం.
- శాటిలైట్ అభివృద్ధి అంశాలు; జీపీఎస్, జియో నేవిగేషన్ (గగన్) అంశాలు.
- జీపీఎస్ సిగ్నల్స్, డేటా ఫార్మాట్స్.
- ఇండియన్ రీజినల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్.
- డీజీపీఎస్ వివరణ.
- అడ్వాన్స్‌డ్ జీఎన్ఎస్ఎస్ ప్రాసెసింగ్.

'దిక్సూచి'లో మరింత సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ క్రింది యూఆర్ఎల్ https://qrgo.page.link/7GxVUలో చదవండి.

కోవిడ్ మహమ్మారితో యావత్ ప్రపంచం తల్లడిల్లుతోంది. అందులో భాగంగానే విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైంది. జాతీయ, రాష్ట్రస్థాయి అనే తేడా లేకుండా అన్ని ప్రవేశ పరీక్షలు వాయిదా పడ్డాయి. లక్షల సంఖ్యలో హాజరయ్యే జెఇఇ, నీట్, నాటా తదితర ప్రవేశ పరీక్షలు నిరవధికంగా వాయిదా పడటంతో వీటికి చాలా సంవత్సరాలుగా కష్టపడుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. అయితే సుప్రీం కోర్టు ఉత్తర్వులతో ఈ పరీక్షలన్నీ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న రెండో విడత జెఇఇ (మెయిన్)కు ఎలా సన్నద్ధం కావచ్చో చూద్దాం.

జెఇఇ (మెయిన్) 2020

కోవిడ్ 19 దృష్ట్యా సూచనలు



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ఏటా ఇంటర్ పూర్తిచేసుకొన్నవిద్యార్థులకు జెఇఇ(మెయిన్) ప్రవేశ పరీక్షను జాతీయస్థాయిలో ఆన్‌లైన్ పద్ధతిలో సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తోంది. ఎన్ఐటి, ఐఐఐటి, ఎన్‌ఐఏ లాంటి ప్రతిష్టాత్మకమైన కళాశాలల్లో బిఇ/బిటెక్, బిఆర్క్, బిప్లాన్ కోర్సుల్లో చేరేందుకు ఈ టెస్ట్‌లో సాధించిన ర్యాంకు ప్రాతిపదిక. అలాగే ఐఐటిలో చేరేందుకు ఉద్దేశించిన అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హతను కూడా ఈ టెస్ట్‌తోనే తేలుస్తారు. ఏటా నిర్వహించే ఈ రెండు పరీక్షల్లో దేనిలో బెస్ట్ పర్సంటైల్‌ను విద్యార్థి సాధించాడో మొదట తేల్చి, తదుపరి మెరిట్ ప్రకారం ఆలిండియా ర్యాంకును ఆలాట్ చేస్తారు.

జెఇఇ (మెయిన్) 2020 మొదటిదపా ప్రవేశ పరీక్ష జనవరి 6 నుంచి 9వరకు జరిగింది. మొత్తం సుమారు 8.5 లక్షలమంది విద్యార్థులు పేపర్-1 (బిఇ/బిటెక్)కి 1.5 లక్షలమంది పేపర్-2/3 (బిఆర్క్/ బిప్లాన్)కి హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జనవరి 17 (పేపర్-1), 23న (పేపర్-2) ప్రకటించారు. అయితే రెండో దపా పరీక్ష ఏప్రిల్‌లో జరగాల్సి ఉండగా కోవిడ్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది.

చివరికి సెప్టెంబరు 1న (పేపర్-2 & 3), 2 నుంచి 6 వరకు (పేపర్-1) జరగనుంది. ఈ పరీక్షకు మొత్తం దాదాపు 8.5 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో ఎక్కువగా అంటే సుమారు 7.5 లక్షలమంది పేపర్-1కి దరఖాస్తు చేసుకున్నారు.

- కచ్చితంగా ప్రతి విద్యార్థి తనకు కేటాయించిన సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. గేట్ మూసివేసిన తరవాత ఏ విద్యార్థినిని అనుమతించరు. రవాణా సదుపాయం కష్టంగా ఉంది కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు రవాణా సదుపాయాన్ని కల్పించుకోవాలి. పరీక్ష సమయం మూడు గంటలు పూర్తయ్యేవరకు విద్యార్థిని బయటకు రానివ్వరు. అందుకు అనుగుణంగానే తిరుగు ప్రయాణాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలి.
- ఎన్‌టిఏ/ జెఇఇ(మెయిన్) వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొనే హాల్‌టికెట్ నాలుగు పేజీల్లో ఉంది. మొదటి పేజీలో సెంటర్ వివరాలు, సెల్ఫ్ డిక్లరేషన్ (అండర్‌టేకింగ్ ఫారమ్) కోవిడ్ 19 ఉంటుంది. దీనిని విద్యార్థులు హార్డ్ చేసి సంతకం చేయాలి. రెండో పేజీలో పరీక్ష నిబంధనలు, 3 - 4 పేజీల్లో కోవిడ్ 19కి సంబంధించిన ప్రత్యేకమైన సూచనలు ఉన్నాయి.
- **హాల్ టికెట్‌తోపాటు విద్యార్థి ఈ కింది వాటిని తీసుకొని వెళ్లాలి.**

1) వాలిడ్ ఐడి ప్రూఫ్ (ఒరిజినల్ కాపీ) అంటే ప్రభుత్వం ద్వారా జారీ అయిన పాన్ / డ్రైవింగ్ లైసెన్స్ / ఓటర్ ఐడి కార్డు / ఇంటర్ బోర్డు రెండో సంవత్సరం అడ్మిట్ కార్డ్ / పాస్‌పోర్ట్ / ఆధార్ కార్డ్ (ప్రింట్ ఫోటో / రేషన్ కార్డ్ / ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నంబరుతో ఫొటో. మొబైల్ ఫోన్‌లో స్కాన్ చేసిన లేదా కలర్ జిరాక్స్ కాపీని అనుమతించరు.

2) ట్రాన్స్‌పరెంట్ బాల్ పాయింట్ పెన్

3) అడిషనల్ పాస్‌పోర్ట్ ఫోటో (ఈ మధ్య దిగినది)

4) హ్యాండ్ శానిటైజర్

5) ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్

6) పిడబ్ల్యుడి సర్టిఫికెట్ (దివ్యాంగులు మాత్రమే)

7) బిఆర్క్, ప్రవేశపరీక్షకు జామెట్రి బాక్స్, పెన్సిల్స్, ఎరైజర్, వాటర్ కలర్స్ అనుమతించరు. పరీక్ష కేంద్రంలో ఎలక్ట్రానిక్ పరికరాలు అంటే మొబైల్ ఫోన్లు/ కాలిక్యులేటర్స్/ స్మార్ట్ వాచ్‌లను అనుమతించరు.

- చొక్కాలకు పెద్ద గుండీలు (బటన్స్) లేకుండా చూసుకోవాలి. మా సోల్ చెద్దగా ఉండకూడదు.
- పరీక్ష కేంద్రంలోనే రఫ్ వర్క్‌కు ప్రత్యేకంగా అయిదు బ్లాంక్ పేపర్లను అందిస్తారు. విద్యార్థులు ఎలాంటి పేపర్లను తీసుకువెళ్లకూడదు.
- పరీక్ష పూర్తయిన తరవాత అడ్మిట్ కార్డ్, సెల్ఫ్ డిక్లరేషన్ ఫారమ్, రఫ్ పేపర్లను పరీక్ష కేంద్రంలోనే వదిలి రావాలి. అందువల్ల పైన పేర్కొన్న పత్రాలు రెండు లేదా మూడు జిరాక్స్ తీసి ఇంటి దగ్గరే జాగ్రత్తగా ఉంచుకోవాలి.
- ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉంటారు. కాబట్టి ఇతరులతో సాధ్యమైనంత బౌతిక దూరాన్ని పాటించాలి. ఏవైనా విద్యార్థి విపరీతంగా దగ్గినా, తుమ్మినా తక్షణమే ఎగ్జామినర్‌కి తెలియ చేయాలి. ఇతరుల నుంచి ఏమీ తీసుకోవద్దు. పరీక్ష కేంద్రంలోనే ఫేస్ మాస్క్ (మూడులు) ఇస్తారు. విద్యార్థులు తీసుకువెళ్లాల్సిన అవసరం లేదు. పరీక్ష పూర్తయిన వెంటనే ఒకేసారి గుంపులుగా కాకుండా విడివిడిగా, నిదానంగా బయటకు రావాలి.

ఎంట్రెన్స్ టిప్స్

మీతోపాటు చాలామంది విద్యార్థులు మొదటిదపా పరీక్ష జనవరి 2020లోనే హాజరై మరింత మెరుగైన ఫలితాల కోసం ఈ విడత కూడా రాస్తున్నారు. ఈ కింది సూచనలు పాటించడం ద్వారా ఫలితాలను మరింత మెరుగుపర్చుకోవచ్చు.

- జెఇఇ (మెయిన్) 2020 రెండోదపా పదేపదే వాయిదా పడటంతో ప్రిపరేషన్‌కు తగినంత సమయం దొరికింది. అందువల్ల విద్యార్థులు మరింత విశ్వాసంతో అంటిపెట్టే చేసేందుకు ప్రయత్నించాలి.
- జనవరి విడత హాజరైన విద్యార్థులకు పరీక్ష నమూనా, ప్రమాణాలు మీద అవగాహన ఉంటుంది. దీని ఆధారంగా ఏ సబ్జెక్టులు, ఏ టాపిక్స్‌పై ప్రశ్నలు ఎలా అడగవచ్చు ఒకింత ఎక్కువ తెలిసి ఉంటుంది. దరిమిలా సమయ పాలన అనేది సరిగా ప్లాన్ చేసుకోవాలి.
- ఇప్పటికే విద్యార్థులు చాలా మాక్ టెస్ట్‌లు రాసి ఉండవచ్చు. వీటిలో సాధించిన మార్కుల ఆధారంగా మీ బలాలు, బలహీనతలపై అవగాహన కలిగి ఉంటారు. చివరి నిమిషంలో కేవలం మీ బలంపైనే దృష్టిని నిలపండి. మీకు కష్టం అనిపించే టాపిక్‌లను పక్కనపెట్టండి.
- గత పరీక్షలో ఎదురైన అనుభవాలను ఒకసారి గుర్తుచేసుకోండి. అంటే ఏ సబ్జెక్టులో కష్టంగా ఉంది, సుమారు ఒక్కో ప్రశ్నను సాధించడానికి తీసుకున్న సమయం ఎంత, కాలిక్యులేషన్ బేస్డ్ ప్రశ్నలను ఎలా సాల్వ్ చేశాం. కాన్సెప్టెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉన్నాయా లేక మెమొరీ/ కాలిక్యులేషన్ బేస్డ్ ప్రశ్నలు ఎక్కువ అడిగారా అనేది ఒకసారి గుర్తు చేసుకోండి.
- జెఇఇ (మెయిన్) 2020 ప్యాటర్న్ ప్రకారం ప్రతీ సబ్జెక్టులో సింగిల్ చాయిస్ ఆబ్జెక్టివ్ ప్రశ్నలు 20, న్యూమరికల్ వాల్యూ బేస్డ్ ప్రశ్నలు 5 అడుగుతారు. మామూలుగా అయితే ఈ 5 ప్రశ్నల్లోనే కాలిక్యులేషన్/ అసెసిమెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రశ్నలను జాగ్రత్తగా సాల్వ్ చేయాలి.
- నెగెటివ్ మార్కులు ఉన్నాయి. అలాగే ప్రిపరేషన్‌కు ఎక్కువ సమయం దొరికింది. దీనివల్ల ఈసారి పోటీ ఎక్కువగా ఉండొచ్చు. మీకు పూర్తిగా తెలిస్తేనే సమాధానం గుర్తించండి.
- సమయ పాలన చాలా ముఖ్యమైన అంశం. గత పరీక్ష అనుభవం ఆధారంగా పరీక్షలో మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో ప్రశ్నలను సాల్వ్ చేయడానికి సమయాన్ని సరిగా సద్వినియోగం చేసుకోవాలి. ఏ సబ్జెక్టుకు కూడా ఒక గంట కంటే ఎక్కువ కేటాయించకూడదు.
- మొదట మీకు సులభమైన, నమ్మకం ఎక్కువగా ఉన్న సబ్జెక్ట్/ టాపిక్ లేదా ప్రశ్నలను మాత్రమే సాల్వ్ చేసి తరవాతే ఇతర ప్రశ్నలకు వెళ్లండి. ఒకసారి ప్రశ్నలను సాల్వ్ చేసిన తర వాత కచ్చితంగా సమీక్ష చేయాలి. తొందరగా ప్రశ్నలను సాల్వ్ చేయకూడదు. మీకు గట్టిగా నమ్మకం లేని ప్రశ్నల జోలికి అసలు వెళ్లకండి.
- న్యూమరికల్ వాల్యూ బేస్డ్ ప్రశ్నల్లో సమాధానం ఎన్ని డెసిమల్స్‌కి కుదించాలి(ట్రంకేట్) అన్నది నిర్దేశిస్తారు. అలాంటినప్పుడు రెండు డెసిమల్ పాయింట్స్ ట్రంకేట్ చేయాలి. ఈ ప్రశ్నలు ఆన్సర్ చేయడానికి స్క్రీన్ మీద ఉన్న న్యూమరికల్ టచ్ ప్యాడ్ ఉపయోగించాలి. మౌస్‌తో సరైన సమాధానాన్ని గుర్తించాలి.

పవన్ కుమార్ కాసు
ఎమ్మెస్సీ (పిహెచ్‌డి), శ్రీ సంజీవని ఐఐటి అకాడమి, హైదరాబాద్

ఏపీ, ఇస్రో సంయుక్తంగా నేవిగేషన్‌లో ఆన్‌లైన్ శిక్షణ

నౌకలు, విమానాలు, కార్లు తదితరాల స్థానాన్ని తెలుసుకోవడానికి ఉపగ్రహాల ఆధారిత నేవిగేషన్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ప్రస్తుతం అన్ని రకాల వాహనాలు, మొబైల్ ఫోన్లలో సైతం జీపీఎస్, జీఎన్ఎస్ఎస్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. వీటి గురించి తెలుసుకోవడానికి యువత అమితాసక్తి కనబరుస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 'గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్' పేరుతో ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. ఇందుకు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) అధ్వర్యంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఆర్ఎస్) సహకారం అందిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం....

కోర్సులోని అంశాలు

- జీపీఎస్, జీఎన్ఎస్ఎస్ వ్యవస్థల పరిచయం.
- జీపీఎస్ రిసీవర్లు, ప్రాసెసింగ్ పద్ధతులు, వాటిలోని లోపాలు, కచ్చితత్వం.
- శాటిలైట్ అభివృద్ధి అంశాలు; జీపీఎస్, జియో నేవిగేషన్ (గగన్) అంశాలు.
- జీపీఎస్ సిగ్నల్స్, డేటా ఫార్మాట్స్.
- ఇండియన్ రీజనల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్.
- డీజీపీఎస్ వివరణ.
- అడ్వాన్స్‌డ్ జీఎన్ఎస్ఎస్ ప్రాసెసింగ్.

అర్హత

- డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, పరిశోధనా సిబ్బంది కూడా అర్హులే.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బంది కూడా ఈ కోర్సుకు రిజిస్టర్ చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- కోర్సు పూర్తిచేసినవారికి ఈ-సర్టిఫికెట్ ఇస్తారు.
- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 'ఇనిస్టిట్యూట్ అని ఉన్న చోట ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఎంపిక చేయాలి.
- కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 14 నుంచి
- కోర్సు పూర్తయ్యే తేదీ: సెప్టెంబరు 25
- తరగతుల సమయం: సోమవారం నుంచి శుక్రవారం వరకు సాయంత్రం గం. 4 నుంచి గం. 5.30 ని. వరకు
- వెబ్‌సైట్: www.iirs.gov.in/EDUSAT-News

డిజిటల్ అనలిస్ట్ ఖాళీలు

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) తాత్కాలిక ప్రాతిపదికన సోషల్ మీడియా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 72 ఖాళీలు ఉన్నాయి. డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ / పీజీ చేసినవారికి పాధాన్యం ఇస్తారు.

- **స్పెషల్ ఆఫీసర్:** ఒక పోస్టు ఉంది. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పీజీ చేసినవారు అర్హులు. కనీసం నాలుగు నుంచి ఆరేళ్ల అనుభవం తప్పనిసరి.
- బీఈ / బిటెక్ / ఎంటెక్ / ఎంబీఏ అభ్యర్థులకు, డిజిటల్ మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **అనలిస్టులు:** 46 ఖాళీలు ఉన్నాయి.
- డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం తప్పనిసరి.
- **డిజిటల్ క్యాంపెయినర్స్:** 25 పోస్టులు ఉన్నాయి
- డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కనీసం ఏడాది అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** ఆకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్టలిస్ట్ చేస్తారు. తరవాత ఆన్‌లైన్ (స్కైప్ / వాట్సప్ / గూగుల్ మీట్) ద్వారా పర్సనల్ ఇంట రాక్షన్ నిర్వహిస్తారు. స్కిల్ టెస్టు కూడా ఉంటుంది.

ముఖ్య సమాచారం

- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
- ఈ మెయిల్: jobsatapdc@gmail.com
- వెబ్‌సైట్: www.apdc.ap.gov.in/, http://ipr.ap.nic.in/

దిక్సూచి

ఇలా సిద్ధమవుదాం

సచివాలయం పరీక్షలకు



రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టుల భర్తీకి పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబరు 20 నుంచి 26వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. పోటీ అధికంగా ఉన్న కేటగిరీ 1 పోస్టుల పరీక్ష మొదటిరోజే జరగనుంది. అభ్యర్థులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలి. వెయిటేజీ ఎక్కువగా ఉన్న సబ్జెక్టు విభాగానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

'దిక్సూచి'లో మరింత సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ క్రింది యూఆర్ఎల్ https://qrgo.page.link/yAJWqలో చదవండి.

వచ్చే నెలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సచివాలయం పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం చేజిక్కించుకోవాలని అభ్యర్థులందరూ ఆశించడం సహజం. లక్షల మంది పోటీలో ఉన్నారు, ఇంత పెద్ద పోటీలో నేను నెగ్గగలనా అనే సంశయంతో ఉండే అభ్యర్థులు చాలామంది ఉంటారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉంది, ఉద్యోగం చేసుకుంటూ సరైన పోటీ ఇవ్వలేమోననే నిరాశతో ఉండే అభ్యర్థులు ఇంకొందరు ఉంటారు. ఎంతకాలం ప్రిపేరైనా పరీక్ష రాసే సమయం అభ్యర్థులందరికీ ఒకటే. నిబద్ధతతో ప్రిపేరై, ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి.

పోటీ ఎక్కువే

భర్తీ కాబోతున్న ఖాళీల సంఖ్య, పోటీ పడుతున్న అభ్యర్థుల సంఖ్యను ఒక సారి పరిశీలిస్తే సగటున ఒక్కోపోస్టుకు దాదాపు 60 మంది వరకు పోటీలో ఉన్నారు. గత ఏడాది నియామకాలతో పోలిస్తే పోటీ దాదాపు రెట్టింపుగా ఉంది. ఈసారి పోస్టుల సంఖ్య తక్కువగా ఉండటమే దీనికి కారణం. హార్టికల్చర్, ఏనిమల్ హస్బెండరీ, ఏఎన్ఎం లాంటి విభాగాల్లోని పోస్టులకు పోటీ తక్కువగా ఉంది. ఎంతమంది పోటీలో ఉన్నారు అనే ఆలోచనను అభ్యర్థులు మనసు నుంచి తొలగించుకోవాలి. పోటీలో ఉన్నవారిలో నేనే ముందుండాలనే ఆలోచనతో పరీక్షలకు సిద్ధం కావాలి.

ప్రాక్టీస్‌లో జాగ్రత్తలు

సిలబస్ మొత్తం క్షుణ్ణంగా ప్రిపేరవ్వాలి. అప్పుడే ప్రశ్నలన్నింటికీ జవాబు రాయగలననే ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది. నెగటివ్ మార్కులు కూడా ఉన్నాయనా విషయం మర్చిపోవద్దు. ఈ విధానానికి తగినట్టుగా ప్రిపరేషన్‌ను మార్చుకోవాలి. ప్రాక్టీస్ చేసేటప్పుడే జాగ్రత్తలు తీసుకోవాలలి. కచ్చితంగా సమాధానాలు తెలిసిన ప్రశ్నలను మొదటి రౌండ్‌లోనే గుర్తించాలి. అసలు తెలియని ప్రశ్నలను వదిలేయాలి. తర్వాత ఎలిమినేషన్ ప్రాసెస్ ఉపయోగించి కొంత రిస్క్ తీసుకొనే ప్రశ్నలకు సమాధానాలు గుర్తించవచ్చు.



ఎంపిక పరీక్ష

గ్రామ, వార్డు సచివాలయం పరీక్షలు ఆయా ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఉద్దేశించినవి. అర్హత పరీక్షల కంటే భిన్నంగా పరీక్షలను ప్రిపేరవ్వాలి. ఇందులో కూడా కనీస అర్హత మార్కులు ఉన్నప్పటికీ మెరిట్ ప్రాతిపదికగానే అంతిమంగా నియామకాలు ఉంటాయి. అందువల్ల అత్యధికంగా మార్కులు సాధించడంపైనే అభ్యర్థులు దృష్టిపెట్టాలి. గత ఏడాది ఈ పరీక్షలు రాసి, ఎంపిక కాని అభ్యర్థులు పొరపాట్లను సమీక్షించుకొని మరింత పట్టుదలతో ప్రయత్నించాలి.

బి. రామాంజనేయులు
(ఐఏఎస్ - రిటైర్డ్)
డైరెక్టర్, బెస్ట్ ఐఏఎస్ అకాడమీ, విజయవాడ.

ద్రవిడియన్ యూనివర్సిటీలో పీజీ



కుప్పంలోని ద్రవిడియన్ యూనివర్సిటీ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ తదితర కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు గడువును పెంచింది. డిగ్రీ, డిప్లామా, సర్టిఫికెట్ కోర్సులకు ఇంటర్మీడియెట్; పీజీ కోర్సులకు సంబంధిత డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. పీజీ ప్రవేశానికి విభాగాన్ని అనుసరించి ప్రవేశ పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

ఎంపిక విధానం

- డిగ్రీ, పీజీ డిప్లామా, డిప్లామా, సర్టిఫికెట్ కోర్సులకు నేరుగా ప్రవేశం కల్పిస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్ రాయనవసరం లేదు.
- ఎంఏ (కన్నడ, తమిళం) కోర్సులకు కూడా ప్రవేశ పరీక్ష లేదు.
- పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి యూనివర్సిటీ నిర్వహించే డీయూసెట్ రాయాల్సి ఉంటుంది. ఇందులో సాధించిన ర్యాంక్ ద్వారా అడ్మిషన్ ఇస్తారు.
- ఫిలాసఫీ, లింగ్విస్టిక్స్, హిస్టరీ, లైబ్రరీ సైన్స్, సోషల్ వర్క్, ఫోక్‌లోర్ విభాగాలకు గ్రూప్ - 1; బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలకు గ్రూప్-2 ఎంట్రెన్స్ టెస్టులు రాయాలి.
- బీఎడ్ కోర్సుకు ఎడ్‌సెట్, తెలుగు పండిట్ ట్రైనింగ్‌కు ఎల్‌పీసెట్, బీపీఎడ్ కోర్సుకు పీఈసెట్ నిబంధనల ప్రకారం ప్రవేశం కల్పిస్తారు.
- ఎంసీఏ, ఎంసీఎల్, ఎంబీఏ కోర్సులకు ఏపీ ఐసెట్ ర్యాంక్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

డీయూ సెట్ విధానం

- పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది.
- పరీక్ష సమయం 100 నిముషాలు.
- డిగ్రీ స్థాయిలో ప్రశ్నలు అడుగుతారు.
- ప్రశ్నలను తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.500 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.250)
- పరీక్ష కేంద్రం: ద్రవిడియన్ యూనివర్సిటీ, కుప్పం
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
- వెబ్‌సైట్: www.dravidianuniversity.ac.in

BULLETIN BOARD

Certificate course

The Live Love Laugh Foundation in collaboration with the Public Health Foundation of India and Association of Healthcare Providers (India) is offering Certificate Course in Common Mental Disorders. For more information, log on to mentalhealthedu.org.

Study abroad guidance

Yocket has launched a #Callamentor campaign to connect study abroad aspirants with students from universities across the USA, UK, Canada, Australia and Ireland. For more information, log on to https://yocket.in/mentors.

Ideathon programme

College and university students are invited to register for Ken42's StartNXT Ideathon programme. The last date to register is August 31. For more information, log onto www.ken42.com

Certificate course

Jigsaw Academy in association with HackerU is offering Master Certificate in Cyber Security (Blue Team) programme, which focuses on defensive techniques and will help learners detect an attack, collect forensic data, perform data analysis, and make modifications to avoid future attacks and mitigate threats. For more information, visit www.jigsawacademy.com/master-certificate-in-cyber-security-blue-team/

Scholarship

Department of Accounting and Finance, Strathclyde Business School, Glasgow is offering 50% fee scholarships to students pursuing MSc programmes. Apply by August 24. For more information, log on to https://bit.ly/ 3gQVwrQ or write to sbs.admissions@strath.ac.uk.

MSc in drug discovery

The University of Sheffield, UK is inviting applications for MSc in Drug Discovery Science course. For more information, log on to www.sheffield.ac.uk/postgraduate/taught/courses/2020/drug-discovery-science-msc

దిక్సూచి

'దిక్సూచి'లో మరింత సమాచారంకోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ క్రింది యూఆర్ఎల్ https://qrgo.page.link/bnW8fలో చదవండి.

హైదరాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) 2020 - 21 విద్యా సంవత్సరానికి ఫైన్ ఆర్ట్స్, ఫిల్మ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. మల్కాజ్‌గిరిలోని ఫైన్ ఆర్ట్స్ స్కూల్ (కో-ఎడ్యుకేషన్)లో 6, 8 తరగతులకు, ఇబ్రహీంపట్నంలోని మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి ఏడాది(ఆర్ట్స్) కోర్సులతో పాటు దీన్ని అందిస్తోంది. ఇంగ్లిష్ మీడియంలోనే బోధన జరుగుతుంది. తరగతి ఏదైనా పట్టణ విద్యార్థుల తండ్రి ఆదాయం రూ.రెండు లక్షలకు, గ్రామీణ విద్యార్థుల తండ్రి ఆదాయం రూ.లక్షా యాభై వేలకు మించకూడదు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం

ఫైన్ ఆర్ట్స్, ఫిల్మ్ టెక్నాలజీలో అడ్మిషన్స్

ఆరో తరగతి

మొత్తం 80 సీట్లు ఉన్నాయి. రెండు దశల్లో జరిగే స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. మొదటిది అయిదో తరగతి స్థాయిలో రాత పరీక్ష, రెండోది డిసిప్లిన్‌వారీగా ఫైన్ ఆర్ట్స్ విభాగంలో స్కిల్ టెస్ట్.

- **విభాగాలు:** వోకల్ మ్యూజిక్(క్లాసికల్ మ్యూజిక్), ఇన్‌స్ట్రుమెంట్ మ్యూజిక్(వయోలిన్, మృదంగం, తబలా, కీబోర్డ్, గిటార్) డ్యాన్స్(కూచిపూడి+వెస్ట్రన్ డ్యాన్; కథక్+వెస్ట్రన్ డ్యాన్స్), పెయింటింగ్ అండ్ డ్రాయింగ్.
- **అర్హత:** 2019- 20 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి ఉత్తీర్ణత. అయిదో తరగతిని తెలుగు/ఇంగ్లిష్ మీడియంలో చదివినా ప్రవేశ పరీక్ష రాయొచ్చు. 2020 ఆగస్టు 31 నాటికి 12 ఏళ్ల మించకూడదు. అంటే 2008 సెప్టెంబరు 1 - 2010 సెప్టెంబరు 1 మధ్య జన్మించి ఉండాలి.
- **పరీక్ష విధానం:** 50 మార్కులకు రాత పరీక్ష, మరో 50 మార్కులకు స్కిల్ టెస్ట్ ఉంటుంది. ఇంగ్లిష్, తెలుగు, మేథ్స్, మెంటల్ ఎబిలిటీ, ఎన్విరాన్‌మెంట్ సైన్స్ సబ్జెక్ట్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. బేసిక్ నైపుణ్యంపై స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు ఫీజు: రూ.100
పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు
వెబ్‌సైట్: www.tswreis.in

ఎనిమిదో తరగతి

ఎనిమిదో తరగతితో పాటు ఫిల్మ్ టెక్నాలజీని బోధిస్తారు. 30 సీట్లు ఉన్నాయి. రెండు దశల్లో జరిగే స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. మొదటిది ఏడో తరగతి స్థాయిలో రాత పరీక్ష, రెండోది ఫిల్మ్ టెక్నాలజీలో బేసిక్ స్కిల్ టెస్ట్.

- **విభాగాలు:** స్క్రీన్ రైటింగ్, డైరెక్షన్, యాక్టింగ్, సినిమాటోగ్రఫీ.
- **అర్హత:** 2019-20 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి ఉత్తీర్ణత. ఎనిమిదో తరగతిలో ప్రవేశించే విద్యార్థి వయసు 2020 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్ల మించకూడదు.
- **పరీక్ష విధానం:** 50 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఫిల్మ్ టెక్నాలజీకి సంబంధించిన బేసిక్ అంశాలపై మరో 50 మార్కులకు ఆన్‌లైన్ విధానంలో స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇంగ్లిష్, తెలుగు, మేథ్స్, మెంటల్ ఎబిలిటీ, ఎన్విరాన్‌మెంట్ సైన్స్ సబ్జెక్ట్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు.

డిగ్రీ ఫస్టియర్

ఆర్ట్స్ కోర్సులతో పాటు ఫిల్మ్ టెక్నాలజీని బోధిస్తారు. 40 సీట్లు ఉన్నాయి. రెండు దశల్లో జరిగే స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

- **విభాగాలు:** స్క్రీన్ రైటింగ్, డైరెక్షన్, యాక్టింగ్, సినిమాటోగ్రఫీ.
- **అర్హత:** 2019-20 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఉత్తీర్ణత.
- **పరీక్ష విధానం:** ఇంటర్ స్థాయిలో 50 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. సినీ పరిజ్ఞానం, అనలిటికల్ స్కిల్స్, కథను వివరించే నైపుణ్యం, ఇమాజినేషన్, విజువలైజేషన్, రైటింగ్ స్కిల్స్ వంటి అంశాలపై స్కిల్స్ టెస్ట్ ఉంటుంది.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

సోమవారం
31-8-2020

ఎన్ఆర్‌పీ సెట్

కేంద్ర కొలువులకు ఒకటే పరీక్ష

ఎన్ఆర్‌పీ.. నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ! గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది!! జాతీయ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్) పేరుతో ఒకే పరీక్ష నిర్వహించేందుకు నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా ప్రస్తుతమున్న స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ వంటి పలు సంస్థలు నిర్వహిస్తున్న గ్రూప్-బి, సి(నాన్- టెక్నికల్) నియామక పరీక్షలన్నింటినీ.. ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చినట్లయింది. దీంతో కోట్ల మంది ఉద్యోగార్థులకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ఎన్ఆర్‌పీ విధి విధానాలు, సెట్‌తో కలిగే ప్రయోజనాలు, సిలబస్, పరీక్ష స్వరూపం గురించి తెలుసుకుందాం..

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)
- ఇందుకోసం నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ(ఎన్ఆర్‌పీ) ఏర్పాటు
- ఎన్ఆర్‌పీ పరిధిలోకి ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి పలు సంస్థలు
- గ్రూప్-బి, గ్రూప్-సి (నాన్-టెక్నికల్) ఉద్యోగాల భర్తీ

ప్రస్తుతం.. పదో తరగతి నుంచి బ్యాచిలర్ డిగ్రీ వరకూ.. నిరుద్యోగ యువత సర్కారీ కొలువులను ఆశిస్తూ.. పదుల సంఖ్యలో పరీక్షలకు హాజరు కావాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే.. ఎస్ఎస్‌సీ నిర్వహించే పరీక్షలు రాయాలి. బ్యాంకు జాబ్ కోసం ఐబీపీఎస్ పరీక్షలకు హాజరవ్వాలి. ఏటా వేల సంఖ్యలో నియామకాలు చేపట్టే రైల్వే పరీక్షలకు హాజరవ్వాలంటే.. ప్రత్యేక దరఖాస్తు చేసుకోవాల్సిందే! ఇలా అనేక పరీక్షలు రాసేందుకు నిరుద్యోగులు అనేక వ్యయప్రయాసలు భరించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితికి స్వస్తి పలికే ఉద్దేశంతో.. ఉమ్మడిగా ఒకే పరీక్ష ఎన్ఆర్‌పీ సెట్‌ను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్ఆర్‌పీ సెట్ స్కోర్ ఆధారంగా ప్రస్తుతం ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ వంటి నియామకాలు జరిపినా.. భవిష్యత్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ) కూడా ఎన్ఆర్‌పీ సెట్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అలాగే ప్రైవేటు సంస్థలు కూడా ఎన్ఆర్‌పీ సెట్ ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పించే వీలుంది.

ఎన్ఆర్‌పీ విధి విధానాలు

కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి(నాన్-టెక్నికల్) పోస్ట్‌లకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసేందుకు నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ.. జాతీయ స్థాయిలో కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ) నిర్వహించనుంది. ముందుగా ఎస్ఎస్‌సీ,ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్‌లను ఎన్ఆర్‌పీ పరిధిలోకి తీసుకొచ్చారు. రానున్న రోజుల్లో మరికొన్ని సంస్థలను కూడా ఎన్ఆర్‌పీ గొడుగు కిందకు తెచ్చే అవకాశముంది. ప్రస్తుతం రైల్వే మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్‌కు చెందిన ప్రతినిధులతో ఎన్ఆర్‌పీ గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నారు.

సెట్.. స్కోర్

ఎన్ఆర్‌పీ ఏర్పాటు ఫలితంగా.. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(ఆర్ఆర్‌బీ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ సర్వీస్ పర్సనల్ (ఐబీపీఎస్) వంటి సంస్థలు.. ఇకపై వేర్వేరుగా నియామక పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉండదు. ఎన్ఆర్‌పీ ప్రిలిమినరీ స్థాయి పరీక్షగా కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీఈటీ-సెట్) నిర్వహిస్తుంది. ఇందులో పొందిన స్కోర్‌కు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే విషయంలో ఎలాంటి పరిమితి లేదు. నిర్దేశిత గరిష్ట వయో పరిమితి వరకు పరీక్షకు ఎన్నిసార్లయినా హాజరు కావచ్చు. ఫలితంగా ఒకసారి పరీక్షలో తక్కువ స్కోర్ పొందినా.. మరోసారి కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్‌కు హాజరై మంచి స్కోర్‌తో ఆయా శాఖల్లోని పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు.

వ్యయ, ప్రయాసల నుంచి ఉపశమనం

ఎన్ఆర్‌పీ నిర్వహించే కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ ద్వారా కోట్ల మంది నిరుద్యోగులకు అనేక వ్యయ ప్రయాసల నుంచి ఉపశమనం లభించనుంది. ఇంతకాలం ఆయా కొలువుల కోసం వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవడం, దరఖాస్తు ఫీజు, సుదూర ప్రాంతాల్లో ఉండే పరీక్ష కేంద్రాలకు ప్రయాణం.. ఇవన్నీ ఎంతో ఖర్చుతో కూడుకునేది. ఎన్ఆర్‌పీ ఏర్పాటు ఫలితంగా కేంద్ర ఉద్యోగాల కోసం పదుల సంఖ్యలో దరఖాస్తులు చేయాల్సిన అవసరం ఉండదు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయం కూడా ఉద్యోగార్థులకు ఎంతో కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు.

ఎన్ఆర్‌పీ సెట్.. ముఖ్యాంశాలు

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్ఆర్‌పీ సెట్.
- ఏటా రెండు సార్లు కామన్ ఎలిజిబిలీ టెస్ట్ నిర్వహణ.
- స్కోర్ కాల పరిమితి మూడేళ్లు.
- గరిష్ట వయో పరిమితితోపు ఎన్ని సార్లయినా రాసుకోవచ్చు.
- కంప్యూటర్ బేస్డ్ విధానంలో ఎన్ఆర్‌పీ సెట్.
- డిగ్రీ, ఇంటర్మీడియెట్, పదో తరగతి ఉత్తీర్ణులకు వేర్వేరుగా సెట్.
- పరీక్షలకు కామన్ సిలబస్. ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష.
- ఎన్ఆర్‌పీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ సదుపాయం.
- 12 భాషల్లో పరీక్ష నిర్వహణ.

మూడు స్థాయిల్లో సెట్

ఎస్ఎస్‌సీ.. పదో తరగతి అర్హతగా మల్టీ టాస్కింగ్ స్టాఫ్, కానిస్టేబుల్-జనరల్ డ్యూటీ పోస్ట్‌లకు; ఇంటర్మీడియెట్ అర్హతగా హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామ్ పేరుతో క్లరికర్ కేడర్ పోస్ట్‌లకు; బ్యాచిలర్ డిగ్రీ అర్హతగా కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఎగ్జామ్ పేరుతో గ్రూప్-బి పోస్ట్‌లకు పరీక్షలను నిర్వహిస్తోంది. ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీలు కూడా ఇదే విధంగా పరీక్షలు జరుపుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే ఎస్ఆర్‌పీ కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్‌ను కూడా మూడు స్థాయిల్లో నిర్వహించనున్నారు. ఆయా ఉద్యోగాల స్థాయి, అవసరమైన నైపుణ్యాలను పరిశీలించేందుకు మలి దశలో టైర్-2, టైర్-3 ఎంపిక ప్రక్రియ ఉంటుందని చెబుతున్నారు.

ప్రిలిమినరీగానే

ఎన్ఆర్‌పీ సెట్ ఆయా సంస్థలు చేపట్టే నియామక ప్రక్రియలో ప్రిలిమినరీ పరీక్షగానే నిలిచే అవకాశం ఉంది. తర్వాత దశలో సదరు నియామక సంస్థలు నిర్వహించే టైర్-2, టైర్-3 పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాల్సి ఉంటుంది . ఉదాహరణకు ఐబీపీఎస్ పీఓ పోస్టులకు ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూ.. ఇలా మూడు దశల్లో నియామక ప్రక్రియ నిర్వహిస్తోంది. ఎన్ఆర్‌పీ సెట్‌లో స్కోర్ సాధించినా.. తర్వాత దశలో నిర్వహించే మెయిన్, ఇంటర్వ్యూలకు ప్రత్యేకంగా హాజరు కావాల్సిందే. దీనిపైనే ఉద్యోగార్థుల్లో భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. సెట్‌లో మంచి స్కోర్ సాధించినా.. మలిదశలో ఆయా సంస్థలు వేర్వేరుగా నియామక ప్రక్రియలు చేపట్టే విధానం కొనసాగితే.. ఈ సెట్ వల్ల ఆశించినంత ఫలితం ఉండదనే వాదన వినిపిస్తోంది.

మరి వాటి సంగతి?!

ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో ఎస్‌బీఐ, ఆర్‌బీఐలు.. ఐబీపీఎస్‌తో సంబంధం లేకుండా సొంతంగా నియామకాలు చేపడుతున్నాయి. వీటితోపాటు త్రివిధ దళాలు, పారా మిలటరీ, బీఎస్ఎఫ్ వంటి సంస్థల విషయంలోనూ స్పష్టత ఇస్తే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిర్దేశిత శారీరక ప్రమాణాలు, సాంకేతిక అర్హతలు అవసరమైన త్రివిధ దళాలు, ఇతర ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌ను మినహాయించినా.. ఎస్‌బీఐ, ఆర్‌బీఐలు.. ఎన్ఆర్‌పీ సెట్ స్కోర్ ప్రాతిపదికగా నియామకాలు జరిపేలా చూడాలంటున్నారు. ఎస్‌బీఐ నిర్వహించే క్లర్క్స్, పీఓ పోస్ట్‌లకు ఏటా లక్షల మంది అభ్యర్థులు సిద్ధమవుతుంటారు. ఆర్‌బీఐ పోస్టులకు కూడా ఎక్కువ మందే దరఖాస్తు చేసుకుంటారు. కాబట్టి ఎస్‌బీఐ, ఆర్‌బీఐలను కూడా ఎన్ఆర్‌పీ సెట్ స్కోర్ ప్రాతిపదికగా నియామకాలు చేపట్టేలా చూస్తే.. ఒకటే పరీక్షతో మరింత ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు.

సిలబస్.. పరీక్ష స్వరూపం

ఎన్ఆర్‌పీ సెట్ 12 భాషల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే ఎన్ఆర్‌పీ సెట్‌ను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించనున్నారు. కాబట్టి ఉద్యోగార్థులు ఆన్‌లైన్ టూల్స్‌పై అవగాహన పెంచుకోవడం మేలు చేస్తుంది. ఎన్ఆర్‌పీ సెట్ పరీక్ష స్వరూపం.. సిలబస్.. పరీక్ష సమయంపై ఇంకా పూర్తి స్పష్టత లేదు. ఆయా నియామక పరీక్షల సబ్జెక్ట్ నిపుణులు మాత్రం.. ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్‌లు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రిలిమినరీ పరీక్షల మాదిరిగానే ఎన్ఆర్‌పీ సెట్ ఉంటుందని పేర్కొంటున్నారు. క్వాంటిటేటివ్ ఎబిలిటీ, రీజనింగ్, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్, జనరల్ నాలెడ్జ్ విభాగాలతో గరిష్టంగా వంద మార్కులకు సెట్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఉద్యోగాల ఆశావహులు ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీల సిలబస్‌ను పరిశీలించి.. దానికి అనుగుణంగా ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించడం మేలని సూచిస్తున్నారు.

త్వరలో ఆన్‌లైన్ పోర్టల్

మొత్తం మీద గత బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఎన్ఆర్‌పీకు అంకురార్పణ జరిగినా.. తొలి టెస్ట్ వచ్చే ఏడాదిలో జరిగే అవకాశం ఉంది. ఎన్ఆర్‌పీ వెబ్‌సైట్ మరికొద్ది రోజుల్లో అందుబాటులోకి వస్తుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. వెబ్‌సైట్ అందుబాటులోకి వస్తే.. అభ్యర్థులకు పూర్తి స్థాయిలో సమాచారం లభించి, ఎన్ఆర్‌పీ సెట్‌పై మరింత స్పష్టత వస్తుంది.

యువతకు ప్రయోజనం

> నియామకాల పరంగా ఒకటే పరీక్ష నిర్వహించాలనే విధానం యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. టైర్-2, టైర్-3 నియామక దశలకు వేర్వేరుగా హాజరవడం అనేది ఆయా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాల పరంగా అవసరమనే చెప్పాలి. ఈ సెట్ పరిధిలోకి మరిన్ని సంస్థలను తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.
>
> **- ప్రొఫెసర్ వై.వెంకటరామిరెడ్డి,**
> యూపీఎస్‌సీ మాజీ సభ్యులు

విద్య, ఉద్యోగ సమాచారం

తెలంగాణలో ఐటీఐ 2020 ప్రవేశాలు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం 2020 విద్యాసంవత్సరానికి సంబంధించి 63 ప్రభుత్వ, 208 ప్రైవేట్ ఐటీఐ(ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్)ల్లో ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** ఐటీఐ ఆన్‌లైన్ అడ్మిషన్స్ 2020
- **ట్రేడులు:** రెండేళ్ల, ఒక ఏడాది కాల వ్యవధిగల 23 ఇంజనీరింగ్, 07 నాన్ ఇంజనీరింగ్ ట్రేడుల్లో ప్రవేశాలు
- **అర్హతలు:** పదో తరగతి/ఎనిమిదో తరగతి (కొన్ని ట్రేడులకు) ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 01.08.2020 నాటికి 14 ఏళ్ల నిండి ఉండాలి.
- **ఎంపిక విధానం:** మెరిట్ కమ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశం లభిస్తుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
- **వెబ్‌సైట్:** https://iti.telangana.gov.in

ఏఏఐలో పైలెట్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ).. ఒప్పంద ప్రాతిపదికన పైలెట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** పైలెట్
- **పోస్టుల సంఖ్య:** 02
- **అర్హత:** ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో 10+2 ఉత్తీర్ణత, సంబంధిత టెక్నికల్ అర్హతలు/లైసెన్సులు, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
- **వెబ్‌సైట్:** https://www.aai.aero

జిప్‌మర్‌లో టీచింగ్ పోస్టులు

పుదుచ్చేరి, కరైకల్‌లోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మర్)..టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 59
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్-21, అసిస్టెంట్ ప్రొఫెసర్-38
- **విభాగాలు:** అనాటమీ, అనెస్తీషియాలజీ, కార్డియాలజీ, డెర్మటాలజీ, నెఫ్రాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
- **వెబ్‌సైట్:** https://main.jipmer.edu.in

నిన్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(నిన్).. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్).
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 03
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 35ఏళ్లకు మించరాదు
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 05.09.2020
- **వెబ్‌సైట్:** https://www.nin.res.in

ఎంఎస్ఎంఈ-టెక్నాలజీ సెంటర్, బెంగళూరులో ఖాళీలు

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన బెంగళూరులోని టెక్నాలజీ సెంటర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఇంజనీర్, అకౌంట్స్ ఆఫీసర్, స్టోర్స్ ఆఫీసర్.
- **విభాగాలు:** ట్రెయినింగ్, టెస్టింగ్, మార్కెటింగ్, డిజైన్, ప్రొడక్షన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ, ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.09.2020
- **వెబ్‌సైట్:** http://www.idemi.org

ఎన్ఐడీఎంలో యంగ్ ప్రొఫెషనల్స్

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్ఐడీఎం)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్స్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 31.07.2020 నాటికి 35 ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటరాక్షన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** yp.nidm@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 14.09.2020
- **వెబ్‌సైట్:** https://nidm.gov.in

ఆఫ్టర్ టెన్త్

ఐటీఐ పాలిటెక్నిక్ సత్వర ఉపాధికి సాంకేతిక కోర్సులు!

పదోతరగతి తర్వాత వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు పునాది లాంటిది! ప్రస్తుత పోటీ ప్రపంచంలో.. అందుబాటులో ఉన్న మార్గాలేమిటి.. ఏ కోర్సు చదివితే త్వరగా ఉద్యోగాలు లభిస్తాయి.. ఎలాంటి కోర్సుతో ఉన్నత విద్యావకాశాలు ఎక్కువ.. ఇలా ఎన్నో సందేహాలు పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను వెంటాడుతుంటాయి. ముఖ్యంగా పేద మధ్య తరగతి విద్యార్థులు త్వరగా చదువు పూర్తిచేసుకొని.. ఏదో ఒక ఉద్యోగంలో చేరి.. కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచనతో ఉంటారు. వీరికి ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు సరైన మార్గాలు అని చెప్పొచ్చు. వీటి ద్వారా చిన్న వయసులోనే చదువు పూర్తిచేసుకొని.. ప్రభుత్వ, ప్రైవేట్ కొలువులు సొంతం చేసుకోవచ్చు. కొంతమంది విద్యార్థులకు ఐటీఐ, పాలిటెక్నిక్‌ల్లో దేన్ని ఎంచుకోవాలి అనే సందేహం ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో.. ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సులు, ప్రత్యేకతలు, అవకాశాల గురించి తెలుసుకుందాం...

ఐటీఐ

సాంకేతిక విద్యకు సంబంధించి ఏడాది, రెండేళ్ల కాలవ్యవధి కలిగిన కోర్సు.. ఐటీఐ(ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్). కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ పరిధిలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఈ కోర్సును ప్రారంభించింది. దేశంలో పారిశ్రామిక సంస్థలకు నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంతోపాటు నిరుద్యోగిత రేటును తగ్గించడానికి దేశవ్యాప్తంగా ఐటీఐలను స్థాపించారు. ఐటీఐ కోర్సు పూర్తిచేసిన వారందరికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సెల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ (ఎన్‌సీవీటీ) సర్టిఫికెట్‌ను అందిస్తుంది.

అర్హతలు

ఐటీఐకి సంబంధించి మేజర్ ట్రేడులు అన్నింటికీ పదోతరగతి పూర్తిచేసి ఉండాలి. వైర్‌మెన్, షీట్‌మెటల్ వర్కర్ వంటి కొన్ని ట్రేడులకు మాత్రం ఎనిమిదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు కూడా అర్హులే.

కాలవ్యవధి

ఐటీఐలో ఇంజనీరింగ్ ట్రేడులకు సంబంధించి రెండేళ్లు, ఏడాది కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నాన్ ఇంజనీరింగ్ ట్రేడుల కాల వ్యవధి ఏడాది.

ఇంజనీరింగ్ ట్రేడులు

ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, మెకానిక్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ సిస్టం, అటండెంట్ ఆపరేటర్(కెమికల్), డ్రాఫ్ట్‌మెన్(సివిల్, మెకానికల్), ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇనర్మేషన్ టెక్నాలజీ అండ్ ఎలక్ట్రానిక్స్ సిస్టం మెయింటనెన్స్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ల్యాబ్ అసిస్టెంట్(కెమికల్), రేడియో-టీవీ మెకానిక్, మెషినిస్ట్, మెషినిస్ట్(గ్రైండర్), మెరైన్ ఫిట్టర్, మోటార్ వెహికిల్ మెకానిక్, టర్నర్,వెజల్ నావిగేటర్, వైర్‌మన్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్(కెమికల్), మెకానిక్ కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్, రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనర్ మెకానిక్ వంటి రెండేళ్ల ట్రేడ్‌ల్లో చేరే అవకాశముంది. అలాగే వైర్‌మెన్,షీట్‌మెటల్ వర్కర్, కార్పెంటర్, పెయింటర్ (జనరల్), మెకానిక్(డీజిల్), మౌల్డర్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ ఆపరేటర్, శానిటరీ హార్డ్‌వేర్ ఫిట్టర్, సైంటిఫిక్ గ్లాస్ అండ్ నియాన్ సైన్స్, వెల్డర్(గ్యాస్ అండ్ ఎలక్ట్రానిక్స్) వంటి ఏడాది కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లు

బుక్ బైండింగ్, కార్పెంటర్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్‌మేకింగ్, హార్టికల్చర్, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్, ప్లంబర్, ప్రీ ప్రిపరేటరీ స్కూల్ మేనేజ్‌మెంట్(అసిస్టెంట్), స్టెనోగ్రఫీ(ఇంగ్లిష్), వెల్డింగ్(గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్) తదితర ఏడాది వ్యవధి గల నాన్ ఇంజనీరింగ్ కోర్సులను వివిధ ఐటీఐలు అందిస్తున్నాయి.

ఫీజులు

పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఎలాంటి ఫీజుల లేకుండా లేదా నామ మాత్రపు ఫీజులతో.. ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో ఏడాది, రెండేళ్ల కోర్సుల్లో శిక్షణ పొందొచ్చు. ప్రైవేట్ కాలేజీల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

పెరుగుతున్న ఆదరణ

ప్రస్తుతం ఐటీఐ కోర్సులకు ఆదరణ పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, అనుబంధ పరిశ్రమల్లో కింది స్థాయిలో ఎక్కువ శాతం ఉద్యోగాలు ఐటీఐ విద్యార్థులతో భర్తీ చేస్తుండటమే ఇందుకు కారణం. దాంతోపాటు చిన్న వయసులోనే ఉపాధి పొందే అవకాశం ఉండటంతో విద్యార్థులు ఎక్కువగా ఐటీఐ వైపు చూస్తున్నారు.

ఉద్యోగావకాశాలు

ఐటీఐ పూర్తిచేసిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, రైల్వే, సింగరేణి, కోల్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ కర్మాగారాల్లో కొలువులు అందుబాటులోఉన్నాయి. చిన్న వయసులోనే ఉపాధి పొందే అవకాశాన్ని ఐటీఐ ద్వారా సొంతం చేసుకోవచ్చు. అంతేకాకుండా స్వయం ఉపాధికి ఐటీఐ చక్కని మార్గం.

ఐటీఐతో పాలిటెక్నిక్

ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులు ఉన్నత సాంకేతిక విద్యపై ఆసక్తి ఉంటే.. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో చేరే అవకాశం ఉంది. లెటరల్ ఎంట్రీ ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు. డిప్లొమా పూర్తిచేసిన తర్వాత ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-ఫర్ డిప్లొమా హోల్డర్స్(ఈసెట్-ఎఫ్‌డీహెచ్) ప్రవేశ పరీక్ష ద్వారా.. బీటెక్ రెండో ఏడాదిలో ప్రవేశం పొంది ఇంజనీరింగ్ కూడా పూర్తిచేయవచ్చు.

పాలిటెక్నిక్

పదో తరగతి తర్వాత సాంకేతిక విద్యను అభ్యసించడానికి ఉన్న మంచి మార్గం.. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు. చిన్న వయసులో ఇంజనీరింగ్ విద్యను చదవాలనుకునే విద్యార్థులకు డిప్లొమా సరైన అవకాశం. మూడు మూడున్నరేళ్లలో డిప్లొమా కోర్సులను పూర్తిచేసుకొని చిన్న వయసులోనే ఉద్యోగావకాశాలు పొందవచ్చు.

అర్హతలు

పదోతరగతి లేదా తత్సమాన విద్యను పూర్తిచేసినవారై ఉండాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ టెస్టులో అర్హత సాధించాలి. తెలుగు రాష్ట్రాల్లో పాలిసెట్ ర్యాంకు ఆధారంగా పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

కోర్సులు

డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ , డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఈసీఈ, డిప్లొమా ఇన్ కెమికల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ మెటలర్జికల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇ

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో

పీజీడీఎం



హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ - ఆస్కీ) 1956లో ఏర్పాటైంది. ఆరంభం దృష్ట్యా దేశంలోనే తొలి, ఆసియాలో మూడో స్థానంలో ఈ మేనేజ్‌మెంట్ సంస్థ ఉంది. సివిల్ సర్వీసెస్ శిక్షణ సంస్థగా మొదట్లో ఆరంభమైంది. పరిశ్రమతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఏటా 200 వరకు వివిధ శిక్షణ కార్యక్రమాలను ఆఫర్ చేస్తూ ఉంటుంది. గత ఏడాది 46 దేశాలకు చెందిన సుమారు నాలుగు వందల మంది ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం) కోర్సుకు ఆస్కీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆస్కీ అందిస్తున్న రెండేళ్ల కాలవ్యవధి కలిగిన పీజీడీఎం కోర్సుకు ఏఐసీటీఇ ఆమోదం ఉంది. మేనేజిరియల్ నిర్ణయాల్లో బిగ్ డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవడంపై ఫోకస్ చేస్తోంది. కోర్సులో భాగంగా ఇందులో చేరిన విద్యార్థులకు డ్యూయల్ స్పెషలైజేషన్ చేసే అవకాశం ఉంది. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ వంటి సంప్రదాయ స్పెషలైజేషన్లు ఉన్నాయి. వీటికి తోడు సెక్టోరియల్ ఏరియా పరిధిలో ఎనర్జీ మేనేజ్‌మెంట్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, హెల్త్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ వంటివీ ఉన్నాయి. వీటన్నింటి నుంచి రెంటిని తీసుకునే సదుపాయాన్ని విద్యార్థులకు కలుగజేస్తోంది. రెండేళ్ల ప్రోగ్రామ్‌లో 33 కోర్సులను చదవాల్సి ఉంటుంది. వీటిలో 21 నిర్బంధం కాగా మరో 12 ఎలక్టివ్. ఇవి కాకుండా ప్రతి సెమిస్టర్‌లో అదనంగా నాలుగు నాన్‌కోర్ కోర్సులను చేయాలి. ఇంటర్న్‌షిప్ అండ్ డిజర్టేషన్ కూడా ఉంటుంది.

కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. సిఎటి/ ఎక్స్‌ఎటి/ సిఎంఎటి/ ఎంఎటి/ జీమ్యాట్/ ఆట్మాలో వ్యాలిడ్ స్కోర్ పొంది ఉండాలి. త్వరలో ఆరంభం కానున్న కోర్సులో చేరదలచుకున్న అభ్యర్థులు మరింత సమాచారాన్ని వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.

వెబ్‌సైట్: ascipgdm.in, asci.org.in

మనూలో ఐటీఐ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మనూ) 2020 - 21 విద్యా సంవత్సరానికి ఐటిఐల్లోని వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. డ్రాఫ్ట్స్‌మన్(సివిల్), రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ప్లంబర్ ట్రేడ్లను మనూ నిర్వహిస్తోంది. కోర్సును బట్టి ఎనిమిదో తరగతి/పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదిక ఆధారంగా కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఉర్దూ మీడియంలో బోధన ఉంటుంది. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 14లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://manuu.edu.in

SCHOLARSHIP ALERT

L'Oréal India For Young Women In Science Scholarship 2020

Description: L'Oréal India provides educational scholarships to young women who wish to pursue their graduation in any field of science, from a recognized institute in India. The aim of this scholarship is to encourage young women to pursue their education & careers in science and empower them with financial aid.
Eligibility: Female candidates who have passed class 12 with 85% in PCB/PCM/PCMB in the academic year (2019-20) are eligible to apply. Annual family income of the applicant should be less than INR 4 Lakhs. The applicant must not be more than 19 years in age when applying for this scholarship.
Prizes & Rewards: Selected women scholars will be provided up to INR 2, 50,000 in instalments, towards their tuition fees and academic expenses for pursuing graduation in science. **Last Date to Apply: 20-09-2020**
Application mode: Applications are accepted online only
Short Url: www.b4s.in/aj/LIF2

CDFD Hyderabad Senior Research Fellowship 2020

Description: Centre for DNA Fingerprinting And Diagnostics (CDFD), an autonomous institute of the Department of Biotechnology, Ministry of Science and Technology, invites applications from MSc/BE/BTech/BVSc/BPharm degree holders for CDFD Hyderabad Senior Research Fellowship 2020. The fellowship is meant for the project entitled, "Characterization of tumour suppressor function of mRNA 4466".
Eligibility: The fellowship is open for candidates below 32 years of age who hold an MSc/BE/BTech/BVSc/ BPharm, or equivalent degree with at least two years of research experience post-MSc/BE/BTech/BVSc /BPharm OR hold an ME/MTech or equivalent degree in Engineering/Technology OR hold an MBBS or BDS with 1-year internship/MVSc/MPharm or equivalent.
Prizes & Rewards: INR 31,000 per month plus HRA
Last Date to Apply: 07-09-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/DFD1

Courtesy: www.buddy4study.com

జిల్లాల్లో గ్రామ వాలంటీర్ పోస్టులు

శ్రీకాకుళం
- మొత్తం 85 ఖాళీలు ప్రకటించారు.
- టెక్కలి, కొల్లివలస, కొత్తపేట, నరసన్నపేట తదితర పంచాయతీల్లో ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 1

గుంటూరు
- జిల్లాలో మొత్తం 239 ఖాళీలు ప్రకటించారు
- తెనాలి 13, మంగళగిరి 18, వినుకొండ 12, పొన్నూరు 4 ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబరు 1 నుంచి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 5

తూర్పు గోదావరి
- మొత్తం 65 ఖాళీలు ప్రకటించారు.
- ముకుందవరం 1, ఎలకొలను 1, జి.దొంతమూరు 2, మర్రిపుడి 1, రంగంపేట 3 తదితర గ్రామాల్లో ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 4

నెల్లూరు
- మొత్తం 273 ఖాళీలు ప్రకటించారు
- సీతారాంపురం, సింగారెడ్డిపల్లి, వేంపాడు తదితర పంచాయతీల్లో ఒక్కోదానిలో 2; ఉదయగిరి, విజమూరు, పొతిరెడ్డిపాలెం, ఊటుకూరు తదితర పంచాయతీల్లో ఒక్కోదానిలో 3, కోవూరు, చెన్నూరుల్లో 7 చొప్పున ఖాళీలు ఉన్నాయి. మిగిలిన పంచాయతీల్లోని ఖాళీలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 1

చిత్తూరు
- మొత్తం 374 ఖాళీలను ప్రకటించారు.
- తిరుపతి 9, పుత్తూరు 4, పుంగనూరు 19, శ్రీకాళహస్తి 7, తిరుచానూరు 19, పాకాల 17..... ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 4

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో మొత్తం 1036 ఖాళీలను ప్రకటించింది. నియామకం సమయానికి అవసరాన్ని బట్టి ఖాళీల్లో మార్పులు ఉండొచ్చు. స్థానికులు మాత్రమే దరఖాస్తు వేసుకోవాలి. ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక వేస్తారు.

అర్హత వివరాలు
- పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- ప్రభుత్వ పథకాలమీద పూర్తి అవగాహన అవసరం.
- ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి పరిజ్ఞానం ఉండాలి.
- ప్రభుత్వ విధానాలను గ్రామ ప్రజలకు వివరించి చెప్పగల ప్రావీణ్యం ఉండాలి.
- కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అవసరం.
- తెలుగు రాయడం, చదవడం తెలిసుండాలి.
- వయసు: 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు విధానం
- అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఓపెన్ చేసి వివరాలన్నీ ఎంటర్ చేయాలి.
- పదో తరగతి వివరాలు నింపి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి. సంతకం చేసిన ఫోటో జతచేయాలి. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని సబ్మిట్ చేస్తే రిజిస్ట్రేషన్ ఐడీ వస్తుంది.
- ఇంటర్వ్యూ షెడ్యూల్ తెలుసుకోవడం కోసం రిజిస్ట్రేషన్ ఐడీ, ఆధార్ నెం, జన్మదిన తేదీ, వెరిఫికేషన్ కోడ్‌లను ఎంటర్ చేయాలి.
- వెబ్‌సైట్: gswsvolunteer.apcfss.in/

అడ్మిషన్స్

పీజీ డిప్లొమా

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌పీటీఐ) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. **సీట్లు: 60**
- కోర్సు వ్యవధి: 26 వారాలు
- అర్హత: ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, పవర్ ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ / బీటెక్ పూర్తిచేసి ఉండాలి. వయోపరిమితి నిబంధన లేదు.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ ఆధారంగా
- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
- మెరిట్ జాబితా విడుదల: అక్టోబరు 1
- కోర్సు ప్రారంభం: అక్టోబరు 5
- వెబ్‌సైట్: www.npti.gov.in

క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్

నేషనల్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్ (ఎన్‌ఐటీసీ) కింది ట్రేడుల్లో క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్‌కు దరఖాస్తులు కోరుతోంది. **సీట్లు: 364**
- ట్రేడ్స్‌వారీ ఖాళీలు: హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 216, ఫిజియోథెరఫీ టెక్నీషియన్ 60, డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్ 48, రేడియాలజీ టెక్నీషియన్ 40.
- అర్హత: రేడియాలజీ టెక్నీషియన్‌కు పన్నెండో తరగతి, మిగిలిన ట్రేడ్‌లకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఎన్‌సీవీటీ నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ అందిస్తుంది.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.nitcindia.com

ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పీటీ) కింది ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
- కోర్సులు: బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ, పీహెచ్‌డీ
- విభాగాలు: ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్
- అర్హత: బీటెక్ కోర్సుకు ఇంటర్మీడియెట్; ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులకు సంబంధిత విభాగాల్లో బీటెక్, ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
- వెబ్‌సైట్: www.iifpt.edu.in

విబిళ్ళు

మంచి మాట
కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి వ్యక్తిత్వం ఉంటేనే సమాజం గౌరవిస్తుంది.

చేసేయండి!

బౌన్సింగ్ బాల్!

కావలసినవి
● బొరాక్స్ పొడి ● గోరువెచ్చని నీళ్లు ● మొక్కజొన్న పిండి ● జిగురు ● కప్పులు ● ఫుడ్ కలర్

ఇలా చేయండి...
- ఒక కప్పులో గోరువెచ్చని నీళ్లు పోయాలి. అందులో ఒక టేబుల్ స్పూన్ బొరాక్స్ పౌడర్ వేసి కరిగించాలి.
- రెండో కప్పును తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ జిగురు, మూడు చుక్కల ఫుడ్ కలర్ వేయాలి. ఈ మిశ్రమానికి కరిగించిన బొరాక్స్ పొడి, మొక్కజొన్న పిండి ఒక టేబుల్ స్పూన్ కలపాలి.
- కాసేపు పక్కన పెట్టుకోవాలి. పాకంలా అయ్యాక బయటకు తీసి చేతితో బంతిలా గుండ్రంగా తయారుచేయాలి.
- కాస్త జిగటగా ఉండి అతుక్కుంటున్నట్టుగా ఉంటే ఎక్కువ సేపు చేత్తో అదమాలి. అంతే... బౌన్సింగ్ బౌల్ రెడీ.

బొమ్మ గీయండి!



దారి కనుక్కోండి!

సరైన నీడను గుర్తించండి?

ఏవి ఎన్ని?

ఒకేలా ఉన్న బొమ్మలు లెక్కించి కింద పట్టికలో రాయండి?



డైలీ సుడోకు - 471

			3					1
		4			5		2	3
3				4		5		
7		1	5	9			8	
	5			6	7	1		2
		3		1				9
4	8		9			3		
5					8			

సుడోకు - 470 సమాధానం

8	7	3	9	2	6	5	1	4
9	4	6	7	5	1	8	3	2
2	1	5	4	3	8	7	9	6
1	9	7	6	8	2	3	4	5
5	6	8	3	4	7	9	2	1
4	3	2	1	9	5	6	7	8
6	2	4	5	7	9	1	8	3
7	8	1	2	6	3	4	5	9
3	5	9	8	1	4	2	6	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో

పీజీడీఎం



హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ - ఆస్కీ) 1956లో ఏర్పాటైంది. ఆరంభం దృష్ట్యా దేశంలోనే తొలి, ఆసియాలో మూడో స్థానంలో ఈ మేనేజ్‌మెంట్ సంస్థ ఉంది. సివిల్ సర్వీసెస్ శిక్షణ సంస్థగా మొదట్లో ఆరంభమైంది. పరిశ్రమతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఏటా 200 వరకు వివిధ శిక్షణ కార్యక్రమాలను ఆఫర్ చేస్తూ ఉంటుంది. గత ఏడాది 46 దేశాలకు చెందిన సుమారు నాలుగు వందల మంది ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం) కోర్సుకు ఆస్కీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆస్కీ అందిస్తున్న రెండేళ్ల కాలవ్యవధి కలిగిన పీజీడీఎం కోర్సుకు ఏఐసీటీఇ ఆమోదం ఉంది. మేనేజిరియల్ నిర్ణయాల్లో బిగ్ డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవడంపై ఫోకస్ చేస్తోంది. కోర్సులో భాగంగా ఇందులో చేరిన విద్యార్థులకు డ్యూయల్ స్పెషలైజేషన్ చేసే అవకాశం ఉంది. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ వంటి సంప్రదాయ స్పెషలైజేషన్లు ఉన్నాయి. వీటికి తోడు సెక్టోరియల్ ఏరియా పరిధిలో ఎనర్జీ మేనేజ్‌మెంట్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, హెల్త్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ వంటివీ ఉన్నాయి. వీటన్నింటి నుంచి రెంటిని తీసుకునే సదుపాయాన్ని విద్యార్థులకు కలుగజేస్తోంది. రెండేళ్ల ప్రోగ్రామ్‌లో 33 కోర్సులను చదవాల్సి ఉంటుంది. వీటిలో 21 నిర్బంధం కాగా మరో 12 ఎలక్టివ్. ఇవి కాకుండా ప్రతి సెమిస్టర్‌లో అదనంగా నాలుగు నాన్‌కోర్ కోర్సులను చేయాలి. ఇంటర్న్‌షిప్ అండ్ డిజర్టేషన్ కూడా ఉంటుంది.

కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. సిఎటి/ ఎక్స్‌ఎటి/ సిఎంఎటి/ ఎంఎటి/ జీమ్యాట్/ ఆట్మాలో వ్యాలిడ్ స్కోర్ పొంది ఉండాలి. త్వరలో ఆరంభం కానున్న కోర్సులో చేరదలచుకున్న అభ్యర్థులు మరింత సమాచారాన్ని వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.

వెబ్‌సైట్: ascipgdm.in, asci.org.in

మనూలో ఐటీఐ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మనూ) 2020 - 21 విద్యా సంవత్సరానికి ఐటిఐల్లోని వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. డ్రాఫ్ట్స్‌మన్(సివిల్), రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ప్లంబర్ ట్రేడ్లను మనూ నిర్వహిస్తోంది. కోర్సును బట్టి ఎనిమిదో తరగతి/పదోతర గతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదిక ఆధారంగా కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఉర్దూ మీడియంలో బోధన ఉంటుంది. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 14లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://manuu.edu.in

SCHOLARSHIP ALERT

L'Oréal India For Young Women In Science Scholarship 2020

Description: L'Oréal India provides educational scholarships to young women who wish to pursue their graduation in any field of science, from a recognized institute in India. The aim of this scholarship is to encourage young women to pursue their education & careers in science and empower them with financial aid.
Eligibility: Female candidates who have passed class 12 with 85% in PCB/PCM/PCMB in the academic year (2019-20) are eligible to apply. Annual family income of the applicant should be less than INR 4 Lakhs. The applicant must not be more than 19 years in age when applying for this scholarship.
Prizes & Rewards: Selected women scholars will be provided up to INR 2, 50,000 in instalments, towards their tuition fees and academic expenses for pursuing graduation in science. **Last Date to Apply: 20-09-2020**
Application mode: Applications are accepted online only
Short Url: www.b4s.in/aj/LIF2

CDFD Hyderabad Senior Research Fellowship 2020

Description: Centre for DNA Fingerprinting And Diagnostics (CDFD), an autonomous institute of the Department of Biotechnology, Ministry of Science and Technology, invites applications from MSc/BE/BTech/BVSc/BPharm degree holders for CDFD Hyderabad Senior Research Fellowship 2020. The fellowship is meant for the project entitled, "Characterization of tumour suppressor function of mRNA 4466".
Eligibility: The fellowship is open for candidates below 32 years of age who hold an MSc/BE/BTech/BVSc/ BPharm, or equivalent degree with at least two years of research experience post-MSc/BE/BTech/BVSc /BPharm OR hold an ME/MTech or equivalent degree in Engineering/Technology OR hold an MBBS or BDS with 1-year internship/MVSc/MPharm or equivalent.
Prizes & Rewards: INR 31,000 per month plus HRA
Last Date to Apply: 07-09-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/DFD1

Courtesy: www.buddy4study.com

జిల్లాల్లో గ్రామ వాలంటీర్ పోస్టులు

శ్రీకాకుళం
- మొత్తం 85 ఖాళీలు ప్రకటించారు.
- టెక్కలి, కొల్లివలస, కొత్తపేట, నరసన్నపేట తదితర పంచాయతీల్లో ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 1

గుంటూరు
- జిల్లాలో మొత్తం 239 ఖాళీలు ప్రకటించారు
- తెనాలి 13, మంగళగిరి 18, వినుకొండ 12, పొన్నూరు 4 ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబరు 1 నుంచి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 5

తూర్పు గోదావరి
- మొత్తం 65 ఖాళీలు ప్రకటించారు.
- ముకుందవరం 1, ఎలకొలను 1, జి.దొంతమూరు 2, మర్రిపుడి 1, రంగంపేట 3 తదితర గ్రామాల్లో ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 4

నెల్లూరు
- మొత్తం 273 ఖాళీలు ప్రకటించారు
- సీతారాంపురం, సింగారెడ్డిపల్లి, వేంపాడు తదితర పంచాయతీల్లో ఒక్కోదానిలో 2; ఉదయగిరి, వింజమూరు, పొతిరెడ్డిపాలెం, ఊటుకూరు తదితర పంచాయతీల్లో ఒక్కోదానిలో 3, కోవూరు, చెన్నూరుల్లో 7 చొప్పున ఖాళీలు ఉన్నాయి. మిగిలిన పంచాయతీల్లోని ఖాళీలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 1

చిత్తూరు
- మొత్తం 374 ఖాళీలను ప్రకటించారు.
- తిరుపతి 9, పుత్తూరు 4, పుంగనూరు 19, శ్రీకాళహస్తి 7, తిరుచానూరు 19, పాకాల 17..... ఖాళీలు ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 4

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో మొత్తం 1036 ఖాళీలను ప్రకటించింది. నియామకం సమయానికి అవసరాన్ని బట్టి ఖాళీల్లో మార్పులు ఉండొచ్చు. స్థానికులు మాత్రమే దరఖాస్తు వేసుకోవాలి. ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక వేస్తారు.

అర్హత వివరాలు
- పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- ప్రభుత్వ పథకాలమీద పూర్తి అవగాహన అవసరం.
- ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి పరిజ్ఞానం ఉండాలి.
- ప్రభుత్వ విధానాలను గ్రామ ప్రజలకు వివరించి చెప్పగల ప్రావీణ్యం ఉండాలి.
- కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అవసరం.
- తెలుగు రాయడం, చదవడం తెలిసుండాలి.
- వయసు: 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు విధానం
- అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఓపెన్ చేసి వివరాలన్నీ ఎంటర్ చేయాలి.
- పదో తరగతి వివరాలు నింపి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి. సంతకం చేసిన ఫోటో జతచేయాలి. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని సబ్మిట్ చేస్తే రిజిస్ట్రేషన్ ఐడీ వస్తుంది.
- ఇంటర్వ్యూ షెడ్యూల్ తెలుసుకోవడం కోసం రిజిస్ట్రేషన్ ఐడీ, ఆధార్ నెం, జన్మదిన తేదీ, వెరిఫికేషన్ కోడ్‌లను ఎంటర్ చేయాలి.
- వెబ్‌సైట్: gswsvolunteer.apcfss.in/

అడ్మిషన్స్

పీజీ డిప్లొమా

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌పీటీఐ) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. **సీట్లు: 60**
- కోర్సు వ్యవధి: 26 వారాలు
- అర్హత: ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, పవర్ ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ / బీటెక్ పూర్తిచేసి ఉండాలి. వయోపరిమితి నిబంధన లేదు.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ ఆధారంగా
- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
- మెరిట్ జాబితా విడుదల: అక్టోబరు 1
- కోర్సు ప్రారంభం: అక్టోబరు 5
- వెబ్‌సైట్: www.npti.gov.in

క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్

నేషనల్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్ (ఎన్‌ఐటీసీ) కింది ట్రేడుల్లో క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్‌కు దరఖాస్తులు కోరుతోంది. **సీట్లు: 364**
- ట్రేడ్స్‌వారీ ఖాళీలు: హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 216, ఫిజియోథెరఫీ టెక్నీషియన్ 60, డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్ 48, రేడియాలజీ టెక్నీషియన్ 40.
- అర్హత: రేడియాలజీ టెక్నీషియన్‌కు పన్నెండో తరగతి, మిగిలిన ట్రేడ్‌లకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఎన్‌సీవీటీ నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ అందిస్తుంది.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

వెబ్‌సైట్: www.nitcindia.com

ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పీటీ) కింది ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
- కోర్సులు: బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ, పీహెచ్‌డీ
- విభాగాలు: ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్
- అర్హత: బీటెక్ కోర్సుకు ఇంటర్మీడియెట్; ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులకు సంబంధిత విభాగాల్లో బీటెక్, ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
- వెబ్‌సైట్: www.iifpt.edu.in

విబిన్న

మంచి మాట
కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి వ్యక్తిత్వం ఉంటేనే సమాజం గౌరవిస్తుంది.

చేసేయండి!

బౌన్సింగ్ బాల్!

కావలసినవి
- బొరాక్స్ పొడి
- గోరువెచ్చని నీళ్లు
- మొక్కజొన్న పిండి
- జిగురు
- కప్పులు
- ఫుడ్ కలర్

ఇలా చేయండి...
- ఒక కప్పులో గోరువెచ్చని నీళ్లు పోయాలి. అందులో ఒక టేబుల్ స్పూన్ బొరాక్స్ పౌడర్ వేసి కరిగించాలి.
- రెండో కప్పును తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ జిగురు, మూడు చుక్కల ఫుడ్ కలర్ వేయాలి. ఈ మిశ్రమానికి కరిగించిన బొరాక్స్ పొడి, మొక్కజొన్న పిండి ఒక టేబుల్ స్పూన్ కలపాలి.
- కాసేపు పక్కన పెట్టుకోవాలి. పాకంలా అయ్యాక బయటకు తీసి చేతితో బంతిలా గుండ్రంగా తయారుచేయాలి.
- కాస్త జిగటగా ఉండి అతుక్కుంటున్నట్టుగా ఉంటే ఎక్కువ సేపు చేత్తో అదమాలి. అంతే... బౌన్సింగ్ బాల్ రెడీ.

బొమ్మ గీయండి!



దారి కనుక్కోండి!

సరైన నీడను గుర్తించండి?

ఏవి ఎన్ని?

ఒకేలా ఉన్న బొమ్మలు లెక్కించి కింద పట్టికలో రాయండి?



డైలీ సుడోకు - 471

			3					1
		4			5		2	3
3				4		5		
7		1	5	9			8	
	5			6	7	1		2
		3		1				9
4	8		9			3		
5					8			

సుడోకు - 470 సమాధానం

8	7	3	9	2	6	5	1	4
9	4	6	7	5	1	8	3	2
2	1	5	4	3	8	7	9	6
1	9	7	6	8	2	3	4	5
5	6	8	3	4	7	9	2	1
4	3	2	1	9	5	6	7	8
6	2	4	5	7	9	1	8	3
7	8	1	2	6	3	4	5	9
3	5	9	8	1	4	2	6	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
1-9-2020

విద్య, ఉద్యోగ సమాచారం

ఓఎన్‌జీసీలో డాక్టర్ పోస్టులు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 79
» **పోస్టుల వివరాలు:** ఫీల్డ్ మెడికల్ ఆఫీసర్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్(ఆక్యుపేషనల్ హెల్త్), విజిటింగ్ స్పెషలిస్ట్, హోమియోపతి.
» **అర్హత:** ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్), బీహెచ్‌ఎంఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేది:** 01.09.2020
» **వెబ్‌సైట్:** www.ongcindia.com

నాబ్‌కాన్స్‌లో కన్సల్టెంట్ పోస్టులు

నాబార్డ్ సబ్సిడరీ సంస్థ అయిన నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్(నాబ్ కాన్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** సీనియర్ కన్సల్టెంట్-అకౌంట్స్, కన్సల్టెంట్-సివిల్ ఇంజనీర్, అసోసియేట్ కన్సల్టెంట్-హెచ్ఆర్, అసోసియేట్ కన్సల్టెంట్-ఐటీ.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, డ్రాఫ్టింగ్ స్కిల్ టెస్ట్,కంప్యూటర్ స్కిల్ టెస్ట్,పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 03.09.2020
» **వెబ్‌సైట్:** http://www.nabcons.com

నైపర్, అహ్మదాబాద్‌లో ఖాళీలు

అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్,సిస్టమ్ ఇంజనీర్,సైంటిస్ట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంఎస్సీ/ఎంఫార్మా/ఎంవీఎస్సీ, పీజీ, పీహెచ్‌డీ డిగ్రీ ఉత్తీర్ణత.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
» **వెబ్‌సైట్:** www.niperahm.ac.in

సెంట్రల్ రైల్వేలో పారామెడికల్ సిబ్బంది

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న సెంట్రల్ రైల్వేకి చెందిన భూసావల్ డివిజన్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 48
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-26,ఫార్మసిస్ట్-03,ల్యాబ్ టెక్నీషియన్-10,ఎక్స్‌రే టెక్నీషియన్-09.
» **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్, ఇంటర్మీడియెట్, సంబంధిత స్పెషలైజేషన్లలో డిప్లొమా, బీఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** వాట్సప్/స్కైప్ కాన్ఫరెన్స్ కాల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
» **వెబ్‌సైట్:** https://cr.indianrailways.gov.in

ఎస్‌ఈసీఎల్‌లో డంపర్ ఆపరేటర్ పోస్టులు

బిలాస్‌పూర్‌లోని సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్(ఎస్‌ఈసీఎల్)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 357
» **పోస్టుల వివరాలు:** డంపర్ ఆపరేటర్
» **అర్హత:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత, హెవీ మోటార్ వెహికల్ (హెచ్‌ఎంవీ) ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.09.2020
» **వెబ్‌సైట్:** http://www.secl-cil.in

ఐఐటీఆర్ లక్నో ఖాళీలు

సీఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని లక్నోలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రీసెర్చ్ (ఐఐటీఆర్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం పోస్టుల సంఖ్య:** 34
» **పోస్టుల వివరాలు:** టెక్నికల్ అసిస్టెంట్-31, టెక్నికల్ ఆఫీసర్-03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ (కెమిస్ట్రీ/ మ్యాథ్స్/ స్టాటిస్టిక్స్/ సైన్స్), డిప్లొమా (సివిల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్), బీఈ/బీటెక్ (సివిల్/ఎలక్ట్రికల్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, బ్రేడ్/స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 02.09.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్:** http://iitrindia.org

ఏపీడీసీలో సోషల్ మీడియా అనలిస్ట్, డిజిటల్ కాంపెయినర్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార ప్రజా సంబంధాల (ఐ అండ్ పీఆర్) విభాగానికి చెందిన ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ).. అవుట్‌సోర్సింగ్/ తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 72
» **పోస్టుల వివరాలు:** స్పెషల్ ఆఫీసర్, సోషల్ మీడియా-1, సోషల్ మీడియా అనలిస్ట్-46, డిజిటల్ కాంపెయినర్స్-25.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఏదైనా గ్రాడ్యుయేషన్, పీజీ డిగ్రీ (బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** jobsatapdc@gmail.com
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
» **వెబ్‌సైట్:** http://ipr.ap.nic.in

సీఐటీడీ, హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ఇంజనీర్-01, ఇంజనీర్-07, ప్రిన్సిపల్ డైరెక్టర్-01.
» **అర్హత:**పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ(ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్/ప్రొడక్షన్/మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
» **వెబ్‌సైట్:** https://www.citdindia.org

మనూలో ఐటీఐ ప్రవేశాలు

గచ్చిబౌలీ (హైదరాబాద్)లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)... 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ ట్రేడుల్లో ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** ఐటీఐ ట్రేడుల్లో ప్రవేశాలు 2020-21
» **ట్రేడుల వివరాలు:** డ్రాఫ్ట్‌మెన్ సివిల్, రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్‌కండిషనింగ్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ప్లంబర్.
» **అర్హత:** పదో తరగతి/తత్సమాన ఉత్తీర్ణత.
» **ఎంపిక విధానం:** మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 14.09.2020
» **వెబ్‌సైట్:** http://manuu.edu.in

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020
❖ స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఎంబీఏ స్పెషల్

ఐఐఎంలు.. మేనేజ్‌మెంట్ విద్యలో ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్‌లు! వీటిలో చేరేందుకు పురుష అభ్యర్థులే ఎక్కువగా ఆసక్తి చూపుతారనేది ఇప్పటి వరకు ఉన్న అభిప్రాయం. మహిళా విద్యార్థులు మేనేజ్‌మెంట్ కోర్సులపై పెద్దగా దృష్టిపెట్టరనే వ్యాఖ్యలు! అయితే ఇలాంటి అభిప్రాయాలన్నీ అపోహలే అని తేలిపోయింది. కారణం.. ఈ ఏడాది దేశంలోని ఐఐఎంల్లో పీజీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ల్లో.. ప్రవేశాలు ఖరారు చేసుకున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే! మహిళలు మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తి చూపడమే కాకుండా.. పురుషులకు దీటుగా టాప్ బీ స్కూల్స్‌లో ప్రవేశాలు దక్కించుకోవడం విశేషం! తాజాగా పలు ఐఐఎంలు.. 2020-22 పీజీ మేనేజ్‌మెంట్ బ్యాచ్‌లో ప్రవేశంపొందిన మహిళల సంఖ్యను,శాతాన్ని వెల్లడించిన నేపథ్యంలో.. ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల ప్రవేశాలు.. జండర్ డైవర్సిటీ.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రాధాన్యం.. లభిస్తున్న జాబ్ ప్రొఫైల్స్ గురించి విశ్లేషణ...

'మేనేజ్‌మెంట్'లో మహిళా శక్తి!

» ఐఐఎంల్లో ఏటేటా పెరుగుతున్న మహిళా విద్యార్థులు
» 2020-22 బ్యాచ్‌లో 40 శాతం మేర విద్యార్థినులే
» కార్పొరేట్ రంగం నుంచి లభిస్తున్న ప్రోత్సాహం
» క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అధిక ప్రాధాన్యం

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంలు)ల్లో మేనేజ్‌మెంట్ పీజీ పట్టా సొంతం చేసుకుంటే.. కార్పొరేట్ కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు సొంతమవుతాయన్న సంగతి తెలిసిందే. అలాంటి కీలక పోస్టుల్లో పురుషులు మాత్రమే రాణించగలరనే వాదన ఉండేది. అందుకు తగ్గట్లుగానే మేనేజ్‌మెంట్ కోర్సుల ప్రవేశాల్లో పురుష అభ్యర్థులదే పైచేయి అనేది ఇప్పటి వరకు ఉన్న అభిప్రాయం. కాని ఇటీవల కాలంలో కార్పొరేట్ సంస్థల్లో కీలక హోదాల్లో తాము కూడా రాణించగలమని మహిళలు నిరూపిస్తున్నారు. ఇందుకు అనుగుణంగానే ఐఐఎంల్లో ప్రవేశాలు దక్కించుకోవడంలో పురుష అభ్యర్థులకు దీటుగా నిలుస్తున్నారు. మరోవైపు పలు ఐఐఎంలు మహిళా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. దీంతో గత అయిదారేళ్లుగా ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది.

టాప్-6 ఐఐఎంల్లో మెరుగైన సంఖ్య

- టాప్-6 ఐఐఎంలుగా పేరొందిన క్యాంపస్‌ల్లో 2020-22 బ్యాచ్‌లో మహిళా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ టాప్-6 ఐఐఎంల్లో పీజీ ప్రోగ్రామ్‌లలో చేరిన మొత్తం విద్యార్థుల్లో 33 శాతానికిపైగా మహిళలే ఉండటం విశేషం. గతేడాది ఈ సంఖ్య 26 శాతం మాత్రమే. ఐఐఎంల్లో ఏటేటా పెరుగుతున్న మహిళా విద్యార్థుల సంఖ్యకు ఇది నిదర్శనమని చెప్పొచ్చు.
- ఐఐఎంలు అనగానే గుర్తొచ్చే ఐఐఎం, అహ్మదాబాద్‌నే పరిగణనలోకి తీసుకుంటే.. ఈ ఏడాది చేరిన మొత్తం 390 మంది విద్యార్థుల్లో 85 మంది మహిళలే.
- ఐఐఎం బెంగళూరులో 488 మంది పీజీపీ బ్యాచ్‌లో 146 మంది మహిళలు ఉన్నారు.
- ఐఐఎం-కోజికోడ్‌లో రికార్డు స్థాయిలో 52 శాతం మంది మహిళా విద్యార్థులు పీజీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు ఖరారు చేసుకున్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మొత్తం 492 మంది విద్యార్థుల బ్యాచ్‌లో.. 148 మంది మహిళా విద్యార్థులే.
- ఐఐఎం లక్నోలో 451 మందికి ప్రవేశం లభించగా.. అందులో 148 మంది మహిళలే.
- ఐఐఎం సంబల్‌పూర్‌లో 168 మంది విద్యార్థుల్లో 68 మంది మహిళా విద్యార్థులు ఉన్నారు.
- ఐఐఎం రోహతక్‌లో మొత్తం 267 మంది విద్యార్థులకు గాను 69 శాతం మంది మహిళా విద్యార్థులు ప్రవేశాలు ఖరారు చేసుకోవడం విశేషం.
- ఐఐఎం కోల్‌కతలో కూడా 33 శాతం మంది మహిళా విద్యార్థులు ప్రవేశాలు పొందారు.
- ఐఐఎం-ఇండోర్‌లో మొత్తం 496 మంది బ్యాచ్‌లో 199 మంది మహిళలు ఉన్నారు.
- తెలుగు రాష్ట్రాల్లోని ఐఐఎం విశాఖపట్నంలో 153 మంది విద్యార్థుల్లో దాదాపు 33 మంది మహిళా విద్యార్థులే!
- ఇలా అన్ని ఐఐఎంలను పరిగణనలోకి తీసుకుంటే.. రెండేళ్ల పీజీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు ఖరారు చేసుకున్న మొత్తం విద్యార్థుల్లో 40 శాతం మేరకు మహిళా విద్యార్థులే ఉండటం విశేషం.

సూపర్ న్యూమరరీ సీట్లు

మేనేజ్‌మెంట్ విద్యలో మహిళా విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతో పలు ఐఐఎంలు వారికోసం ప్రత్యేకంగా సూపర్ న్యూమరరీ సీట్ల విధానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ విషయంలో ఐఐఎం-కోజికోడ్, కాశీపూర్‌లు ముందంజలో ఉన్నాయి. కాశీపూర్ మొత్తం విద్యార్థుల సంఖ్యకు అదనంగా 15 శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఐఐఎం కోజికోడ్ ప్రత్యేకంగా 60 సీట్లతో మహిళలకు ప్రత్యేక బ్యాచ్‌ను సైతం ప్రారంభించింది.

జండర్ డైవర్సిటీకి వెయిటేజీ

ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఆయా ఇన్‌స్టిట్యూట్‌లు జండర్ డైవర్సిటీకి ప్రత్యేక వెయిటేజీ ఇవ్వడం కూడా ఒక కారణంగా నిలుస్తోంది! దాదాపు అన్ని ఐఐఎంలు క్యాట్ స్కోర్‌తోపాటు మలి దశ ఎంపిక ప్రక్రియలో పరిగణనలోకి తీసుకునే అంశాల్లో జండర్ డైవర్సిటీని కూడా పేర్కొంటున్నాయి. ఐఐఎం-రాయపూర్, రాంచీ, కాశీపూర్, రోహతక్, త్రిచి, ఉదయ్‌పూర్, బోధ్‌గయ, సంబల్‌పూర్, సిర్మౌర్‌లు.. జండర్ డైవర్సిటీ పేరుతో మహిళా విద్యార్థులకు అయిదు శాతం వెయిటేజీ ఇస్తున్నాయి. ఐఐఎం-బెంగళూరు, కోల్‌కత రెండు శాతం; లక్నో అయిదు శాతం; విశాఖపట్నం అయిదు శాతం చొప్పున వెయిటేజీ కల్పిస్తున్నాయి.

కార్పొరేట్ ప్రోత్సాహం

ఐఐఎంల్లో మహిళా విద్యార్థులకు కార్పొరేట్ రంగం నుంచి కూడా ప్రోత్సాహం లభిస్తోంది. ప్లేస్‌మెంట్స్ విషయంలో బహుళజాతి కంపెనీలు మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్ రంగాలకు చెందిన సంస్థలు మహిళలకు మరింత ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయని గత రెండు మూడేళ్ల ప్లేస్‌మెంట్ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఐఐఎంలు వంటి టాప్ ఇన్‌స్టిట్యూట్‌లలో చదువుకున్న మహిళా అభ్యర్థులను నియమించుకుంటే.. పనితీరు పరంగా చురుగ్గా ఉండటంతోపాటు తమ సంస్థల్లో డైవర్సిటీ సమతుల్యత కూడా సాధించినట్లవుతుందని పలు సంస్థలు భావిస్తున్నాయి.

జాబ్ ప్రొఫైల్స్ ఇవే

ఐఐఎంల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్ నిర్వహిస్తున్న సంస్థలు.. మహిళలకు ఫైనాన్స్, ఆపరేషన్స్, కమ్యూనికేషన్స్, కన్సల్టింగ్ విభాగాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. పే ప్యాకేజ్‌ల విషయంలోనూ పురుషులతో పోల్చితే ఎలాంటి వ్యత్యాసం కనిపించని రీతిలో ఆకర్షణీయ పే ప్యాకేజ్‌లు అందిస్తున్నాయి.

ఇతర ప్రోగ్రామ్స్‌లోనూ

ఐఐఎంల్లో పీజీ మేనేజ్‌మెంట్(ఎంబీఏ) ప్రోగ్రామ్‌లోనే కాకుండా.. ఇతర ప్రోగ్రామ్స్‌లోనూ మహిళా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పని అనుభవం ఉంటేనే ప్రవేశం లభించే ఎగ్జిక్యూటివ్ పీజీ ప్రోగ్రామ్‌లలో సైతం మహిళా విద్యార్థుల సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది. ఈ విషయంలో అప్పటికే సదరు మహిళలు పని చేస్తున్న సంస్థలు కూడా తోడ్పాటునందిస్తున్నాయి. ఎడ్యుకేషన్ లీవ్, ఫైనాన్షియల్ స్పాన్సర్‌షిప్ వంటి విధానాలను సైతం కొన్ని సంస్థలు అమలు చేస్తున్నాయి. ఇటీవల ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా పలు ఐఐఎంలు.. బిజినెస్ అనలిటిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రోగ్రామ్‌లను ప్రవేశ పెడుతున్నాయి. వీటి ప్రవేశాల్లోనూ మహిళా విద్యార్థులు ముందుంటున్నారు. అకడమిక్ నేపథ్యం పరంగా చూస్తే.. ఇంజనీరింగ్ పూర్తిచేసిన మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.

ఐఐఎంల్లో మహిళా విద్యార్థులు.. ముఖ్యాంశాలు

- అన్ని ఐఐఎంలలోనూ జండర్ డైవర్సిటీ విధానం అమలు.
- గత ఏడాదితో పోల్చితే పెరిగిన మహిళా విద్యార్థుల సంఖ్య.
- టాప్-6 ఐఐఎంలలో 33.5 శాతం మహిళా విద్యార్థులే
- 2015-17తో పోల్చితే 2020-22 బ్యాచ్‌లో 30 శాతం పెరుగుదల.
- మొత్తంగా అన్ని ఐఐఎంల్లో మహిళా విద్యార్థులు 40 శాతం మంది.
- ఐఐఎం-కోజికోడ్, కాశీపూర్‌లలో సూపర్ న్యూమరరీ సీట్లు.
- ప్లేస్‌మెంట్స్‌లో మహిళా విద్యార్థులకు కార్పొరేట్ సంస్థల ప్రాధాన్యం.

ఇతర బి-స్కూల్స్‌లోనూ

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో మహిళల సంఖ్య పెరగడం అనేది ఐఐఎంలకే పరిమితం కాలేదు. ఇతర బి-స్కూల్స్‌లోనూ ఎంబీఏ ప్రవేశాల్లో మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఐఐటీలు ప్రవేశం కల్పిస్తున్న ఎంబీఏ కోర్సులు..అలాగే ఐఎస్‌బీ-హైదరాబాద్, ఎఫ్ఐఎస్-ఢిల్లీ వంటి ప్రముఖ క్యాంపస్‌లలోనూ మహిళా విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఐఎస్‌బీనే పరిగణనలోకి తీసుకుంటే.. 2019లో 38 శాతంగా ఉన్న మహిళా విద్యార్థుల ప్రవేశాలు.. 2020లో 40 శాతానికి పెరిగాయి.

మారుతున్న దృక్పథం

మేనేజ్‌మెంట్ విద్య, అందులోనూ ఐఐఎంల్లో ప్రవేశం పొందాలనే విషయంలో మహిళా విద్యార్థుల దృక్పథంలోనూ మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాచిలర్ స్థాయిలో ఇంజనీరింగ్, సోషల్ వర్క్ వంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థినులు ఐఐఎంల దిశగా అడుగులు వేస్తున్నారు. గత రెండు, మూడేళ్లుగా సదరు ఐఐఎంల్లోని ఆయా విద్యార్థుల అకడమిక్ నేపథ్యాలే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.

ఎన్నో ప్రోత్సాహకాలు

"మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌లో మహిళా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఐఐఎంలు ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. జండర్ డైవర్సిటీ మాత్రమే కాకుండా.. ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తూ.. మహిళల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాయి. ఎంబీఏ చదవాలని ఆసక్తి చూపే మహిళల సంఖ్య పెరుగుతుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇంత కాలం టెక్నికల్ డిగ్రీ నేపథ్యం ఉన్న వారే ఇటువైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. డిగ్రీ స్థాయిలో ఎలాంటి నేపథ్యం ఉన్న విద్యార్థులైనా.. క్యాట్‌కు హాజరై, ఐఐఎంల్లో ప్రవేశం పొందే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.
- ప్రొఫెసర్ జి.శబరినాథన్, చైర్ ప్రొఫెసర్, ఎంబీఏ, ఐఐఎం-బెంగళూరు

మాంద్యంలోనూ మెరుపులు

కెరీర్ గైడెన్స్

» సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, రిస్క్ అనాలసిస్ విభాగాల్లో కొలువులు
» ఇంజనీరింగ్, సైన్స్, కామర్స్ విద్యార్థులకు అనుకూలం అంటున్న నిపుణులు
» మూక్స్ విధానంలో ఆయా కోర్సులు, స్కిల్స్ సొంతం చేసుకునే అవకాశం

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా ప్రభావం ప్రైవేట్ రంగంలో కొలువులపై తీవ్రంగానే పడింది. లాక్‌డౌన్‌తో మొదలైన కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. నేటికీ అనేక రంగాల్లో నియామకాల జాడ లేదు. ఉన్న ఉపాధి కోల్పోయి చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఆశించిన ప్రాజెక్టులు రాకపోవడంతో ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు కొలువుల్లో కోత వేసే పరిస్థితి. ఇలాంటి మాంద్యం పరిస్థితుల్లోనూ కొన్ని విభాగాల్లో కొలువులు మెరుస్తున్నాయి.. అవేంటో తెలుసుకుందామా..!!

సైబర్ సెక్యూరిటీ

ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయి. వ్యక్తుల నుంచి మొదలు పెద్దపెద్ద సంస్థల వరకూ.. ఎంతో విలువైన సమాచారం తస్కరణకు గురవుతోంది. ఇలాంటి సైబర్ మోసాలు మరింతగా పెరిగే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దాంతో సంస్థలు ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ టీమ్స్‌ను నియమించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. దాంతో ఇప్పుడు సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ నెలకొంది. ఇప్పటికే ఇంజనీరింగ్ పూర్తిచేసినవారు 'సైబర్ సెక్యూరిటీ' కోర్సులు నేర్చుకుంటే.. ఉద్యోగ అవకాశాలు దక్కించుకునే అవకాశం ఉంటుంది. సైబర్ సెక్యూరిటీ నిపుణులు నెట్‌వర్క్, కంప్యూటర్ల డేటా తస్కరణకు గురికాకుండా కాపాడుతుంటారు. సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో రాణించే సైబర్ ప్రమాదాలను గుర్తించడం, దాడులను నివారించడం, అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించడం, లోపాలను సవరించడం వంటివి నేర్చుతాయి. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో సైతం చాలా రకాల సైబర్ సెక్యూరిటీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో చాలా కోర్సులు ఉచితంగానూ, స్వల్ప మొత్తం చెల్లించి నేర్చుకోవచ్చు. » ఎథికల్ హ్యాకింగ్ » నెట్‌వర్క్ అండ్ సెక్యూరిటీ » ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ » కంప్యూటర్ ఫోరెన్సిక్ » ఐటీ సర్టిఫికేషన్ » బిజినెస్ సెక్యూరిటీ తదితర కోర్సులను కోర్సెరా, ఉడెమీ వంటి వాటి ద్వారానూ మూక్స్ విధానంలో నేర్చుకోవచ్చు. డిగ్రీ, బీఎస్సీ/బీటెక్/బీఈ వంటి అర్హతలతో సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో చేరొచ్చు.

రిస్క్ అనాలసిస్

ఎలాంటి వ్యాపారం మొదలుపెట్టినా.. ఏ స్థాయిలో ప్రారంభించినా.. ప్రతి ఒక్కరూ మొదట ఆలోచించేది 'రిస్క్' గురించే! ఎవరైనా సరే నష్ట భయం లేకుండా సంస్థను నడపాలనుకుంటారు. అందుకు రిస్క్ అనలిస్ట్‌ల సేవలు అవసరం. రిస్క్ అనాలిసిస్ నిపుణులు కీలకమైన వ్యాపార కార్యకలాపాలు లేదా ప్రాజెక్టుల్లో ఉన్న సమస్యలను గుర్తించడంతోపాటు వాటిని ఎలా అధిగమించాలో విశ్లేషిస్తారు. ఒకవేళ అప్పటికే వ్యాపారంలో ఏదైనా రిస్క్ ఉన్నట్లయితే.. దానిని తక్కువ నష్టంతో ఎలా అధిగమించాలో సూచిస్తారు. ముఖ్యంగా రిస్క్ అనాలిసిస్ అనేది బిజినెస్‌లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి సహాయపడుతుంది.

రిస్క్ అనాలసిస్- ముఖ్య ఉపయోగాలు

- ఏదైనా బిజినెస్ ప్రాజెక్టుకు ప్లాన్ చేస్తున్న క్రమంలో ఎదురయ్యే సమస్యలను ఊహించి, వాటిని ప్రారంభంలోనే నిరోధించేందుకు ఉపయోగపడుతుంది.
- కొత్త ప్రాజెక్ట్‌తో ముందుకు వెళ్లాలా వద్దా అని నిర్ణయించాలనుకున్నప్పుడు రిస్క్ అనాలసిస్ అ

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్బి) కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది. మొత్తం 1522 గ్రూప్-సి ఉద్యోగాలు ఉన్నాయి. డ్రైవర్, వెటర్నరీ, కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు భారత్‌తో పాటు, నేపాల్, భూటాన్ పౌరులు.. మిగతా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు కేవలం భారతీయ పౌరులు మాత్రమే అర్హులు. పోస్టును అనుసరించి మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

సశస్త్ర సీమాబల్‌లో

1522 కానిస్టేబుల్ కొలువులు

ఖాళీల వివరాలు

డ్రైవర్(పురుషులు) - 574, లేబొరేటరీ అసిస్టెంట్ - 21, వెటర్నరీ - 161, ఆయా(మహిళలు) - 05, కార్పెంటర్ - 03, ప్లంబర్ - 01, పెయింటర్ - 12 టైలర్ - 20, కాబ్లర్ - 20, గార్డెనర్ - 09, కుక్(పురుషులు - 232, మహిళలు 26) - 258, వాషర్‌మన్(పురుషులు - 92, మహిళలు - 28) - 120, బార్బర్(పురుషులు - 75, మహిళలు - 12) - 87, సఫాయి వాలా(పురుషులు - 89, మహిళలు - 28) - 117, వాటర్ క్యారియర్(పురుషులు - 101, మహిళలు - 12) - 113, వెయిటర్ - 1.

అర్హతలు

- **డ్రైవర్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 21 - 27 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- **లేబొరేటరీ అసిస్టెంట్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు లేబొరేటరీ అసిస్టెంట్ కోర్సు చేసి ఉండాలి.
- **వెటర్నరీ:** పదో తరగతి లేదా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత. సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **ఆయా:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినేషన్ సర్టిఫికెట్, సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్:** పదో తరగతితో పాటు ఐటీఐ ఉత్తీర్ణత లేదా సంబంధిత ట్రేడ్‌లో రెండేళ్ల డిప్లొమా, కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **మిగిలిన పోస్టులకు:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఏడాది ఐటిఐ సర్టిఫికెట్ కోర్సు లేదా రెండేళ్ల డిప్లొమా కోర్సు, రెండేళ్ల పని అనుభవం ఉండాలి. 18 - 23 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- లేబొరేటరీ అసిస్టెంట్, వెటర్నరీ, ఆయా, కార్పెంట్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు 18 - 25 ఏళ్లలోపు వారు అర్హులు.

దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తు విధానం మూడు పార్ట్‌లుగా ఉంటుంది పార్ట్-1లో పోస్టు పేరు, వ్యక్తిగత వివరాలతో పాటు విద్యార్హతలను తెలియజేయాలి. పార్ట్-2లో అభ్యర్థి ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. పార్ట్ - 3 ఫీజు చెల్లింపునకు సంబంధించింది. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన తరువాత భవిష్యత్ అవసరాల కోసం అప్లికేషన్, ఫీజు చెల్లింపు రసీదును ప్రింట్ తీసుకోండి.

ఎంపిక ప్రక్రియ

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పిఇటి)/ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్(పిఎస్‌టి) రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. రెండు గంటల వ్యవధిలో 100 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉం టాయి. జనరల్ నాలెడ్జ్, మేథ్స్, రీజనింగ్ అండ్ జనరల్ ఇంగ్లీష్/హిందీ విభాగాల నుంచి ప్రశ్నలు అడు గుతారు. స్కిల్ టెస్ట్, రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మెడికల్ టెస్ట్ ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్(ఆగస్టు 29 - సెప్టెంబరు 04)లో ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **పరీక్ష ఫీజు:** రూ.100. ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మన్, మహిళలను ఫీజు నుంచి మినహాయించారు.

నోట్: రాతపరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కనుక అభ్యర్థి తరచుగా వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలి.

- **వెబ్‌సైట్:** www.ssbrectt.gov.in

(పూర్తి వివరాలకు ఆగస్టు 29 - సెప్టెంబరు 4 ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడగలరు).



నవంబరులో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ సన్నద్ధమవుతోంది. మార్చిలో జరగాల్సిన పరీక్షలు కరోనా నేపథ్యంలో వాయిదా పడ్డాయి. తాజాగా నవంబరు 2 నుంచి 13వ తేదీ వరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. అభ్యర్థులు సమయాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి. తెలుగు, ఇంగ్లీష్ క్వాలిఫయింగ్ పేపర్లే అయినా తేలిగ్గా తీసుకోకూడదు.

గ్రూప్ - 1 మెయిన్స్‌లో మెరవాలంటే

భారతదేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర - భూగోళం

- సిలబస్‌ను పక్కన ఉంచుకొని ఒక్కో అంశాన్ని చదువుతూ ముఖ్యమైన పాయింట్స్‌తో నోట్సు రాసుకుంటే మంచిది.
- ఎందుకంటే చాలా అంశాలను సిలబస్‌లో ప్రస్తావించలేదు. మార్కెట్‌లో లభించే పుస్తకాల్లో మూసధోరణి ఉన్నందున అభ్యర్థులకు అప్రమత్తత అవసరం.
- ఉదాహరణకు భారతదేశ చరిత్ర, సంస్కృతిలో అయిదు యూనిట్లు ఇచ్చారు. మొదటి యూనిట్‌లో పూర్వ ప్రాచీన చరిత్ర ప్రారంభం, సింధు నాగరికతకు దారితీసిన పరిస్థితులు, వైదిక సంస్కృతి, దాని లక్షణాలు, ఆరో శతాబ్దంలో మత విప్లవ ప్రారంభం, మత శాఖల ఆవిర్భావం, జైన, బౌద్ధ మతం తదితరాలపై అవగాహన ఉండి తీరాలి.
- మహా జనపదాల ఆవిర్భావం, మగధ మహా సామ్రాజ్య పురోగతి అంశాలను సిలబసులో ఇచ్చారు. అనేక రాజ వంశాలు పరిపాలన కొనసాగించినప్పటికీ కేవలం మౌర్యులనే ప్రస్తావించారు. అశోకుడిని ప్రముఖంగా పేర్కొన్నారు. మౌర్యుల కాలం గురించి స్పష్టమైన అవగాహన పెంచుకుంటూ అశోకునికి, బౌద్ధ మతానికి మధ్య సంబంధం; వైదిక యుగంలో సామాజిక నియంత్రణ; కర్మ సిద్ధాంతం వంటి అంశాలపై నోట్సు రాసుకోవాలి.
- మౌర్యుల తరవాత మన దేశాన్ని అనేక విదేశీ రాజ వంశాలు పాలించాయి. సిలబసులో కుషాణులను మాత్రమే ప్రస్తావించారు. అలాగే దక్షిణ భారతంలో శాతవాహనులను మాత్రమే పేర్కొన్నారు. అందుకే గత ప్రశ్నాపత్రాల్లో చరిత్రపై అడిగిన ప్రశ్నలను పరిశీలించి నోట్సు తయారు చేసుకోవడం ఉత్తమం.
- మౌర్యుల తరవాత మగధని శుంగ, కణ్వ, గుప్త వంశాలు పాలించాయి. సిలబసులో కణ్వ వంశాన్ని పేర్కొనలేదు. అలాగే ప్రాచీన భారతదేశంలో పాట లీపుత్రం, కణోజ్‌లకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ పాటలీపుత్రాన్ని ప్రస్తావించలేదు. అందుకే కణోజ్‌పై ప్రత్యేక అవగాహన అవసరం.

డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,
శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి

ఇంగ్లీష్

- దీనిలో వచ్చిన మార్కులను ర్యాంక్‌కు పరిగణించనప్పటికీ ఇందులో అర్హత సాధించడంలో చాలామంది విఫలమవుతున్నారు. అందుకే ఇంగ్లీషు పేపరును నిర్లక్ష్యం చేయకుండా గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రిపరేషన్ కొనసాగించడం మంచిది.
- సిలబస్‌లో ఏ విభాగానికి ఎన్ని మార్కులు కేటాయించారో స్పష్టంగా తెలిపారు. కాబట్టి కనీస మార్కులు సాధించేందుకు అవసరమైన విభాగాలపై పట్టు సాధించడం ఉపయుక్తంగా ఉంటుంది.
- లెటర్ రైటింగ్‌కు 10, ప్రెస్ రిలీజ్‌కు 10, రిపోర్టుకు 15, రైటింగ్ ఆన్ విజువల్ ఇన్ఫర్మేషన్‌కు 15, ఫార్మల్ స్పీచ్‌కు 15, కాంప్రహెన్షన్‌కు 15, గ్రామర్‌కు 20, అనువాదానికి 15 మార్కులు కేటాయించారు.

తెలుగు

- ఈ పేపరు కూడా ఇంగ్లీషు వంటిదే. ముఖ్యంగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు దీనిపై ప్రత్యేక దృష్టి నిలపడం అవసరం. చాలామంది అభ్యర్థులు తెలుగు పేపరులో కూడా క్వాలిఫై కాలేక పోతున్నారన్న విషయాన్ని గుర్తించాలి.

అడ్మిషన్స్

ఐసర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) పక్షులకు సంబంధించిన ప్రాజెక్టుపై పనిచేసేందుకు ప్రాజెక్ట్ అసిస్టెంట్ / ఫెలో నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులు అర్హులు. ఆర్నెల్ల అనుభవం అవసరం. పక్షులపై అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఫోర్ వీలర్ డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలి.
- ఫెలోషిప్: సీఎస్ఐఆర్ / యూజీసీ నెట్, గేట్ స్కోరు ఉన్న వారికి రూ.31,000; మిగిలినవారికి రూ.20,000 తోపాటు 8 శాతం హెచ్ఆర్ఏ ఇస్తారు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in/

ఎన్ఐఆర్‌టీలో సైంటిస్ట్

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ (ఎన్ఐఆర్‌టీ) గ్రేడ్-సి సైంటిస్ట్ (మెడికల్) నియామకానికి స్కైప్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఖాళీ ఉంది.

- అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు నాలుగేళ్ల అనుభవం లేదా ఏదైనా మెడికల్ సబ్జెక్టులో పీజీ డిప్లొమాతోపాటు రెండేళ్ల అనుభవం లేదా మెడికల్ పీజీతో పాటు ఏడాది అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 3
- ఈమెయిల్: scicnatbps@gmail.com
- వెబ్‌సైట్: www.nirt.res.in

రీసెర్చ్ ఫెలోలు

డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని డిఫెన్స్ ల్యాబొరేటరీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 10
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్లు 2, జూనియర్ రీసెర్చ్ ఫెలోలు 8
- విభాగాలు: ఫిజిక్స్- మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు నెట్ / గేట్ అర్హత ఉండాలి.
- ఎంపిక: ఎంట్రెన్స్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- ఈ మెయిల్: director@dl.drdo.in
- వెబ్‌సైట్: www.drdo.gov.in

విబర్స్

మంచిమాట

ఎదుటి వారిని అర్థం చేసుకోవాలంటే నీకు క్షమించే గుణం ఉండాలి.

తెలుసా?

బనానా మ్యూజియం!

మీరు రకరకాల మ్యూజియాల గురించి పుస్తకాల్లో చదివే ఉంటారు. కొన్నింటిని చూసే ఉంటారు. కానీ అరటిపండు మ్యూజియం గురించి ఎప్పుడైనా విన్నారా? కాలిఫోర్నియాలోని 'బనానా మ్యూజియం' విశేషాలివి.

- ఈ మ్యూజియానికి 'ఇంటర్నేషనల్ బనానా మ్యూజియం' అని పేరు. ఇందులో ప్రత్యేకత ఏంటని అంటారా? ఇందులో ఉండే వస్తువులన్నీ అరటి పండు ఆకృతిలోనే ఉంటాయి.
- ఒకటి కాదు, రెండు కాదు ఇక్కడ ఇరవై వేల వస్తువులు అరటి పండు ఆకారంలోనే కనిపిస్తాయి. అందుకే ఇది 'బనానా మ్యూజియం'గా గుర్తింపు పొందింది.
- ఇందులో ఉన్న వస్తువులు చూసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు 1999లోనే గిన్నిస్ బుక్‌లో చోటు కల్పించారు.
- గడియారాలు, కుర్చీలు, టెలిఫోన్... ఇలా ప్రతీది అరటి పండు ఆకృతులో కనువిందు చేస్తాయి.
- ఇక్కడికొచ్చే పర్యాటకులకు కూడా అరటితో చేసిన వంటలే అందిస్తారు. మొత్తంగా ఇక్కడ అడుగుపెడితే ఒక కొత్త ప్రదేశంలో అడుగుపెట్టిన భావన కలుగుతుంది.

ఏ నీడ దేనిది?

పట్టికలో పదాలు గుర్తించండి

సరైన నీడ ఏది?

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 472

				6		9		
			7	8			1	
9							7	6
7	3		4					
6	2						8	3
				3			4	1
3	1							8
	9			1	2			
		8		9				

సుడోకు - 471 సమాధానం

8	6	5	3	2	9	7	4	1
1	9	4	8	7	5	6	2	3
3	2	7	6	4	1	5	9	8
7	3	1	5	9	2	4	8	6
2	4	6	1	8	3	9	7	5
9	5	8	4	6	7	1	3	2
6	7	3	2	1	4	8	5	9
4	8	2	9	5	6	3	1	7
5	1	9	7	3	8	2	6	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్బి) కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది. మొత్తం 1522 గ్రూప్-సి ఉద్యోగాలు ఉన్నాయి. డ్రైవర్, వెటర్నరీ, కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు భారత్‌తో పాటు, నేపాల్, భూటాన్ పౌరులు.. మిగతా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు కేవలం భారతీయ పౌరులు మాత్రమే అర్హులు. పోస్టును అనుసరించి మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

సశస్త్ర సీమాబల్‌లో

1522 కానిస్టేబుల్ కొలువులు

ఖాళీల వివరాలు

డ్రైవర్(పురుషులు) - 574, లేబొరేటరీ అసిస్టెంట్ - 21, వెటర్నరీ - 161, ఆయా(మహిళలు) - 05, కార్పెంటర్ - 03, ప్లంబర్ - 01, పెయింటర్ - 12 టైలర్ - 20, కాబ్లర్ - 20, గార్డెనర్ - 09, కుక్(పురుషులు - 232, మహిళలు 26) - 258, వాషర్‌మన్(పురుషులు - 92, మహిళలు - 28) - 120, బార్బర్(పురుషులు - 75, మహిళలు - 12) - 87, సఫాయి వాలా(పురుషులు - 89, మహిళలు - 28) - 117, వాటర్ క్యారియర్(పురుషులు - 101, మహిళలు - 12) - 113, వెయిటర్ - 1.

అర్హతలు

- **డ్రైవర్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 21 - 27 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- **లేబొరేటరీ అసిస్టెంట్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు లేబొరేటరీ అసిస్టెంట్ కోర్సు చేసి ఉండాలి.
- **వెటర్నరీ:** పదో తరగతి లేదా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత. సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **ఆయా:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినేషన్ సర్టిఫికెట్, సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్:** పదో తరగతితో పాటు ఐటీఐ ఉత్తీర్ణత లేదా సంబంధిత ట్రేడ్‌లో రెండేళ్ల డిప్లొమా, కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **మిగిలిన పోస్టులకు:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఏడాది ఐటిఐ సర్టిఫికెట్ కోర్సు లేదా రెండేళ్ల డిప్లొమా కోర్సు, రెండేళ్ల పని అనుభవం ఉండాలి. 18 - 23 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- లేబొరేటరీ అసిస్టెంట్, వెటర్నరీ, ఆయా, కార్పెంట్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు 18 - 25 ఏళ్లలోపు వారు అర్హులు.

దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తు విధానం మూడు పార్ట్‌లుగా ఉంటుంది పార్ట్-1లో పోస్టు పేరు, వ్యక్తిగత వివరాలతో పాటు విద్యార్హతలను తెలియజేయాలి. పార్ట్-2లో అభ్యర్థి ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. పార్ట్ - 3 ఫీజు చెల్లింపునకు సంబంధించింది. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన తరువాత భవిష్యత్ అవసరాల కోసం అప్లికేషన్, ఫీజు చెల్లింపు రసీదును ప్రింట్ తీసుకోండి.

ఎంపిక ప్రక్రియ

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పిఇటి)/ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్(పిఎస్‌టి) రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. రెండు గంటల వ్యవధిలో 100 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉం టాయి. జనరల్ నాలెడ్జ్, మేథ్స్, రీజనింగ్ అండ్ జనరల్ ఇంగ్లీష్/హిందీ విభాగాల నుంచి ప్రశ్నలు అడు గుతారు. స్కిల్ టెస్ట్, రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మెడికల్ టెస్ట్ ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్(ఆగస్టు 29 - సెప్టెంబరు 04)లో ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **పరీక్ష ఫీజు:** రూ.100. ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మన్, మహిళలను ఫీజు నుంచి మినహాయించారు.

నోట్: రాతపరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కనుక అభ్యర్థి తరచుగా వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలి.

- **వెబ్‌సైట్:** www.ssbrectt.gov.in

(పూర్తి వివరాలకు ఆగస్టు 29 - సెప్టెంబరు 4 ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడగలరు).



నవంబరులో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ సన్నద్ధమవుతోంది. మార్చిలో జరగాల్సిన పరీక్షలు కరోనా నేపథ్యంలో వాయిదా పడ్డాయి. తాజాగా నవంబరు 2 నుంచి 13వ తేదీ వరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. అభ్యర్థులు సమయాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి. తెలుగు, ఇంగ్లీష్ క్వాలిఫయింగ్ పేపర్లే అయినా తేలిగ్గా తీసుకోకూడదు.

గ్రూప్ - 1 మెయిన్స్‌లో మెరవాలంటే

భారతదేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర - భూగోళం

- సిలబస్‌ను పక్కన ఉంచుకొని ఒక్కో అంశాన్ని చదువుతూ ముఖ్యమైన పాయింట్స్‌తో నోట్సు రాసుకుంటే మంచిది.
- ఎందుకంటే చాలా అంశాలను సిలబస్‌లో ప్రస్తావించలేదు. మార్కెట్‌లో లభించే పుస్తకాల్లో మూసధోరణి ఉన్నందున అభ్యర్థులకు అప్రమత్తత అవసరం.
- ఉదాహరణకు భారతదేశ చరిత్ర, సంస్కృతిలో అయిదు యూనిట్లు ఇచ్చారు. మొదటి యూనిట్‌లో పూర్వ ప్రాచీన చరిత్ర ప్రారంభం, సింధు నాగరికతకు దారితీసిన పరిస్థితులు, వైదిక సంస్కృతి, దాని లక్షణాలు, ఆరో శతాబ్దంలో మత విప్లవ ప్రారంభం, మత శాఖల ఆవిర్భావం, జైన, బౌద్ధ మతం తదితరాలపై అవగాహన ఉండి తీరాలి.
- మహా జనపదాల ఆవిర్భావం, మగధ మహా సామ్రాజ్య పురోగతి అంశాలను సిలబసులో ఇచ్చారు. అనేక రాజ వంశాలు పరిపాలన కొనసాగించినప్పటికీ కేవలం మౌర్యులనే ప్రస్తావించారు. అశోకుడిని ప్రముఖంగా పేర్కొన్నారు. మౌర్యుల కాలం గురించి స్పష్టమైన అవగాహన పెంచుకుంటూ అశోకునికి, బౌద్ధ మతానికి మధ్య సంబంధం; వైదిక యుగంలో సామాజిక నియంత్రణ; కర్మ సిద్ధాంతం వంటి అంశాలపై నోట్సు రాసుకోవాలి.
- మౌర్యుల తరవాత మన దేశాన్ని అనేక విదేశీ రాజ వంశాలు పాలించాయి. సిలబసులో కుషాణులను మాత్రమే ప్రస్తావించారు. అలాగే దక్షిణ భారతంలో శాతవాహనులను మాత్రమే పేర్కొన్నారు. అందుకే గత ప్రశ్నాపత్రాల్లో చరిత్రపై అడిగిన ప్రశ్నలను పరిశీలించి నోట్సు తయారు చేసుకోవడం ఉత్తమం.
- మౌర్యుల తరవాత మగధని శుంగ, కణ్వ, గుప్త వంశాలు పాలించాయి. సిలబసులో కణ్వ వంశాన్ని పేర్కొనలేదు. అలాగే ప్రాచీన భారతదేశంలో పాట లీపుత్రం, కణోజ్‌లకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ పాటలీపుత్రాన్ని ప్రస్తావించలేదు. అందుకే కణోజ్‌పై ప్రత్యేక అవగాహన అవసరం.

డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,
శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి

ఇంగ్లీష్

- దీనిలో వచ్చిన మార్కులను ర్యాంక్‌కు పరిగణించనప్పటికీ ఇందులో అర్హత సాధించడంలో చాలామంది విఫలమవుతున్నారు. అందుకే ఇంగ్లీషు పేపరును నిర్లక్ష్యం చేయకుండా గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రిపరేషన్ కొనసాగించడం మంచిది.
- సిలబస్‌లో ఏ విభాగానికి ఎన్ని మార్కులు కేటాయించారో స్పష్టంగా తెలిపారు. కాబట్టి కనీస మార్కులు సాధించేందుకు అవసరమైన విభాగాలపై పట్టు సాధించడం ఉపయుక్తంగా ఉంటుంది.
- లెటర్ రైటింగ్‌కు 10, ప్రెస్ రిలీజ్‌కు 10, రిపోర్టుకు 15, రైటింగ్ ఆన్ విజువల్ ఇన్ఫర్మేషన్‌కు 15, ఫార్మల్ స్పీచ్‌కు 15, కాంప్రహెన్షన్‌కు 15, గ్రామర్‌కు 20, అనువాదానికి 15 మార్కులు కేటాయించారు.

తెలుగు

- ఈ పేపరు కూడా ఇంగ్లీషు వంటిదే. ముఖ్యంగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు దీనిపై ప్రత్యేక దృష్టి నిలపడం అవసరం. చాలామంది అభ్యర్థులు తెలుగు పేపరులో కూడా క్వాలిఫై కాలేక పోతున్నారన్న విషయాన్ని గుర్తించాలి.

అడ్మిషన్స్

ఐసర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) పక్షులకు సంబంధించిన ప్రాజెక్టుపై పనిచేసేందుకు ప్రాజెక్ట్ అసిస్టెంట్ / ఫెలో నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులు అర్హులు. ఆర్నెల్ల అనుభవం అవసరం. పక్షులపై అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఫోర్ వీలర్ డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలి.
- ఫెలోషిప్: సీఎస్ఐఆర్ / యూజీసీ నెట్, గేట్ స్కోరు ఉన్న వారికి రూ.31,000; మిగిలినవారికి రూ.20,000 తోపాటు 8 శాతం హెచ్ఆర్ఏ ఇస్తారు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in/

ఎన్ఐఆర్‌టీలో సైంటిస్ట్

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ (ఎన్ఐఆర్‌టీ) గ్రేడ్-సి సైంటిస్ట్ (మెడికల్) నియామకానికి స్క్రైప్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఖాళీ ఉంది.

- అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు నాలుగేళ్ల అనుభవం లేదా ఏదైనా మెడికల్ సబ్జెక్టులో పీజీ డిప్లొమాతోపాటు రెండేళ్ల అనుభవం లేదా మెడికల్ పీజీతో పాటు ఏడాది అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 3
- ఈమెయిల్: scicnatbps@gmail.com
- వెబ్‌సైట్: www.nirt.res.in

రీసెర్చ్ ఫెలోలు

డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని డిఫెన్స్ ల్యాబొరేటరీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 10
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్లు 2, జూనియర్ రీసెర్చ్ ఫెలోలు 8
- విభాగాలు: ఫిజిక్స్- మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు నెట్ / గేట్ అర్హత ఉండాలి.
- ఎంపిక: ఎంట్రెన్స్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- ఈ మెయిల్: director@dl.drdo.in
- వెబ్‌సైట్: www.drdo.gov.in

విబిన్న

మంచిమాట

ఎదుటి వారిని అర్థం చేసుకోవాలంటే నీకు క్షమించే గుణం ఉండాలి.

తెలుసా?

బనానా మ్యూజియం!

మీరు రకరకాల మ్యూజియాల గురించి పుస్తకాల్లో చదివే ఉంటారు. కొన్నింటిని చూసే ఉంటారు. కానీ అరటిపండు మ్యూజియం గురించి ఎప్పుడైనా విన్నారా? కాలిఫోర్నియాలోని 'బనానా మ్యూజియం' విశేషాలివి.

- ఈ మ్యూజియానికి 'ఇంటర్నేషనల్ బనానా మ్యూజియం' అని పేరు. ఇందులో ప్రత్యేకత ఏంటని అంటారా? ఇందులో ఉండే వస్తువులన్నీ అరటి పండు ఆకృతిలోనే ఉంటాయి.
- ఒకటి కాదు, రెండు కాదు ఇక్కడ ఇరవై వేల వస్తువులు అరటి పండు ఆకారంలోనే కనిపిస్తాయి. అందుకే ఇది 'బనానా మ్యూజియం'గా గుర్తింపు పొందింది.
- ఇందులో ఉన్న వస్తువులు చూసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు 1999లోనే గిన్నిస్ బుక్‌లో చోటు కల్పించారు.
- గడియారాలు, కుర్చీలు, టెలిఫోన్... ఇలా ప్రతీది అరటి పండు ఆకృతులో కనువిందు చేస్తాయి.
- ఇక్కడికొచ్చే పర్యాటకులకు కూడా అరటితో చేసిన వంటలే అందిస్తారు. మొత్తంగా ఇక్కడ అడుగుపెడితే ఒక కొత్త ప్రదేశంలో అడుగుపెట్టిన భావన కలుగుతుంది.

ఏ నీడ దేనిది?

పట్టికలో పదాలు గుర్తించండి

సరైన నీడ ఏది?

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 472

				6		9		
			7	8			1	
9							7	6
7	3		4					
6	2						8	3
				3			4	1
3	1							8
	9			1	2			
		8		9				

సుడోకు - 471 సమాధానం

8	6	5	3	2	9	7	4	1
1	9	4	8	7	5	6	2	3
3	2	7	6	4	1	5	9	8
7	3	1	5	9	2	4	8	6
2	4	6	1	8	3	9	7	5
9	5	8	4	6	7	1	3	2
6	7	3	2	1	4	8	5	9
4	8	2	9	5	6	3	1	7
5	1	9	7	3	8	2	6	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.